Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తెలుగులో
జాతీయోద్యమ కవిత్వం

మద్దూరి సుబ్బారెడ్డి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

తెలుగులో జాతీయోద్యమ కవిత్వం

వెల: 50-00

a Samaj Foundation Chennai

Domain. Gurukul Kangri Colle

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

गुरुकुल कांगड़ी विश्वविद्यालय
कृपया पुस्तक के ऊपर कोई निशान आदि
न लगायें।

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

पुस्तकालय

गुरुकुल कांगड़ी विश्वविद्यालय, हरिद्वार

वर्ग संख्या.........   आगत संख्या...............

पुस्तक—वितरण की तिथि नीचे अंकित है। इस तिथि सहित २० वें दिन तक यह पुस्तक पुस्तकालय में वापिस आ जानी चाहिए। अन्यथा १० पैसे के हिसाब से विलम्ब-दण्ड लगेगा।

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

THE IMPACT OF NATIONAL MOVEMENT ON MODERN TELUGU POETRY

DONATION
पुस्तकालय
गुरुकुल कांगड़ी विश्वविद्यालय
007374

Dr. M. SUBBA REDDY
DEPT. OF TELUGU STUDIES
S. V. UNIVERSITY
TIRUPATI

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రథమ ముద్రణ :
వేయి ప్రతులు.
జనవరి 1982

హక్కులు
గ్రంథకర్తవి

రాగసుధా ప్రచురణలు,
518, బాలాజీ కాలనీ, తిరుపతి.

ఈ గ్రంథ ముద్రణకు విరాళంగా ఐదువేల రూపాయలిచ్చి తోడ్పడిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారికి ప్రత్యేక కృతజ్ఞతలు.

వెల : రు. **50-00**

ముఖపత్ర రచన : పి. సి. నరసింహా రెడ్డి

Sole Distributors :
UNIVERSITY BOOK CENTRE
PRAKASAM ROAD
TIRUPATI. (A. P.)
517 502.

ముద్రణ :
ఫ్రీడమ్ ప్రెస్
528, టి. హెచ్. రోడ్, మద్రాసు - 600 021.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

पुस्तकालय
पुस्तकालय
गुरुकुल कांगड़ी, हरिद्वार

అంకితం



శ్రీ కాసు బ్రహ్మానంద రెడ్డి   శ్రీమతి రాఘవమ్మ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అక్షరాంకితం

శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి దంపతులకు. పదవిలో లేడుగా ఏమిటి లాభం? అని కొందరు పెదవి విరవొచ్చు. మరి నా సమాధానం. పదవిలో ఉన్నప్పుడు అందరూ చుట్టూ తిరిగేవారే. ఒంగి ఒంగి వంగి వంగి నమస్కారాలు చేసేవారే పొగడ్తల పూలదండల్ని సమర్పించేవారే. ఆ సమయంలో నిజమైన అభిమాని దగ్గరకు చేరే అవకాశమే ఉండదు. దూరంగా ఉండే నేను ఆయన్ను అర్థం చేసుకున్నాను. అభిమానించాను. ఆరాధించాను. ఆయనంటే వల్లమాలిన గౌరవం. పదవిలో ఉన్నప్పుడు పొంగిపోవడంగాని లేకపోతే కుంగిపోవడంగానీ ఆయన వ్యక్తిత్వ నిఘంటువులో లేవు గనక. ఎప్పుడూ అదే గాంభీర్యం, స్థైర్యం, చిరునవ్వు, పలకరింపు, ఆభిజాత్యం, ఆదరం. మల్లెపూవుల్లాంటి తెల్లని ఖద్దరు వలువల్లో మొలక నవ్వులు ప్రసరిస్తే ఎదుటి వాడి తనువు పులకరిస్తుంది. ఆ పలకరింపులు వెన్నెల సేచనం చేస్తాయి. ఆకట్టుకుంటాయి. ఆ మనీషి వెనుక ఉన్న ధృతి, గ్రధిమ ఆశ్చర్యపరుస్తాయి. ఆయన ధైర్యమే ఆంధ్రుల్ని ప్రస్తుతమీ ఏకరూపంలో ఉంచింది. మూడు కోట్ల ఆంధ్రుల ముడిసడలిపోయే ప్రమాదం వస్తే మేరువులా నిలిచాడు. ఉప్పెనలా వచ్చిన వేర్పాటు ధోరణిని ఎదిరించి వెనక్కి నెట్టాడు. అసభ్యతను అశ్లీలాన్ని, జుగుప్సను, బీభత్సాన్ని, అశాంతిని, అవమానాన్ని, అపనిందను గరళంలా కంఠంలో నిలిపాడు. సమైక్యభావ పీయూషాన్ని ఆంధ్రులకందించాడు. "తెలుగువారి గుండెకాయ రెండుగా చీలే సమయంలో మేరుధీరంగా నిలబడి నిందలను, అభినందనలను సమదృష్టితో స్వీకరించి జాతి సమగ్రతను, రాష్ట్రసమైక్యతను సంరక్షించిన అగ్రనేతగా మీరు సదా అభినంద్యులు. యావత్ భారతచరిత్రలో మీరు నిర్వహించిన ఈ ఘట్టం అపరంజి అక్షరాలతో వ్రాయబడుతుంది. అందరినోటా వినిపిస్తున్నమాట ఇదే." అని డా॥ పి. నారాయణరెడ్డిగారు ఆనాడన్నమాటలు ఇప్పటికీ నా కన్నుల్లో మెదులుతున్నాయి. బ్రహ్మానందరెడ్డిగారు ఆ 'షాక్'ను 'ఎబ్జార్బ్'చేసి ఉండకపోతే రాష్ట్రాల వేర్పాటు ధోరణులు భారతదేశాన్ని ఛిన్నాభిన్నంచేసి ఉండేవని విజ్ఞుల విశ్వాసం. శాంతి నెలకొన్నా పరాజితు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

లైన శత్రువుల వ్యక్తిగత ద్వేషంతో బ్రహ్మానందరెడ్డి రాజీనామా ఇవ్వాల్సి వచ్చింది. తన రాజీనామాతో ఆంధ్రదేశ భవిష్యత్తు ముడిపడి ఉందని గ్రహించగానే ఆయన ఆ పదవిని అలవోకగా త్యజించాడు. ఈ త్యాగ పరిణతికి వెనుక ఆయనకు ఎంతో రాజకీయ చరిత్ర ఉంది. క్రమ పరిణామముంది. కుక్కగొడుగులాగా ఒక వర్షాత్రపు దయాపేక్షణానికి పైకిలేచిన వాడు కాదు.

1909 జూలై 28 ఆయన పుట్టుక. గుంటూరుజిల్లా నరసారావుపేట తాలూకా తూబాడుగ్రామ మునసబు కాసు కృష్ణారెడ్డి ఆయన తండ్రి. చుట్టు ప్రక్కల నూరు గ్రామాల్లో దానదయాశీలాల్లో పేరుపొందిన శాయమ్మ తల్లి. ఆమె ధైర్యం, గాంభీర్యం, సంస్కారం ఉగ్గుపాలలో రంగరించి బ్రహ్మానంద రెడ్డి అన్నదమ్ముల్ని పెంచుకుంటూ వచ్చింది. బ్రహ్మానందరెడ్డిగారు పదిపదకొండు సంవత్సరాల వయస్సులోనే గాంధీగారి దర్శనం చేసుకొన్నారు. ఆనాటినుండి ఖద్దరు ధారణమే దీక్ష. 23 సంవత్సరాల వయసులోనే ప్లీడరు పట్టా పుచ్చుకున్నాడు. 1933 లో నరసారావుపేటలో 'ప్రాక్టీసు' పెట్టి న్యాయవాద వృత్తిలో ధనకీర్తులను ఆర్జించాడు. తన పెద్దన్న శ్రీ కాసు వెంకటరెడ్డి, శ్రీ టంగుటూరి ప్రకాశం ఆశీర్వాదబలంతో 'జస్టిస్ పార్టీ'కి కంచుకోటగా ఉన్న గుంటూరుజిల్లా రాజకీయరంగంలో ప్రవేశించి కోటకు తూట్లు గొట్టడం ప్రారంభించాడు. జిల్లా, తాలూకాబోర్డుల సభ్యుడై 27 సంవత్సరాల వయసులోనే ఒంగోలు జిల్లాబోర్డుకు అధ్యక్షుడై కోటలో పాగా వేశాడు. జాతీయోద్యమంలో ఐదు సంవత్సరాలకు పైగా చెరసాలల క్లేశాన్ని అనుభవించాడు. వివాహమైన (1940 మే) పదిరోజుల్లోనే చెరసాలకు వెళ్ళవలసి వచ్చినా వెనకాడలేదు. 1946 లో మొదటిసారి మద్రాసు శాసన సభలో శాసన సభ్యుడైనాడు. అప్పటినుండి ఒక దశాబ్దికాలం కాంగ్రెసు సంస్థ విశ్వాభివృద్ధికి కార్యకర్తనుండి ప్రధాన కార్యదర్శివరకు పదవుల నలంకరించి పాటుపడుతూ వచ్చాడు. 1956 ఆంధ్రప్రదేశ్ అవతరణతో మంత్రిపదవి నలంకరించాడు. అప్పటినుండి 1964 ఫిబ్రవరిలో ముఖ్యమంత్రి అయ్యేవరకు అనాఘాతంగా అమాత్య పదవిని అలంకరించాడు. 1971 సెప్టెంబర్ వరకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా అనన్యమైన ఖ్యాతిని పొందాడు. 1973 లో ఆరవ ఆర్థిక సంఘానికి అధ్యక్షుడై భారతదేశ ఆర్థిక

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పనరుల్ని చక్కదిద్దడానికి పాటుబడ్డాడు. 1975 లో భారతప్రభుత్వ కమ్యూని కేషన్ల మంత్రిగా, తరువాత 'హోం మినిష్టరు'గా నియమితుడైనాడు. ఈవిధంగా ఆటంకాలను అధిగమిస్తూ మెట్టుమెట్టుకు స్వశక్తిని కూడగట్టు కుంటూ అభ్యున్నతి వైపు పయనించినవాడు బుద్ధి వికసించినవాడు. అవసర మైనప్పుడు మేరువుల్ని సైతం ఢీకొనడం ఆయనకు పరిపాటి. అనవసరంగా నోరు పారవేసుకోకపోవడం ఆయన అలవాటు. "ఉత్తుంగ తరంగం తన మీదికి వచ్చినపుడు తాను దాని ధాటికి కొట్టుకుపోకుండా తలవొగ్గి తన కాళ్ళు నిలదొక్కుకొని తరువాత ఆ తరంగం పైనే వీరంగం వేయగల నేర్పరి, ఓట్ట శ్రీ బ్రహ్మానందరెడ్డి" అని తుర్లపాటి కుటుంబరావు (ఆంధ్రజ్యోతి వారపత్రిక 20-1-1978) చెప్పిన మాటలు గమనార్హం.

సహన, సౌశీల్య, దాన, దయాగుణాల నిధి శ్రీమతి రాఘవమ్మ. వేడుకలో, వేదనలో సహధర్మచారిణిగా చరించిన, చరిస్తున్న గేస్తురాలు. అందుకు ఆ పవిత్ర దంపతులకు నా అక్షరాంకితం. అక్షరాంకితం.

మద్దూరి సుబ్బారెడ్డి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆచార్య జి. యన్. రెడ్డి
ప్రొఫెసర్, తెలుగు అధ్యయనశాఖ
ప్రిన్సిపాల్, శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయ కళాశాలలు,
తిరుపతి.

ఉన్నమాట

భారతీయ భాషా సాహిత్యాల పరిణామ చరిత్రలో పాశ్చాత్య పరిపాలనా ప్రభావ కారణంగా ఆధునికత్వం ఆవిర్భవిస్తే, పరపరిపాలనా నిర్మూలనోద్యమ కారణంగా జాతీయత ప్రావిర్భవించింది. నిజానికి తెలుగులోను ఇతర భారతీయ భాషా సాహిత్యాల్లోను ఈ శతాబ్ది ప్రారంభంనుంచే ఆధునికత, జాతీయత ఈ రెండూ, సమస్కంధంగా, సమాగమనం చేస్తూ వచ్చినాయి. అసలు ఏ భారతీయ సాహిత్యంలోను జాతీయత వినా ఆధునికత లేదంటే అత్యుక్తికాదు. ముఖ్యంగా ఆధునిక కవిత్వానికి మొదట చోదక శక్తిని చేకూర్చింది జాతీయభావం జాతీయ చైతన్యం వివిధ భారతీయ భాషల్లోను ఆధునిక కవితా వైతాళికు లందరూ జాతీయ కవులుగా సుప్రసిద్ధులు గురజాడ, భారతి, వళ్లత్తోళ్, మొదలైన జాతీయ కవుల శత జయంతులు జరుపుకునే భాగ్యం, యీనాడు యువతరానికి సిద్ధించింది.

జాతీయకవిత ప్రాయికంగా ప్రబోధాత్మకం. జాతీయోద్యమానికి జాతీయకవిత, జాతీయకవితకు జాతీయోద్యమం పరస్పర పోషకాలుగా వెలసినాయి. అసదృశమైన జాతీయోద్యమ ఫలితంగా స్వాతంత్ర్యాన్ని సాధించుకొని సేద దీర్చుకొంటున్న సమయాన జాతీయోద్యమ చరిత్రను సమీక్షించడం, జాతీయోద్యమ కవితా స్వరూపాన్ని సాక్షాత్కరింపజేయడం, చరిత్ర పరిశోధకుల, సాహిత్య విమర్శకుల కర్తవ్యం. భారతీయ జాతీయోద్యమ చరిత్రను తెలిపే ఆకరాల సేకరణ, గ్రంథరచన, వివిధ రాష్ట్రాలలో కొంత జరిగినా ఆయా రాష్ట్రాల భాషా సాహిత్యాలలో ఆవిర్భవించి వికసించిన జాతీయోద్యమ కవితా స్వరూపావిష్కరణ - నాకు తెలిసినంత వరకు ప్రామాణికమైన పద్ధతిలో పరిశోధన పూర్వకంగా - ఏ భారతీయ భాషలోను జరగలేదు. అట్టి ప్రయత్నానికి ప్రథమంగా పూనుకొన్న పరిశోధకులు శ్రీ మద్దూరి సుబ్బారెడ్డిగారు. వారాశించిన ప్రయోజనం డాక్టరేట్

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పట్టమే అయినా తత్ఫలితం యీ గ్రంథరూపంగా మూర్తీభవించి ఉభయ తారకమైంది. భారతీయ భాషల్లో యిట్టి గ్రంథం తొట్టతొలిగా తెలుగులో వెలువడడం తెలుగు పాఠకలోకం సంతోషించదగ్గ విషయం. ఇందుకు డాక్టర్ సుబ్బారెడ్డిగారు ప్రశంసార్హులు.

తెలుగు జాతీయ కవితలో గణనీయమైన కవితా ఖండికలు ఎన్నో వెలసినాయి. వాటిలో సుప్రసిద్ధాలు మహాకవి కృతాలు సుభాషిత ప్రాయాలైనవి మూడున్నాయి.

మొదటిది దేశాన్ని గురించినది.

నవయుగ వైతాళికుడు గురజాడ రచించిన "దేశమును ప్రేమించుమన్నా" అనే చరణంతో ప్రారంభమై "దేశమంటే మట్టికాదోయ్, దేశమంటే మనుషులోయ్" అని చాటిన గేయం. జాతీయ భావాన్నేగాక మానవకోటి హృదయాల్ని స్పందింపజేసే అంతర్జాతీయ ప్రబోధ గీతమిది.

రెండవది దేశభక్తిని గురించిన గేయం.

తెలుగు భావ కవితకు ఆద్యులైన శ్రీ రాయప్రోలుగారి

"ఏ దేశమేగినా, ఎందు కాలిడినా
ఏ పీఠమెక్కినా, ఎవ్వరేమనినా
పొగడరా నీతల్లి భూమి భారతిని
నిలుపరా నీ జాతి నిండు గౌరవము."

అని ప్రబోధించే గేయం.

మూడవది దేశ చరిత్రను గురించిన కవిత.

తెలుగులో అభ్యుదయ కవితకు, విప్లవ కవితకు శ్రీకారాలు చుట్టిన శ్రీ శ్రీగారి.

"ఏ దేశ చరిత్ర చూచినా, ఏమున్నది గర్వకారణం
నరజాతి చరిత్ర సమస్తం, పరపీడన పరాయణత్వం"

అన్న పరామర్శ గేయం.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రచనా కాలాన్ని బట్టికూడా పై మూడు కవితాఖండికలు అదే వరుసలో వెలువడి నట్టివే. ఈ మూడు ఖండికల్ని ఆధునిక తెలుగు కవి లోకంలోని మూడు భిన్న దృక్పథాలకు ప్రతీకలుగా గ్రహించవచ్చు.

విశ్వప్రేమను మానవతా వాదాన్ని ప్రతిపాదించే రచన గురజాడ వారిది

స్వజనాభిమానాన్ని స్వదేశీయమైన భక్తిని ప్రబోధించే రచన రాయప్రోలు వారిది.

పాఠకుల్లో నూతన దృష్టిని, ఆలోచనను ప్రేరేపించే రచన శ్రీ శ్రీ గారిది.

తెలుగు జాతీయ కవిత్వంలో ఈ ముగ్గురు కవులు - పండిత పద్ధతిలో చెప్పాలంటే - సృష్టి స్థితి లయాలకు ప్రతినిధులైన త్రిమూర్తులు. ఆధునిక తెలుగు కవిత ఈ త్రిమూర్తుల విశ్వరూప ప్రదర్శనమే. ఇట్టి త్రిమూర్త్యాత్మకమైన తెలుగు జాతీయ కవితాలోకంలో ఎందరో మహానుభావులు, జాతీయ కవులు ఎన్నో అద్భుతాలైన సాహిత్య ప్రక్రియలు వెలసినాయి. తెలుగు జాతీయ కవితారాశి బహురత్నరాశిగా రూపొందింది అట్టి రత్నరాశికి నికషోపలమైన విమర్శ గ్రంథమిది. సమగ్రమైన విషయసేకరణ, సూక్ష్మేక్షికతో చేసిన విషయ విశ్లేషణ, సహృదయాకర్షణీయమైన రచనాశైలి - యీ గ్రంథంలో గుర్తింపదగ్గ ముఖ్యగుణాలు ఇతర భారతీయ భాషల్లోని జాతీయోద్యమ కవితా స్వరూపాన్ని ఆవిష్కరించే ప్రామాణిక గ్రంథాలు రచించడానికి యీ గ్రంథమొక 'మోడల్'గా కూడ ఉపకరించగలదని నా విశ్వాసం. ఇన్ని విధాల ప్రముఖమైన గ్రంథాన్ని రచించిన డాక్టర్ సుబ్బారెడ్డి సాహిత్య ప్రియులందరికీ అభినందనీయులు.

జనవరి 26,
1982

జి. యస్. రెడ్డి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పద్మశ్రీ, కళాప్రపూర్ణ
డా॥ సి. నారాయణరెడ్డి,
ఎం. ఏ., పిహెచ్. డి., డి. లిట్.
అధికారభాషా సంఘ అధ్యక్షులు, హైదరాబాదు.

జాతీయ స్ఫూర్తి

ప్రతి నాగరకజాతి స్వతంత్రంగా బతకాలని కోరుకుంటుంది.

అంతేకాదు. తన భాషలో పలకాలనీ. తన సంస్కృతిలో నడవాలనీ ఆశిస్తుంది. ఆటవికజాతులే తమ భాషా సంస్కృతుల్ని పరిరక్షించుకోవడానికి యుగయుగాలుగా ప్రయత్నిస్తూంటే, నాగరకజాతులు స్వాతంత్ర్య సంలబ్ధిని కాంక్షించడంలో విశేషం లేదు.

ఒక వ్యక్తి వ్యక్తిత్వ విలసనానికి రజోగుణం మూలబీజం. ఈ రాజస ప్రవృత్తి స్వాభిమానాన్ని రూపొందిస్తుంది.

'స్వస్థాన వేషభాషల'పట్ల రసప్రబుద్ధులకుండే అభిమానాన్ని ఆంధ్రశబ్ద చింతామణి ఆవిష్కరించింది.

నా దృష్టిలో—
స్వాభిమానం సభ్యలక్షణం.
దురభిమానం ధూర్తలక్షణం.
నిరభిమానం నిర్వీర్యలక్షణం.

తెలుగులో బోధనేమిటి ? పరిపాలనేమిటి అనేవాళ్ళు మూడోరకానికి చెందిన 'ప్రబుద్ధు'లు.

అసలు మనదేశానికి స్వాతంత్ర్యం రావడానికి జరిగిన జాప్యానికి కొంతకారణం ఈ తృతీయ బుద్ధులే అనవచ్చు.

నా దేశం, నా భాష, నా సంస్కృతి అనే దృక్పథం తెలుగులో జాతీయోద్యమ కవిత్వానికి నేపథ్యం. ఈ శతాబ్దికి పూర్వమే పొటమరించి, ఈ శతాబ్ది తొలిపదిలో మోసులెత్తిన జాతీయోద్యమ కవిత్వ క్రమవికాసాన్ని,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శాఖోపశాఖలుగా ప్రసరించిన వివిధ ప్రక్రియా స్వరూపాన్ని సోదరుడు డా॥ సుబ్బారెడ్డి వేయి చేతులతో విశ్లేషించి చూపాడు.

ఈ విషయంపై ఇంతవరకు జరిగిన పరిశోధనలు క్లుప్తంగా, ఏకాంశికంగా ఉన్నాయి. డా॥ సుబ్బారెడ్డి అనేక గ్రంథాలయాలను సందర్శించి, అసంఖ్యాక రచనలను సేకరించి, ఎక్కడెక్కడో పాత పాత పత్రికల దొక్కల్లో మూల్గే కవితల్ని వెలికితీసి సమగ్రస్థాయిలో ఈ గ్రంథాన్ని రచించాడు.

ఒక ఉత్తమ విమర్శకునికి కావలసిన సమచిత్తం డా॥ సుబ్బారెడ్డి మౌలికసత్వం. అందుకు తోడుగా విశ్లేషణపటిమ, పరమభారాళ రచనా చతురత ఆయనకు అలవడిన సుగుణాలు

ఇన్నిటికి మించిన విశేషం—ఈ సిద్ధాంతగ్రంథం తెలుగులో వ్యావహారికంలో వ్రాసిన తొలి గ్రంథం కావడం. తెలుగులో వెలువడిన జాతీయోద్యమ కవితా ప్రస్థానాన్ని అత్యంత సమగ్రదృష్టితో ఈ గ్రంథంగా రూపొందించిన డా॥ సుబ్బారెడ్డిని అభినందిస్తున్నాను

ఈ ఉత్తమ సిద్ధాంత గ్రంథాన్ని జాతీయోద్యమ సైనికులు, ప్రముఖాంధ్రనాయకులు మాన్యమిత్రులు శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డిగారికీ, వారి శ్రీమతి రాఘవమ్మగారికీ అంకితం చేయడం నాకు మరింత సంతోషకరంగా వుంది.

త్రివేణి, హైదరాబాదు-20
జనవరి 1982

డా॥ సి. నారాయణరెడ్డి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఓసి జాతీయతా, నీ బలోజ్జ్వలత్వ
మెంత! నీ శక్తి సామర్థ్య మెంత! నీదు
శంఖరవమునఁ గల యింద్రజాల మెంత!
అస్థి పంజరములు సైత మాడునౌర!

దువ్వూరి రామిరెడ్డి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కృతజ్ఞతలు

కాలపు పొరలక్రిందబడి అనాదృతమౌతున్న స్వాతంత్ర్యోద్యమ కవిత్వాన్ని, కవులను వెలుగులోకి తీసుకురావడం బాగుంటుందని నాకు సూచించి అడుగడుగునా తులలేని సూచనలిస్తూ నా పరిశోధనను పర్యవేక్షించిన ఆచార్య జి. యన్. రెడ్డిగారికి నా హృదయాంజలులు.

ప్రారంభదశల్లో నా యీ పరిశోధనకు పర్యవేక్షకత్వం నిర్వహించి మార్గం నిర్దేశించిన ఆచార్య కోరాడ మహాదేవశాస్త్రిగారికి కృతజ్ఞతలు.

నా సిద్ధాంతవ్యాసానికి న్యాయనిర్ణేతలుగా వ్యవహరించి నా కృషిని అభినందించిన ఆచార్య ఖండవల్లి లక్ష్మీరంజనం, ఆచార్య పి. నారాయణరెడ్డి, ఆచార్య బి. వి. సూర్యనారాయణగార్లకు కృతజ్ఞతలు.

వాత్సల్యంతో 'చిన్నమాట' అని వెన్నుదట్టిన జి. యన్. రెడ్డిగారికి 'జాతీయ స్ఫూర్తి' పలికిన నారాయణరెడ్డిగారికి కృతజ్ఞతలు.

ఈ పరిశోధనలో విషయసేకరణ చాల ప్రాధాన్యం వహించింది. ఆ విషయసేకరణ చాల వ్యయప్రయాసలతో కూడినపని. వ్యయంలో కొంతభాగాన్ని భరించి నా బరువు తగ్గించిన యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్‌వారికి, వేంకటేశ్వర విశ్వవిద్యాలయాధికారులకు నా కృతజ్ఞత. గౌతమీ గ్రంథాలయం, రాజమండ్రి; సెంట్రల్ లైబ్రరీ, హైదరాబాదు; సారస్వత నికేతనం, వేటపాలెం; వర్ధమానసమాజ గ్రంథాలయం, నెల్లూరు; రామమోహన గ్రంథాలయం, విజయవాడ; ప్రాచ్యపరిశోధనసంస్థ గ్రంథాలయం, వెంకటేశ్వర విశ్వవిద్యాలయ గ్రంథాలయం, తిరుపతి; నిర్వాహకులకు, అధికారులకు నా హృదయపూర్వక ధన్యవాదాలు. ఐదువేలు విరాళం ఇచ్చిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికీ, అందంగా అచ్చువేయడానికి శాయశక్తులా ప్రయత్నించిన శ్రీరమ్ ప్రెస్‌వారికీ కృతజ్ఞతలు.

—సుబ్బారెడ్డి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రవేశిక

దేశభక్తి ప్రతిజాతికి నిసర్గసుందరమైన సహజభావన. తాత్కాలికమైన ఆటంకాలేవో తననుపట్టి వేధించినా అవకాశం వచ్చినప్పుడు అవశ్యం బావుటాలాగా లేచే భావన యిది. పరిస్థితుల ప్రభావానికి మాటుమణిగినట్లు కన్పించినా అవసరమైనప్పుడు లావాలాగా విజృంభిస్తుంది. ప్రభంజనంలా వ్యాపిస్తుంది, పగవాడి అంతు తేలుస్తుంది. అనువు కానప్పుడు ఒదిగి ఒదిగి మనసు పొరల్లో దాక్కుంటుంది. తర్వాత అణువణువునా జ్వలిస్తుంది, ఆవిరులు పుక్కిలిస్తుంది.

ఈ భావన నిర్వచనల కందేది కాదు. కాలపు డెక్కలక్రింద పడి నలిగి నశించేదికాదు. నిత్యనూతనమయింది. తను పుట్టిన దేశంమీద నిష్కళంకమైన, నిరుపమానమైన భక్తి, ఆచారాలమీద, సంప్రదాయాలమీద అపారమైన అభిమానం, తన జాతి శ్రేయస్సుకొరకై పాటుపడాలనే తపనా. ఇవీ దేశభక్తికి మూలభూతాలయిన సూత్రాలు.

"Patriotism means love for the country, and for the customs and traditions of the country. Again, patriotism implies a feeling of oneness and membership in the Nation. It also means attachment to the land and pepole, as well as devotion to the welfare of the community. (The World Book Encyclopaedia; Chicago 54: Illinois: vol. 13, p. 6143.)

అర్కుడస్తమించని ఆంగ్లప్రభుత్వంమీద భారతీయులు సాగించిన స్వాతంత్ర్యోద్యమానికి తమ దేశంమీదఉన్న భక్తే కారణం. ఒక శతాబ్ది భారతీయుల మనస్సులను పూర్తిగా ఆక్రమించుకొని లక్ష్యం సాధించేటట్లు చేసింది దేశభక్తి. సంఘాన్ని నడిపించే కవిలో దేశభక్తి అధికాధికంగా ఉండడం అసహజం కాదు. తను పుట్టినజాతికి మేలు చేకూర్చాలనే ఉదాత్త ఆశయంతో రచనలద్వారా మార్గాన్ని సూచిస్తూ పోతాడు కవి.

ఈ భారతస్వాతంత్ర్యోద్యమంలో ఆంధ్రులపాత్ర చాల ప్రముఖమైంది చిరస్మరణీయమైంది. తెలుగు కవులపాత్రకూడా అనన్యసామాన్యమైంది. ఆధునికాంధ్ర కవిత్వాన్ని పరిశీలించి, ఈ శతాబ్ది పూర్వార్ధంలోని తెలుగుకవుల్లో దేశభక్తి ఎంత మహత్తరంగా చోటు చేసికొన్నదో నిగ్గు దేల్చడమే ఈ పరిశోధన వ్యాసంయొక్క

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ధ్యేయం. స్వాతంత్ర్యోద్యమ ప్రభావం ఆధునికాంధ్ర సాహిత్యంలోని ప్రతి ప్రక్రియ మీదా విస్తారంగా ఉంది. నవలలు, నాటకాలు, కథలు, కథానికలు, వ్యాసాలు మొదలయిన ప్రక్రియ లెన్నో వున్నాయి. కాని ఈ పరిశోధనలో కవిత్వంవరకుమాత్రమే పరిమితం చేసుకొని పరిశీలించడం జరిగింది. కవిత్వంలోకూడా వీలైనంతవరకు ఉద్యమం సాగుతున్నకాలంలో వెలువడిన రచనల్నిమాత్రమే ప్రధానంగా తీసుకోవడం జరిగింది. కొన్నిసందర్భాల్లో ఆ పరిధిని కొంత దాటివుండవచ్చు. సూర్యుడస్తమించినా వెలుగులు వెంటనే నశించిపోవు. ఉద్యమం చెల్లిపోయినా దానిప్రభావం కొంతకాలం సాగుతూనే ఉంటుంది. ఆ భావంతోనే ఉద్యమానంతర కవితలనుకూడా కొన్నింటిని తీసుకొనక తప్పలేదు.

ఆధునికాంధ్ర సాహిత్యమనేది 1947 తర్వాతనే ప్రారంభమైందని ఇటీవల కొందరి విశ్వాసం. స్వాతంత్ర్యభావ దీపనంతో సంఘం చైతన్యవిలసితం కావడం ఈ శతాబ్ది ప్రారంభంనుండే కన్పిస్తుంది. అసలు స్వాతంత్ర్యభావమే ఆధునికమైంది. అందుచేతనే ఆ భావాన్ని ఆధారం చేసుకొనివచ్చిన తెలుగు కవిత్వాన్ని ఆధునికాంధ్ర కవిత్వం అని నిర్ణయించుకొనడం సమంజసమే అవుతుంది.

"ఆధునికాంధ్రకవిత్వంపై జాతీయోద్యమప్రభావం" (The Impact of National Movement on Modern Telugu Poetry) అనే నా Ph. D. సిద్ధాంతవ్యాసమే ఈ గ్రంథరూపం వహిస్తుంది. 20 శతాబ్ది పూర్వార్ధంలోని దేశభక్తి కవిత్వమంతా ఈ పరిధిలోకి వస్తుంది. కేవలం భారతస్వాతంత్ర్యోద్యమ సంబంధ కవిత్వమేకాక ఆంధ్రజాతీయోద్యమ కవిత్వాలనుకూడా పరిశీలించడం జరిగింది.

ఉద్యమప్రభావంవల్ల కవిత్వం విస్తారంగా వెలువడనూవచ్చు. లేదా కవిత్వం ఆ ఉద్యమానికి స్ఫూర్తిని కల్గించనూవచ్చు. ఇవి రెండూ విడదీయరానిసంబంధం కల్గినట్టివి. ఉద్యమాన్ని ఆశ్రయించుకుని విస్తారంగా కవిత్వం వెలువడింది. అదే విధంగా కవుల కవిత్వాన్ని ఆధారంచేసుకుని ఉద్యమకారులు ప్రజల్లోకి చొచ్చుకొని పోయారు. అంటే ప్రజల్ని ఉత్తేజితంచేసే కవిత్వం వెలువడింది. కవుల్ని ఉత్తేజపరచే ఉద్యమం సాగింది. ఉద్యమాలు కవిత్వానికి ఊపిరు లూదుతాయి. కవిత్వాలు ఉద్యమానికి కాహళలు నదిస్తాయి.

ఆంధ్రదేశానికి సంబంధించినంతవరకు ముఖ్యంగా మూడురకాలయిన జాతీయోద్యమాలు కనపిస్తాయి. (1) భారతస్వాతంత్ర్యోద్యమం, (2) ప్రత్యేక ఆంధ్ర

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రాష్ట్ర సంస్థాపనోద్యమం, (3) తెలంగాణాంధ్ర సమ్మేళనోద్యమం. ఇందులో మొద టిది: భారతజాతి మొత్తానికి సంబంధించినట్టిది. పరపాలనమండి విముక్తిపొంది భారతజాతి ప్రపంచరాజ్యాల్లో తలయెత్తి నిలవాలనేకాంక్షతో సాగింది. రెండవది: భాషాప్రాతిపదికపై ప్రత్యేకరాష్ట్రాన్ని సంపాదించుకోవాలనేది. మూడవది: కొన్నాళ్లు కలిసివుండి, ఒక నిరంకుశప్రభువు పాలనలో చీలిపోయి మరలా ఒకేపంచన చేరా లనుకునేది. చివరి రెండు దాదాపు ఒకేధ్యేయం కలిగినట్టివే. భాష, సంస్కృతి, ఆచారవ్యవహారాల ఆధారంగా ప్రత్యేకరాష్ట్రంలో తమ భవితవ్యాన్ని తామే దిద్దుకోవా లనేదే ఆ ధ్యేయం.

ప్రధానమైన జాతీయోద్యమానికి, అంటే భారతస్వాతంత్ర్యోద్యమానికి మిగిలిన రెండూ ఎప్పుడూ ఆటంకంగా పరిణమించలేదు. పైగా అవసరమైనప్పుడు తమను తామే త్యాగం చేసుకుంటూ వచ్చాయి. సమగ్ర భారతస్వరూపాన్ని తమ కన్నుల్లో చూసుకుంటూ వచ్చాయి.

రసానందజనకాలు కావలసిన కవిత్వాల్లో రాజకీయాలరభసలు కొందరికి రుచిం చకపోవచ్చు. జాతీయ, అంతర్జాతీయ అంతర్యుద్ధాలతోను, సాంఘిక విప్లవాలతోను చైతన్యవికసితమైపోతున్న ఆధునికకాలంలో రాజకీయాలకు దూరంగా మనగలగడం సాధ్యం కాదు. అయితే రాజకీయపక్షాలకు దూరంగా నిలవడానికిమాత్రం అవకాశం వుంది. రాజకీయోద్యమాలప్రభావం సాహిత్యంమీద తప్పకుండా ఉంటుంది. సాహిత్యం మీదనే కాదు. సంఘంలోని ప్రతిచలనంమీదా దానిప్రభావం ఉండితీరుతుంది. ఇది ఏదేశంలోనైనా, ఏకాలంలోనైనా కనుపించేదే.

"Politics is an aspect which has its influences on all the sections of society. It would be recalled that since the dawn of civilisation, the Political phases of all periods have found their way in to the literature of those periods. (Influence of Political Movements on Hindi Literature" (D. P. Sarin. p. 7)

రాజకీయోద్యమాలుకూడా దేశాన్ని, కాలాన్ని అనుసరించి మార్పుతో కన్పి స్తాయి. ఒకదేశం మరొక దేశంమీదకు దండెత్తినప్పుడు దురాక్రమణకు గురి అయిన దేశంలోని ప్రజలంతా ఏకమై శత్రువు నెదుర్కోవచ్చు. ఈసంఘర్షణ ఆ దేశసాహి త్యంలో చోటు చేసుకొంటుంది. పరపాలన స్థిరంగా ఏర్పడ్డతర్వాత దాని పీడ వది లించుకోడానికి ముక్తకంఠంతో జాతి అంతా కదిలి శ్రమించవచ్చు. అందుకోసమై రాజకీయపక్షాలు, సంస్థలు, సంఘాలు ఏర్పడి ప్రజల్లో రాజకీయచైతన్యం పూరించ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

దానికి పూనుకుంటాయి. ఈకదలిక అంతా ఆనాటి సాహిత్యంమీద ముద్ర వేస్తుంది. ఒక స్వతంత్రదేశంలోనే ప్రజల్లో ఏదో ఒకరకమైన అసంతృప్తి ప్రబలవచ్చు. ప్రజాస్వామ్యవ్యవస్థ ఉన్న దేశాల్లో ఎన్నో రాజకీయపక్షాలు (పార్టీలు) వారివారి సిద్ధాంతాలతో ప్రణాళికలతో బయటికి రావచ్చు. అటువంటిసమయాల్లో ఏ రాజకీయపక్షానికి అంకితమైన కవి ఆ పక్షంయొక్క సిద్ధాంతాలను, మార్గాలను తన కవితలద్వారా ప్రచారం చేస్తూ ఉంటాడు.

ప్రస్తుతం చర్చింపబోయే కవిత్వానికి అటువంటిబాధ లేదు. ఎన్ని రాజకీయ పక్షాలున్నా శ్రమించింది ఏకలక్ష్యంతోనే. ఒకచోటి కొచ్చేటప్పటికి మార్గాలమాత్రం చీలుతాయి. శాంతియుతమైన గాంధీమార్గం ఒకటి. విప్లవాత్మకమైన నేతాజీమార్గం మరొకటి. కవులుమాత్రం ఈ రెండుమార్గాలను హర్షిస్తూనే స్వాతంత్ర్యలక్ష్యంపైపు సాగిపోయారు. ఈ ఉదాత్తఆశయంతో ప్రవృద్ధమైన ఈ ఆంధ్రకవిత్వం జాతి ఉన్నంతవరకు నిలిచిఉంటుంది.

డాక్టరు సి. నారాయణరెడ్డిగారు తమ "ఆధునికాంధ్రకవిత్వము - సంప్రదాయములు, ప్రయోగములు" అన్న సిద్ధాంతగ్రంథంలో భావకవిత్వాన్ని వివరించేటప్పుడు 'దేశభక్తి' కవిత్వాన్ని సంక్షిప్తంగా పరిశీలించారు. డా॥ ముదిగొండ శివప్రసాద్‌గారు కూడా "ఆధునికాంధ్ర కవిత్వముపై ఉద్యమాలప్రభావం" అన్న సిద్ధాంతవ్యాసంలో ఈవిషయాన్ని కొంత చర్చించారు. మొదలి నాగభూషణశర్మగారు "తెలుగు సాహిత్యం, గాంధీజీ ప్రభావం" అన్నగ్రంథంలో గాంధీజీప్రభావానికి సంబంధించిన కవితలను పరిశీలించారు. వారివారి పరిశీలనాంశాలు, ప్రధానసిద్ధాంతాలు వేరు. తాము చెప్పదలచినవిషయాలలో దేశభక్తి కవిత్వాన్ని ఒకానొకభాగంగా, గౌణంగా స్వీకరించడానికే వారికి అవకాశం చిక్కింది. ఇక ఈ గ్రంథం ప్రధానంగా ఆధునికాంధ్ర కవిత్వంపై జాతీయోద్యమప్రభావాన్ని నిరూపించడానికే ఉద్దిష్టమైంది.

ఇటువంటి పరిశోధనావస్తువుకు విషయసేకరణే చాల ప్రధానమయింది. దేశభక్తి కవిత్వం అనగానే ముఖ్యులయిన కవులు కొందరే జ్ఞప్తికొస్తుంటారు. అనాదృతులై ఎందరో మరుగున పడిపోయివుంటారు. దాన్ని దృష్టిలోపెట్టుకొని జాతీయోద్యమాలవల్ల ప్రభావితులై కవితలను వెలయించినవారిలో సుమారు నాల్గువందల మంది కవుల్ని, వారి కవితలను ఇందులో పరామర్శించడం జరిగింది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

విషయానుక్రమణిక

ప్రవేశిక xiii

ఒకటవ ప్రకరణం 1-24

1. సాహిత్యం - సమాజం 3
2. ఆంగ్ల సాహిత్యం - సాంఘిక పరిస్థితులు 7
3. ఆంధ్ర సాహిత్యం - సాంఘిక పరిస్థితులు 11

రెండవ ప్రకరణం 25-56

ప్రపంచ సాహిత్యాలు - దేశభక్తి కవిత్వం

1. గ్రీకు సాహిత్యం 27
2. ఫ్రెంచి సాహిత్యం 28
3. జర్మన్ సాహిత్యం 30
4. చైనా సాహిత్యం 31
5. చెకొస్లవేకియా సాహిత్యం 33
6. ఐర్లాండ్ సాహిత్యం 34
7. రష్యా సాహిత్యం 36
8. అమెరికన్ సాహిత్యం 38
9. ఆంగ్ల సాహిత్యం 40
10. స్వేచ్ఛాగీతాలు 43
11. సాధారణ లక్షణాలు 50
12. ప్రాచీన భారతీయ వాఙ్మయంలో 'దేశభక్తి' 52

మూడవ ప్రకరణం 57-91

1. జాతీయత 59
2. భారత జాతీయత - స్వాతంత్ర్యోద్యమ చరిత్ర 62

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

3. జాతీయ చైతన్యం - ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామాలు 65
4. ప్రజావాహినిలో చైతన్యం కల్గించిన వ్యక్తులూ - సంస్థలు 68

నాల్గవ ప్రకరణం 93-110

1. జాతీయోద్యమ కవిత్వం - ప్రారంభదశ 95

ఐదవ ప్రకరణం 111-183

కావ్య సాహిత్యం

1. నాయకస్తుతి కావ్యాలు 113
2. నాయక స్మృతికావ్యాలు 134
3. ప్రబోధాత్మక కావ్యాలు 143
4. అస్పృశ్య నిరశన సంబంధ కావ్యాలు 155
5. పరోక్ష ప్రభావిత కావ్యాలు 165

ఆఱవ ప్రకరణం 185-248

1. పద్య ఖండకావ్యాలు 187
2. పద్య ఖండికలు 225

ఏడవ ప్రకరణం 249-291

1. గేయ ఖండకావ్యాలు 251
2. గేయ ఖండకావ్య సంకలనాలు 252
3. గేయ ఖండికలు 285

ఎనిమిదవ ప్రకరణం 293-303

1. శతకాలు 295
2. దండకాలు 301

తొమ్మిదవ ప్రకరణం 305-326

1. కీర్తనలు, పదములు, భజనపాటలు, హరికథలు మొదలైనవి 307

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పదియవ ప్రకరణం 327-382

1. ఆంధ్ర జాతీయోద్యమం - రాష్ట్రస్థాపన 329
2. ఆంధ్రాభిమాన కవిత్వం 332
3. జాగృతి (Awakening) 334
4. ఉత్థానము (Uprising) 340
5. సాధన 370

పదకొండవ ప్రకరణం 383-399

1. తెలంగాణా ఆంధ్రోద్యమం 385
2. సంఘర్షణాత్మక కవిత్వం 388
3. సమైక్యతత్త్వ కవిత్వం 395

పన్నెండవ ప్రకరణం 401-420

1. జాతీయోద్యమం - అభ్యుదయ కవులు 403
2. జాతీయోద్యమాలు - కవుల దృక్పథ పరిణామం 407
3. ఉద్యమ కవిత్వం - విలువలు 415

ఉపసంహారం 421

ఉపకరించిన గ్రంథాలు 432

అనుబంధం 449

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఒకటవ ప్రకరణం

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఒకటవ ప్రకరణం

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

1.1 సాహిత్యం - సమాజం

ఆధునికాంధ్ర కవిత్వంపై జాతీయోద్యమప్రభావాన్ని పరిశీలించి పరామర్శించే ముందు రెండువిషయాలు చర్చించడం అవసరం. (1) సంఘానికి సాహిత్యానికి గల సంబంధం, (2) భారతీయ స్వాతంత్ర్యోద్యమ స్వరూపం.

"మానవ సమాజం, సాహిత్యం—ఇవి రెండూ ఆధార - ఆధేయ సంబంధం గల వ్యవస్థలు. సమాజంయొక్క నాగరకత సంస్కృతులకు ముఖ్యలక్షణం సాహిత్యం. ఈనాడు సాహిత్యంలేని నాగరక మానవసమాజం లేదు. సాహిత్యం సమాజాన్ని ఆశ్రయించి అనుగమించినా, కొన్ని ఘట్టాల్లో సాహిత్యమే సమాజం యొక్క పురోగతికి చోదకమౌతుంది."[1] అందుచేత ఈ రెండువ్యవస్థల్నీ విడదీసి చూడలేము.

"It is a truism to say that there is an intimate connection between literature and life. It is, in fact, life which is the subject matter of literature or in other words, life provides the raw material which the writer moulds into an artistic form. Literature is intimately related not only to life but to society as well. Society influences literature in many ways and the relationship of literature to society is integral and pervasive."[2]

పాశ్చాత్య విమర్శకుల దృక్పథంకూడా ఇట్టిదే.

"Poets express the influence of society or nature upon their own minds, communicates itself to others, and gathers a sort of reduplication from the community."[3]

"Literature is a vital record of what men have seen in life, what they have experienced of it, what they have thought and felt about those aspects of it which have the most immediate and enduring interest for all of us. It is thus fundamentally an expression of life through the medium of language."[4]

ఆధునికకాలంలో వీటిరెంటిని విడదీసి చూడడానికి వీలులేదు.

"Today literature and art are changing from the science of man into a social science reflecting in artistic images the life both of individuals and groups of people and entire nations."[5]

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అందుచేత కవికి కాలంకోపు ఎత్తుకోవడం తప్పనిసరి అయింది.

" The poet should be in the vanguard of his times."[6]

పై అభిప్రాయాలన్నీ సాహిత్యానికీ సంఘానికి ఉన్న అవినాభావసంబంధానికి నిదర్శనాలు. ఈసంబంధం ఏ దేశ సాహిత్యానికైనా అన్వయించే మూలభూతమైన అంతస్సూత్రం. సాహిత్యం సంఘంయొక్క ప్రతిబింబం అని ఎందరో అన్నమాట, ఉన్నమాట.

కవి భావాంబర విహారి మాత్రమేకాదు. ప్రధానంగా సంఘజీవి. సమాజంలో వివిధరంగాలలో జరుగుతున్న పరిణామాలకు అంటకుండా 'తామరాకుపై నీటిబొట్టు' లా ఏరచయితా ఉండలేదు. అతనిహృదయం బిగించిన వీణతీగ. సాంఘిక చైతన్యానికి అది స్పందిస్తుంది. కవి విశ్వవేదనలను తనలో పలికిస్తాడు. తన వేదనావేదాన్ని విశ్వానికి విప్పి చెబుతాడు.

"నేను సైతం - విశ్వ వృష్టికి
అశ్రు వొక్కటి - ధారపోశాను;
నేను సైతం - ప్రపంచాబ్జపు
తెల్ల రేకై పల్లవిస్తాను;
నేను సైతం - విశ్వవీణకు
తంత్రినై మూర్ఛనలు పోతాను;
నేను సైతం - భువన భవనపు
బావుటానై పైకి లేస్తాను![7]

అని విశ్వనిర్మాణంలో కవిగా తన పాత్రను ఎలుగెత్తి చాటుతాడు శ్రీ శ్రీ.

ఏ దేశపు కవి అయినా తన ఉనికికి ఆధారమైన సంఘాన్ని విడిచి సాము చెయ్యలేడు. సంఘమే అతని నృత్యరంగం. '**To the poet earth is his home and heaven his hope**'! అంటారు సర్వేపల్లి రాధాకృష్ణ పండితులు. స్వర్గంకూడా ఆదర్శలోకానికి ప్రతీకేగాని వేరుకాదు. సంఘజీవి అయిన కవి సంఘాన్ని కాదని గంతలు కట్టుకొని ముందుకు పోలేడు. కవి సమాజంలోని న్యాయాన్యాయాలను చీల్చి చూపించే నిశితదృష్టి అలవరచుకున్నవాడు. ప్రజలహృదయాలలో ప్రవేశించి వారిభావాలను పుడిసిలిపట్టి, నిర్గమించి, నిగ్గుదేల్చి రూపకల్పన చేసేవాడు. ఆశల్నీ, ఆశయాల్నీ, ఆవేదల్నీ, ఆవేశాల్నీ అప్పటంగా అందించేవాడు. జాతి జీవితాన్ని దీపం

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పట్టి చూపేవాడు. తమోపటలాన్ని తరిమి కొట్టేవాడు. సంఘం నట్టింట్లో వెలుగుల విరజిమ్మేవాడు. ఆ వెలుగువెంట నడవమని జనతను శాసించగలవాడు.

ఒక సంఘంయొక్క తత్త్వాన్ని కవి నిరూపించగల్గినట్లు మరెవ్వరూ నిరూపించలేరు. అతనికి సంఘంలో ఉన్న సంబంధమే దీనికి కారణం. అతనిది అధికారిక వచస్సు.

'The poet's authority is greater because he is in close touch with his people and shares their daily excitements and dangers."[8]

ఒక కాలాన్ని ప్రభావితంచేసిన ఒకానొక స్థితి లేక శక్తి ప్రత్యక్షంగాగానీ, పరోక్షంగాగాని సమకాలీన కవులహృదయాలపై చెరగని ముద్ర వేస్తుంది. ఆ స్థితి లేక శక్తి అనే ఊర్వశి కవి కళ్ళముందు నాట్యం చేస్తుంది. ఆమె పదాల కదలిక కవి పెదాలమీద పలకక తప్పదు. ఎద కదలక నిలువదు. ఆమె ప్రతిచలనమూ అతని హృదయ మృదంగం మీద సరిగమలు పలికిస్తుంది. తనువు తూగాడిస్తుంది. అందుకే విమర్శకులు

"The dominant spirit of the hour, whatever that may be, will directly or indirectly reveal itself in his work; since every man, according to Goethe's dictum, is a citizen of his age as well as of his country, and since as Renan put it, 'one belongs to one's century and race even when one reacts against one's century and race."[9] అని అన్నారు.

సంఘంతో సంబంధంలేని కవిత ఉండనే ఉండదనీ చివరకు ప్రేమలేఖల్లో కూడా సమాజముద్రలు గోచరిస్తాయని అంటారు కొడవటిగంటి కుటుంబరావుగారు.

"లేఖనం రాకపూర్వమే మానవులు రచనలు ప్రారంభించారు. తొలికాలపు రచనలు ఋక్కులుగానో, గేయాలుగానో, శ్లోకాలుగానో, పద్యాలుగానో మనుషుల నోళ్ళద్వారా ప్రచారమయ్యాయి. ఆనాటినుంచి ఈనాటిదాకా జరిగిన రచనలన్నీ జీవితానికి, సమాజానికీ సంబంధించినవే. సామాజికులకోసం రచింపబడినవే. ఒక వ్యక్తికోసమే రాయబడి, చదవగానే చించివేయబడే ప్రేమలేఖ వెనకకూడా సామాజిక శక్తులున్నాయి. రహస్యప్రేమ సామాజికం. అలాగే ప్రాహ్రేయసికి రాసే బహిరంగ ప్రేమలేఖలలోకూడా సమాజం ప్రతిబింబిస్తుంది."[11]

సమకాలీన సమాజానికి కవి ప్రతినిధి అని గ్రహించాం. ఈ ప్రాతినిధ్యం వహించడానికి కవి దృష్టిలోను, ప్రవృత్తిలోను ఒక వైచిత్రి ఉంది. సామాన్యుడికి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అతనికీ ఒక అంతరం ఉంది. సామాన్యుడు చూచినవస్తువుల్నే, పరిస్థితుల్నే కవీ చూస్తున్నాడు. కాని గాలివాలుకు, ఏటిజాలుకు పరవసిస్తుంది కవి హృదయం. కుక్క-పిల్లలో, సబ్బుబిళ్ళలో, అగ్గిపుల్లలోకూడా కవితావస్తువును కనుగొంటుంది.

"సామాన్యునికి ప్రకృతి యథాస్థితిలోనే కనిపించును. కవి కది అపూర్వ సౌందర్య తుందిలముగా భాసించును. కవి భావనాచక్షువు మంటికి మింటికి నడుమ నున్న సమస్త వస్తువుల పరిశీలించును. గాలిలో తేలిపోవు ఊహలకు కవి లేఖిని నామరూపములు సమకూర్చును. జీవిత మను జిలుగు తెరను తొలగించి సత్యమును శోధించగలశక్తి కవుల కున్నది."[11]

ఈ నిశిత పరిశీలనాశక్తినే ప్రాచీనులు దార్శనికత అన్నారు. "విచిత్రభావ ధర్మాంశతత్త్వ ప్రఖ్యాతదర్శనం" అని. వస్తుధర్మ పరిశీలనం నిశితంగా చేయడమే కవిలోని ప్రత్యేకత. కవి క్రాంతదర్శి. అంటే గత పరిస్థితుల అవగాహన, వర్తమాన పరిస్థితుల అనుభవం రెండూ ఉండి భవిష్యత్తుకు మంచిమార్గాన్ని సూచించగలగడమే దార్శనికత. తన కళ్ళముందున్న ప్రాపంచిక స్థితిగతుల్ని చూడలేక ఊహల ఉయ్యాలల్లో స్వర్గంవైపు కళ్లు విప్పడం క్రాంతదర్శనం కాదు. నిశితదృష్టితో సంఘాన్ని పరిశీలించి దాని చైతన్యానికి కవి విద్యుత్తుగా ఉపకరిస్తాడు. సంఘంలోని ఆశల్ని-నిరాశల్ని; ఆశయాల్ని - ఆచారాల్ని; సుఖాల్ని - దుఃఖాల్ని; ఆనందాల్ని - ఆవేదనల్ని లీనం చేసికొని మంచిమార్గాన్ని చూపిస్తాడు. పరిస్థితుల అవగాహనకు అవసరమైతే తానూ ప్రత్యక్షంగా పాల్గొనవలసివస్తుంది. కవికి కేవలం ప్రతిభ ఉంటేనే చాలదని పరిస్థితులపట్ల సానుభూతి, నిబద్ధత అవసరమని అర్థం.

మానవజీవితం చలనశీలమైందని చెప్పడంలో అభిప్రాయభేదం లేదు. కాని కొన్నిసమయాల్లో సంఘం స్తబ్ధుగా ఉండొచ్చు. కొన్నిసమయాల్లో అధిక చలనశీలమైంది కావొచ్చు. అటువంటిసమయాలలో కవుల కలాలకుకూడా పదునెక్కుతుంది.

"ఏకదేశం సాంఘికంగాగాని, మతవిషయకంగాని, రాజకీయంగాగాని అలజడికి పాలైనప్పుడు మనుష్యుల హృదయాలు ఏకవిధంగా కలత చెందుతై, ఆ కలత చిత్రకారుల చిత్రాలలోనూ, కవుల గ్రంథాలలోనూ ప్రతిబింబిస్తూ వుంటుంది."[12] గుండెల్ని కదిలించే రచనకు గుండెల్ని కదిలించే సంఘటన ప్రేరేపకమౌతుంది.

" A revolution may provide some enthralling subjects for poetry, and we should expect powerful response to it. The early years of the Russian Revolution certainly released many unsuspec-

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ted talents and provoked from all angles an abundant and exhilarating poetry."[13]

సంఘంలో ఉద్ధృతమైన చలనం కలిగినప్పుడు కవి దాన్ని ఆధారం చేసుకుని సంఘానికొక తోజు ఇస్తున్నాడు.

కవిత్వానికి సంఘానికి అవినాభావ సంబంధముందనీ, కవి సంఘంయొక్క ప్రతినిధి అనీ, దాని ప్రభావంనుండి తప్పించుకోలేడనీ, సంఘంలోని చైతన్యమే కవికి ప్రేరేపకమౌతుందనీ తెలుసుకున్నాం.

1.2 ఆంగ్లసాహిత్యం - సాంఘిక పరిస్థితులు

సాహిత్యానికీ సంఘానికి గల అవినాభావసంబంధం ఏ దేశ సాహిత్యచరిత్ర చూచినా విశదమౌతుంది. ఆయా కాలాల్లోని సాంఘికపరిస్థితులు సాహిత్యంలో ఏవిధంగా ప్రతిబింబిస్తాయో దిఙ్మాత్రంగా ఆంగ్లసాహిత్యాన్ని, ఆంధ్రసాహిత్యాన్ని ఆధారంగా తీసుకొని పరిశీలిద్దాం,

ఆంగ్లసాహిత్యంలో తొలి రచయితగా ప్రసిద్ధికెక్కినవాడు **'Geofrey Chaucer' (1340 ?-1400).** ఛాసర్ వ్రాసిన **The Canterbury Tales** అనే గ్రంథంలో ఆ కాలపు ప్రజాజీవితమంతా ప్రోది చేసికొన్నది. ఆకాలపు ఆంగ్లేయుల జీవితవిధానాలు, ఆచారాలు, అభిప్రాయాలు, విశ్వాసాలు, వేషభాషలు అన్నీ ఈ గ్రంథంలో ప్రతిబింబితమై వున్నాయి.

" He (Chaucer) looked face to face at the spectacle of men and set himself to reproduce it directly. He made himself the painter of life."[14] అంటారు కెజామియాన్.

యూరపులో రాయబారిగా సంచరించిన అనుభవం, సంఘాన్ని అర్థం చేసుకో దానికి ఆయనకు అవకాశం ఇచ్చింది. మధ్యతరగతి మందహాసాల అట్టడుగున దాగిన బాధకూడా ఆయన రచనల్లో కనిపిస్తుంది. రాజదర్బాలే కాక అట్టడుగునవున్న సామాజికుణ్ణికూడా అర్థం చేసుకున్నవాడు ఛాసర్.

ఛాసరే కాదు ఆ యుగంలోని ప్రతి కవీ సమకాలీన జీవితంలోని ఒక అంశాన్ని తమ కవిత్వాల్లో ప్రతిబింబింపచేసిన వాడే. **Langland** పురోహితుల (clergy) పాపిష్టి బ్రతుకును బట్టబయలు చేస్తాడు. **Wycliff** మతమౌఢ్యాన్ని నిరూపించి దాన్ని

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఎలా మరమ్మత్తు చేయాల్నో మార్గంకూడా సూచిస్తాడు. Gower సామాన్య రైతుల ప్రగతినిచూచి ధనికస్వాముల హృదయాలు ఏవిధంగా దడదడలాడినవో నిరూపిస్తాడు. Barbour స్కాట్లండు దేశీయుల దేశభక్తిని కీర్తిస్తాడు.

ఆంగ్లసాహిత్యచరిత్రలో ఎలిజబెత్ మహారాణి పాలించినకాలం స్వర్ణయుగం. ఆకాలంలో ఆంగ్లసంఘం పొందిన ప్రతిభా గౌరవోన్నతులన్నీ Edmund Spenser (1552-99) రచించిన 'The Fareie Queene' అన్న గ్రంథంలో ప్రతిబింబిస్తాయి.

"His mind looked on and beyond the court to the people, to their superstitions and faiths, and he had even the grave moral aim of improving the England which he loved."[15]

సామ్రాజ్యస్థాపనం, సాగరయానం విశేషంగా జరిగిన కాలమది. అందుచేతనే Drayton (1563-1631), Samuel Daniel (1562-1619) రచనల్లో అంతర్యుద్ధాల చరిత్రలు, Shakespeare (1564-1616) ప్రభృతులరచనల్లో సాహసచరిత్రలు చోటు చేసుకున్నాయి. ఆకాలపు జాతౌన్నత్యం సాహిత్యాభ్యుదయానికి హేతువైనది.

తర్వాతశతాబ్దంలో ఆంగ్లసమాజంలో భోగపరాయణత్వం, అసభ్యశృంగారం పెచ్చు పెరిగిపోయినాయి. నైతికపునరుద్ధరణానికి ప్యూరిటన్ ఉద్యమం బయలు దేరింది. నిరాడంబరజీవనం, ఉన్నతభావన ఆదర్శాలయినాయి. ఇవన్నీ మిల్టన్ (1608-74) కవిత్వంలో కనుపిస్తాయి. మంచికి స్థానంలేనిలోకంలో దాన్ని ప్రతిష్ఠించడానికి మిల్టన్ కవిత్వంద్వారా సాధన చేశాడు. ప్యూరిటన్ ఉద్యమం ఆయనమీద ఎంతో ప్రభావాన్ని నెరపిందనాలి.

"He saw life as a struggle, the puritan struggle, for the survival of the good as the virtuous,"[16]

సాంస్కృతిక పునరుజ్జీవనయుగ ప్రభావం **(The age of Renascence)** ఫ్రాన్స్‌మీదకన్నా ఇంగ్లాండుమీద విచిత్రంగా కనుపిస్తుంది. ఫ్రాన్స్‌లో ధనికస్వాముల చేతిలోవున్న ఈ ఉద్యమం ఇంగ్లాండులో జనత చేతిలోకి వచ్చింది.

"While in France the renascence was eminently aristocratic, in England it was always regardful of the masses."[17]

ఆనాటి సాహిత్యంలో జాతిచరిత్ర, గాథలు, ఆచారాలు పురాప్రశస్తి సమ్మానం పొందుతూ వచ్చాయి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

థామస్ మూర్ **Thomas Moore, (1478-1536),** ఇంగ్లీషులో వ్రాయక పోయినా అయన **'Utopia'** అనే గ్రంథం ఆంగ్లభూమిలో మానవతావాదానికి బీజావాపన చేసింది. భావవిప్లవాన్ని కల్గించి, పాతంటే రోతను కలిగిస్తాడు. వీరశిఖామణులన్నా, వీరత్వమన్నా ఆయనకు ఒళ్లు మంట. మానవతావాదిగా యుద్ధమన్నా సైనికులన్నా ఈసడించుకుంటాడు. తానూహించిన ఆదర్శసంఘంలో మంచికి తప్ప చెడుకు తావులేదంటాడు. ఒకర్నొకరు దోచుకోవడం, వస్తువుల్ని దాచుకోవడం, సోమరిపోతుగా జీవించడం, తామసప్రవృత్తితో తోటివాణ్ణి హింసించడం, ఉండకూడదంటాడు. నవీనయుగాల్లో సంఘాన్ని ఆవరించిన ఆదర్శభావాలన్నీ ఆయనలోనే పొటమరించాయి.

శామ్యుల్ డేనియల్ (1562-1619) గొప్ప దేశభక్తుడు. తన మాతృభూమి ప్రపంచదేశాల్లో అగ్రగామిగా నిలవాలని కలలు గంటాడు. ఆ కలలు నిజమైనసంగతి కాలం గుర్తించింది. వర్తమాన ఆంగ్లసంఘ పురోగతిని గుర్తించి భవిష్యత్తును ఊహించిన దార్శనికు డాయన.

"Patriotism was Daniel's dominant feeling and it led him to devote his capital effort to the history of his country"[18]

18 వ శతాబ్ది పూర్వార్ధంలో **Addison** (1672-1729) వ్యాస సాహిత్యమంతా సంఘాన్ని తీర్చి దిద్దడానికి వెలువడిందే. వ్యంగ్యంగా ఆంగ్లసంఘ ఉచ్చ నీచ స్థితులన్నింటినీ అద్దంలో చూపిస్తాడు. ఉత్తరార్ధంలో **Goldsmith, Burke, Gibbon, Cowper, Robert Burns** మొదలైనవాళ్లు ప్రముఖులు. **Goldsmith** 'సిటీనైట్ పీస్' సరాసరి సంఘంలోంచి అందుకున్నవస్తువే. నగర నాగరికజీవితం వెనుకవున్న నైచ్యం అంతా ఇందులో నాట్యమాడింది. బర్క్ రాజ్యాంగవేత్త, మహా మేధావి. 'ది ఫ్రెంచి రివెల్యూషన్', 'ది అమెరికన్ రివెల్యూషన్' అనే రెండు రాజకీయ విప్లవాల సందర్భంలో ఆంగ్లేయులపాత్రను విమర్శిస్తాడు. కౌపర్ తన 'ది టాస్క్' అనే కావ్యంలో బీదసాదల జీవితాన్ని చక్కగా చిత్రిస్తాడు.

ఫ్రెంచి విప్లవం ప్రపంచంలోనే ఒక మహత్తర భావవిప్లవానికి పునాది వేసింది. ఆంగ్లరచయితల్లోనూ ఆ మార్పు బలంగా కనుపిస్తుంది. స్వేచ్ఛాప్రయత్నం, సామాన్యమానవుల సుఖదుఃఖాల చిత్రణం ఈకాలపు రచనల్లో ప్రధానంగా ప్రతిబింబిస్తాయి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పెట్టుబడిదారివర్గాల పలుకుబడి పూర్తిగా సన్నగిల్లిందని చెప్పలేంగాని మధ్య తరగతివాడి మాటకు మాన్యత హెచ్చిందనిమాత్రం చెప్పవచ్చు.

ఈ ఉద్యమప్రభావం బర్న్స్ (Burns, 1759-96) మీద అధికంగానే కనుపిస్తుంది, సర్వమానవసమత అతన్ని చుట్టుముట్టి 'చర్చి' మతాధిపతుల్ని విమర్శించేటట్లు చేసింది.

"His (Burns) poetry breathes a spirit of irreverence; he spares neither church nor clergy; his independent beliefs do not feel bound by orthodox faith "[19]

కాల్పనికోద్యమపిత రూసో ప్రతిపాదించిన **'Revolutionary Naturalism, Humanism** పాశ్చాత్యసంఘాన్ని కదిలించి వేసినవి. ఈయన **'Social Contract'** అనే గ్రంథం మానవులందరూ సమానులే అనే సిద్ధాంతాన్ని ప్రతిష్ఠించింది. ఈ రూసో మానవతావాదం ఇంగ్లీషు కాల్పనికోద్యమంపై బలమైన ముద్రవేసింది. సాంఘికసమస్యల నాలోచించడం, ప్రకృతివైపుకు దృష్టి మరల్చడం అనేవి కావ్యాదర్శాలుగా భావించి రచించిన కాలరిడ్జ్, వర్డ్సువర్తుల మీద ఈ కాల్పనికోద్యమ ప్రభావం మెండుగా కనుపిస్తుంది.

స్కాట్, బ్లేక్, షెల్లీ, బైరన్ మున్నగువారుకూడా ఈ ప్రవాహంలో ఈదులాడినవారే. ఈ యుగ కవితాలక్షణాన్ని నారాయణరెడ్డిగారు ఈవిధంగా నిరూపించారు.

"ఇంగ్లీషు కవిత్వచరిత్రలో కాల్పనిక కవిత్వము విశిష్టమైనస్థానము కలిగియున్నది.... కాల్పనిక కవులు కవిత్వమునకు ప్రాణభూతమైన కల్పన **(Imagination)** కగ్రతాంబూల మిచ్చిరి. సౌందర్యముతో అద్భుతత్వమును సమ్మేళనమొనర్చిరి. నేపథ్యములో నిలిచిపోయిన ప్రకృతిని రంగస్థలముపైకి తెచ్చిరి. సామాన్యవస్తువులకు మాన్యత నిచ్చిరి. అనాదృత విషయములకు ఆసనము వేసిరి."[20]

కవిత్వం ఈరూపాన్ని పొందడానికి సంఘంలో రూసో మానవతావాదం గడించిన మాన్యతే కారణమని చెప్పుకోవచ్చు.

ఇక రానురాను శాస్త్రపరిశోధనలఫలితంగా హేతువాదం ముదిరిపోయింది. మానవుల్లో ఏర్పడిన దుర్భర మానసికవ్యథల నన్నింటినీ ఆర్నాల్డు, ఇలియట్ మొదలైనవారు సునిశితంగా వర్ణించారు. ఈవిధంగా తరతరాలనుండీ సమకాలీన సామాజిక భావవీచులు పాశ్చాత్యసాహిత్యంలో ప్రస్ఫుటంగా కనుపిస్తున్నాయి. పాశ్చాత్య

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సాహిత్యాన్ని సుందరభవనంగా నిర్మించడంలో భాగస్వాములైన మహామహులెందరో ఉన్నారు. వారందర్నీ వేరువేరుగా పేర్కొనడానికి అవకాశంగాని, అవసరంగాని లేదు.

"Poet is the noblest specimen of his age" అనే కార్లైల్ వచనానికి ఉపోద్ఘాతకంగామాత్రమే కొందరిని స్మరించడం జరిగింది. అంతమాత్రాన మిగిలిన కవులకూ సంఘానికి సంబంధం లేదన్న పొరపాటు పడలేం.

కవిలో ఒక మహత్తరశక్తి నిబిడీకృతమై వుంది. అది జీవనస్రవంతిలోని నిజాన్ని నిరూపించాలేగాని ప్రక్కదారులకు మళ్లించరాదంటాడు పాస్టర్‌నాక్. "We have forgotten" says Pasternak "that it is in our power to do one thing and that is not to distort the living voice of life."[21]

నిబద్ధత అధికమయ్యేకొద్దీ కవిత్వం ప్రాణవంతమౌతుంది. కవి తనకున్న ఈ శక్తిని వృథాచేసికొనక సంఘచైతన్యానికి ఉపకరించాలి.

"The poet's voice should be the voice of life. It is this which speaks through him with a greater force than through other men and passes from him to a whole society whose undiscovered feelings he illuminates and makes real."[22]

ఇతరులకంటె కవికి ఉద్వేగం వుంది. ఉపాయం వుంది. అది తనకూ తను జీవించే సంఘానికి ఉపయుక్తం కావాలని కోరుకుంటాడు కవి. సంఘానికి ఉపయుక్తం కాని కవి మాట ఎడారిలో కేకవంటిది.

1-3 ఆంధ్రసాహిత్యం - సాంఘిక పరిస్థితులు

ఇంతవరకు ఆంగ్లసాహిత్యచరిత్రను ఆధారంగా తీసుకొని సాహిత్యానికీ సంఘానికి ఉన్న సంబంధాన్ని స్థూలంగా పరిశీలించాం. ఆంధ్రసాహిత్యంలో ప్రాచీన యుగాల్లోకూడా తత్కాలీనసమాజం ఏవిధంగా ప్రతిబింబితమైందో రేఖామాత్రంగా పరిశీలిద్దాం, ఈ ప్రయత్నపరిధిలోకి ప్రాచీనకవులందరినీ తీసుకరాదలచలేదు. కొందరిని మాత్రమే ఉదహరిస్తాను.

నన్నయనాటినుండి ప్రబంధయుగ ప్రారంభంవరకు కావ్యాలు వెలువడినా, పురాణాలు వెలువడినా ప్రాయికంగా అనువాద గ్రంథాలేగాని స్వతంత్రకావ్యాలు కావని మనకు తెలుసు. పాలకురికి సోమనాథుని బసవపురాణం, పండితారాధ్య చరిత్ర. కొంత వరకు నన్నెచోడుని కుమారసంభవం ఇందుకు అపవాదాలు కావచ్చు. అనువాద కవులకు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

స్వతంత్రత తక్కువ. అట్టి గ్రంథాలవెనుక ఉండేది ఆనాటి సమాజం కాదు. అటు వంటి పరిస్థితుల్లోనూ సమకాలీన సామాజికపరిస్థితులు ఏవిధంగా ప్రభావాన్ని నెరపు తవో తెలుసుకోవడం అవసరం,

నన్నయకు ముందటి ఆంధ్రసాహిత్యస్థితిని, సంఘస్థితిని పరిశీలిస్తే నన్నయ భారతాంధ్రీకరణ చేపట్టవలసిన అవసరం అవగతమౌతుంది.

సంస్కృతభాషలో రచింపబడ్డ పురాణాలు, కావ్యాలు జనసామాన్యానికి సులభ బోధకాలు కాలేకపోయినాయి. ఈ రహస్యాన్ని గ్రహించి జినుడు, గౌతమబుద్ధుడు ప్రజావ్యవహారమైన భాషలో ధర్మోపదేశం చేయడాని కారంభించారు. ప్రజాహృద యాన్ని సులభంగా ఆకర్షించడానికి ప్రాకృతభాషాభేదమైన పాలీభాషలో దమ్మపదం, బుద్ధజాతక గాథలూ వెలువడ్డాయి. ఈ మార్పుతో దేశభాషలకు గౌరవమేర్పడింది. అవి నవచైతన్య విలసితాలైనాయి. పదవశతాబ్దికిముందే దక్షిణదేశంలో తమిళ కర్ణాటసాహిత్యాలు ననలెత్తి పుష్పించ నారంభించాయి, తమిళంలో తొల్కాప్పియమ్, తిరుక్కురళ్‌వంటివి క్రీస్తుకు పూర్వమే వెలువడ్డాయి. క్రీస్తుతర్వాత శిలప్పదికారమ్, మణిమేకలై మొదలైనవి వెలశాయి. పెరిందేవనార్ భారతాన్ని రచించారు. కన్నడ భాషలో కవిరాజమార్గం వంటి లక్షణగ్రంథాలు పంపభారతంవంటి ప్రౌఢకావ్యాలు వెలువడ్డాయి.

తూర్పుచాళుక్యుల ఆధిపత్యం సుస్థిరమై, పరరాజుల దాడులనే పెనుతుపానుల నుండి విముక్తి పొందింది ఆంధ్రదేశం. అంతవరకు ఆంధ్రులు రాజరాజనరేంద్రుడు చెప్పినట్లు భారతాన్ని "బహుభాషల బహువిధముల బహుజనములవలన వినుచు" తృప్తిపొందుతున్నారు, భారతాన్ని తెలుగులోకి అనువదిస్తే బాగుండునన్న తాపత్రయం అధికమైంది. అప్పటికే ఆంధ్రులకు ఆంధ్రభాషమీద ఆంధ్రభూమిమీదా నూత్నాభి మానం పుట్టుకొచ్చింది. నన్నయ ఉభయభాషా కావ్యరచనాభిశోభితుడు. అయినా సంఘంలో ఆంధ్రభాషమీద ఏర్పడిన మమకారమే అతణ్ణి భారతానువాదానికి ప్రోత్స హించిందనాలి.

భాషవిషయంలోకూడా ప్రజలకు సన్నిహితం కావాలనుకున్నవాడే నన్నయ. సంఘంలోని మత పరిస్థితుల ప్రభావం, సామాన్యప్రజల అవసరం తీర్చడానికే భారతం వ్రాశాడు. దేవభాషను కాదని దేశభాషలో భారతాన్ని తీర్చిదిద్దడానికి నాటి సంఘమే కారణం, సంఘంమీద అభిమానంవున్న రాజరాజు కారణం. సంఘంలో

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కట్టుబాట్లు సన్నగిల్లుతున్నాయనీ వైదికేతరమతాల్లో కలసిపోవడం అధికమౌతోందని గ్రహించినవాడు రాజరాజు. రాజుగా ధర్మరక్షణ చేయవలసినబాధ్యతను గ్రహించిన వాడు రాజరాజు. ఆయన చేసిన వేదమత ఉద్ధరణ మంచిదా కాదా అనేది ఇక్కడ ప్రమేయం కాదు. ఆంధ్రసాహిత్యాన్ని సంఘానికి అందికలోకి తెచ్చాడనేదే ప్రస్తుతం స్తుతింపదగింది.

తమ చేతుల్లోంచి ప్రజలు పారిపోతున్నారనీ, దానికి కారణం భాషేననీ తెలుసు కున్నప్పుడు ప్రజల భాషలోకి దిగిరావాలనే అపేక్ష కల్గింది. అందుకోసమై నన్నయను నియమించాడు రాజరాజు. ప్రత్యర్థుల్ని ఎరుర్కొని ప్రజల్లోకి వెళ్లిపోయాడు నన్నయ్య. వారిభాషలో వ్రాశాడు. అందుకు అనాదెంద రాటంకాలు కల్గించారో చెప్పలేం.

నన్నయకు పూర్వమే దేశిచ్ఛందస్సులో వ్రాయబడ్డ పద్యాలు సకృత్తుగా ఉండేవి. చాళుక్యరాజులు దేశభాషమీదవున్న అభిమానంవల్లనే తెలుగుభాషలో శాస నాలు వేయించడానికి ప్రయత్నించారు.[23] అంతేగాని దేశభాషయైన తెలుగులో కావ్యాలు వ్రాయడాని కానాటి కవులెవ్వరూ సాహసించలేదు. రాజరాజనరేంద్రుని పూనికతో నన్నయ కథానాయకుడైనాడు.

నన్నయ వైదికమతాభిమాని. అప్పటికే చైతన్యరహితాలై పట్టు వీడుతున్న బౌద్ధ జైన మతాలస్థానంలో వైదికమతాన్ని స్థాపించవలెననియే అతని ఆకాంక్ష. ఆకాలంలో సంఘానికి మతానికి ఎంత సాన్నిహిత్యసంబంధముండేదో చెప్పలేం. మతం నాశనమౌతుందంటే సంఘం నాశనమౌతుందనే భావించేవారు. అందుచేతనే మతోద్ధరణకు తద్వారా సంఘోద్ధరణకు రాజరాజు, నన్నయ కంకణధారులైనారనాలి.

"వ్యావహారిక భాషామూలమున వైదికమతమును ప్రజాంగీకారమును పొందిం చిన మహానుభావుడు నన్నయ్య. ఆంధ్రమహాభారతము రచయింపబడినతోడనే ఆర్య ధర్మ సాంప్రదాయములు ప్రజలకు సులభముగ నర్థము కాజొచ్చెను."[24]

అన్న ఖండవల్లి వారిమాటలు ఇచ్చట పేర్కొనదగ్గవి. ఆనాటి సాంఘిక రాజకీయ పరిస్థితులన్నీ నన్నయ భారతంలో ఏవిధంగా ప్రతిబింబిస్తున్నాయో ఖండవల్లి లక్ష్మీరంజనంగారొక బృహద్వ్యాసం ద్వారా నిరూపించారు. (చూడు: లక్ష్మీరంజన వ్యాసావళి, పుట-13 నుండి 36 వరకు).

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నన్నెచోడుని కవిత్వధ్యేయం నన్నయకంటె భిన్నమైంది. మిత్రసమ్మితమైన పురాణాలకన్నకాంతా సమ్మితమైనకావ్యము ఉపాధేయమైన కాలం. సంఘతత్త్వం లోనే ఒక మహత్తరమైన భావవిప్లవం-జీవితాల్లోని ఆనందాంశను మాత్రమే గ్రహించడం వచ్చింది. దానికి తగినట్లే అలంకార, రస, వర్ణనాప్రాధాన్యాలైన కావ్యాలు రావడం ప్రారంభించాయి. దీన్ని తొలిసారిగా గ్రహించినవాడు నన్నెచోడుడే. కథను గాలికివదిలి తను నిరూపించదలచుకున్న సిద్ధాంతాన్ని (మతాన్ని) మహోన్నతంగా నిర్మాణంచేయడం, నిర్మూలించాలనుకున్న సిద్ధాంతాన్ని నిరసించడం, చేశాడు. ప్రజలలో బలవత్తరంగా చోటుచేసికొన్న శైవపారమ్యాన్ని పారము ముట్టేటట్లు వర్ణిస్తాడు. కుల, వర్గ రహితమైన సాంఘికవ్యవస్థకు శివకవులే దోహదం చేశారన వచ్చు. ఈవిధంగా సంఘతత్వాన్ని అవగాహనచేసికొని రచన చేసినవాడు నన్నెచోడుడు.

ప్రజల భాషకోసం తాపత్రయపడ్డాడు నన్నెచోడుడు. దాన్ని జాను తెనుగు అన్నాడు. దానిరూపాన్ని తనకావ్యంలో చక్కగా నిరూపించలేకపోయినా దానిమీద వున్న మమకారంమాత్రం పొగడదగింది. అది 'జన' తెనుగు అన్నంతప్రేమ వుండేది ఆయనకు. సరళమైన భావాలు, జాను తెనుగు రెండూ సామాన్యులకు మాన్యాలవుతాయని ఆశించాడు. "ఏది ఒకానొక దుర్బోధక విషయమునుగూడ సామాన్య జనులకుసైతము సుబోధకముగా, సుప్రసన్నముగా అందించునో అది జాను తెనుగు." [25]

జనవ్యవహారంలో నలిగిన భాషే జాను తెనుగు. అంతేగాని అచ్చ తెనుగూ కాదు, అందమైన తెనుగూ కాదు. అందం ఎప్పుడొస్తుంది? అధికప్రచారం పొంది నప్పుడు. అందరినోళ్ళల్లో నలిగినప్పుడు. ప్రచారమనే సానరాళ్ళపై రాపిడి పడ్డప్పుడు. నిఘంటువుల చీకటికొట్లనుండి నడిచి నడిబజార్లో అడుగు పెట్టినప్పుడు. ఏది ఏమైనా ప్రజలకు సన్నిహితమైన భాషాసిద్ధాంతాన్ని లేవదీసి నన్నెచోడుడు సంఘానికి సన్నిహితమైనా డనవచ్చు. అంటే సంఘంలోని చలనానికి తానూ చలించాడని చెప్పవచ్చు.

నన్నెచోడునికాలపు సంఘపరిస్థితులు కుమారసంభవంలో ఏవిధంగా ప్రతిబింబిస్తున్నాయో ఉదాహరణపూర్వకంగా చక్కగా నిరూపించి తిమ్మావజ్ఝల కోదండ రామయ్యగారు, "నన్నెచోడుని కాలమునాటి సంఘ మెట్టి నాగరకత, సంప్రదాయము, జీవనవిధానము గలిగియుండెనో ఆయన కుమారసంభవములో కనుపించును. రాజ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శిఖామణియయ్యు నితడు కవిరాజశిఖామణికూడ నగుటచే సంఘములోని యన్నితర గతులవారి జీవనవిధానములను సూక్ష్మముగా బరిశీలించి యుండెనని చెప్పవచ్చును"[26] అంటారు.

నన్నెచోడుడు మాట అని ఊరుకుంటే పాల్కురికి దేశికి బాట వేశాడు, చోడునిలో మొలకెత్తిన దేశ్యాభిమానం పాల్కురికిలో రెమ్మలువేసి, కొమ్మలు సాచి పూచి, కాచి ఫలించింది.

"ఆరూఢ గద్య పద్యాది ప్రబంధ
పూరిత సంస్కృత భూయిష్ఠ రచన
మానుగా సర్వ సామాన్యంబుగామి."

ఎఱిగి సంస్కృత భాషాపరిష్వంగంనుండి తెలుగు వెలదిని విడిపించి సామాన్యుల మ్రోల నర్తింపజేశాడు. ప్రజలు నోరువిప్పి పాడుకోడాని కనువుగా రెండు పాదాల ఛందస్సైన ద్విపదలోనే కావ్యాలను వ్రాశాడు. "జానుతెనుంగు చర్చింపగా సర్వ సామాన్యమగుట కూర్చెద ద్విపదలు కోర్కెదైవార" అన్నాడు. సర్వసామాన్యం కావడం ఆయనకు ముఖ్యం. ఏ కొందరికోసమో కాదు ఆయన కవిత్వం. అందరి కొరకు కలం పట్టినవాడు—అందులోనూ తన విశ్వాసవలయంలోకి వచ్చే సంఘం కొరకు.

వస్తువరణంలోనే సోమన ప్రజాకవిగా కనిపిస్తాడు. ఆయనపాత్రలు దేవతలు కారు - మానవమాత్రులు. అందులోనూ అట్టడుగు ప్రజానీకానికి ప్రతినిధులు. బసవ పురాణం పురాణమని పేరేగాని సమకాలీన జీవనప్రతిబింబం. సామాన్యులలో వాడు కలోవున్న భక్తుల జీవితగాథలు సేకరించి బసవని జీవితకథాసూత్రాని కన్వయించాడు. పురాణగాథలను కాక సాంఘికగాథలను ఎన్నుకోవడంద్వారా ఆయన సంఘానికి చాల సన్నిహితుడైనాడు. బెజ్జమ్మ, ముగ్గవ్వ, కిన్నెర బ్రహ్మయ్య, కుమ్మరి గుండయ్య మొదలయినవారు బసవపురాణ మూలస్తంభాలు. సంఘజీవితాన్ని అద్దంలో చూపట్టే కావ్యాలు రచించాడు. ప్రజాఉద్యమాలకి ఆయన గ్రంథాలు వాహికలు, కాహళలు.

శైవ, వైష్ణవాలనే రెండు ఆబోతులమధ్య సంఘమనే లేగదూడ నలిగిపోతున్న కాలంలో సాహిత్యరంగంలో అడుగు పెట్టినవాడు తిక్కన్న. వాటిరెంటినీ ఒకే కాడి గట్టి వ్యవసాయం చేసినవాడు తిక్కన్న. ముట్టె బలిసిన ముర్రు ఆంబోతుల మకురు తనాన్ని, అలవార్చి అంకెకు తెచ్చినవాడు తిక్కన్న. రంకెల్తూ వేస్తూ సామాన్యుల్ని

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తన కాళ్ళకింద నలిపివేస్తూ గంతులేస్తున్న మతావేశం అనే మదపుటాంబోతును ముకుదాడువేసి ముక్కు చెద్దుగా తీర్చి దిద్దినవాడు తిక్కన్న. అంటే మతవిషయంలో ప్రజల కొరకు సమన్వయమార్గాన్ని సమర్పించినాడన్నమాట. మతమౌఢ్యంతో ప్రపత్తలు రక్తాన్ని ప్రవహింపచేసుకునే సమయంలో చల్లని గాలిగా వీచినవాడు తిక్కన్న. 12 వ శతాబ్దంలో బసవనిచే స్థాపించబడ్డ వీరశైవం ఒకవైపు, రామానుజుల వైష్ణవ మతం వేరొకవైపు, దక్షిణదేశంలో దావానలం రగిలించాయి. దానికితోడు 13 వ శతాబ్దంలో మధ్వాచార్యుల ద్వైతమత ప్రభంజనం వీచసాగింది. దానితో మతవైషమ్య మనే మహాగ్ని సెగలు పొగలు గ్రక్కింది. ఈ పరిస్థితి నిజంగా సామాన్యప్రజలకు పట్టదు. సగటుమనిషి ఎప్పుడూ ఒక పెద్దవాణ్ణి అనుసరించేవాడే! ఇటు కొందరు, అటు కొందరుగా వేర్పాటుచెంది మార్గం అగమ్యం చేశారు. అట్టిస్థితిలో దేశీయుల్ని సరైన మార్గంలో నడిపించడానికి పూనుకున్న మహామనిషి - మహామంత్రి తిక్కన్న. ఆ ఉద్యమం అంతగా అతణ్ణి ప్రభావితుణ్ణి చేసింది. ఆ మనీషి ఆ ఉద్యమం వికసనానికి అంతగా దోహదం చేశాడు.

భాషావిషయంగా చూచుకున్నా అతడు ప్రజల మనిషే. నన్నెచోడుడు ప్రతిపాదించిన జాను తెనుగు సిద్ధాంతాన్ని లక్ష్యరూపంగా పాటించినవాడు తిక్కన. పలుకుబడిలో, ఊహలో, సంభాషణల్లో, అచ్చమైన దేశితనాన్ని వెలార్చినవాడు. దేశికి వెల తెచ్చినవాడు. అందుకే ఖండవల్లివారు "తిక్కనామాత్యుని భారతము చదువునప్పుడు ....అంతయు తెనుగుమయమైన వాతావరణములో నున్నట్లు తోచును"[27] అన్నాడు.

సమకాలీన సమాజజీవితాన్ని సమగ్రంగా చిత్రించడంలో శ్రీనాథుని నేర్పు కొనియాడదగింది, చారిత్రకమైన వీరగాథనువ్రాసి అపూర్వంగా నిలిచిపోయాడు. పల్నాటి వీరగాథ సంఘచరిత్రే. కుతంత్రాల పద్మవ్యూహాలు, చాపకూటి సిద్ధాంతాలు, కోడిపోర్లు అన్నీ సంఘానికి అందుబాటులోనివే - అందులోనివే.

క్రీడాభిరామంలో ఓరుగంటి సాంఘికజీవనాన్ని అద్దంలోవలె ప్రతిబింబింపజేశాడు. కాకతీయులనాటి వృత్తులు, వర్ణాలు, క్రీడావినోదాలు, పూటకూళ్ళ యిళ్లు, ప్రజల ఆచారవ్యవహారాలు చిత్రించాడు. తరువాత వెలువడ్డ హంసవింశతి మొదలైన కథాకావ్యాలలోని సామాజిక జీవితచిత్రణ కిది ఒరవడి అయింది. భీమఖండంలో మధ్యాంధ్రదేశాన్ని వాస్తవికతాబంధురంగా వర్ణించాడనవచ్చు. మహాకావ్యాల వీణలు సవరిస్తూనే వేరొకవైపు చాటు పద్యాల ఏకనాదాలు మీటుతూ వచ్చాడు. "ఆంధ్ర

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సాహితిని రాచనగరులనుండి రచ్చపట్టులదాక ప్రసరింపచేసినా''[38] డనవచ్చు. చాటువులద్వారా తెనుగు కవిత్వాన్నే జనసామాన్యానికి సన్నిహితం చేశాడు. ఆ స్థానా లలంకరించడమే కాదు కవిత్వానికి పరమార్థం - అందరిముందు నిలిపి ఆమోదం పొందాలి అనుకున్నవాడు శ్రీనాథుడు. ఆయన చాటువులు సాంఘికజీవన వ్యక్తీకరణకు తిరుగులేని ప్రతినిధులు - నిధులు. ఎన్నిభోగాలనుభవించాడో అన్నికష్టాలూ అనుభ వించి అనుభవాన్ని పొందాడు. అందల మెక్కడమేకాదు ఆయనకు తెలిసింది. ఆ అందలం మోయడంకూడా. కంచుఢక్కాలు పగలగొట్టడమే కాదు ఆయన చేసింది. కటకు గుదిబండల్ని మూపున ధరించడంకూడా. బంగారు పళ్లెరాల్లో తిన్నాడు. పుల్లి విస్తరాకుల్లోనూ తినేవుంటాడు. పట్టు పరుపులమీద పరున్నాడు. నట్టనడిబజార్లో వేడిదుమ్ములో పొరలాడాడు. జీవితంలోని సుఖదుఃఖాలను అనుభవించాడు. భోగ పరాయణులజీవితాన్ని కటికిపేదల జీవితాన్ని చవిచూచి రచనలు చేశాడు,

శ్రీనాథుడు జీవితంలోని రెండుపక్షాలను చవిచూచినవాడు. పోతన్న కోరికోరి సామాన్యజీవితాన్నే ఎంచుకున్నవాడు. రాజాస్థానాలనే పందిళ్ళకు కవితాలతలను ప్రాకించాలని యత్నించినవాడు శ్రీనాథుడు. ఆ పొదల్లో పాము లుంటాయని ఊహించి కవితాకన్యను రాజాస్థానాలకు దూరంగా ఉంచాలని ఎంచినవాడు పోతన్న. పోతన్న నివసించిన కాలం గుర్తు చేసుకుంటే ఆయన వ్యక్తిత్వంమీద మనకు అపారమైన గౌరవం కలుగుతుంది. రాజుల మెప్పులకోసం వారి పొగడ్తలలో కావ్యాలను నింపే రోజు లవి. ఆ రోజుల్లో తన గ్రంథాన్ని—

> ''గూళల కిచ్చి యప్పడుపుఁ గూడు భుజించుటకంటె
> హాలికులైన నేమి గహనాంతర సీమల కందమూలఁ గౌ
> ద్దాలికులైన నేమి''

అని ధైర్యంగా చెప్పగలిగినవాడు. పోతన సగర్వంగా చెప్పుకున్న ఈమాటలలో ఆనాటి రాజకీయవ్యవస్థమీద గొప్ప తిరుగుబాటు కన్పిస్తుంది. పట్టపగ్గాలు లేకుండా చరించే మతావేశాన్ని అంకెకు తెచ్చిన ఘనత తిక్కనదని అనుకున్నాం. ఆయన తర్వాత వీరమతావేశస్ఫూర్తి మరుగున పడింది. పోతనకూడా శివకేశవ భేదములేని అద్వైతి కావడంవల్ల సంకుచిత మతతత్త్వం ఆయన రచనలో ఎక్కడా కను పించదు. అందుచేతనే ఆయన రచన సంఘానికి సన్నిహితమైంది. భక్తి తత్త్వాన్ని గానంచేసిన ప్రవక్తగా నిలిచిపోయాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

16 వ శతాబ్దినాటికి ఆంధ్రదేశంలో మహమ్మదీయుల విజృంభణం అధికమైంది. పాలకులైన మహమ్మదీయుల రాజ్యవైభవం హైందవసమాజంలోకూడా భోగాభిలాషను రేకెత్తించింది. వీరిలో ప్రభావంతో పూర్వపు సాత్త్వికశృంగారం సడలిపోయి, రాజస, తామస శృంగారాలు చోటు చేసికొన్నాయి. విజయనగర ప్రభువులమీదకూడా మహమ్మదీయ ప్రభువులప్రభావం బాగా సోకింది.

రాయలకాలంలో ప్రజలకూ, కవులకూ. జీవితం నల్లేరుమీద బండి నడక అయింది. సుఖ, సుభిక్షాలు వారికి అందికలో ఉండేవి. సంగీత, నృత్య సాహిత్యాది లలితకళలతో పరవళ్ళుపోయిన కాలమది. అందుచేతనే ఆకాలంలో వెలువడిన సాహిత్యమంతా ఈ తత్త్వాన్నే ప్రతిబింబిస్తూ వచ్చింది.

కృష్ణదేవరాయల ఆముక్తమాల్యద సమాజాని కద్దం పట్టిన రచన. ఇందులో రాజకీయ, సాంఘిక, మత పరిస్థితులన్నీ కూలంకషంగా రూపు దిద్దుకున్నాయి. రాయల అనుభవానికి అచ్చమైన ప్రతిబింబంగా నిలిచేది ఆముక్తమాల్యద. ఆయనకు 'హరిగుడి' మీద ఎంత మక్కువో 'వరిమడి' మీద అంతకంటే మక్కువ. రాజుగా సంఘం బాగోగులను ఎరిగినవాడు గనుకనే పాడిపంటలు, ప్రజలవృత్తులు, వారిచర్యలు, మనస్తత్వాలు అన్నింటిని తన కావ్యంలో నిరూపించాడు. ఆ యుగపరిస్థితిని అర్థం చేసుకున్నవారిలో రాయలే ప్రథముడు - ప్రధానమైనవాడు. 'రాయలనాటి రసికత' అనే వ్యాసంలో రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మగారు ఆనాటి స్థితిగతులన్నింటినీ కూలంకషంగా చర్చించారు.

విజయనగర పతనానంతరం ఆంధ్రవాఙ్మయానికి దక్షిణాంధ్రం కేంద్రస్థానమయింది. రాజులకు, కవులకు, సంపన్నగృహస్థులకు సంగీత సాహిత్య విద్యా పరిశ్రమ, వాటియెడ ప్రియత్వం విడిచిపెట్టలేని ఆచారాలైనాయి. శృంగారప్రియత్వం. విలాసతత్పరత అధికమైంది. ఈ పరిస్థితులన్నీ రఘునాథరాయలకాలంలో వెలువడ్డ సాహిత్యంలో తొంగిచూస్తాయి,

ఈ వాతావరణం రానురాను విజయరాఘవునికాలంలో మరింత కలుషితమైంది. నృత్యసంగీతప్రియత్వమనే తెరచాటున లౌకిక భోగలాలసత పీఠం వేసింది. మేడలలో 'మెజువాణీ' లతో మత్తిల్లి ఒత్తిగిల్లడమే ఒరవడి అయింది. జాతినావరించిన ఈ దుస్థితి, చీడ, సారస్వతరంగానికి ఎగబ్రాకింది. సంఘంయొక్క ఉన్నతికి దోహదం కల్పించే రచనలే కరవైనాయి. ఐహికవాంఛలనే స్పృశించి, చవులూరించి 'పెదాలు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కొరుక్కునే' కవిత్వమే వెలువడింది. కామవాంఛా ప్రేరకాలైన కావ్యజాలమే చిలువలు పలువలుగా వ్యాపించింది. రాధికాస్వాంత్వనము, తారాశశాంకము, అహల్యా సంక్రందనమువంటి ఇంద్రియలోలుపత కల్గించే క్షుద్ర శృంగారకావ్యాలు కొల్లలుగా వెలువడినాయి. "వీనిలో కానవచ్చెడి మోహపరాయణత్వమంతయు అప్పటి సాంఘిక ప్రవృత్తికి ప్రతిబింబమనుట తథ్యము"[29]

సాంఘిక వ్యత్యాసాలు, నైతికపతనం, బాహ్యాచార ఆడంబరాలు, మతాధిపతుల అత్యాచారాలు సంఘాన్ని సతమతంచేస్తూన్నకాలంలో కారుచీకట్లో కాంతిరేఖలాగా ప్రవేశించినవాడు వేమన్న. అది ఒక కొత్త గొంతుక. తననాటికి జడీభవించిన వైదిక ధర్మమార్గాన్ని, సాంఘికదురాచాలను దుయ్యబట్టడానికి పద్యాన్ని వజ్రాయుధంగా ప్రయోగించుకున్న ప్రజాకవి వేమన్న. తనకు కావలసింది తనచుట్టూఉన్న సంఘమే. ఆ సంఘంలోని కుళ్లును కడిగివేయడమే తనకు కావలసింది. "ఇరుప్రక్కలందును మఱుగులేని పదనుగల చురకత్తివంటి కవితాశక్తి, దానికి వెలుగిచ్చునట్టి సంకేత దూషితము కాని ప్రపంచవ్యవహారములందలి సూక్ష్మదృష్టి, గాయపుమందు కత్తికే పూసి కొట్టినట్లు అట్టుమనే నవ్వించు హాస్యకుశలత - అవన్నియు వేమన్నను సృష్టి చేయునపుడు బ్రహ్మదేవు డుపయోగించిన మూలద్రవ్యములు"[30] అన్నారు రాళ్ళపల్లి వారు. బ్రహ్మదేవుడు ఇచ్చినవి అనేకంటే వేమన్న సాధించినవన్నా తప్పులేదు. సంఘాన్నిచూచి, బాగుచేయాలని భావించి - మంచిని రంగరించి సంపాదించిన గుణాలు, ప్రయోగించిన బాణాలు. ఇక విషయంఎడ ఎంత విస్పష్టమైన అవగాహనవుంటే అంత స్పష్టమైన విషయవివరణ శక్తి అలవడుతుందని చెప్పడానికి ఉదాహరణ వేమన్నే. సంఘాన్ని అంతగా అర్థం చేసుకొన్నాడు గనుకనే అంత స్పష్టంగా సూటిగా చెప్పగలిగాడు. నిజాయితి వున్న కవి. అందుకే అంత స్పష్టత, సునిశిత. వేమననాటి సాంఘికస్థితిగతులు, అందులో ఆయనపాత్ర 'వేమన' అనే రాళ్ళపల్లివారి గ్రంథం లోను, 'వేమన-పాశ్చాత్యులు' అనే మరుపూరు కోదండరామరెడ్డిగారి గ్రంథంలోను విస్పష్టంగా వివరింపబడ్డాయి.[31]

వీరేశలింగమనే వేగుచుక్క అవతరణముతో ఆంధ్రదేశాన అలముకున్న చీకట్లు తొలగిపోసాగాయి. సంక్రాంతికాంతులు వ్యాపించాయి. తెలుగు సాహిత్య చరిత్రతో మధ్యకాలంలో అలముకొన్న అంధకారం శతయనరాకతో తొలగిపోతూ వచ్చింది. 'వైతాళికులు'లో ముద్దుకృష్ణగారు 'సంస్కారి, సంఘాభిమాని, స్వార్థ రహిత జీవనుడు అయిన వీరేశలింగం పంతులు లక్ష్యీకరించిన నూతనాదర్శాలు అనే

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తెలిరేకలు సారస్వత విహాయన ప్రాగ్దిశాముఖాన ఎప్పుడు తోచినవో అప్పటితో అంధ యుగం విడిసిపోయింది. భావసంచలనం తీవ్రంగా కలిగింది. సంఘానికి నూతన లక్ష్యాలను నిర్దేశించి వీరేశలింగం పంతులు యుగకర్త అగుచున్నాడు'[32] అన్నారు.

హైందవమతంలోని మూఢాచారాలను. అంధవిశ్వాసాలను దులిపివేసి, దాని పురాప్రశస్తిని అంతస్సత్యాన్ని దేశంలో ప్రసరింపజేయాలన్న అభిప్రాయంతో ఆంధ్ర దేశంలో గొప్ప సంస్కరణోద్యమం ప్రారంభమైంది. వంగదేశంలో అంతకు మునుపే రామమోహనరాయలు బ్రహ్మసమాజాన్ని స్థాపించి దురాచారరూపకమైన హైందవసంఘాన్ని సంస్కరింప బూనుకున్నాడు. దీనివల్ల ప్రభావితులై ఆంధ్ర భూమిలో కందుకూరి వీరేశలింగం పంతులు, గురజాడ ప్రభృతులు సంస్కరణో ద్యమ జ్యోతి నందుకున్నారు. బ్రహ్మసమాజమేగాక దయానందసరస్వతి స్థాపించిన ఆర్యసమాజం. మేడంబ్లావిస్కీ, కర్నల్ ఆల్కాట్‌గార్లు స్థాపించిన దివ్యజ్ఞాన సమాజం, స్వామి వివేకానందుల నూతన మతపునరుద్ధరణ మహోద్యమం ఆంధ్ర దేశంలో అభినవోత్తేజాన్ని కల్గించాయి. విద్యాధికుల్లో, విద్యార్థుల్లో ఈ ఉద్యమాలు అపూర్వసంచలనాన్ని కల్గించాయి.

ఈ సంచలనాన్ని గుర్తించి వీరేశలింగం పంతులుగారు సంఘసంస్కరణ కొరకు తన కలాన్ని ఖడ్గసదృశంగా ఝళిపిస్తూ వచ్చారు. సాంఘిక దురాచార నిర్మూలనంలోను, బహుముఖ సాహితీ ప్రక్రియాసృష్టిలోనూ అసదృశంగా నిలచిపోయారు. తరువాత సంవత్సరాల్లో వీచిన స్వాతంత్ర్యోద్యమ భావవీచికలు ఆయన్ను కదిలించి నట్లు కన్పించదు. ముందు సంఘాన్ని మరమ్మత్తు చేస్తేనేగాని స్వాతంత్ర్యానికి అర్హులు కారని ఆలోచించారేమో. దురాచారాలను నిర్మూలించి, మత కులాచార విద్యా నీతివిషయాల్లో నానాముఖాల కృషి చేయడమే దేశాభివృద్ధి మార్గమని భావించారు.

తెలుగుప్రజలలోవున్న మూఢవిశ్వాసాలను దురాచారాలను ఖండిస్తూ అనేక ప్రహసనాలు వ్రాశారు. వాటిలో సులభశైలి, నిశితమైన విమర్శ ఇమిడివుంది. సంఘ సంస్కారప్రబోధం ఉంది. 'సత్యవతి', 'చంద్రమతి' అన్న కథల్లోనూ, 'రాజశేఖర చరిత్ర' అనే నవలలోనూ తెలుగుప్రజల జీవితం చిత్రించి తాము కోరుతున్న సంస్కారభావాలను ప్రచారం చేశారు.

సంఘాన్ని పీడిస్తున్న లంచగొండితనాన్ని ఖండిస్తూ 'వ్యవహారధర్మబోధిని' అనే వచననాటకం వ్రాశారు. స్త్రీ విద్యావ్యాప్తికై ప్రహసనాలు, వ్యాసాలు సృష్టిం

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చారు. వితంతువివాహాలను సమర్థిస్తూ ఎన్నో ప్రహసనాలు, వ్యాసాలు వెలువరించారు. 'సత్యరాజు పూర్వదేశయాత్రలు' అనే వ్యంగ్య హాస్య గ్రంథంలో తానుకోరే స్త్రీ స్వాతంత్ర్యాన్ని ప్రచారం చేశారు.

पुस्तकालय

ఏది ఏమైనా సాంఘికసంస్కరణల్లో ఆయన చూపినశ్రద్ధ అనన్యసామాన్యమైంది. తెలుగులో నూత్నప్రక్రియా ప్రతిష్ఠాపనకుకూడా ఆద్యు డాయనే. ఆధునికాంధ్ర సాహిత్య వికసనానికి నాందీవచనం పల్కినవాడు పంతులుగారే. కొత్తపల్లివారు చెప్పినట్లు "శ్రీ కందుకూరి వీరేశలింగం పంతులుగారి సాహిత్యకృషి, పందొమ్మిదవ శతాబ్దికి ఇరువదవ శతాబ్దికి చక్కని వారధి."[33] సంఘాన్ని సంస్కరించడానికి సాహిత్యాన్ని ఉపకరణంగా భావించి యుగచైతన్యానికి చేయూత ఇచ్చారు. అందుచేతనే ముఖ్యంగా సాంఘికచరిత్రలోనూ తరువాత సాహిత్యచరిత్రలోనో చిరస్థానాన్నాక్రమించారు.

007374

"Viresalingam reflected the new age, because he was one of its potent makers. If he was its creator, it was partly because he was its creator, for they only create who allow themselves to be impregnated by the time-spirit."[34] అన్న రామలింగారెడ్డిగారి వాక్యాల్లో పంతులుగారు కాలాన్ని, సంఘాన్ని ఎలా అవగాహనచేసికొని రచనలు చేశారో విదితమౌతుంది.

"ఒక్కమాటలో చెప్పాలంటే పంతులుగారు ఆంధ్రసంస్కృతిలో ఒక నూతన శకం ప్రారంభించారు. జమీందారీయుగపు సాంప్రదాయాలనే సంకెళ్లతో కునారిల్లుతున్న ఆంధ్రసంస్కృతికి వీరు పునరుజ్జీవనం పోశారు.[35]

"వీరేశలింగం పంతులుగారు, తెనుగువారి ఆశయములు, ఆదర్శములు, లక్ష్యములు, లక్షణములు, కోరికలు, చేరికలు పూర్తిగా ప్రతిబింబింపచేయు యుగప్రతినిధి."[36]

వీరందరిమాటల్లోనూ పంతులుగారి ఘనత వ్యక్తమౌతుంది. ఆంధ్రదేశానికి సాంఘికంగా, సాహిత్యపరంగా వినూత్న జాగృతిని కలిగించిన ప్రప్రథమవైతాళికు డాయన. ఆయన చూపిన వెలుగుబాటలోనే తెలుగునేల ప్రగతి సాధించింది. తానే సంఘంగా సంఘమే తానుగా, జీవించిన మహోన్నతు డాయన. ఆయన అడుగుజాడలే

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గురజాడ, గిడుగు ప్రభృతులకు ఆదర్శాలయ్యాయి. ఇంకా ముందుకు సాగిపోయి ఆంధ్రసాహిత్యరథ్యలో మణిదీపాలు వెలిగించారు.

స్వాతంత్ర్యోద్యమ భావవీచులు దేశంలో అప్పటికే వీస్తున్నా వీరేశలింగం గారు సంఘసంస్కరణే ప్రధానమైందిగా భావించినట్లు అనుకున్నాం. భారతీయుల్లో నెలకొన్న ప్రగాఢమైన దేశభక్తి తత్ప్రభావంతో ఆంధ్రసాహిత్యంలో వచ్చిన 'దేశభక్తి' కవిత్వాన్ని చెప్పుకోబోయేముందు ప్రపంచదేశాల్లో దేశభక్తి కవిత్వాలను గురించి స్థూలంగా తెలుసుకుందాం.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

1. సాహితీ మధూలహరి (1971). పరిచయం: జి. యన్. రెడ్డి. పుట-1.
2. Influence of Political Movements on Hindi Literature: (1967) D. P. Sarin. pp-6, 7.
3. English Critical Texts: (1970): A Defence of Poetry-Essay, Shelley, p. 227.
4. An Introduction to the study of Literature (1958). Hudson. p- 10.
5. Art and Sociey, (1968). Nature, Society and Art (Essay), p. Trofimov. p. 202.
6. Contemporary American Poetry—1967. The experience of poetry in a Scientific Age: May Swanson. p. 195.
7. మహాప్రస్థానం (మూడవ ముద్రణము, 1954) జయభేరి శీర్షిక: శ్రీ. శ్రీ. పుట. 21-22.
8. Poetry and Politics: (1966): C. M. Bowra, p. 4.
9. An introduction to the study of Literature (1958): Hudson, p. 36.
10. సాహిత్యంలో విప్లవోద్యమం - సృజన ప్రచురణ, కొడవటిగంటి—పుట-8.
11. ఆధునికాంధ్ర కవిత్వము (1967). సి. నారాయణరెడ్డి — పుట-60.
12. నవ్యాంధ్ర సాహిత్యవీధులు. కురుగంటి సీతారామయ్య. పుట-14.
13. Poetry and Politics (1966) Cambridge University Press: C. M. Bowra, p. 102.
14. A History of English Literature (1954). Emile Legouis and Louis Cazamian, p. 152.
15. A Short History of English Literature (1963). Sir Ifor Evans p. 25.
16. *Ibid*. p-34.
17. A History of English Literature. Legouis. p-201.
18. A History of English Literature. Louis Cazamian. p-595.
19. *Ibid* p-987.
20. ఆధునికాంధ్ర కవిత్వము - సి. నారాయణరెడ్డి. పుట-168.
21. Quoted in 'The Creative Experiment': C. M. Bowra-p. 253
22. The Creative Experiment. Rafel Albert (Essay) By C. M. Bowra-p. 253.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

23. మును మార్గకవిత దేశం
బున వెలయగ దేశి కవిత బుట్టించి తెనుం
గు నిలిపి రంధ్ర విషయం
బున జన చాళుక్యరాజు మొదలుగ వల్సుర్.
—(కుమారసంభవం : ప్రథమాశ్వాసం - పద్యం-23).

24. లక్ష్మీరంజన వ్యాసావళి—పుట-16.

25. ఆధునికాంధ్ర కవిత్వం—సి. నారాయణ రెడ్డి - పుట-111.,

26. కవిరాజశిఖామణి - ద్వితీయముద్రణము - తిమ్మావజ్ఝల కోదండరామయ్య - పుటలు, 188 నుండి 200.

27. లక్ష్మీరంజన వ్యాసావళి— జాతీయత-వాఙ్మయము (వ్యాసము) పుట-279.

28. ఆధునికాంధ్ర కవిత్వము—సి. నారాయణ రెడ్డి - పు, 123.

29. విజ్ఞాన సర్వస్వము (3 వ భాగము)—తెలుగువాఙ్మయము - పింగళి లక్ష్మీకాంతము. పుట-618.

30. వేమన—రాళ్ళపల్లి. (ప్రచురణ-1945)-పుట. 1.

31. వేమన, పాశ్చాత్యులు, తెనుగుసేత (1971) - మరుపూరు కోదండరామరెడ్డి.

32, వైతాళికులు - ముద్దుకృష్ణ. పుట-4,

33, తెలుగుసాహిత్యముపై ఇంగ్లీషుప్రభావము - కొత్తపల్లి వీరభద్రరావు- పుట-258,

34. 'Viresalingam' by Dr. C. R. Reddy, 'Swatantra', April-17, 1948.

35. ఉషఃకిరణాలు - శ్రీ వాత్సవ, పుట-344.

36. ఆంధ్రసాహిత్య పునర్వికాసం-మద్దుకూరు చంద్రశేఖరరావు, పుటలు-36, 37,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రెండవ ప్రకరణం

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

2 ప్రపంచసాహిత్యాలు : దేశభక్తి కవిత్వం

"The instinct of freedom is, perhaps, the noblest of all human instincts, because it inspires, enlarges and elevates-as well as gives meaning and content to life."[1]

దేశంకోసం తహతహలాడని కవి ఉండడు. దేశభక్తి మానవుని నరనరాల్లో జీర్ణించుకొనిపోయిన భావన. తనదేశం పరజాతి ప్రభుత్వంక్రింద నలిగిపోయేటప్పుడు నాయకులు చూస్తూ ఊరుకోలేరు. పరిస్థితుల ప్రభావంవల్ల కొన్నిరోజులు మౌనం వహించినా అన్నిరోజులూ అలానే వుండరు. నాయకులు రాజకీయమైన ఉద్యమాన్ని ప్రారంభిస్తారు. కవులు ఆ ఉద్యమాన్ని ప్రజల్లో ప్రచారం చెయ్యవచ్చు. లేదా తామే ఆ ఉద్యమాల్లో ప్రత్యక్షంగానూ పాల్గొనవచ్చు. ఇవి ఏదేశంలోనైనా సహజంగా జరిగేవే. అయినా ఇక్కడ అన్ని దేశసాహిత్యాలను పరిశీలించే అవకాశం లేనందున కొన్నింటినిమాత్రం పరిశీలిద్దాం. ఈ కవిత్వాలను పరామర్శించినతర్వాత చివర సర్వ సాధారణంగా కనుపించే 'దేశభక్తి' కవిత్వలక్షణాలను ఉటంకిస్తాను.

2-1 గ్రీకు సాహిత్యం

మహాకవి హోమర్ రచితమైన 'ఇలియడ్', 'ఒడిస్సీ' అనే కావ్యాలలో మానధనులైన గ్రీకువీరుల జయగాథలను కీర్తించడం జరిగింది. ఆ మహాకావ్యాలు గ్రీసుదేశాన్ని జాతీయతాభావతరంగాల్లో ఓలలాడించినవి. అసలు క్రీస్తుపూర్వము ఐదవ శతాబ్దిలోనే ప్రజాస్వామ్యం, వ్యక్తిస్వాతంత్ర్యం అభివృద్ధిచెందిన నీదేశంలో టెర్టీయున్, సాలోన్, థియోగ్నిస్‌ల గేయాలు రాజకీయవిషయాలను ఆధారంగా తీసి కొన్నట్టివే. ప్రాచీన గ్రీకు జాతీయభావాలకు వీరిగేయాలు ప్రతిబింబాలని చెప్పవచ్చు.

ఆధునికయుగంలో ఆ దేశంలో వెలసిన 'దేశభక్తి' గీతాలను పరామర్శించడం అవసరం. **Dionysios Solomos (1824)** 'వ్రాసిన స్వేచ్ఛాగీతం' **(Hymn to Liberty)** గ్రీకుల జాతీయగీతంగా ఆలాపింపబడుతుంది. అంతకుముందే 1811 లో ఒక అజ్ఞాతకవి వ్రాసిన యుద్ధగీతం బహుళప్రచారం పొందింది. గ్రీకు స్వాతంత్ర్యాన్ని అభిమానించిన ఆంగ్లకవి లార్డ్ బైరన్ దాన్ని అనువదించాడు. దేశీయుల్ని ఉత్తేజపరుస్తూ—

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"Sons of the Greek, arise!
The glorious hour 's gone forth
And worthy of such ties
Display who gave us birth!"

అంటాడు. టర్కీ క్రూరపాలనుండి విముక్తం కావాలంటే పోరాటం సాగించక తప్పదంటాడు. మాతృదేశ శృంఖలాలను తెంచి కృతజ్ఞత వెల్లడించుకోమని బోధ. గ్రీకు స్వాతంత్ర్యాన్ని కీర్తించినవాళ్ళలో షెల్లీకూడా ఒకడు. ఆయన 'Hellas' అనే కావ్యంలో స్వేచ్ఛా (Freedom) స్వరూపం నిర్ణయిస్తారు.

ఆ రోజుల్లోనే ఒక అజ్ఞాత విప్లవకవి 'Arms! to arms!' అనే నినాదం ఇచ్చాడు తన 'Greek guerrillas Rhyme' అనే గీతంలో. రుధిరతర్పణం చేసిన వీరులవల్ల మనకు విముక్తి లభించిందని వేనోళ్ళ చాటమంటారు.

'Tell to all, our new Salvation
Won by these who fought and died![2]

మొత్తంమీద గ్రీకు విమోచనోద్యమం కవుల్ని కదిలించింది. కవిత్వం ఉద్భవింపజేసింది.

2-2 ఫ్రెంచి సాహిత్యం

జన్మతః మానవుడు స్వతంత్రుడు. కాని ఎటుచూచినా సంకెళ్ళలోనే ఉన్నాడన్నది రూసోసిద్ధాంతం. మాంటెస్క్యూ, వాల్టేర్, రూసో రచనలు ఫ్రెంచిదేశాన్ని జాగృతం చేసినాయి. చిరదాస్యంవల్ల ప్రతిఘటించేశక్తి కోల్పోయిన ఫ్రెంచిప్రజల్లో వీరిరచనలు నవచైతన్యాన్ని కలిగించి విప్లవపథాన నడిపించినవని చెప్పవచ్చు.

1792 లో Captain Rouget de Lisle అనే ఫ్రెంచి అధికారి ఆనాడు ఫ్రెంచివిప్లవాన్ని సాగించే సైన్యానికి 'Marching song' గా వుండేట్లు 'The Marsailialse' అనే గేయం వ్రాశాడు. ఉత్సాహం ఉరకలువేస్తూ పాలకులగుండెల్లో గుచ్చుకునే మాటల ఈటెలు—

Ye, Sons of France, awake to glory
... ...
... Peace and liberty lie bleeding
... ...

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

Now, Now the danger is Scowling
Which treacherous Kings, confederate, raise;
The dogs of war, let loose, are howling
And, lo! our fields and cities blaze
And shall we basely view the ruin
While lawless force, with guilty stride
Spreads desolation far and wide,
With crimes and blood his hands embruing?
—Songs of Freedome: p. 186.

Pierre Jean de Beranger అనే మరొక ఫ్రెంచికవి స్వదేశ సౌందర్యాన్ని 'All Honours and Praise' అనే గేయంలో

ఒక్కమాటలో గుదిగుచ్చాడు.

'Queen of the Universe
France, my own land! అని.

—(Songs of Freedom—p. 169)

Victor Hugo వ్రాసిన 'A Hymn to the great dead', Henry Dussanxe వ్రాసిన 'A prayer to France'; ఆధునికకాలంలో (1941) నాజీల దురహంకారానికి బలి అయిన Babriel Peri స్మృత్యంకంగా Louis Aragon వ్రాసిన 'So that France may live' అన్న గేయం ఫ్రెంచిదేశాన్ని, నాయకులను స్వేచ్ఛారారభాన్ని స్తుతించేవే.

మరొక అజ్ఞాతకవి తన సర్వస్వాన్ని కోల్పోయినా దేశముంటే ధన్యుణ్ణం టాడు.

"I have changed my name a hundred times
I have lost my wife and children
But I have so many friends
And I have all of France" (Songs of Freedom: p. 173)

(నా పేరా, అనవసరం నీకు
తల్లీ తండ్రీ, అక్కా చెల్లీ; భార్యా బిడ్డా
ఎవరూ లేరు; అయినా ఫరవా లేదు
పవిత్రమైన జన్మభూమీ - ప్రజలూ ఉన్నారు
అదే నా ఆత్మా - వారే నా ప్రాణం)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

2.3 జర్మన్ సాహిత్యం

Heinrich Hoffmann Von Fullersleben (1841) అనే కవి జర్మనీ ప్రపంచదేశాల్లో అగ్రగామిగా నిలవాలని కోరుకున్నాడు. ఇది తన ఒక్కడి ఆశగాదు. దేశీయుల ధ్యేయమంటాడు. నాజీ నియంతలు దేశాన్ని హస్తగతం చేసుకొనకముందు జర్మన్ 'రిపబ్లిక్' జాతీయగీతంగా రాణించిన గేయమిది.

'Germany, Germany, over all throughout the World
If she only holds together for offence and defence
United in brotherly bonds from the mass to the
Memel, and from the Etsch to the Belt,
Germany, Germany, over all throughout the World'

—Songs of Freedom: p. 177.

కవి ఆశించినట్లు అందరూ ఐక్యంగా పురోగమిస్తే అభ్యున్నతి దుస్సాధ్యం కాదు.

'The Watch on the Rhine' అనే గేయం **Max Schneckenburger** వ్రాసినదీ; **Prof. Wilhelm Hane** వ్రాసిన **'Germany, Germany, only Germany'** అనే గేయం దేశభక్తి ప్రపూరితాలై బహుళప్రచారం పొందాయి. ఈ దేహంలో రక్తపు బొట్టున్నంతవరకు నిన్నే పాడుతా నంటాడు 'విల్ హెల్మ్'.

'Until the blood in our bodies sings
Germany, Germany, only Germany.'

—Songs of Freedom: p. 175.

పరదాహానికి బలియై పరువుగా బ్రతకవలసిన జాతి అతి బరువుగా మనుగడ సాగిస్తుందవీ, ఈ దుస్థితి పటాపంచెలు కావాలని ఆకాంక్షిస్తాడు, విల్ హెల్మ్.

'Nation without room
Nation without bread
Cries to heaven
In hunger and need
Our Homeland is dying
For Juda's honour'

—Songs of Freedom: p. 175.

దేశం హైన్యస్థితినుండి బయటపడడానికి రక్తతర్పణమే శరణ్యమన్న భావమే జర్మన్ కవుల్లో ఎక్కువగా గోచరిస్తుంది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

2-4 చైనా సాహిత్యం

చైనాలో ప్రజాస్వామ్యవ్యవస్థను స్థాపించడానికి ఉద్యమాన్ని ఆరంభించిన నాయకుడు సన్-యట్-సెన్. తన సిద్ధాంతాన్ని గ్రంథాలమూలకంగా వ్యాప్తింప జేశాడు. ఆశయవిజయానంతరం చైనా రిపబ్లిక్ ప్రథమఅధ్యక్షు డయినాడు. చైనా రిపబ్లిక్ ప్రథమసమావేశంలో ఆయన ఇచ్చిన ఉపన్యాసంలోని **'San Min Chu' (Three Principles of the people)** అన్న మాటలను ఆధారంగా చేసుకొని వెలు పడ్డ గేయంలో స్వాతంత్ర్యం. శాంతి, ఐక్యత అనే మూడులక్షణాలు గోచరిస్తాయి. వీటిని సాధించడానికి మార్గంకూడా సూచింపబడింది.

'Be earnest and brave
Your country to save
One heart, one soul
One mind, one goal !'[4]

ఒకే హృదయము, ఒకే ఆత్మ, ఒకే మేధ—అనేమార్గం ధ్యేయ సాధనకు.

సుప్రసిద్ధ నాటకకర్త **T'en Han** రచించిన **'March of the volunteers,** అన్న గేయం 'గెరిల్లా' సేనలను ఉత్తేజితం చేయడానికి ఉపకరించింది. జపాన్, 1931 లో మంచూరియాను కైవసం చేసికొన్నప్పుడు చైనా ప్రజావాహినిని ఉద్యమం వైపు నడిపించిన రచన :

"Arise ! Ye, who refuse to be bond slaves !
With our very flesh and blood
Let us build our new Great Wall."[5]

ముందున్న ప్రమాదాన్ని, ముందుకొచ్చే దాస్యాన్ని హతమార్చమనే హెచ్చరిక ఉంది ఇందులో.

ఒక్కొక్కసారి ఉద్యమాన్ని నడిపించే నాయకులే తత్సంబంధమైన కవిత్వాలు వెలువరించవచ్చు. అవి చాల శక్తివంతంగాకూడా వుంటాయి. చైనా రక్షణభాగం నుండి 'రెడ్ ఆర్మీ'ని నడిపించి చాంగ్ కై షేక్‌మీద దెబ్బతీసిన మావ్ సే టుంగ్ గొప్ప కవికూడా. ఆయనవ్రాసిన **'The last pass, Vanquished, The Three armies smiled"** అన్న గేయం ఉద్రేకపూరితమైందే గాక ఆలోచనా ప్రేరకం కూడా.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"The sky is high, the clouds are winnowing
I gaze southwards at the wild geese disappearing
over the horizon"[6]

ఇక్కడ 'wild geese' చాంక్ కై షేక్, అతని సైన్యానికి నిదానం (symbol). అదేవిధంగా మరొకచోట 'I wonder how soon before we can bind up the monster' అంటాడు. ఈ 'monster' చాంక్ కై షేక్ అనవచ్చు. తన సైన్యాన్ని ముందుకు నడిపించడానికి, శత్రువుమీద అసహ్యం కల్గించడానికి ఉద్దిష్టమైంది ఈ కవిత.

అదేవిధంగా Ho-Lu-Ting రచించిన 'Song of the Guerrillas' అనే గేయం, Yich-Ch'ing రచించిన 'For our Nation cannot die' అన్న గేయం, Tai Chi-T'ao చే రచితమైన 'National Flag Song' మొదలైనవి చైనాదేశ భక్తి సాహిత్యంలో చిరస్థానాన్ని సంపాదించాయి.

ప్రథమ ప్రపంచయుద్ధానంతరం జరిగిన ఒడంబడిక ననుసరించి చైనా దేశం లోని 'షాంటంగ్' ప్రాంతం జపాన్ ప్రభుత్వానికి వదిలివేసేటట్లు నిర్ణయం జరిగింది. ఈ ఒడంబడికను ప్రతిఘటిస్తూ 1919 మే నాలుగవతేది ప్రజోద్యమం ప్రారంభమైంది. అందుకే దాన్ని 'మే' ఉద్యమం అన్నారు. చైనాప్రజలను సంఘటితపరచడానికి జైనీయసారస్వతం వినియోగింపబడవలెనని ఉద్యమనేతలు చేసిన నిర్ణయాన్ని ప్రముఖ రచయితలందరూ శిరసావహించారు. వ్యావహారికభాషను ఆశ్రయంగా చేసికొని సరళ శైలిలో రచనలు సాగించడం ప్రారంభించారు. దీన్ని విరివిగా వ్యాప్తిలోకి తెచ్చిన వారు Lusun; Chen-To-Sua; Chin-Swan-Tung; Hushe మొదలైన ప్రముఖులు, విప్లవ దోహదకరమైన రాజకీయ పరిజ్ఞానవ్యాప్తికే సారస్వతం వినియోగింప బడాలని వీరందరి ఆశయం.

తర్వాత రానురాను కమ్యూనిజం బలపడింది. మావ్-సే-టుంగ్ 1941 లో 'యేనాన్' నగరంనుండి ఇచ్చిన ఉపన్యాసంలో రచయితల ధ్యేయాన్ని నిర్ణయించాడు. దీన్ని 'యేనాన్' ప్రసంగం అంటారు. అందులో కార్మిక, కర్షక, సైనికజనాని కుపకరించగల్గడమే సారస్వతంయొక్క ప్రధానధ్యేయమని నిర్దేశించారు. సామాజిక జీవనాన్ని తమ రచనల్లో ప్రతిఫలింపజేసి, ఉత్తమ సామాజికవ్యవస్థను నిర్మించడానికి కావలసినమార్గాన్ని సూచిస్తూ చారిత్రకప్రగతిలో కార్మిక, కర్షక సైనిక ప్రజానీకం తమ ధర్మాన్ని నిర్వర్తించడానికి తగిన మనోద్రఢిమను చేకూర్చడమే నూతన యుగ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రచయితలు తమవిధిగా భావించాలని మావో తన హేతువాదబలంతో విశదం చేశాడు. అప్పటినుండి సాహిత్యధ్యేయమే భిన్నంగా సాగిపోయింది. సమాజాన్ని ప్రతిబింబిం చడమేకాదు సాహిత్యం చేయవలసినపని. ఎటువంటి సమాజాన్ని ఏవైపు నడిపించా ల్నో నిర్ధారించుకొని రచయిత రచనలు చేయవలసిన ఆవసరం ఏర్పడింది.

2-5 చెకొస్లవేకియా సాహిత్యం

చెక్ సాహిత్యం వైప్లవగీతా మయం. నాజీలచేతుల్లో నానాయాతనలనుభ వించిన వీరిలో తమ దేశంమీదవున్న భక్తి శతధావ్యక్తమౌతుంది.

'Kde domov Muj' (Where is my home) అన్న **Joseph Kajetan Tyl (1808-1856)** గారి గేయం చెక్ ప్రకృతిని ప్రతిధ్వనిస్తుంది.

Where is my home, where is my home?
Over leas are waters streaming
On the hills blue forest dreaming
Flowery wolds spring's happy skies
Like an earthly paradise
There is the land so full of beauty
(: Cechla, my father land!'

(నా భూమి భూలోకస్వర్గం - అందాలప్రకృతి కిదె చిరస్థానం) అంటాడు కవి.

నాజీపాలకుల శాసనమనే కత్తివాదరకు గురైన **Jan Naruda (1834—1891)** **'Carry on'** అనే గేయంలో 'నీ దేశానికి తప్ప మరెవ్వరికీ తలవంచకు' అంటాడు.

'To none but our own land we bow a head'

దేశప్రజలు చైతన్యవిలసితం కావాలంటాడు. నూత్నత్వం నూరిపోస్తాడు.

'So, carry on! New age demands new deeds;
New days have dawned, to new works we must turn.'

హిట్లర్ హింసాత్మకచర్యలకు వ్యతిరిక్తంగా ప్రజల్ని కదిలించి కొత్తలోకాలకు నడిపించిన కవి నెరూడే. నాజీ దురాక్రమణకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేయాలనే ప్రబోధంతో వెలసిన మరొక గేయం **'To Arms'** అనేది. ఇది ఒక అజ్ఞాత కవిది. ఇందులో కవి, యుద్ధంలో వీరమరణం పొందిన వీరులనుండి ఉత్తేజాన్ని అందు కుంటాడు, అందిస్తాడు,

T—3

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

'About the granite slat where the world was, Heroes lie,
Those who have fallen, meet mightly, stirred to life,
Advising us how best to shoot from far and high
And promising to aid us in the strife
Look on, Old World ! is there aught and grander to behold!
A Nation united to conspire and revolt.

—Songs of Freedom—p, 155.

తిరుగుబాటు, పోరాటం, నియంతల నిజస్వరూపం, దేశంయొక్క భౌగోళిక సంపద, ప్రకృతిసౌందర్యం, ఇవన్నీ చెక్ దేశభక్తిసాహిత్యంలో చోటు చేసుకొన్నవి.

2-6 ఐర్లాండ్ సాహిత్యం

ఐరిష్‌ప్రజలు సాత్త్వికులు—అలానే కవులూ సాత్త్వికులే. వచ్చినబాధను ఓర్చుకోవడమే నేర్చుకున్నారుగాని కత్తితో పగ తీర్చుకోవా లనుకోలేదు. భారత జాతీయోద్యమానికి ఐరిష్ జాతీయోద్యమానికి చాలా పోలికలు కనుపిస్తాయి. ఇద్దరు పోరాడింది ఒక్కరిమీదనే. ఒకేమార్గంలోనే.

1798 లో **Dr. Willam Drennan** రచించిన **'Eire'** అన్న దేశభక్తి గేయంలో తన మాతృదేశాన్ని కీర్తించి చివరకు ఇలా అంటాడు. ఎన్ని కష్టాలెదురైనా, నష్టాలొచ్చినా—

'Let no feeling of vengeance presume to defile
The cause of, or men of, the Emerald Isle'

—Songs of Freedom—p. 211.

ప్రతీకారచర్యతో మానవత్వాన్ని మంటపాలు చెయ్యొద్దంటాడు.

Thomas Davis (1814-1845) ఐరిష్‌భూమి, ప్రజ, సంపద మరువరానివి. మరువలేనివి అంటాడు.

**'She is a rich and rare land ;
Oh, She's a fresh and fair land ;
... ...
No men than here are braver
Her women's hearts ne'er waver ;
I'd freely die to save her,
And think my lot devine.**

—Songs of Freedom—p. 215.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నాదేశంకొరకు సంతోషంగా ప్రాణత్యాగం చెయ్యగల నంటాడు. అలా ప్రాణత్యాగం చేసినవారిలో మహాకవి Terence Macswiney అగ్రగణ్యుడు. 'Easter Rebellion' ఉద్యమసందర్భంలో ఆంగ్లప్రభుత్వంచేత బంధింపబడి అందుకు నిరసనగా 61 రోజులు నిరాహారదీక్ష సాగించి ప్రాణత్యాగంచేసిన అమరజీవి ఈయన. మా ఉద్యమం ఉదాత్తమైందని భావిస్తే మాకు చేయూత ఇమ్మని నేరుగా భగవంతుణ్ణి అర్థిస్తాడీ కవి.

'God' we enter our last fight
Thou dost see our cause is right;
Make us march now in Thy sight
On to victory .. —Songs of Freedom—p. 203.

అంటాడు మాక్స్‌విని తన 'Teach us how to die' అన్న గేయంలో.

ఉద్యమానికి ఊపిరిపోసే నాయకులు తత్ప్రయత్నంలో తమ ఊపిరే కోల్పోవచ్చు. అటువంటి సమయాల్లో స్మృత్యంతంగా కవిత్వాలు వెలువడడం సహజం, Jeremiah O'Donovan Rossa వ్రాసిన 'The lament of Martyr' అన్న గేయం ఈ కోవలోది. 1868 లో Edward Duffy అనేదేశభక్తుడు 'Milbank' జైల్లో మరణిస్తాడు. ఈవిషయం కొద్దిరోజులవరకూ ఎవరికీ తెలియదు. ఆయనతో వున్న ఖైదీ Lynct అనే ఆయన ప్రక్కగదిలో బంధితుడై వున్న 'Rossa' చెవిలో ఎలాగో ఊదుతా డీవిషయాన్ని. ఆసమయంలో 'Rossa' వ్రాసినగేయం హృదయాలను కదిలించివేస్తుంది.

'The world is growing darker to me
darker day by day
The stars that shone upon life's path are
vanishing away,
Some setting and some shifting-only one that
changes never,
'T is the guiding star, the becon-light,
that blazes bright as ever'
—Patriotic Songs of various countries—p. 200

ఆరనిజ్యోతిలో తన నాయకుని ఆత్మను ప్రతిష్టించాడు. దానికి చావు లేదంటాడు. అదే తన ఐర్లాండుకు వెలుగు ప్రసాదిస్తుందంటాడు. నిజమే నాయకుని ఆత్మయే ప్రజలకు చుక్కాని, వెలుగునిచ్చే దివ్వియ.

Peadar Keasney గారి **'The Soldier's Song,; Jack Judge and Harry Williams** గార్ల **'It is a long way to Tripperary', Terence**

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

Macswiney గారి 'Farewell'; Dorn Sigerson Shorter గారి 'Ireland'; Robert Southey వ్రాసిన 'On the speech of Robert Emmet'; Thomas Moore రచించిన 'The Pledge'; Fanny Parnell గారి 'Post Mortem' మొదలైనవన్నీ దేశభక్తి ప్రపూరితాలైన కవితా ఖండాలు.

కటకటాల సందుల్నుంచికూడా కవితలను వెలార్చినారు. కొట్టవచ్చినట్లు కనుపించే లక్షణం 'కత్తికి కత్తే' అని అనకపోవడం.

ఈవిధంగా దేశప్రశస్తి - ప్రశంస, నాయకప్రస్తుతి - ప్రభోధం ఉద్యమ సన్నుతి మొదలైనలక్షణాలు ఈ కవుల 'దేశభక్తి' కవిత్వంలో కనుపిస్తున్నాయి.

2-7 రష్యా సాహిత్యం

రష్యన్ రెవల్యూషన్‌కు ముందు వచ్చిన దేశభక్తి కవిత్వతత్త్వానికి, తిరుగుబాటు తర్వాతవచ్చిన తత్త్వానికి భేదం వుంటుందని సులభంగా ఊహించవచ్చు.

Mikaill Lermontov అనే యువకవి (1825-51) జన్మభూమిని ఎంతో ప్రేమించి స్తుతించాడు.

'I love my land, ... I love
Her cold steppes in their silent majesty
Her waving woodlands in their boundless play,
Her flooded rivers spreading like the sea.'

అని భౌతికస్వరూపాన్ని—

'The sacred annals of her ancient might
Arouse in me to fancies of delight'
—Songs of Freedom-p. 309.

అని అంతరస్వభావాన్ని నుతించాడు.

రష్యన్ తిరుగుబాటు 'Proletarian' వ్యవస్థను ప్రతిష్ఠించింది. ప్రపంచ రాజకీయాల్లోనే ఒక సంచలనాత్మకస్థితిని కల్గించింది. దాన్ని ఆధారంగాచేసికొని రచింపబడ్డ గేయం ఇది—

Rise up, fields and workshops, come out,
Workers, farmers!
To battle march onward, march on, world stormers!

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

Eyes shark on your guns, red banners unfurl'd,
Advance, proletarians, to conquer the world ![10]

అని కార్మిక కర్షకజనాల్లో కొత్త రక్తంపోసి కొత్తలోకంవైపు నడిపిస్తారు. కదను త్రొక్కించే ఊపుతో సాగుతుందీ రచన.

Vasili Lebedev - Kumach వ్రాసిన **'Comrade, Do not forget'** అనే గేయం ఫాసిజం కోరలు లాగివేయాలన్న తలంపుతో వ్రాయబడింది. ఇటు స్పెయిన్లో రక్తప్రవాహం - అటు చైనాలో మంటలదాహం - ఇదంతా ఫాసిస్టుల పన్నాగం - అందుకే ముందుకు సాగమని హెచ్చరిస్తాడు కవి.

తమ దేశస్వాతంత్ర్యానికి భంగం వాటిల్లుతుందని భావించినప్పుడు దేశీయుల్లో ఉత్సాహాన్ని పునరుజ్జీవింప చెయ్యడానికి పనికొచ్చే కవిత్వాలు కనుపిస్తాయి. రెండవ ప్రపంచయుద్ధంలో రష్యా నలిగిపోయేకాలంలో ప్రజల్ని ఆయత్తంచేసే రచనలు వెలువడినాయి. **'E. Evtushenko'** వ్రాసిన **'Do Russian people stand for war?'** అన్న గేయం నిజంగా రష్యా యుద్ధాన్ని కోరుతుందా లేక ఆ నిప్పుల్లో నెట్టబడిందా అన్న విషయాన్ని స్పష్టం చేస్తుంది.

'Yes, we indeed know how to fight
But do not want the same sad plight
That soldiers should be killed again
And lie upon the blood-drenched plain'

—Patriotic Songs, p. 319.

ఒకర్నొకరు పొడుచుకోడం కాదు కావలసింది. అర్థం చేసికొని నడచుకోవడం కావాలి అని ప్రబోధిస్తుంది ఈ గేయం.

A. Novikov రచితమైన **'World Democratic youth March'** అనే రచన: **E. Dolmatovsky** గారి **'If all the boys of all the world'** అనే గేయం: **V. Lebedev-Kumach** యొక్క **'Song of the Motherland'** మొదలైనరచనలు దేశభక్తిగీతాల్లో ప్రముఖమైనవి.

దేశ అభ్యున్నతి, తిరుగుబాటుకుముందు, తర్వాత రష్యాస్థితి, రాజకీయవ్యవస్థ ఈ గేయాల్లో ప్రతిబింబిస్తాయి. ప్రగతిపథంలో ప్రపంచాన్ని నడిపించడానికి ఈ రాజకీయవ్యవస్థయే తగిందన్న ప్రగాఢవిశ్వాసంకూడా వీరిలో కనుపిస్తుంది. **'Socialism'** కవికి ఆదర్శంగా, ప్రచారం చెయ్యవలసిన పవిత్రధర్మంగా రూపొందింది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

2-8 అమెరికన్ సాహిత్యం

Thomas Paine (1737-1809) అమెరికన్ వలసరాష్ట్రాలలో స్వతంత్ర భావాలను ప్రేరేపించినవాడు. 18వ శతాబ్దిలోనే నిరంకుశమైన నాటి బ్రిటిషుప్రభుత్వంపై ప్రజలకు విరక్తికలిగేట్లు చేసినవాడు. రాజకీయనాయకులు కర్తవ్యం తెలియక సంధిగ్ధావస్థలో ఉండగా 'పైనే' స్వాతంత్ర్యమే ఏకైక లక్ష్యంగా పేర్కొన్నాడు. డిసెంబరు 23, 1776 సంవత్సరం 'పైనే' 'A call to patriots' అనే గొప్ప సందేశాన్నిచ్చాడు. దానితో అమెరికాప్రజలు ఉత్తేజితులైనారు. ఆయన చెప్పిన వాక్యాలివి.

'Tyranny, like hill, is not easily conquered ; yet we have this consolation with us, that the harder the conflict, the more glorious the triumph...what we obtain too cheap, we esteem too lightly.'[11]

ఆయనగ్రంథాలు ప్రజలకు సన్నిహితాలైనాయి. ప్రభువులకు అహితాలైనాయి. బ్రిటిషు చట్టానికి దూరంగా ఆయన ఫ్రాన్స్‌లో గడపవలసివచ్చింది. ఆయనకు ఫ్రెంచి విప్లవంతో సంబంధంకూడా ఏర్పడింది. ఈవిధంగా 'దేశభక్తి' సంబంధ రచనలకు దోహదం చేశాడు.

అమెరికాను బాగా కదిలించిన సన్నివేశాలు (ఉద్యమాలు) రెండు. అమెరికా స్వాతంత్ర్యోద్యమం - అంతర్యుద్ధం. (Civil war) Ralph Waldo Emerson (1803-1882) వ్రాసిన 'Concord Hymn' గొప్ప దేశభక్తి గేయం. 1837 లో యుద్ధానంతరం వ్రాసిన ఈ గేయంలో దేశంకోసం ప్రాణాలు త్యజించి భావితరాలకు బంగరు బాటవేసిన యోధుల్ని పొగడుతాడు.

"Spirit, that made those heroes dare
To die, and leave their children free
Bid Time and Nature gently spare
The shaft we raise to them and thee"

—Patriotic Songs: p. 343.

అని మానవతమీద మహోన్నతమైన విశ్వాసంవున్న కవి Walt Whitman. ఆ విశ్వాసమే భావితరాల్లోకూడా ప్రోది చేసికొనాలని ఆశించాడు. ఆయన గొప్ప జాతీయ వాది. ప్రజాస్వామికవ్యవస్థయే ఆయన ధ్యేయం. 'అమెరికా' అనే గేయంలో—

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

'Come, I will make the continent indissoluble
I will make the most splendid race sun ever shone upon
I will make devine magnetic lands
With the love of comrades
With the life-long love of comrades'[12]

అని దేశీయులసహకారంతో దేశాన్ని విద్యుచ్ఛలాకలాగ తీర్చి దిద్దవచ్చని సురుచిర స్వప్నాలు కంటాడు,

ప్రజావళిపక్షన పోరాడి, జాత్యహంకారానికి బలియైన అబ్రహాం లింకన్ మర ణానికి వగచి 'విట్‌మాన్' రచించిన **'O Captain, My Captain'** అన్న గేయం చాల విలువైంది. అనేకనగరాలలో అధోగతిలో ఉన్న, అనాధలకు అభయహస్త మిచ్చిన అబ్రహాం లింకన్ ఇక లేడు అన్నభావం కవిని కలచివేస్తుంది. అత్యంత ప్రమాదమైన అంతర్యుద్ధాన్ని అంతమొందించి దేశాన్ని కలతల కడలి దాటించిన ఆబ్రహాం అంతిమయాత్ర కవికి కళాఘాతమైంది. ఉద్వేగంతో—

'O captain ! my captain ! rise up and hear the bells ;
Rise up - for you the flag is flung - for you
the bugle thrills,
For you bouquets and ribbon'd wreaths - for
you the shores acrowding
For you they call, the swaying mast, their
eager faces turning

Hear captain ! dear father
This arm beneath your head
It is some dream that on the deck
You've fallen cold and dead'[13]

అజరామరంగా నిలిచిపోతుందీ గేయం, అమెరికా సాహిత్యంలో.

కవికి తన దేశంలోని ప్రతివస్తువు స్తుతిపాత్రమౌతుంది. దేశమనగానే నర నరాల్లో అభిమానం గర్జిస్తుంది. **Samuel Francis Smith** తన **'Sweet land of Liberty'** అనే కవితలో—

'Thy name I love ;
I love thy rocks and rills
Thy woods and templed hills,
My heart with rapture thrills,
like that above' **—Patriotic Songs : p. 236.**

అంటాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

John Greenleaf Whittier వ్రాసిన **'Our country'**; **'Stanzas for the Times'**; **'Song of the Free'** గొప్ప దేశభక్తి ప్రపూరితమైన గీతాలు. **Joseph Hopkinson** గారి **'Hail, Columbia'** అనేగీతం మానవ స్వాతంత్ర్యాన్ని ప్రబోధించేదే. వాల్ట్ విట్‌మెన్ ప్రజాస్వామ్యానికి, మానవతకు ప్రతీకగా నిలిచే కవి. ఆయన స్వాతంత్ర్యగీతాలన్నీ ఆగామి మానవ సమాజానికికూడా ఆదర్శప్రాయాలే. ఆయనకు దేశంమీద, సంప్రదాయాలమీదా దేశంలోని నదీనదాలు, కొండలు, గుట్టలు ప్రకృతిసంపద మొత్తంమీద అవ్యాజమైన అభిమానం. దేశాన్ని సురక్షితంగా నడిపించి ప్రపంచాన్నే విడిచిన నాయకులను స్తుతించడం - కర్తవ్యప్రబోధం - వ్యక్తి స్వేచ్ఛా అవన్నీ కనుపిస్తాయి అమెరికా జాతీయగీతాల్లో.

2-9 ఆంగ్లసాహిత్యం

ఇప్పటికి రాచరికం పోనిదేశాల్లో బ్రిటన్ ప్రధానమైంది. అందుచేతనే వాళ్ళ జాతీయగీతంలో 'రాజు' లేక 'రాణి'ని నుతించడం జరుగుతుంది.

మహాకవి విలియం షేక్స్పియర్ (1564-1616) తనదేశాన్ని స్వర్గంగా భావిస్తాడు. 'జననీ జన్మభూమిశ్చ స్వర్గాదపి గరీయసీ' అన్న మన ప్రాచీనుల కావ్యసరళిలోనే—

> **This royal throne of kings, this scepter'd isle**
> **This earthly majesty, this great of Mars,**
> **This other Eden, demi-Paradise';**
>
> —**Patriotic Songs** : p. 277.

అని కీర్తిస్తాడు. సముద్రం కౌగిలిలో హాయిగా భయవిహీనంగా ఉన్న దీవి ఆంగ్లభూమి. అది ప్రకృతి ప్రసాదించిన అభయహస్తం. అందుచేతనే, **'England, bound in with the triumphant sea'** అని వర్ణించాడు షేక్స్పియర్.

వాల్టర్ స్కాట్ వ్రాసిన 'పేట్రియాటిజమ్' అనేగీతం ప్రపంచంలోని అనేక దేశభక్తిగీతాలకు ఆనవాయితీ అయింది, ఆదర్శప్రాయమైంది. ఈదేశం నాది అని చెప్పుకోని గర్వించని వానిబ్రతుకు వృథా అంటాడు. 'ఏదేశమేగినా, ఎందు కాలిడినా' స్వజాతిగౌరవాన్ని నిలపాలన్న ప్రబోధం మెండుగా కనుపిస్తుంది. ఆయన ఆంగ్లంలో వ్రాసినా, భాషల అవధుల్ని దాటినభావం నిండివుంది—

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"Breaths there a man with soul so dead
Who never to himself hath said
This is my own, my native land!"

—Patriotic Songs, p 292.

జేమ్స్ థామ్సన్ 1740 లో మొదటి జార్జి పట్టాభిషేకసమయంలో వ్రాసిన 'Rule, Britannia' అన్న గేయం రాజభక్తి ప్రధానమైందే, కాని అందులోనూ 'ఆంగ్లేయులు ఎప్పుడూ బానిసలు కారాదు' అన్న ఆకాంక్ష తొంగిచూడడంవల్ల పేర్కొనదగింది అవుతుంది.

'Rule Britannia, rule the waves;
Britons never will be slaves'[14]

తన దేశంమీదవున్న మమకారంతోనే ఆయన అలా వ్రాసివుంటాడు.

Thomas Campbell (1777-1844) వ్రాసిన 'మెన్ ఆఫ్ ఇంగ్లండ్'లో ఆంగ్లజాతి సత్త్వమంతా సూచితమౌతుంది. Charles Mackay (1814-1889) 'Dear land of our Fathers' కూడా ఈ జాతిలోదే.

ప్రకృతిలో దోబూచులాడిన వర్డ్స్‌వర్త్ 'మై కంట్రీ' అనేగేయంలో దేశీయుల హృదయాలను రాగరంజితం చేస్తాడు. తరతరాలనుండి మహాకవు లందిస్తున్న విలువైన సాంప్రదాయాలను సంరక్షించుకోవాలంటాడు.

'We must be free or die, who speak the tongue
That Shakespeare spake; the faith and morals hold
Which Milton held-In everything we are sprung
Of Earth's first blood, have titles manifold.

—Songs of Freedom. p. 280.

నీతికీ, విశ్వాసానికి పందిళ్లు వెయ్యాలని ప్రబోధించాడు.

పి. బి. షెల్లీ 'మెన్ ఆఫ్ ఇంగ్లండ్' అనే గేయం భవిష్యత్తుకు బాటగా, అభ్యుదయవాదులకు బాసటగా నిలుస్తుంది. మదగజంమీద అపరంజి అంబారీలో ఊరేగేవారు కొందరు. మంటిలో వెన్నంటిన కుక్షితో కూరుకుపోయి కూలబడే కూలీలు మరికొందరు. ఎందుకీ అంతరమని ప్రశ్నవేస్తాడు షెల్లీ!

పెద్దల పదవీ దావానలు చల్లారాలి. అమాయకుల హాహాకారాలు అణగాలి. ఆనందకరసంగీతం వినిపించాలి. ఇవీ షెల్లీ లక్ష్యాలు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

'Men of England, wherefore plough
For the lords, who lay ye low?
Wherefore weave with toil and care
The rich robes, your tyrants wear?
Wherefore feed, and clothe, and save
From the cradle to the grave
Those ungrateful drones who would
Drain your sweat - nay, drink your blood?
Sow Seed - but let no tyrant reap;
Find wealth - let no impostor heap
Weave robes - let not the idle wear;
Forge arms - in your defence to bear'

—Songs of Freedom, p. 284.

దేశభక్తి కవిత్వాల్లోకి మకుటాయమానమైన రచన.

Felicia Hemans గారి 'Harps of the mountain land'; Robert Burns కవిగారి 'Bannockburn'; Teynyson కవి 'You ask me, why, Tho' Ill at Ease; William Cowper వ్రాసిన 'Slaves cannot breath in England';

అవన్నీ దేశభక్తి ప్రపూరితాలే. ఈ కవులందరూ దేశభక్తి ప్రభావితులే.

ప్రథమ ప్రపంచసంగ్రామంలో స్వయంగా పాల్గొని 'ట్రెంచ్'ల్లో కూర్చుని కవిత్వాలు వెలయించిన వారున్నారు, అందులో Rupert Brooke, Siegfried Susoon, Wilfred Owen, Issac Rosenberg అత్యంత ప్రముఖులు. వీరేగాక Julian Grenfell, Robert Nichols, Charles Sorley. Edmund Blunden, Herbert Read, David Jones కూడా పేర్కొనదగినవారే. ఆధునిక యుద్ధ రంగంలో ఆరితేరిన యోధానయోధులు వీరందరూ. కవితారంగంలోకూడా కాకలు తీరినవారు. 'పెన్నులూ, గన్నులూ' రెంటిని సంధించిన సవ్యసాచులు.

ప్రఖ్యాత నవలాకర్త థామస్ హార్డీ ప్రపంచయుద్ధంలో తనదేశానికి విజయం చేకూరాలని అక్షింతలు చల్లినవాడే. 'Men who march away' అనే గేయంలో (London Times of Sep. 9, 1914)

'In our heart of hearts believing
Victory crowns the just
And that braggarts must
Surely bite the dust,[15]

అని శత్రువులమీద శాపజలం చల్లుతాడు. ధర్మం జయిస్తుందన్నాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

2.10 స్వేచ్ఛాగీతాలు

విభిన్నలక్షణాలను సమన్వయంచేసికొని వివిధదేశాలలో వెలువడిన దేశభక్తి కవిత్వరూపాన్ని సూక్ష్మంగా పరిశీలించడం జరిగింది. ఇక కేవల స్వేచ్ఛా స్వాతంత్ర్యాలనుగూర్చి కీర్తించిన కవులూ ఉన్నారు. స్వాతంత్ర్యతత్త్వాన్ని తమ కవిత్వాల్లో వివరించిన కవుల్ని, వారి కవిత్వాన్నికూడా కొంత వివరిస్తాను. ఇవి పూర్తిగా **'Songs of Freedom'** మాత్రమే. ఎంత కాదనుకున్నా దేశభక్తి కవిత్వాల్లో అహం తొంగిచూస్తుంది. ఈ స్వేచ్ఛాగీతాల్లో అది కనుపించదు, పూర్తిగా స్వేచ్ఛా స్వాతంత్ర్యాల అంతరికతత్త్వమే ఉటంకించబడుతుంది. అందుచేతనే ఈ కవిత్వం దేశ, కాల, అవధుల్ని అధిగమించి అందరిమెప్పునూ పొందుతుంది.

స్వేచ్ఛామానవప్రపంచానికి స్వాగతం పలుకుతూ స్విన్‌బర్న్—

We mix from many lands
We march far, very far;

... ...

O ! nation un-divided
O ! single people and free

... ...

Rise, ere the dawn be risen
Come, and be all souls fed'[16]

అంటూ అందరికీ తిండీ గుడ్డా అందేసంఘాన్ని నిర్మిద్దామంటాడు. అందరికీ సమాన అవకాశాలను కల్గించడమే స్వాతంత్ర్య లక్షణమని వాకొన్నట్లయింది.

ప్రకృతి ఒక్కొక్కసారి హుంకరిస్తుంది. నియమాలను ధిక్కరిస్తుంది. విలయతాండవం చేస్తుంది. అప్పుడే నదులు గట్లు తెంచుకొని పొంగి పొర్లుతాయి. ఊరూ, నాడూ జలమయం చేస్తాయి. కొంపా గోడే ముంచేస్తాయి. పచ్చని పొలాలను పొట్టన పెట్టుకుంటాయి. పశువులూ, మనుషులూ కొట్టుకొనిపోతారు. ఈ విలయతాండవం మానవచరిత్రలో విషమఘడియలుగా మిగిలిపోతాయి. సరిగ్గా యుద్ధాలు కూడా అటువంటివే. శతాబ్దాలతరబడి సంతరించుకొన్న నాగరికత, నీతి, సంపద దెబ్బతింటాయి. స్వేచ్ఛాస్వాతంత్ర్యాలు పక్ష్యాలు తెగిన పావురాయిలా విలవిల లాడిపోతాయి. అయినా కపిదీర ఒకణ్ణొకడు కొరుక్కోడానికి ప్రయత్నం చేస్తూనే ఉన్నాం. వైషమ్యాలు మరచి శాంతికోసం పాటుబడాలన్న ప్రబోధం, ఒక కొత్త

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రపంచాన్ని సృష్టించాలన్న సూచన కనిపించే కవిత్వాల్లో పేర్కొనదగింది **Lord Tennyson** వ్రాసిన **'Ring out, Wild Bells'** అనేది.

> **'Ring out, wild bells, to the wild sky**
> **... ... ...**
> **Ring out the old, ring in the new,**
> **Ring, happy bells, across the snow**
> **The year is going, let him go ;**
> **Ring out the false, ring in the true**
> **... ... ...**
> **Ring out the thousand wars of old,**
> **Ring in the thousand years of peace'**[17]

మనిషి శక్తిమీద మంచి నమ్మకం వున్న కవి, **R. W. Emerson** తన **'Building a Nation'** అన్న గేయంలో బడుగుదేశాన్ని బలవత్తరమైందిగా రూపొందించడానికి ఆ జాతియొక్క కృషి సర్వాధారమంటాడు. ఈ గేయం స్వర్గీయ నెహ్రూగారికి చాల ప్రీతిపాత్రమైంది.

> **'Not gold, but only man can make**
> **a people great and strong'**
>
> **—Songs of Freedom. p. 371**

అన్న ఎమర్సన్ కవి నినాదం మానవాళి కొక పవిత్రసందేశం.

ఒకదేశం స్వాతంత్ర్యం పొందాలంటే ఆ ఉద్యమయజ్ఞంలో ఎందరు దేశభక్తులు ఆహూతైపోతారో చెప్పలేం. దేశంకోసం ప్రాణాలర్పించడం అదృష్టంగా భావిస్తారు. ఒకశరీరం నశిస్తే ఆ ఆత్మ జ్యోతినందుకొని వేలకొలది పురోగమిస్తారు. అతని ఆత్మ వృథా కాదు. ఇదేభావాన్ని వాల్ట్ విట్మన్—

'Not a grave of the murder'd for Freedom, but grows seed for Freedom, in its turn to bear seed'[18]

అనే మాటల్లో వ్యక్తం చేస్తారు. స్వేచ్ఛా స్వాతంత్ర్యాలకోసం ప్రాణత్యాగం అవసరమైతే అవశ్యం చెయ్యి అన్న అర్థం ఇమిడివుంది.

స్వేచ్ఛాతత్త్వాన్ని నిరూపించివాళ్ళల్లో **John Barbour (1320-1395). Lord Byron; R. W. Emerson; Thomas Moore; Welsh Poet, John Ceiriog Hughes; Thomas Hood; American Poet - Thomas Paine;**

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

P. B. Shelley; William Cowper; Oscar Wilde; Bedford Lero; American Poet - James Russel Lowell; మొదలైన ప్రముఖులెందరో ఉన్నారు.

John Barbour 'Freedom' అనే గేయంలో—

Ah ! Freedom is a noble thing
Freedom makes man to have liking
Freedom all solace to man gives;
He lives at ease that freely lives;

—Songs of Freedom. p. 380.

(బానిస బ్రతుకు కత్తుల వంతెనమీద నడక
స్వేచ్ఛాజీవి కదే పూల పడక
అందుకే ముందుకు నడు స్వేచ్ఛను చావనీక). ఇది బార్బర్ కవి సందేశం.

కొందరు కవుల ఊహలు వినూత్నంగా వుంటాయి. ఏ కొందరు పెద్దవాళ్లో స్వేచ్ఛను అనుభవిస్తూంటే అది నిజమైన స్వాతంత్ర్యం కాదు. అది అట్టడుగున వున్న వారికి కూడా అందికలో వుండాలి. అదే స్వాతంత్ర్యానికి అర్థం. **Earnest Charles Jones** వ్రాసిన **'Liberty'** అన్న గేయం **'Liberty'**కి కొత్త అర్థాన్ని చెబుతుంది.

"Thy birth place - where, young liberty ?
In graves, 'mid heroes' ashes
The dwelling - where, Sweet Liberty ?
In hearth where free blood dashes.
Thy safety - where, stray liberty ?
In lands where discord ceases
Thy glory - where, bright liberty ?
In universal peace."

—Songs of Freedom. p. 400.

(ఓ నా స్వేచ్ఛా లక్ష్మి ఎక్కడ నీ పుట్టుక ?
సమాధుల్లో వీరుల చితా భస్మరాసుల్లో
ఓ నా ప్రియతమ స్వేచ్ఛా ఎక్కడ మెట్టావమ్మా ?
స్వేచ్ఛారుధిరం ఉప్పొంగే గుండెల ఊసుల్లో
ఏదీ నీసురక్షిత స్థానం ?

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సద్భావం ప్రసరించే సురుచిరసంఘంలో
ఓ విద్యుల్లతికా నీ కీర్తి పెంపూ ఎక్కడ?
విరజాజులు పరచుకొన్న విశ్వశాంతి అణుపణువున)

విశ్వశాంతిని కాంక్షించే కవి ఆశయం ఉదాత్తమైంది. శాంతిలోనే స్వాతంత్ర్యం ఉంది అన్న గూడార్థం గుబాళిస్తుంది కవి భావనలో.

F. W. L. Adams అనే అమెరికా కవి నిజంగా అతడు అమర కవి. పేదరికం నాల్గువైపులా పీకుతుంటే పైలోకం చేరడానికి ఉరితాటిని నిచ్చెనగా చేసుకొన్న కవి. బండెడు బానిసత్వాన్ని బుజాల మీద వేసుకొని మోయలేక అడవలు తెగి అల్లాడుతున్న పేద ప్రజలను తన కవిత్వంలో చూపిస్తాడు. తమస్సునుండి ఉషస్సులోకి నడిపించడానికి యత్నిస్తాడు. **'The Army of the night'** అనే కవితలో.

'In the black night, along the mud-deep roads
Amid the threatening boughs and ghastly streams
Hark! sounds that gird the darkness like goads,
Murmurs and rumours and reverberant dreams
Tramplings, breaths, movements, and a little light
The marching of the Arms of the night!

Songs of Freedom. p. 428.

(చిక్కని చీకట్లో, ఊబివంటి దారుల్లో
కసుక్కున కళ్లల్లో గుచ్చుకునే ముళ్ల పొదల్లో
బెదిరించి అటకాయించే వాగుల్లో, వంకల్లో
వినండి! ముదురు చీకట్లో ములుకుల్లా
పొడుచుకొని వస్తున్నాయి
గుసగుసలు, రుసరుసలు, సుడితిరిగే స్వప్నాలు
గుండె పొరలవత్తిళ్ళు, ఉచ్ఛ్వాస నిశ్వాసాలు
కొడిగట్టిన గుడ్డి దీపపు సెమ్మెచేత్తో పట్టుకొని
పడుతూ లేస్తూ వెళుతున్నారు
ఎవరు వారు? నిశాచరులు!
ఉహూ! కాదు! కాదు! నిరాశాహతులు
బాధితులు
పీడితులు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కటికి బీదవాళ్లు
స్వేచ్ఛావాయువు పీల్చి చద్దామని బ్రతికున్న వాళ్లు
బ్రతికీ చచ్చిన వాళ్లు)

గుండెల్ని చీల్చే భావం. అణువణువుకూ ఎగ్రబాకే ఉద్వేగం. ఈ కవి నిసర్గ గుణాలు. నిజమైన స్వేచ్ఛకీ గేయం నిర్వచనం. మరొక ఇంగ్లీషు కవి విలియమ్ కూపర్ స్వేచ్ఛా స్వరూపాన్ని సమగ్రంగా చిత్రించారు. 'Freedom is the pledge of all' అనేది ఆయన నినాదం.

'O Liberty! the prisoner's pleasing dream
The poet's music, his passion, and his theme.'
—Songs of Freedom. p. 426.

(బ్రతకలేక చావలేక
బయటపడే ఆశలేక
బందీలై దురపిల్లే
బానిసీడు భావాల్లో
కవికుమారు వస్తువులో
అతని
నిస్తులమౌ భావములో
ఎటుజూపిన నీవే ఓ స్వేచ్ఛా.) అని ఇంకా—

Place me where winter breaths his keenest air
And I will sing, if liberty be there;
And I will sing at liberty's dear feet
In Africa's torrid clime, or India's fiercest heat.

(నేను శరశ్శక్తి పాడగలను
చలిగాలులు వడగాలులు నన్నేమీ చేయలేవు
స్వాతంత్ర్యదేవత పాదాల మ్రోల
నా కంఠం విచ్చుకుంటుంది
నా కవిత బానిసత్వం గుండెల్లో గుచ్చుకుంటుంది
పొడి దుమ్ములు చెలరేగే ఆఫ్రికా ఎడారుల్లో నైనా
కనుబొమ్మల కమరించే గ్రీష్మాతప జ్వాలల్లో నైనా
పాడగలను, పాడగలను స్వేచ్ఛా గీతిక నేను)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

స్వేచ్ఛ లేక జీవించడం కన్న మరణించడమే మిన్న అంటాడు థామస్ మూర్ తన 'From life without Freedom' అన్న గేయంలో. ఆదర్శ రాజ్యాన్ని కన్నుల్లో చూచుకొన్నవాడు 'మూర్': 'UTOPIA' అనే ఆయన గ్రంథం అమృతమయలోకానికి అచ్చమైన అద్దం పడుతుంది. ఈ లోకంలో స్వేచ్ఛ లభించకపోతే పైలోకాలకు ఎగిరి పొమ్మంటాడు.

'From life without freedom, Oh !
who would not fly?'[19]

ఈ విధంగా చెప్పటలో ఒక కారణం వుందంటాడు.

'The dead fear no tyrant;
the grave has no chains'[20]

(మరణానికి భయంలేదు
సమాధికి సంకెళ్లు లేవు)

అందుచేత — Despair not - at last we shall find her in heav'n.

(ఈ భువిలో అందని స్వేచ్ఛను
ఆ దివిలో పొందగలవు)

అని ఈ కవి స్వేచ్ఛ లేని జీవితం ఎటువంటిదో నిరూపిస్తున్నాడు.

బ్రిటిషు ప్రభుత్వాన్ని ఎదిరించి సామాన్యుల హక్కులకోసం పోరాడిన ప్రజాకవి Ebenezer Elliott (1781-1843). ఆయన వ్రాసిన 'People's Anthem' ప్రజాసమూహంలో బహుళంగా ప్రచారం పొందింది. పేదప్రజలకు నిత్యజీవితావసర వస్తువైన Corn (మొక్కజొన్న) bread (రొట్టె) మీద ప్రభుత్వం పన్ను విధించింది ఆకాలంలో. దానికి నిరసనగా ఈ గేయం వ్రాశారు. ఆయన ప్రత్యర్థులు 'Corn Law Rhymer' అని అవహేళన కూడా చేశారు. ఈ అంతరాల దొంతర్లు దొర్లించాలని దేవుణ్ణే నిలదీసి అడుగుతాడు.

'When wilt Thou save the people
Oh God of mercy ! When ?
Not Kings and lords, but nations
Not thrones and crowns, but men !

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

Flowers of thy heart, O God, are they
Let them not pass, like weeds away -
Their heritage, a sunless day!
God save the people!'

—Songs of Freedom. p. 449.

(హే: భగవాన్: ఎప్పుడు రక్షిస్తావు?
ఈ దీనుల, పేదల, సామాన్యుల నెప్పుడు రక్షిస్తావ్!
నేతలూ, వారితోకలూ కాదు
సింహాసనాలూ, వారి కిరీటాలూ కామ రక్షించవలసింది
ఇటుచూడు సామాన్యులు, మాన్యులు
నీ ఎదపై విరిసిన విరజాజులు
పృథివీ పతి, వ్యసనోచ్ఛ్వాసకురాల గనీయకు
కలకాలం చీకటిలో (మ్రగ్గగ< జేయకు)
అని తుదకు ఏది జరుగబోతుందో సూచిస్తాడు.

'Man's clouded sun shall brightly rise,
And songs be heard instead of sighs!'

(మబ్బులు క్రమ్మిన సామాన్యుని జీవన భానుడు
మహోన్నతంగా వెలగక తప్పదు,
నిట్టూరుపు స్థానంలో సంగీతం వినపించక తప్పదు)
అని బంగరు భవిష్యత్తును ఊహించాడు.

పేర్కొ_నదగిన గేయాలు కోకొల్లలు. మచ్చుకు కొన్నింటినిమాత్రం తీసుకున్నాను. ప్రస్తుతం పరిశీలించిన కవిత్వాల్లో సామాన్యుడి స్వేచ్ఛనుగురించి ఆలోచించడం ప్రత్యేకలక్షణంగా కనుపిస్తుంది.

గమనించ వలసిన ఇంకొక విషయం వుంది. పరులు దాస్యం అనుభవిస్తున్నా పరితపించిన కవులు కొందరున్నారు. ఈ దృక్పథంలో హృదయవైశ్యాలత గోచరిస్తుంది. తను స్వేచ్ఛను అనుభవిస్తూ ప్రక్క_దేశాన్ని బానిసత్వంలో క్రుంగదీయడం పొరపాటు. దీనికి నిదర్శనం ఆంగ్లసామ్రాజ్యమే కావచ్చు. ఈస్ట్ ఇండియా కంపెనీ భారతభూమిని పెట్టే హింసలకు సహించలేక 'విలియమ్ కూపర్' తన 'So may Perish' అనే ఖండికలో___

T—4

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

'Look to the east, where Ganga's swarthy race
Shall shake your tyrant empire to its base' అని,

—Patriotic Songs. p. 298.

నియంతృత్వాన్ని నేలంటాకూల్చే రోజు ఎంతదూరమో లేదని తన జాతినే హెచ్చరించిన కవి.

శామ్యూల్ టైలర్ కాలెరెడ్డికూడా బ్రిటిషు వ్యాపారుల దుస్తంత్రాలను దుయ్యబడతాడు.

'We have offended, Oh ! my countrymen ;
We have offended very grievously
And been most tyrannous.'

—Patriotic Songs. p 299.

అని ఈ పాపానికి నిష్కృతి లేదంటాడు.

ఈ సందర్భంలో థామస్ కాంప్‌బెల్ వ్రాసిన 'ఏ ప్రొఫెసీ' అనే గీతం ప్రత్యేకంగా చెప్పుకోదగింది. ఒకనాటికి భారతదేశం విముక్తినొంది పరదేశాల స్వాతంత్ర్యోద్యమాలకు చేయూత నిస్తుందంటాడు. అవతారపురుషు డుదయించి భారత బంధాలను పటాపంచెలు గావిస్తాడనే భవిష్యత్తు ఏనాడో పలికాడు.

'The tenth Avatar comes ! at Heaven's command
Shall sereswatee ware her hallowed wand !
And Camdeo bright, and Ganesa sublime,
Shall bless with joy their own propitious clime.

—Songs of Freedom. p. 301.

మనం గాంధీమహాత్ముణ్ణి అవతారపురుషుడుగా భావించడం తెలిసిందే.

ఇటువంటి కవులు ఆ దేశం దృష్టిలో, లేదా కుంఫిణీవారిదృష్టిలో దేశద్రోహులు కావచ్చు. కాని ప్రపంచశాంతి దృష్టిలో మానవత్వానికి మాన్యత కల్గించినవారుగా జోహారు లర్పించక తప్పదు.

2-11 సాధారణ లక్షణాలు

ఆయా దేశసాహిత్యాలు పరిశీలించినప్పుడు 'దేశభక్తి' కవిత్వాల్లో ఈ సామాన్య లక్షణాలు స్ఫురిస్తాయి.

1) పృథివీపతి ప్రస్తుతి - ఇది రాజపాలనలున్న రాజ్యాలలో అధికంగా కనబడుతుంది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

2) పరిపాలనా నింద - ఒకదేశాన్ని మరొకదేశం పాలించేటప్పుడు జరుగుతుంది.

3) విముక్తి పోరాటం - స్వాతంత్ర్య సంపాదనకై కృషిచేయడం, ఉద్యమం వైపు ప్రజలను నడిపించేటట్లు చేయడం.

4) పాలకులలో నియంతృత్వధోరణులు కనిపిస్తే వాటిని విమర్శించడం.

5) దేశంమీద అవ్యాజమైన ప్రేమా, భక్తీ.

6) దేశంమీదవున్న భక్తి ఒక్కొక్కసారి తప్పుద్రోవనబడి ఇతరదేశాలను నిందించే వరకూ పోవచ్చు.

7) దేశంలోని నదీ నదాలు, కొండలు గుట్టలు - ఇదీ అదీ అని లేకుండా అన్నీ ప్రీతిపాత్రాలు కావడం.

8) దేశసంస్కృతి - సంప్రదాయాలు, ఆచారాలు, వేషభాషలు సన్నుతింపబడడం.

9) ఒకదేశంలో వేర్వేరు జాతులుంటాయి. అందులో ఎక్కువ తక్కువ లుండొచ్చు. అధికులు అధముల్ని రాచి రంపానపెట్టే అవకాశం వుంది. అటువంటి సమయంలో వారిని ఉద్ధరించడానికికూడా కవిత్వం కంకణం కట్టుకోవచ్చు. అమెరికాలో నీగ్రోజాతి ఉద్ధరణం వంటిది.

10) పురాప్రాభవాన్ని గుర్తుచేయడం - తన్మూలంగా ఉత్సాహం కలిగించడం.

11) నాయకప్రశంస : దేశాన్ని నడిపించే నాయకులు అనేకవిధాల స్తుతింపబడవచ్చు.

12) నాయకస్మృతి : దేశంకోసం ప్రాణాలర్పించిన నాయకులను ప్రస్తుతించడం. వారిని ఆదర్శంగా తీసికొని ముందుకు సాగమని ప్రోత్సహించడం.

13) వీరుల ప్రశంస : నడిపించే నాయకులు వేరు - పోరాడే వీరులు వేరు. ఒక్కొక్కసారి నడిపించేవారే పోరాడవచ్చు. రణరంగంలో నిహతులైన నాయకుణ్ణే వీరుడనే అనవచ్చు. అటువంటి వారు తమరక్తంతో దేశాన్ని పవిత్రం చేసివుంటారు. కనుక వారిని ఆదర్శంగా భావించడం.

14) యుద్ధాలు, సైన్యం : యుద్ధం రాకూడదనే ప్రతివాడూ ఆకాంక్షిస్తాడు. కాని వచ్చినప్పుడు ఊరుకోవడం అసమర్థతవుతుంది. అందుచేత యుద్ధాలుకూడా ప్రస్తుతి పాత్రాలే కావచ్చు. ఇంక యుద్ధంలో పాల్గొనేసైన్యం దేశస్వాతం

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

త్ర్యానికి ప్రాణం. వారిని ప్రోత్సాహపరచడం కొన్ని కవిత్వాల్లో కనుపిస్తుంది.

15) అసలు స్వేచ్ఛా, స్వాతంత్ర్యాల తత్త్వాన్ని, స్వరూపాన్ని నిరూపించడం.

16) సామాన్య జనులకుకూడా స్వాతంత్ర్యఫలం దక్కాలని వారి కండగా నిలిచే కవిత్వాన్ని వెలువరించడం.

17) ఉద్యమ స్వభావాన్ని పూర్తిగా అవగాహనచేసికొని దాని తత్త్వాన్ని ప్రజలకు తెలియజేయడం.

18) పరదేశంపైతం బానిసత్వాన్ని అనుభవించకూడదు అనుకోవడం. ఇది కవుల దృష్టివైశల్యాన్ని తెలియ జేస్తుంది.

19) సర్వమానవ సమానత్వాన్ని ప్రబోధించడం.

20) ప్రపంచశాంతిని ఆకాంక్షించడం. ఇది విశ్వైక్యదృష్టిగల కవులు చేసేపని.

పై సాహిత్యాల్లో సర్వసాధారణంగా పై లక్షణాలు గోచరిస్తాయి. ఇంకా వైయక్తికమైన లక్షణాలు కొన్ని వుండొచ్చు. అవి కవి ప్రత్యేకతను తెలియ జేస్తుంది.

ఇక్కడ ప్రాచీన భారతీయ సాహిత్యంలో 'దేశభక్తి' కవిత్వాన్నిగురించి రెండుమాటలు చెప్పుకోవడం అవసరం.

2-12 ప్రాచీన భారతీయ వాఙ్మయంలో 'దేశభక్తి'

ఋగ్వేదంలోని 'పృథ్వీసూక్తం' జన్మభూమి స్తుతే అవుతుంది. సకల చరాచరప్రకృతిని ధరించి, భరించే పృథ్వి జననిగా భావించబడింది. జీవకోటి కాధారభూతమైన వర్షాదులనిచ్చి సంరక్షించే శక్తిసంపన్నగా పృథ్వి నుతింపబడింది.[21]

ఋగ్వేదంలోనే ద్యావాపృథువులు తండ్రి తల్లిగా భావించబడినాయి. సర్వప్రాణికోటి సృష్టిస్థితులకు వీరే కారణమని దేవతలకును మాతా పితలు వీరేనని భావింపబడింది. ఒక స్నేహితునకుగాని, గృహ యజమానికిగాని ద్రోహంచేస్తే ఆ పాపం పృథివీస్తుతివల్ల రహితమౌతుందంటారు,[22] అంటే జన్మభూమినితలిస్తే తనవారికి ద్రోహం చెయ్యలేకపోతాడన్న అంతరార్థం వుందనవచ్చు. **'They grant food and wealth, bestowing fame and dominion.'**[23] అన్న భావముండేది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఈవిధంగా ఋగ్వేదంలో పృథ్వి స్తుతించబడింది. మానవుని రక్తంలో స్రవించే ఒక సహజగుణం నిరూపింపబడింది. మాతృభూమిపై భక్తి ఏర్పరచడానికి కారణం చెప్పబడింది.

ఇతిహాసాలు మానవుల అంతరజీవితానికి సంబంధించిన హృదయ భావాలనే కాక, బాహ్యజీవితాన్నికూడా అధికంగా వర్ణిస్తున్నాయి. అందుచేత వారిలో జాతీయ జీవితం బాగా వ్యక్తమౌతుందనే చెప్పవచ్చు.

పురాణాలు భారతదేశచరిత్ర నిర్మాణానికి ఆధారగ్రంథాలుగా ఉపకరించేవి. అవి శిశునాగ, నంద, మౌర్య, శుంగాంధ్ర, గుప్తాదుల వంశక్రమాన్ని వివరిస్తున్నాయి. ఈరూపంగా జాతీయభావాలను ప్రోది చేసికొన్నవని చెప్పవచ్చును. సంస్కృత లౌకిక సాహిత్యంలో కాళిదాసకృత కుమారసంభవం గొప్ప 'దేశభక్తి'ని ప్రబోధించే కావ్యం అని కొందరు విమర్శకుల అభిప్రాయం.

The Poetic Muse did play her role in prompting Kalidasa to undertake this theme, but political considerations also weighed heavily with him - for he was essentially a patriot ; and he, alone of all his countrymen, grasped the poignant urgency of India's anguished cry when foreign hordes overran her ; and it fell to him to provide the succour by reviving the stimulating cult of the ever young 'Kumara' and by calling on his countrymen to follow his example to defend their mother-land'[24] అన్న Suryakanta గారి మాటలు గమనింప దగినవి.

భారతదేశం హూణుల దండయాత్రలతో నలిగిపోతున్నకాలంలో, కాళిదాసు ఈ కావ్యం వ్రాసి తన రాజైన చంద్రగుప్త విక్రమాదిత్యునికి పెండ్లి కానుకగా సమర్పించినాడని, భవిష్యత్తు భావించి కాళిదాసు చంద్రగుప్తునికి కుమారస్వామివంటి పుత్రుడుదయించాలనీ, అదేపేరు పెట్టాలని సూచించినాడని సూర్యకాంతగారి వ్యాఖ్య. ఈకారణంగానే తన పుత్రునికి కుమార (గుప్తుడు) అని నామకరణం చేశాడు. ఇతడే హూణుల్ని ఎదుర్కొని భారతతేజాన్ని వ్యాపింపజేశాడు.

'It is the expression of the heart and feeling of the poet and through him of the nation as a whole to the emperor Chandragupta Vikramaditya on the occasion of his marriage and suggestion to him to so act in his married life as to give to the afflictant nation their saviour and thereby bring about the lasting wealth of the Nation.'[25]

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కుమారసంభవంలో పరోక్షంగా బాధ్యత రాజుదే అయినందున ముఖ్యంగా రాజుకే కర్తవ్య బోధ చేస్తున్నాడని అన్నా తప్పులేదు.

క్రీ. శ. 855 నుండి 884 వరకు కాశ్మీరాన్ని పాలించిన అవంతివర్మ ఆస్థానకవి అయిన 'శివస్వామి' 'కప్పనాభ్యుదయ'మనే కావ్యాన్ని వ్రాశాడు. అందులో కప్పనుడనే దక్షిణాపథమహారాజు, ప్రసేనజిత్తు పరిపాలించే శ్రావస్తిపై దండెత్తిన వృత్తాంతం వుంది. అందులో ఆనాటి సాంఘిక రాజకీయ పరిస్థితులెన్నో చోటు చేసుకొన్నాయి. ఈ పరిస్థితులు చోటు చేసికొన్నప్పుడు కవి తాను ఒకపక్షాన చేరడం ద్వారా దేశభక్తినో, రాజభక్తినో వెలయించక తప్పదు. ఒకవిధంగా సంస్కృత సాహిత్యంలో వెలువడిన చారిత్రకకావ్యాలన్నీ జాతీయతా ప్రబోధకాలుగానే వుంటాయి.

కాని ఆ కవులదృష్టి వేరు. తమ ప్రతిభాసంపత్తులతో కావ్యత్వం సిద్ధింపజేయడానికి ప్రయత్నించారేగాని ప్రత్యక్షంగా ప్రబోధానికి పూనుకోలేదు. అందువల్ల ఈ కావ్యంలో ఈచోట 'దేశభక్తి' నెలకొన్నది అని చెప్పడం కష్టం. నాటి పరిస్థితులు వేరు. సంఘం వేరు. సాహిత్యధ్యేయం వేరు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

1. Zakir Hussain - in his forword to 'Songs of Freedom' : Ed. by R. K. Prabhu, Page VII.
2. France—National Anthem—'Songs of Freedom'—Compiled by R. K. Prabhu : p. 166.
3. ఈ ప్రకరణంలోని అనువాదాలన్నీ వ్యక్తీయ స్వేచ్ఛానువాదాలు.
4. Songs of Freedom : p. 139—Translated by Tu T'ing' Hsiu.
5. *Ibid*—p. 140—Translated by Lee Pao-Ch'en.
6. *Ibid*—p. 145. Translated by Louise Strong Hammond.
7. *Ibid*—p 150: Translated by J. V. Sladek.

8 & 9. 'Patriotic songs of various countries'—Ed. by R. K. Prabhu, pp. 152-3.

10. This was the song of Communist International.
11. 'Gateway to Great Books' : Britannica, A call to Patriots —Essay by Paine : p. 461.
12. Leaves of Grass-By Walt Whitman — Modern Library - New York—p. 396.
13. *Ibid* p. 267.
14. Complete Poetical works of James Thompson, Ed. by Robertson, p. 422.
15. English Poetry of the First World War-by John. H. Johnston. p. 23.
16. Swinburne - A Marching song - Selected poems Ed. by Humphrey Hare, 1950—p. 81.
17. Tennyson : Poems-Macdonald Classics-1967—p. 215.
18. Leaves of Grass - Walt Whitman - Modern Library - New York—p. 218.

19 & 20 Poetical Works of Thomas Moore—Oxford Univ. Press. p. 621.

21. Hymns from The Rigveda-Translated by A. A. Macdonell. p. 66.

PRITHVI : EARTH XXIV

Thou bearest truly, Prithvi,
The burden of the mountains' weight ;
With might, O thou of many streams,
Thou quickenest, potent one, the soil

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

With flowing of speech our songs of praise
Resound to thee, for-spreading one,
who sendest forth the swelling cloud,
O bright one, like propelling speed
Who, steadfast, holdest with thy might
The forest - they upon the ground
When, from the lighting of the cloud
The rain - floods of the sky pour down.

22. HEAVEN AND EARTH : XXV - *Ibid* page. 67
If even we have any sin committed
Against the Gods, or friend, or house's chieftain
Of that may this our hymn be expiator
O Heaven and Earth, from dreadful darkness save us.

23. *Ibid* - page 67.

24. Kalidasa's vision of Kumarasambhava: by Suryakanta, M.A. D. Litt (ph), D. Phil (Oxon), Officer d' Academie Francaise; In Preface. page. 9.

25. *Ibid* p. 62.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మూడవ ప్రకరణం

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

3-1 జాతీయత

మానవుడు స్వాతంత్ర్యాభిలాషి. అది అతని జీవం. అతని జన్మహక్కు. ఆ స్వాతంత్ర్యానికి క్షతి కలిగినపుడు అతనిప్రాణం విలవిలలాడి పోతుంది. స్వర్గ సుఖాలు సమక్షాన నిలిపినా సమాదరించడు. స్వేచ్ఛలేని స్వర్గంకంటే నరకమే మేలని మిల్టన్ మహాశయుడు చెప్పడంలోని పరమార్థమదే.[1] విప్లవమూర్తి వీర సవార్కర్ కూడా **'The forest of Independence is better than the cage, though made of gold'**[2] అంటాడు. చివరకు నోరులేని పక్షికూడా స్వేచ్ఛగా రెక్కలల్లారుస్తూ వినువీధిలో విహరించాలనుకుంటుందేగాని బంగారు పంజరాన్ని కోరదు. స్వాతంత్ర్య సంపాదనంకొరకు మృత్యుముఖాని కభిముఖంగా పరుగెత్తిన వారెందరో చెప్పలేం. ఈ యజ్ఞంలో అసువు లర్పించడం అదృష్టంగా సైతం భావించబడుతుంది. బానిసత్వం చిక్కైములు కట్టిన చీకటి గుయ్యారం. ఆ గుహాంతర తమోపటలిని పార ద్రోలడానికి వజ్ర సంకల్పమనే దీపం అవసరం. ఆదీపం వెలుగులు విరజిమ్మినప్పుడే జీవితాలు పండుట, బ్రతుకు ప్రాంగణాన బంగారాలు నిండుట.

జాతీయతను నిర్వచించడం చాలా కష్టం. ఇది ఒక మానసికస్థితి. మనమంతా ఒక్కటి అనుకునేస్థితి. 'మనమంతా' అన్నప్పుడు మన ఊరివరకా, దేశంవరకా అనే అనుమానం వస్తుంది. దీనికి హద్దు గీయలేము. కొన్ని భౌగోళిక పరిస్థితులకు లోబడి ఒక ప్రభుత్వంక్రింద మనుగడ సాగించే ఒక సంఘాన్ని ఒకజాతిగా భావించ వచ్చు. ప్రజాస్వామికవ్యవస్థలో ఒకే కేంద్రప్రభుత్వంక్రింద దేశం కొన్ని రాష్ట్రాలుగా విభజింపబడి ఉంటుంది. అప్పు డాయారాష్ట్రాల్లోని ప్రజలు సమగ్రదేశాన్ని ఒక జాతిగానే భావిస్తూ తమ రాష్ట్రంలోని జనుల్ని ఒకజాతిగా భావించవచ్చు. దీన్ని ఉపజాతీయభావం అనుకోవచ్చు. ఇది 'సాలార్ జంగ్ మ్యూజియం' లోని దంతపు బంతిలాంటిది. ఒకే బంతిలో మరలా స్వతంత్రంగా తిరగగలిగిన మరోబంతి వుంటుంది, అందులో మరొకటి. ఈవిధంగా చాలా వుండొచ్చు. ఒకదానిలో మరొకటి తిరుగుతూనే వుంటాయి. దేనికదే విడివిడిగా వుంటాయి. కాని మళ్ళీ అన్నీకలిసి ప్రధానమైన బంతిలోని భాగాలే.

ఎన్నో ఉపజాతీయభావాలు - దేనికదే స్వతంత్రమైందిగా కనుపిస్తుంది. మరలా అన్నీ ఒక ప్రధాన జాతీయభావంలో భాగాలుగా వుండొచ్చు. ఈ ఉపజాతీయ భావాలు ప్రధాన జాతీయభావానికి ప్రతిబంధకాలు కాకుండా వుండాలి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

'Encyclopaedia of America' (v. 19) లో జాతీయత ఈవిధంగా వివరించబడింది.

Nationalism is a state or condition of mind characteristic of certain peoples with a homogeneous culture, living together in close association on a given territory, and sharing a belief in a distinctive existence and a common destiny.

ఒకేమనుగడ యెడ, ఒకే ఉన్నతియెడ విశ్వాసం కలిగివుండి - ప్రాదేశికమైన సాంస్కృతికమైన సాన్నిహిత్యం ఉన్న మానవసమూహంయొక్క మానసికస్థితే జాతీయత అని అర్థమౌతుంది.

'Hans Kohn' అనే రచయిత క్రిందివిధంగా నిర్వచిస్తాడు:

'Nationalism is a state of mind, in which the supreme loyalty of the individual is felt to be due to the Nation-State. A deep attachment to one's native soil, to local traditions and to established territorial authority has existed in varying strength throughout history.'[8]

తను పుట్టిన భూమిమీదా, తరతరాలనుంచి సాగివస్తున్న సత్సంప్రదాయాలమీదా అవ్యాజమైన అభిమానం వుండి ఒక పాలనావ్యవస్థ కనుగుణంగా మనుగడ సాగించే మానసికస్థితి జాతీయత అని 'హన్స్‌కోన్' భావం.

ఒక్కొక్కజాతికి సర్వస్వామ్యంగల ప్రత్యేకరాజ్య మొండవలెనని, ఒకేజాతికి చెందినవారు భిన్నరాజ్యాలలో విడిపోక అందరూ కలిసి ఒకేరాజ్యంగా ఏర్పడాలని, ఈ జాతీయతా సిద్ధాంతం ప్రతిపాదిస్తున్నది. తమజాతి భవిష్యత్తు తమచేతిలో ఉండవలెననే ప్రగాఢవాంఛ ఇందులో దాగివుంది. తమప్రజలు జీవనవిధానానికి, స్వేచ్ఛకు ఆటంకాలుండరాదని నమ్మి ఆ ధ్యేయసాధనకు ఏ జాతి కృషిచేస్తుందో అట్టి జాతి తమ జాతీయత కొరకు పాటుపడుతున్నదని చెప్పవచ్చు. అంటే తమ జాతియొక్క ఉచ్ఛస్థితికి తామే పాటుబడడంలో జాతీయత ఇమిడివుంది.

ప్రారంభదశల్లో జాతీయతా భావానికంకితమైన వ్యక్తులు కొందరుమాత్రమే ఉంటారు. సాంస్కృతికంగా, రాజకీయంగా ఆర్థికంగా తమజీవితాలు జాతిజీవితాలతో ముడివడి వుంటాయని ప్రజలందరూ యోచించలేరు. పరజాతులనుండి అపాయం వాటిల్లినప్పుడుమాత్రమే జాతీయసిద్ధాంతం ఒకజాతిని తట్టి లేపుతుంది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

'Danger from outside may arouse a passing feeling of national cohesion, as it happened in Greece during the Persian wars or in France in the Hundred years' war.'[4]

నిజంగానే జాతిని ఏకం చెయ్యడానికి అప్పుడప్పుడూ పరపాలనలూ - దండయాత్రలూ వరంగా పరిణమించవచ్చు. భారతచరిత్రంతా దానికి నిదర్శనమే. విభిన్న తత్త్వాలు, విశీర్ణసత్త్వాలు కలిగిన భారతజాతి బ్రిటిషువారివల్లనే ఏకం కాగలిగింది.

అనాదిగా ఒకరాజ్యం మరొక రాజ్యాన్ని, ఒకజాతి మరొకజాతిని జయించి గొప్పగొప్ప సామ్రాజ్యాలు స్థాపించడం జరిగింది. బలవంతులు దుర్బలజాతిని బానిసలు చేయడంలో ప్రపంచచరిత్రలో సర్వాత్మనా కనుపిస్తుంది. పైగా ఆరోజుల్లో ఇది ధర్మవిరుద్ధంగా భావించబడినట్లు తోచదు. క్షత్రియధర్మంగా ప్రశంసింపబడింది. 18 వ శతాబ్దికిపూర్వం ప్రపంచచరిత్ర కర్థం సామ్రాజ్యచరిత్ర అనేకదా! 18 వ శతాబ్ది తరువాతనే యూరపుఖండంలో జాతీయతా సిద్ధాంతం ప్రాబల్యం వహించింది. ఫ్రెంచి విప్లవానికిపూర్వం ప్రగాఢమైన జాతీయతాభావాలు బలపడినట్లు కన్పించదు. తమలో తాము కీచులాడుకొన్న జాతులుసైతం ఈ విప్లవం తర్వాత ఐక్యం కాజొచ్చినాయి. జాతీయతా సిద్ధాంతం ప్రాబల్యం వహించి సామ్రాజ్యసంస్థాపన ధర్మవిరుద్ధమనే అభిప్రాయం బలపడింది. ప్రజలలోని జాతీయోద్యమ ఝంఝామారుతాలు సామ్రాజ్య భూధరాలను కూకటి వ్రేళ్ళతో పెకలించివేసినాయి. ఒక్కొ-క్క-సామ్రాజ్యమే క్షీణ సదృశంగా అదృశ్యమై పోసాగాయి.

బలిష్ఠమైన జాతీయోద్యమ బీజాన్ని సారవంతమైన ఫ్రాన్సుక్షేత్రంలో విత్తిన హాలికుడు రూసో (Rousseau.)అది అమెరికాలో వేరూని బహిర్గతమైంది. రష్యా విప్లవంలో కొమ్మలు రెమ్మలు తొడిగింది. పాశ్చాత్యప్రాంతాలను ప్రభావితంచేసి ప్రాచ్యాలకు ప్రాకింది.

జాతీయోద్యమ భావానికి ఆధునికయుగంలో మూలపురుష డనదగిన రూసో ఒకజాతికి సంబంధించిన సర్వవిషయాలలోనూ ఆ జాతికి తప్పకుండా స్వేచ్ఛ వుండవలెననీ, ఆ జాతి భవిష్యత్తును తీర్చి దిద్దుకొనవలసింది ఆ జాతేగాని పరజాతిగాదని ప్రతిపాదించాడు. అందుచేత స్వాతంత్ర్యం, సౌభ్రాతృత్వం ప్రాతిపదికలుగా తన జాతి బాగోగులను తానే తీర్చి దిద్దుకొనవలెనన్న ఆకాంక్షలు ప్రతిజాతికి కలిగింది. ఆ కోర్కెనుండి ఉద్బుద్ధమైనవే పరప్రభుత్వాలపై తిరుగుబాట్లు, అవే జాతీయోద్యమాలు, స్వాతంత్ర్యోద్యమాలు. 18 వ శతాబ్దంలో ప్రతిపాదింపబడిన జాతీయతా సిద్ధాంతంతో

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మానవచరిత్రలోనే విప్లవాత్మకమైన నూతన శకమొకటి ప్రారంభమైంది. కాబట్టి దాస్య శృంఖలాలను ఛేదించి స్వేచ్ఛాస్వాతంత్ర్యాలను సముపార్జించాలనే కాంక్షతో ప్రతి దేశంలోనూ ప్రజలు విభిన్నమైన పద్ధతుల్లో ఉద్యమాలను ప్రారంభించారు. పద్ధతులు భిన్నమైనా వాటి వెనుకవున్న మూలసూత్రం మాత్రం ఒక్కటే - అదే స్వేచ్ఛ - స్వాతంత్ర్యం - స్వాతంత్ర్యం సంపాదనకు - తమదైన ప్రభుత్వస్థాపనకు జాతి మొత్తం కదలి రావడం.

3-2 భారతజాతీయత - స్వాతంత్ర్యోద్యమ చరిత్ర

భారతదేశంలో జాతీయభావం ఆదినుంచి ప్రజల జీవితాలను ప్రభావితంచేస్తూ వచ్చిందని ప్రొఫెసర్ రాధా కుముద్ ముఖర్జీగారి అభిప్రాయం. వీరు **'Nationalism in Ancient India'** అన్న తమగ్రంథంలో ఈ విషయాన్ని సోదాహరణంగా ప్రతిపాదించారు. ప్రకృతిశక్తుల్ని ఆరాధించే ఋక్కులు, పృథ్వీమాతను ఆవాహన చేయడానికుద్దిష్టమైన ప్రథ్వీసూక్తం, విష్ణుపురాణంలో నియమింపబడ్డ ప్రజలవిధులూ యుగయుగాలనుంచి భారతదేశంలోని దేశభక్తికి తార్కాణంగా ముఖర్జీగారు పేర్కొంటారు. 'జననీ జన్మభూమిశ్చ స్వర్గాదపి గరీయసీ' అన్న ప్రాచీనసూక్తి భారతీయుల జాతీయభావానికి పరమోత్కృష్టమైన ఉదాహరణ అని ముఖర్జీగారి భావన.[5]

ప్రాచీనభారతీయులకు జన్మభూమి మీదా, నదీ నదాల మీదా, పర్వతాలమీదా, ప్రకృతిమీదా ప్రేమ, భక్తీ ఉన్నమాట కాదనలేం. కాని అది చాలవరకు వైయక్తికమయింది. ఆధునికంగా అభివృద్ధి చెందిన జాతీయతా భావం దానికి భిన్నమైంది. దీనిలో సమిష్టిలక్షణం ప్రస్ఫుటంగా కనుపిస్తుంది.

ఒకేభాష, ఒకేమతం, ఒకేసంస్కృతిగల వారిలోమాత్రమే జాతీయభావం ఉదయించడాని కవకాశముందనే వాదన ఒకటి వుంది. అంటే భిన్నభాషలు, భిన్న మతాలు, భిన్నసంస్కృతులుగల దేశంలోని ప్రజలెన్నడూ ఒకజాతిగ ఏర్పడజాలరని. ఈవాదాన్ని ఖండిస్తూ **Hans Kohn** కొన్ని ఉదాహరణ లిచ్చారు.

'The people of the United States do not claim common descent to form a nationality and the people of Switzerland speak three or four languages and yet form one well - defined nationality. Although objective factors are of great importance for the formation of nationalities the most essential element is a living and active corporate will.'[6]

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కాబట్టి జాతీయభావానికి మనసు ముఖ్యంగాని మతంగాని, భాషగాని కాదని తేలుతుంది. మామిడిపూడి వెంకటరంగయ్యగారుకూడా 'కెనడాదేశమందలి ప్రజలు రెండుభాషలను మాటలాడువారు. రెండుమతము లున్నవి. కాని ఈదేశములో జాతీయభావము గాఢముగ నాటుకొనియున్నది. తమకందరికి మాతృదేశము ఒకటే అనియు దాని స్వాతంత్ర్యమును రక్షించుకొనుటకు తమ పూర్వులందరు కలసి పాటు బడిరనియు, తాము ఒకే కష్టసుఖములను పంచుకొనవలసిన వారమనియు, వారు భావించుచున్నారు'[7] అన్నారు. జొన్నలగడ్డ సత్యనారాయణమూర్తిగారు - 'బహుళమత ప్రధాన, భాషాయుతమైన భారతమందు జాతీయత్వముండ నేరదని పల్వురు పాశ్చాత్యులు వ్రాక్రుచ్చిరి. కాని సంస్కృతము రమారమి అన్నిభాషలకు మాతృకయగుటచే భారత భాష లన్నింటియందు నొకే భావశైవలిని ప్రవహించుచున్నది. వేదములును, పురాణ ములును ఆంధ్రున కెట్లు ప్రియములో వంగదేశీయునకు నట్లే ప్రియములు. కాశ్మీర సీమయందుగాని కన్యాకుమారి అగ్రమునగాని భగవద్గీతను మస్తకమున దాల్పని భార తీయుడు లేడు. ముక్తాహారమందలి సూత్రము వడువున నన్నిమతములందును ప్రధాన మగు మానవకల్యాణ భావముండుటచే భారతధర్మమున విరుద్ధము లేమియు లేవు. భేదమందేకతయుండుట (Unity in Diversity) సృష్టి నియమమే గదా'[8] అంటారు.

వీరందరిమాటల్లో సూత్రప్రాయంగా స్ఫురించే భావమొక్కటే - భిన్నభాషలు, భిన్నమతాలు, భిన్నసంస్కృతులుగా గల దేశాలలోని ప్రజలైనా ఒకజాతిగా ఏర్పడ వచ్చునని.

భారతదేశంలో మహమ్మదీయుల రాజ్యస్థాపన జరిగినతరువాత కొందరిలో స్వాతంత్ర్యాభిలాష పొడసూపింది. మహమ్మదీయుల్ని ఎదిరించి జాతీయప్రభుత్వాన్ని స్థాపించాలని యత్నించిన పృథ్వీరాజు, రాణాప్రతాపసింగు, శివాజీ మొదలైన వీర సత్తము లున్నారు. కాని వీరితో చేతులుకలిపి ప్రాణత్యాగం చేయడాని కుపక్రమించిన ప్రజలు లేరు. అంటే గాఢమైన జాతీయభావం సామాన్యప్రజల్లో ఆనాటికి ప్రోది చేసుకోలేదన్నమాట. జాతీయభావ విస్ఫులింగాలు ఆనాడే అలముకొనివుంటే భారత దేశచరిత్ర రూపం మరోవిధంగా వుండివుండేది.

ఎన్నిలోపాలున్నా భారతదేశానికి రాజకీయమైన సుస్థిరత చేకూర్చినవారు మొగలులే. 1707 లో ఔరంగజేబు మరణంతో ఒక కలవరపాటు చోటు చేసు కొన్నది. అధికార దురాక్రమణ కెందరో అర్రులు సాచారు. దేశం ఛిన్నాభిన్నమైంది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పరజాతులు పైన బడినాయి. ఆనాటి ప్రజలలో గాఢమైన దేశభక్తి, రాజకీయ పరిజ్ఞానం ఉండినట్లయితే పాశ్చాత్యులు దురాక్రమణ సాగివుండదు. ఈ సత్యాన్నే యన్. వి. చౌధరీగారు ఈవిధంగా తెలుపుతున్నారు. 'This could, to some extent, have been prevented if the people had any political consciousness or a feeling of patriotism. But this was totally absent. Their outlook was parochial. Netionalism had not yet come to birth. Living as they did in more or less self-sufficient village communities, they did not expect much from Governments at higher levels. It did not make much difference to them, whether they were ruled by a Hindu or a Muslim or even a European. They were ready to serve under any standard, or even under foreign powers as they actually did.'[6]

కూటికి గుడ్డకు నోచుకోలేని పేదకు ఏ ప్రభుత్వమైనా ఒక్కటే. తనకు కావలసింది తిండి. తత్సంపాదనకు కావలసినంత కండ. కాబట్టి సామాన్యుల్లో ఆనాటికి జాతీయభావం బలపడలేదని తేలింది. ఇక అప్పటి వ్యాపారులకూ పరప్రభుత్వమే కాంక్షింప దగిందిగా కనుపించింది. యూరోపు వ్యాపారస్థులపొత్తుతో తమ వ్యాపారాలు పెంపొందించుకోవచ్చు అన్న అభిప్రాయం వారిది. మేధావివర్గానికికూడా దుబాసీలుగా 'ఏజెంట్లుగా' ఉద్యోగాల కెగబ్రాకడమే ధ్యేయంగా వుండేది. ఈ విషయాన్ని మామిడిపూడి వెంకటరంగయ్యగారు వివరిస్తారు.

'It was not merely the lower orders of society that showed no comprehension of the conception of patriotism and National sentiment. The same was the case with the new class of business-men and merchants who grew rich with the growth of trade after the advent of the European trading companies. The literate classes who served as Dubashis, brokers and diplomatic agents under the companies displayed a similar outlook.'[10]

ఈ మాటలవల్లకూడా ఆనాటికి దేశభక్తి, జాతీయతా భావాలు సామాన్యుల్లోనేకాదు. మేధావుల్లోకూడా పుంజుకోలేదని స్పష్టమౌతుంది. ఆనాడు జాత్యైక్యభావం వున్నట్లయితే ఏమి జరిగివుండేదో ప్లామెనాట్జ్ చక్కగా చెప్పారు.

'If the Indians had been united and strong enough to die for their country, what the Japanese did for theirs, they would never have been conquered. Not because the Europeans would not have been strong enough militarily to conquer them but because they

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

would not have been tempted to the courses which eventually led to the conquest.'10A అని. ఒక చిన్న జపానుదేశం యూరోపియన్లను నిలవరించగల్గినప్పుడు ఆనాటికివున్న ముప్పయిమూడుకోట్ల భారతీయులు నిలువరించలేకపోయారు. దీనికి ముఖ్యకారణం వీరందర్నీ ముడివేసే జాతీయభావం బాగా బలపడకపోవడమే. కాని పాశ్చాత్యులను ఎదిరించే భారతస్వాతంత్ర్యాన్ని రక్షించుకోడానికి ప్రయత్నాలు, ఉద్యమాలు జరగకుండా వుండలేదు.

3-3 జాతీయచైతన్యం - ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామాలు

భారతభూమిలో ఆంగ్లప్రభుత్వం స్థిరంగా కాలూని నిలబడింది. ఇక స్వాతంత్ర్యోద్యమాన్నిగురించి ఆలోచిద్దాం. 'ఆంగ్లేయపాలన నంతముచేసి స్వరాజ్యము స్థాపించుటకు భారతీయులు సాగించిన ఉద్యమమే స్వాతంత్ర్యోద్యమము'.[11] ఉద్యమ మార్గం కంటకప్రాయమైంది. పూలబాట కాదు. పూలరేకులవలె ఎందరు దేశభక్తులు విలవిల రాలిపోయారో చెప్పలేము. ఆ వడగాలిలో ఎన్నిహృదయాలు భగ్గున మండి బుగ్గి అయినవో వివరించలేము. సహృదయంతో ఆలోచించి, నిలిచి చూచినప్పుడు కన్నులు చెమ్మగిలక మానవు.

స్థానికపాలకులు కొందరు ఆంగ్లేయుల్ని నిలువరించడానికి యత్నించారు. కాని అనైక్యతాపిశాచం వారి కొమ్ములు విరిచిందని చెప్పుకున్నాం. దక్షిణభారతంలో ఆంగ్లేయుల్ని నిలువరించడానికి ప్రయత్నించినవారిలో టిప్పుసుల్తాను ప్రధానమైనవాడు. మైసూరును రక్షించుకొనడమే కాదు, భారతభూమినుండి ఆంగ్లేయులను తరిమివేయాలన్నంత యత్నం చేశాడు. చివరకు ఫ్రెంచి విప్లవ ప్రభుత్వంతోసైతం నెయ్యం నెరపడానికి పూనుకున్నాడు.

'Haider Ali and Tippu Sultan were formidable adversaries who inflicted a severe defeat on the British and came near to breaking the power of the East India Company. Tippu also sent messengers to Napoleon and to the Sultan in Constantinople.'[12]

ఇంత యత్నమూ వృధా అయింది. తిరువాన్కూరు మహారాజుకు టిప్పుకు గల స్పర్ధ ఆంగ్లేయులచేతిలోని ఆయుధమైంది. శ్రీరంగపట్టణపు కోటగోడలక్రింద టిప్పు నలిగిపోయాడు.

1806 లో ఇంకొక సాయుధపోరాటం సాగింది. అది కేవలం ఒక్క ప్రదేశానికే పరిమితం కావడంవల్ల 'Vellore mutiny' అని చరిత్రకారులు కొట్టిపార

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వేశారు. వీనికి నాయకత్వం వహించినవారు టిప్పు కుమారులే. మాటపదముగ్గురు యూరోపియన్లను ఊచకోతగా కోసిన వెల్లువ యిది.

'ఉత్తరభారతంలో ఝాన్సీ, నానా సాహెబులు విప్లవ శంఖం పూరించక ముందే 1791 లోనే పద్మనాభపు కొండవద్ద బ్రిటిషువారిని విజయనగర గజపతులు ఊచకోతకోసి వీరమరణం పొందారు. ఫ్రెంచి సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా బొబ్బిలి బెబ్బులి బొబ్బరించింది. 18 వ శతాబ్దిలోనే బ్రిటిషు సింహపు జూలుపట్టుకొని తెలుగువీరుడు కట్టబొమ్మ నాయకుడు చెరలాడేడు.'[13] ఇదేవిధంగా భారతావని మొత్తంలో అక్కడక్కడ అప్పుడప్పుడు తిరుగుబాట్లు తలెత్తాయి. రంజిత్ సింగ్, అమీర్ ఖాన్, పీష్వా, భోన్స్లే, సింధియా, హోల్కార్ అందరూ అమేయ పరాక్రమంతో ఎదిరించినవారే కాని ఒక్కసారిగా ఈపని చేయలేకపోయారు, 'That in unity lies Freedom of India as a whole and at the same time, of each of the units'[14] అని గ్రహించలేకపోయారు.

రాజులే కాదు, కొందరు సామాన్యులుకూడా నిరాయుధులై బ్రిటిషుసామ్రాజ్యాన్ని కుళ్లగించాలని అనుకొన్న సంఘటనలున్నాయి. పిండారీలు, థగ్గులు, వహాబీలు చేసిన తిరుగుబాట్లు బందిపోటుచర్యలుగా చరిత్ర కెక్కినాయి. వీళ్లు గుజరాతునుండి గంజాం వరకు హడలగొట్టారు. వారికి ప్రభుత్వంతో పనిలేదు, వారికివారే ప్రభుత్వం. కొన్నిసందర్భాల్లో క్రూరంగా ప్రవర్తించినా వారి ఆశయం మంచిదేనంటారు. ప్రభుత్వాన్నిబట్టి దేశభక్తి రాజద్రోహంగా భావింపబడవచ్చు. కాంగ్రెసు నిర్వహించిన ప్రతి ఉద్యమమూ ఆనాడు రాజద్రోహమే గదా! పిండారీల స్థితికూడా అటువంటిదే. మరాఠీల అండదండలతో భారతదేశంపై ఒక నూతనపతాకాన్ని ఎగరవేయాలని ఉబలాటపడ్డారు. కాని కంపెనీ అదృష్టం ముందు వీరి కష్టం ఫలించలేదు. మరాఠీలు ఆంగ్లేయుల పంజరాల్లో చిక్కారు. పిండారీలు పరారైనారు. ఆ ఉద్యమం ఆవిధంగా అణగారిపోయింది.

లోలోపల రాజుకుంటున్న అగ్నికణం 1857 లో ప్రజ్వలమైంది. రేగిన దుమారంవల్ల మంటలు పెడిల్లున ప్రజ్వలించాయి. ఇది గ్రహించని ఆంగ్లేయులు సుస్థిరుల మైనామని భావించి బర్మావరకు బారలు చాచారు. బర్మాయుద్ధంలో వంగ సైన్యాన్ని వినియోగించ యోచించారు. సముద్రయానం చేయడానికి సైన్యం నిరాకరించింది. భారతీయుల్లో శల్యావశిష్టంగావున్న స్వేచ్ఛాకణాలు చలించాయి. ఇది ఒకరు ప్రజ్వలింపజేసింది కాదు. ప్రజల్లో, సైనికుల్లో కలిగిన పరివర్తనమే.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

'The movement of 1857 was not pre-planned. It was not engineered by any political party in India or any foreign power hostile to England. It had its origin in sepoy discontent and derived its strength from the wide spread dissatisfaction among the civil population.'[15] అంటారు సేన్‌గారు. ప్రజావాహినిలోనూ స్వదేశీ సేనల్లోనూ యీసమస్య వ్యతిరేకభావాలకు నాందిగా మారింది. ఈ విముఖ భావంవల్లనే పటాలానికి ప్రభుత్వం తలపెట్టే ప్రతి కార్యంలోనూ అనుమానాస్పదమైన లక్షణాలు కనుపించ సాగాయి. విప్లవజ్వాలలు వారికన్నుల్లో ప్రతిఫలించాయి. కంపెనీ సేనాసుీ విప్లవచ్ఛాయలను గ్రహించలేకపోయారు.

మహారాష్ట్రంలోని పీష్వా నానాసాహెబు సిపాయిలలోని అసంతృప్తిని ఆకళించుకున్నాడు. భారతసంస్థానాలను ఒక్కొక్కదాన్నే లేనిపోని మిషలు కల్పించి కబళిస్తున్న బ్రిటిషువారిని వదిలించుకోడానికి అదనని గ్రహించాడు. తన ఆంతరంగికుడూ అతి సాహసోపేతుడూ సేనానాయకుడూ అయిన తాంతియాతోపేతో ఒక నిర్ణయానికొచ్చాడు. భారత పటాలంలోని విప్లవానలాన్ని క్రమబద్ధంచేసి సక్రమమయిన పంథాలో నడిపించినచో ఆంగ్లజాతికి అప్పగింతలు పాడవచ్చని అభిప్రాయపడ్డాడు. క్రాంతి సంచాలకుడైన తాంతియాతోపే దేశవ్యాప్తంగా తిరుగుబాటుకు 1857 మే 31 న లగ్నం పిద్ధం చేసాడు.[16]

ఆవేశంతో ఉరకలువేసి భారతదేశం దారుణరూపం దాల్చింది. ఆకాశపథాన విప్లవారుణపరాగం కమ్మింది. బ్రద్దలయ్యేందుకాయత్తమైన అగ్నిపర్వంతలా దేశం ప్రత్యణువు కంపించిపోయింది. ప్రతీకారదావానల కీలావృతమైంది. నిశ్చితమైన గడువుకన్న ముందుగా 1857 మే 10 వ తేదీనే విప్లవం బ్రద్దలైంది. అవధికి ముందుగా తిరుగుబాటు జరగడంవల్ల ఆంగ్లేయులు జాగ్రత్తపడ్డారు. ఈ విప్లవానలం త్వరితగతిలో ప్రాకిపోయింది. మీరటులో ప్రారంభమై ఢిల్లీ, లక్నో, కాన్‌పూర్, కాశీ, అలహాబాద్, ఆగ్రా, అయోధ్య, ఆలిఘర్, పాట్నా, ఝాన్సీ, నసీరాబాద్, ధన్‌పూర్, బరేలి, ఫిరోజ్‌పూర్, షహజన్‌పూర్ మొదలైన ప్రాంతాల్లో పటాలాలు తిరుగుబాటు చేసినవి. కాని ఇంత తిరుగుబాటు చిరవకు గాలిబుడగ అయింది.

ఉడుకెత్తిన ఉత్తర హిందూస్థానంతో దక్షిణభారతం అందుకోలేక పోయింది. ఆ జాతీయోద్యమ జ్వాలలు దక్షిణానికి ప్రాకినట్లు కన్పించదు. ఉద్యమానంతరమే దక్షిణ భారతం ఆ ఉద్యమాశయాల నందుకొన్నట్లున్నది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

'The presidency of Madras remained unaffected all through, though some slight signs of restlessness were perceived in the army The educated community unreservedly, ranged itself on the side of law and order and condemned the rising in unambiguous terms''[17] అంటారు సేన్‌గారు. ఈసమయంలో ఆంధ్రదేశంకూడా అంతగా ఆ జ్వాలల నందు కున్నట్లు లేదు.

"Peace reigned throughout Andhra, broken only by a few disturbances in the hilly tracks occupied by the tribal people and by a few raids of the Rohilas and Arabs from the Nizam's territory. But these had no direct connection with the happenings in the North.' [18] అన్న వెంకటరంగయ్యగారి మాటల్లో ద్యోతకమయ్యే సత్యమిది.

అంత ఉద్యమమూ సాగి, అందరూ భాగం పంచుకోలేక ప్రథమస్వాతంత్ర్య సంగ్రామం వృథాగా ముగిసింది. భారత స్వేచ్ఛాస్వాతంత్ర్యాలకొరకు ఆహుతైై నానాసాహెబు, ఝాన్సీ లక్ష్మీబాయి చరిత్రలో ధ్రువతారలుగా నిలిచిపోయారు. భారత మాత కంఠాభరణంలో అనర్ఘరత్నాలుగా వెలిగిపోయారు. ఓటమి ఎదురైనావారు ప్రజ్వలింపజేసిన రక్తదీపం భావియోధులకు కరదీపిక అయింది.

'The defeat was chiefly due to the treachery of those men who had not the honesty and patriotism to refuse to give help to the foreigner against their own country men.' [19]

అన్న వీరసవర్కార్ మాటలు గమనార్హాలు. పాటియాలా మహారాజు, జింద్ మహారాజు, ఆంగ్ల సైన్యంలోచేరి అపార సహాయం చేసిన సిక్కులు, ఈ ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామానికి వెన్నుపోటు పొడిచారని ఆయన అభిప్రాయపడ్డారు.

కత్తిని ఝళిపించి కవోష్ణరుధిరాలను చిందించి సమరాగ్నిజ్వాలా రంగంమీద నర్తించిన ఆ వీరుల చరిత్ర సువర్ణాక్షరాలతో లిఖింపబడింది. భారతీయుల రసనాగ్రాలే వారి నృత్యరంగాలు. 'Let no tongue dare to blame those heroes.'[20]

3-4 ప్రజావాహినిలో చైతన్యం కల్గించిన వ్యక్తులూ-సంస్థలు

1857 ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామమనే చితినుండి రేగిన విస్ఫులింగాలే విద్యుత్తరంగాలై యావద్భారతావనిలో ఆరని స్వాతంత్ర్యదీపికలై వెలుగొందాయి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రజావాహినిలో చైతన్యం రేకెత్తించిన మహనీయులను, మహాసంస్థలను ఇక్కడ స్మరించక తప్పదు.

ఆంగ్లవిద్యావ్యాప్తి, ఆంగ్లచరిత్ర పఠనం భారతీయుల్లో స్వాతంత్ర్య బీజారోపణ చేసిందని చెప్పవచ్చు. ఆంగ్లవిద్యను వ్యాపింపజేసి ఏజాతిని తన గులాములుగా చేసుకోవాలని తలంచారో ఆ జాతే ఆంగ్లేయులకు ప్రమాదంగా పరిణమించింది. ఆంగ్లవిద్యా నిష్ణాతులైన భారతీయులు అధికారులుగా పనికిరారని శాపింప బడ్డది. 'Educated Indians found the doors to higher offices barred'[21]

ఈ అనుమానంతో అసంతృప్తి వ్యాపించింది. 19 వ శతాబ్దం ఆరంభంనుంచే దేశీయ వార్తాపత్రికలు ఈ అసంతృప్తిని ప్రతిబింబింపసాగాయి. 19 వ శతాబ్ద్యంతానికే దేశమంతటా దాదాపు 500 వార్తాపత్రిక లుండేవట.[22]

రాజ్యాంగబద్ధంగా జాతీయోద్యమాన్ని ప్రారంభించిన మహామనీషి రాజారామ మోహనరాయ్. పాశ్చాత్యరాజకీయ ఆలోచనవల్ల ప్రభావితుడై దేశీయుల్లో అఖండమైన విప్లవాత్మక భావాలను ప్రేరేపించినవాడు. 1823 లో అప్పటి తాత్కాలిక గవర్నర్ జనరల్ Adam పత్రికా స్వాతంత్ర్యాన్ని అరికట్టాలని ఒక శాసనం చేశాడు. ఈ నిరంకుశ శాసనాన్ని వ్యతిరేకిస్తూ రామమోహనరాయలు ఉద్యమాన్ని సాగించాడు. ఇదే భారతదేశంలో మొదటి రాజ్యాంగ బద్ధమైన ఉద్యమం.[23] సుప్రీం కోర్టుకు, కౌన్సిలుకు మహజర్లు సమర్పించారు. ప్రజల ప్రాథమిక హక్కులపై దాడి చేసిన ఈ శాసనం మేధావులందరికీ కంటకప్రాయమైంది. రామమోహనరాయల ప్రోద్బలంతో కనువిప్పు కలిగింది. మధ్యతరగతి మేధావుల్లో అప్పటికింకా ప్రభుభక్తి పరాయణతాజాడ్యం వదలలేదు. ఆంగ్లప్రభువుల శక్తియుక్తులపై వారి కపారమైన గౌరవ ముండేది. ఆ మంచుతెర లప్పుడప్పుడే తొలగిపోతూ వచ్చాయి.

1839 లో 'విలియం ఆడం' అనే వ్యక్తి బ్రిటిష్ ఇండియా సొసైటీని స్థాపించాడు. భారతదేశ స్థితిగతుల్ని ఆంగ్లప్రజానీకాని కెరుకపరచడమే ఈ సంఘం యొక్క ధ్యేయం. ఆంగ్లేయుడైయుండి భారతీయుల కడగండ్లు గుర్తించిన ఘనత ఈయనకు దక్కుతుంది.

కాంగ్రెసు స్థాపనకుపూర్వం ఏర్పడిన బలవత్తరమైన సంఘం 'బ్రిటిష్ ఇండియా అసోసియేషన్'. ఇది 1851 లో స్థాపించబడ్డది.[24] ఈ సంస్థయొక్క ఆశయం ఉదాత్తమైంది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

'The most important demand of the Association was that the Legislature of India should have a popular character and some Indian members should be included in the legislature.' [25] అన్నదే దీని ఆశయం.

ఈ పై సంఘాలు సాధించింది కొద్దే అయినప్పటికి జనవాహినిలో కరడు గట్టిన దాస్యభావాలను ఒక్కింత కదిపి చైతన్యోన్ముఖులను చేసినవనడంమాత్రం సత్యం. జనవాణిని ఆయత్తంచేసి ఒకే రాజకీయసిద్ధాంతంతో ఉద్యమానికి ఊపిరు లూదదాని కేర్పడిన సంఘాల్లో 1870 లో దాదాబాయి నౌరోజీ ఇంగ్లాండులో స్థాపించిన 'ఈస్ట్ ఇండియా అసోసియేషన్', సురేంద్రనాధ బెనర్జీ స్థాపించిన 'ఇండియన్ అసోసియేషన్' ముఖ్యమైనవి.

ఆంధ్రప్రాంతంలో వ్యక్తులూ - సంస్థలు

వంగదేశంలో రాజుకున్న అగ్ని 1875 నాటికి భారతదేశమంతా వ్యాపించింది. జాతీయచైతన్యం రెమ్మలు సాచింది. అప్పటికే చెన్నపట్నంలోని విశ్వవిద్యాలయములో హైకోర్టులో ఉన్నతోద్యోగులు కొందరు దేశీయుల స్థితిగతులను చర్చింప సాగిరి.[26] వీరిలో సర్. పి. మాధవరావు, ఆర్. రఘునాధరావుగారలు గణనీయులు. తల్లాప్రగడ సుబ్బారావు, పనప్పాకం అనంతాచార్యులు మొదలైన ఆంధ్రప్రముఖులు దేశాభ్యుదయంకోసం కంకణాలు ధరించారు.

గాజుల లక్ష్మీనరసు చెట్టిగారు (1806-1869) మదరాసురాష్ట్రంలో 'చెన్నపట్టణ స్వదేశీ సంఘం' స్థాపించి దానిమూలకంగా రాజకీయచైతన్యాన్ని ప్రేరేపించారు. 1852 నాటికే 'మద్రాసు నేటివ్ అసోసియేషన్' అనే సంఘాన్ని మద్రాసీలు ఆంధ్రులు కలసి స్థాపించారు.[27] 1884 లో మద్రాసు మహాజనసభ పి. రంగయ్య నాయుడుగారి అధ్యక్షతన ప్రారంభింపబడింది. పనప్పాకం అనంతాచార్యులు దీనికి కార్యదర్శి. ఆంధ్రదేశంలో ఇదే ధ్యేయంతో ఏర్పడిన సంఘం 'కాకినాడ లిటరరీ అసోసియేషన్'. ఇది తర్వాత మద్రాసు మహాసభలో కలిసిపోయింది.

3-5 భారత జాతీయ కాంగ్రెస్ స్థాపన

ప్రజల్లో ప్రస్ఫుటమైన నవచైతన్యాన్ని ఆకళింపు చేసికొని ప్రమాదం సంభవించకముందే ప్రజలకూ ప్రభుత్వానికీ మధ్య ఒక అవినాభావ సంబంధ మేర్పరచ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

 Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

దానికి స్థాపించబడ్డదే భారత జాతీయ కాంగ్రెసు. భారత జాతీయ కాంగ్రెసును స్థాపించడంలో హ్యూమ్ అభిప్రాయం ఈ క్రిందిమాటల్లో వ్యక్తమౌతుంది.

'In 1885, Hume met the Viceroy, Lord Dufferin and placed before him a proposal, that, every year leading Indians should meet and discuss social matters and establish close contact among themselves, Hume thought of some positive action to counter-act the growing unrest. The idea of the congress appeared to him as an effective device to ward off any such danger of violence. In Hume's own words "A safety-valve for the escape of great and growing forces generated by our own action, was urgently needed, and no more efficacious safety-valve than our congress movement could possibly be devised." [18]

ప్రజానీకంలో నానాటికీ తీవ్రతరమయ్యే అసంతృప్తిని, అనిష్టాన్ని గ్రహించే హ్యూమ్ కాంగ్రెస్ స్థాపించినట్లు తెలుతుంది. రాజ్యాంగ తంత్రజ్ఞుడైన 'డఫ్రిన్' పరిస్థితిని గమనించాడు. హ్యూమ్‌ను ప్రోత్సాహపరిచాడు. హ్యూమ్ భారత జాతీయ కాంగ్రెసుకు రూపకల్పన చేశాడు. 1885 డిసెంబరు 28 వ తేదీ బొంబాయిలో 72 మంది ప్రతినిధులతో ప్రథమ సమావేశం జరిగింది. ఒకవిధంగా వీరందరూ ప్రభుత్వంపై అత్యంత ఆదరాభిమానాలున్న పెద్ద మనుషులే.

అంతర్గతంగా రగిలే అనలు కొంతవరకు శమించింది. అప్పటికి కాంగ్రెసు ధ్యేయం దేశంలోని సాధకబాధకాల్ని సామరస్య పూర్వకంగా చర్చించి ప్రభుత్వానికి విజ్ఞప్తులమూలకంగా, రాయబారాలమూలకంగా విన్నవించుకోవడం మాత్రమే.

మితవాదయుగం :

ప్రతిసంవత్సరం జరిగే కాంగ్రెసు మహాసభల్లో అకుంఠితమైన రాజభక్తిని ప్రకటిస్తూ తీర్మానాలు చేయడం పరిపాటయింది. ప్రభుత్వంలో సంపూర్ణవిశ్వాసం ప్రకటించడం ఆనవాయితీ అయింది. డాక్టర్ స్పియర్ **'The members of the first Congress were almost more concerned with insisting on their loyalty and the blessings of British rule than calling for progress and reforms.'**[19] అంటాడు.

ఈ మితవాదధోరణి దాదాపు 20 సంవత్సరాలు కొనసాగింది. నాల్గయిదు సంవత్సరాల తరువాత ప్రభుత్వాన్ని కొద్దిగా విమర్శించడం ప్రారంభమైనా రాజభక్తి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రదర్శనమాత్రం కొరవడలేదు. 1895 లో కాంగ్రెసు సమావేశాల కధ్యక్షత వహించిన సురేంద్రనాథ బెనర్జీయే ఈ విధంగా అన్నాడు.

'We are the citizens of a great and free Empire aad we live under the protecting shadow of one of the nobler constitutions, the world has ever seen. The rights of English men are ours, their privileges are ours, their constitution is ours. But are excluded from them.' [30]

ఈ మితవాదభావం యువతరానికి నచ్చలేదు. ఈ 'Policy of prayers and petition' జాతికి మేలు చేయదని తిరుగుబాటు వాదుల విశ్వాసం.

అతివాదభావ ప్రసరణ:

ఇంగ్లాండులో విద్య నభ్యసించి తిరిగి వచ్చిన అరవిందఘోష్‌కు ఈ మితవాద తతంగం నచ్చలేదు. రక్తదీపాలు వెలిగించి జాతిశక్తిని నిరూపించుకోవాలనేదే ఆయన భావం. ఆయన సందేశాన్నందుకొని ముందు కురికిన నాయకమణి బాలగంగాధర తిలక్. ఏ అనామకుడైనా ఆధిపత్యం వహించి అణగద్రొక్కజాలినంతటి అశక్తుల మవుతున్నామని భారతజాతి నతడు గర్హించాడు.[31] తన పత్రికలైన మహారాష్ట్ర, కేసరి పత్రికలలో భారతీయుల హక్కులను గురించి నిర్ద్వంద్వంగా ప్రకటించాడు. ఉద్యమాన్ని గణపతి, శివాజీ ఉత్సవాలద్వారా సామాన్యప్రజల మధ్యకు తీసికొనిపోయిన ధీరు డీయన. ఆయన మనస్తత్వం, ఉద్యమతత్త్వం ఆయన మాటల్లోనే వ్యక్తం చేయడం మంచిది.

'Your future rests entirely in your own hands. If you mean to be free you can be free; if you do not mean to be free, you will fall and be for ever fallen. So many of you need not take arms; but if you have not the power of active resistance, have you not the power of self-denial and self abstinence in such a way as not to assist this foreign Government to rule over you? This is boycott and this is what is meant when we say, boycott is a political weapon. We shall not give them assistance to collect revenue and keep peace. We shall not assist them in fighting beyond the frontiers or outside India with Indian blood and money. We shall not assist them in carrying on the administration of Justice. We shall have our own courts when time comes and we shall not pay taxes. Can you do that by you united efforts? If you can, you are free from to-morrow.' [32]

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

జాతీయుల విద్రమత్తును దులిపివేసిన ఈ బెల పోటులివి, జాతీయోద్యమ సారాన్ని ఫిండి వడపోసిన ఉక్తులివి.

స్వదేశీయోద్యమం:

భారతీయులకు కావలసింది స్వపరిపాలనంగాని సుపరిపాలనం కాదని జాతి నినదించింది. దేశదారిద్ర్య నిర్మూలనానికి, ప్రాచీన సౌభాగ్య సంపత్తుల పునః సము పార్జనానికి స్వపరిపాలనం తప్ప అన్యథా మార్గం లేదని గుర్తింపబడ్డది. స్వదేశదీక్ష, విదేశవస్త్ర బహిష్కారం, జాతీయ విద్యాప్రచారం, స్వరాజ్యసంపాదనకు ఉపాంగా లుగా భావించబడ్డవి. ఈ దివ్యసందేశం ప్రజల అంతరాంతరాల్లో మార్మోగింది. పాలకుల హృదయాల్లో కల్లోలం రేపింది. ప్రజలలో నిద్రాణమై ప్రమాదకరమైన అసంతృప్తి ఏ సమయాన ఏ రూపాన వెలి కురుకుతుందో అనే విషమ సమస్య పాలకుల బుర్రల్ని తొలిచివేయసాగింది.

రాజప్రతినిధి కర్జన్ జాతీయపురోగతిని ఛేదించే ఉపాయాన్నాలోచించాడు. జాతీయపురోగమనంలో భారతదేశానికి నాయకత్వం వహించేది వంగరాష్ట్రం. ఆ రాష్ట్రాన్ని విభజించి హిందూ మహమ్మదీయుల్లో విభేదాన్ని సృజించడానికి కర్జన్ సమాయత్తమైనాడు. విభజించి పాలించే ఎత్తులు వారికి వెన్నతోబెట్టిన విద్య.[88]

వంగరాష్ట్ర విభజనంతో ప్రజల్లో దాగివున్న జాతీయతాభావము అగ్నిపర్వ తముసలె పెడిల్లని బ్రద్దలైంది. ఆ విస్ఫులింగాలు దేశం మొత్తాన్ని ఆవరించాయి. ప్రభుత్వం దిగ్భ్రమచెందక తప్పలేదు. వారి ఉచ్చులలో వారే పడ్డారు.

చైతన్యగర్భితమైన ప్రజాఉద్యమం రూపొందింది. లాంక్‌షైర్ వస్త్రాల దిగు మతితో నశించి నామరూపాలు లేకుండా పోయిన చేనేత పరిశ్రమలు మరలా పురా వైభవాన్ని పుంజుకున్నాయి. గ్రామీణ పరిశ్రమల శక మారంభమైంది. జాతీయభావ చిహ్నాలుగా స్వదేశీ చేనేత బట్టలు, ఉన్ని బట్టలు గౌరవ భాజనాలైనాయి. జాతీయ విద్యాప్రచారంతో మెకాలే ప్రణాళిక మూల నుంచబడింది. కాలేజీల బహిష్కరణో ద్యమం బృహద్రూపం దాల్చింది. బందరు జాతీయ కళాశాలస్థాపన యావద్భారతా వనిలో ప్రశస్తి పొందింది. ఈ సూత్రాన్ని చేతబట్టి బిపిన్‌చంద్రపాల్ అనేతు హిమా చలపర్యంతం పర్యటనచేసి అనర్గళ గంభీరోపన్యాసాలతో చైతన్యాన్నవంతులను పారించాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

1907 లో బిపిన చంద్రపాల్ ఆంధ్రపర్యటన ప్రత్యేకంగా పేర్కొనదగింది. రాజమండ్రి, విజయవాడ, బందరు, నెల్లూరు మొదలైన వేదికలనుండి తన వాణిని వినిపించి కదిలించాడు. స్వరాజ్యసంపాదనయెడ ప్రజలను గాఢాభిమానులుగా మార్చి వేశాడు. ఆంధ్రదేశాన అపూర్వమైన రాజకీయ సంచలనం సంభవించింది. అనేకులు అధికారధిక్కారణంకూడా చేయబూనారు. వారిలో గాడిచర్ల హరిసర్వోత్తమరావు గారు ప్రముఖులు. రాజమండ్రి ట్రెయినింగు కళాశాలనుండి ఉద్వాసన జరగ్గా 'స్వరాజ్య' పత్రిక స్థాపించి ప్రభుత్వంపై దావుదెబ్బ తీశారు. కోపల్లె హనుమంత రావుగారు తన ప్లీడరుపట్టా చింపి బందరు కాలవలో పారవేసి, న్యాయవాది వృత్తినే వదులుకొని యావజ్జీవం దేశసేవకే అంకితమైనారు.[34]

వంగదేశ విభజనానంతరం కాంగ్రెసుకు నూత్నస్వరూప మీయవలెననే కోర్కె ప్రబలమైంది. దీనికి బాలగంగాధర తిలక్, లాలా లజపతిరాయ్, బిపినచంద్రపాల్ (బాల్, లాల్, పాల్) అరవిందఘోష్ మొదలయినవారు నాయకత్వం వహించారు. వీరిని జాతీయవాదు లనేవారు. 1906 కలకత్తా కాంగ్రెసు మహాసభలో స్వరాజ్య తీర్మానం చేయించవలెనని జాతీయవాదు లాందోళన చేశారు. పెద్దలైన ఫిరోజిషా మెహతా, గోఖలే, మాలవీయా, న్యాపతి సుబ్బారావు, మోచర్ల రామచంద్రరావు మొదలైనవారు దీనిని వ్యతిరేకించారు. క్రమంగా సౌమనస్యమార్గంలో ప్రజారాజ్య హక్కుల సంపాదనమే యుక్తమని ఈ మితవాద బృందంయొక్క భావన.

ఇదేసమయంలో ఆసియా ఖండమంతా జాతీయభావజ్వాల లావరించినయి. 1904 సంవత్సరంలో చైనాలో డాక్టర్ సన్యట్‌సేన స్వతంత్ర విప్లవ శంఖాన్ని పూరించాడు. 1906 లో పర్షియా జాతీయనాయకులు తమ 'షా' ను ఎదిరించి ప్రజా ప్రతినిధిసభ (మజ్లిస్) స్థాపించారు. టర్కీలోకూడా స్వాతంత్ర్య సంపాదనార్థం తురుష్క యౌవనకక్ష్య (యంగ్ టర్కిష్ పార్టీ) నిరంకుశ సుల్తాను నిర్బంధవిధానాలపై తిరుగుబాటు చేసింది. 1908 లో సుల్తానైన అబ్దుల్ హమీద్‌ను లొంగదీసి ప్రజాప్రతినిధి సభను స్థాపించుకున్నారు. ఆసియామొత్తంలో ప్రచండ స్వతంత్ర వాతావరణం చెలరేగిన కాలమది. 1906 కలకత్తా కాంగ్రెసులో స్వరాజ్య తీర్మానం ఆమోదించి 'వందేమాతరం' గీతాన్ని జాతీయగీతంగా గానం చేశారు. అనాటినుండి బంకించంద్రుని 'వందేమాతరం' గేయం భారతజాతి, కుల, ప్రాంత అభేదంగా బహిరంగసభల్లో మార్మోగసాగింది. ఈ వందేమాతర వినాదం ఆబాలగోపాలంలో కార్చి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చ్చువలె వ్యాపించింది. దేశస్వాతంత్ర్యం కొరకు ప్రారంభించబడ్డ ఆ మహోద్యమానికి వందేమాతరోద్యమమని పేరు వచ్చింది.

బిపిన్‌చంద్రపాల్‌గారి పర్యటనంతో ఆంధ్రదేశం క్రుద్ధసింహమైంది. జాతీయ వాదులగుండె లుడికిపోయినయి. వందేమాతర గీతాలాపన ప్రతి ఆంధ్రుని పెదవిమీద నాట్యమాడిందట ఆనాడు. 'Pal's tour in Andhra was a roaring success. It electrified the whole political atmosphere and made the people more militant and self-assertive than they were before' అన్న వెంకటరంగయ్యగారి మాటలు గమనార్హాలు.[85]

హోంరూలు ఉద్యమం :

మకుటంలేని మహారాజుగా ప్రతిష్ఠపొందిన తిలక్ విప్లవభావాలకు ప్రభుత్వం తత్తరపడక తప్పలేదు. కాంగ్రెసు మితవాదమార్గంలో నత్తనడక నడవడం తిలక్‌కు బాధ కలిగించింది. జాతీయోన్నతని తిరోగమింప చేస్తున్నారని కాంగ్రెసువారిని దూషించేటంతవరకూ వెళ్లాడు. ఈయన అతివాదభావాలు కాంగ్రెసుసంస్థలో అంత ర్యుద్ధాన్ని ప్రేరేపించాయని చెప్పుకున్నారు. ఏమైనా మొత్తంమీద పురోగమనాన్ని తీవ్రతరం చేయాలని యువకుల్లో ఉద్రేకాన్ని నూరిపోశాడు, కాంగ్రెసులోని చీలికను అనరాగా తీసికొని ప్రభుత్వం లోకమాన్యుణ్ణి నిర్బంధించింది. మాండలే జైల్లో ఆరుసంవత్సరా లుంచారు.

1914 లో తిలక్ విడుదలయినాడు. ఆయన రాకతో మళ్లా రాజకీయ వాతావరణం మారింది. ప్రచండ ఝంఝూమారుతం వీచసాగింది. అతివాదు లేకీకృతులైనారు. 1915 ఫిబ్రవరి 15 న గోపాలకృష్ణ గోఖలే దివంగతులైనారు. మరికొన్ని రోజుల్లోనే ఫిరోజిషా మెహతా మరణించారు. ప్రభుత్వం ప్రథమ ప్రపంచ సంగ్రామంలో తలవరకూ మునిగుంది. ఇదే సదవకాశంగా తిలక్ హోంరూలు లీగును స్థాపించారు.

దక్షిణభారతంలో ఆనాడు దివ్యజ్ఞాన సమాజాలు ప్రజలలో నూత్నచైతన్యాన్ని సృష్టించి సంఘసంస్కారపణితిలో సమర్థనీయమైన కృషి చేస్తున్నాయి. శ్రీమతి అనిబిసెంటు ఈ సంస్థలకు జీవశక్తి. సంస్కారోద్యమమే దీని కాదర్శంగా ఖ్యాతి నార్జించింది. ఆమె హృదయాన్ని హోంరూలు లీగ్ ఆకర్షించింది. జాతీయసేవే వాస్తవిక మానవసేవ అనే ఆదర్శాన్ని ఆ సమాజాల కాదేశించింది. ఆమె 1916 లో మద్రాసు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నగరంలో హోంరూలు ఉద్యమానికి నాయకత్వం వహించి రాజకీయ రంగంలోకి ప్రవేశించింది. దివ్యజ్ఞాన సమాజాలన్నీ హోంరూలు ఉద్యమం శిబిరాలుగా మారి పోయాయి. అతిసమర్థుల పర్యవేక్షణలో శాస్త్రీయదృక్పథంతో హోంరూలు ఉద్యమం జయప్రదం కాజొచ్చింది. విరామ మెరుగక పరిశ్రమించే అనిబిసెంటు నిష్కళంక సేవ అచిరకాలంలోనే ప్రజాభిమానాన్ని చూరగొన్నది. ఆసేతు హిమాచలం ఆమె గంభీరోపన్యాసాల విజృంభణలో మునకలు వేసింది.

ఆంధ్రదేశంలోకూడా ఈ ఉద్యమం బలం పుంజుకుంది. రాయలసీమలో రంగనాథ మొదలియార్, రాజా రామారాయణంగారు, బొల్లిని మునుస్వామినాయుడు, మద్రాసులో కాశీనాధుని నాగేశ్వరరావు, గద్దె రంగయ్య, సర్కారులలో కొండా వెంకటప్పయ్య, ఉన్నవ లక్ష్మీనారాయణ, భోగరాజు పట్టాభి సీతారామయ్య మొదలైన కాంగ్రెసు నాయకులందరూ ఈ ఉద్యమ ప్రదీపకులే.

జాతీయనాయకులూ - మితవాదులూ కలిసిన వేదిక హోంరూలు ఉద్యమం, అనిబిసెంటు వారిరువురకూ సయోధ్య నేర్పరచింది. 1917 లో ఆమెను ప్రభుత్వం నిర్బంధించింది. అయినా ఉద్యమం చల్లారలేదు. కాంగ్రెసు అధ్యక్షస్థానాన్నే కాక భారతీయుల హృదయపీఠాన్నిసైతం అధిష్టించిన వనిత అనిబిసెంటు.

గాంధీగారి ప్రవేశం :

ప్రథమ ప్రపంచసంగ్రామానంతరం భారతీయులస్థితి మరీ దిగజారిపోయింది. పెదవి కదిపి, ఎదద విప్పి ఏమీ అనలేనిస్థితి అది. ఈస్థితి నెహ్రూగారు ఇలా వర్ణించారు.

We seemed to be helpless in the grip of some all-powerful monster; our limbs were paralyzed; our minds deadened. The peasantry were servile and fear-ridden; the industrial workers were no better. The middle classes, the intelligentia, who might have been beacon lights in the enveloping darkness, were themselves submerged in this all pervading gloom' **

శక్తివంతమైన ఆయన కలంనుండి వెలువడిన భావాలు నాటిస్థితిని అద్దంలో చూపెడుతున్నాయి. అయోమయమైన ఈ స్థితినుండి జాతి నుద్ధరించడానికి వెలువడ్డ వెలుగే మహాత్మాగాంధి. తమోపటలాన్ని తరిమివైచి వేవెలుగులు విరజిమ్మిన

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

దివ్యియ మహాత్ముడు. నిద్రాణమై పడివున్న జాతి నరాలపై రుద్రవీణను మీటి మేల్కొల్పిన మహనీయుడు గాంధి. మోడువడిన జాతీయుల జీవితాలను చిగురింప జేసి అమని ఆ మహాత్ముడు. మృతప్రాయంగావున్న భారత రాజకీయ వ్యవస్థపై అమృతం కురిసి ఆలోచనలురేపి ముందుకు నడిపించిన దేవతామూర్తి గాంధి. అంత మాత్రాన ఆయన భువినుండి దివికి దిగిన దేవరకాదు. మహోన్నతమైన ఆదర్శాలతో మానవ సమూహంనుండి బావుటాగా లేచి బానిసత్వాన్ని రూపుమాపిన బడుగు మాని సియే. గాంధీగారి ప్రవేశాన్ని నెహ్రూగారిలా అంటారు.

'And then Gandhi come. He was like a powerful current of fresh air that made us stretch ourselves and take deep breath; like a beam of light that pierced the darkness and removed the scales from our eyes; like a whirlwind that upset many things.' [37]

భారతరాజకీయరంగం పైకి గాంధీగారిరాకతో జాతీయోద్యమంలో ఒక మహో న్నతమైన మలుపు వచ్చింది. దుర్గమ స్వాతంత్ర్యోద్యమారణ్యానికి వసంతకాల మావహించింది. ఆ పి(ల)క స్వామి కలగానానికి జాతివనం చిగుళ్ళకరాలెత్తింది.

గాంధీగారు మితవాదధోరణిలోనే ప్రవేశించారు. గోపాలకృష్ణ ప్రభృతులను గురుతుల్యులుగా భావించి అనుసరించినట్లు అగుపించారు. దక్షిణాఫ్రికాలో తాను కొన సాగించిన ఉద్యమానుభవాలు ఆయన వెనుక సమృద్ధిగా వున్నాయి. అదే సత్యా గ్రహోద్యమం. ఈ సత్యాగ్రహోద్యమాన్ని భారతభూమిలో ప్రదర్శించే తరుణ మాసన్నమైందని భావించారు గాంధీగారు

సత్యాగ్రహ ప్రారంభం :

1917 సంవత్సరంలో చాంపరాన్ రైతాంగోద్ధరణకొరకు మహదేవదేశాయ్, కృపలానీ, రాజేంద్రప్రసాద్ ల సహకారంతో గాంధీగారు ప్రప్రథమంగా సత్యా గ్రహం సాగించారు. రాజప్రతినిధి లొంగిరాక తప్పలేదు. ఆ ఉద్యమం జయప్రదం కావడంతో మహాత్మునిపేరు జాతీయరంగ ప్రవేశం చేసింది.

రౌలటు చట్టం :

1918 లో ప్రథమ ప్రపంచ సంగ్రామంలో జర్మనీ చిత్తుగా ఓడిపోయింది. ఆంగ్లీయసామ్రాజ్యానికి, తన్మిత్రమిండలికి విజయం చేకూరింది. యుద్ధానంతరం భారతదేశానికి స్వాతంత్ర్యం లభిస్తుందనే ప్రగాఢమైనవిశ్వాసం భారతీయుల్లో నెల

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కొనివున్నది. ఆ విశ్వాసంతోనే భారతీయసైనికులు ఆంగ్లేయులపక్షాన అహోరాత్రాలు శ్రమించి పోరాడారు. ప్రాణాలను తృణప్రాయంగా త్యజించి విజయం చేకూర్చారు. కాని ఆంగ్లేయుల రాజ్యతృష్ణ చల్లారలేదు. భారతీయులకోర్కె నెరవేరలేదు. ఆంగ్లేయులమాటలు నీటిమీదవ్రాపిన వ్రాతలైనాయి. పైగా ఈ విజయం వారికి మరీ మత్తెక్కించింది. భారతీయుల అద్వితీయ స్వామిభక్తితోగూడిన అపారత్యాగాలు వారు క్షణంలో విస్మరించారు. శాంతిభద్రతలపేరుతో రౌలటుచట్టం చివరకు బహుమానమైంది ఆ త్యాగానికి. భారతజాతిమీద అనుమానం అధికమైంది. ప్రభుత్వం అనుమానించిన ఏ వ్యక్తినైనా విచారణలేకుండా, కాలపరిమితిలేకుండా నిర్బంధించే అధికారాన్ని ఈ శాసనం మూలకంగా ప్రభుత్వం చేజిక్కించుకుంది. రక్షణమిషతో విప్లవవాదులను రూపుమాపడానికి పోలీసులకు అసాధారణమైన హక్కులు దత్తం చేయడం జరిగింది. బ్రిటిషువారి పక్షాన త్రికరణశుద్ధిగా పోరాడమని ప్రోత్సహించిన గాంధీగారికి సామ్రాజ్యవాదుల స్వరూప స్వభావాలు బోధపడినాయి. ఈ రౌలటు చట్టనిర్మాణంతో ప్రభుత్వ విశ్వాసఘాతుకత్వం విస్పష్టంగా బోధపడింది. ఆంగ్లప్రభుత్వ ద్రోహచింతను గాంధిగారు ఎదుర్కొనడానికి ఆయత్తమైనారు.

అత్యంత అవమానకరమైన ఈ శాసనాన్నెదుర్కొనేందుకు 'సహాయనిరాకరణోద్యమం' ఒక్కటే సాధనమని ఉద్ఘాటించారు. దేశవ్యాప్తంగా హర్తాల్ జరిగింది. రౌలటు శాసనాన్ని విమర్శించి తిరస్కరిస్తూ తీర్మానాలు చెయ్యబడినాయి. ఈ చట్టాన్ని ప్రతిఘటిస్తూ గాంధీగారు ఆసేతుహిమాచలపర్యంతం విసుగు విరామం లేని పర్యటన ప్రారంభించారు. సత్యాగ్రహ సమరసన్నాహానికి పునాదులు వేశారు. జనతలోని జాతీయదృక్పథాన్ని మేల్కొల్పారు. సునాయాసంగా ప్రజల హృదయాలను చూరగొన్నారు. 1919 మార్చి 18 వ తారీఖున మద్రాసు బహిరంగసభలో మహాత్మా గాంధీజీ యిచ్చిన గంభీరోపన్యాసం ఆంధ్రభూమి నుర్రూతలూగించింది. ఏ రాష్ట్రంలోను పొడచూపని ఉత్సాహోద్రేకాలు ఆంధ్రభూమిలో తాండవించినాయి. మహామహులెందరో మంత్రముగ్ధులై మహాత్ముని అడుగుజాడలలో అనుగమించారు.

పంజాబు దురంతాలు :

1919 లో పంజాబు జాతీయనాయకులైన డాక్టర్ సత్యపాల్, డాక్టరు కిచ్లూలను ప్రభుత్వం నిర్బంధించింది. ప్రభుత్వ నిరంకుశపాశవిక చర్యకు ప్రజలలో ఆవేశం పెల్లుబికింది. ప్రభుత్వకార్యాలయాలను ముట్టడించారు. వెనుక ముందాలో

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చించక ప్రభుత్వం గాల్పులు జరిపింది. కాల్పులకు బలియైన వీరుల మృతదేహాల నెత్తుకొని ప్రజ అత్యంతోద్రేకంతో బ్రహ్మాండమైన ఊరేగింపులు జరిపారు.

ఇదేసమయంలో రౌలటు చట్టానికి వ్యతిరేకంగా గాంధీమహాత్ముని పిలుపు నందుకొని నిరసన సభలు ప్రారంభమైనాయి. పంజాబులో 1919 ఏప్రెలు 13 వ తేదీ రౌలటు చట్టాన్ని గర్హిస్తూ గొప్ప బహిరంగ సభ జరిగింది. వేలాదిప్రజలు సమావేశ మైనారు. ఆ సమావేశాన్ని భగ్నం చేయడానికి పోలీసు కమీషనరయిన దయ్యరు జనసమూహంపై గుండ్లవర్షం కురిపించాడు. ప్రజలు పారిపోయేందుకు మార్గంకూడా లేదు. అఘోర నరహత్యాకాండలో వేనకువేలు నిరపరాధులు విహతులైనారు. ఏపురుపాటులోనున్న మహిళామతల్లుల తనుపల్లుల చిప్పిల్లిన రుధిర ధారాస్రవంతులు. నిట్టనిలువున కూలిపోయిన ఆర్తుల కళేబరాలు, ఆ పచ్చినెత్తురుటేళ్లు, హృదయవిదారక వికలాంగుల ఆక్రందనాలు చరిత్ర క్షమించరాని అనాగరక దురాగతంగా నిలిచి పోయింది.[38] ఈ హత్యాకాండ దేశమాద్యంతం మెరపువలె ప్రాకింది. హర్తాళ్లు, నిరసన సభలు జరిగాయి. సత్యాగ్రహ సమరసన్నాహంలో మునిగివున్న నాయకులకీ ఆగడం బలం చేకూర్చింది. అగ్నిలో ఆజ్యం పోసినట్లు అయింది.

అదేసమయంలో తలవని తలంపుగా ఇస్లాం మతానికి సంబంధించిన ఖిలాఫత్ ఉద్యమం ఉద్భవించింది. ముసల్మాను నాయకులు అలీసోదరులు, షౌకతాలీ మహమ్మదాలీలు, మహాత్ముని నాయకత్వాన్ని శిరసా వహించారు.

సత్యాగ్రహ పోరాటవ్యాప్తి :

1920 కలకత్తా కాంగ్రెసు అత్యవసరసమావేశంలో మహాత్ముడు సత్యాగ్రహ సమర నియమావళిని ప్రవేశపెట్టాడు. సత్యాగ్రహుల విధులను నిర్వచించాడు. గౌరవోద్యోగాలను, బిరుదులను, న్యాయస్థానాలను, న్యాయవాది వృత్తులను, శాసనసభలను బహిష్కరించాలన్నాడు. ప్రభుత్వంతో అన్ని సంబంధాలను తెగతెంపులు చేసుకోవాలన్నాడు. సహాయనిరాకరణోద్యమ లక్షణాలివి అని పిలుపు నిచ్చాడు. సత్యాగ్రహులు శాంతియుతంగా న్యాయబద్ధమైన సాధనలద్వారా స్వరాజ్యం సాధించుకొనవలెనను ప్రగాఢదీక్షతో ముందంజ వేయాలన్నాడు. హింసాత్మకచర్యల జోలికి పోరాదన్నాడు.

ఈ అసహాయమహోద్యమ శంఖారావం భారతదేశాన ప్రతిధ్వనించింది. జాతీయనాయకులందరు ఆ పిలుపు నందుకున్నారు. వృత్తిలో కనకవర్షాలు కురిపిస్తున్న

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

న్యాయవాదులెందరో పట్టాలు చించి నట్టేట పారవేశారు. మద్రాసులో రోజుకు వేయిరూపాయ లార్జించే టంగుటూరి ప్రకాశం పంతులుగారు వృత్తిని పరిత్యజించి సత్యాగ్రహ సారథ్యం చేపట్టినారు. ప్రకాశంగారి ఉపన్యాస నాగస్వరాలకు ఆంధ్ర దేశంలో నగరవాసులే కాక పల్లెల్లోని పామర జనాళిసైతం పడగ విప్పింది. దేశో ద్ధారక నాగేశ్వరావు పంతులుగారు, ఆంధ్రరత్న దుగ్గిరాల గోపాలకృష్ణయ్యగారు, దేశభక్త కొండా వెంకటప్పయ్య, మహర్షి బులుసు సాంబమూర్తి, దేశబంధు అయ్య దేవర కాళేశ్వరరావు, గాడిచర్ల హరిసర్వోత్తమరావు ప్రభృత ఆంధ్రజాతీయ నాయ కులు ఆనాటి బహుముఖసేవ ఆంధ్రజాతిని అనన్యఖ్యాతి నార్జించి పెట్టింది. నాయకు లందరూ నిర్బంధంలోకి పోయారు.

విజయవాడలో మహాత్మాగాంధీ అధ్యక్షతన జరిగిన అఖిలభారత కాంగ్రెసు సమావేశం సత్యాగ్రహోద్యమానికి మరింత శక్తి నిచ్చింది. సమావేశానికి హాజరైన లక్షలాది ఆంధ్రుల్లో గాంధీగారి ఆదేశం ఆవేశాన్ని రగుల్కొల్పింది. దుగ్గిరాల గోపాలకృష్ణయ్యగారి స్వచ్ఛందసేవకా దళము ఉత్సాహపూరితమైన కృషితో దార్త రాహంలను ఆశ్చర్యచకితులను గావించింది.

1921 ఏప్రియలు 25 వ తారీఖున చెలరేగిన చీరాల, మునిసిపల్ పన్నుల నిరా కరణోద్యమం యావద్భారతావనిదృష్టి నాకర్షించింది. మహాత్ముని ఆమోదాముద్రను పొంది ఆంధ్రరత్న గోపాలకృష్ణయ్య నాయకత్వం చేపట్టినాడు. పన్నుల నిరా కరణోద్యమాన్ని క్రమశిక్షణతో నడిపించాడు. ప్రభుత్వం అతి తీవ్రమైన దమన నీతిని ప్రయోగించింది. ప్రజలు అతి సాహసంతో ఇండ్లు వాకిండ్లు వదిలిపెట్టి పట్ట ణాల్నే నిర్మానుష్యం చేశారు. చీరాల పొలిమేరలలో పాకలతో పేరాల అనేగ్రామాన్ని స్వయంకృషితో నిర్మించుకొన్నారు. చీరాల నగరవాసుల అఖండత్యాగం బార్డోలీ రైతుల త్యాగాన్ని మించింది.

ఆంధ్రకేసరి ఆంధ్రదేశమంతా పర్యటించారు. ఆ పర్యటనతో సహాయ నిరా కరణోద్యమం కరళ్లెత్తి తాలోత్తాలుగా రెచ్చిపోయింది. గ్రామోద్యోగులెందరో ఉద్యోగాలకు తిలోదకా లిచ్చారు. విద్యార్థులు విద్యాలయాల బహిష్కరించారు. ఈసమయంలో ఆంధ్రదేశాన్ని కదిలించిన మరొక ముఖ్యసంఘటన పెదనందిపాడు పన్నుల నిరాకరణోద్యమం. ఇది ప్రారంభమయ్యేటప్పటికి నాయకులందరూ చెర సాలల్లో మగ్గుతున్నారు. ప్రజలే ధైర్యంగా నిలిచి పన్నులు చెల్లించడానికి నిరాక

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రించారు. ప్రజలను భయకంపితుల్ని చేయడానికి ప్రభుత్వం మద్రాసునుండి సైనిక దళాన్ని రప్పించింది. అయినా ప్రజలలోని దృఢవైఖరి చలించలేదు. 'మునసబు యిల్లు ఎక్కడున్నదని' ప్రశ్నించిన కలెక్టరును ప్రతివారు ముందుకుపోయి విచారించుకోమనేవారేగాని చెప్పినవారు లేరు. ఇదీ సహాయనిరాకరణానికి నిదర్శనం. లాఠీ దెబ్బలకైనా ఓర్చుకున్నారేగానీ. తమ ధ్యేయాన్ని మార్చుకోలేదు. మహాత్ముని ఆదేశం వచ్చేటంతవరకు ఆ చుట్టుప్రక్కల నూరుగ్రామాల్లో పన్నులను చెల్లించలేదు. అప్పుడు మద్రాసు గవర్నరుగా ఉన్న విల్లింగ్డన్ ఒక సందర్భంలో 'గుంటూరుజిల్లా పన్నుల నిరాకరణోద్యమం భారతదేశంలోని బ్రిటిషు ప్రభుత్వపు పునాదులను కదిలించి వేసినది' అనినాడట.

నిర్మాణ కార్యక్రమం :

సత్యాగ్రహసమరంతోపాటు నిర్మాణకార్యక్రమానికొక నూత్న తేజస్సును కల్పించటానికి గాంధీగారు పంచదశసూత్రబద్ధంగా ఒక రూపాన్ని కల్పించారు. శుద్ధ ఖద్దరు ధారణ, జాతీయవిద్యాప్రచారం, రైతుజనసేవ, అస్పృశ్యతానివారణ, మద్యపాననిషేధం మొదలైనవి ఇందులోని అంశాలు. ఈ నిర్మాణకార్యక్రమం ఆంధ్రదేశంలో బహుళప్రాచుర్యం పొందింది. ఇంటింట రాటమైంది. స్వరాజ్యనిధికి నిలువు దోపిడి ఇవ్వడం సర్వసాధారణమైంది. మధ్యపాన నిషేధప్రచారం వ్యాప్తిచెందింది. కల్లు పాకలదగ్గర పికెటింగుల్లో ఆబాలగోపాలం పాల్గొంటూ వచ్చారు. ప్రభుత్వాన్ని ఎదిరించేటప్పుడు సామాన్యుడు సైతం తన కాళ్ళమీద తాను ఎలా నిలబడగలగాలో ఈ నిర్మాణకార్యక్రమం సూచిస్తుంది. నైతికమార్గం నిర్దేశిస్తుంది.

సైమన్ కమిషన్ :

1927 లో బ్రిటిషుప్రభుత్వం భారతీయులు స్వరాజ్యానికి ఎంతవరకు అర్హులో పరీక్షించడానికి సైమను కమిషనును నియమించింది. భారతీయప్రతినిధిలేని ఆ కమిషనును బహిష్కరించడానికి భారతీయులు నిశ్చయించారు. ఈ సైమన్ కమిషణ్ మద్రాసు రాగానే ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షులు ప్రకాశంగారు తుపాకిగుండ్లకెదురొడ్డి నిలచి గర్జించారు. ప్రకాశంగారి కండగా ప్రజార్ణవం పొంగింది. ఆంధ్రకేసరి నామోచ్చారణతో చెన్నపురి మార్మోగిపోయింది. ఆసేతుసీతనగం చలించిపోయింది. ప్రభుత్వం దద్దరిల్లిపోయంది. ఫిరంగి మూగవోయింది. జనాళిహృదయం ఉత్సాహతరంగితమైంది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

దండిసత్యాగ్రహం:

గాంధీగారి నత్తనడక నాయకులలో కొందరికి అసంతృప్తిని కలిగించింది. ఇర్విన్‌తో జరిపిన శాంతిప్రయత్నాలు విఫలం కావడంతో బాపూజీకికూడా ప్రభుత్వ తిరస్కార వైఖరి సవాలుగా పరిణమించింది. 1929 లాహోర్ సమావేశంలో సంపూర్ణ స్వాతంత్ర్య సంపాదనమే కాంగ్రెసు లక్ష్యమని తీర్మానించబడింది.

మహాత్ముడు మరలా సత్యాగ్రహ శంఖాన్ని పూరించాడు. శాసనోల్లంఘనం సాధనంగా స్వీకరించాడు. పాదచారియై రెండువందలమైళ్ళు ప్రజానీకంలో స్వాతంత్ర్యోద్యమభావాలను పుంజీభవింపజేస్తూ సాగిపోయాడు. సముద్రంవైపు గంగలా ప్రవహించాడు. చట్టాన్ని ఉల్లంఘించి ఉప్పుచేసి అందరికీ తన చేతులమీదుగా పంచిపెట్టాడు.

ఇక భారతభూమిమీద దండి యాత్రామహస్సులు ముమ్మరమైనాయి. కాకినాడ సముద్రతీరాన బులుసు సాంబమూర్తి అధ్వర్యంలో సాగిన సంరంభం అద్వితీయ స్థానాన్నలంకరిస్తుంది. తెలుగుజిల్లా లన్నింటిలో 'ఉప్పు సత్యాగ్రహ' సన్నాహాలు జరిగినాయి. కుగ్రామాల్లోకూడా కాంగ్రెసు సంఘాలు ఏర్పడ్డాయి.

సముద్రానికి దూరంగావుండి ఉప్పు చట్టధిక్కరణ కవకాశంలేని మధ్యజిల్లాలలో మద్యపాన నిర్మూలనోద్యమం - విదేశవస్త్ర బహిష్కరణోద్యమం ముమ్మరంగా సాగినాయి. నేల యీనినట్లు దేశ సేవికల పటాలాలు 'పికెటింగు' కార్యక్రమాల్లో పాల్గొని ఉద్యమాని కొక కొత్తవెలుగు నిచ్చినాయి. ఈస్థితిని వేంకటరంగయ్యగారు "ప్రభుత్వమును లక్ష్యపెట్టువా రెవ్వరును లేరైరి. సమరమంతయు వీరావేశముతో సాగుచుండెను"[39] అని కన్నులకు కట్టినట్లు చెప్పారు.

ఆంధ్రలో మహర్షి సాంబమూర్తి, పట్టాభి సీతారామయ్య, కొండా వెంకటప్పయ్య, అయ్యదేవర కాళేశ్వరరావు, గొట్టిపాటి బ్రహ్మయ్య, స్వామి సీతారాం. ఓరుగంటి వెంగటి సుబ్బయ్య ప్రముఖులు కారాగారానికి పయనించవలసివచ్చింది. మద్రాసులో 'ఉదయవనము'లో కాశీనాధుని నాగేశ్వరరావుగారి సహకారంతో ఆంధ్రకేసరి, గద్దె రంగయ్యనాయుడు, దుర్గాబాయి మొదలయినవారు ఉప్పు సత్యాగ్రహం సాగించారు. 'దుర్గాబాయి జాతీయపతాకమును ధరించి గంభీర ముద్రాంకితురాలై నాడు లవణశాసనోల్లంఘనోద్యమములో అపరదుర్గగా ప్రకాశించిన'దట.[40]

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గాంధీ - ఇర్విన్ ఒడంబడిక :

సత్యాగ్రహ సమరం ముమ్మరంగా సాగుతూంది. బందిఖానాలన్నీ సత్యాగ్రహులతో నిండిపోయాయి. 1931 మార్చి 4 వ తేదీ గాంధీ ఇర్విన్‌ల మధ్య సంధి జరిగిన కారణంగా ఉద్యమం నిలిపివేయబడింది. లండన్‌లో జరగబోయే రెండవ 'రౌండ్ టేబిల్' సమావేశంలో మహాత్మాగాంధిని పాల్గొనేటట్లు చేయడానికే ఈ సంధి జరిగింది. గాంధీగారు లండన్ వెళ్లినవెంటనే మరల ఇక్కడ ప్రభుత్వం సత్యాగ్రహుల్ని బాధించసాగింది. రాష్ట్రాలలో అనిశ్చితపరిస్థితి రూక్షణభావం కొనసాగుతూనే వుంది.

విప్లవవీరుడు భగత్‌సింగ్ ఉరితీయపడ్డాడు. తన త్యాగంతో భారతీయుల హృదయాల్లో శాశ్వతమైన స్థానాన్ని పదిలపరచుకొన్నాడు. ఈ విప్లవమూర్తి ఉరితీతకు అసమ్మతిగా ఆసేతు హిమాచలం హర్తాళ్ జరిగింది. ఇంతకుముందుకన్నా 1932-34 మధ్య ఆంధ్రులు అమితధైర్యోత్సాహాలను, త్యాగాలను ప్రదర్శించారు. శాసనోల్లంఘనంచేసి, సమావేశాలు జరిపి లాఠీదెబ్బలకోర్చి, ఆస్తులు పోగొట్టుకొని, చెరసాలలకు, ఉరికంబాలకు ఉరికారు. రెండుసంవత్సరాలు మహోధృతంగా సాగిన ఉద్యమం 1935 ఇండియా చట్టాన్ననుసరించి ఉపసంహరించబడింది. బాధ్యతాయుత ప్రభుత్వమను పేరిట ఒక తతంగం చేశారు. ఎన్నికలు జరపవలెనని నిశ్చయించారు. కాంగ్రెసు నాయకులు ఎన్నికల్లో పాల్గొనాలని నిశ్చయించారు.[41]

శాసనసభల ప్రవేశం :

మహాత్ముని ఆదేశంతో కాంగ్రెసు భారతదేశం అంతటిలోను రాష్ట్రశాసనసభల ఎన్నికల్లో పాల్గొన్నది. మద్రాసురాష్ట్రం ఎన్నికలలో ఆంధ్రరాష్ట్ర అభ్యర్థుల నిర్ణయం జరిగింది. దేశం మొత్తంమీద ఆరు రాష్ట్రాలలోనూ కాంగ్రెసు అపారమైన ఆధిక్యతను సంపాదించింది. కాంగ్రెసు పక్షాలు మంత్రిమండలులుకూడా ఏర్పాటు చేశారు. మద్రాసులో రాజగోపాలాచారిగారు మంత్రిమండలిని ఏర్పాటు చేశారు. ఉపనాయకుడుగా ఆంధ్రకేసరి టంగుటూరి నియమింపబడ్డాడు.

ఫార్వర్డు బ్లాక్ స్థాపనము :

పై చెప్పిన కాంగ్రెసు మంత్రివర్గాల కార్యక్రమాన్ని సమీక్షించడానికి 1938 లో హరిపురంలో కాంగ్రెసు కార్యవర్గం సమావేశమయింది. అప్పటి కాంగ్రెసు అధ్యక్షులు విప్లవమూర్తి సుభాస్ చంద్రబోసు. గాంధీగారికి బోసుగారికి తీవ్రమైన

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మనస్పర్థ లేర్పడడంతో బోసు ప్రత్యేకమైన రాజకీయపక్షాన్ని ఏర్పాటుచేసుకున్నాడు. అదే ఫార్వర్డ్ బ్లాక్. వామపక్షీయులందరూ కాంగ్రెసును విడిచిపెట్టి బోసుతో సహక రించ నిశ్చయించారు. ఈపక్షం దేశం మొత్తంమీద తన పలుకుబడి నెరపిందని చెప్పలేముగాని బెంగాల్‌పై మాత్రం ముద్రవేసింది. ఆంధ్రలో మద్దూరి అన్నపూర్ణయ్యా గారు దీని కపారమైన మద్దత్తు ఇచ్చారు. మొత్తంమీద కొందరు యువకుల నాకర్షిం చినా గాంధిగారి మహత్తుముందు ఈ ఫార్వర్డు బ్లాక్ అంతగా ప్రజాదరణాన్ని పొంద లేక నిష్పచ్చరమైంది.

ద్వితీయ ప్రపంచ సంగ్రామం :

1939 సెప్టెంబరు 3 వ తేదీ ద్వితీయ ప్రపంచ సంగ్రామం ప్రారంభమైంది. అందులో బ్రిటిషుసామ్రాజ్యం ప్రధానభూమిక వహించింది. భారతీయులతో సంప్ర దించకుండానే భారతదేశాన్నికూడా ఆ యుద్ధంలో భాగస్వామినిగా ప్రకటించారు ప్రభుత్వంవారు. ఇది నాయకులహృదయాల్లో ఎంతగానో బాధ కలిగించింది. ఈ నిరంకుశ ప్రవర్తనకు నిరసనగా కాంగ్రెసు మంత్రివర్గాలన్నీ రాజీనామా లిచ్చినాయి. అఖిలపక్ష జాతీయసమావేశం బ్రిటిషు సామ్రాజ్యతత్త్వాన్ని వ్యతిరేకిస్తూ తీర్మా నించింది. సహాయనిరాకరణం పునరుద్ధరించింది. 1941 లో గాంధీగారు వ్యక్తి సత్యాగ్రహాన్ని ప్రారంభించారు.[42]

క్రిప్సు రాయబారం :

1942 లో బ్రిటిషు రాజ్యాంగవేత్తలు క్రిప్సు రాయబారసంఘాన్ని భారతదేశానికి పంపారు. స్వాతంత్ర్యమో, సంపూర్ణ స్వాతంత్ర్యమో యుద్ధానంతరం జరిగే ఎన్నికల్లో గెలుపొందిన భారత శాసనసభలోని మెజార్టీపార్టీ నిర్ణయించుకొనవలెను. ప్రప్రథమంగా రాజప్రతినిధికి అధీనగతమైన జాతీయప్రభుత్వాన్ని నిర్మాణం చేసికొనవలెను. యుద్ధ నిర్వహణకు సంబంధించిన సర్వాధికారాలు సర్వసేనాని అధీనమై వుండాలి. భార తీయులు త్రికరణశుద్ధిగా సంగ్రామకృషిలో తోడ్పడాలి. ఇది రాయబార సారాంశం. అన్నిటికన్న విచిత్రమైంది, విషతుల్యమైంది ఒకటున్నది. ఏరాష్ట్రమైనా భారత సమాఖ్యనుండి విడిపోయి సర్వస్వతంత్రం కాదలచుకొంటే నిర్నిరోధంగా విడిపో వచ్చునసడం. కలహబీజాలకారియైన ఈసూత్రం జాతీయనాయకులను నిరాశోపహతు లను చేసింది. మహాత్ముడు కుండ బద్దలు కొట్టినట్లు దీన్ని తిరస్కరించాడు. క్రిప్సు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తన శాయశక్తులా ఎన్నో వ్యాఖ్యానాలు సృష్టించి ఒప్పించడానికి ప్రయత్నించాడు. కాని నాయకు లెవ్వరూ అంగీకరించలేదు. అది విఫలమైంది.

క్విట్ ఇండియా ఉద్యమం :

బ్రిటిషువారి నిరాదరణభావం మహాత్మున్ని మండించింది. సత్యాగ్రహసమర వీరుల నుద్దేశించి 'కరోయా మరో' (కృషిర్వా మృత్యుర్వా) అన్న సందేశాన్నిచ్చారు. సత్యాగ్రహయోధుల కిదే అంతిమపోరాటం. దేశభక్తులు మృత్యువును గాలించి గాఢా లింగనం చేసికొన్నప్పుడే మానవజాతి జీవిస్తుంది. స్వతంత్రభారతావిష్కృతి అనాడే అని హరిజన్‌లో సందేశం ఇవ్వడంతోనే ప్రభుత్వం గజగజలాడింది. ప్రజ పరవళ్ల తొక్కింది.

బ్రిటిషువారు వెళ్లిపొండి - 'క్విట్ ఇండియా' అన్న మహాత్ముని నినాదం భారతావని దశదిశలా ప్రాకింది. మంత్రోచ్చారణమైంది, ప్రాణాలొడ్డి పోరాడాలన్న దృఢతరదీక్ష జనతలో పొడసూపింది. జాతీయ సంగ్రామ మహారథికుల ఆదేశపరం పరలు భారతీయులలోని స్వాతంత్ర్య వహ్నికణాలను జ్వాజ్వల్యమానం చేశాయి.

1942 ఆగస్టులో గాంధీమహాత్ముని ఆదేశానుసారంగా బొంబాయిలో అఖిల భారత కాంగ్రెసు సమావేశం జరిగింది. తుదిపోరాటంయొక్క స్వరూపస్వభావాదుల పర్యాలోకనం చేయబడినాయి. ప్రభుత్వాన్ని స్తంభింపచేయడానికి ప్రతిష్టంభన కార్య క్రమం యోచింపబడింది.

ద్వితీయ ప్రపంచసంగ్రామం భయదావహంగా విజృంభించింది. జపాన్ జర్మనీ సేనావాహినులు విజయపరంపరలతో మిత్రమండలి స్థావరాలను కబళిస్తూ చొచ్చుకొనిపో జొచ్చినాయి. బ్రిటిషు దండనీతి కళ్ళల్లో దుమ్ముకొట్టి పలాయితుడైన బోస్ హిట్లరుతో మంతనాలు సాగించడం ప్రభుత్వానికి మరీ కంపర మెత్తించింది. అజాద్ హింద్ ఫౌజు ద్వారా లక్షలసేన లాయత్త పరిచాడు బోస్. స్వతంత్రభారత్ రేడియో ప్రసారాలుకూడా ప్రారంభించాడు. ఆ రేడియోమూలంగా నేతాజీ యిచ్చిన సందేశాలు భారతీయపటాలాల్లో సైతం నూతనోత్తేజాన్ని ఉద్భవింపజేసినయి.

ఆగస్టు విప్లవం :

1942 ఆగస్టు 8 వ తేదీన కాంగ్రెసుకమిటి క్విట్ ఇండియా తీర్మానం చేసింది. బ్రిటిషు వారందుకు సమ్మతించకపోతే సత్యాగ్రహాన్ని ఉధృతం చేయాలని నిర్ణయింప

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

బడింది. ప్రభుత్వం, నాయకుల ధోరణిని కనిపెట్టి మహాత్మాగాంధీని తదితర నాయకుల్ని నిర్బంధించింది. దానివల్ల ఉద్యమం బలహీనమౌతుందని భ్రమించారు. కాని ప్రజలలో మహత్తర చైతన్యం అంకురించింది. విప్లవం చెలరేగింది. అదే చరిత్రాత్మకమైన 'ఆగస్టు విప్లవం'. ఈ సత్యాగ్రహంతో శాంతి తోక ముడిచింది. విధ్వంసం పురి విప్పింది. విద్యార్థులే ప్రభుత్వాన్ని స్తంభింపజేసే చర్యలకు పూనుకున్నారు. రైళ్ళు, టెలిగ్రాపు తీగలు, రైల్వేస్టేషన్లు ఒకటేమిటి, ప్రభుత్వ భవనాలన్నీ పేకమేడల్లాగా విలవిలా నేలరాలాయి. బహిష్కరణలు, శాసనోల్లంఘనాలు హద్దుమీరాయి. ఈ ఉద్యమం పరోక్షంగా హింసాతత్వాన్ని ప్రేరేపించింది. ఉద్రిక్తులైన ప్రజలకు ఈ నవీన కార్యక్రమం ప్రీతిపాత్రమైంది. చావో బ్రతుకో తేల్చుకోవాలన్న తత్త్వం పొడసూపింది. ఆగస్టు విప్లవోద్యమం వాస్తవంగా అంతిమపోరాటమై గంగాతీరంనుండి కావేరి తీరంవరకూ వ్యాపించింది.

ఆంధ్రరాష్ట్రనాయకులు సత్యాగ్రహులనుసరించదగ్గ కార్యక్రమాన్ని నిర్ణయించారు. (1) కల్లుదుకాణాలు, బట్టల దుకాణాలదగ్గర పికెటింగులు చేయడం, (2) తాటి, ఈతచెట్లు నరికివేయడం, (3) ప్రభుత్వానికి ఎరుకపరిచి టెలిగ్రాఫ్, టెలిఫోన్ తీగలను త్రెంచివేయడం, (4) సైనికులు ఉద్యోగాలు మానివేసేటట్లు చేయడం, (5) పన్నులు చెల్లించకుండడం, మొదలైన అంశాలున్నవి. ఈ కార్యక్రమాన్ని స్పష్టపరుస్తూ 'ఆంధ్రా సర్క్యులర్' పంచబడింది. కాని దీనిప్రకారం నడిపే నాయకులు లేరు. అందరూ చెరసాలల్లో వున్నారు. అందుచేత ప్రజలు తమ యిష్టంవచ్చినట్లు విధ్వంసక చర్యలకు పూనుకున్నారు. ఉద్రిక్తులైన ప్రజలను సైనికులు క్రూరంగా హింసించారు. గుంటూరు, తెనాలి, భీమవరం, గూడూరు మొదలైన పట్టణాల్లో సమావేశాలు చెదరగొట్టడానికి తుపాకులు కాల్చి ప్రాణాలు తీశారు. అంతా కల్లకల్లోలం. ఎటుచూచినా భీభత్సమే, భీతావహమే.

గాంధీ నిరసనవ్రతం :

పవిత్ర భారత ధరిత్రిలో సంఘటిల్లిన ఘోర హింసాకాండచూచి మహాత్ముని హృదయం పరితపించిపోయింది. శాంత్యహింసా సత్యవ్రతమూర్తియైన గాంధీ తానూహింపంచినట్లుగానే భారతభూమి అగాధవిషాదగాథలతో రక్తరంజితం కావడం సహించలేకపోయాడు, అంతర్వాణి ప్రేరేపణతో బాపూజీ ఆత్మపరిశోధన నిమిత్తం ఇరవై ఒక్కరోజు నిరసనవ్రతం సాగించబూనాడు. ఈ నిరసనవ్రతంవల్ల బ్రిటిషు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రభుత్వ దమననీతిని సత్యప్రపంచానికి తెలియజేయడమే ఆయన ఆశయం. అంతే గాని బ్రిటిషు ప్రభుత్వాన్ని లొంగదీయడానికి తలబెట్టబడింది కాదు.

సత్యాగ్రహ సమర సమాప్తి:

1944 లో మహాత్మాజీ చెరసాలనుండి బయటకురాగానే పరిస్థితుల సింహావలోకనం చేసుకున్నాడు. ప్రస్తుతం హింసాత్మకంగా పరిణమించిన ఉద్యమాన్ని విరమించడమే శ్రేయస్కరంగా భావించాడు. ఆగస్టు ఉద్యమానికి కాలదోషం పట్టిందన్న మిషతో పోరాటాన్ని మానివేస్తున్నామని ప్రకటించారు. దానితో ప్రభుత్వంతో సంప్రదింపులకు మార్గం ఏర్పడింది.

స్వాతంత్ర్యప్రాప్తి:

ఇంగ్లీషువారి హృదయాల్లో సైతం భారతీయుల స్వాతంత్ర్యాభిలాష ఇంచుక సానుభూతిని జనింపజేసింది. బ్రిటిషు పార్లమెంటులోని అన్నిపక్షాలు ఏకోన్ముఖంగా భారతదేశ స్వాతంత్ర్యప్రదానానికి ఇష్టపడ్డారు. కాని ఆ స్వాతంత్ర్యాన్ని భారతదేశంలో ఏ పక్షాని కప్పగించాలో తేలలేదట. అంటే హిందూమహమ్మదీయ విభేదాలను రేక్కొల్పారు. గాంధిమహాత్ముడు జిన్నాతో సంప్రదించాడు. కాని జిన్నా పంతుపట్టువల్ల సంప్రదింపులు విఫలమైనాయి. ఈ మిషతో ఆంగ్లేయులు తమ బండిని మరల కొంతకాలం లాగకలిగారు.

1945 ఆగస్టులో బ్రిటిషుప్రభుత్వం కార్మికవర్గ స్వాధీనమైంది. అట్లీ ప్రధాని అయినాడు. గద్దె పైకి రాగానే భారత రాజకీయ ప్రతిష్టంభనను పరిష్కరించడానికి మార్గం అన్వేషించాలని ఒక కమిషన్ను పంపాడు.

దాదాపు అరవయిసంవత్సరాలుగా కాంగ్రెసు తన సుదీర్ఘచరిత్రలో సుపరిపాలనమని, స్వపరిపాలనమని, హోంరూలని, అధినివేశ ప్రతిపత్తి అని, స్వరాజ్యమని, సంపూర్ణస్వరాజ్యమని దాదాభాయి నౌరోజీ మొదలుకొని మహాత్మాగాంధీవరకు లక్ష్యనిర్వచనాలు పలువిధాలుగా చేయబడ్డాయి. ఆ నిర్వచనాల యదార్థ పరిస్థితుల సింహావలోకనచేసి ప్రస్తుత జాతీయనాయకుల లక్ష్యాన్ని క్రోడీకరించి ముస్లింలీగు యదార్థభాగస్వామ్యాన్ని గుర్తించి ప్రణాళిక అందజేయవలసిన గురుతరబాధ్యత ఈ కమిషన్‌కు అప్పగించబడింది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

లార్డు వేవెల్ కుతంత్రాలవల్ల మరలా ఒకసారి హిందూ మహమ్మదీయుల్లో ద్వేషాగ్ని ప్రబలింది. దేశమంతటా నిప్పంటుకుంది. 1946 లో నవకాళీలో ప్రత్యక్ష చర్యలకు పూనుకొని పీనుగపెంటలు చేసుకున్నారు. ఈస్థితికి కుతకుత ఉడికిపోయిన మహాత్ముడు అమరణోపవాసం చేస్తానన్నాడు. సఖ్యత చేకూర్చడానికి తనకు చేతనయినదంతా చేశారు.

రాజప్రతినిధిగా వచ్చిన మౌంటు బాటన్ ఉదారస్వభావులు. 1947 ఫిబ్రవరిలో లండన్ ప్రకటనలో జూన్ మాసాంతాన బ్రిటిషువారు పూర్తిగా భారతభూమినుండి నిష్క్రమిస్తారని ప్రకటించారు. 1947 ఆగస్టున భారతదేశాన్ని అధినివేశంగా ప్రకటించిన జార్జి రాజు సందేశాన్ని రాజప్రతినిధి మౌంట్ బాటన్ రాజ్యాంగపరిషత్తులో ప్రకటించారు. భారతం సర్వస్వతంత్రమైంది. ఎన్నినాళ్ళ బంగరు కలో ఫలించింది. బానిస సంకెలు తెగి పడింది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

1. 'Better to reign in hell than serve in heav'n'-Paradise Lost. Book 1. Milton. Poetical works. ed. by Douglas Bush. 1969-
2. Indian War of Independence-1857—V. D. Savarkar, (1909) p. 2.
3. Nationalism- Its meaning and History (Revised Edition): 1965—Hans Kohn—p. 9.
4. *Ibid* - p. 10.
5. Nationalism in Ancient India - By Prof. Radhakumud Mukherjee. p. p. 14-17-25 and 42.
6. Nationalism - Its meaning and History-Hans Kohn, p. 10.
7. సంగ్రహాంధ్ర విజ్ఞానకోశము-జాతీయత-అంతర్జాతీయత: వ్యాసము-మా. వేంకట రంగయ్య. పుట. 171.
8. జాతీయత్వము - అంతర్జాతీయత్వము, వ్యాసం. జొన్నలగడ్డ సత్యనారాయణమూర్తి, భారతి-1933 డిసెంబరు.
9. Civil Disturbances during the British Rule in India (1765-1857). By S. B. Choudhari, pp. 201-202.
10. The Freedom Struggle in Andhra Pradesh-vol-1 Ed. by M. V. Rangaiah, p. 6.
10-A. On alien rule and self-Government: John Plamenatz p. 127.
11. ఆంధ్రవిజ్ఞాన సర్వస్వము - స్వాతంత్ర్యోద్యమము - వ్యాసము - మామిడిపూడి వేంకటరంగయ్య—పుట. 460.
12. Indian War of Independence—Bejoy Banarjee. p. 5.
13, రక్త దీపాలు - వడాల రామారావు. పుట-9.
14. Indian War of Independence - Bejoy Banarjee. p. 7.
15. Eighteen Fifty Seven-Surendra Nath Sen (1957). p. 405.
16. Indian War of Independence. 1857-V. D. Savarkar, p. 116.
17. Eighteen Fifty Seven - S. N. Sen. (1957) p. 405.
18. Freeeom struggle in Andhra. Vol. I. M. V. Rangaiah. p. 59
19. Indian War of Independence (1857). V. D. Savarkar. page. 543
20. *Ibid* - page 544.
21. Indian National Movement. N. S. Bose. page. 3.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

22. By the end of the 19th century there were more than five hundred newspapers in India. Some of the notable among these were 'Sambad Prabhakar, ;Hindu Patriot; Indian Mirror; Amrit Bazar Patrika in Bengali, Voice of India; Native opinion; Maharatha, Kesari in Bombay, The Hindu and Swadesamitran in Madras.
Indian National Movement. by N. S. Bose. pp. 4-5.
23. *Ibid* – p. 7.
24. 'The last years of British India' By Michael Edwards (1967) page. 32.
25. Indian National Movement. N. S. Bose. p. 13.
26. సంగ్రహాంధ్ర విజ్ఞానకోశము - ఆంధ్ర దేశచరిత్రము - వ్యాసం - దిగవల్లి వేంకటశివరావు.పుట. 430.
27. Document 14-Petitions of the Madras Native Association. p. 131. —Freedom movement in Andhra, vol. I.
28. Indian National Movement. By N. S. Bose. p. 29.
29. "India": A Modern History, University of Michigan-1961. By P. Spear.
30. Indian Political thought-D. Mackenzie Brown: page 15.
31. We are becoming so weak or lifeless that any body may lord it over us or tyrannize over us all - Balagangadhara Tilak: Speeches. page 45.
32. Address to the Indian Nationalists on the subject of British rule at Calcutta on January 2,1907. Lokamanya Tilak. Quoted in Indian Political Thought. D. Mackenzie Brown. page 11 (1961).
33. The policy of divide and rule is the sheet-anchor of all imperial Governments. British rule in India has been persistantly following that policy.
Unhappy India. Lajpat Rai. page. 400.
34. విజ్ఞానసర్వస్వం - తెలుగ సంస్కృతి - 2 వ సంపుటము - బ్రిటిషు ప్రభుత్వం - వ్యాసము - పుట 482 - మామిడిపూడి వేంకటరంగయ్య.
35. The Freedom struggle in Andhra Vol. II. p. 22. Edited by M. V. Rangaiah.
36. Discovery of India-by Nehru - page 360.
37. *Ibid* - p. 361. (Fourth Edition, 1956)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

38. An unarmed assembly of about 5000 Indians was mercilessly fired upon by the troops of General Dyer. The only exit was blocked by the volleys of bullets. Hundreds died and more than 1500 were wounded. There were men lying there for two days, dying of thirst, eating the ground, bleeding to death and nobody to look after them. (Nationalism in India & other Historical Essays By Damoder, P. Singhal, 1967-Rewriting Indian History (Essay) p. 254.

39. విజ్ఞాన సర్వస్వము-తెలుగు సంస్కృతి-బ్రిటిషు ప్రభుత్వం-వ్యాసం-మా. వేంకట రంగయ్య, పుట. 465.

40. సత్యాగ్రహసమర చరిత్ర-బి. వి. సుబ్రహ్మణ్యం-పుట. 146.

41. The British Parliament, after some years of Commissions, Committees and debates, passed the Government of India Act in 1935. This provides for some kind of provincial autonomy and a federal structure, but there were so many reservations and checks that both political and ecomomic power continued to be concentrated in the hands of the British Govt. ...It retained in British hands complete control over Indian finance, military and foreign affairs; it made the Viceroy even more powerful than he had been. Discovery of India, (1956 - Fourth Edition)-Nehru. pp. 369 & 370.

42. "War was declared in Europe and immediately the Viceroy of India announced that India was also at war. One man and he a foreigner and representative of a hated system, could plunge four millions of human beings into war with out the slightest reference to them."
Discovery of India, by Nehru 1956. Fourth Edition, p. 433.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

38. An unarmed assembly of about 5000 Indians was mercilessly fired upon by the troops of General Dyer. The only exit was blocked by the volleys of bullets. Hundreds, died and more than 1500 were wounded. There were men lying there for two days, dying of thirst, eating the ground, bleeding to death and nobody to look after them. (Nationalism in India & other Historical Essays by Damodar P. Singhal, 1967-Rewriting Indian History (Essay) p. 256.)

39. [illegible] పు. 485.

40. [illegible] పు. 117.

41. The British Parliament, after some years of Commissions, Committees and debates, passed the Government of India Act in 1935. This provides, for some kind of provincial autonomy and a federal structure, but there were so many reservations and checks that both political and economic power continued to be concentrated in the hands of the British Govt. ... It retained in British hands complete control over Indian finance, military and foreign affairs; it made the Viceroy even more powerful than he had been. Discovery of India, (1956 - Fourth Edition)-Nehru, pp. 369 & 370.

42. "War was declared in Europe and immediately the Viceroy of India announced that India was also at war. One man and he a foreigner and representative of a hated system, could plunge four millions of human beings into war without the slightest reference to them."
Discovery of India, by Nehru 1956 Fourth Edition, p. 432.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నాల్గవ ప్రకరణం

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

4-1 జాతీయోద్యమకవిత్వం - ప్రారంభదశ

ఇరవైయవ శతాబ్ది ఆరంభంనుండే వివిధరాష్ట్రాల్లో జాతీయచైతన్యం పెల్లుబి కింది. సర్వజాతీయ జీవనరంగాల్లో స్వాతంత్ర్యపిపాస, సంస్కరణోత్సాహం పాదులు కట్టుకొని పెరుగుతూవచ్చింది. శతాబ్దాలుగా దాస్య తమస్సులో కూరుకొని పోయిన ప్రాణికి ఈ స్వాతంత్ర్యోద్యమ రాగాలాపన చైతన్యామృత వర్షపాతంగా పనిచేసి - జీవనసరళిలో నూతనత్వానికి నాందీవచనం పలికింది. స్వేచ్ఛకోసం తపించిన, వ్యథలలో మథనపడుతున్న మానవాళికి ఈ ఉద్యమం ఆశాజ్యోతుల్ని వెలిగించింది.

ప్రజల మహావేశాన్ని హద్దుల్లో నిలిపి రక్తపాతంవైపు దృష్టి పోనీక, సత్యాహింసలకు ప్రాధాన్యమిచ్చి ముందుకు సాగిన శాంతియుత జాతీయ విప్లవోద్యమ స్వరూపాన్ని మూడవ ప్రకరణంలో తెలుసుకున్నాం. జాతీయోద్యమ ప్రభావితులై తదనుగుణమైన కవిత్వసృష్టికి విక్రమించి- జాతీయుల మనఃఫలకాలమీద స్వాతంత్ర్య భావముద్రలను అక్షరాత్మకంగా అద్దగలిగిన ఆంధ్రజాతీయ కవి శిఖామణు లనేకులు. ఆధునికాంధ్ర సాహిత్యంలో జాతీయోద్యమ కవితాశాఖ మహోజ్వలమైంది.

భారతదేశంలో ఏ ఉద్యమం లేచినా మొదట వంగభూమిని ఆకట్టుకుంటుంది. తర్వాత ఆంధ్రమ స్పందింపజేస్తుంది. ఆంగ్లప్రభుత్వంలో బహిరంగఘర్షణ వంగదేశంలో ఈ శతాబ్ది ఆరంభంలోనే ప్రారంభమైంది. ఆ సంఘర్షణను వెంటనే ఆంధ్రదేశం అందుకుంది, ఇంతకుముందే భాషా, సంఘసంస్కరణలతో పదును వారుతున్న ఆంధ్రుల హృదయాలు ఈ స్వదేశీయోద్యమంతో మరింత నిశితమైపోయాయి. ఆనాటి ప్రభుత్వాధినేత కర్జన్ వంగరాష్ట్రాన్ని రెండుగా చీల్చి అగ్నిలో ఆజ్యం పోశాడు. వంగప్రజల్లో స్వరాజ్యవాంఛ జడలు విప్పింది. స్వదేశవస్తువులమీద సనుకారం, విదేశవస్తువులమీద వికారం విస్తరిల్లింది.

ఈవిధంగా వంగదేశాన పొటమరించిన ఈ ఉద్యమం క్రమంగా భారతదేశమంతటా శాఖలుసాచి విస్తరించింది. "వందేమాతరం: అను నినాదము దిక్కులను దద్దాలింపసాగినది. ఆ ప్రభావముతో ఆంధ్రదేశము ప్రబుద్ధమై క్రుద్ధమై నిలిచినది.

ఈ ప్రభావం విద్యావంతులైనవారిమీద అధికాధికంగా ప్రసరించింది. వెల్లువవలె భావగీతాలు పరవళ్ళు తొక్కాయి. కావ్యాలు కదను తొక్కాయి. ప్రబోధగీతాలు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పుంఖానుపుంఖంగా ప్రసారితాలైనాయి. ఖండకావ్యాలు గందరించాయి. కీర్తనలు, పాటలు, బుర్రకథలు, హరికథలు - ఒకటేమిటి సర్వప్రక్రియలు దేశీయుల నరనరాలలో స్వాతంత్ర్యభిరుచిని ప్రచలితం చేశాయి. ఆనాటికి కవైపుట్టిన ప్రతివానిమీద ఈ ప్రభావం ప్రత్యక్షంగానో పరోక్షంగానో పని చేసిందని చెప్పవచ్చు.

వ్యష్టిలాభంకోసంకాక సమష్టి శ్రేయస్సుకోసం సముద్దిష్టమైన ఈ జాతీయోద్యమ కవిత్వానికి క్షితిలేదు. నాటి సమాజానికి ఏది హితమో, శ్రేయమో దాన్ని ఊహించి ఉపదేశించాడు కవి. ఆ కవి పూరించిన సాహిత్య శంఖారావాన్ని విని మేల్కొన్నాడు దేశీయుడు. దాదాపు ఏభై సంవత్సరాల ఆధునికాంధ్ర కవిత్వంలోని వివిధశాఖలపై ప్రసరించిన జాతీయోద్యమ ప్రభావరేఖల్ని, పరిశీలిద్దాం.

1905 లో వంగదేశవిభజనలో భారతీయులగుండె భగ్గుమంది. స్వరాజ్యం భారతీయుల జన్మహక్కు అన్న ధ్యేయంతో వందేమాతరోద్యమం ప్రారంభమైంది.

బిపిన్ చంద్రపాల్ కలకత్తానుండి బయలుదేరి బరంపురం, విశాఖపట్టణాల మీదుగా రాజమండ్రి, బందరు, నెల్లూరు మొదలైన ముఖ్యపట్టణాల్లో ప్రభుత్వ దమన నీతికి వ్యతిరేకంగా ఇచ్చిన ఉపన్యాసాలు ఆంధ్రప్రజల్లో ఇంతకుముందే రగులుకొనే జాతీయోద్యమ వైశ్వానరమును మరింత రెచ్చగొట్టాయి. ఆంధ్రులు కుపిత కుంజర వైరులయినారు. 'వందేమాతరం' మన్న నినాదానికి 'వందే రాజ్య'మని సంరంభాన్ని సముజ్జ్వలం చేశారు. 1907 ఏప్రియల్లో బిపిన్ చంద్రపాల్‌గారి ఆంధ్రపర్యటన ప్రారంభమైంది.[3] ఏప్రియల్ 19 నుండి 24 వరకు రాజమండ్రిలో ఉపన్యసించారు.[3] వారి ఉపన్యాసాలను తెనిగించినవారు చిలకమర్తి లక్ష్మీనరసింహం పంతులుగారు. ఉపన్యాసాల చివరిరోజు చిలకమర్తివారు ఆశువుగా ఈపద్యం చెప్పారు.

> "భరతఖండంబు చక్కని పాడియావు
> హిందువులు లేగదూడలై యేడ్చుచుండ
> తెల్లవారను గడుసరి గొల్లవాడు
> పితుకుచున్నారు మూతులు బిగియగట్టి"

ఈపద్యం సభను ఉత్సాహతరంగితం చేసింది. అంతతో ఆగక ఆనాడు వ్యాప్తిలో ఉన్న పత్రికలలో ఎక్కింది. అంతేకాదు ఆంధ్రుల జిహ్వాగ్రాలమీద చిందులాడింది. 'చిలకమర్తివారి 'భరత ఖండంబు' అన్న పద్యము తెలుగులో భారతజాతీయోద్యమ సంబంధమైన తొలి రచన యని చెప్పవచ్చును.''[4] అన్నారు నారాయణ రెడ్డిగారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఈ "మాటలు కొంతవరకే నిజం, ఎందువల్లనంటే 1897-98 మధ్యకాలంలో 'సరస్వతి' మొదలయిన పత్రికల్లో భారతదేశపు స్థితిగతులనుగూర్చి అశేషమైన ఖండికలు వెలువడ్డాయి"[5] అని మొదలి నాగభూషణ శర్మగారు అన్నారు. భారతదేశపు స్థితిగతులను వర్ణించేవి వెలుపడి వుండవచ్చుగాని నారాయణరెడ్డిగారు చెప్పినట్లు "సూటిగా ఆంగ్ల ప్రభుత్వమును విమర్శించిన జాతీయకవి"[6]గా చిలకమర్తిగారికి ప్రాధాన్యమీయక తప్పదు.

భారతదేశపు స్థితిగతులను వర్ణించి వివరించిన మొదటి జాతీయకవికూడా చిలకమర్తివారే నని చెప్పడానికి ఆధారాలున్నాయి. చీకటిని నిందిస్తూ కూర్చునేకంటే ఎంతచిన్నదైనా ఒక దీపాన్ని వెలిగిస్తే తర్వాత అది ప్రజ్వలించి వెలుగులను విరజిమ్ముతుంది. ఇదే చిలకమర్తివారి ఆశయం. ఆంగ్లప్రభుత్వమంటే భయం వదలని కాలంలోనే, వందేమాతరోద్యమ జ్వాలలు జనతలోని చలిని ప్రిదిలించకముందే 'దేశభక్తి' కవిత్వానికి చిలకమర్తివారు శ్రీకారం చుట్టారు. 1895 లోనే 'గోదావరి మండల సభ'లో వారు చదివిన పుష్పమాలిక 'చింతామణి' పత్రికలో ప్రకటింపబడింది. ప్రభుత్వాన్ని ప్రత్యక్షంగా ఎదుర్కొనేధైర్యం ఆనాటికింకా బలపడలేదు. సంపూర్ణ స్వరాజ్యకాంక్ష దేశంలో ప్రబలం కాలేదు. కోర్కెలను సాధించుకొనేందుకు మండలసభలు, మహాజర్లే వేదికలుగా ఉండేవి. అందుచేత మొదటి ఒకటి రెండు పద్యాల్లోమాత్రం ప్రభుత్వాన్ని పొగిడినట్లే కనుపించింది. కాని తర్వాత జాతీయ భావస్ఫోరకాలైన పద్యాలు ప్రవచించి ప్రజలకు ప్రబోధించేశారు. ప్రభుత్వంపైవున్న అసంతృప్తిని ఇంత నిక్కచ్చిగా వెలువరించిన ఈ కవిత జాతీయోద్యమానికి ప్రతిధ్వనియే. చిలకమర్తివారు ప్రభుత్వ పన్నుల విధానాన్ని నిరసిస్తూ—

'నేల దున్నుదమన్నఁ జాల తరము పన్ను
నీరు గావలెనన్న నీటి పన్ను
వాణిజ్యమొనరింప వచ్చు బడికి పన్ను
సరకు లమ్ముదమన్న సంత పన్ను
కఱ్ఱ లమ్ముదమన్నఁ గలప కింకొక పన్ను
పట్టణంబుల మున్సిపాలు పన్ను
పారిపోవుదమన్నఁ బండి ఛానీల్ పన్ను
కొంపమ్ముకున్నచో స్టాంపు పన్ను

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఉన్నమట్టుకు తినకుండ నుప్పు పన్ను
ననెడు పన్ను వెదిగదీసె జనుల నెల్ల''

''ఉప్పుకును పన్ను బాబు, పప్పుకును పన్ను బాబు'' అన్న గరిమెళ్ళ సత్యనారాయణగారి పరిణతికి బీజావాపనం చేసినవారు చిలకమర్తివారే. గరిమెళ్ళ ముందుకు సాగిపోయి 'మాకొద్దీ తెల్ల దొరతనము' అనగలిగినాడు. 'దేశస్థులకు మైత్రి దిట్ట పరచుటకు'ను 'అఖిల జాతులవారి కైకమత్యముఁ గొల్పుటకు'ను గౌతమీ మండలసభ ఏర్పాటు చేయబడినట్లుకూడా ఆ పద్యాల్లో వివరించారు. ''మొగమోట యనునూటఁ దెగఁగోసి దొరలతో జనులకై వాదించు సాహసులు'' కావాలని ప్రబోధించారు.

ఈవిధంగా ప్రభుత్వంయెడ అసంతృప్తిని చాటుతూ ఐకమత్యాన్ని ప్రబోధిస్తూ, సాహసులకై పిలుపునిచ్చే కవిత్వాన్ని వెలార్చి తెలుగులో జాతీయోద్యమ కవిత్వానికి శ్రీకారం చుట్టిన ఘనత చిలకమర్తివారికే దక్కుతుంది.

1895 లో చిలకమర్తివారు విత్తిన విత్తు మొలకలెత్త నారంభించింది. 1897 లో 'చింతామణి' పత్రికలోనే పి. రామశాస్త్రిగారు వ్రాసిన 'విశాఖపట్టణ మండలసభ' పద్యాలు ఇంకొంచెం ముందుకు సాగాయి. ఈపద్యాల్లో 'దేశాభిమాని' తత్త్వం ఆవిష్కరించబడింది.

సీ. దొరతనంబునఁ గల్గు దోషగుణంబుల
నమరంగఁ గనెడు దేశాభిమాని
తానెట్టులున్నను దన దేశభాగ్యోచ్ఛ్రి
యంత్రంబె దలచు దేశాభిమాని
దుస్థితి దేశంబు బొరయంగ మనమున
నలమటఁ జెందు దేశాభిమాని
దేశంబు వృద్ధిని దేజరిల్లఁగఁ జేయ
నతి కష్టమొందు దేశాభిమాని
అహహ దేశాభిమానిత యనఁగ గొప్ప
గుణమునకు సాటి వేరొండు గుణమ్ము గలదె
జనులు దేశాభిమానులై చనువు మీర
గూడు టొకచోట జనరత్నఁ గోటగాదె''

(చింతామణి, 1897–మే.)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

దేశాభిమాని తత్త్వావిష్కరణమే కాక, ఐకమత్యంయొక్క అవసరాన్నిగూడ నొక్కి చెపుతారు తర్వాత పద్యాల్లో. సంఘశక్తికి దీటైంది లేదని శ్రీ రామశాస్త్రి గారి విశ్వాసం.

"అతి నిరంకుశులైన యధిపతులైనను
సంఘబలంబుచే వంగియుండ్రు"

— — —

సంఘశక్తికి సరియైన శక్తి గలదె"

అని నమ్మి తదనుగుణంగా వేదిక తయారుచేసినారు. ఆంగ్లప్రభుత్వ నిరంకుశ అధికారమనే తెరను కొంచెం చీల్చుకొని అప్పుడప్పుడే 'దేశభక్తి' భారత జాతీయ రంగంమీదకు తొంగిచూడాలనే తాపత్రయం కనుపిస్తుంది. తెరను చించివేసేధైర్యం ఇంకా రాలేదు. అందుచేతనే దేశభక్తి దోబూచులాడుతుంది. ఇదేసభలో ఈశ్వర. జగన్నాథ మార్తాండశాస్త్రిగారు—

"క్షామముచే గృశించి కడుఁ గాసిలుచున్న జనాళిఁజూడ కు
ద్దామహిమస్థలంబుల నిదాఘము పోఁజను నా దొరల్ వినన్
హైమ గిరుల్ ప్రతిధ్వనుల నార్భటిఁజూపగ నీ సభాస్థలిన్
వేమరు దీనదుస్థితిని వేయి ముఖంబుఁ జాటి ప్రాపరే"

అనేపద్యంలో హిమగిరులు ప్రతిధ్వనించేటట్లు భారతదైన్యస్థితిని చాటమన్నారు. ఐకమత్యంతో ప్రతిసంవత్సరం మండలసభలు జరిపి ప్రభుత్వానికి జాతీయులలో నెల కొన్న అసంతృప్తిని తెలియజేయాలనే కోర్కెను ఇదేసభలో మంతిన ఆదినారాయణ మూర్తిగారుకూడా పద్యముఖాన వెల్లడించారు.

1909 అక్టోబరులో (మాఘసంచిక) 'ఆంధ్రభారతి' మాసపత్రికలో, 'మేలు కొలుపు' అనే శీర్షికతో ఒక గేయం ప్రచురించబడింది. ఇది ప్రబోధాత్మకమైన గేయం.:

"మేలుకొనిమీ భరతపుత్రుడ, మేలుకొనుమీ
— — సుజనపుత్రుడ" అనేది.

"భారత జాతీయోద్యమమును, ముఖ్యముగాఁ వందేమాతరం ఉద్యమమును కవిత్వరూపమున ప్రకటించిన మొదటిగేయము సైతమిదియే" నని నారాయణరెడ్డిగా రభిప్రాయపడ్డారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

1902 లో కృష్ణాపత్రిక పుట్టినప్పటినుంచీ దేశభక్తి ప్రపూరితాలైన వ్యాసాలను వెలువరిస్తూ వచ్చింది. గాడిచర్ల హరిసర్వోత్తమరావుగారు 1905 అక్టోబరులో ప్రచురించిన "స్వదేశాభిమానము" అనేవ్యాసం దేశీయుల్ని జాగృతం చేసింది. లార్డు కర్జన్ చేసిన బంగ్లా విభజన మన కెంతో మేలు చేసిందని గాడిచర్లవారి అభిప్రాయం. "లార్డు కర్జన్ - 'ఓహో హిందూదేశస్థులారా! మీ రొక్కరాష్ట్రపువారగుటకు నొక్క ప్రభువుకు లోబడియుండుట చాలదు. మీ దేశాభివృద్ధికొరకు మీరెల్ల రైకమత్యము గనబరచి ఒకరినొకరు సహాయ మొనర్చుకొనుడని' వారికార్యమువలన బ్రచురించి మనదేశమునకు వారట్లభిప్రాయపడకుండియు మహోపకార మొనరించినవారయినారు"[10] అని గాడిచర్లవారు వ్యంగ్యంగా ప్రబోధించినారు. 1905 డిసెంబరు కృష్ణాపత్రికలో కొండా వెంకటప్పయ్యగారు సంపాదకీయంలో వంగవిభజన సంగతి ప్రస్తావించి—"నేదు సేతువు మొదలు హిమాచలపర్యంతము వ్యాపించుచున్న దేశాభిమానమునుచూడ మేము జీవించియున్నందు కెంతయు సంతసించుచున్నాము. ఆంగ్లేయులపాలనలో 'వందేమాతరం' అనుమాట బూతుగా మారినది. స్వదేశాభిమానులు అడవి మృగములవలె వేటాడబడుచున్నారు. ఘరానా మనుష్యులు బంట్రోతులుగా మార్చబడుచుండిరి"[11] అని దేశదుస్థితిని సూచిస్తూనే లావాలాగా పొంగుతున్న దేశాభిమానాన్ని నుతించారు. ఇదేపత్రికలో చన్నాప్రగడ భానుమూర్తిపంతులుగారున్నూ "దేశాభిమానమే దేశాభివృద్ధికిని దేశజనుల సౌఖ్యక్షేమమునకును ముఖ్యసాధనము" అని నొక్కిచెప్పారు. బిపిన చంద్రపాల్‌గారి ఆంధ్రపర్యటనకుపూర్వమే చైతన్యమూర్తులైన నాయకులు దేశాభిమానాన్ని చాటుతూ ఐక్యతను ప్రబోధిస్తూ వచ్చారని తేలింది. ఈ పిలుపు నందుకొని ఒక మహాకవి (పేరు తెలియదు) 1905 డిసెంబరు 15వ తేది కృష్ణాపత్రికలో "ది క్రై ఆఫ్ మదర్ ఇండియా" (హిందూదేశపు మొర) అనేగీతాన్ని ప్రచురించారు. దేశభక్తి గీతానికి పునాది ఇదే. నోళ్లునొక్కుకుని జీవించే ఆంధ్రజాతికి గొప్ప సందేశాన్నందించిన ప్రథమ గేయమిదే. పైగా చిలకమర్తివారు 1907 లో ఆశువుగా చెప్పిన "భరతఖండంబు చక్కని పాడియావు" అన్న పద్యానికి ఉత్సాహమిచ్చిన రచన ఇదేనని స్ఫురిస్తుంది. ఆ గేయం ఇది—

"హిందువులారా! ఎన్నాళ్లీ గతి
మందమతులరై మాటికి జెదెదరా
నందనులగు మీరందరు స్రుక్కగ
నెందుకు నా బ్రతు కితరులకోసమ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నా వంటనుగల సారంబంతయు
నావంతయు లేకే వెలికేగేను
చేవ చెడిన నే నేవిధి బ్రతుకుదు
జీవించిన సార్థక్యంబేమిక
దూడనోరుగొట్టి ద్రోహంబు గొల్లలు
పాడి సమస్తము పరుల కమ్మగతి
కూడులేని నా కొడుకుల గాదని
యేడకో నా ధనమెల్లను బోయెడి
చీము నెత్తురు చిక్కేనో లేదో
ఏమెయి బ్రతుకుదు – నీ దుర్దశతో
ప్రేమ జూపరే! ప్రేమ జూపరే!
రామ రామ! నాలావు చెడియె నిక
ఇకనైన నను మీరెల్లరు సోదరులై
ప్రకటింపుడు నాపై ప్రేమమ్మును
అకటా! యెన్నాళ్లిక జీవింపుడు
సకలేశుడు మీకిక తోడ్పడుగాక

— — —

తల్లీ! తల్లీ! తల్లీ! తల్లీ!
తప్పులనెల్ల క్షమించి బ్రోవుమిక
తొల్లిటివలె మేమెల్లరు కజ్జా
లల్లి కొనక వర్తిల్లెద మొకటై
ఈ మెయి మము బోషింపని తప్పది
మామీదనె యున్నది నిక్కముగా
కంటివి బిడ్డల కరవు దీరనీ
వంటి తల్లి కిటువంటి పాటులా
చచ్చిన బ్రతికిన సకలము నీవ
హెచ్చుగ నీకొరకే కృషి చేతుము''

వంగవిభజన, నాయకుల ప్రబోధం ఎంత ప్రభావాన్ని నెరపినవో ఈ గీతమే సాక్ష్యం. ఆంగ్లేయులు భారతదేశ సంపదను కొల్లగొట్టినస్థితిని ఆమూలంగా తెలుపు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తుంది. "దూడ నోరుకొట్టి" అన్నభావాన్నే విస్తరించి చిలకమర్తివారు ఒక ఉదాత్త శిఖరానికి తీసుకొని పోయారనిపిస్తుంది. గీతం చివర దేశీయుల పశ్చాత్తప్తహృదయం కర్తవ్యనిర్వహణకు పునరంకితం కాగలమన్న విశ్వాసం ప్రకటించింది.

1906 లోనే చన్నాప్రగడ భానుమూర్తి పంతులుగారు దేశభాషలో దేశాభిమాన పూరితాలైన 'వందేమాతరం' అన్న పద్యఖండాన్ని వెలువరించారు.[18] వందేమాతరోద్యమ పతాకాన్ని ప్రాథమికదశల్లోనే చేతబట్టినవారిలో చన్నాప్రగడ వారొకరు. గత వైభవాన్ని స్మరిస్తూ—

"మాతరో నీ సుతుల్మనుపు మాన్యచరిత్రుల మేయ శేముషీ
ఖ్యాతులునై యనారత మఖర్వగతిం ధనధాన్యసంపదల్
ప్రీతికి మెందుగా గలిగి పేదరికంబున పేదలై కలా
చాతురి శౌర్యసంపదల శాస్త్ర పరిశ్రమమించి రెంతయున్."

అంటారు. నేటి దుస్థితినికూడా చాల నిశితంగా వర్ణిస్తారు. తర్వాతపద్యం నాటి దేశీయుల హృదయాలలో శూలాలను దించింది.

ప్రొద్దున లేవంగ ప్రొయిరాజవలెనన్న
నగ్నిహోత్రముస్వీడ నంపవలసె
నాబాల గోపాల మఖిలంబునకును మాం
చెష్టరు పుట్టము ల్నేయవలసె
మునుమాపు వ్యాయామమునకు కందుకములు
లండను పంపుచు నుండవలసె
వ్రాతకు లేఖినీ పత్రముల్వలయుచో
నాస్ట్రియా జర్మను లంపవలసె
చిన్నబిడ్డలు త్రాపంగ క్షీరములును
భాగ్యవంతుల పాలకు పంచదార
యూరి పేదలగంజికి నుప్పుగల్లు
నన్యదేశంబు లంపంగ నయ్యె నకట."

భారతదేశ ఆర్థికదుస్థితికి కారణాలు చెప్పబడడం. వందేమాతరోద్యమంలో ప్రధాన లక్ష్యంగా పేర్కొనబడడం విదేశవస్తు బహిష్కరణ, స్వదేశవస్తు స్వీకరణ అనేవి ఈపద్యాలకు ప్రాణం. భానుమూర్తిగారు నిష్కళంక దేశభక్తులు. ఉద్యమంలో

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

స్వయంగా పాల్గొని జాతిని ప్రబోధించినవారు. భారతీయుల దుస్థితికి సహేతుకమైన కారణాలను కనుగొన్నవారు. రాజకీయ, సామాజిక, ఆర్థిక తత్త్వాలన్నింటిని అవే గాహనచేసికొని రచనలు సాగించారు.

గత వైభవస్మరణ, వర్తమానదుస్థితిని వివరించడంతోనే ఊరుకొనక కర్తవ్యాన్నికూడా ప్రబోధించారు.

''జాతిమతాది భేదములి సంస్కరణంబు ననేకదేశసంజాతుల మన్నమాటను ప్రజల్మది నెక్కొననిల్పి యాత్మలని భ్రాతృ విశేషభావనకుఁ బన్పడఁ జేయుచు నైకమత్యము న్నీతియుఁగల్గి దేశజననిం దరిజేర్తురే? కూడి యందరున్'' అన్నదే కర్తవ్య బోధ. ''దేశాభిమానంబు నాత్మ సీమ నెపుడు వెలయించుగాత'' అని ప్రార్థన. ఈ ఖండికనే భానుమూర్తిగారు 1907 లో ప్రచురించిన ''భారత ధర్మదర్శనము'' అనే ఖండకావ్యంలో చేర్చారు.

స్వరాజ్యస్థాపనమే భారతజాతికి శరణ్యం అన్నభావం బలపడింది. గత 20 సంవత్సరాలనుండి జాతీయోద్యమం 'కాంగ్రెసు పందిళ్ళలో'నే కాపురం చేస్తూ వచ్చింది. మితవాదమార్గాన్ని కాదని అరవిందులు లాంటివాళ్లు సాయుధవిప్లవం సాగించి ప్రభుత్వాన్ని ఆటలాడించాలనుకున్నారు. కాని పరిస్థితులు అనుకూలంగా లేక విదేశవస్తు బహిష్కారం, జాతీయవిద్యాప్రచారం, స్వదేశీయోద్యమాలే సాధనాలుగా భావించారు నాయకులు.[13] ఈ స్వదేశీయోద్యమ శంఖారావాన్ని విన్న చిలకమర్తి లక్ష్మీనరసింహంగారు 1906 లోనే 'మనోరమ' అనే పత్రికలో ఆ ప్రభావానికి అనుగుణంగా పద్యాలు వ్రాశారు. **'The Salvation of India'** 'భారతఖండ విముక్తి' అనే శీర్షికక్రింద ఉన్న పద్యాలకు కర్త పేరు లేదుగాని మనోరమ సంపాదకులు చిలకమర్తివారే అయినందున వారే వ్రాసివుంటారని ఊహించడంలో తప్పులేదు. మొదలి నాగభూషణ శర్మగారుకూడా ''బహుశా దీనికి సంపాదకులైన చిలకమర్తివారిదే కావచ్చు. ''భరతఖండవిముక్తి'' శీర్షికలో కొన్నిపద్యాలు 1906లో వెలువడ్డాయి''[14] అని అభిప్రాయపడ్డారు. ఈ పద్యాల్లో స్వాతంత్ర్యతత్త్వం సంపూర్ణంగా రూపు దాల్చింది.

> ''స్వాతంత్ర్యము ననుగాదే
> ఖ్యాతిః బలముల జయంబుఁ గనుదేశంబుల్
> స్వాతంత్ర్యమె మేటి దొడవు
> స్వాతంత్ర్యము లేని బ్రతుకు బ్రతుకే తలపన్''[15]

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అయితే స్వాతంత్ర్యాన్ని పొందడానికి ముందు భారతజాతి తనను తానెలా సంస్కరించుకోవాలో సూచించారు. హీనజాతులవారి దీనత్వాన్ని ఉడుపలేనిజాతి స్వాతంత్ర్యాని కర్హం కాదంటారు. ఐక్యత వుంటేనేగాని స్వాతంత్ర్యం సిద్ధించదు. ఐక్యత చేకూరాలంటే సమతాభావం అవసరం. కాబట్టి ముందు స్వార్థనాశం తర్వాత స్వాతంత్ర్యసంపాదనం. ఇదీ వారి సిద్ధాంతం.

"హిందూదేశమునం దెసంగు జనులేయే జాతులం బుట్టినన్
వందేమాతరమంచు నేకతను సేవా ప్రీతి సంధిల్ల నా
ర్తిం దూదింబలెఁ దూలగొట్టుటకునై దేశాభిమానంబునం
జెందన్ గల్గదె మంగళంబు ప్రతిభా శ్రీయుక్తి శోభిల్లగన్"

అన్నది వారిసందేశం. ఈవిధంగా బిపిన్ చంద్రపాల్‌గారు రాకపూర్వమే చిలకమర్తివారు మండలసభల్లోనూ పత్రికా ముఖంగానూ దేశభక్తి సంబంధ రచనలుచేస్తూ వచ్చారు. కాకపోతే చంద్రపాల్ రాక చలి దీర్చింది.

ఉద్యమం నానాటికీ ఉధృతం కాజొచ్చింది. నాయకులపర్యటనలు. ఉపన్యాసాలు ప్రజలమీద మహోన్నతమైన ప్రభావాన్ని నెరపుతూ వచ్చాయి. ప్రభుత్వానికి కంపరమెత్తింది, సభలు, సమావేశాలు జరపరాదనే ఆంక్షలు విధిస్తూ 1907 లో ప్రభుత్వం ఒక అత్యవసరచట్టాన్ని (ఆర్డినెన్సు) ప్రవేశపెట్టింది. లాలా లజపతిరాయ్‌ని 1907 మేనెలలో ప్రభుత్వం బంధించడమేకాక, దేశానికి దూరంగా బర్మాలో వుంచింది. అందుకు నిరసనగా ఆంధ్రదేశంలోని ప్రధాన నగరాలన్నింటిలో విద్యార్థులు సమ్మెలు చేశారు. ఆరోజుల్లోనే విశాఖపట్టణంలో మద్రాసురాష్ట్ర రాజకీయ సమావేశం జరిగింది. న్యాపతి సుబ్బారావుగారు అధ్యక్షించారు. ఆసభలో కె. శ్రీనివాసరావుగారు ప్రభుత్వ దమననీతిని ఖండిస్తూ తీర్మానం ప్రవేశపెట్టారు. చిలకమర్తివారు లాలా లజపతిరాయ్ నాయకత్వాన్ని సేవలను కొనియాడుతూ తీర్మానాన్ని బలపరిచారు. ఈసంఘటన దేశీయుల్లో గొప్ప సంచలనం కలిగించింది. విద్యార్థులే నాయకులై ఊరూరా ఊరేగింపులు సాగించారు. దేశీయుల్లో కల్గిన ఈ సంచలనాన్ని చిలకమర్తి ఆవేశపూరితరీతిలో కవితాబద్ధం చేశారు.

"చెరసాలన్ పృథు చంద్రశాలలె యగున్. చేదోయి గీలించు న
య్యరదండల్ విరిదండ లయ్యెడున్, హేయంబైన చోడంబలే
పరమాన్నంబగు. మోటు కంబళులు దాల్పన్ పట్టు సెల్లాలగున్
స్థిరుడై యే నరుడాత్మ దేశమును భక్తిం గొల్చు నవ్వానికిన్"

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

భరతఖండంబె యొక పెద్ద బందెఖాన
అందులోనున్న ఖయిదీలు హిందుజనులు
ఒక్క గదినుండి మార్చి వేరొక్కగదిని
బెట్టుచే కాక చెరయంపు వేర గలదె.[16]

'భరతఖండంబె ఒక పెద్ద బందిఖాన' అని కుండ బ్రద్దలుకొట్టినట్టు ప్రభుత్వాన్ని విమర్శించారు. దేశీయుల్లోవున్న నైరాశ్యాన్ని నిక్కచ్చిగా నిశితంగా వెలువరించారు. "ఈ పద్యములలో జాతీయ భావస్ఫులింగములు చటపట లాడిపోవుట గమనింప దగినది. జాతీయభావమును వ్యంగ్యముగనో, అన్యోపదేశముగనో చిత్రించక, సూటిగా ఆంగ్లప్రభుత్వమును విమర్శించిన మొట్టమొదటి జాతీయకవి చిలకమర్తివారే"[17]

1907 లో విశాఖపట్టణంలో రాష్ట్రరాజకీయమహాసభ జరిగింతర్వాత 1908 లో గుంటూరుజిల్లా తెనాలిలో మండలసభ జరిగింది. అప్పటికే స్వరాజ్యం, స్వదేశీయోద్యమం, బహిష్కరణోద్యమం, జాతీయవిద్యా, నాలుగూ నాల్గువేదాలుగా దేశీయుల్లో బహుళప్రచారాన్ని పొందాయి. తెనాలిలో జరిగిన సభనుగురించి కృష్ణాపత్రికలో కొండా వెంకటప్పయ్యగారు ఎంత చమత్కారంగా చెప్పారో చూస్తే ప్రభుత్వశాసనాలు వారికి చెలగాటమయిందని తోస్తుంది.

"తెనాలిలో మండలసభ జరుగుతున్న తేదీలలో గూఢచారులు మందలు మందలుగా ప్రత్యక్షమయి ప్రతి దేశభక్తుని వెంటను పెనుభూతములవలె వెంబడించి. వారు సభాస్థానమున నేగాక, భోజనసమయములందును మారువేషముల ధరియించి తమ ధర్మములను నెరవేర్చుకొనిరి. వీరికి జీతబత్తెములనిచ్చి మాకు రక్షకభటుల నుగా బంపిన ప్రభుత్వమువారికి మా వందనము లర్పించుచున్నాము. గూఢచారులన నెవరు ? దేశభక్తుల పూర్వకర్మఫలమే గూఢచారులుగ అవతరించి దేశభక్తులకు తోడు నీడై వెంటనంటియున్నది."[18] నాయకులు, ప్రజలు ఏవిధంగా భయంవిడిచి ఉద్యమాన్ని సాగించడానికాయత్తమౌతున్నారో తెలిసికొనడానికి ఈమాటలు చాలు. దేశభక్తుల ప్రతి కదలికను ప్రభుత్వం అనుమానిస్తుందనీ, ప్రతిచర్యా వేయికన్నుల్తో పరిశీలిస్తుందనీ అర్థమౌతుంది. ఈ తెనాలి సభలో చంద్రమౌళి చిదంబరరావుగారు ప్రబోధాత్మకమైన పద్యాలు పఠించారు. మితవాద రాజకీయాలలో విసిగి—

"మనవి యర్జీలతోడనె తృప్తినొందుచు
నూరక యువ్విళులూరు కొనుచు"

ఉన్న నాయకులను నిరసించారు. స్వాతంత్ర్యసముపార్జనామార్గాన్ని సూచించారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఎందరెందరో చాల బందెలబడ్డి బాధలంది
గుండుచు పేఱు జెందకుండ
ఎందరెందరో ప్రాణ మందపేక్షను
వీడి శూరత్వమనయంబు జూపకున్న
యెందరెందరో ధనమందు కాంక్షను వీడి
ధనము దేశమునకై యునుపకున్న
హానిసత్వంబు, నైచ్యంబు, పరిభవంబు,
పారతంత్ర్యంబు పోవునే ప్రాజ్ఞులార''[19]

అని ఏవిధంగా ప్రవర్తించాలో నిర్దుష్టంగా చెప్పినట్లయినది. నాటికి ప్రచార మొందిన నిర్మాణకార్యక్రమాన్నిగురించికూడా కవికి దృఢమైన అభిప్రాయాలున్నవి. 'బహిష్కార ఖడ్గంబు' పూనవనుట, 'జాతీయకళాశాల' లేర్పరుపమనుట నిర్మాణ కార్యక్రమంలోని భాగాలే. తన్మూలకంగా స్వరాజ్యప్రాప్తి అనేగమ్యాన్ని చేరమని ఉద్బోధ.

1908 కృష్ణాపత్రికలో 'భరతమాతృశతకము' నుండి తీసికొనబడినవి అని కొన్ని పద్యాలు కనుపిస్తున్నాయి. దానిలో కర్త పేరు లేదు. మామిడిపూడి వెంకట రంగయ్యగారి సంపాదకత్వాన వెలువడ్డ **'The Freedom struggle in Andhra'** అన్న గ్రంథంలో "**In 1908 propaganda was also carried on through books and two of them are entitled, Hindu Desa Daridryam by Attili Suryanarayana and the other Matru Satakam (100 verses in praise of Mother India), by Mutnuri Venkata Subbarayudu and Mangipudi Venkata Sarma, came to the notice of the police.**"[20] అని చెప్పిన మాటలను బట్టి చూస్తే వీరిరువురు వ్రాసిన పుస్తకం 'భారతమాతృ శతకమే' ననవచ్చును.

జాతీయోద్యమ కవిత్వ ప్రపంచంలో మంగిపూడివారి స్థానం మహోన్నత మైంది. ఎదగబోయే ఆయన కవితాహృదయానికి చిహ్నాలు ఈ పద్యాల్లోనే గోచరిస్తాయి. భారతదేశ స్తవం, దేశభక్తి నిర్వచనం, పరతంత్ర స్వభావం, దేశీయవస్తు స్వీకరణ మున్నగు విషయాలున్నవి ఈ పద్యాల్లో. 'దేశభక్తుడు, దేవనిభుడు' అన్నంతవరకు పోయారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పరతంత్రత సౌఖ్య హరము
పరతంత్రత ప్రాణ మానభంగకరంబున్
పరతంత్రత బహు హేయము
నరకమువలె భరతమాత న్యాయ సమేతా''[21]

అని పరతంత్రతను నిరసించి ఈ ప్రభుత్వంలో—

పంటలు తక్కువ పన్నులు ఎక్కువ
కంటికి ద్రవ్యము కరవై పోయెను''[22]

అని దురపిల్లినారు.

1909 (శా. శ. 1831 మాఘసంచిక) 'ఆంధ్రభారతి'లో 'మేలుకొలుపు' అనే శీర్షికతో ప్రచురింపబడ్డ గేయాన్ని ఇక్కడ పరిశీలించవచ్చు. ఇది ప్రధానంగా ప్రబోధాత్మకమైంది. మూఢాచార నిరసనంకూడా కనుపిస్తుంది. కర్తపేరు లేదు.

మేలుకొనుమీ భరతపుత్రుడ
మేలుకొనుమీ సుజనపుత్రుడ
మేలుకొనుమీ సచ్చరిత్రుడ
మేలుకొనవయ్యా! వత్సా! మేలుకో
వేడుకను జాతీయతను వేగుచుక్క పొడిచెనదుగో
కూడి వందేమాతరమ్మను కుక్కుటము లరచెణ''

అని జాతీయభావాన్ని నిర్ద్వంద్వంగా, నిర్దుష్టంగా రూపొందించిన జాతీయులు కన్నులు మలుముకొని లేచేవేళ వందేమాతరమనే కుక్కుటాలు జాతిని లేపేవేళ. ఇంకా పలుదేశాలలో సాగిన జాతీయోద్యమాలను స్మృతిపథాన నిలిపిన గేయంగా కూడా చిరస్థాయిగా నిలుస్తుంది.

''కౌతుకమున జపాను లెల్ల
సకాలమున మేల్కాంచి పరగును
గాఢనిద్రను విడిచి చైనులు
కనులు తెరచి జగంబు గనుగొని
పారశీకులు దీర్ఘ నిద్రను
బారద్రోలిరి గౌరవంబున

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

 Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వారి దారిని యా తురుష్కులు
వర్తిల్లెద రిదిగో
అందరును నీకంటె ముందర
నడుగులేయుచు మెలగుచుండగ
పంచవలె నిటు నిద్రవోవగ
పాడి యగునయ్యా''

అని భళ్లున చరిచినట్లయింది.

1909 'ఆంధ్రభారతి'లోనే (1831 శ్రావణం) 'మాలవాండ్ర పాట' అన్న గేయమున్నది. కర్తపేరు లేదు. గాంధీగారు రంగంమీదికి రాకపూర్వమే అస్పృశ్యతకు వ్యతిరేకంగా గొంతెత్తిన గేయమిది.

''అందారు పుట్టిరి హిందమ్మ తల్లీకి
అందారు ఒక్కాపై ఉండాలి సక్కంగ
— — —
వర్ణాల యెక్కూవ పుట్టంగ లేదయ్యా
మమ్మేల క్రిందీకి త్రుమ్మేరు మానోరు
— — —
ఎట్టాగు యెక్కువ బ్యామ్మర్లు మాకంటె
ఎట్టాగు యెక్కువ యేరైన మాకంటె
— — —
తమ్మూలమని మీరు మమ్మూల జూడండి
అమ్మోరు దీవించి అయిశ్వర్య మిచ్చును''

అంగాంగ సమన్వయంలేని శరీరంవంటి సంఘాన్ని మరమ్మత్తు చేయాలనే ఆకాంక్ష ఆనాడే కల్గింది. పంచమసమస్యకు ఒకరూపం యిచ్చి సమస్యాపరిష్కారానికై ప్రయత్నం ప్రారంభమైనట్లు కనుపిస్తుంది. జాతీయోద్యమ ప్రభావంవల్లనే ఈ మూఢాచార నిరసనం ప్రబలింది. క్రిందితరగతులు వాడుకొనే గ్రామ్యభాషలో వ్రాయబడింది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

1909 లో మింటోమార్లే సంస్కరణలవల్ల భారతభూమి కొంత చల్లబడింది. ఉద్యమం సన్నగిల్లింది. అయితే అది రాబోయే తుఫానుకు ముందటి స్థితి. అందుచేత కవిత్వవిషయంలోకూడా దీన్ని ప్రాథమికదశ అనవచ్చు.

ఆంధ్రలో 1895 నుండే జాతీయోద్యమభావ సుమాలు విరియజొచ్చాయి. కవులు వారి పరిమళాలందుకొని తమ కవితామారుతాలతో మారుమూలలకు కొనిపో సాగారు. ఉద్యమంలోనూ ఉద్యమ కవిత్వ విషయంలోనూ ఇది ప్రారంభదశే ననాలి. ప్రయత్నం, ప్రాప్త్యాశ, నియతాప్తి, ఫలాగమాలు ముందున్నవి. మంచు తెరల అంచుల్ని ఒకింత తొలగద్రోసిన స్థితి. తెరల తెమర్చి తాండవమాడే స్థితి రానున్నది. ఆ స్థితిని ప్రక్రియా విభాగపూరితంగా విశ్లేషించి విపులీకరిస్తాను.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

1. ఆధునికాంధ్ర కవిత్వము - సి. నారాయణ రెడ్డి. పుట 171.
2. The Freedom Struggle in Andhra Pradesh (Vol. II) Ed. by M. Venkatarangaiah. page 15.
3. *Ibid* page 18
4. అధునికాంధ్ర కవిత్వము - పుట 378.
5. తెలుగు సాహిత్యము - గాంధీజీ ప్రభావం - పుట 46.
6. ఆధునికాంధ్ర కవిత్వము, పుట 379.
7. 'చింతామణి' (పత్రిక)-ఎడిటర్-న్యాపతి సుబ్బారావు-1896 సెప్టెంబరు- 'గోదావరి మండలసభలో చిలకమర్తివారి పద్యాలు'
8. చింతామణి - 1897 మే.
9. అధునికాంధ్ర కవిత్వము - పుట 166.
10. కృష్ణాపత్రిక 1905 అక్టోబరు-స్వదేశాభిమానము (వ్యాసం) గాడిచర్లహరిసర్వోత్తమ రావుగారు.
11. కృష్ణాపత్రిక 1905 డిసెంబరు-సంపాదకీయం-కొండా వెంకటప్పయ్యగారు.
12. 1906-ఏప్రెల్ కృష్ణాపత్రిక : 'An ode to India' వందేమాతరం అన్నపద్యాలు.
13. Though they considered that there was nothing wrong in resorting to armed rebellion for liberating the country, they felt that under the conditions then prevailing, such a rebellion was not practicable and therefore advocated for the purpose, the boycott of British goods, the adoption of Swadesi and the establishment of a national system of education. (The Freedom struggle in Andhra vol. II.) Ed. M. V. Rangaiah. p. V.
14. తెలుగు సాహిత్యం-గాంధీజీ ప్రభావం-పుట 46.
15. మనోరమ-1906-అక్టోబరు-సం. చిలకమర్తి.
16. స్వీయచరిత్ర : చిలకమర్తి (1957) పుట 259.
17. అధునికాంధ్ర కవిత్వము-సి. నారాయణ రెడ్డి - పుట 379.
18. 1908 జూన్-కృష్ణాపత్రికలో తెనాలి మండల సభనుగురించి కొండా వెంకటప్పయ్య గారు వ్రాసిన సంపాదకీయం.
19. కృష్ణాపత్రిక - 1908 - జూన్.
20. The Freedom struggle in Andhra Pradesh-Vol. II. p. 49.
21. 22. ; 1908 కృష్ణాపత్రిక, డిసెంబరు. 22.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఐదవ ప్రకరణం

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

5. కావ్య సాహిత్యం

స్వాతంత్ర్యోద్యమ ప్రభావంవల్ల వెలువడిన కావ్యసాహిత్యాన్ని రెండుభాగాలుగా విభజించవచ్చు. ఉద్యమతత్త్వాన్ని గుర్తించి ఏతద్భావ సన్నిహితమైన ఇతివృత్తాన్ని స్వీకరించి రచించిన కావ్యాలు కొన్ని, వీటిని పరోక్ష ప్రభావిత రచనలుగా పేర్కొనవచ్చు. ఉద్యమాన్నో లేక ఉద్యమంలోని ఒక అంశాన్నో, ఒక సన్నివేశాన్నో, ఉద్యమాన్ని నడిపిన నాయకుణ్ణో, నాయకుని సిద్ధాంతాన్నో స్వీకరించి వస్త్వాశ్రయబద్ధంగా రూపొందించిన కావ్యాలు మరికొన్ని. వీటిని ప్రత్యక్ష ప్రభావిత రచనలు అనవచ్చు. మొదట ఈ ప్రత్యక్ష ప్రభావిత రచనలగూర్చి తెలుసుకుందాం.

ఈ కావ్యాల్లో ఉద్యమానికి సంబంధించిన అనేకవిషయా లుండవచ్చు. అంటే ఒకేకావ్యంలో నాయకుని స్తుతి, సందేశం, సమరతత్త్వం, స్వదేశవస్తుస్వీకరణ, విదేశవస్తు బహిష్కరణ, అస్పృశ్యనిరసనం, అహింస, నిర్మాణకార్యక్రమం మొదలయిన విభిన్నవిషయాలు ఉండవచ్చు. అందుచేత ప్రత్యేకంగా ఒక్కొక్కవిషయం క్రింద కావ్యాలను వర్గీకరించడం సాధ్యం కాదు. అయితే ఏయేకావ్యంలో ఏ ప్రధాన విషయం వక్తవ్యం అయిందో దాన్ని ఆధారం చేసుకొని స్థూలంగా నాల్గువిధాల విభజించవచ్చు. (1) నాయకస్తుతి కావ్యాలు, (2) నాయకస్మృతి కావ్యాలు, (3) ప్రబోధాత్మక కావ్యాలు. (4) అస్పృశ్య నిరసన సంబంధకావ్యాలు - అని. మూడవ ప్రకరణంలో స్వాతంత్ర్యోద్యమ చరిత్రను కాలక్రమరీత్యా తెలుసుకున్నాం. ఒక కావ్యం యొక్క ప్రాధాన్యాన్ని, ప్రచారాన్ని అనుసరించి ఆ కావ్యాన్నిగురించి ముందుగా చెప్పుకోవడం తప్పుకాదు. అంటే కొన్నికావ్యాలను కాలాన్ననుసరించి కాక వాటి ప్రచారప్రభావాన్ని అనుసరించి ముందుగా చెప్పుకోవడం జరిగిందని మనవి. ఒక శాఖలో ఉత్తమమైనవిగా నిలిచిపోయిన కావ్యాలను రచనాకాలంతో ముడిపెట్టక ముందుగా చర్చించడం సమంజసమనిపించింది.

5-1 నాయక స్తుతి కావ్యాలు

ఆత్మకథ :

గాంధీజీ రాజకీయ రంగప్రవేశం చేసినప్పటినుండి "ఓపినంతవరకు బాపూజీ అడుగుజాడలలో[1] పయనించిన అకలంక జాతీయవాది తుమ్మల సీతారామమూర్తి చౌదరిగారు. వీరు తమ సాహిత్య సామర్థ్యాన్ని మహాత్ముని ఆశయాలకే అంకితం

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చేశారు. ఆయన కావ్యాల్లో ఆత్మకథ - మహాత్మకథ - ధర్మజ్యోతి - ఆత్మార్పణ మొదలయిన కావ్యాలు ఏవదనుభూతి జన్యాలే.

1932 అక్టోబరు రెండో తేదీన 'కోవూరు'లో మహాత్ముని జన్మదినోత్సవంలో పాల్గొన్ననాడే కవిగారిని ఈ 'ఆత్మకథ' రచనకు 'అంతర్వాణి' ప్రేరేపించింది. ఆనాడే 'అత్మకథ'కు శ్రీకారం చుట్టారు. బాపూజీ 1921 వ సంవత్సరం వరకు నడచిన తన బ్రతుకును స్వీయచరిత్రగా వ్రాసుకున్నారు. సత్యశోధన సన్నివేశాలతో నిండిన 'ఆత్మకథ'ను పద్యరూపంలో తీర్చిదిద్దడం సామాన్యమైన పనికాదు. ఆ మహాత్ముని దివ్యసందేశాన్ని అవగాహనచేసికొని వ్రాయాలి. ఇట్టి అతి కష్టమైనపనికి తానెందుకు పూనుకున్నారో కృత్యాదిలో—

'కాసులకు దాసుండగుచు మ్రుక్కడిని బొగడి
కల్లకై తల నల్లుటకంటె నిట్టి
గుణగరిష్ఠుల, దేశభక్తుల చరిత్ర
చెప్పుట జగద్ధితంబైన చేతగాదె'[2]

అని చెప్పుకున్నారు.

నవయుగధర్మాన్ని గుర్తించి ఈ యితివృత్తం స్వీకరించినట్లు తెలుస్తుంది.

అనువాదగ్రంథంలో కవికి స్వేచ్ఛ తక్కువ. ఉన్నదాన్ని యథాతథంగా పద్యాలలో పొదగడమే కవి చేయవలసిన పని. పైగా అది 'సత్యప్రయోగ' చరితం. కవితా కళ అంతా ఆ సత్యాన్ని చుట్టుకొని ఉండవలసిందే. తన కవితాపాటవాన్ని చూపడానికి 'నేలవిడిచి సాము' చేస్తే కావ్యార్థానికే ముప్పు వాటిల్లుతుంది. కనుక కవిగారిపని 'కత్తిమీద సాము' అయింది. సీతారామమూర్తిగారు గాంధీమహాత్ముని 'లో వెలుగు'ను తెలుగు పలుకుబడిలో చూపించి కావ్యాన్ని రసస్థితికి తీసుకొనిపోయారు.

ఈగ్రంథాన్ని - 'సూనృతాహింస లీరూపుం గైకొనివచ్చె' ననీ, 'ఆర్తజన తారోచిష్టుతాకాంక్షమై బాబూజీ మన వేల్పు దీని నిచటన్ బండించె' ననీ 'విశ్వప్రజా పాపచ్ఛేదకమైన పంటయింది'[3] అనీ కవిగారు పేర్కొనడంవల్ల గాంధీజీ ఆశయాల ప్రోద్బలంవల్లనే కావ్యరచనకు పూనుకున్నట్లు వ్యక్తమౌతుంది.

'ఎవని సేవాత్యాగ సవనంబు భారతమాతృ
దాస్యము దూల్చు మంత్రమయ్యె'[4] నో

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అట్టి గాంధిచరిత్రను స్వీకరించి కవి తన ఆశయాన్ని పండించుకున్నాడు. నిద్రాణమైన జాతిని మేల్కొల్పిన మహాత్ముని జీవితాన్ని జాతీయులకందించి, తన్మూలకంగా జాతిని ఉత్తేజితం చేశారు.

"భారతీయులను మహనీయకార్యదీక్షకు బురికొల్పు గ్రంథములలో నీయాత్మ కథకు మించినది ఈదేశమున ఈకాలమున మఱి యెందును లేదు."[5]

నిజమే, పండిత పామరు లిరువురికీ సేవ్యమైంది. శబ్దాధికారంచేత పండితుల్నీ, భావావేశంచేత పామరుల్నీ అలరించింది. రామలింగారెడ్డిగారు చెప్పినట్లు "తుమ్మల సీతారామమూర్తి మహాత్మునియొక్క ఆస్థానకవి - ఈ స్థానము శాశ్వతము."[6]

మహాత్మ కథ

మహాత్ముడు తానుగా చెప్పుకున్నది 'ఆత్మకథ'. అందులో 'మనముందు బాపు సాగించిన సత్యాగ్రహ సమరముల చరిత్రలు, మనకొరకై నలిగి బలివోయిన జాతి జనకుని జీవనగాథలు లేమింజేసి'[7] బాపూ జీవితాన్ని ఆసాంతం జాతికి తెలియడానికి వ్రాసింది 'మహాత్మ కథ'. 'ఆత్మకథ' గాంధీకి సత్యాన్వేషణ. 'మహాత్మకథ' ఆయన సత్యాచరణ, స్వరాజ్య సంపాదనయత్నఫలితాల వ్యాఖ్యానం. ఆత్మకథ, గాంధీగారు 'ఇక్కడనుండి నా జీవితంలో జరిగినవిషయాలలో ప్రజలకు తెలియనివి లేవు' అని ముగించారు. ఆ తెలిసినఘట్టాలను కావ్యరూపంలో అందించారు తుమ్మలవారు. "శ్రమించి మహాత్ముని మనుగడనూఁచముట్టుగా నభివర్ణించి యాంధ్రశారదకు నుడుగర పెట్టవలయునవి కోరిక"[8] తో వ్రాసినది 'మహాత్మకథ'. ఆత్మకథ 'తిలక' రచనలో కట్టమంచివారు భారతదేశము స్వతంత్రతా మహితమయినందున ఆ గొప్ప దశకుఁ దగినట్టి కావ్యము నొకదానిని మహాత్ముని ఆస్థానకవియైన సీతారామమూర్తి గారే వ్రాయవలెనని ఆకాంక్షించారు. ఆ మాటలుకూడా తుమ్మలవారిని ప్రేరేపించి ఉండవచ్చు.

'ఆత్మకథ' అనువాదగ్రంథం. 'మహాత్మకథ' స్వతంత్ర్యకావ్యం. కవిగారు 'కృత్యాది'లో,

"చేసిన పుణ్యమై దనకుఁ జిక్కిన కైత ఫలింప భక్తిమై
వ్రాసినవాఁడ దొల్లి యెరవాడ తపస్వి కృతంబు సూనృత
శ్రీనముపేత మాత్మకథ"[9] అని రెంటికిగల భేదాన్ని ఉగ్గడించారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"ఆత్మపరిశోధనైకదృష్టిమై నడుగడుగునం దొరపిడి వడుచుం బ్రకటించు కొన్న దాత్మకథ - కేవల భక్తివిశ్వాసముల కతన కృతజ్ఞతాసూచకమ్ముగా నభి వర్ణించునదే మహాత్మకథ - అది తత్త్వసమీక్ష - ఇది కథాకావ్యము"[10] అన్నారు. 'మహాత్మకథ' గాంధీమహాత్ముణ్ణి నాయకునిగా స్వీకరించి వ్రాసిన కథాకావ్యమని తేలుతుంది.

ఈ కావ్యరచనకు వీరికంటె తగినవారు ఆంధ్రదేశాన మరొకరు లేరనేది నిర్వివాదాంశం. అమృతహృదయము, ఆదర్శచరితం, గాంధేయ మార్గాభిరతి మొద లయిన గుణాలకు పాదు ఆయన. పైగా ప్రత్యక్ష అనుభవ పరిణద్ధమూర్తి—

"గాంధియుగమునఁ బుట్టితి, గాంధినడుపు
నుద్యమంబుల నలఁగితి నోపినంత
గాంధి నీక్షించితిని, గాంధి కవిత వ్రాయఁ
గంటి నీ జన్మమునకు నీ పంట చాలు"[11]

అని భావించారు. మహాత్మునిపై కవికిగల భక్తి అపారమైంది. రామునిలోని సత్యాన్ని, కృష్ణుని ప్రేమయు, గౌతముని కరుణను పెనగొన్నవాడని అభివర్ణిస్తారు. మలయాళ మహాకవి వల్లత్తోల్‌కూడా 'ఎందె గురునాధన్' అనే (నా గురుదేవుడు గాంధి) కావ్యంలో అదేవిధంగా అంటాడు. మహాత్మునిపైగల భక్తికి నిదర్శనంగా కృత్యాదిలో చౌదరిగారు,

పలికెడిది గాంధి కథయట
పలికించెడివారు తెనుఁగు ప్రజలట దీనిం
బలికిన నూఅట యౌనట
పలికెద నిక నొండు మఱచి బాపు చరిత్రన్"[12]

అని తన వినయశీలాన్ని వ్యక్తంచేశారు.

గాంధిమహాత్ముని జీవితమే జాతికి పారాయణగ్రంథం. ఆ జీవితసారాన్ని, సాగించిన ఉద్యమతత్త్వాన్ని వడగట్టి ఈకావ్యంలో సాకల్యంగా వర్ణించారు. గాంధీ గారి ప్రవేశంతో దేశ రాజకీయవిధానాలే మారిపోయాయి. భారతజాతీయ కాంగ్రెసు మహానాయకుడు బాలగంగాధర తిలక్‌ను వృద్ధాప్యం ఆవరించింది. రాజకీయ కార్య కలాపాల్లో సక్రమాధిపత్యం వహించగల జవసత్త్వాలు నస్సగిల్లినవి. రాజకీయ వాతావరణం అతి క్లిష్టసమస్యలతో జటిలరూపం దాల్చివుంది. ఈ విషమకాలంలో

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గాంధీగారి ప్రవేశం వసంతునిరాక అయింది. ఆ నిర్భయం, సత్యదీక్ష, విశిష్ట వ్యక్తిత్వం, కార్యశూరత్వం వెంటనే అందర్నీ లోగొన్నాయి. జాతీయుల స్వాతంత్ర్యాచ్ఛాదిత స్వాంతాలకు సాంత్వనం చేకూరింది. రానురాను ఆయన జీవితమే జాతి జీవితాలతో పెనవేసుకొని పోయింది. అందుచేత ఆయన కథనూ ఉద్యమం కథనూ విడదీయను వీలుగాదు. 'మహాత్మకథ' ఉద్యమస్వరూపాన్ని మొత్తాన్ని కన్నుల ముందుంచేదేగాని కేవలం గాంధీకథే కాదు. మహాత్ముడే ఉద్యమం - ఉద్యమమే మహాత్ముడుగా సాగింది. 1919 రౌలట్టు చట్టంతో ప్రారంభించి గాంధీనిర్యాణం అనంతరం సంచయనం వరకు జరిగినవిషయాలు వర్ణితాలైనాయి.

''జలియన్‌వాలాబాగు హత్యలు'' వర్ణించేటప్పుడు కవి ఎంత ఉద్విగ్నుడైనాడో చెప్పలేము.

''నిప్పుల్ క్రక్కుచు దూకి డయ్యరు చమూనేతృత్వమేపార నే
తప్పుంగా నని బాలవృద్ధ శిశు కాంతారంగమౌ రచ్చపై
గుప్పించెన్ గృపమాలి మృత్యుసఖముల్ ఘోరాగ్నిగోళచ్ఛటల్
తెప్పల్ తెప్పలుగా శవంబుల సృగబ్ధిలదేలి పర్వెత్తగన్.''— పుట-9.

నెత్తురుమడుగులో తేలాడే శవాలనుజూపి జాతి నిద్రమత్తును వదలించాలని ఆయన కోర్కె. ఏ సన్నివేశం ఏవిధంగావర్ణిస్తే తన జాతి ప్రబోధితమౌతుందో అలా వర్ణించారు. కథ గాంధీగారిదైనా కవి తెలుగువారు కనుక ఆంధ్రదేశాన సాగిన స్వాతంత్ర్యోద్యమాన్ని సంపూర్ణంగా వర్ణించకుండా ఉండలేకపోయారు. పల్నాటిలో సాగిన పన్నుల నిరాకరణోద్యమం, కన్నెగంటి హనుమంతు సాహసం, చీరాల, పేరాల సత్యాగ్రహం. పెదనందిపాడు పన్నుల నిరాకరణం, అల్లూరి సీతారామరాజు కథనం, టంగుటూరి ప్రకాశంగారి వీరోచితచర్య, ఖద్దరు నిధికి మహాత్ముడాంధ్రదేశాన సంచరించడం, తెలుగువారి ఉప్పుసత్యాగ్రహం, తోట నరసయ్య మగటిమి, రాజమహేంద్రవరం జెండా ప్లీడరు, గుంటూరు, తెనాలి కాంగ్రెసు సభలు, బాపూ హరిజన యాత్ర మొదలైన విషయాలు సమగ్రంగా, సమున్నతంగా వర్ణించారు.

సార్థక చరితాన్ని ''చాటెడి కావ్యముల్ దెనుగునన్ బండించి నిండించి'' తన బ్రతుకునే కాక జాతి బ్రతుకునూ ధన్యం చేసినవాడు తుమ్మల సీతారామమూర్తి చౌదరిగారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శ్రీ గాంధీ భారతము

"యుగపురుషుల యుత్తమాదర్శ జీవితపద్ధతులను జనసామాన్యమున కుత్తమ రీతిని ప్రదర్శించవలసిన"[13] ధర్మాన్ని గుర్తించి మరింగంటి శేషాచార్యులుగారిచే రచింపబడినది, 'గాంధీభారతము'. శేషాచార్యులవారికి గాంధి శ్రీకృష్ణుడు, జాతీయోద్యమం భారతయుద్ధం. మహాభారతమువలెనే పద్దెనిమిదిపర్వాల్లో బృహత్కావ్యాన్ని వ్రాయ తలపెట్టారు. మొట్టమొదటగా 'నిర్యాణపర్వము' ప్రచురించారు. ఇందులో గాంధీజీ అంతిమ జీవితదశ వర్ణింపబడింది. "కావ్యము నాయకమణి చరిత్ర విలసితము. ఇక రచయిత యన్ననో సంఘసేవా పరతంత్రమతి."[14]

కవిగారికి గాంధిగారిమీద పల్లమాలిన భక్తి. అందువల్ల గాంధీజీచరిత్ర ద్వాపరాంతాన జరిగిన భారతచరిత్రవంటిదనీ, అది యెటువంటి ధర్మాధర్మ సంఘర్షణమో ఇదీ అటువంటిదేననీ, ఆ యుద్ధంలో ధర్మపక్షాన కృష్ణుడు నియంత అయితే ఈ యుద్ధంలో గాంధీజీ నియంత అనీ భావించారు. గీతలో చెప్పిన స్థితప్రజ్ఞత్వాన్ని ఉదహరించి గాంధీగారి కన్వయించారు.

"కవి మొదటినుండియు మహాత్మునియెడ అవ్యాజభక్తిని నెరపిన నిష్కళంకపు కాంగ్రెసువాది"[15] కావడంవల్ల ఉద్యమంయెడ ఆయనకున్న ఆదేశం కావ్యంలో కనుపిస్తుంది. గాంధీనిర్యాణంతర్వాత శాంతాశ్రమాన్ని వర్ణిస్తూ అక్కడ వర్ణభేదం లేదంటారు. గాంధీగారి వర్ణవ్యవస్థా నిరసనకార్యక్రమం కవిగారిని ఆకట్టుకుంది. ఒకేపద్యంలో గాంధీమహత్త్వాన్ని, స్వాతంత్ర్యోద్యమ తత్త్వాన్ని స్ఫురింపజేస్తారు.

> అతడదే మొన్న మొన్న హైందవవ్యథ బాప
> నూరూర నవకాశి నోర్మి తిరిగి
> అతడదే యీ భారతావని జీల్పంగ
> కని వద్దు వద్దని యనియె మొన్న
>
> — — —
>
> ఈ వీరుదేగదా యెనలేని కష్టాల
> స్వాతంత్ర లబ్ధికై చక్కనోర్చె
> ఈ శూరుదేకదా యీ రాజ్యతంత్రాన
> సత్యంబహింసయు జక్కనాటె" —పుట-29.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

'గాంధీ భారతము'లో 'బాల్యపర్వము'ను శేషాచార్యులుగారు 1951 లో ప్రచురించారు. తుమ్మల సీతారామమూర్తిగారివలెనే వీరును

''పలికెడిది గాంధి చరితము
పలికించెడి శక్తి సత్యభావోదయమే
పలికి దృతీయ యుద్ధము
కలుగఁ రాదనెడి నమ్మకమ్ము జనించెఁ''[16]

అని చెప్పి గాంధీజీ సత్యాహింసలకు ప్రపంచరాజకీయాలపై గల ప్రబలప్రభావాన్ని నిరూపించారు. ''గాంధీజీ జీవితవిన్యాసమును మార్చిన హైందవ స్వాతంత్ర్య ప్రథమసంగ్రామమును (1857) దానియందలి ముఖ్యాంశములను''[17] కూడా వర్ణించారు.

నన్నయకు భారతముపట్ల ఎట్టి అభిప్రాయముందో వీరికీ 'గాంధీభారతము' పట్ల అట్టి అభిప్రాయమే వుంది.

''కాంగ్రెసు వీరులు కాంగ్రెసు చరితన
ఖద్దరు వారు మా సుద్దియనగ
సంఘసంస్కర్తలు సంస్కార కథయన
సత్యాగ్రహంబు వారి సాధననగ
విప్లవ ప్రియులెల్ల విప్లవాదర్శి నా
నార్థికుల్ తమ నూత్న యామమన
హరిజనోద్యమ వాదులురుతర నిధియన
హిందు ముస్లిము లైక్య సింధువనగ''[18]

అని చెప్పడంవల్ల గాంధీ జీవితచరిత్ర ఎందర్ని ఎన్నివిధాలుగా ప్రభావితం చేస్తుందో అర్థమౌతుంది.

ఈ రెండుపద్యాలు పరిశీలిస్తే కవిపై ఉద్యమముద్ర ఎటువంటిదో తెలుస్తుంది. గాంధి ధర్మసంస్థాపనార్థమై సంభవించిన అవతారమూర్తిగానే భావించారు. ''ఇట్టి మహనీయుని చరిత్ర వ్రాయుట పుణ్యమును పురుషార్థమును అనెడి భక్తిభావముతో నా మిత్రుడీ రచన కుపక్రమించియుండును. అంతేగాని కవి యశఃకాంక్షచే గాదనుట స్పష్టము''[19] అన్నారు, పింగళివారు. ఇటువంటికావ్యాలలో కవిత్వం కన్న నాయకునిపై భక్తి, ఉద్యమంయెడ అనురక్తి ఎక్కువగా గోచరిస్తాయి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

లాలా లజపతిరాయి (1907):

1907 లో ప్రచురింపబడ్డ 'లాలా లజపతిరాయి' అనే లఘుకావ్యం చెరకువాడు వెంకట్రామయ్య, గాదె జగన్నాథస్వామి గార్ల రచన. చిలకమర్తి లక్ష్మీనరసింహం వంటివారి ఖండికలు తప్పితే ఆనాటికి కావ్యాలు వెలువడలేదు. ఇదే ప్రథమకావ్య మౌతుంది. ఆకారంలో చిన్నదైనా ఆనాటికి ప్రచారంలో పెద్దదే అయివుంటుంది.

స్వదేశీయోద్యమంలో ప్రముఖపాత్రను వహించిన నాయకుడు లజపతిరాయ్. స్వదేశీఉద్యమం ప్రజాజీవితంలోని సమస్తరంగాలపై ప్రసరింపాలని భావించినవాడు. స్వదేశీఉద్యమంవల్ల మనలో ఆత్మగౌరవం, (Self-Respect) ఆత్మవిశ్వాసం, (Self-confidence) స్వయంపోషకత్వం, (Self-supporting) స్వార్థత్యాగం, (Self-sacrifice) పెంపొందుతాయని ఆయన ప్రబోధం.

వంగదేశ విభజనతర్వాత ప్రభుత్వం దేశభక్తుల్ని నానాహింసలు పెట్టసాగింది. చెరసాలలు నిండిపోయినవి. లజపతిరాయ్ ప్రభుత్వవిధానాలను నిరసిస్తూ ఉద్యమం సాగించారు. ప్రభుత్వంమీద కుట్ర పన్నుతున్నాడన్న నెపంతో ఆయనను 1907 మే 16 వ తేదీ నిర్బంధించి బ్మరాలోని మాండలే జైల్లో ఉంచారు. ఈచర్యకు ప్రజానీకం క్షోభించింది. దేశంలో అశాంతి చెలరేగింది. భారతదేశంలోనే కాక పారిస్, బ్రిటన్, అమెరికా, మారిషస్, దక్షిణాఫ్రికాలో ఉన్న భారతీయులంతా ఈ చర్యను ఖండించారు.

ఉప్పొంగిన ఆ పోటు రాజమండ్రివరకు వచ్చింది. ఆసమయంలోనే చిలకమర్తివారు "చెరసాలల్ పృథు చంద్రశాలలె యగున్" అన్న పద్యాలు వ్రాసింది. గుక్క తిరగనీయని ఆందోళనఫలితంగా 1907 నవంబరులో నాయకులను విడుదల చేశారు. "పై దేశభక్తులను విడిచిపెట్టినారని విన్న మా రాజమహేంద్రవర పురవాసులెల్లరు మహానందమగ్నులై వేలకొలది వారిదివ్యపటముల నూరేగించుచు మహోత్సవముల గావించిరి" అన్నారు శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రిగారు ఈ కావ్యానికి ఉపోద్ఘాతం వ్రాస్తూ.

ఈ ఉత్సవం తర్వాత రెండురోజులకు న్యాపతి సుబ్బారావుగారి అధ్యక్షతన బహిరంగసభ జరిగింది. ఆసభలో చదివిన పద్యాలు - మరికొన్ని తర్వాతచేర్చి ఈ కావ్యాన్ని వెలయించడం జరిగింది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"దేశబంధువనుచు దేశ దేశంబునఁ
పేరుగాంచినట్టి భారతీయు
పూజ్యచరిత విన్నఁ బుణ్యంబుగావున
లజపతీంద్రు వినుడు ప్రజలోకింత" —పుట. 2.

అని కావ్యపఠన ప్రయోజనాన్ని ప్రారంభంలోనే సూచించారు. జైలుకు వెళ్ళడం ఆనాడు అవమానం కాదు. పైగా గౌరవమే. ఈవిషయాన్ని రచయితలు క్రింది పద్యంలో—

"చెరసాలనుండి వచ్చినాడనుచు ఛీ ఛీ యంచు నెవ్వారునుం
దురహంకారులనైనఁ బల్కుటకునై నోరెత్తగాఁ బోవ రె
ల్లరు మేధానిధి కవ్వియెన్నఁ జెరసాలల్ గావు స్వర్గాలలే
పరికింపఁగ బహుమాన మట్టిదియె విశ్వవ్యాప్తక వ్యాప్తికిఁ" -పుట. 8.

అంటారు. చిలకమర్తి ప్రభావం కొట్టవచ్చినట్లు కన్పిస్తుంది.

లజపతిరాయ్‌గారే నాడు ఆనాటి నాయకులతత్త్వాన్ని అందంగా, హృదయానందంగా—

"రాహు కేతువుల్ బట్టుచురంచు
సత్పథముఁ బాసి చరించునె చంద్రుడెన్నడుఁగ" —పుట. 12.

అని వర్ణించి కేవలం ప్రచారకవిత్వమే కాదు అని నిరూపించారు. మరొకచోట వారిని విడిచిపెట్టిన సందర్భాన్ని పురస్కరించుకొని,

"అజిత సింగ్వరుణ సహితుడై లజపతి
రాయ లోకబాంధవుడు కారా తమస్సు
నుండి వెడలె ప్రాగ్దిశ వెలుగుచున్నవాడు
భారత ప్రజాపద్మముల్ ప్రబలునట్లు" —పుట. 23.

అని అలంకారబంధురంగా వర్ణించారు. ప్రజలహృదయాలు పద్మాలనడంలోని భావగాంభీర్యం మహోదాత్తమైంది.

గోపాలకృష్ణ గోఖలే చరిత్రము (1917):

మంత్రిప్రగడ భుజంగరావుగారు వ్రాసిన ఏకాశ్వాస నిర్వచన ప్రబంధం "గోఖలే చరిత్రము". ప్రజానాయకుల చరిత్రలు వ్రాయడంలో మంత్రిప్రగడవారు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సుప్రసిద్ధులు. సంస్థానాధీశ్వరులై యుండికూడా 1917 లోనే జాతీయ నాయకుల చరిత్రలు వ్రాయాలంటే చాలా సాహసం కావాలి.

వీరనాయక ప్రశంస భారతీయులకు కొత్త కాదని చెపుతూ కవిగారు 'Introduction' లో 'Hero worship is not a thing unknown among us and Sree Gokhale is one of the present day heroes whose life work should be talked of by all his countrymen as that of Rama and Krishna of old.' అంటారు. ఈ మాటలవల్ల గోఖలే ప్రశస్తి ద్యోతక మౌతుంది, నాయకుల జీవితాలు సమాజహృదయంపై ఎంత ప్రభావం నెరపుతవో స్ఫురిస్తుంది. నాయకుల చరిత్రలు తెలిసికొని అనుసరించడం ప్రజల విధి. తెలియ జేయడం కవుల కర్తవ్యం.

గోఖలే జీవితంలోని మరువరాని ఘట్టాలన్నింటినీ గుదిగ్రుచ్చి వ్రాసిన కావ్య మిది. గుణవిశేషాలచేత భారతీయుల్ని విశేషంగా ఆకర్షించిన నాయకుడు గోఖలే.

> "భారతమాత సత్కృపకుఁ బాత్రుడనం దగు బుత్రుడౌట పెం
> పారం దదీయ సంతతినుదార సహోదరభావ మొప్పగా
> నారసి తత్ప్రియోజనము లన్నిటి నెన్నిక మీరఁగూర్చి యీ
> చారుతరస్వభావుఁ డతి సమ్మతుడయ్యెను హైందవాళికిన్" -పుట. 3.

తీవ్రమైన జబ్బుతో బాధపడే సమయంలోకూడా ప్రజలకోరికపై హిందూదేశ సభాపతి పదవిని చేపట్టిన ప్రజారంజకుడు గోఖలే. గోఖలే మితవాది అని తెలిసిన విషయమే. భారతీయుల హక్కులకొరకు పోరాటమేగాని సర్వస్వతంత్రతను ఆయన ఆలోచించలే దానాటికి. అందువల్ల ఈకావ్యంలో ఎక్కడా అతివాదచ్ఛాయలు గోచ రించవు. ఆంగ్లేయుల్ని నిరసించడంకూడా కన్పించదు.

దాదాబాయి నౌరోజీ చరిత్రము (1918) :

మంత్రిప్రగడ భుజంగరావుగారిదే 'దాదాబాయి నౌరోజీ చరిత్ర'మనే ఈ లఘు కావ్యం కూడా. "దేశసేవనోత్కలితు డుదార భారత పితామహకీర్తి విరాజమూర్తి యైన" నౌరోజీ జీవితం రాజావారిని కావ్యరచనకు ప్రేరేపించింది.

పార్శీదేశస్థుడయి భారతావనికి జీవితాన్ని అంకితం చేసిన మహోదయుడు నౌరోజీ. భారతీయుల దుస్థితిని తెలియజెప్పడానికి బ్రిటిషు పార్లమెంటుకు పోటీచేసి-

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

విజయం సాధించిన సాధకుడు. ఆయనను 'The grand old man of India' అని పిలిచేవారు.

ఒకవైపు 'గ్లాడ్‌స్టన్' ఐరిష్ విముక్తికొరకు, రెండోవైపునుంచి నౌరోజ్ భారతవిముక్తికొరకు బ్రిటిషు పార్లమెంటులో పాటుబడేవారు.

"Naoroji began his campaign for India, educating the British on their responsibilities in India and demonstrating to them by relentless statistics and remorseless logic, how India was being bled under the prevailing system of administration." [20]

'స్వపరిపాలనము మనము నార్జింపవలయు
నియ్యదె నా స్వరాజ్య మహామంత్ర సంప్రదాయంబు" —ప. 62.

అని చాటిచెప్పిన ధీరుడు నౌరోజీ. అప్పటి పాలకుడైన కర్జన్ ఒకసారి—

"హిందువులు సత్యదూరులు
గ్రందుగఁ బాశ్చాత్య జనులకన్న"

అన నోరు చేసికొంంటే దానికి నౌరోజీ బ్రిటిషు పార్లమెంటులో తీవ్రమైన ఆక్షేపాన్ని తెలిపి,

"ఇలగల మనుజుల నే జా
తులవారలనైనఁ జూడఁ దులువలు సుజనుల్
గలుగుదు రెల్లరుఁ గడు యో
గ్యులయిన న్యాయాధిపతులకుం బని గలదే?" —ప. 66.

అని ప్రశ్నించారట. కర్జన్‌వంటి తులువలు ఎక్కడైనా వుంటారని. 'లా' ఆంగ్లదేశంలోనే అధికం కనుక సత్యదూరులు వారిలోనే అధికమనీ అధిక్షేపం వుంది ఈ మాటల్లో.

కవిగారు నౌరోజీవలెనే మితవాదులు. నౌరోజీ నమ్మినట్లుగనే—

"ఇప్పుడె పాలనావిధులనెల్ల నొసంగుడటంచు నే
జెప్పగలేదు పూన్కి విలపిల్ల గ్రమక్రమతన్ స్వరాజ్యముం
జొప్పడ నిర్వరింపదగునని" (పద్యం. 73) భావించినారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మహాత్మాగాంధి స్వాగతము (1921):

1921 మార్చి 31 వ తేదీన బెజవాడలో అఖిల భారత కాంగ్రెసు సమావేశం జరిగింది. జాతీయ నాయకులందరూ హాజరైనారు. పల్లెపల్లెలనుండి మేళతాళాలతో, భజనకీర్తనలతో ప్రజావాహిని తరలించి. తమ నాయకుడైన గాంధీని దర్శించుకోవాలని వారు పడిన ఆరాటం చెప్ప నలవిగానిదట. ఆ కోలాహలానికి చిహ్నంగా నిలచేది ఈ 'మహాత్మాగాంధి స్వాగతము' అనే కావ్యం. మల్లాది అచ్యుతరామశాస్త్రిగారనే దేశభక్తుడు దీని రచయిత.

అనాడే మహాత్ముని ప్రభావం అచ్చుపడనిచోటు లేదంటారు. పల్లెటూరి పిల్లవాడుసైతం గాంధిపేరు వినకాచే చంకలు కొట్టేవాడట. మూలనున్న ముసలమ్మ కూడా ఆయనచరిత్ర చదివించుకొని ఆనందించేదట.

స్తుతి చేస్తూ కర్తవ్యాన్ని మరచిపోలేదు కవి. గాంధితత్వాన్ని తెలుసుకొని మనసా ఆచరించాలని ప్రబోధించేశారు.

"గాంధి టోపినిబెట్టి ఘనత చెందగరాదు
గాంధి ధైర్యము మీకు గలుగవలయు
ముతక చొక్కాదొడ్గి మురియ లాభములేదు
గాంధి శాంతిని మీరు గాంచవలయు
సభ నుపన్యాసంబు సల్పి మోదముగాదు
గాంధి క్షమాబుద్ధి గాంచవలయు
గాంధి ఫోటో యింట గట్టుకొంటయె గాదు
గాంధి యోజకు మీరు గడగవలయు
గాంధి సంకల్పమంతయు గ్రహణ చేసి
గాంధి నిజమైనభక్తితో గలియజేరి
గాంధి వృత్తిని దేశజుల్గనిరయేని
మాతృదేశపు కష్టముల్మాని పోవె" —పుట. 6.

అని పగటివేషాలు, ఉపన్యాసాలు నిరుపయోగాలని, ఆచరణ ఆవశ్యకమని శాసించారు. మాతృదేశముక్తికి కవి చేసిన ప్రబోధం కన్నుల కద్దుకోతగింది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

దేశభక్తుడు (1921):

జంధ్యాల అయ్యవారుశాస్త్రి రచించిన ఈ లఘుకావ్యంలో కొండా వెంకటప్పయ్యగారి నాయకత్వ ప్రశంస ప్రధానవిషయం. దేశనాయకులంటే శాస్త్రిగారికపారమైన భక్తి. లోకాన్ని ఉద్ధరించడానికి నారాయణాంశన జన్మించారని వాకొన్నారు.

> "ఇందు కనవరతము ప్రపంచము నందాబాలగోపా
> లమును వారల సన్నుతించుటయే తార్కాణ"[21] మన్నారు.

భారతమాత స్తవంతో కావ్యప్రారంభం జరిగింది. తర్వాత గాంధీ స్తవం. తదాదిగా దేశభక్త వెంకటప్పయ్యగారి ఆదర్శాలు - ఆశయాలు - ఆచరణలు వర్ణించారు. ఆంధ్రుల్లో అగ్రగామిగా నిలిచి జాతీయోద్యమాన్ని నడిపిన నాయకులు వెంకటప్పయ్యగారు, మహోదారమైన జీవితాన్ని జాతికే వెచ్చించిన త్యాగి. న్యాయవాద వృత్తిని త్యజించి "నిర్దోషుండుగానుండి బీదల కష్టంబులగూర్చి కాంగ్రెసులలో ధర్మోపదేశంబుగా వెలయం జెప్పెడు" వారు వెంకటప్పయ్యగారు. —పుట. 5.

కర్తవ్యప్రబోధంగా—

> "అనయము మీకు రాట్నముల నక్షయ మౌననియెంచి మంచి నూ
> లును వడకందొడంగు ఒక లోపము లే దణుమాత్రమేని దు
> ర్జనులల మిమ్ము నవ్విసను శాంతము బూనుడు భారతీ రమా
> జననిని జూడరండు మన చక్కని బట్టలగట్టి నెమ్మెలో" -పుట. 8.

అని రాట్నసందేశాన్ని - స్వదేశీతత్త్వాన్ని చక్కగా తెలియజేశారు. గాంధీగారి అసహాయోద్యమ శంఖపూరం విని అందరూ అందులో చేరాలన్నారు. 'దేశభక్తుని' గురించి వ్రాయ తలపెట్టినా, ఆనాటి ఉద్యమతత్త్వమంతా చోటు చేసుకొన్న కావ్యమిది.

లోకమాన్య తిలక్ (1941):

చెళ్ళపిళ్ళ వేంకటేశ్వరకవిగారు తిలక్ జీవితచరిత్రను కావ్యంగా సంతరించారు.

> "తన గారాబుపుబిడ్డ జీవిత చరిత్రం గానముంజేసి స
> జ్జను లానందముఁ జెందుటంగని మదిఁ సంతోషముం బొందుచూ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

జనయిత్రీ భారతాంబిక పదాబ్జ శ్రీల కర్పించి నా
జననం బెంతయు ధన్యమయ్యె నను నుత్సాహాబ్ధిలో గృంకితి'' పుట-1.

అన్న ఉదాత్తమైన ఆశయంతో వ్రాయబడిందీ కావ్యం.

తిలక్ జీవితానికి సమగ్రవ్యాఖ్యానంగా నిలిచే కావ్యం. ప్రతిఘట్టాన్ని విపులంగా వర్ణించారు. 'వంగరాష్ట్ర విభజనము' అను అధ్యాయంలో—

''పరులం గొల్చుచు నిత్యముఁ
బరమాన్నముఁ దినుట కంటె స్వాతంత్ర్య ధనా
ధరుఁడై వారమ్మున కొక
పరి గంజియుఁ గూడు దింట భావ్యముగాదే'' —పుట-67.

అని స్వేచ్ఛాతత్త్వాన్ని ఆవిష్కరించారు. మాన్యులచరిత్రలు దేశీయుల్లో ఉత్సాహాన్ని కలిగిస్తాయన్న విశ్వాసమే కవిని ఈ రచనకు పురికొల్పింది. అందులోనూ 'ఘనుడును, విద్యానిలయుండును, నిజమగు దేశభక్తుడును, సంఘోద్ధరణమతి తేజశ్శాలియునగు'—పుట. 19. తిలక్ జీవితం ఆదర్శప్రాయ మనడం సమంజసం.

గాంధీదేవుడు (1946):

మునగపాటి విశ్వనాథశాస్త్రిగారు వ్రాసిన గాంధీదేవుడనే కావ్యం కవిత్వపరంగా కూడా చాల ప్రశస్తమైంది. ''మహాపురుషుల చరిత్రల నిట్లు పద్యరూపమున సరళమైనభాషలో రచించుట''[2] లో శాస్త్రిగారు ప్రముఖులని అభినవ తిక్కన అభిప్రాయం.

మహాత్ముని జీవనమార్గాన్నిచూచి ఉత్సాహంపొంది 'చంద్రునికో నూలుపోగన్నట్లు' రచనకు పూనుకొన్నారట శాస్త్రిగారు. రచన కమ్మిచ్చులో తీగలాగ సాగుతుంది.

''కమనీయంబగు తెల్గుబాసను మహాకావ్యంబులన్గూర్చి నా
రమలస్వాంతులు సత్కవీశ్వరులొగిన్ నా నాల్గు పద్యాలు స
క్రమమో ? యక్రమమో ? తలంపకుము........'' పుట. 15.

సంభాషణా రీతిలో పద్యం వ్రాయడం సామాన్యమైన పనిగాదు. వీరు దాన్ని సాధించారు. కావ్యమంతా అల్లే సాగించారు. ఉదాహరణకు—

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"అవునయ్యా కరమందు కత్తుల కటార్లా లేవు లోకంబులో
నవునన్నారు జనుల్ మహాత్ముడని నిన్నా బాలగోపాలముల్
అవునా! ఒక్క స్వరాజ్యదీక్షగొని దేహమ్మోడ్చి నూలోపోగుతో
నవలీలన్ జగమెల్ల గట్టితివటయ్యా గాంధి దేవప్రభూ" —పుట. 1.

'నూలోపోగుతో నవలీలల జగమెల్ల గట్టితివి' అన్న మధురప్రయోగంలో మహత్తరసందేశమూ ఉన్నది. మహాత్ముని నిరాడంబరజీవనమూ, స్వదేశవస్తు స్వీకరణ మూలంగా స్వరాజ్య సంపాదనాశక్తి పొందడం సూచ్యమౌతుంది.

స్వదేశీ సిద్ధాంతవిశ్వాసం స్పష్టంగా కనుపిస్తుంది. 'కదురుం గవ్వము నాట్యమాడ' కరువు కాటకాలు దరిజేరవన్నారు. టాంకులు, బాంబులు, టార్పిడోలు "నీ మహాస్త్రములు యహింసాస్త్రముతో సాటికా" (పుట. 5.) వని చాటి చెప్పారు.

గాంధీగారు 'రౌండు టేబల్ కాన్ఫరెన్సు'కు వెళ్ళివచ్చిన సందర్భాన్ని పురస్కరించుకొని—

"తలపై నాట్యముసేయు పిల్క నొకచేతన్ గీతయున్ దండమున్
మొల గావంచను జుట్టు జుట్టుకొని"—పుట. 6. అని

మహాత్ముణ్ణి కన్నుల్లో నిలిపాడు. బసవరాజు అప్పారావుగారి "నాల్గుపరకల చిలక నాట్యమాడే పిలక" అన్న గేయప్రభావం పడి వుండవచ్చు.

శ్రీ గాంధీ చరితామృతము :

జాతీయోద్యమతత్త్వాన్ని, సంఘచైతన్యాన్ని చక్కగా అవగాహన చేసికొన్నవారిలో మంగిపూడి వేంకటశర్మగారొకరు. వారు వ్రాసిన ద్విపదకావ్యమే "శ్రీ గాంధీ చరితామృతము" (1930). దేశభక్తి నరనరాల్లో జీర్ణింపచేసుకున్నవారు మంగిపూడివారు. ఈయన రచనలమీదా. జీవితంమీదా గాంధిప్రభావం మిక్కుటంగా ప్రసరించింది.

స్వీయజీవితాన్ని, సంఘజీవితాన్ని నియమబద్ధం చేయడానికి ఒక అర్ధశతాబ్ది అహరహం కృషిచేసిన ధర్మసాధకుడు గాంధీ. సత్యాన్వేషణ ఆయన మానవులకిచ్చిన మహావరం. 'అహింస' సత్యాగ్రహికి ఏకైక సాధనమన్నాడు. నిర్భీతితో కూడిన ధర్మనిర్వహణమే గాంధితత్త్వంలోని ప్రాణం. ఇందువల్లనే "గాంధీని మించిన యదార్థ సంస్కర్తగాని విప్లవయోధుడుగాని మరొకడు లేడు"[28] అన్నారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తీవ్రమైన ప్రతిఘటన (సహాయనిరాకరణం) లన్నింటిలోనూ అపారమైన ప్రేమ కూడా కలిసేవుంటుందని అధికారంతో చెప్పుకోగల సమర్థుడాయన. ఇందులో ఒక నూత్నదృష్టి. నూత్నజీవనపథం ఇమిడివున్నాయి. ఈ దృష్టి కేవలం రాజకీయ హక్కుల సంపాదనంతో తృప్తిపడేది కాదు. సర్వాంగసౌష్ఠవమైన జాతీయోన్నతికి గాను, జాతి, కుల మత వైరాలు సమసిపోవాలి. జాతి గౌరవాన్ని నశింపజేసిన మద్యపానం, అస్పృశ్యత, ధనికుల భోగపరాయణత, దీనుల ఆర్తనాదాలు, పర దాస్యంవల్ల ఏర్పడిన భయం, నైరాశ్యం అన్నీ నశించాలి. ఇటువంటి ఆదర్శాలతో జీవితాన్ని సాగించి విజయసారధి అయిన గాంధిగారి ఆత్మకథ ఆధారంగా నిర్మించ బడిందే మంగిపూడివారి 'గాంధి చరితామృతము'. ఆత్మోపలబ్ధి నన్వేషించడానికే మహాత్ముని కథామననం చేసినట్లు చెప్పుతున్నారు.

మానవత్వం, మహత్వం ఎక్కడున్నా దర్శించి నిరహసించగల ద్రష్ట మంగిపూడి.

''ఏ దేశమైన నన్యాధీనమైన
సాహసం బెడలి యుత్సాహంబు సడలి
దీనత్వమున జిక్కి తేజంబు దక్కి
కృశియించి నశియించు నిది నిశ్చయంబు.
స్వపరిపాలనమున్న జాతి యేదైన
జవసత్వములతోడ శౌర్యంబుతోడ
వివిధ విద్యా కళావిస్ఫూర్తితోడ
బహు భోగభాగ్య సంపన్నతతోడ
నుత్సాహవంతమై యుప్పొంగుచుండు''

కనుక యే జాతికైనను స్వరాజ్యము మానవ సామాన్యమయిన మనోరథము.... (పుట. 69.)

అని చాటి చెప్పారు. సామాన్యులకుసైతం సన్నిహితమైన మధురఫణితిలో నడు స్తుంది కవిత్వం. మహాత్ముని మహత్తుకు దివిటీలు పట్టడమేకాక అహింసా ప్రబోధం. సంఘసంస్కరణాభిరతి, స్వదేశితత్త్వ నిరూపణ మొదలైనవిషయాలు ఈ కావ్యంలో చోటు చేసికొన్నాయి. ''మహాత్ముని పుణ్యకథవ్రాసి వినిపించడానికి పూర్ణమైన అర్హత, అధికారం శ్రీ శర్మగారివంటి కవులకుగాక మరెవరి కుంటుంది?''[4] అన్న తల్లావ్రగడ ప్రకాశరాయుడుగారి మాటల్లో ఎంతైనా సత్యం వుంది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

 Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పరంజ్యోతి (1945):

దోమా వెంకటస్వామి గుప్తగారు వ్రాసిన 'పరంజ్యోతి' అనే చిన్నకావ్యం గాంధిగారి మీద కవికున్న భక్తిని వెల్లడిస్తుంది. పరంజ్యోతి రూపుడయిన శ్రీ మహాత్మాగాంధి గారియెడ భారతదేశమేకాక సమస్తవిశ్వమును ఋణపడియున్నదని''[25] కవి విశ్వాసం. గాంధిమహాత్ముని జీవితాన్ని చాల సంక్షిప్తంగా తెలియజెప్పినారు. దక్షిణాఫ్రికాలో భారతీయుల కడగండ్లనుమాత్రం కొంచెం విపులంగా వర్ణించారు. మహాత్ముని ప్రకృతిని పిండీకృతంచేసి ఒక్కపద్యంలో చెప్పగలిగారు.

''చాకులా? లేవు - తుపాకులా? లేవు - ఫి
    రంగులా లేవుగా? సంగరింప
కోపమా? లేదు - సురూపమా? లేరెట్టి
    పాపమా లేదరి ప్రతతి నెదుర
వైరమా లే - దుక్తి ఘోరమా? లే - దహం
    కారమా? సున్న కంగారునిడఁగ
జ్ఞానమా? వారాశి! మానమా? కాణాచి
    గోణమా? పైదాల్పుకోట్ల వాడగ
కడు నిరాడంబరాకార ఘనత నొంది
శాంతి, సత్య, దయా విలసత్కృతమయిన
రక్తబిందు నష్ట విదూర లబ్ధిగా స్వ
రాజ్యలాభంబు''—పుట. 22.

చేకూర్ప యత్నించిన గాంధిమార్గం శరణ్యమని కవి ఉద్బోధ.

గాంధీమహాత్ముని దశావతార లీలలు (1948):

మధురకవి నాళము కృష్ణారావుగారు వ్రాసిన లఘుకృతి ఈ 'గాంధిమహాత్ముని దశావతార లీలలు' అనేది. ఈపుస్తకం 1948 లో ప్రచురితమైనా అది రచించింది మాత్రం అంతకుపూర్వమే. ''ఈగ్రంథము నేను పెక్కుసంవత్సరములక్రితమే (మహాత్ముడు ఎరవాడ జైలులో బంధింపబడిన యనంతరము) నిరచించియుండియు కారణాంతరములచే ప్రచురింపజాలనైతిని''[26] అని కృష్ణారావుగారే చెప్పుకున్నారు. కనుక 1942-1944 మధ్యలో వ్రాసినది కావొచ్చు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మహాత్మాగాంధిని అవతారమూర్తిగానే భావించారు. కలియుగంలో గాంధి రూపాన కల్కిమూర్తి అయి ఉద్భవించడం జరిగిందనీ పైగా ఈ అవతారంలో, గడిచిన అవతారలీలలన్నీ మూర్తీభవించాయని విశ్వసించారు. గాంధిగారు నడిపిన సత్యాగ్రహోద్యమాన్ని—

"ఇంతై యింతకు నింతయై, మరియు దానింతై, నభో వీధిపై
నంతై, తోయద మండలాగ్రమున నల్లంతై ప్రభారాశిపై
నంతై, చంద్రునికంతయై, ధ్రువునిపై నంతై మహర్వాటిపై
నంతై గాంధిమహోద్యమం బదరె బ్రహ్మాండాంత సంవర్ధియై" -పుట. 8.

పోతనగారి పద్యాన్ని గుర్తు చేస్తుంది. అంతేకాదు. వామనావతారాన్ని స్ఫురింప జేస్తుంది. వామనున్ని ఉద్యమం బ్రహ్మాండాన్ని ఆవరించడం. వామనునివంటి గాంధి ఉద్యమంకూడా ప్రపంచాన్ని ఆవరించింది. ఇది అంతరార్థం.

గాంధి నామస్మరణంవల్ల నాటి ప్రజానీకం ఏవిధంగా పులకించిపోయేదో చెబుతూ—

"ఏమి మహిమంబు గలదా నీ నామమందు
బాపు అను పేరు వీనుల బడినయంత" —పుట. 18.

జనతలోని జడత్వం ప్రదిలిపోయే దంటారు. సర్వసారస్వత ప్రపంచంలో 'గాంధి' అనే వర్ణయుగంతో సాటివచ్చేమాట లేదన్నారు. దానిలోని మార్దవము, మధురిమ తన్మయుల్ని చేస్తుందట. కర్మయోగి కావడంవల్లనే 'కర్మచంద్రుడని' పేరు వచ్చిందని ఊహించారు. మహాత్మునిపై ఉన్న భక్తికి మాన్యమైన కానుక ఈ రచన.

నేతాజీ

సుబాస్ చంద్రబోస్ జీవితమే అత్యద్భుతమైంది. దాని కక్షరరూపం కల్పించిన కవి జాషువా. నాయకులంతా శాంతిపాఠాలను వల్లించేటప్పుడు ఒక మహావిప్లవానికి పిలుపు నిచ్చినవాడు నేతాజీ. యువకుల రక్తాన్ని ఉడుకెత్తించి పరదేశంనుండే ప్రభుత్వాన్ని నడిపిన ధైర్యశాలి. ఆయన అజ్ఞాతపలాయనంతో ఆసేతుహిమాచలం ఆశ్చర్యచకితమైంది. ఖండఖండాతరాలు కన్ను తెరిచాయి. "బోసు శాశ్వతుఁడు. ఆ మహనీయునకు, కావ్యనమస్కారము చేయక నాచేతు లూరుకొనకపోయినవి"[27] అంటారు జాషువా.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పాలితప్రజలు ప్రాణాలతో ప్రభువులు పాచికలాడే సమయాన దేశదాస్య నిదళన దీక్షాకంకణంపూని నేతాజీ—

"కత్తిఁ బట్టక, స్వేచ్ఛరాదెపుడు, చర్ఖా పద్ధతుల్ పూర్తిగా
చిత్తైపోవునటంచు గాంధి మునితో సిద్ధాంతముఁజేసి, భూ
భృత్తుల్ దెల్లని చక్రవర్తులు భయాప్తిఁ క్రుంగి, కంగారుగా
నెత్తించెఁ యపరెస్టు నెత్తములపై హిందూరణస్తంభముఁ" పుట. 12.

అట్టి వీరయోధుడు సుభాస్ చంద్రబోస్. కవి నేతాజి కథలోకూడా అస్పృశ్యుల కథను మరచిపోలేదు. అందువల్లనే—

"ఎంతటి దాస్యమైన సహియింతునుగాని సహింపజాలఁ నీ
స్వంత సహోదర ప్రబల బంధుర దాస్యము" పుట. 10.

"అలతిర్పతి నింటిలో దావునొసంగ లేదనుగు
తమ్ముల కీ నరరూప రాక్షసుల్" పుట. 20.

అని కఠినంగా నిరశించారు.

"త్యాగవీరుల రక్తదానంబునం గాని దర్శనం బిడదు
స్వాతంత్ర్య సంధ్య" అని ఘంటాపథంగా చెప్పిన నేతాజీ ప్రతినకు అక్షరరూపం కల్పించి అజరామరంగా నిల్పిన ఘనత జాషువా కవికే దక్కుతుంది.

నేతాజీ (1948)

చరిత్రపుటలలో చెరగిపోక ఒకవైపు గర్వాన్ని వేరొకవైపు నిర్వేదాన్ని కలిగించే కథ నేతాజీకథ. స్వాతంత్ర్య వీరయోధుడైన నేతాజీచరిత్రను జాతీయులకు గగుర్పాటు కలిగించేటట్లు వ్రాసినవారిలో ఉందేల మాలకొండారెడ్డిగారు ఒకరు. "నేతాజీ అంతర్ధాన గాథ. బోసువీరుల ఢిల్లీకోట విచారణ మున్నగు ఘట్టములు నామనస్సునఁ దట్టినపుడు కల్గిన భావోద్వేగము, భక్తిప్రభావము వాగ్రూపమున స్రవించి యేతత్కావ్యరూపమున ఘనీభవించిన"[28] దని రచయితమాట. భారతస్వాతంత్ర్యాగ్నికి ఆజ్యధారయైన బోసువీరుని శౌర్యం విన్నప్పుడు మేను పులకరిస్తుంది - ఆ రసోద్ధతివల్లనే మాలకొండారెడ్డిగారీ రచనకు పూనుకొన్నారు. పదహారు సంవత్సరాల వయసులోనే ఈ కతను వెలయించి పండితుల్ని ఆశ్చర్యంలో ముంచెత్తారు. యువక రక్తంలోని దూకుడు నేతాజికథతో తాదాత్మ్యం చెందింది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"శంకాలేశము లేక నీవు భరతక్ష్మా సీమ జేపట్టగా
హుంకారంబొనరించి, విప్లవ సముద్యుక్తుండవై పోరికిన్
ఢంకా కొట్టఁగ, గాంధియంతటి యఖండ స్థైర్యధుర్యాత్ముడే
జంకెన్"—పుట. 17.

అని వర్ణించి యుపభారతాన్ని ప్రబుద్ధం చేస్తాడు. పల్కుపల్కులో శౌర్య పటిమ పొంగులు వారింది. పరప్రభువులగుండెలు పగిలే నేతాజీ సింహనాదానికి ప్రతిధ్వనిగా జాలువారిన కవిత. శరీరాన్ని తూట్లుచేసే తుపాకి రవ్వలవలె ప్రసరించి పరపంధినికరాలను దహించే నేతాజీ వాక్కులకు ప్రతిబింబంగా నిలిచిందీ కావ్యం.

"అంభోజాప్తుడు క్రుంకనట్టి ఘనరాజ్యంబేలు నాంగ్లేయ సం
రంభం బెక్కడ; నిన్న ఏర్పడిన నారాజ్యంబు, నేనేడ, నం
చుం భీతిల్లిక, కొండ ఢీకొనిన యోశూరాగ్రణీ; నీ జయా
రంభమ్ముల్ వినుతింతు, నీ విమలధైర్య శ్రీకి గేల్మోడ్చెదన్"

పుట. 39.

కవికుమారునికి నేతాజీమీదవున్న ఆత్మభక్తి ప్రపత్తులు విదితమౌతాయి.

"ఈ యీడు (16 సంవత్సరాలు) వాడేమి? ప్రౌఢునకును అందని యింత చక్కని కవనము చెప్పుటేమి? అని అబ్బురపోయి పొత్తమును చదివితిని.... అంత భావ సంభృతముగాఁ జెప్పగలవారు మాత్రము విరళమని విన్నవించుచున్నాను"[23] అని పండిత ప్రకాండుడైన దుర్భా సుబ్రహ్మణ్యశర్మగారిచే పొగడబడిన కవితకు వేరే ప్రశంస లనవసరం.

బంధవిముక్తి:

"నేనుసైతము దేశసేవ నుడుతభక్తిమైఁ జేసినవారిలో నొక్కడను" అని కంఠోక్తిగా చెప్పుకోగలిగిన దేశభక్తులు చివుకుల పెద వేంకటాచలపతిగారు. విద్యార్థిగా ఉన్నప్పుడే దుగ్గిరాల గోపాలకృష్ణయ్యగారి నాయకత్వం వీరి నాకర్షించింది.

'బంధవిముక్తి' అనే ఈకావ్యంలో వెంకటాచలపతిగారు కాంగ్రెసు ఉద్యమాల్లో కాకలు తీరిన దాదాబాయి నౌరోజీని, "భరతోర్వీఘన దాస్యబంధ దళన ప్రాగల్భ్యధుర్యుండై"న తిలక్‌ను, "దురాచారుల హూణులం జంపుటో చచ్చుటో" అని బొబ్బలిడిన భగవత్ సింగ్‌ను, పిరికితనములేని పులి పిల్లలవలె విజయ శంఖా లూదిన అలీ సోదరుల్ని, బహుధా ప్రస్తుతిస్తారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ముఖ్యంగా దుగ్గిరాలవారు కవికి ఆరాధ్యదైవం.

"క్షీరపురమున బుట్టిన చిన్న చీమ
యైనఁ దప్పంగ నోడు నీ యాజ్ఞనాడు."

అనడంలో గోపాలకృష్ణయ్యగారి నాయకత్వశక్తి స్పష్టపడుతుంది. తానాదర్శంగా భావించిన నాయకులను స్తుతిస్తూ దేశానికి ప్రబోధం చేయడం కనుపిస్తుందీ కావ్యంలో.

నెహ్రూ చరిత్ర (1957)

నెహ్రూ 'ఆత్మకథ' కిది అనువాదం. చరిత్ర ప్రధానంగాపున్న గ్రంథాన్ని అనువదించడం దుష్కరం. ఆ దుష్కరకార్యాన్ని చేపట్టి కృతకృత్యులైన వారిలో కొండవీటి వెంకటకవి ప్రసిద్ధులు. "మక్కికి మక్కిగాఁ దెనుఁగుమాత్రము సేయగ బూన"[30] నని చెప్పారు.

మహాత్ముని తర్వాత దేశీయుల్ని స్పందింపజేసిన నాయకుడు నెహ్రూజీ. ఆ నాయకునిజీవితం కవిని ఆకట్టుకుంది. ఈ కవి సంస్కారపరుడు. చిన్ననాటినుండి తన తల్లి "తనుపునె కాదు పెంచినది - ధర్మము, సత్య, మహింస మూడును, బెన గొనజేసి నా హృదయపీఠి ననారతముంచి పెంచె" నన్నారు. దానికితోడు జన్మభూమి, నాయకులు హత్తిన ప్రభావ మెంతో వుంది.

నెహ్రూ 'ఆత్మకథ' ఐనప్పటికీ కవి చాల స్వతంత్రం తీసికొన్నట్లు కన్పిస్తుంది. నెహ్రూగారు విపులంగా వర్ణించిన జన్మాదిక బాల్య విద్యావృత్తాంతాన్ని సంక్షిప్తంగాచెప్పి 1918 నుండి విపులంగా వర్ణించారు. జాతి నుద్బోధించడాని కెంతవర కవసరమో ఆ భాగాన్నిమాత్రం ప్రధానంగా తీసికొన్నాడని అర్థమౌతుంది. పంజాబులో జరిగిన ఘోర దురంతాలను వర్ణిస్తూ—

"ఢిల్లీ యమృతసరమ్ముల
నల్లులగతి మాడ్చి పూడ్చినారలు సైన్యం
బు ల్లోలపఱచె బీదల
నెల్లర నడపీన్గులెరి యీ దేశస్థుల్" పుట. 45.

నల్లులగతి. నడపీన్గులగుట - కొండవీటివారి స్వేచ్ఛానువాదానికి చిహ్నాలు.

ఆనాటి భారతరాజకీయాలు, సత్యాగ్రహం, బహిష్కారం, అసహాయోద్యమం మొదలైన సన్నివేశాలు సమగ్రరూపంతో కన్నులముందు నిలుస్తాయి. నెహ్రూ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చరిత్రే అయినా కావ్యం జాతీయోద్యమచరిత్రకు భిత్తికగా ఉపకరించింది. చేయి తిరిగిన రచన. పరిణతి నందిన భావాలు. ధారాశుద్ధితో మధురోల్లసితమై విస్పష్ట ప్రయోజనాన్ని ప్రకటించే గ్రంథం.

ఇంకా నాయకస్తుతి కావ్యాల్లో ఊరుబండి వెంకటసుబ్రహ్మణ్యంగారి "శాంతి విక్రముడు"; ఎ. కాశీ వరప్రసాదరావుగారు వ్రాసిన "సుభాస్ బోసు చరిత్రము"; దుగ్గిరాల బలరామకృష్ణయ్యగారి "గాంధీగీత" మొదలైనవి వినుతింపదగ్గవి.

5-2 నాయక స్మృతి కావ్యాలు

నాయకుని మరణానికి ఆర్ద్రమైన హృదయంనుండి వెలువడ్డ కావ్యాలను నాయకస్మృతి కావ్యాలనవచ్చు. 'Elegy' అనేది పాశ్చాత్యుల ఆత్మాశ్రయకవిత్వంలో ఒక ప్రధానమైన ప్రక్రియ. దాని నిర్వచనం **"The Elegy is a lyric expressive of meloncholy or grief, when commemorative of a dear friend"**[81] మిత్రస్మృతి అని ప్రత్యేకంగా పేర్కొనబడినా ఆప్తులైన ఎవరి మరణాన్నిగూర్చి అయినా స్మృతిరూపంగా గేయమో, కావ్యమో వ్రాస్తే అది 'ఎలిజీ' అవుతుంది.

"A song or poem expressing sorrow or lamentation especially, for one who is dead"[82] అని రూఢి అయిపోయింది.

ఆధునికాంధ్ర సాహిత్యంలో మొట్టమొదట దేశనాయకస్మృతి కృతి వ్రాసిన వారు రాయప్రోలు సుబ్బారావుగారే. గోపాలకృష్ణ గోఖలే మరణవార్త విని (19-2-1915) సుబ్బారావుగారు స్మృతి ఖండికను రచించారు. ప్రస్తుతం ఈ కోవ లోకివచ్చే కావ్యాలను పరిశీలిద్దాం. కొన్ని పద్యకావ్యాల్లోనే గేయఖండాలు చోటు చేసికొన్నాయి. అవి ప్రధానంగా నాయక స్మృతిసంబంధాలు గనుక ఆ ఒకటి రెండు ఇక్కడే పరామర్శింప బడ్డవి.

మోతీలాల్‌జీ నిర్యాణము :

మోతీలాల్ రాజకీయ దురంధరుడు. స్వాతంత్ర్యసమర మహారథి. న్యాయ శాస్త్ర పారంగతుడు. గాంధీ-ఇర్విన్ ఒడంబడిక చిత్తుప్రతిమీద సంతకాలు జరిగిన రోజు, భారతజాతి అమూల్యరత్నమైన మోతీలాల్ నెహ్రూను దేశం కోల్పోయిన రోజు 1931 ఫిబ్రవరి 5 వ తేదీ. ఆయన మరణానికి పరితపించిన కర్ణవీర నాగేశ్వర కవి వ్రాసిన స్మృతికావ్యమే ఈ 'మోతీలాల్జీ నిర్యాణము'.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కవి ఆ నాయకుని ఆశయాలు వివరించి ఆ ఆదర్శపురుషుని అడుగుల్లో నడవమని ఉద్బోధిస్తాడు. గుణగణప్రశంసలో మోతీలాల్ వ్యక్తిత్వం వ్యక్తమయింది.

"పటుతరోపన్యాస భావగర్జన విన్న
శత్రుల గుండెలు ఝల్లుమనును
సత్యవాద వివాద చాకచక్యమునందు
అపర చాణక్యుండ వగుదు నీవు
భారతీయోన్నత భావలలలోనస
మాన పాండితితోడ వెలసినావు
ఆంగ్లభాషాయోష నన్నివిధంబుల
మిమ్మె వరించెను ముదమ్ముతోడ

భావి రాజ్యాంగ కల్పనా బ్రహ్మ వనగ
నీ రిపోర్టే తగిన సాక్షి నియతితోడ
సకల సమవర్తి విజ్ఞాన చక్రవర్తి
సాటి కనరారు నీకింక శాంతమూర్తి" —పదం. 19.

రాజకీయాల్లో ఆయన స్థానం నిరూపితమయింది.

ఆంధ్రరత్న స్మృతి (1932)

కర్లపాలెం కృష్ణారావుగారు వ్రాసిన ఆంధ్రరత్న స్మృతికావ్యంలో కేవల వైయక్తికవిషయ ప్రస్తావనమేకాక కర్తవ్యబోధకూడా మిళితమై వుంది.

బాపూ పిలుపు నందుకొన్ని ఆంధ్రదేశంతో పన్నుల నిరాకరణోద్యమాన్ని ఉచ్ఛస్థాయికి తీసికొనిపోయిన నాయకరత్నం దుగ్గిరాల గోపాలకృష్ణయ్య. నానాదేశ విజ్ఞాన నాగరకతా సమ్మేళన మాయన. తేనె తెనుగులో నూతనా భరణాల నిర్మించి ఆంధ్ర కందించిన కవివతంసుడు. భారతీయులు నాగరికులని, సచ్చరిత్రులని, లోక కల్యాణాభిలాషులని, సింహనాదాలు చేసినవాడు. ప్రఖ్యాత ప్రజానాయకుడు. చీరాల పేరాల వాసులను తన కనుసన్నలలో నడపించినవాడు. ఆ నాయకుని మరణానికి స్మృత్యంకంగా కర్లపాలెంవారు ఈ కావ్యాన్ని వ్రాశారు.

"ఆంధ్రరత్నం బిది అవమాన మైనది
అనుచు దేశాల వారాడుకొనక" —పుట. 3.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆంధ్రులకు గర్వకారణమైన వాడంటారు. దుగ్గిరాల గోపాలకృష్ణ గోప్పదనం కర్లపాలెం వారిని ఎంతగా కదిలించిందో ఈపద్యం సాక్ష్యం.

''కాతమేర కలిగాంధ్ర గుండె లదురునట్లు
పద్యాల నెవ్వరు వ్రాయగలరు?
ప్రజలెల్ల తనవెంట పరుగులెత్తెడి ఖాతి
భాషింప నెవ్వరీ వసుధ గలరు?
చీరాలవారల గోరాల బాపంగ
కంకణ మెవ్వరు గట్టగలరు?
రాజెవ్వ డిల నాకు రామదాసును నేను
యను ధీరు లెవ్వరీ యవని గలరు?

దేశ మన నేరు ప్రాణాలు దీసి యిత్తు
రొక్క గోపాలుడే గాక నిక్క మరయ
అట్టి పుత్రున్ని గోల్పోయినట్టి మాత
శోక మార్పంగ నంతటి శూరులేరి'' —పుట. 8.

అని వాపోయారు. కాని కవి బేలకాదు. దిటవైన మనసు కలిగినవాడు. జాతీయులకు నిస్పృహ నూరిపోయడం ఆయన పనికాదు. అందువల్ల తుదకు—

''ఆశ లడుగంట దల్లిరో యడలబోకు
అందరును శూరులేగద యాంధ్రులందు'' —పు. 14.

అని దేశమాతను ఓదారుస్తారు. దేశమాతను ఓదార్చడంతో దేశీయుల కర్తవ్యాన్ని తెలిపినట్లయింది. కర్లపాలెంవారి దృష్టిలో ఆంధ్రుడికి చాలినవాడు లేడు.

మహాత్మ కథ :

గాంధీ నిర్యాణానంతరం వెలువడిన స్మృతికావ్యాలకు, చిన్నచిన్న ఖండ కృతులకు లెక్కలేదు. అన్నింటినీ పరామర్శించడానికి అవకాశంగాని అవసరంగాని లేదు.

తుమ్మల సీతారామమూర్తిగారి 'మహాత్మ కథ'లో చివరిఘట్టాలు ప్రధానంగా ఎన్నదగినవి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"వచ్చె దుర్దినమ్ము వసుధ కహింసా మ
హత్త్వ మెఱుకచేసి యాంగ్లజాతి
బింక మణఁచి తల్లి సంకెలల్ ద్రెంచిన
బిరుదు బ్రదుకునందుఁ బరమదినము" —పుట. 401.

అని 'కంటికి కడెవెడు'గా దుఃఖించి జాతిని కరుణ రసప్లావితం చేశారు.

బాపూజీ :

తర్వాత ఎన్నదగినకావ్యం జాషువాగారి 'బాపూజీ' అన్న కావ్యం.

మహాత్ముని మరణానికి విశ్వంభరనేత్రమే చెమ్మగిల్లింది. తనువులోని ప్రతి రక్తబిందువును జాతికై వెచ్చించి తుదకు జాతీయుని తుపాకికే ఎర అయినాడు. "అతడే భరతవర్షము; భరతవర్షమే బాపూజీ"గా బ్రతుకు సాగించాడు. మహాత్ముని బలవన్మరణాన్ని, భస్మస్వరూపాల్నిచూచి జాషువాగారు అశ్రుకణాలు కురిశారు.

"జగమ్మొక్కుమ్మడి రొమ్ము గ్రుద్దుకొని మూర్ఛసదేలి తబ్బిబ్బు జెం
దగ, చేజిక్కిన మొన్న మొన్నటి స్వతంత్ర స్వర్గసౌధంబులో
భోగరేగెఁ బగవాడులేని భువనంబుఁగన్న బాబున్, భవత్
భగవంతుఁ, దయమాలి చంపుకొనినావా! భారతాంబామణీ?" -పు. 2.

ఆయన మరణంతో "ఖద్దరు రాటాల ఝుంకార రవళి" ఆగిపోయింది. 'అస్పృశ్యుల గొంతుకలు' పూడిపోయినవి, 'గండుపేదలనోటి కబళనరాసి' గద్దలు తన్నుకొనిపోయినవి.

"గోచిపాత గట్టుకొని జాతి మానంబు
నిలిపినట్టి ఖదరు నేతగాడు" —పుట. 5.

అనడంలో గాంధీగారి నిస్వార్థజీవితం ఊహించబడింది. మతమౌఢ్య మనేది గాంధి నిఘంటువులోనే లేదు. అందువల్ల అచ్చపు క్రైస్తవుడని క్రైస్తవులు, బుద్ధుడని బౌద్ధులు, ముసల్మానని తురుష్కులు భావించిరట.

గాంధీమహాత్ముని జీవితంలో ప్రధానఘట్టాలన్నింటినీ జాషువాగారు స్మరించారు.

"అంటరానివారి యంతరంగంబున
గ్రేలు నగ్నపర్వతాల ఘోషను" -పుట. 24. వినిపించారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"హింసా కాలుష్యములేని భారత భవిష్యద్దివ్య
సామ్రాజ్యము" —పుట. 45. ను స్థాపించమని ప్రబోధించారు.

జాషువాగారి 'బాపూజీ' స్మృతికావ్యాలలో అగ్రగామిగా నిలుస్తుంది. ఆయన అగాధ హృదయ కుహరంనుండి ఉబికి నేత్రాంచలాల చిలికిన కన్నీరు ఆంధ్రుల మస్తిష్కాలపై చెరగని ముద్ర వేస్తుంది.

గాంధీజీ మహాప్రస్థానం :

పుట్టపర్తి దంపతులచే వ్రాయబడ్డ 'గాంధీజీ మహాప్రస్థానం' కూడా ఒక మహోదాత్త స్మృతి కావ్యం. ఇందులో రెండుమజిలీ లున్నవి. మొదటిమజిలీ పుట్టపర్తి కనకమ్మగారు వ్రాసింది. రెండోమజిలీ నారాయణాచార్యులవారిది. ఈ రెంటిలోని కవితాహృదయం ఒక్కటే. అది బాపూజీ నిర్యాణానికి కడవెడు కన్నీరు-కార్చిన హృదయం, ప్రారంభంలోనే కవయిత్రి కనకమ్మగారు—

"ఒక సుమమ్ము నందనోద్యానమందుండి
యిలకు డిగియె దెబ్బదేండ్ల క్రింద
అనుదినంబు క్రొత్తలగు తావులను నించి
వచ్చినట్టి త్రోవ బట్టిపోయె" (పుట. 1) నని ఒక భావచిత్రాన్ని చక్షుర్గోచరం చేశారు. ఆ పూవు గాంధీగారని వేరుగా చెప్ప పనిలేదు. మత దురావేశమనే హోరుగాలి వీచింది. పూవు రాలిపోయింది. ఎన్ని సుమాలు వికసించినా ఆ సురభికము వేరు. ఎన్నివెలుగులు భువిపై వెలిగినా సూర్యుని వెలుగుముందు ఖద్యోతాలే గదా!

కన్నీరు విడిచినంత మాత్రాననే కర్తవ్యం తీరిపోదు. అందుకే "మనము వారు చూపిన వెల్గులబాట నడచి దివ్యభూమిగా దేశంబు దిద్దవలయు" పుట. 10. నని ఉద్బోధించారు.

"ఆ మహాత్ముని పూత యోగాన్ని పక్వ
మై, స్వరసమైన యట్టి సారస్వతంబు
ప్రతి హృదయమందు నార్పగ రాని వెలుగు
గా, ప్రకాశించుగాత, ప్రకాశమొంది" పుట. 19. అని ఆశించారు.

రెండవ 'మజిలీ'లో ఆచార్యులవారు ప్రపంచంలోని సర్వమానవుల వ్యతిరేక భావ స్పందనలనూ జయించిన మహాత్ముడు ఒక్క మృత్యువును జయించలేకపోయెనే

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అని ఆశ్చర్యచకితులైనారు. ''ఆయన మరణిస్తే ప్రపంచమే మరణిస్తుంది'' పుట.27. అన్న విశ్వాసంతో మహాత్ముని మరణాన్ని నమ్మలేకపోయారు.

ఉదాత్తమైన ఊహలకు గంభీరమైన శబ్దాల తొడుగులువేసి—

''ఆ కన్నుల్లో కోటి కామధేనువుల పాలు చిలికతై
ఆ మాటలనిండా
తొలినాటి వేదాలు!
ఉపనిషత్తులూ!
....'' ఉన్నవన్నారు—పుట. 72,

విశ్వాసఘాతుకమైన మానవాళిని చీదరించుకున్నాడు ఆచార్యులవారు.

''ఆయన అస్థుల తోటే
అన్ని బాకులు చేసే
అన్నదమ్ము లిరువైపుల
అలమి గుమ్మకొంద్రుగాని
మేరుకోండి - యేరుకోండి'' పుట, 38. ఎంతో తీవ్రమైన భావన. మతస్పర్థలన్న ఎంతో బాధ. బాధతో గొంతుక రుద్ధమైంది. గుండెకు ఏదో అడ్డు పడింది. అందుచేత—

''ఎంతో చెప్పుదమన్న యూహ కలదోయీ! చిత్రమేభావమో
యంతః స్రోతపి నడ్డు కట్టినది, వాగ్వ్యాపారమే లేదు: దు!
ర్దాంత ప్రక్రియ కీడ్చినఁగా నదుకులై రాపాడు, లోలోన నే
చింతావీణ నదించుచున్న యది, నిర్జీవంబులే రాగముల్'' పుట. 39.
అంటారు.

నారాయణాచార్యులవారి కవిత్వాన్నిగురించి చెప్పడంకన్న అనుభవించడం మంచిది. హృదయంగమమైన మృదంగనాదం - గలగలని పారు సెలయేటి ఉరవడి ఆ కవితలో వున్నాయి. చావు పుట్టుకల పరమరహస్యాన్ని మెత్తని మాటలలో-

''చావుపుట్టుకలే ప్రపంచంబు - దాని
కెంత విలపించినా - లాభ మింత లేదు
బ్రతికి చచ్చినవారు కొల్లలుగ గలరు
చచ్చి బ్రతికినవారు నిజాని కొకరు'' పుట. 42.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కవి దృష్టిలో అట్టి ఒక్కడు గాంధీ. ఆయన మరణానికి లేచిన కన్నీటి కడలి లోని అలలే ఈ రెండు మజిలీలు.

గాంధీ తాత :

'గాంధీతాత' అనే కోట సోదరకవుల కావ్యంకూడా ఈ కోవలోదే. మహాత్ముల మరణాలు ప్రకృతి విరుద్ధాలని నివేదించారు. "శ్రీ కృష్ణపరమాత్మ బోయ వానిచే చంపబడినాడు. క్రీస్తు శిలువపై బలవన్మరణము పొందెను. సోక్రటీసు రాజ దండనకు గురియై విషముగ్రోలి దివంగతుడయ్యెను. దేశాభ్యుదయమునకై పాటు బడిన వీరవనిత జోన్ ఆఫ్ ఆర్క్ సజీవముతో కాల్చబడెను"[38] అని గాంధీగారి బలవన్మరణానికి చింతిస్తారు. ఈ కావ్యం చాల సుకుమారమైనభాషలో పిల్లలకుసైతం అర్థమయ్యేట్లు, నోటికి వచ్చేట్లు వ్రాశారు.

"ఇలపై బుద్ధుని కంచెను
తలపగ శిబికంటె, ధర్మతనయుని కంటెన్
వెలయు నహింసా శీలము
కలిలో నెవరీడు నీకు గాంధీ తాతా" పద్యం. 9.

అనేది ఉదాహరణం.

ఆత్మసమర్పణము :

పల్లెపూర్ణప్రజ్ఞాచార్యులవారిచే రచింపబడ్డ 'ఆత్మసమర్పణ' కావ్యము ఉత్తమ పురుషుడగు శ్రీ గాంధీమహాత్ముని జీవితసంగ్రహము కథావస్తువుగా గ్రహింప బడినది. మహాత్ముని మరణానికి ఖేదపడి వ్రాసిందే కనుక స్మృతికావ్యంగా తీసికో వచ్చు. ద్రవీభూతమైన ఆచార్యులవారి మనస్సు ఇందులో స్పష్టంగా కన్పిస్తుంది.

మానవత్వానికి ప్రతీకగా నిలిచిన మహాత్ముడు మతోన్మాదానికి బలి అయ్యాడు. ఆయన తత్త్వంలోనిసారాన్ని పాఠకుల హృదయక్షేత్రాలమీద చిలికి, సత్యాహింసలనే బీజాలను నాటి అతిరేకంగా ధర్మవీరులను చేయాలని సంకల్పించాడు కవి. స్వాతంత్రోద్యమానికి వెన్నుపోటు పొడిచిన నాయకమ్మన్యులను నిరసిస్తూ—

"బలవంతాన స్వరాజ్య సాధకులకుం బ్రత్యూహముల్ పన్ను బల్
కలుష స్వాంతులు స్వార్థ తత్పరులు మత్కావ్యంబునందస్థలుల్"

(ప్రథమ పద్యం) అని నా కావ్యంలో వారికి చోటు లేదన్నారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"నిరంతర వ్యాసంగమునను, వ్యవసాయమునను ఈ కవి మహాత్ముని వైజ్ఞానికాశయములను తన జీవితమున కార్యాచరణరూప మొందించిన నిరాడంబరజీవి."[34] అందువల్ల మహాత్ముని ఆశయాలు, ఆదర్శాలు, ప్రబోధించేందుకు అచారిగారికి అధికారముంది. అందుచేతనే—

"మెత్తన గావలెన్ మనసు, మేలెయరాతికి నేని(గోరనే
చిత్తము హింసమీద(బని చేయగరాదని లో అహింసయే
కత్తి, వినీతి నీతి యివి గావలె(గల్ల వచింపరాదు లో
కోత్తరులైన శాంతి రణయోధులు సేవకురందు తాదృశుల్" (ద్వి. పద్యం. 20) అన్న ఉద్బోధ అందించగలిగారు.

గాంధీ (అమరగీత)

"స్వేచ్ఛా సమరప్రాంగణమున నహింసా ఖడ్గమునబట్టి శాంతిభేరి మ్రోయించి, దేశీయుల మేలుకొల్పి ప్రశాంతగానము పాడుకున్న జగద్విఖ్యాత కరుండగు గాంధి రాజర్షి హతాన్మరణము విని పరితాపము నాపుకోలేక...."[35] జ్ఞానానందకవిగారు "వెలార్చిన భావాశ్రు కణబిందు సందోహము ఈ అమరగీత."[36]

పీడిత ప్రజానీకపు ఆర్తరవాలు, అస్పృశ్యతా నిరసనంకూడా ఈకావ్యంలో మేళవించబడ్డాయి. కాని ముఖ్యమైనవిషయం గాంధీజీ మరణమే.

"భరతకుల జాతి దీపంబు ప్రజ్వరిల్లి
రెండు నలువది వర్షాలు నిండలేదు
ఇంత చమురుతో నారిపోయినది నేడు
వచ్చునె? యుగాల కట్టి దీపంబు మరల" పుట. 14.

అని గాంధీగారిని భరతజాతికి వెలుగిచ్చిన దీపంగా భావించారు. గాంధీ స్మృతితో పాటు రాష్ట్రప్రబోధంకూడా వుంది ఇందులో.

శాంతియాత్ర :

హిందూ ముసల్మానులలో రేగిన ద్వేషాగ్నిని చల్లార్చడానికి మహాత్ముడు సాగించినయాత్ర "శాంతియాత్ర" కావ్యం. ఇది అల్లంరాజు రంగనాయకులుగారి రచన. "గొప్పగా చదువుకోకపోయినా మనసుల కరగించే మాటలతో తన పేద యెల్గుతో తగు చిన్న పాటల ననవరతమ్ము పాడుకో నేర్చినవాడు"[37] కవి. అంత

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కన్న కవికి సంస్కారం నేర్పిపెట్టింది వీరి గురువైన దేవులపల్లి కృష్ణశాస్త్రిగారు. అందువల్ల మృదువైన శైలీ, మధురమైనభావాలు సిద్ధించాయి. ఈకావ్యం నవఖాళీలో జరిగిన దురంతాలతో ప్రారంభించి మహాత్ముని పరమపదంవరకూ వర్ణించారు. నవ ఖాళీలో రేగిన హాలాహలాన్ని గుండె లవిశి పోయేట్లు నిబంధించారు—

"ఆపడంతుల నుదిటి కుంకుమ
మీపదాలతొ తుడిచినారే?
ఆపై బలవంతాన వారల
పట్టి చెరగొనిరే" అన్నమాటలు కన్నుల్లో మేఘాలను నిల్పుతాయి.

ఈకావ్యంలో బాపూ సిద్ధాంతాలు, దేశవిభజన, ప్రాయోపవేశము, స్వాతంత్ర్య దినము, నిర్మాణకార్యక్రమము, అస్పృశ్యతానివారణము, మద్యపాననిషేధము, ఖద్దరు ధారణము, కుటీరపరిశ్రమలు, గ్రామపారిశుద్ధ్యము. మూలవిద్య (బేసిక్ ఎడ్యుకేషన్), మహిళోద్ధరణము, జాతీయభాష మొదలైన ఎన్నోవిషయాలు చోటు చేసికొన్నాయి.

చివర బాపూజీ దివ్యత్వము అన్న శీర్షికక్రింద ఆయన హత్యోదంతం అనుసంధింపబడింది.

"కాల్చె బాపూ పొట్టపై నొక
కాలరూపమ్మగు తుపాకిని
కాల్చె హృదయము దూసిపోవగ
కాల్చె ముమ్మారుల్" పుట. 63.

మహాత్ముని మరణాన్ని విని—

"తాత లేడా యనుచు బిడ్డలు
నేత లేడా యనుచు పెద్దలు
దాత లేడా యనుచు పేదలు" పుట. 106.

హడలిపోయినారు. సుకుమార సుందరమైన భాషలో సూటిగా నాటుకుపోయే భావాలను పొదిగి కవిత రచించిన అల్లంరాజువారు స్తుతిపాత్రులు. అందుకే బి. ఎస్. మూర్తిగారు "స్వార్థస్పర్థలకులోనై, దౌర్జన్యపూరిత విధానాలలో ప్రయాణంసాగించే ఆధునిక మానవ సామాజిక జీవితానికి 'బాపూజీ శాంతియాత్ర' ఉషఃకాల వైదికగీతం కాగల"[39] దన్నారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

భారత జ్యోతి :

రేపూరి సుబ్బారావుగారు రచించిన 'భారతజ్యోతి' అనేకావ్యం "నవ్య కరుణార్ద్ర మానసమున భారతీయ శుభాకాంక్ష పరిఢవిల్ల శాంత, సత్యవ్రతముల ప్రశక్తి గన్న గాంధీ యోగీంద్రునకు" ప. 1. సమర్పించిన నమస్కారం.

"ప్రణతు లాశీస్సు లుపాయనంబులు జనుల్
ప్రియము శోభిల్ల నర్పించునపుడు
నిందలు, నీర్ష్యలు, నిష్ఠురోక్తులు, గిన్క
మూర్ఖులు దనపై మోపునపుడు"ను

మహాత్ముడు సమానంగా స్వీకరించాడని, అందుచేత అతడు మహర్షి అని స్తుతించారు. అత దహింసా వ్రతకల్పుడైనా తుదకు హింసకే ఆత్మబలిదానం చెయ్యవలసి వచ్చిందంటారు.

పరంజ్యోతి

మానేపల్లి సంగమేశ్వర కవిగారి 'పరంజ్యోతి' అనే కావ్యంకూడా ఈకోవలో చెప్పదగిందే—

"రెక్కలు రాని కూనలము రేయి బవల్ కను మూయక

....

కన్న తల్లివలె హాయిగ సాకితివయ్య బాపూజీ"

అని భారతీయుల నిస్సహాయస్థితిని ధ్వనింప జేశారు.

గాంధీమహాత్ముని మరణానికి వగవని హృదయం లే దానాడు. ఆదేవిధంగా కావ్యరూపంలోనో, గేయరూపంలోనో, పద్యరూపంలోనో తన దుఃఖాన్ని వెల్లడించని కవీ ఆనాటి ఆంధ్రదేశాన లేడు. బాపూజీ స్మృతి కవిత్వమే ఒక గ్రంథం వ్రాయ గలిగినంత విస్తారంగా వెలువడివుంటుంది.

5-3 ప్రబోధాత్మక కావ్యాలు

సర్వాత్మనా ప్రబంధమే ప్రధానంగా గోచరించే కావ్యాలను పరిశీలిద్దాం. కొన్ని కావ్యాల్లో ఉద్యమాన్ని, ఉద్యమాన్ని నడిపిన నాయకుల్ని విడదీసి చూడలేం. ప్రథమ స్వాతంత్ర్యసంగ్రామానికి నాయకత్వం వహించిన ఝాన్సీరాణివంటి వాళ్ళను ఆధారం

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

 Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చేసికొని రచింపబడిన కావ్యాల్లో ముఖ్యమైనవిషయం స్వాతంత్ర్యప్రబోధమే. విశ్వనాధవారి 'ఝాన్సీరాణి' అనేకావ్యం ఇక్కడ చర్చించడం ఆ ఉద్దేశంతోనే.

గాంధీగారి నవఖాళీ యాత్రవంటి సన్నివేశాలు స్వాతంత్ర్య సముపార్జనానంతరమే జరిగినా ప్రబోధాత్మకాలు కనుక ఈ ప్రకరణంలో చేర్చడం జరిగింది. అంటే కొన్ని సంఘటనలను ఆధారం చేసుకొని జాతిని ప్రబోధించడానికి కవులు పూనుకోవడం జరిగింది. అటువంటి సన్నివేశాత్మక కావ్యాలనుకూడా ప్రబోధ సంబంధ కవితలుగానే స్వీకరించవచ్చు.

భారతోద్బోధము :

స్వదేశీయోద్యమాన్ని అవగాహనచేసికొని వెనువెంటనే దానివల్ల ప్రభావితుడైన కవి పంగనామముల రామచంద్రరావు. ఆయన 1921 లోనే 'భారతోద్బోధము' అనేకావ్యం వ్రాశారు. నమ్మిన సిద్ధాంతాన్ని నిశితంగా చెప్పారు. "పరదేశ యంత్ర వస్త్ర బహిష్కారము దేశముక్తిదాయకము కాదనుకొని యవి విడనాడ నిచ్ఛగింపని ప్రబుద్ధుల"[39]ను దేశద్రోహులన్నంతవరకు పోయారు.

బహిష్కరణోద్యమ ప్రభావఫలితమే ఈ కావ్యం.

"సకలంబుఁ గృహమందుఁగల్గియును యాచ్ఞాదైన్యముం గాంచ నొ
ల్లకుఁ జేఁ జాచెదు మూఢచిత్తుడు గలండా లోకమం దెచ్చ టే
నొక్కఁడైనన్ బరదేశ వాసులెటు మిమ్మూహింత్రో యోచించుడీ
యొక యింతేనియు సిగ్గులేదె చెడు చెయ్యిల్ మీకపేక్ష్యంబులే" పుట. 18

అన్న హెచ్చరికతో కవి ముందుకు సాగిపోయి....

"పారదేశాంబరము గట్ట జాలరేని
కలుగ నేలకో తల్లికిఁ గడుపు చేటు" పుట. 19. అనీ అన్నారు. బృహత్తరమైన బహిష్కరణోద్యమ ప్రభావం, ఉద్వేగం ప్రధానంగా గోచరిస్తాయి ఈ కవితలో.

ప్రబోధ :

పండిత సీతారామశాస్త్రిగారి 'ప్రబోధ' (1924) అనే కావ్యం స్వాతంత్ర ప్రబోధ కావ్యాల్లో ఉత్తమశ్రేణికి చెందింది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వీరి చిన్నకావ్యంలో భారతదేశ పూర్వవైభవాన్ని, వర్తమాన దైన్యస్థితిని రెంటినీ స్పష్టం చేశారు. "జగదేకవీరులు, పవిత్రచరిత్రులు నగు సూనులను గన్న దానవు. నీ వీరచరిత్రము దలంచుకొనినచోఁ బ్రతి భారతీయుని మేనును బులకలు హాడమక మానవు"[40] అని నిద్రాణమైన జాతిని తొల్లిటి మహోన్నతదశకు తీసుకపోవాలని ప్రజను హెచ్చరిస్తారు.

"గాంధీ స్వరాజ్య రథసారథి అయినాడు గనుక ఇక—

"నీవు స్వారాజ్య పీఠిపై నిలువగలవు
పూర్వపు మహావిభవమును బొందగలవు
లేదు సంశయం బింతయు లేదు లేదు" పుట. 4.

అని భారతమాతను ఓదార్చారు. భారతభూమిని వెలిగించే, 'తీవ్రోద్యచ్ఛక్తి' గాంధీగారిలో ఉన్నదన్నారు.

స్వదేశీయోద్యమంయెడ కవికి అపారమైన భక్తిప్రపత్తులు కన్పిస్తాయి. "విశ్వవిఖ్యాతమైన వెలలేని కళలన్ని గంగలో కలసిపోయినందుకు, ఇంటనుండెడి యింపైన రాట్నముల్ కానరాకుండ కాలిపోయినందుకు" పుట. 15. కవి చెందిన ఆవేదన అపారం.

తెల్లవారు కౌరవులు. వారు (**Have you no sense**) 'హావ్యు నో సెన్సవి' విమలాత్ములనుబట్టి డిట్టమౌ లాటీల గొట్టినారట! 'క్రీప్విద్ది స్టమక్' అని (Creep with the Stomach) ఆరీతి నొనరించి యలరినార' ని (పుట. 22.) కవిగారు చాల బాధపడ్డారు.

భారతవర్ష ప్రశస్తిని నిలబెట్టడానికి, స్వాతంత్ర్యసంరక్షణకు పోరాడిన మహావీరులైన శివాజీ, ప్రతాపసింహుడు, అమరసింహుడు, ఝాన్సీరాణీ, రుద్రాంబ మొదలైనవారిని స్తుతించారు. ప్రస్తుత నాయకత్వాన్ని స్మరిస్తూ—

"ధర్మ సంస్థాపనముజేసి ధరణిఁ భార
తీయులనుగావ కృష్ణుండు దివ్యమతిని
గాంధి యయ్యెను" పుట. 38. అంటారు.

స్వరాజ్యసంపాదనకు సత్యాగ్రహమే శరణ్యమన్న విశ్వాసం వుంది. "స్వరాజ్యమును గాంచగ గాంధి వచించినట్టి యా బాటనుబట్టి పోవుదము" నీ, "అసహాయ నిరాకరణశాస్త్ర మిపుడు" అనుసరింపదగిందనీ ప్రబోధం చేశారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

1924 లోనే తెల్లవారి వింతగా తూలనాడగల్గిన ధీశాలురు కనుపించరు. తెల్లవారిరాకను చెబుతూ,

"తలుపులు దీసి నిద్రను బొందగా నింట
ఘనకంబులు యధేచ్ఛ జొచ్చురీతి" పుట. 44.

చొచ్చినారంటారు. పైగా వారిని చోరులు, క్రూరులు, జారులు, చారులు అన్నారు. ఇది సంగతమా అసంగతమా అనేది ఉద్యమసందర్భాల్లో ఆలోచించలేం. కవిత్వంలో పటుత్వం అంతగా లేకపోయినా ఆత్మ స్థైర్యానికిమాత్రం జోత అర్పించక తప్పదు.

గాంధి రాయబారము :

స్వాతంత్ర్యోద్యమంలోని ఒక ప్రధానఘట్టానికి కావ్యత్వసిద్ధి కల్పించినవారిలో ఎన్నదగినవారు మున్నంగి శర్మగారు. ఆయన 1931 లో వ్రాసిన 'గాంధీ రాయబారము' అనేకావ్యం దేశభక్తులకు తలమానికమైంది.

1930-31 లో శాసనోల్లంఘనం తాలోత్తాలంగా సాగుతుంది.

"The 26th January 1930 was observed as the Purna Swaraj or Independence day and all over the country the people took the pledge of Independence."[41] గాంధీగారి పిలుపు నందుకొని భారతజాతి మొత్తం తరగలెత్తింది. శాసనోల్లంఘనం, పన్నుల నిరాకరణ, సమ్మెలు, పికెటింగులు, ప్రభుత్వాన్ని కదిపివేశాయి. ఆసమయంలో ఆంగ్లప్రభుత్వం లండనులో "రౌండ్ టేబిల్ కాన్ఫరెన్సు" ఏర్పాటు చేసింది. ప్రథమసమావేశంలో కాంగ్రెసు పాల్గొనలేదు. తర్వాత గాంధీ ఇర్విన్ ఒడంబడికప్రకారం రెండో సమావేశంలో పాల్గొనడానికి గాంధీగా రంగీకరించారు. ఈ సమావేశప్రభావమే ఈ కావ్యం. సమావేశంలో పాల్గొనబోయే గాంధీగారివి 'పిచ్చిబాబు' అనే శీర్షికలో కవిగారిలా వర్ణించారు.

"న్మట్టు మున్నగ బలసంపన్నులం దాకి
చొక్కించె నట్టె ఈ బక్క జెట్టి
భారతీయులకు ముప్పది మూడు కోట్లకు
ప్రభుడట్టె ఈ సబర్మతీ ఫకీరు
దశదిశలం దవతారమూర్తి ఖ్యాతి
వెలసినాదట్టె ఈ వెట్టి జోగు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఢిల్లీ దౌలతుఁ దల్లడిలజేసి తుది సంధి
కొప్పించె నట్టె ఈ యుప్పుదొంగ
దేశమోక్షణము సాధింప వచ్చిన రాయ
బారట్టె ఈ యెరవాడ ఖైది
బడలి సడలిన ఈ శల్య పంజరమున
నే మహాశక్తియో గలఁ దింత నిక్క
మనుచు నిన్గాంచి విస్మయ మందుచుండు
నాంగ్లలోకము పుణ్యమేమన మహాత్మ'' పుట. 2.

ఆ నిరాడంబరజీవి వెనుక దాగిన మహత్తు నిరూపింపబడింది.

అఖిలవర్ణాలలో స్నేహభావం కల్గించడం, అంటరాని తనాన్ని రూపుమాపడం, దరిద్రనారాయణులకు ధైర్యం కల్గించడం తన స్వరాజ్యలక్ష్యాలని గాంధి వివరించాడట.

''.... .... తరుగు మరుగు
గాని సమభాగితయ కోర్కెగాని యొకడు
వేరొకని కియ్యనగు తిరిపెమ్ముగాదు'' (పుట. 12.) అని భారతీయుల హక్కును నొక్కి చెప్పినాడు. సమావేశాంతంలో —

''....రాజ్యాంగ రక్షణా విధులగూర్చి
భరతఖండము, బ్రిటను సంభావ్య సదృశ
భాగిత గడించునన్న విశ్వాసమున
తలిరి నా కన్నతల్లి నోదార్తుగాక'' పుట. 23. అని బయలుదేరెనట.

ఉద్యమంలోని ప్రధానఘట్టాలను దేశీయులు తెలిసికోవలసిన అవసరం వుంది. ఇదేదో నాయకులపని అనుకొన్నప్పుడు ఉద్యమానికి బలం చేకూరదు. ఆ లోటును తీర్చడానికి ఇటువంటి కావ్యాలుపకరిస్తాయి.

భారతీయ బోధామృతం :

ములకుట్ల పున్నయ్యశాస్త్రిగారు 1939 లో వ్రాసిన 'భారతీయ బోధామృతం' లో భారతమాత స్తవం భారతీయుల హైన్యస్థితి, పంచమసమస్య, నాయకస్తుతి, నిరాకరణోద్యమ తత్త్వం మొదలైన అనేకవిషయాలు స్పృశింపబడ్డాయి. భారతమాతకు, బాలగంగాధరతిలక్ శీర్షమని, మోతీలాల్, జవహర్‌లాల్ నేత్రద్వయమని,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సుభాస్‌బోస్ కిరీటమని. చిత్తరంజనదాస్, అరవిందులు హస్తద్వయమని, దాదాబాయి, పట్టాభి పాదములని, హైందవాళి దేహేంద్రియాలని "గాంధి దేవుండె ప్రాణమ్ము" (పుట. 1.) అని చెప్పడంలో భావకుశలత వుంది.

విషమావస్థలో వున్న భారతదేశ స్థితిని—

"ధనమా ! దేశము వీడిపోయె, నిక స్వాతంత్ర్యంబు మున్దే నశిం
చెను, యుద్యోగము లంతకన్న మొదలే క్షీణించె, దారిద్ర్యమా
పెనుభూతంబయి చుట్టుముట్టె. ప్రభువుల్ పీడింపగా సాగిరో
యనుజా ! భారతరత్నమా మనగతుల్ హా ! చెప్పగా జెల్లునే"

అని ఈపద్యంలో సూటిగా చెప్పారు.

అస్పృశ్యతను పోనాడకపోతే దేశానికి ముక్తి లేదన్నవిశ్వాసంతో 'మాలలు మాలలో యనుచు మాటికి మాటికి బల్కబోకుమా పాలును నీరు నేకమగు భాతిని వారలతో మెలంగుమా' అనేది ఉద్బోధ. 'రాటము భారతభూజన కాటకము నశింప జేయు' నన్న నమ్మకం కనుపిస్తుంది. ప్రభుత్వ పన్నులవిధానం ప్రతికవినీ ఆకర్షిం చింది. చిలకమర్తి వారితో ప్రారంభమైన పన్నుల నిరసన సంబంధ కవిత్వం గరిమెళ్ళవారిలో పరాకాష్ఠ నందింది. ములకట్లవారు కూడా—

"ఏ వృత్తిచేతనో జీవింత మనుకొన్న
నురిత్రాడు వృత్తి పన్నుండె నొండు
....
శివ శివా ! యిన్ని పన్నులు జేరి తుదకు
భారతీయులు నేడు దౌర్భాగ్యులైరి"

(పుట. 16.) అని పన్నుల విధానంవల్ల జాతి ఆర్థిక పరిస్థితి ఎంత దెబ్బతిన్నదో వివరిస్తారు. ఈ దౌర్భాగ్యస్థితి నుండి బయటపడాలంటే 'మూతిపై మీసముగల్గి, యన్యులిటు మీ జననిన్ కడగండ్లు మెట్ట సన్యాసులవోలె జూచుచు' (పుట. 22.) మౌనం వహించక మగతనంతో పురోగమించమన్నారు. నిర్భరమైన భావం, నిసర్గమైన ధారలతోపాటు కవిలో నిర్భీతి నిండుగా కనుపిస్తుంది.

ఝాన్సీరాణి :

ప్రథమ స్వాతంత్ర్యసంగ్రామానికి ప్రతిబింబమే విశ్వనాధ సత్యనారాయణగారి 'ఝాన్సీరాణి' కావ్యం. స్వాతంత్ర్యవీరుల రక్తాన్ని ఉప్పొంగేటట్లుచేసి ఊపిరి విడి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

దిన వీరనారీమణి ఝాన్సీరాణి. ఆమె సాహసం, ఆత్మాభిమానం, యుద్ధకౌశలం, వ్యూహ రచనాదక్షత స్వాతంత్ర్యయోధులకు ఆదర్శాలు కనుక విశ్వనాథవారు ఈ యితి వృత్తాన్ని చేపట్టివుంటారు. ఈ మహారాణి జీవితాన్ని కావ్యగతంచేసి జాతీయభావానికి 'బావుటా' ఎత్తారు విశ్వనాథవారు.

సంప్రదాయాభిమాన సంభావ్యులు గనుక ఝాన్సీని జగన్మాత వాహనమైన మృగేంద్రుని అవతారం అన్నారు. ప్రబోధ ప్రచార కావ్యాల్లోనూ కవితా విలువలను మరచిపోనివారిలో విశ్వనాథ వారగ్రగణ్యులు. భారతీయుల హస్తకౌశలాన్ని, ఆంగ్లేయుల హృదయకశ్మలాన్ని ఒక చిన్నపద్యంలో ఇమిడించి—

''ఇంత బరిణలోనే నిమిడెడు సన్నని
యారుబార చీర దారములను
బట్టి తీయునట్టి పనివాండ్ర బొట్టన
వ్రేళ్లు నరికినారు వీరజాతి'' పుట. 24.

అన్నారు. 'వీరజాతి' అన్న పదంలోని వ్యంగం అనంతం. ఆంగ్ల సైన్యాధి కారులు ఝాన్సీకోటలో చేసిన ఆగడాలను శిల్పాత్మకంగా—

''తనవంక నిర్భయంబునఁ జూచెనని యెంచి
యొకడె చిక్క భారతీయుని వధించె
క్రొత్త తుపాకి మ్రోగునో లేదోయని చూడ
నొకడు దొక్క భారతీయుని వధించె
....
అదివరకుఁ జంపి యెరుఁగని యత డొకండు
చంపు పెట్లుండునో చూడఁ జంపె నొకని'' పుట. 77.

అని 'పిల్లి చెలగాటాన్ని' నిరూపించారు.

దేశభక్తి హీనులైన కొందరు రాజులు ఆంగ్లేయుల్ని ఆదరించి వర్తకం చేసుకోడానికి అనుమతించిన దాని ఫలితమిది. అందుచేత కవి ''కృతజ్ఞత లేనట్టి జాతి'' అని ఆంగ్లేయుల్ని నిరసించారు.

స్వాతంత్ర్య దిదృక్షాంతరంగంతో రాణి పల్కిన పల్కుల్లో కవీ, కవికాలం కనుపిస్తాయి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"మఱియు స్వతంత్రభావ మహిమ క్రతువియ్యది యీ మహాగ్నిలో
నురికినవాడు దీన మరియున్ హతమౌటయె వెన్క కేగుటన్
సరణియె లేద యిందుబడిఁ జచ్చిన దుఃఖము తప్పిపోవు న
ట్ఘరమును లేవ కాలమయ పూరుష పౌరుష వహ్నివేదికన్" పుట. 80.

స్వాతంత్ర్యోద్యమాన్ని మహాయజ్ఞంగా భావించడం, ఆ ప్రయత్నంలో ప్రాణాలు విడిచినా పుణ్యమే ననడం కవికి ఉద్యమం యెడగల అభిమానాన్ని వ్యక్తం చేస్తుంది. జాతీయోద్యమ భావస్ఫోరకాలైన రచనలు చేసినవారిలో విశ్వనాధవారి కొక ప్రత్యేకస్థానం ఉంది. జాతీయోద్యమకాలాన అవతరించిన ప్రత్యక్ష ప్రబోధకావ్యాలలో 'ఝాన్సీరాణి' కావ్యం అగ్రగామిగా నిలుస్తుంది.

నవకాళి :

నవకాళియాత్ర మహాత్ముని జీవితగ్రంథంలో ప్రధానమైన అధ్యాయం. మత సామరస్యం లేక మానవుల్ని మానవులే కాల్చుకు తినేటప్పుడు మహాత్ము డనుభవించిన వేదన చెప్పలేనిది. సామరస్య ఉద్ధరణకై బాపూ చేసిన కృషే నౌకాళి యాత్ర. "అహింసా ధర్మోత్కృష్టాన్ని చాటే ఈ ఉపాఖ్యానాన్ని పద్యరూపాన పొందుపరచి"నవారు గురజాడ రాఘవశర్మగారు. భారత స్వాతంత్ర్య సంగ్రామంలో స్వయంగా పాల్గొన్నవారు. చెరసాలల్లో కూర్చుని కవిత అల్లినవారు. పాడి వినిపించినవారు. దేశీయుల్ని స్పందింపజేసినవారు.

మత మౌఢ్యానికి 'నవకాళి' ఎంతగా బలి అయిపోయిందో చెబుతూ—

"ఏమూలఁ గనుగొన్న నెముకల ప్రోవులే
తిన దిండి కానట్టి దీన జనమె
ఏ చక్కిఁ గనుగొన్న హృదయాలు కంపింప
హా! నాథ! యనెడి హాహారవములె
యే యింట దూరిన హీనస్వరమ్మునన్
బిడ్డలకై విలపించు జనమె
యే తావు జేరిన నెటు మెదల్పగ శక్తి
లేనట్టి యంగ విహీన జనమె
యొకట రెంటను గాదిట్టు లూరనూరఁ
జెట్టు గుట్టను, వింటింట, శిథిల దేవ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శమున, బయటను, నార్తనాదములు జెలగెఁ
గటకటా! యింక వీరి కెక్కడిది దిక్కు'' పుట. 6.

అని హృదయవిదారకంగా ఉన్న పరిస్థితిని చిత్రించారు. కసాయి గుండెలను వెన్నవలె కరగించిన గాంధీగారి జీవితంలో ఒకానొక ఘట్టాన్ని తీసికొని మతసామ రస్యాన్ని ప్రబోధిస్తున్నాడు కవి. మహాత్ముని యాత్రప్రభావం నెరపింది. అది రాఘవశర్మగారిలో కవితగా ఉరికింది.

విశ్వభారతి :

మహావాది వెంకటరత్నంగారి 'విశ్వభారతి' అనేకావ్యంలో భారతజనయిత్రి గాథ అనుసంధింపబడింది. వేదయుగాలనుండి ఆంగ్లదాస్యవిమోచనం వరకుగల కథ సంగ్రహంగా అలపించబడింది. వెలుగు చీకట్లతో విండిన తన కథను భారతమాతయే కవికి వినిపించినట్లు చిత్రించబడింది.

భారతభూమి దురవస్థకు కుమిలిపోయి "నీ దురవస్థ చూడ మది నీరగుచున్నది. కన్నతల్లీ! నీ వేదయుగాలగాథ వినిపింతువె మా యొక చిత్తశాంతికై" పుట. 0. అని కవి అడిగితే ఆమె "నా దురవస్థగాథ ఒక నాటిదా? చెప్పిన తీరునట్టిదా?" పుట. 16. అని అంటూ "చల్లని కన్నులు వేడి నీటికిం గుదురయిపోవ" వివరించిన దట.

స్వాతంత్ర్యసమరం వర్ణించేప్పుడు—

"ఖాదీ గట్టి 'స్వతంత్రభారతికి జై! గాంధికి జై' యంచు ఏ
కాదర్శంబున నా కుమారులు స్వరాజ్యశ్రీ జయోత్కంఠతన్
మీదై నిల్వగ, ఆంగ్లపాలకుల గుండెల్ జాటి పిచ్చెత్తి, హిం
సాదౌష్ట్యంబులు రాశివోసిరి; అహింసా యుద్ధరంగంబులో'' పుట. 84. అని ఆవేశపూరితంగా పలుకుతారు.

ఈ కావ్యంలో సందర్శనము, నివేదనము, వేదయుగము, అహింసాజ్యోతి, దావ్యరేఖలు, త్రిలింగశోభ, ప్రతాపదీప్తి, శివప్రభ, ఆంగ్లదాస్యము, భారతవీరలక్ష్మి, అహింసాసమరము, శుభోదయము అన్న శీర్షికలక్రింద స్వాతంత్ర్య సంగ్రామచరిత్ర అంతా సంక్షిప్తంగా చోటు చేసికొన్నది. కొన్ని ముఖ్యమైన ఘట్టాలనుమాత్రం ఎన్నుకొని సూత్రం తెగకుండా భారతచరిత్రను అందించారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అగస్టు విప్లవములో ఆనందరాయలు :

పిల్లా వెంకటరత్నకవి వ్రాసిన ఈ కావ్యానికి 1942 అగస్టు విప్లవం ప్రేరేపణ. ఈ అగస్టు విప్లవఘట్టాన్ని ఐదువేల పద్యాలలో వ్రాసినారు. కాని "చేతుల్ గట్టుక దేవురించుటలు....మూతుల్ నాకెడి స్తోత్రముల్ గిలికి వైభోగమ్ము నాశింపక" పోవుటచేత ఆ కావ్యం మొత్తం అచ్చు కాలేదు. ఏదోవిధంగా కష్టపడి 1958 లో ఒక భాగంమాత్రం అచ్చువేశారు కవిగారే.

'Forum' అనే పత్రిక 1942 అగస్టు విప్లవంలోని వీరులగాథ లన్నింటినీ ఆంగ్లంలో ప్రచురించేది. ఆ గాథలలోనుండి ఒకగాథ నెన్నుకొని వెంకటరత్నంగారు కావ్యం వ్రాసినారు. ఆనందరాయలనే ఒక యువకుడు విద్యార్థులను విప్లవానికి తయారుచేయడమే ఇందులోని కథ.

ఆంగ్లేయులకు భారతీయులకు ఉన్న తేడా వర్ణించిన ఈ క్రిందిపద్యం తెల్లవారి జాత్యహంకారానికి చిహ్నంగా నిలుస్తుంది—

"ఈ దేశపుం జాతి కిచట భత్యము లేదు
సీమలో బట్లరు, సింహ మిచట
ఇచట మేధావంతు లిగురుటాకులు మేయ
మత భాష లెరుగని యతడు జెడ్జి
సీమలోం జెప్పులు దోమువానికి నిట
వేల రూప్యమ్ముల వేతనమ్ము
అట కార్మికుడుగ రూప్యము దెచ్చుకోపి
వాడిచట జిల్లాను పాలించు నేత" పుట. 5.

తమ దేశంలోనే భారతీయు లెంతటి హైన్యస్థితి ననుభవిస్తున్నారో స్పష్టం చేయబడింది. "వార్థా విప్లవద్వారమున ఉదయించి, గాలివాన అయి, శాసనతరువ్యూహాన్ని ఊగించి ఆంగ్ల దశాచక్రాన్ని అల్లిలార్చిన" అగస్టు విప్లవస్వరూపమంతా ప్రోదిచేసుకున్న కావ్యమిది.

"తందోప తందములుగా
జెండాలబూని గాంధి జేజేయనుచు
ద్దండ నభస్వవిత ప్రజా
తండము సత్యాగ్రహమ్ము తరలించి" పుట. 28. న సన్నివేశాలను

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కన్నుల్లో నిలిపి జాతికి ఒక కథారూపంలో విప్లవలక్ష్యాన్ని ప్రబోధించడం జరిగింది. ఆ మహోన్నతకావ్యం మొత్తం వెలుగు చూచినట్లయితే, ఆత్మకథ, మహాత్మకథ మొదలైన మహాకావ్యాల సరసన నిలిచేది.

భారత స్వాతంత్ర్య సంగ్రామము:

ముదిగొండ వీరభద్రమూర్తిగారి 'భారత స్వాతంత్ర్య సంగ్రామము' వీరరస ప్రధానకావ్యం. ఇటీవల వ్రాయబడినా 1857 లో జరిగిన ప్రథమ భారతవిప్లవాన్ని ప్రధాన యితివృత్తంగా స్వీకరించడంవల్ల ఇక్కడ స్పృహణీయమౌతుంది.

కథ 1857 నాటిదైనా కవిత్వంలో స్వాతంత్ర్యోద్యమకాలపు ఉద్వేగం కనిపిస్తుంది.

"పొలముల బనిజేయు పొలతుల పాట స్వా
తంత్ర్య సుస్థాపనార్థమ్ము బాట
పసిపిల్లలకు నిద్రఁ బట్టించు తల్లుల
జోల పాట పరాక్రమాల మాట" ద్వి. వ. 68.

నిజంగా ఇది కథాకాలంనాటి స్థితికాదు. ఆనాటికి ప్రజల్లో రాజకీయ చైతన్యం తరగలెత్తలేదు. 1930 తర్వాతనే మారుమూలలకూ స్వాతంత్ర్యోద్యమ జ్వాలలు ప్రాకినాయి.

సహాయనిరాకరణోద్యమం అయోధ్యలో అనాడే నెలకొన్నదన్నారు.

"…. …. వీరికి బండిని గట్టువాడు కా
నీ వెల నిచ్చినన్ సరుకు నిచ్చెడు వాడునుగాని లేడయో
ధ్యావృతగ్రామ సీమల సహాయ నిరాకరణోద్యమాస్థలిన్" ద్వి. వ. 60.

ఇది స్పష్టంగా పెదనందిపాటి సహాయ నిరాకరణోద్యమ ప్రభావమే. అధికారులకు పచ్చి మంచినీళ్లకూడా ఇవ్వడానికి ఎవరూ ముందుకు రాలేదు. మనసబుగారెల్లెక్కడంటే ప్రతివాడూ ముందుకుపోయి విచారించుకోవనే వాళ్ళేనట.

భావినాయకుల్ని అర్థమూలకంగానూ, శబ్దమూలకంగానూ సూచించి వీరభద్రమూర్తిగారు తమకు నాయకులపైగల గౌరవాన్ని వ్యక్తం చేసుకున్నారు.

"తపుణమ్మియ్యది వాలునైన యది చేతన్ జాలనే నూరు వ
త్సరముల్ కావలెనో సుమారు మన స్వాతంత్ర్యమ్ముకై యే మహా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పురుషుం డుద్భవమొంది రావలెనో యీ భూమాత చేసంకెలన్
ఎగురన్ గొట్టగ కూడగట్టుకొని యీ విశ్వప్రజానీకముల్'' (ప్ర. ప. 41.)

అన్నమాటల్లో ఆ మహాపురుషుడు మహాత్మగాంధియే నని తెల్పినట్లయింది.

" .... తండ్రికిం దగు
తనయు డతడు తాదృశుండె తగు జవహరుడై
మన నేలు పరుల పాలిటి
కని పలికిన .... '' షష్ట. ప. 64.

ఇక్కడ శబ్దమూలకంగా నెహ్రూను ధ్వనింపజేశారు. ఈవిధమైన రచనకు ప్రోద్బలం కవిమీద నాయకులు వేసిన ముద్రే.

ఆంగ్లేయులు ఈ దేశానికి వచ్చినప్పటినుండి జరిగిన గ్రంథమంతా కావ్యంలో చోటు చేసికొన్నది. నాటికి వెల్లివిరిసిన స్వాతంత్ర్యచైతన్యాన్ని "శివమెత్తినట్లు అయి యదరి నాడు కురియుచున్న జెజాగుండ్ల సరకుగొనక'' (ప్ర. ప. 82.) అనీ ''నేదెల్లెడలం బ్రజాహృదయమందే యుద్యమాపేక్ష తోచినదయ్యా'' (పంచ.ప.86.) అని చెబుతారు.

వీరరసాత్మకమైన విప్లవము, యుద్ధములతోపాటు సర్వజనామోద యోగ్యమైన అహింసాస్త్రాన్ని సంధించే మహారథుడు దేశంలో జన్మించి భారతమాత సంకెళ్ళను ఛేదిస్తాడని, విప్లవము, హింస, యుద్ధము పరివర్తనకు, స్వేచ్ఛాప్రయత్నానికి ప్రథమదశ అని, అహింస, శాంతి కాముకత్వం దానికి అంతిమదశ అని కవి చేసిన సూచనలు ఉత్తమమైనవి.

స్వాతంత్ర్యప్రబోధం చేసే కావ్యాల్లో ఇంకా కలగ సత్యనారాయణగారు వ్రాసిన 'స్వరాజ్యశంఖు' (1931) వేదాంతం వెంకటసుబ్రహ్మణ్యశర్మగారు రచించిన 'శాంతి సంగ్రామము' (1931); శృంగవరపు సీతారామాచార్య ప్రణీతమైన 'స్వరాజ్య జెండా' మొదలైనవి చాల ప్రశస్తి వహించాయి. ఈ మూడుపుస్తకాలు ప్రభుత్వ నిషేధమనే బహుమానాన్ని పొందాయి. దానినిబట్టి వాటిప్రశస్తి సులభంగా ఊహించవచ్చు. ఇవేకాక దంతుర్తి సుబ్బరాయుడుగారి 'దేశోపదేశము': మత్తాల జయరామయ్యగారి 'మహాత్మ విజయయాత్ర'; యస్. సత్యనారాయణగారి 'స్వరాజ్యసాధనములు'; నందివాడ వెంకటరత్నంగారి 'ఆందోళనము' మొదలైన కావ్యాలెన్నో ప్రబోధాత్మకాలైనవి ఉన్నవి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

5-4 అస్పృశ్య నిరశన సంబంధ కావ్యాలు

భగవంతుని సన్నిధిలో కులప్రసక్తి లేదన్నది క్రొత్తసిద్ధాంతం కాదు. కాని సాంఘికచైతన్యందృష్ట్యా వర్ణవ్యవస్థను నిరసించడం ఈ యుగంలోనే ప్రారంభ మైంది. గాంధీగారు ప్రాణంపోసిన ఉద్యమాలలో అస్పృశ్యనివారణ మొకటి. పంచములుగా, అస్పృశ్యులుగా, శ్వపచులుగా హిందూసంఘంచేత నిరాదృతులైన వారికి 'హరిజను' లనేపేరు రూఢ మొనర్చింది గాంధీగారే. తెలుగుదేశంలోని నవ్య కవులు గాంధీగారి అస్పృశ్యతా నివారణసిద్ధాంతాన్ని కావ్యాలద్వారా ఉద్ఘోషించడానికి పూనుకున్నారు. వర్ణవ్యవస్థను ఎదురుతిరిగారు. గుణాన్నిబట్టి గాక కులాన్నిబట్టి మానవుల హెచ్చుతగ్గులను నిర్ణయించేవ్యవస్థను నిరసించారు. కడజాతివానికి సంఘం చూపిన నిర్దాక్షిణ్యానికి ఎదురుతిరిగి కావ్యాలరూపంలో సవాలు చేశారు.

నిరుద్ధ భారతము :

మంగిపూడి వెంకటశర్మగారి 'నిరుద్ధ భారతము' (1915) అనే కావ్యం అస్పృశ్య నివారణాన్ని ప్రతిపాదించిన ప్రథమ పద్యకావ్య మనవచ్చు. ఒకజాతిలోనే ఒకవర్గాన్ని బానిసలుగా చూచినప్పుడు ఆ జాతిమొత్తం స్వతంత్రత కనర్హమౌతుందన్న విశ్వాసం వున్నవారు మంగిపూడివారు. అధికులు, నీచులు అన్న తరతమ భావం రాజ్య మేలినంతవరకు జాతి కలిసి శ్రమించడం కల్ల. శరీరంలోని అవయవాలన్నీ సమష్టిగా సహాయపడినప్పుడే కార్యసిద్ధి. ఏ అవయవాన్ని బంధించినా శరీరానికి చైతన్యం వుండదు. ఈ సిద్ధాంతాన్నే సంఘాన్ని కన్వయించి—

"జాతికి వెన్నెముక యనందగు నంత్యజాతులను సంఘ
మునకు దూరముచేసి, మనకు గానివారినిగ జేసికా
నుటకన్న యాత్మహత్య వేరొండు లేదు"[1] అని చెప్పగల్గినారు.

భరతఖండము నిరుద్ధము (నిరోధింపబడినది.) ఆ నిరుద్ధము తొలగించి నంఘాని కాయువుపట్లు గ్రహించి వాటిలో ప్రాణాలు పూరిస్తేనేగాని సత్వం చేకూరదు. అందుచేత భారతసంఘం సంస్కరింపబడాలి. అట్టి సంస్కరణోద్యమాన్ని సాగించి సాధించినవారిలో శర్మగారు అగ్రగణ్యులు. గాంధీజీ అస్పృశ్యతానివారణ శంఖారావం వినిపించకపూర్వమే వీరాపనికి పూనుకొని—

"పంచములార ! యంతరిత భవ్యగుణోత్కరులార ! గర్వితో
దంచితశక్తులార : యసమర్థులె మీరలు ! గొర్రెమందలో

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వంచితమై చరించు వల వ్యాఘ్ర కిశోరము రీతి బూర్తిగా
వంచితులైతి రాత్మ బలవై ఖరి నెంచుడు; మేల్కొనుం డికన్''

అని ఆత్మస్థైర్యాన్ని నూరిపోశారు. ఊరక హెచ్చరించడంతో ఊరట కలుగదు. అందుచేత అధికారిక పచస్సులనుచూపి ఆత్మవిశ్వాసాన్ని ప్రేరేపింప ప్రయత్నించారు.

మనువు 'నాస్తితు పంచమ' యంచు మున్నె నిర్ధారణచేసి చెప్పెను''— గీతప్రమాణమేగదా''[4] అన్నారు—

''మాలలట, పంచములటంచు, మాదిగలని
శ్వపచులని, చెప్పగారాని వారటంచు
మరియుఁ జండాలురని తోడి మానవులను
దరిమివేయుట సాంఘిక ధర్మమగునె'' ప. 4.

అంటూ ఇంకా చారిత్రక పౌరాణిక ఆధారా లెన్నింటినో చూపి 'మాలమాది గలను' దూరంగా ఉంచినవారిని దురిపివేశారు. వాల్మీకి నిషాదుడే, వ్యాసుడు నిమ్న జాతివాడే, పరాశరుడు మాలదానికి బుట్టి బ్రహర్షి అయ్యాడు, వశిష్ఠుడు మాలెతను (అరుంధతిని) పెళ్లాడాడు. అని అందరి బ్రతుకులు బట్టబయలు చేశారు.

ఇవన్ని పుక్కిటి పురాణాలని నిరసిస్తారని ''బుద్ధదేవుడు గురుడై మాలవి లాలింపడె?'' (ప. 48.) అశోక చక్రవర్తి భిక్షువులగు పంచములను భక్తిపూర్వక ముగఁ బ్రార్థించి పూజించి గౌరవించలేదా? (ప. 49). ఇంతదూర మేల మేటి పల్నాటి కిరీటమైన బ్రహ్మనాయడు గోసంగి పడుచునందు గొడుకులను గాంచడే? (ప. 35) కాబట్టి జననంబుజేతఁ జూచిన జనులెల్లరు 'గూడ నేక జాతియె' (ప. 70.) అని నిర్ధారణ చేశారు.

అనాగరికులని ఆలోచించినా వారిని నాగరికులుగా తయారుచేయవలసిన బాధ్యత అగ్రజాతులదే నన్నారు. ''మాలల భావికాలదశ మాన్యతరంబు మహోన్నతంబునై గాలెదు'' (ప. 123.) నని ఆనాడే భవిష్యత్తు నూహించిన ద్రష్ట ఆయన.

కావ్యం రెండోభాగంలో అస్పృశ్యులు తామే ప్రత్యక్షంగా అగ్రజాతుల వారిని వేడుకొన్నట్లుగా రచించారు. ఈ భాగం కరుణ రసోద్దీపనమైనది. మనిషిలోని మానవతను స్పృశించి సానుభూతిని సంపాదించడం ఇందులో ముఖ్యంగా గోచ రిస్తుంది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"కుక్కల కంటెఁ దక్కువ వారమైతిమా
మమ్మ మీవాడల మసల నీరు?" ప. 2.

....

"దీనజనులము! మేము మీ దేశజులము
ఆదివారము మీకు; మీ సోదరులము
పతితులైనాము; మాదు దుర్గతి దొలంచి
జ్ఞాన ధనమిచ్చి మము బ్రోవఁ బూనరయ్య" ప. 1.

అని దీనంగా నివేదించుకున్నట్లు వ్రాశారు. ప్రతిపద్యమూ కవి మనస్తత్వానికి ప్రతిబింబమే. నాటి సంఘస్థితిని, భావి చైతన్యస్వరూపాన్ని గ్రహించి రచించిన ఈ కావ్యం అస్పృశ్యతా నివారణోద్యమానికి ఎగురవేసిన పతాక అనవచ్చు.

"కవిత్వపాటవ మెట్లున్నను, దేశకాల లక్షణముల ననుభవించిచూచి లోతుల గుర్తెరిగి వ్రాయువాడగుటచే మంగిపూడి వెంకటశర్మ నెంతయు నవీన దివ్యాంధ్ర కవితా సూత్రధారువిగ బ్రశంసించెదను"[45] అని అన్నారు పురాణం సూరిశాస్త్రిగారు.

గబ్బిలము :

అస్పృశ్యుల ఆక్రందలను అక్షరరూపం సిద్ధింపజేసిన మహాకవి జాషువా. 1930 నుండి, స్వాతంత్ర్యోద్యమ ప్రభావంవల్లా, గాంధీగారి ప్రభావంవల్లా మానవత మూర్తీభవించే రచనలు సాగిస్తూ వచ్చినవాడు జాషువా. ఉదాత్త భావుకత, గాంభీర్యం, విజ్ఞత, ప్రసన్నత, అన్నింటినీ మించిన మానవత గూడుకట్టుకున్న కవి. తెలుగు పలుకులకు వెలుగు జిలుగులు చెక్కినవాడు. తాను చీకటిలో ఉండికూడా పరుల పంచలకు దివ్వియనెత్తిన పరోపకారి ఆయన. పీడితమానవుల కన్నీటి గాథలకు కావ్యత్వం కల్పించి జాతిని కదిలించినవాడు.

ఆనాటి సాంఘికస్థితిని, ఉద్యమబలాన్ని అవగతం చేసికొని ఆలోచనలకు లోచనాలు సృష్టించి, ఆవేదనకు నడకలు నేర్పి ఆంధ్రజాతి కర్పించిన ఆదర్శకవి జాషువా. పుట్టినప్పటినుంచీ ఎటుజూచినా అగ్రకులాల అన్యాయం పంజావిప్పి కబళింప యత్నిస్తుండే ఆ దెబ్బలి బొబ్బల నెదిరించి నిలిచి తనజాతికి సింహాసనం లేకపోయినా చిన్న పీటయినా వేయించాలని బాధపడ్డాడు. అందుకోవాలనుకున్న మర్యాదను రాబందులు తన్నుకుపోతుంటే, జాలిగా దైన్యగీతాలాలపించి మనసుల నాకర్షించాడు. కలంలో కన్నీళ్ళు నింపి కఠినాత్ముల్ని కరగించడానికి పూనుకొన్నాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆయన 'గబ్బిలము' కావ్యంలో పై దుస్థితినంతా నిశితమైన వ్యంగ్యంతో ఎత్తిచూపాడు. కాళిదాసు మేఘసందేశాన్ని మనసులో ఉంచుకొని చేసిన రచన ఇది. మేఘసందేశంలో కథానాయకుడు పంపించింది ప్రణయ సందేశం. ఈ కావ్యంలో కథానాయకుడు పంపింది హృదయగత ప్రళయసందేశం. యక్షునికి శిక్ష ఒక సంవత్సరమే. కాని ఈ కథానాయకునికి శిక్ష "ఆజన్మాంతము, తరతరములు, దీని కవధి లేదు."[46] యక్షుడు మన్మదాగ్ని తప్తుడు. జీర్ణకుటీరంలో జీవించే అస్పృశ్యునకు నిరంతరం దర్శనమిచ్చేది గబ్బిలమే కనుక సందేశహారిగా దాన్నే గ్రహించాడు.

అస్పృశ్యత రూపు మాయనంతవరకు భారతజాతికి స్వాతంత్ర్యార్హత లేదని గాంధీగారి ఆవేదన. అదే వేదనను హృదయవిదారకంగా జాషువా—

"వాని నుద్ధరించు భగవంతుడే లేడు
మనుజుడెట్లు వానిఁ గనికరించు
వాడు చేసికొన్న పాపకారణమేమి
యింతవరకు వాని కెరుక లేదు"

అంటారు. గుండెను పిండేమాటలు, మాటలు కావవి, అగ్రజాతుల అహంకారాన్ని బదాబదలుగ చీల్చిన బాకులు. పేద మొర వినిపించడానికి పూనుకున్నా ఆంధ్రుల ఔన్నత్యానికి అంజలి ఘటించాడు. ఉన్న అవకాశంలోనే కన్యాకుమారి నుండి కైలాసంవరకు దేశాన్ని, గత వైభవాన్ని స్మరిస్తాడు.

గబ్బిలము కైలాసానికి సందేశాన్ని తీసుకొని వెళ్ళినందుకు ఫలితంగా కొన్ని మార్పు లొచ్చాయని సంతృప్తి పడినాడు.

"వాని సందేశఫలితముగా నాల్గు మూలల నుండి ప్రసన్న వాయువులు వీవ సాగినవి. దేవాలయప్రవేశం, హరిజనోద్ధరణమని గాంధీదేవుని చరకా ఝూంకారము శ్రవణ శుభంగా గానము చేసినది...."[47] అంటారు.

దీనిలో అరుంధతీ సుతుని నిరాశాకాశంలో ఆశాతటిల్లతలు మోసులెత్తినాయి. చిరకాల దాస్యక్లేశాన్ని మరచిపోయాడు. గబ్బిలం తిరిగి దర్శనమిస్తుంది. ఈతూరి భారతజాతిలో నిండిన అనైక్యత, స్వార్థత, లుబ్ధత మొదలైన చింతా సందేశాన్ని చెప్పుకుంటాడా పేద మానవుడు.

'గబ్బిలము' రెండోభాగంలో కవి అనేకవిషయాలను స్పృశించారు. అయినా నిమ్నజాతి ఉద్ధరణ అడుగడుగునా తొంగిచూస్తుంది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

 Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"నిమ్నజాతుల కన్నీటి నీరదములు
పిడుగులై దేశమును గాల్చివేయుననుచు
రాట్నమును దుడ్డుగట్టి కరాన బూని
దెసల దోలెంచె గుజరాతి ముసలి సెట్టి"—ప. 3.

మహాత్ముని ఆశయం చెప్పబడింది. స్వదేశీ వస్త్ర స్వీకరణంలోని శక్తిని అలంకారికంగా—

"వడుకు నూలుచేత బగ్గాలు పేనించి
దొడ్డ మృగయుడుచ్చు లొడ్డినాడు
తగులుకొనునా? లేక తప్పించుకొను నొక్కొ-
స్వీయరాజ్య మనెడు సింహరాజు"—ప. 4.

ఆశయం ఫలించిందనడానికి కాలమే సాక్ష్యం.

దౌర్జన్యం రాజ్యం చేసేరోజులు దాటిపోయినవి. బలవంతులు బలహీనుల్ని అణగద్రొక్కే పాడుకాలం లయించాలని కోరుకుంటారు.

"బుట్టిగల గాంధి యుగమిది
కట్టులు ఖడ్గంబు లేలగా లేవు ప్రజలకా"

ప్రత్యక్షంగా జాతీయోద్యమ సమర మహితోత్సాహ ప్రతిధ్వానాలు వినిపించి నాల్గ జాతులవారిని జాగృతం చేశారు. "ఓటమిలేదు నాయతన మూరకపోదు తుపానువోలె నా మాటలు మా మహేశ్వరుల మానసముం గదలించుతీరు" వన్న ప్రగాఢ విశ్వాసం కనుపిస్తుంది.

అస్పృశ్య నివారణాప్రయత్నమే జాషువా ప్రాణం. అందుకై అనవరతం కృషి సల్పిన గాంధి ఆయనకు దైవం. అందుచేతనే ఏ కావ్యం వ్రాసినా ఆయన భావాలు ఈ మహోన్నతలక్ష్యాలను దృష్టిలో పెట్టుకొనే సాగాయి.

అనాథ :

జాషువా వ్రాసిన 'అనాథ' కావ్యంకూడా అస్పృశ్య నివారణయత్న సంబంధమైనదే. సలసలక్రాగి చిందిన కవి కన్నీటిబిందువు కావ్యరూపం వహించింది. ఆకలితో నకనకలాడే బిడ్డల్ని ఊరడించలేక, ఏడ్చే ఓపికలేక పిల్లల్ని వెంటబెట్టు కొని బయలుదేరింది, ఒక అనాథ. ఎందరో ఈసడించుకున్నారు. ఏ ఒకరిద్దరో

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పిడికెడు అన్నం రాల్చారు. ఒక 'షోకిలా' తన త్రొక్కుడుబండిని (బై సికిల్) ఆమెమీద పడవేస్తాడు. దారినపోయే సంసారొకడు జాలితో ఆమెను వైద్యుడింటికి చేరుస్తాడు. పిల్లలను అనాథశరణాలయంలో ప్రవేశపెడతాడు. అనాథ మెల్లగా తేరుకొని మగబిడ్డల్ని అనాథశరణాలయంలోనే వుంచి, ఆడపిల్లను తీసికొని వేరే ఊరికి బయలుదేరింది. జడివాన పట్టింది. చలిలో, ఆకలితో ఒకపంచలో తల దాచుకుంది. ఇంటి యజమానుడు తరిమికొట్టాడు. కాని అతని భార్య ఆమెను ఆదరించి బొక్కెడు కూడు పెడుతుంది. ఇదీ కథ

ఈ అనాథ మాల పనిత. ఆమెకథను జాషువా తీర్చిన తీరు హృదయాలను పిండివేస్తుంది. నుదట పంగనామాలు పెట్టి మొలకు పట్టుపంచెలు కట్టి పెండ్లి భోజనానికి పోయేపెద్దలు ఆ పేదరాలిని చూపి—

"ఎదగా బొమ్మని చీదరించుకొనగా - బుడుతలు తా
నును తొలగుచు" త్వరగా దాటిపోయినదట.

సైకిలుక్రింద పడినప్పుడు ఆదరించిన మహాత్ముణ్ణి చూచి అమ్మలక్కలంతా ఆయన భార్యతో—

"ఓ లలన! నీ మగండొక
మాలది పడిపోవ నంటి మైల పడియె"—పుట. 19.

అని ఎక్కలు చెపుతారు. పైగా "ముక్తి కలుగునె మాలల(బులిమికొనిన" అని ఆ మహాత్ముడికి నరకాన్ని ప్రసాదించారు. అతనిభార్య శివమెత్తినట్లు మగని నిలవేసి "రావల దింటిలోనికి నావల నిలుచుండి స్నానమాడు" దని ఆజ్ఞాపించింది. అప్పు డాతనిలో ప్రవేశించి కవి చెప్పినమాటలు జాతికి కనువిప్పు కల్గిస్తాయి—

"మాలవాని పిల్లల కడగండ్లు సూచి బహుళంబుగ(
ద ప్తమునందు నా మనోజలజము మైలవడ్డ దది
స్నానము చేసెనె?"—పుట. 21.

ఇది కవిప్రశ్న. కావ్యం చివరలో అనాదను ఆదరించిన ఇల్లాలు కూడా—

"ధర్మువునకును గలుగునే కులవివక్షతయు" అన్నది జాతిని కవి ప్రశ్నించుటగా గుర్తించవచ్చు. అంటరానితనాన్ని దయనీయమైన కథలో పొదిగి నరనరాలను ప్రవిలింపజేశారు. మానవత్వాన్ని మహోన్నతశిఖరాలకు తీసుకపోయారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆదిమాంధ్ర :

క్రియారహితమైన బోధలు ఒక్కొక్కసారి ఉపకారంకన్నా ఎక్కువ అపకారమే చేస్తుంది. ఒకజాతి అభ్యున్నతి ఆ జాతి చర్యలమీదనే ఆధారపడివుంటుంది. స్వశక్తిపై నిలబడి గౌరవం సంపాదించుకోమని వెలగల సుబ్బారెడ్డిగారు ఈ కావ్యం ద్వారా పంచములకు ఉద్బోధ చేశారు. పరుల తప్పులు వ్రేలెత్తి చూపడంకన్నా ప్రతిభాసమన్వితులైన మీ ప్రగతికి మీరే పాటుబడవని ధైర్యం చెప్పడమే ఈ లఘు కావ్యంయొక్క లక్ష్యం.

ఒక కులం అభ్యున్నతి పొందాలంటే విద్య, ధనం అవసరం. హరిజనులు ఈ రెంటినీ అందుకోలేనిస్థితిలో ఉన్నారు. అందుచేత కవిగారు వారికీవిధంగా కర్తవ్యం బోధించారు.

> "ముందు మీ సంఘ మందుండె మూర్ఖు విడువ
> విద్యకై శ్రద్ధ బూనుడు వేగ మీర
> నదియె మిమ్ముద్ధరించును నరయ ధరణి
> వేరు సాధన మిక లేదు వెదకిచూడ"

సత్యానికి సన్నిహితమైన సిద్ధాంతాన్ని ప్రతిపాదించి కవి నిమ్నజాతి ఉద్ధరణానికి పూనుకున్నట్లు కన్పిస్తుంది.

అస్పృశ్యుల విజ్ఞప్తి :

అస్పృశ్యతా నివారణాన్ని ప్రబోధించే చక్కని పద్యకావ్యాలలో కర్ణ వీర నాగేశ్వరరావుగారు రచించిన "అస్పృశ్యుల విజ్ఞప్తి" (1936) ఒకటి. హిందూజాతి సర్వాంగీణమైన అభ్యుదయానికి నిమ్నజాత్యుద్ధరణం శరణ్యమంటారు. తెలిసో తెలియకో ఒకడు తప్పుచేస్తే దాన్ని సవరించవలసిన బాధ్యత జ్ఞానవంతులమీద ఉంటుంది. "దుష్కర్మకులోనై మత తత్త్వాన్ని మఱచి తిరిగేవాణ్ణి మనవాళ్లు అస్పృశ్యులంటున్నారు. అటువంటివారిని సక్రమపద్ధతికి తెచ్చేభారం మనదే"[48] నన్నారు. కవి ఆ పేదలపక్షాన నిలిచి, అగ్రజాతులవారిని

> "శునక సూకరములనెల్లఁ జనువులోడ
> సాకెదరు మది రిసుమంత శంక లేక
> అట్టి మృగములకంటె మమ్మధికముగను
> హీనులం జేసినారె? విజ్ఞానులార" (పుట. 5.) అని ప్రశ్నించారు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అగ్రజాతుల్లో కొందఱు జ్ఞానసంపన్నులమని విఱ్ఱవీగుతుంటే వారిని నిలదీసి—

> "సమత తెలుపని గ్రంథముల్ చదువనేల
> సత్యమెరుగని వట్టి యాచారమేల
> దయను గాంచని వట్టి మానవత్వం బదేల" పుట. 7.

అని మానవత్వాన్ని గుర్తు చేశారు. కూపస్థ మండూకాల్లాగా కుమిలిపోయేవాణ్ణి దరిజేర్చి సంస్కృతిపరుణ్ణిగా తీర్చి దిద్దవలసినబాధ్యత వుంది. ఆ పని చేయవలసింది అగ్రజుడు. అస్పృశ్యుల తప్పిదం లేదనేసంగతిని చక్కగా నిరూపించిన కావ్యం ఇది.

కన్నీటి కబురు :

జి. జోసపుగారి 'కన్నీటి కబురు' అనేకావ్యం నిజంగా అస్పృశ్యులకన్నీటి కబురే. పేదల గుండెల బరువును దించివేయమని కవి పడినవేదనకు ప్రతిరూపం. కట్టమంచి రామలింగారెడ్డిగారిచే మెప్పు పొందిన కవి.

"His works display mastery of language and technique and also fine powers of imagination ... ... in respect of matter and of its style, this poem must rank as a classic." [49]

'పూలవాడ' అనే ఊరిలో పుట్టిన ఒక పేద మాదిగవాని కథ.

> "పూలవాడ'ను తన రాజ్యభోగ మహిమఁ
> జెన్నలరజేపి, యినుప గజ్జెలను గట్టి
> కాలు మబ్బుల తెరలలోకంబు.జేరి
> ప్రీతి నటియించి నగును దారిద్ర్యదేవి" (పుట. 2.)

దారిద్ర్యదేవతే కాదు. క్రోధంతో రోగాల దేవతకూడా అక్కడే స్థిరనివాసం ఏర్పరుచుకుందని హృదయవిదారకంగా వర్ణిస్తారు. కథ అందించబోయే కన్నీటి కబురుకు బీజావాపనం జరిగింది.

పూలవాడలో 'దిబ్బడు' అనే పెద్ద మాదిగ వుంటాడు. అతనికి రాయలు అనే కొడుకు. రాయలకు చదువు చెప్పించుకోవాలనే కార్క్ష కలిగింది తండ్రిలో. ఒక బ్రాహ్మణుడు పొలం వెళ్ళేసమయంలో దారిలో కాచుక కూర్చుని దిబ్బడు ఆయన పాదాలపై బడి కొడుక్కి చదువు చెప్పమని ప్రార్థిస్తాడు.

> "మంచి కాన్కతోపాటు చర్మంబుగోసి
> పాదరక్షల నర్పింతు" (పుట. 7.)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నంటాడు. కాని ఆ బ్రాహ్మణోత్తముడు మండిపడి తొలగిపొమ్మంటాడు. ఈ సన్నివేశకల్పనలో కవి అస్పృశ్యుల కెంతటి అవకాశ హీనత ఎదురవుతుందో తెలిపాడు.

రాయలు పెద్దవాడౌతాడు. ఎన్నోకష్టాలు పడతాడు. తినడానికి తిండిలేక, గంపెడంతసంసారాన్ని బతికించలేక, ఆ వూళ్లో నిలువలేక భార్యా, ఏడుగురు పిల్లల్తో దారి పడతాడు. నడిచి నడిచి ఒక అడివిలో అందరూ పొమ్మసిలి పడిపోతారు. ఆ పరిస్థితిలో ఏదైనా మృగం తినేసి పుణ్యం కట్టుకుంటే బావుండుననిపిస్తుంది. కవి ఇక్కడ అంటాడు—

"వన్యసత్త్వంబు లెవ్వేని వారి దరికి
జేరకుండెను, మును లిండ్ల జెప్పరాని
వారి నంట దోషంబను పలుకు లెపుడు
నాలకించిన కతనఁ గాబోలు నిజము"

అని. కడుపులో ప్రేవులు చుమ్మలు చుట్టుకొనిపోయే మాటలు. తర్వాత ఇల్లాలు మరణిస్తుంది. శవాన్ని వదిలి శవాలవంటి పిల్లల్ని వెంబడేసుకొని మరోవూరు చేరతాడు. జోరున వర్షం ప్రారంభమైంది. ఒక మట్టి గోడచాటున ఒదిగి కూర్చుంటారు, నానినానివున్న ఆ గోడ పునాదులతోసహా కూలి మీద పడుతుంది. ఆరుగురు పిల్లలు ఆహూతవుతారు, తానూ ఒక్క ఆడపిల్లతప్ప. ఆ పిల్లల శవాలను దగ్గరలోవున్న స్మశానానికి చేరుస్తాడు. ఇక్కడ స్మశానవర్ణన జాషువా వ్రాసిన 'శ్మశానవాటిక' తో తులతూగుతుంది. చివరకు తనపిల్లల్ని శ్మశానంలో పూడ్చడానికికూడా నోచుకోడు రాయలు. 'అగ్రజన్మ లటకెంతో మంది యేతెంచి వల్దని, మీకిచ్చట తావులేదని ఒకే దండించి రుగ్రార్భటిన్''.

మృత్యువు అతణ్ణి కబళించడానికి సన్నద్ధమైన స్థితి—

"నాలిజచ్చిన నరముల నట్టనడుమ
నల్లఁ ద్రావుచు మృత్యువు నక్కి నక్కి
పొంచి రోజొక వేష మెత్తించుచుండెఁ
గీడు తనకేమి తాఁ గలిగించినాడా?" (పుట. 50.)

ఇటువంటి పద్యం ఒక్కటి వ్రాసినా చాలన్నట్లు వుంది. పరహృదయాన్ని కదిలించి కన్నీరు తుడిపించేలక్షణం అమితంగా కనుపిస్తుంది. రాయలకు మరణం ఆసన్నమయింది. కుమార్తె దుగ్గను కవుగిటజేర్చి 'కన్నీటి కబురం' డిస్తాడు. తమ జాతి అభ్యున్నతికి కృషిచేసే మహాత్ముని 'ఒక నూల్పోగునఁగట్టి దేశముల నెంతో శౌర్యధైర్యాల జంకక శాశించు ధరాతలేంద్రుడు'గా భావిస్తాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"గాంధివలెఁ బోరులాడెడు ఘను లనేకు
లుద్భవించి దేశముల మహోగ్రులగుచు
బోరి స్వాతంత్ర్య భాగ్యంబు ముదముఁ గూర్చు
వఱకు మన జాతి యగచాట్లు బాయవమ్మ" (పుట. 80.)

అని ప్రబోధించి రాయలు కన్ను మూస్తాడు. ఈ ప్రబోధం కవి జాతి కందించింది. నిజమైన కవిత్వానికి నిన్నసేడులు లేవు. ఉద్యమం అణిగిపోయినా ఇటువంటి కవిత్వం విలువమాత్రం తగ్గదు. కవిత్వ పటుత్వానికి మెచ్చి విశ్వనాథ సత్యనారాయణగారు—

"నీ కవనంబు క్రొత్త హవణించిన చిక్కని పైఁడి చేను, నీ
చే కొను నూహ భారతము సేగిని దీర్చెడి పైరగాలి, నీ
పోకడ చల్లు వి త్తనము మొల్కలు తేల్చెడి చల్లవాన, యీ
ప్రాకట సౌకుమార్యమునఁ బ్రౌఢిని దెచ్చెద వెట్టి దిట్టవో"[50]

అని ప్రశంసించారంటే వేరే సాక్ష్యపత్రం అనవసరం.

బహిష్కారము :

కె. సి. జానుగారు రచించిన 'బహిష్కారము' (1948) అస్పృశ్యనిరసన సంబంధమైన వేరొక చక్కని కథాకావ్యం. 'సాంఘికముగా నేను నా జాతివారును బడు హింస లిందు బ్రత్యక్షముగా జూపబడినని'[51] అని కవి చెప్పుకొనుటలోనే దీని ధ్యేయం తెలిసిపోతుంది.

ఎక్కడికిపోయినా నిరాకరణే ఎదురయినప్పుడు మానవుడు చేయగలిగింది లేదు, కన్నీరు కార్చడం తప్ప. చేయనితప్పుకు శిక్ష అనుభవించ వలసివస్తే మనిషి ఎంతగా కుమిలిపోతాడో చెప్పలేం. ఈకావ్యంలో ఒక మాల పసికందు చదువుకుందా మని పంతులుగారి దగ్గరకు పోతాడు. పంతులుగారు పిల్లవాని కులం అడుగుతారు. పిల్లవాడు చెబుతాడు, అప్పుడా పంతులుగారు—

"గ్రుడ్లురిమె; మోము చిట్లించె; గొరికె పండ్లు
గుండె పాషాణమయ్యె, నక్కుఱ్ఱవాని
గొట్టె దేహమ్ము వాయ" (పుట. 3.)

ఈచర్యకు కడుపులో ప్రేవులు కదులుతాయి పాఠకునికి. తరువాత పద్యంతో కడుపు చెరువవుతుంది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"ఇంటికి వచ్చినంత జనయిత్రి కవుంగిట గ్రుచ్చి అయ్యొ! యెం
దుంటి? నొకండ విట్లు తడవుండగ జెల్లునె? ఊరనెన్నడే
నొంటరిగాఁ జరింపకుమయా! కుల భూతము మ్రింగునేమొ? నీ
వంటగరాని నీచకులమందు జనించిన వాడవాత్మజా" (పుట. 3.)

ఇది తల్లి హృదయం. తల్లివంటిది కవి హృదయం.

ఆ తల్లికి మరో కొడుకుంటాడు. వాడు జబ్బుపడ్డాడు. మందుకోసం పెద్ద పిల్ల వాడు వైద్యుడుదగ్గరికి వెళతాడు. వైద్యుడు డబ్బు ఇవ్వనిదే మందు లేదంటాడు. కాళ్ళీడ్చుకుంటూ, కళ్ళ నీళ్ళోడ్చుకుంటూ వస్తుంటాడు. త్రోవలోనే తెలుస్తుంది, తన తమ్ముడు మరణించినట్లు. అప్పుడా అమాయకుడు ఏడుస్తూ—

"పోనీ నిన్నొకమాట నే నడుగ నొప్పునె; సత్యలోకమ్మునన్
వాణీనాథునిఁ జేరి పంచముల సర్వక్లేశముల్ దెల్పి, యీ
హీనవ్రాతము నేల వ్రాసెనో? సుఖంబెన్నాళ్ళకో? యెట్లొకో
దానే దీనికి కారకుండో? బరులో! తమ్ముండ ప్రశ్నింపుమా." వుట.17.

అంటాడు. ఇందులోని కథ ముఖ్యం కాదు. కథవెనుక ఉన్న హరిజనుల కన్నీటి గాథ ముఖ్యమైంది. సంఘంలో వారుఎంత నిరాదరపాత్రంగా బ్రతుకుతున్నారో తెలియజేయడానికి కవి ఈకథను కల్పించుకొన్నాడు.

స్వీయానుభూతికి తెచ్చిపెట్టుకున్న ఆవేశానికి ఎంత అంతరముంటుందో ఈ కావ్యం చదివితే అర్థమౌతుంది. జాషువా కోనలో నిలువదగిన కవి జాన్‌గారు.

5-5 పరోక్ష ప్రభావిత కావ్యాలు

భారతజాతీయోద్యమ భావనను గర్భీకరించుకొని వెలువడిన కావ్యాలను పరోక్ష ప్రభావిత కావ్యాలనవచ్చు. సారూప్యతకల్గిన ఒక కథను స్వీకరించి జాతీయతను పరోక్షంగా ప్రబోధం చేసేరీతులని అర్థం. కవుల హృదయాన్ని ఉద్యమం అంతగా పొదివి పట్టుకున్నందువల్ల ఆయా కవుల రచనల్లో ఉద్యమముద్రలు బృహత్తరంగా కనుపిస్తాయి. అందుచేతనే స్వీకరించిన వస్తువు ఏదైనా తాము చేయదలచిన జాతీయ భావప్రబోధాన్నిమాత్రం మరచిపోలేక పోయారు.

నాయకుని జీవితచరిత్రనో, ఉద్యమాంశాన్నో కవితాబద్ధం చేయడంకన్న, ఉద్యమతత్త్వాన్ని స్వీకరించి, దానికి అలంబనంగా ఒక కథను అల్లుకొని కావ్యం

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వ్రాయడంలో కవికి ఎక్కువ స్వేచ్ఛ, కవి ప్రతిభకు ఎక్కువ రాణింపు ఉంటుంది. అందుచేతనే ప్రత్యక్ష ప్రబోధ రచనలకన్న పరోక్ష ప్రబోధ రచనలు ఉదాత్తంగా ఉండి కవిత్వ విలువలను సంతరించుకుంటాయి.

రాణా ప్రతాపసింహ చరిత్ర :

భారత రాజకీయరంగంలోకి గాంధిగారి రాకవల్ల ఉద్యమంలో ఒక కొత్త మలుపు వచ్చింది. ఆయన సాగించిన సత్యాగ్రహ సమరాలవల్ల గెలుపు తథ్యమే నన్న నమ్మకమూ కలిగింది. ఆయన ప్రభావానికి లోనై ఆంధ్రులెందరో తమ సర్వ స్వాన్నీ త్యజించి ఉద్యమంలో దూకారు. గాంధిగారి పిలుపు నందుకొని ఉద్యోగానికి ఉద్వాసనచెప్పి ఉద్యమంలోకి ఉరికినవారిలో దుర్భాక రాజశేఖర శతావధానిగా రొకరు. ఈ దేశభక్తుని రచనమే 'రాణా ప్రతాపసింహ చరిత్ర'. 'టాడ్' వ్రాసిన రాజస్థాన కథావళి' ఆధారంగా వ్రాయబడిన వీరరస ప్రబంధమిది. 'చరిత్రాత్మకములై దేశభక్తి నుద్దీపింపజేయు పద్యకావ్యములు లేనేలేని'[52] కాలంలో రాజశేఖర శతావధానిగారి కావ్యం 'దేశభక్తులకు శిరోభూషణము'[53] వలె వెలువడ్డది.

దేశంకోసం సర్వస్వం త్యాగం చేయగలగాలని గాంధిగారు ఉద్బోధించే రోజు లవి. దేశమే ధర్మం, దేశమే దైవం అని భావించిన వారి చరిత్రను ఇతివృత్తంగా స్వీకరించి సమకాలీన సమాజాన్ని జాగృతం చేయడానికి యత్నించారు అవధానిగారు.

రాణా ప్రతాపుడు రసపుత్రవీరుడు, అక్బరుకు వ్యతిరేకంగా కత్తిగట్టాడు. అయితే అతనికత్తికి రక్తదాహంగాని, సామ్రాజ్య కబళన కాంక్షగాని లేదు. ధర్మ స్థాపనంకొరకు ఖడ్గయుక్తంగా సాత్త్వికయుద్ధం సాగించాడు. అందువల్లనే గాంధీజీ జరిపిన స్వాతంత్ర్య సంగ్రామంతో సరిపోతుంది. 'అర మైకప్పు ఫకీర'యిన గాంధి అర్కుడస్తమించని ఆంగ్లసామ్రాజ్యాన్ని కూలద్రోయాలని ఉద్యమాన్ని లేవదీయ లేదు. 'స్వాతంత్ర్యం భారతీయుల హక్కు' అనే సత్యాన్ని నిరూపించడమే ఆయన పరమధ్యేయం. రాణా ప్రతాపుడు 'స్వాతంత్ర్య శబ్దమునకు మున్నెన్నడు లేని యుత్త మోత్తమ రసార్థసంపత్తిఁగూర్చిన యవతారపురుషుడు. నిరుపమాన దేశభక్తుడు'[54] ఈవిధంగా గాంధిమహాత్మునికి ఈ రసపుత్రవీరునికి ఎంతో పోలిక వుంది.

రాజ్యంలేక, దుర్గాలులేక, సైన్యంలేక, ద్రవ్యంలేక, తల దాచుకొనే చోటు లేక, తిన తిండిలేక, హారావళీ శైలసానువుల్లో పిడికెడు బీడుగడ్డి తిని, దోసెడు నీరు త్రాగి, ఆత్మస్వాతంత్ర్యాన్ని విడిచిపెట్టక, ప్రబలవిరోధిని ప్రతిఘటించి, ఇర వై

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అయిదు సంవత్సరాలు అవిచ్ఛన్నంగా యుద్ధంచేసి, ఆత్మ దేశగౌరవాన్ని నిలబెట్టిన వీరశిఖామణి ప్రతాపసింహుడు. అహర్నిశలు శ్రమించి, స్వార్థమన్నది 'చింతాకంత' లేక సత్యాగ్రహాలు సాగించి, ఉపవసించి, దేశీయులమార్గాన్ని నిర్వచించి ఇరవై ఐదు వత్సరాలు పోరాటం సల్పిన శాంతిసమర శిఖామణి గాంధీ. అందుచేతనే 'ఇది భారతీయులు మహాత్ముని నాయకత్వములో స్వాతంత్ర్యసిద్ధికై చేసిన త్యాగములను, పడిన యిడుమలను అడుగడుగున స్మరింపజేయుచున్నది.'[55]

విశ్వనాథ సత్యనారాయణగారు - 'రాణా ప్రతాపునకును, మహాత్మునకును గల సామ్యము భారతజాతికి గల యస్వతంత్రత, మహాత్మునిది కత్తిలేని సాత్త్వికపు పోరు. ప్రతాపునిది కత్తిగల సాత్త్వికపు పోరు. నేటి సత్యాగ్రహమునకును ఆనాటి ప్రతాపుని యుద్ధధర్మమునకును భేదమే లేదు'[56] అన్నారు.

కవిగారి నరనరములలో జీర్ణించి, ఏండ్లపర్యంతం లోలోపలనే ఉడుకుతున్న 'దేశభక్తి' లావావలె ఉద్గమించి 'దేశభక్తి యుతంబు, నీతిప్రబోధకము ఘనాదర్శమగు'[57] స్వాతంత్ర్యంబున కాటపట్టు; భరతక్ష్మారాజమూర్ధన్య లోకాతీతాద్భుత వీరదీక్షకును తావై వెల్గు'[58] ఈ బృహద్గ్రంథాన్ని వెలయింపజేసింది.

కవి కావ్యరచనం చేపట్టేనాటికి (1932) స్వాతంత్ర్యోద్యమం ఉధృతంగా సాగుతుంది. జాతిమత ప్రాంతీయభేదాలు మఱచి మాతృదేశ విమోచనానికి పాటుబడాలని మహాత్ములు ఊరూరా తిరిగి ప్రచారం చేస్తున్నారు. ఈస్థితిని ప్రతిబింబిస్తూ-

> "ఇది నాయూ రిది నాదురాష్ట్రి మనుచుఁ హీనుల్ మదిఁ దుర్బలుల్
> మది నూహింతురు కాని విక్రమ కళాలంకారులౌ వారి క
> య్యుద యస్తాచల మధ్యగంబయిన సర్వోర్వీతలంబుఁ ముదా
> స్పదమౌ కొంగు పసిండివోలె" (ప్రథమ-పద్యం. 334)

కన్పట్టవలెనని ప్రబోధించారు.

ఆర్థికంగా, సామాజికంగా, మహోన్నతంగా వెలిగి "నందనోద్యానమట్టు లుండఁదగిన భూమి పారతంత్ర్యమహాబ్ధి మునిగి, కఱవు, వ్యాధు లీతిబాధలుగల్గి బలము తఱిగె, మన భారతఖండ పాపమేమి" (ద్వి. ప. 97.)అని కన్నీరు నింపినాడు. "స్వాతంత్ర్యము దక్కుదాక నొకచో కాలూని కూర్చుందునే" (ద్వి. ప. 163) అన్న హెచ్చరిక దేశీయులకే.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

భీమచందు రాణా ప్రతాపుణ్ణిచూచి 'అకటా ముప్పదికోట్ల హిందువులు మోయఁదగ్గభారంబు గొంకక నీ వొక్కఁడ వెత్తికో దలచితివి'' (ద్వి. ప. 166) అని ప్రశంసిస్తూ అంటాడు. ఈప్రశంస ముప్పయి మూడుకోట్ల భారతీయులు మోయ దగిన భావాన్ని ఎత్తుకున్న గాంధిగారికీ చెందుతుంది. భారం ఎత్తుకొనకపోగా వెన్ను పోటు పొడవాలనుకొన్న నాయకమ్మన్యులూ ఉన్నారు. అటువంటివారిని ''నీ పతా కంబు క్రిందికి రానొల్లని వారలందరును మాతృద్రోహులుఁ, వంచకుల్'' (ద్వి. ప. 166) అని నిరసించారు. ఆ పతాకం సత్యాగ్రహసమర పతాకమే.

మహాత్ముని అహింసా సిద్ధాంతంకూడా కవిమీద అపారమైన ప్రాభవాన్ని నెరిపింది. గాంధీమహాత్ముణ్ణి కావ్యంలో ప్రతిష్ఠించాడా అనిపిస్తుందీ క్రింది పద్యం చదివితే.

''ఒక చీమకైన నించుక హాని గలిగిన గనలేను,
భారతావనిని గలుగు తరులతా గుల్మభూధర గహ్వ
రముల ప్రేమింతు ప్రాణమును ప్రేమించినట్లు
నాదు హృద్బంధువిందర మిమ్ము గొనిపోయి రణరంగ
మునన్ శాత్రవుల కత్తి పొదరల కప్పగింపగా
వలయుననిన మేరువంతటి బాధ జన్మించునాకు'' (ద్వి. ప. 173)

అన్న ఈ అహింసావాది మహాత్ముడు కాక మరెవ్వరు కాదు.

''ఆత్మబలము ప్రధానమై యలరుగాని
యుపకరణములఁ బనియేమి యుత్తములకు'' (చ. ప. 224)

అన్న మాటల్లోకూడా గాంధీగారే కనిపిస్తారు.

ఈవిధంగా కవి తా నాశించిన జాతీయోద్యమరూపాన్ని, గాంధీగారి నాయ కత్వాన్ని, సత్యాగ్రహతత్త్వాన్ని సంపూర్ణంగా కావ్యంలో ప్రతిష్ఠించారు. కథ తమ చెప్పదలచుకున్న విషయానికి కేవలం ఆధారమయింది. అందుచేతనే అడుగడుగునా సమకాలీన పరిస్థితులే గోచరిస్తాయి. జాతిని ప్రబోధించడంలో కవి కృతకృత్యు డైనాడు. ఈ కావ్యపఠనంవల్ల తన జాతి—

''......స్వాతంత్ర్యంబున్ బ్యాగ వి
స్ఫురణంబుఁ సముదార విక్రమ కళాపూర్ణత్వముఁ నేర్వగ
ల్గిన యేనిఁ ననుబోలు ధన్యు లిలలో లేరంచు హర్షించెదఁ'' (పం.ప.383)

అని కంఠోక్తిగా చెప్పుకున్నాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఒకానొక ఇతివృత్తాన్ని ఆధారంగాచేసుకుని పరోక్షంగా జాతిని మేల్కొల్ప గల్గిన ఈ మహాకావ్యం ఆధునికాంధ్రసాహిత్యంలో మణిపూసవంటిది. ఈ కావ్యానికి లభించిన ప్రచారం, ఆదరణలే దానికి సాక్ష్యం. కేవల ఆనందానుభూతినే ఉద్దేశించి వ్రాసింది కాదు. మహత్తరమైన సందేశం ఉంది. అందుచేతనే విశ్వనాథవారు "అస్వతంత్రజాతికొక స్మృతిగ్రంథ మిది"[69] అన్నారు.

శివభారతము :

జాతి జీవనాడులలో ఊపిరులూదిన మహాత్ముల చరిత్రలు చదివినప్పుడు హృదయాలు ఉద్వూతలూగుతవి. కర్తవ్యం, వెన్ను చరుస్తుంది. కన్నులమైకం వదులు తుంది. అటువంటి నాయకులచరిత్రలు చదివించి కవులు జాతిని మేల్కొల్పుతారు.

భారతీయ స్వాతంత్ర్య సముద్ధరణకై కంకణం కట్టుకున్నవారిలో రాజపుత్రులు ప్రథములన్నవిషయాన్ని 'రాణా ప్రతాపసింహ చరిత్ర'లో దుర్భాకవారు ప్రతిష్ఠించారు. తరువాత పేర్కొదగ్గవారు మహారాష్ట్రులని, ఆ జాతి పరాక్రమ క్రమణానికి ప్రతీక వీరశివాజి అనీ 'శివభారతము'లో గడియారం శేషశాస్త్రిగారు నిరూపించారు.

శివాజీ జీవితచరిత్రలో భారతీయులు చిత్తవృత్తినుడికించి శివమెత్తించగల గుణం నిండుగా వుంది. రాణాప్రతాపుకు అక్బరు నెదిరిస్తే శివాజీ ఔరంగజేబు నెది రించి ప్రక్కలో బల్లెమై నిలిచి, పట్టినపట్టు సాధించి పట్టాభిషిక్తుడైనాడు. శివాజీ శత్రువులకు తేరిచూడరాని విధాపుమార్తాండుడు. ఆప్తులకు శరత్ సుధాకరుడు. ఆ మహావీరుని వీరశాంతప్రవృత్తులను, ధర్మప్రతిష్ఠాపనా నిష్ఠను, రసవత్తరంగా చిత్రించి స్వాతంత్ర్యసంపాదనలో నలుబదికోట్ల ప్రజలకు నాయకత్వం వహించిన గాంధీమహా త్ముని జ్ఞప్తికి తెచ్చినవారు గడియారం శేషశాస్త్రిగారు.

1942-46 సంవత్సరాల మధ్యకాలాన రచింపబడిందీ కావ్యం. 'క్విట్ ఇండియా' ఉద్యమం తీవ్రంగా సాగుతున్న కాలం. గాంధీజీ పూరించిన పాంచజన్యా నికి ప్రభుత్వపాలనా యంత్రాంగం దీటలువారుచున్న రోజులు. మహాత్ముని నాయ కత్వంలో సాగిన ధర్మసమరంలోదూకి కొందరు తమ సర్వస్వాన్ని త్యాగంచేస్తుంటే, కొందరు తమ కవితలద్వారా స్వాతంత్ర్యబీజాలను నలుమూలలా వెదజల్లడానికి పూను కొన్నారు. రాజశేఖర శతావధానిగారివంటివారు ప్రత్యక్షంగా ఉద్యమంలో పాల్గొని దేశసేవ చేశారు. శేషశాస్త్రిగారు పదునైన కలాన్ని ప్రయోగించి నిద్రాణమైన జాతికి తన నిజస్వరూపాన్ని గుర్తు చేశారు. ఈవిధంగా స్వాతంత్ర్య సాధనకోసం పరో

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

క్షంగా ఎంతో ఆకాంక్ష వెల్లడించినట్లయింది. "ఈవస్తువు నేటి భారతహృదయ నిష్ఠమైనది"[60] అన్న విశ్వనాథవారి మాటల్లో ఈవిషయం రూఢి అవుతుంది. "శివాజీని ఆదర్శంగాచూసి సమకాలీన ఉద్యమనాయకులైన గాంధీవంటివారి త్యాగశీలమూ, స్వాతంత్ర్య పిపాసా చూపాలన్న ఆకాంక్షగాకూడా స్ఫురించక మానదు"[61] అంటారు మొదలి నాగభూషణ శర్మగారు—

"స్వాతంత్ర్యంబున బుట్టి చావవలె" (ద్వి. ప. 33) నని,
"భారత స్వతంత్ర రాజ్యలక్ష్మికిఁ గంఠ సూత్రంబు" (ద్వి. ప. 117)

కట్టవలెనని పట్టు పట్టినవాడు శివాజీ.

"ఉదధి యూర్ములఁ దేలు వాయువులఁబోలె
జనుల పలుకుల హృదయకోశమ్ము బలియ
దిటవు బెంచి స్వతంత్ర జాతీయ రాష్ట్ర
నిర్మితిఁ బునాదివేయ యత్నించె శివుడు" (ద్వి. ప. 214)

ఉద్యమకాలాన నాయకులు చేయదలచిన కార్యక్రమంలో శివాజీ కార్యక్రమం సంచరిస్తుంది. అందుకే "సరిగ్గా స్వాతంత్ర్యోద్యమనాయకులు తిలక్, మాలవీయా, గాంధీజీలు చేయదలిచిందికూడా ఇదే"[96] నన్నారు ముదిగొండ శివప్రసాద్‌గారు.

"జాతిమతముల్ భగ్నంబులై పోవఁ ద
త్పరిహారంబున కొక్క నాయకునకై పోరాడు
దేశీయులెల్లరు దోడ్పైరి శివాజి కుద్యమము సల్పన్" (ద్వి. ప. 243)

అన్నమాటల్లో గాంధిగారి రాకకోసం వేచివున్న నాటి భారతభూమీ, ఆయన రాగానే ఏకోన్ముఖంగా సహకరించిన భారతజాతి గుర్తుకొస్తాయి.

"యవనుల్ హైందవులన్న భిన్నత నసూయన్ జూపగాలేదు, తా
మెవరీ రాజ్యము నేలినన్ దగవు లేనేలేదు, 'నీ', 'నా' యటం
చవకాశమ్మును బట్టి యొక్కతెగ కన్యాయంబు గావింప" (ద్వి. ప. 133)

శివాజీ దానికి ఓర్చుకోలేకపోయాడు. వంతపాట పాడలేకపోయాడు. యూరోపియన జాత్యహంకారానికి ఓర్చలేకపోయాడు గాంధీజీ. పైగా వారు హిందూ ముస్లిం కలతలరేపి భారతదేశాన్ని అంటిపెట్టుకోవాలని ప్రయత్నం చేశారు. హిందూ ముస్లింల ఐక్యతకొరకు గాంధీగారు చేసిన ఉద్బోధ మురారి పంతు పల్కిన పల్కుల్లో ధ్వనిస్తుంది—

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

''మనలో మన మెటు తగవుల
గొనుచున్నను సహజవైరి గూడినచో నా
తనిఁ దరుము టొప్పు'' (ప్ర. ప. 231)

రామదాసు శివాజీకి చేసిన ధర్మోపదేశంలో 'ధర్మనౌకను' కడలి తుఫాను నుండి దరిచేర్చవలసిన సమయమాసన్నమయిందంటాడు. ఈసందర్భంలోని పద్యాలలో జాతీయోద్యమప్రభావం అతి స్పష్టంగా గోచరిస్తుంది.

''చెదరిపోయిన యంగముల్ కుదురుపఱచి
సడలువారిన తంతువుల్ జక్కదీర్చి
యనుగతశ్రుతి భువన మోహనము గాక
హాయిఁబలికింప లెమ్మ జాతీయవీణ'' (తృ. ప. 178)

తీగలు తెగి అపశృతులు పలుకుతున్న జాతీయవీణను సవరించినవాడు 'మోహన' చంద్ కరమ్‌చంద్ గాంధి. ఇంకా—

''దొరలమని యస్త్ర శస్త్రబంధురత నెఱపి
తెలివిగల మని పెను కుయుక్తులను జొనిపి
జగముఁ గబళించు బలియురఁ జక్కబరుప
కున్నఁ దెరువున్నె?'' (తృ. ప. 223)

అన్నమాటలు సామ్రాజ్యవిస్తరణ దాహంవల్ల, ఫిరంగులు ప్రయోగిస్తూ హిందూ ముస్లిం విభేదాలనే కుయుక్తులు పన్నుతూ కూర్చున్న ఆంగ్లేయుల్ని ఉద్దేశించినట్టివే.

''జానెడు పొట్టకై పరులసేవ గడించెడు
కూటికై పరాధీనులై స్వజాతి మత దేశ మహత్త్వముల'' (పం. ప. 289)

చూడని దేశద్రోహులను, పరాన్నభుక్కులను నిరసించాడు.

''సీ. అధృతిలేని మతాచారములఁ జూచి
యరయని దేవాలయములఁ జూచి
తిరిగెడు జాతీయ విద్యల గతిఁ జూచి
ఖిలమైన వృత్తి విద్యలను జూచి
పన్ను వసూలు దబాయింపులను జూచి
ఫలమీయగాలేని పొలము జూచి
కడు పోమగా లేని కాపురంబులఁ జూచి
మొర లాలకింపని దొరలఁ జూచి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తే. నిలువుమారిన దేశభాషల దలంచి
పొదుగుఁ జేసిన పరమతాభ్యుదయమెంచి
కనుగూర్కెడు స్వమతంబుఁ గాంచలేక'' (ద్వి. ప. 29)

మహారాష్ట్రుల గుండెలు ఉడికిపోయినవట. ఆంగ్లప్రభుత్వం హయాంలో భారత దేశస్థితి యిది. క్రైస్తవమతవ్యాప్తి - విదేశవ్యాపార విజృంభణ, స్వదేశవస్తు నాశనం, పన్నులబాధలు, ఆపన్నుల చూడనొల్లని అధికారులు, అన్నీ కవి కన్నుల్లో మెదిలాడినాయి.

తానాశించినప్రబోధం చేయడానికి అనువైన కథావస్తువు 'శివాజీ చరిత్రము' ఉద్యమాన్ని మనసా గ్రహించి ఈ కథారూపంలో పరోక్షంగా జాతికి ప్రబోధం చేస్తూ వచ్చాడు. ఈ కావ్యానికి భరతవాక్యం పలుకుతూ కవి—

''దేశభక్తుల కీర్తి వర్ధిల్లుగాక
దేశచరితలు రక్తి సంధించుగాక'' (అష్ట. ప. 238)

అనడం అందుచేతనే, తానేగాక ఇట్టి కావ్యాలు వ్రాసిన వారెవరైనా 'చంద్రునికి నూలుపోగులా' దేశానికి సేవచేసినవారే అవుతారన్న ఆకాంక్ష వుంది. ఈవిధంగా ఈ కావ్యం జాతీయ ధర్మోద్ధరణ కాంక్షను ప్రజలలో సందీప్తం చేయడంలో కృతకృత్య మైందని చెప్పవచ్చు.

భారతజాతీయోద్యమ తత్త్వాన్ని గర్భీకరించుకొని దేశభక్తిని, ధర్మపథాను రక్తిని ధ్వనిప్రాయంగా ప్రబోధించిన రాణా ప్రతాపసింహ చరిత్ర, శివాజీ చరిత్రలు రెండూ ఆంధ్రజాతికి పారాయణగ్రంథాలుగా ఉండదగ్గవి.

అమరసింహ :

రాజశేఖర శతావధానిగారి మరొక కావ్యం 'అమరసింహ చరిత్ర'. అవిచ్ఛిన్నంగా రెండు దశాబ్దాలపైగా అక్బరుతో పోరు సాగించి నిజస్వాతంత్ర్యాన్ని కాపాడుకున్న 'రాణా ప్రతాపు'ని కుమారుడైన 'అమరసింహ చరిత్ర' ఈ కావ్యవస్తువు. మహావీరుల కథలపై అవధానిగారికి అభిమానం మెండు. దానికి కారణం దేశభక్తే. తన దేశీయుల్ని కార్యోన్ముఖుల్ని చేయడానికి అవి ఉపకరిస్తవన్న విశ్వాసం ఆయనలో వుంది. ''రాజపుత్ర కథాభిమానము ప్రతిష్ఠకోసము అలవరచుకొన్నది కాదు. ఇది వారితో పుట్టిన గుణము''[68] అంటారు విశ్వనాథ వారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సహజంగా గొప్ప వీరు డౌకడుంటాడు. ఏదో ఒక పరిస్థితిలో విషయ లోలుడై రాజ్యాన్ని, ధర్మాన్ని మరచిపోతాడు. హితుడైనవాడు కర్తవ్యాన్ని బోధిస్తాడు. పశ్చాత్తప్తుడైనవాడు తిరిగి ప్రజలు తనమీద పెట్టిన కార్యభారాన్ని వహిస్తాడు. అమరసింహు డటువంటివాడు. ఈ కథను స్వీకరించడంలో కవి ఉద్దేశ్యం స్వాతంత్ర్యసమరం ముమ్మరంగా సాగుతున్నప్పుడు దేశాన్ని మఱచి, కర్తవ్య విమూఢులైన కొందర్ని మేల్కొల్పడమే.

> "తమినిగుడక స్వదేశము స్వతంత్రత సుస్థిరముగ బొనర్ప న
> ర్హ మయిన దార్ఢ్యతేజమును నక్కట చూపగ నైతినంచు నో
> రిమి చెడి స్రుక్కి యగ్గి దిగ్రమింగు మహోన్నత దేశభక్తుడ
> య్యమర మహీరమణు" (పద్య. 350) డంటాడు.

జాతీయోద్యమంలో ఆలస్యంగా పాల్గొని పశ్చాత్తప్తులైనవారు కనుపిస్తారిక్కడ.

అమరసింహునిమీద జహంగీరు యుద్ధాన్ని ప్రకటిస్తాడు. రసపుత్రవీరుల అండదండలతో అమరసింహుడు యుద్ధానికి బయలుదేరుతాడు. తన సైన్యాన్ని ఉద్బోధిస్తూ రాణా చెప్పిన మాటలివి.

> "ఈ దేశ మీ కొండ లీ సూర్యుడీ తరు
> లీ వాయు వీ యెండ యన్ని మావి" (పద్యం 81)

"క్విట్ ఇండియా" ఉద్యమంలో నాయకు లుద్బోధించింది ఇదే. రాణా నాయకత్వానికి ముగ్ధులై సైనికులందరూ "శిరమద్దె కోసి నీచరణములందు నుంతు మిది సత్యము, నీ చరణంబు సాక్షిగ" అని శపథం చేశారు. ఈశపథం గాంధీ నాయకత్వాన్ని శిరసావహించిన సత్యాగ్రహ సమరవీరుల శపథాన్ని పోలివుంది.

ప్రచ్ఛన్నంగా స్వాతంత్ర్యభావాన్ని బోధించడానికి సమకాలీన స్థితికి తాదాత్మ్యం కల చారిత్రక గాథలను స్వీకరించి రచించడంలో వీరికి వీరే సాటి.

దుర్గావతి:

రాణా ప్రతాపసింహ చరిత్ర, శివాజీ చరిత్ర మున్నగు పరోక్ష ప్రభావిత కావ్యాల కోవలో చేర్చదగిందే ఈ 'దుర్గావతి' అనే కథాకావ్యం. రచయిత మంగిపూడి వెంకటశర్మగారు. ఇది భారతిలో (1934 జులై నుండి) ధారావాహితంగా వెలువడింది.

గోండు మహారాజు మరణానంతరము అతని కుమారుడు చిన్నవాడైనందున అక్బరు గోండు సామ్రాజ్యాన్ని కబళించాలని యత్నిస్తాడు. వీరవనిత అయిన గోండు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రాణి 'దుర్గావతి' అక్కరు నెదుర్కొంటుంది. ఆసందర్భంలో సరదారులకు దుర్గావతికి మధ్య జరిగిన సంభాషణంతా స్వాతంత్ర్యభావాలను వెదజల్లే సన్నివేశమే.

"ఏక దేశీయులమన్న ఎఱుక లేక
హైందవులు మందులై రైకమత్యంబులేక"

అన్నమాటలు ఆంగ్లేయులరాకకు హైందవరాజులిచ్చిన అవకాశాన్ని జ్ఞప్తికి తెస్తున్నవి. "జన్మభూమికొఱకు... చచ్చుటకంటె మేలిచావు గలదె" అనుట.

"స్వాతంత్ర్యము బాపి భావిసంతతి కినుకన్ బూతులు తిట్టఁగఁ బ్రతుకఁగ రోతపడున్ గాక యే నరుండు సహించున్" అనుట కవి తానుగా జాతికి చేసిన ప్రబోధంగానే భావించవచ్చును.

షాజీ :

పుట్టపర్తి నారాయణాచార్యులవారు 1935 లో వ్రాసిన 'షాజీ' నాటి పరిస్థితుల వల్ల పరోక్షంగా ప్రభావితమై వ్రాసినట్లు కన్పిస్తుంది. మహాత్ముని శాంతి, సందేశాన్ని నిక్షిప్తం చేసుకున్న కవి హృదయం మ్రోగించిన వీణానినాదమే 'షాజి' కావ్యం.

షాజీ కవి, శాంతిదూత, ప్రవక్త—
"దినము రాత్రియు నేకరీతిగ పఠించు
వీధివీధుల స్వాతంత్ర్య వీణమీది" (పుట-4)

జహంగీరు పాదుషా ఎదుట ఆత్మాభిమానంతో నిలబడి శిక్షలకు లెక్కచేయక నిజాన్ని చాటుతారు. సత్యంకోసం సంకెళ్ళనుసైతం ఆహ్వానిస్తాడు. ఆచార్యులవారు షాజీ కవిలో గాంధిమహాత్ముణ్ణి చూచుకొన్నారు.

జహంగీరు ఆస్థానానికి 'షాజీ'ని భటులు తీసికొనివెళ్ళేటప్పుడు వర్ణించినవర్ణన (పుటలు 28 నుండి 31) నవ్వులు చిలుకుతూ జైలుకు వెళ్ళే మహాత్ముణ్ణి జ్ఞప్తికి తెస్తుంది. 'లేత జాబిల్లి' వలె, 'మాధవుని'వలె 'శాంతంబు పరిమళింప', 'మొలక నవ్వులు' విసురుతూ 'ఆ మహాత్ముడు' నడిచాడంటారు. ఆ 'మహాత్మ' శబ్దం ప్రయోగించడం వర్తమానగాథ స్ఫురింపజేయడానికే.

సౌందరనందము :

స్వాతంత్ర్యోద్యమాన్ని ఒక ఉదాత్తస్థితిలో నడిపిన కర్మయోగి మహాత్మా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గాంధి. సమష్టి మానవశ్రేయస్సే ఆయన పంథా. సత్యం, ధర్మం, ప్రేమ అన్న విశాల సూత్రాలద్వారా తన దృక్పథాన్ని దేశీయుల కందించాడు. ఆయన సిద్ధాంతాల్లో విశ్వమానవత్వాన్ని వ్యక్తంచేసే మహత్తరలక్షణం ఉంది.

గాంధీయదృక్పథంలో విశ్వమానవప్రేమ, జీవకారుణ్యం, గణనీయమైనవి. ఆ సిద్ధాంతాలను పరోక్షంగా ప్రకటించే కావ్యమే పింగళి, కాటూరి కవులు వ్రాసిన 'సౌందరనందము', ఈ కావ్యంలోని వస్తువు సుందరీ నందుల గాథ. అశ్వఘోషుని 'సౌందరనందము'లోని ఇతివృత్తంతో ఈషత్తు పోలికేగాని ఇంక ఎక్కడా సాదృశ్యం లేదని రచయితలే చెప్పుకున్నారు.

భార్యాలోలుడైన నందునికి బుద్ధుడు సన్యాసమిచ్చి మనస్సు మారుస్తాడు. శాశ్వత ప్రేమతత్త్వాన్ని నూరిపోస్తాడు. అచ్చపు ప్రేమకు 'విషయాది వికారము' ఉండవు.

"గ్రుచ్చి కవుంగిటన్ బొదివికొం బనిలేదు, వియోగబాధలన్
ముచ్చముడుంగఁబోవదు, కనుంగవకున్ మఱి వీనుదోయికిన్
మెచ్చు ఘటింపఁగోరదు, నిమిత్తము వేఁడ దొకప్డు నూఱు" (పుట-65)దు

అని బోధిస్తాడు. ఎల్ల జీవకోటులపై చల్లిందే ప్రేమగాని ప్రత్యేక ప్రాణిపైన వున్న మమకారం ప్రేమ కాదంటారు.

"హృదయ తటములఁ బొరలి పాఱెడి త్వదీయ
ప్రణయ సురధుని విష్టపత్రయము నొకట
జాలిమై ముంచి యెత్తినఁ చాలుఁ గాక
యంగనామాత్ర సమభిషేకార్హ మగునె?" (పుట-65)

అని, ధర్మసారాన్ని మొత్తాన్ని మరలా ఈ విధంగా బోధిస్తాడు.

"కొడుకులు లేని వారలకు, గూరిమి బిడ్డవు, మాతృహీను లే
బుడుతలకెల్లఁ దల్లివయి పోషణసేయుము, 'నా' యనంగలే
కడలేడు దీనులన్ మనుపు, మార్తలకాదరు వై భజింపు మీ
పుడమి దివమ్ము నల్పు మిదివో, పరమార్థము బౌద్ధజాతికిన్" (పుట-66)

ఈపద్యంలో కనిపించే ఎల్లలు లేని ప్రేమ, వెల్లివిరిసే జీవకారుణ్యం బౌద్ధజాతి లక్ష్యాలని, అందరికీ ఆదరపాత్రాలనీ బోధింపబడింది. గాంధీమహాత్ముని లక్ష్యాలు కూడా ఇవే. 'సౌందరనందము' వ్రాయబడింది 1932 లో. అందుచేత ఈ రచనకు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రోద్బలం ఆనాటి గాంధీగారి సిద్ధాంతాలేగాని ప్రచారంలోలేని బౌద్ధమతప్రభావమని అనలేము. విశ్వమానవ కల్యాణంకొరకు అచ్చమైన ప్రేమతత్త్వాన్ని ప్రబోధించిన గాంధీ కవులకు ఆదర్శమైనాడు. "బౌద్ధమతప్రభావముతో వచ్చిన కావ్యము కాదిది. గాంధీగారి ప్రభావమువలననే యీ కవులదృష్టి బౌద్ధమువైపు మరలినది."[64]

పింగళి, కాటూరి కవులు రచించిన ఈ సౌందరనంద కథకు బాపూజీ కథకు గల సామ్యాన్ని వివరిస్తూ తుమ్మల సీతారామమూర్తిగారు—

"మఱచిన బుద్ధ గౌతముని మాటలు బాటలు కంటి ముందటన్
జరిగిన బాపుజీ బ్రతుకు చందము లందము లొక్కతావుననే
మెఱయునటుల్ మహామతులు మేళ్ళొనరించిన సృష్టిలో వినూ
త్న రుచి నిధానమై యొక సనాతనధర్మము గోచరంబగున్"[65]

అన్నారు.

విజయశ్రీ

సారూప్యతవున్న వస్తువును తీసికొని భంగ్యంతరంగా భారతజాతీయోద్యమాన్ని ప్రబోధించిన కావ్యాలలో జంధ్యాల పాపయ్యశాస్త్రి (కరుణశ్రీ) గారు వ్రాసిన 'విజయశ్రీ' ఒక ఉదాత్తమైన గ్రంథం.

"ఒకప్రక్క స్వాతంత్ర్యకాంక్ష నాలుకలు చాచుకొని ఆవేశంతో అనర్గళంగా ముందుకు తోసుకొని వస్తుంటే మరొకప్రక్క స్వార్థపరత్వం ఇనుపతలుపులు బిగించుకొని కూర్చుంటుంది" అన్న కవిగారి వాక్యాలలో భారతజాతికి, పరప్రభుత్వానికి జరిగిన సంఘర్షణ సూచ్యమౌతుంది.

వీరరసప్రధానమైన కావ్యమిది. మహాభారతగాథను తీసికొని నాటి నవభారత స్వాతంత్ర్యగాథను ధ్వనింపజేశారు. శ్రీకృష్ణుడు జరిపిన రాయబారం విఫలం కావడంతో కథ ప్రారంభమౌతుంది. స్వాతంత్ర్యోద్యమకాలంలో గాంధీజీ ఆంగ్లేయులతో జరిపిన 'రౌండ్ టేబిల్ కాన్ఫరెన్సులు' ఇర్విన్ ఒడంబడిక వైఫల్యం జెందడాన్ని జ్ఞప్తి కెలయిస్తుంది.

"దొరలముందు రాజసముతో తెగసీలిగి పట్టు పాన్పులన్
బొరలు దినమ్ము లన్నియుబోయె ప్రపంచము మారిపోయె ము
ష్కరులు కురూద్వహుల్ మనలగాదని కన్నులు మూసికొన్న యీ
నరుని కఠోర గాండివ నినాదము నిద్దుర మేలుకొల్పెడిన్ (పుట-35)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

'ప్రపంచము మారిపోవుట' జాతీయోద్యమాల మూలంగా సామ్రాజ్యవాదమనే ఇనుప సంకెళ్ళనుండి దేశాలు స్వాతంత్ర్యం పొందడమే. ఇక కవి ఉద్దేశించిన కరూద్వహులు ఆంగ్లేయులు. ప్రతి భారతీయుడు గాండివ నినాదంచేసిన నరుడే. కృష్ణుని పాత్ర మహాత్మునికి మారురూపమే. మహాత్ము డిచ్చిన మాతృసందేశం కృష్ణు డూదిన సమరశంఖారావమే.

"...భరత రక్తమ్మూని నెమ్మేనులన్
స్వచ్ఛంద ప్రియ భావి జీవన సుధాస్వాదంబు గావింతురో
స్వేచ్ఛాలక్ష్మికి స్వస్తిచెప్పి పరులన్ సేవించి జీవింతురో" (పుట-36)

తేల్చుకొనమనీ—

"భరత సంతతి భావి సౌభాగ్యమునకు
సాగు గావున స్వాతంత్ర్య సమర రథము" (పుట-10)

అయోమయ శృంఖలాలను త్రెంచుకొని బైటపడమని ఉద్బోధించారు.

"తన కుమారుల పరతంత్రదశ దలంచి
తల్లి హృదయము పడు బాధ తపన" (పుట-36)

ఇక్కడ తల్లి కుంతి కాదు భారతి. కుమారులు పాండవులు కారు భారతీయులు. కుంతి దైన్యపరిస్థితిలో వర్తమాన భారతమాత స్థితిని ధ్వనింపజేశారు.

"నిద్రాణమ్మగు జాతికిని నవనవోన్మేషమ్ము చేకూర్చి నిర్నిద్ర
స్ఫూర్తి స్వతంత్రభారత పునర్నిర్మాణముం జేయుటే" (పుట-60)

అని కృష్ణునిద్వారా కవి యిచ్చినసందేశం మహాత్ముడిచ్చిన సందేశమే.

ప్రతి పద్యంలోనూ పరోక్షంగా జాతీయోద్యమ ఛాయలే కనుపిస్తాయి. ఈ సన్నివేశాన్ని ఎన్నుకోవడంలోనే కవి ధ్యేయం అర్థమౌతుంది. కర్తవ్యబోధ చేయడానికి తగిన ఘట్టమిది. భారతజాతికి కర్మయోగ సారాన్ని కడవలతో అందించిన సన్నివేశమిది. ప్రస్తుతం కర్తవ్యానికి పునరంకితం కావలసిన కాలమాసన్నమైంది. అందుకే ఆనాటి గాథ, ఈనాటి బోధ అయింది.

కరుణశ్రీ :

జంధ్యాలవారి కలంనుండి జాలువారిన మరొక తేనె సోన 'కరుణశ్రీ' అనే కావ్యం. అహింసాప్రబోధం సల్పిన అమృతమూర్తి గాథ. బుద్ధభగవానుని అహింసా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

 Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రబోధం మరలా గాంధీగారి రాకతో కొత్త గుబాళింపులు తొడుగుకుంది. గాంధీగారి ప్రభావంవల్లనే కవులదృష్టి బౌద్ధంవైపు మరలింది. గాంధీయుగంలోనే అహింస చైతన్యవంత మయిందనాలి. సిద్ధాంతరూపంనుంచి 'అహింస' ఆచరణ రూపంలోకి మారిందన్నా తప్పులేదు.

విశ్వమానవకళ్యాణానికి అహింసను ఆయుధంగాచేసికొన్న అవతారపురుషుడు గాంధి. మరల మరొక్కమారు అవతరించిన బుద్ధుడు. వారిరువుర్ని విడదీసి చూడలేం. అందువల్ల 'కరుణశ్రీ' కావ్యంతో వారిద్దరూ ఏకరూపంలోనే సాక్షాత్కరిస్తారు. కవి ఎవర్నిగురించి చెబుతున్నారనేది మనస్సుకు రాదు. ఒక అహింసా మూర్తిని - అంతే.

> ''వీడు తమోహరుండు. ప్రభవిష్ణుడు; సర్వజగ ద్విధాతయౌ
> వాడు; జనించినాడు భగవానుడు; భారత భాగ్యరాశియై
> నేడు కృతార్థుడన్; జని పునీతము; శాంతి సుధాస్రవంతు లీ
> రేడు జగమ్ములందు వెలయించు ఘనుం గనుగొప్పవేకినుల్'' (పు-56)

'భారత భాగ్యరాశి' గాంధిమహాత్ముడే.

వ్యష్టికన్న సమష్టి ముఖ్యం అనే గాంధీసిద్ధాంతానికి కథారూపం 'సౌందరనంద' కావ్యం. అయన అహింసాసిద్ధాంతానికి అచ్చమైన బింబం ఈ 'కరుణశ్రీ' కావ్యం. ఈ రెండూ గాంధీజీ మానవోద్యమాన్ని మహోన్నతంగా మలచినట్టి కావ్యాలే.

'ధర్మజ్యోతి; ఆత్మార్పణము'

గాంధీజీ సిద్ధాంతాల ప్రభావప్రసరణవల్ల కావ్యాలు వ్రాసినవారిలో తుమ్మల సీతారామమూర్తిగా రగ్రేసరులు. వారు వ్రాసిన 'ధర్మజ్యోతి' ధర్మవీరానికి, 'ఆత్మార్పణము' (దయావీరానికి) ఆత్మార్పణతత్త్వానికి మచ్చుతునకలు. నిస్వార్థం, ఆత్మార్పణం అనే గాంధీమహాత్ముని సిద్ధాంతాలు వీరిని ఆకర్షించాయి. వాటికి పరోక్షంగా గతికల్పించి ఈ రెండుకావ్యాలను సృష్టించారు.

'ధర్మజ్యోతి' కవి తండ్రిగారి ధర్మతత్పరతను, నిస్వార్థప్రకృతిని చాటే కథ. కాళ్ళముందు కొచ్చిన కనకాన్ని నాదికాదని తిరస్కరించిన ఉదంతం చిత్రింపబడింది. గాంధీగారి ''నాన్ పొజెషన్'' అన్న నినాదం దీనికి ప్రోద్బలం కావచ్చు.

''ఆత్మార్పణము'' భారతంలోని 'లుబ్ధకపోతోపాఖ్యానము'ను పెంచి వ్రాయబడిన కావ్యం. తన భార్యనే పొట్టపెట్టుకొన్న కిరాతకుని కడుపుమంట చల్లార్చడానికి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆత్మార్పణచేసిన ఒక కపోతం కథ. ఆత్మార్పణంవల్ల వానిలో కలిగిన మనః పరివర్తనం చిత్రించబడింది. మహాత్ముని ఆత్మార్పణతత్త్వం - జీవకారుణ్యం రెండూ ఈకావ్యంలో ధ్వనింపజేయబడినవి. అందువల్ల ఈ రెండుకావ్యాలూ గాంధీబోధనల ప్రభావముద్ర గల్గినట్టివేయని చెప్పవచ్చు.

స్వాతంత్ర్యదీక్ష :

చర్ల గణపతిశాస్త్రిగారు 1941 లో వ్రాసిన 'సాతంత్ర్యదీక్ష' అనేకావ్యం పరోక్షప్రబోధాత్మకమైంది. ఇందులోని కథ ఏదైనా అది స్వాతంత్ర్యాన్ని సమ్మానించేది. రామనరేశ్ త్రిపాఠి హిందీకావ్యం "మిలన్" కు అనుకరణ. ఇక్కడ కథకన్నా కవి సందేశం ముఖ్యమైంది. స్వతంత్రత, దేశభక్తి సమపాళ్ళలో మలచబడ్డాయి. వ్యక్తి సౌఖ్యంకన్న సమష్టిక్షేమం సమాదరింపదగినదని సూచించారు.

ఈ కావ్యంలో కొత్తగా పెండ్లి అయిన యువతీయువకు లిరువురు దేశం కొఱకు తమసౌఖ్యాలను త్యాగం చేస్తారు. శత్రువుల అత్యాచారాలను అరికట్టివస్తానని ప్రియుడు ప్రయాణం కట్టాడు. ప్రేయసికూడా వెంబడిస్తుంది. ఇద్దరూ బయలుదేరి వెళుతుంటే మధ్యలో పడవ మునిగి విడిబడి పోతారు. ఆమె అడవిలో తిరుగుతూ ఒక మునిని చూస్తుంది, సంభాషణలో ఆయనతో ఇలా అంటుంది.

"ప్రియుడు ప్రాణేశ్వరుడు తలపెట్టి పూర్తి
చేయ దలపెట్టిన స్వదేశసేవ జేయు
టిపుడు కర్తవ్య మిదె ప్రియు యభీష్టమగుట
దాని బూర్తిసేయుచే నాకు ధర్మమిపుడు" అని. (పుట-20)

తనువు, ప్రాణము, సర్వమూ అర్పించి మాతృభూమి స్వాతంత్ర్యంకొరకు పాటుపడతానని శపథం చేసింది. పరుల మాయలవల్ల పేదరికాన్ని అనుభవిస్తున్న ప్రజలను జాగృతం చేయడానికి పూనుకొంటుంది. కూలిన దేశభక్తిని పురికొల్పే పాటలతో యువకులందర్నీ ముందుకు నడిపిస్తుంది. ఎన్నో కష్టనష్టా లనుభవిస్తుంది. అయినా వజ్రసదృశమైన పట్టుదలతో పురోగమిస్తుంది. ఈ సందర్భంలో కవి-

"వజ్రతుల్యము దేశ సేవకుని మనసు
పూల పానుపువలె నుండు ముండ్ల పాన్పు
మదిని మానావమానముల్ కదపలేవు
వేదనల గణింప డతండు ప్రేమమయుడు" (పుట-32) అని

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నాటి జాతీయోద్యమ సేవకుల చిత్తవృత్తికి అద్దం పట్టాడు. ఈవిధంగా ఆమె దేశదేశాలు తిరుగుతున్నసమయంలో అదే ధ్యేయంతో సంచరిస్తున్న ప్రియుడు కలుస్తాడు. ఇరువురూ లక్ష్యాన్ని సాధిస్తారు. కథ సుఖాంతమౌతుంది.

ఒక సాదృశ్యంవున్న కథను కల్పించుకొని తద్వారా దేశీయుల్లో దేశభక్తిని స్వాతంత్ర్యకాంక్షను ప్రేరేపిస్తున్నాడు కవి. ఆ ప్రేయసీ ప్రియుల ప్రతి పలుకులోనూ పాటలోనూ స్వాతంత్ర్యదీక్షయే ప్రతిఫలిస్తుంది. ప్రేమరస రాజ్యాన్ని పాలించే యువతీ యువకులకు సాతంత్ర్య సౌమ్రాజ్యాన్ని స్థాపించుకోమని హెచ్చరికేమో!

బుద్ధ దయామాత :

1915 లో సుశర్మగారు వ్రాసిన 'బుద్ధ దయామాత' అనే లఘుకావ్యం గాంధీ అహింసా సిద్ధాంతంచేత ప్రేరణపొంది వ్రాయబడింది. బుద్ధుని అహింసాతత్త్వాన్ని బహిర్గతంచేసే కథలను ఎన్నుకోవడంలో కాలప్రభావం కనుపిస్తుంది. ఆ విషయాన్ని ఈ కావ్యప్రకాశికలో కోరాడ రామకృష్ణయ్యగారు సూచించారు. "ఇది యొక ప్రాచీన గాథను నవీనయుగమున కన్వయింపజేసి రచించిన ఖండకావ్యము. కాలానుగుణముగ బుద్ధుని యహింసాతత్త్వ మిందు ప్రతిపాదింపబడినది."[66]

దేవదత్తుడనే రాకుమారుడు ఒక హంసను బాణంతో కొడతాడు. అది అనతి దూరంలోవున్న గౌతముని ్రమోల వ్రాలుతుంది. దయామయుడైన గౌతముడు దానికి చికిత్సచేసి దేవదత్తునకు అహింసాప్రబోధం చేయడమే కావ్యేతివృత్తం.

"హంసలోఁ బాతక మింతయున్నదని పల్కఁగ మాటలు లేవు" అని ఒక్క మాటలో గంభీరమైన అర్థాన్ని పొదిగాడు.

పరోక్షంగా మహాత్ముని అహింసాసిద్ధాంతాన్ని ప్రబోధించడమే ఆశయంగా కనుపిస్తుంది శర్మగారిలో.

స్వాతంత్ర్యోత్తరకాలాన వెలువడ్డ శ్రీమతి నండూరి చంద్రమతీదేవి వ్రాసిన 'శాంతి విజయము' (1957) దుర్భా రామమూర్తిగారు వ్రాసిన 'త్యాగము' (1947) దాశరథిగారు వ్రాసిన 'మహాబోధి' మున్నగు కావ్యాలెన్నో ఈ కోవలో చెప్పుకోదగినవి ఉన్నాయి. తెలుగు కావ్యప్రపంచంలో తిరుపతి వెంకటకవుల 'బుద్ధచరిత్రము' అహింసాసిద్ధాంతం రూపు కట్టుకున్నదే అయినా దీనిపై స్వాతంత్ర్యోద్యమ ప్రభావం గాని, గాంధీగారి ప్రభావంగాని లేదు. అహింసాసిద్ధాంతానికీ, విశ్వకారుణ్యానికీ ప్రతీకగా నిలిచే సౌందరనందాది కావ్యాలకు బుద్ధచరిత్ర మార్గం చూపిస్తుందనిమాత్రం చెప్పవచ్చు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

1. ఆత్మకథ - మనిషిలో కవి వాక్యాలు.

2. కృత్యాది - పద్యం-43. 3. కృత్యాది - పుట-7. 4. కృత్యాది - పద్యం-41.

5. తిలక రచన - పుట 8 - కట్టమంచి రామలింగా రెడ్డి.

6. తిలక రచన - పుట 8. 7, 8. 'తెలివిడి' లో తుమ్మలవారిమాటలు

9. మహాత్మ కథ - కృత్యాది-పుట. 3. 10. మహాత్మ కథ-కృత్యాది. పుట. 4.

11. 'మహాత్మకథ' లో కవిగారి ఛాయాచిత్రం క్రిందవున్న పద్యం.

12. మహాత్మ కథ, కృత్యాది : పుట. 6.

13. శ్రీ గాంధీభారతము - ఉపోద్ఘాతము - పుట 3.

14. శ్రీ గాంధీభారతము తొలివలుకులో - నాదెళ్లమేధా లక్ష్మణమూర్తిశాస్త్రి.

15. శ్రీ గాంధీభారతము, అభిప్రాయము - పింగళి లక్ష్మీకాంతము

16. శ్రీ గాంధభారతము-బాల్యపర్వము-ప్రస్తావన.

17, 18. శ్రీ గాంధీ భారతము, బాల్యపర్వము - ఉపోద్ఘాతము - పుట. 13.

19. నిర్యాణపర్వము-అభిప్రాయము-పింగళి లక్ష్మీకాంతము.

20. Dadabai Naoroji. By R. P. Masani. page. 9.

21. దేశభక్తుడు, పీఠికలో జంధ్యాల అయ్యవారుశాస్త్రి.

22. శ్రీ గాంధిదేవుడు - అభిప్రాయము-తుమ్మల సీతారామమూర్తి - పుట. 2.

23. శ్రీ గాంధీ చరిత్రామృతము-పీఠిక-తల్లావఝల ప్రకాశరాయుడు-పుట. 5.

24. శ్రీగాంధీ చరిత్రామృతము : పీఠిక : పుట. 9.

25. పరంజ్యోతి - విజ్ఞాపనము.

26. గాంధీ దశావతార లీలలు-మనవి-నాళం కృష్ణారావు. పుట. 2.

27. నేతాజీ - భూమికలో జాషువా.

28. నేతాజీ : విజ్ఞాపనము - పుట. 6.

29. నేతాజీ : ఆశీస్సు - దుర్భా సుబ్రహ్మణ్యశర్మ. పుట. 1.

30. నెహూర్ చరిత్ర - కృతి ప్రశంస - పుట. 4.

31. Encyclopaedia Americana: Volume 17.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

32. Webster's Seventh New Collegiate Dictionary. Indian-edition. 1971.

33. 'మామాట' - గాంధీతాత కావ్యంలో కవులు.

34. ఆత్మసమర్పణము - పీఠిక - వల్లభజోశ్యుల సుబ్బారావు. పుట. 8.

35, 36. గాంధీ - అమరగీత - పీఠికలో జ్ఞానానంద కవి మాటలు.

37. శాంతియాత్ర పరిచయంలో - వింజమూరి శివరామారావు.

38. శాంతియాత్ర - అభిప్రాయము - బి. ఎస్. మూర్తి - పుట 4.

39. భారతోద్బోధము - ఉపోద్ఘాతములో కవి.

40. ప్రబోధ - విన్నపము : పండిత సీతారామశాస్త్రి : పుట 2.

41. Indian National Movement - N. S. Bose. p. 77.

42. నిరుద్ధ భారతము - పీఠిక - దంటు సుబ్బావధాని.

43. బ్రాహ్మణః క్షత్రియో వైశ్యస్త్రయో వర్ణా ద్విజాత యః
చతుర్థ ఏకజాతిస్తు శూద్రో, నాస్తితు పంచమః (మనుస్మృతి దశమోధ్యాయం).

44. చాతుర్వర్ణ్యం మయా సృష్టం గుణకర్మ విభాగః (గీత,

45. గ్రంథాలయసర్వస్వము - 1924 అక్టోబరు. పు. 127 - నవీనాంధ్రకవులు.
వ్యాసం - పురాణం సూరిశాస్త్రి.

46. గబ్బిలము విజ్ఞప్తిలో - జాషువా.

47. 'గబ్బిలము' - రెండవ భాగము - తొలిపలుకులు.

48. అస్పృశ్యుల విజ్ఞప్తి - విజ్ఞాపనము - కర్ణవీర నాగేశ్వరరావు - పుట. 1.

49. Introduction - 'Kanniti Kaburu' - C. R. Reddy - p. 5.

50. అభిప్రాయము - విశ్వనాథసత్యనారాయణ. పుట. 1.

51. బహిష్కారము. విజ్ఞప్తి:-కవి. పుట. 1.

52. మంగిపూడి వేంకటశర్మ : 'రాణాప్రతాపసింహచరిత్రము' అభిప్రాయము-పుట. 20.

53. చిరంతనానందస్వామి : రాణాప్రతాపసింహ చరిత్రము - అభిప్రాయము-పుట. 27.

54. రాణాప్రతాపసింహ చరిత్ర - విజ్ఞప్తిలో - గ్రంథకర్త.

55. ఆధునికాంధ్ర కవిత్వము - సి. నారాయణ రెడ్డి. పుట. 392.

56. రాణాప్రతాపసింహ చరిత్ర - వ్యాసం - విశ్వనాథసత్యనారాయణ. భారతి 1943:
(స్వభాను కార్తీకం)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

57. రాణాప్రతాపసింహ చరిత్ర - పూర్వపీఠిక - పద్యం 54.

58. రాణాప్రతాపసింహ చరిత్ర-వంగీశాభిప్రాయము-జనమంచి వేంకటసుబ్రహ్మణ్యశర్మ.

59. భారతి : స్వభాను కార్తికము.

60. శివభారతము : అభిప్రాయము : విశ్వనాథ : పుట XIII

61. తెలుగు సాహిత్యం - గాంధీజీ ప్రభావం : పుట : 31.

62. సాందీపని : (జూలై 1971) : తెలుగులో భక్తి కవిత్వం (వ్యాసం).

63. అమరసింహ చరిత్ర - తొలిపలుకు - విశ్వనాథ.

64. ఆధునికాంధ్ర కవిత్వము - సి. నారాయణరెడ్డి. పుట. 451.

65. పఱిగపంట - తుమ్మల : ఉపద. పుట. 74.

66. 'బుద్ధదయామాత' - ప్రకాశిక - కోరాడ రామకృష్ణయ్య. పుట. 8.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆఱవ ప్రకరణం

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

6-1 పద్య ఖండకావ్యాలు

జాతీయోద్యమ ప్రచారానికీ, ప్రబోధానికీ ఈ ఖండకావ్యరూపం ఉపయోగ పడినంతగా మరే ప్రక్రియా ఉపయోగపడలేదని చెప్పవచ్చు. తాను చెప్పవలసిన విష యాన్ని ఖండకృతి అనే చిన్న పరిధిలో గుదిగుచ్చి ఎదుటివారిని సులభంగా ఆకర్షించ డానికి వీలుంటుంది కవికి. పైగా రాజకీయ, సాంఘికపరమైన ఉద్యమాలను సూటిగా చెప్పవలసిన అవసరం వుంది. అందుచేత ఈ ఖండకావ్యరూపం 1905 తర్వాత బహుళంగా వ్యాప్తి చెందింది. జాతీయోద్యమప్రభావితమైన రచనలు ఖండకావ్య రూపంలో వచ్చినన్ని మరి యే సాహిత్యప్రక్రియలోనూ రాలేదనవచ్చు.

"కావ్యలక్షణములన్నీ లేకపోయినా స్వయం సంపూర్ణమై, పూర్వాపర నిరా కాంక్షమై, పరిసమాప్తార్థకమై రసపర్యవసాయి కాగలిగిన కావ్యైకదేశము ఖండ కావ్యమని నిర్వచనము చేయవచ్చును."[1] స్వీయానుభూతి అన్యాపదేశంగానూ, లేదా ఆత్మపరంగానూ ఉంటూ నాతి దీర్ఘాలైన పద్య, గేయ రచనలను ఖండకావ్యాలక్రింద లెక్కించవచ్చు.

ఈ ఖండకృతులకు పత్రిక లిచ్చిన చేయూత ఇంతా అంత కాదు. స్వాతం త్ర్యోద్యమ కాలాన వెలువడ్డ ఖండికలన్నీ పత్రికలమూలంగా వెలుగులోకి వచ్చినవే. అందులో కొన్ని అవకాశాన్నిబట్టి పుస్తకరూపంలో వెలువడ్డాయి. ఈ ప్రకరణంలో ముందుగా పుస్తకరూపాన వెలువడిన పద్య ఖండకృతులను పరామర్శించి, పత్రిక లలో ప్రకటింపబడి పుస్తకరూపంలో రానివాటిని తర్వాత చెప్పుకుందాం.

ఒక కవి ఒకే ఖండకావ్యసంకలనంలో విభిన్న విషయాలమీద రచనలు చేసి వుండవచ్చు. అంటే భిన్నఖండికలు ఒకే పుస్తకరూపాన వెలువడి ఉండవచ్చునని, అందుచేత విషయానుబద్ధంగా ఖండకృతుల్ని వర్గీకరించడానికి అవకాశం లేదు. కవి తన సంకలనంలో ఏ శీర్షికక్రింద ఏ విషయాన్ని ఏబంధించాడో చూడగలమేగాని కవులందరూ ఆవిషయాన్ని ఏవిధంగా రూపొందించారో చెప్పడం కష్టం. అందుచేత ఒక కవిని తీసుకొని, ఆకవి ఏసమయంలో, ఏ ఉద్యమాంశానికి ప్రభావితుడై వ్రాశాడో చూడవచ్చు.

ఖండకావ్యాల్లో పద్య సంకలనాలు కొన్ని, గేయసంపుటాలు కొన్ని వున్నాయి. ఈ ప్రకరణంలో పద్య ఖండకావ్యాలను పరిశీలిద్దాం. ఈ పద్యఖండకావ్య సంకల

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నాల్లో అక్కడక్కడా గేయాలు, మంజరీ ద్విపదలుకూడా చోటు చేసికొన్నాయి. ఒక సంకలనంనుండి మరలా వాటిని విడిగా తీసుకొని చర్చించడం అనవసరమనిపించి ఈ ప్రకరణంలోనే చేర్చడం జరిగింది.

చెన్నాప్రగడ భానుమూర్తి:

వీరి 'భారతధర్మదర్శనము' అనే ఖండకావ్యాన్ని 1906 లో 'ఆంధ్రభాషాభివర్ధినీ' సంస్థ ప్రచురించింది. జాతీయోద్యమసంబంధమైన మొదటి ఖండకావ్యం ఇదే నని చెప్పవచ్చు. ప్రాథమికదశల్లో పత్రికల్లో వచ్చిన ఖండికలనుగురించి నాల్గవ ప్రకరణంలో మనవి చేశాను.

'భారతదర్శనము' 1907 లో ప్రచురింపబడ్డా ఇందులోని ఖండికలు 1905-1907 మధ్యకాలంలో పత్రికలలో ప్రచురింపబడి బహుళ ప్రచారాన్ని పొందినట్టివే. ఈ కావ్యానికి పీఠిక వ్రాస్తూ భాషాభివర్ధినీ సంస్థ కార్యదర్శి వేమవరపు రామదాసు పంతులుగారు - "మనదేశమున నూతనముగా బయలువెడలిన జాతీయ జీవనభావము మనల ననేకాభివృద్ధి సంపాదనా విషయక ప్రయత్నములకు బురికొల్పుచున్నది. ఈ జాతీయ జీవన పోషణకును దాని వ్యాపకమునకును .... కావలసిన గ్రంథములు మన భాషలో పేర్కొనుట కొకటి రెండైనను కానరాకున్నవి"[2] అన్నారు.

భానుమూర్తిగారు సుప్రసిద్ధులయిన దేశభక్తులు. వీరి ఖండకృతి జాతీయభావ సముచితమైంది. ఈ కావ్యంలో నాల్గు శీర్షికలున్నవి. మొదటిశీర్షిక 'భారతమాత'- అనువాదం - 'ఇది బంకించంద్రుని వందేమాతరానికి అనువాదం'[3] అని మొదలి నాగభూషణశర్మగారి అభిప్రాయం. భావసాదృశ్యం వుండొచ్చు కాని కేవల అనువాదంమాత్రం కాదనిపిస్తుంది. "శరదభిరామ చంద్రికలు చారు వసంత సమోత్కరంబులున్" అని ప్రారంభించడంతో బంకించంద్రుని "శుభ్రజ్యోత్స్న పులకిత యామినీం" అన్నమాట జ్ఞప్తికొస్తుంది. కాని పోను పోను చంపకవృక్ష మాలికలో భారతభూమి వర్ణన విభిన్నంగా, విస్తారంగా సాగుతుంది.

రెండవశీర్షిక 'హిందూదేశ దైన్యవిచారము' ఇందులో గత వైభవస్మరణం తోపాటు వర్తమాన కర్తవ్య ప్రబోధకూడా ఉచ్చస్థితిలో సాగింది. "మాతరో! నీ సుతుల్మనుపు మాన్యచరిత్రు లమేయశేముషీఖ్యాతులునై" నెగడిరని, "ఈ తటిం జూడ వారు ధనహీనులు దీనులు సోమరు" లై రని నొచ్చుకున్నారు. బహుళ ప్రచారం

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పొందిన "ప్రొద్దున లేవంగఁ బ్రౌయిరాజవలెనన్న నగ్నిహోత్రము స్వేదనంప వలసె!" (పుట-8) అనే పద్యం ఈ ఖండకృతిలోదే. దేశీయవస్తు వినాశనం-పర దేశవస్తుప్రాబల్యం రెంటినీ సంపూర్ణంగా చిత్రించిన పద్యమిది.

మూడవది "భవిష్యద్భరతవర్ష దర్శనము" ఇందులో జాతికి మహర్దశను కాంక్షించారు. "ప్రశస్తోద్యోగముంబూని దుర్మాత్సర్యంబులు వీడి యేకమై" (పు. 23) నడవమని ప్రబోధించారు. ఇంకా వందేమాతరోద్యమం ప్రసక్తమయింది-

"వందేమాతర మంచుఁ జిత్రవిపులక్ష్మా భాస్వత్పతాకల్వెలుం
గం దేశాంతర సంగ సర్వ జలభాగప్రస్థితిం ధూమ నౌ
కాందోళంబులఁ దూగివచ్చి నిజదేశాలోకనా వాషి నా
నందాంబోనిధి నోలలాడుదురు సన్మాన్యస్థితి న్నీసుతుల్" (పుట. 25)

అని భారతమాతను ఓదార్చారు.

నాల్గవ ఖండిక "భారతీయ ధర్మాధర్మ నక్షత్రమాల" అనేది. కవి తనజాతికి ఇవ్వవలసిన సందేశం పూర్తిగా చోటు చేసికొన్నదీ ఖండికలో. "భారతఖండము మన తపఃఫల" మని "స్వదేశోద్యమము నేటి కమరె" నని సంతసించారు. స్వదేశీ యోద్యమానికి జీవం నేతబట్టల స్వీకారం. ఇందువల్ల

"దేశజనని యొసంగెడి దివ్యమైన
ముదుక బట్టలు ధరియించి హృదయమునను
విమల దేశాభిమానంబు విస్తరిల్ల
మెఱుఁగు లేకున్నఁ బోవునే గరిమ మనకు" (పుట. 27)

అని దేశాభిమానాన్ని బోధించారు. ఇంకా జాతీయవిద్య, పంచాయితీలు, సంఘ సంస్కరణలు మొదలైన అనేక ఆసక్తికరవిషయాలను స్పృశించారు. మత వైష మ్యాలుమాని, ఐక్యంగా పురోగమిస్తే భారతజాతి సులభంగా అభ్యున్నతి సాధిస్తుం దన్న విశ్వాసంవున్న కవి, దాన్ని విడమరచి చెప్పిన కవి.

ఉద్యమం నెత్తిన పెట్టుకొనివచ్చిన కవిత్వంలో సాహిత్యవిలువలు వుండవేమో నన్న అనుమానం కొందరికి కలగవచ్చు. ఇటువంటి కావ్యాలు ఆదానికి అపవాదాలు. అందుచేతనే "భారత ధర్మదర్శనము మనోహరాలంకార శోభ యొదవఁదేనె లొలుకు తియ్యని పలుకులు జమవరుల నమందానంద పయోధ నిర్మగ్న చేతస్కులు గావిం

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చుచు. నిర్మల దేశానురాగముం ప్రబోధించు పద్యకావ్యము''[4] అని ప్రశంసింప బడింది.

మంగిపూడి వెంకటశర్మ:

''జన్మభూమియే స్వదేశమే ఈనాటి దైవము. దేశభక్తియే దైవభక్తిగను, దేశ సేవయే యుపాసక సాధనగను మారినవి''[5] ఈ భావాని కనుగుణంగా కవిత్వాన్ని తీర్చి దిద్దినవారిలో మంగిపూడి వెంకటశర్మగా రగ్రగణ్యులు. దేశాన్నే దైవంగా, జాతీయతనే మతంగా మార్చుకున్న ఆదర్శజీవి ఆయన. సాంఘికసేవ, స్వార్థపరిత్యాగం, దయా, సత్యశౌచాలు ఆయన ఉపాసనలు. దేశభక్తిని ప్రేరేపించే గీతాలను, పద్యాలను చక్కని తేట తెలుగులో రచించి భావంలోనేకాక, కావ్యవైఖరుల్లో కూడ ఆంధ్రజాతీయ స్వరూపాన్ని తెలుప యత్నించిన స్వతంత్రుడు మంగిపూడి. అందు చేతనే ''వెంకటశర్మ జాతీయగీతములు తెలుగువారల దేశారాధన మంత్రములైనవి.''[6]

మాతృభూమికి తనకు గల అనుబంధాన్ని 'భారతమాత' అనే ఖండికలో మహోన్నతంగా చూపించారు ఇది 1911 లోనే ఆంధ్రపత్రిక ఉగాదిసంచికలో ప్రచురించబడింది. తర్వాత 1913 లో 'సరస రసాయనము' అనే ఖండకావ్యంలో చేర్చబడింది.

జీవికీ జన్మభూమికీ ఉన్నసంబంధం - బంధం విడదీయరానిది. అమృత్తికా స్పర్శనంతో పంచప్రాణాలు స్పందిస్తాయి. 'జన్మభూమి' అన్నభావం నరనరాల్లో విద్యుత్తువలె ప్రసరించి హృదయవీణను జలదరింపచేస్తుంది. ఈ భావశైవలిని మంగిపూడివారి మంజరీద్విపదలో ఈవిధంగా ప్రవహించింది.

''చరణంబు లెచ్చోటఁ జరియించుచున్న
హృదయ మించుకయేని నెడలింపలేని
యైంద్ర జాలికబంధ మరియేదొ యొకటి
మన జన్మభూమికి మనకును గలదు''

ఇది చివరకు ''బహు కష్టజీవియై బ్రదుకుచునుండు బానిసచేకూడ భావింపబడును'' అంటారు, తరతమభేదాలు లేకుండా చివరినైనా ''ఏ ప్రదేశంబు మనసార నీవు ప్రేమింతువ''నిన ''మాతృభూమినే మూడుమార్లకు నేను; నెలమి దక్కొత్తఁ బ్రేమించెద నదును'' అని ఘంటాపథంగా పలికారు, ఇది దురభిమానమని కొంద

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రనుమానించవచ్చు. కాని తప్పించుకొనలేని - తప్పించుకొనరాని ప్రేరణమే. దూర తీరాల్లో ఇంద్రభోగాలనుభవిస్తున్నా అంతరంగంలో జన్మభూమి స్మరణ మఱచి పోలేము. అందుకే మంగిపూడివారు-

''నా మాతృదేశమా! నా ప్రాణప్రదము
నా నాకలోకమా! నా తపఃఫలము
నా ప్రాణములకన్న నా మేనికన్న
నతి గాఢముగ నిన్ను నాత్మ ప్రేమించు
చెలగి నేను విదేశ సీమలయందు
బహు సుందరోద్యాన వనములయందు
దీర్ఘమైన కాసార తీరమ్ములందు
స్వర్ణ నిర్మిత దివ్య సౌధమ్ములందు
చెలువు రాజించు పచ్చిక పట్టులందు
విహరించు చున్నను వేవేగముగను
నా జన్మభూమికి నన్ను గొంపోవ
వాయువునకు నేను స్వాగతం బిడుదు
....
నిర్మలంబైనట్టి నీ భూమియందె
నా స్మశానంబు చెన్నారెడుఁగాక
పావన నదులచే భాగ్యదంబగుచు
బొలుపారు నీ పుణ్యభూమినే మామ
కాస్థికల్ విశ్రాంతి నందెడుగాక''

జన్మభూమిపైగల భక్తికి ఇంత నిశితంగా ప్రదర్శించిన తెలుగుకవులు అరుదు.

''మంగిపూడివారు ఈ ద్విపదలో ''జననీ జన్మభూమిశ్చ'' అన్న సూక్తికి కావ్యత్వము కల్పించినారు. ఇవి గోల్డుస్మిత్ వ్రాసిన,

''Wherever I roam, what ever realms to see
My heart unravelled fondly to thee!''

అన్న పంక్తులను స్మరింపజేయుచున్నవి. చిత్రమేనగా వెంకటశర్మగారికి ఇంగ్లీషు భాషావాసనయే లేదు.''[7] అన్నారు నారాయణ రెడ్డిగారు. కాని 'సరస రసాయనం'లో మంగిపూడివారే ఈ ''జన్మభూమి'' ఇలైజా కుక్ అనునామె 'నా జన్మభూమి' యను

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

దాని యనుసరణము అని కంఠోక్తిగా చెప్పుకున్నారు. పైగా ఈ సంకలనంలో చివర ఖండికయైన "స్వాతంత్ర్యము" అనేది 'Lowell' అనువారి 'స్వతంత్రత' కనువాదము అన్నారు.

"ధైర్యశాలురును స్వాతంత్ర్యతత్పరులు
సాహసికులునైన సజ్జనోత్తముల
వంశంబుల జనించి వరలెడువార
మని దంభమదరంగ నతి గర్వమునను
మత్తులై చరియించు మానవులార
ఎందైన బానిసేదే యుండెనేని
సాహసులే ! మీకు స్వచ్ఛందపరులె
....
.... నిర్మలహృదయంబుతోను
బరుల స్వాతంత్ర్యలాభ ప్రాప్తిఁగోరి
యుత్సాహమును జూపుచుండుటయే స్వేచ్ఛ
అది స్వచ్ఛందంబుగా నలరు స్వేచ్ఛ
....
ఎవరు ముఫ్వురఁగాని యిర్వురుగాని
కలసి న్యాయములైన కార్యంబులందు
వర్తింప వెఱతురో వారె బానిసలు"

ఇక Lowell (1819-1891) వ్రాసిన **'True Freedom'** అన్న గీతం -

Men ! whose boast it is that ye,
Come of fathers brave and free,
If there breaths on earth a slave,
Are ye truly free and brave
— ... ...
No ! true freedom is to share
All the chains our brothers wear,
And with heart and hand to be
Earnest to make others free !
... ...
They are slaves who dare not be
In the right with two or three-

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పై రెండింటిని పోల్చిచూచినప్పుడు మంగిపూడివారి ఆంగ్లభాషా సాహిత్యపరిచయం ద్యోతకమౌతుంది. 'దేశభక్తి' అన్న మరోఖండికలో -

"నా స్వకీయంబది నా జన్మభూమి
యిదియంచు మనసార నెన్నడుగాని
యొకసారి తలపోసి యుల్లముప్పొంగ
హర్షింపనట్టి హతాత్ముండె కలడె.
మునుపు తానెందుండి పుట్టెనో యట్టి
దుమ్ములోపలికిని దుఃఖింపబడకె
కీర్తింపబడకె శ్లాఘింపగా బడకె
గౌరవింపబడకె క్రమ్మరబోవు" అన్నారు.

ఈ చరణాలు Walter Scott రచించిన,

Breathes there a man with soul so dead
Who never to himself hath said
This is my own, my native land!
... ...
... Shall go down
To the vile dust from whence he sprung
Unwept, unhonoured and unsung.

అనేదానికి అనుకరణగా కనుపిస్తుంది.

'మానవసేవ' అనే ఖండికలో మానవసేవ మాధవసేవ అనే విషయాన్ని ప్రతిష్ఠించారు.

"మానవులసేవయే దేశమాతృసేవ
దేశసేవయే సకల లోకేశసేవ
కావునను దేశభక్తులు దైవభక్తు
లఖిల మానవసేవ సేయంగ వలయు"

మంగిపూడి పురుషోత్తమశర్మ :

మంగిపూడి పురుషోత్తమశర్మగారు వెంకటశర్మగారి సోదరులు. నిష్కళంకమైన సేవానిరతి, చెఱసాలలకుసైతం భయపడని దేశభక్తి, త్యాగబుద్ధి పురుషోత్తమ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శర్మగారి ఆభరణాలు. తను పుట్టిన భారతి పుట్టెడు బానిసత్వంలో మ్రగ్గుతున్న సమయాన పూర్ణస్వరాజ్యకాంక్షతో ప్రజలను మేల్కొల్పిన జాతి పికము శర్మగారు.

ఈయన 1919-1931 మధ్య వ్రాసిన ఖండికలు 'కోయిలపాటలు' అనే సంకలనరూపంలో వెలువడ్డాయి. అందులోని 'హంసలు-నెమళ్లు' అనే ఖండకృతి శ్వేతజాతి అహంకారాన్ని ఎదుర్కొన్న కరవాలం. భారతీయులకు తమ గడ్డమీదనే సంతత పరాభవం ప్రాప్తిస్తుంటే సహించలేకపోయారు. ప్రోజ్వల కమనీయ నాగర కతా ధన్యులూ ఊర్జితక్షేత్ర పూర్వచరిత్ర సముపేతులు అయిన జాతీయుల వేదనకు అక్షరాకృతే 'హంసలు-నెమళ్లు'.

"ఇప్పిరో మాధ్యదేవత నేమనందు,
మానుషమునకు తెలుపె ప్రమాణమొక్కొ
....
ఐనచో నిక కోయిల కలర రాదు
బకమునే కని యాహ్లాద పడగ వలయు
శారికనుజూచి కాదు ప్రశంస చేయ
బొల్లి గద్దనె పొడగాంచి పొగడవలయు"[8]

తెల్లవారు బకములు - బొల్లి గద్దలు, భారతీయులు పికములు, శారికలు, నల్లకలువలు, నీలమణులు, మేలి కస్తురి. అంతరగుణం ప్రధానంగాని బాహిర వర్ణం కాదని ఇందులో చాటినట్లయింది.

ప్రథమ ప్రపంచసంగ్రామంలో (1914-18) భారతీయులందరూ ఆంగ్లవిజయాన్ని కాంక్షించారు. అందువల్లనే తమ ప్రాణాలొడ్డి యుద్ధరంగంలో వీరవిహారం చేశారు. యుద్ధానంతరం స్వపరిపాలన (self-government) లభిస్తుందనే ఆశతో ప్రభుత్వాని కండగా నిలిచారు. 1915 లో శర్మగారు పల్కిన పల్కులు దాన్ని వ్యక్తం చేస్తాయి.

"ఏడజూచిన తామెయై యెసగుచుండి
సమద శాత్రవనీకముల్ చక్కడునిమి
ధీరులై జీవ రక్తమ్ము ధారవోసి
పూత మానస్థికల శ్వేతభూమి రాల్చి
దశదిశల్ యశశ్చంద్రికల్ రాల్చినారు"[9] అని.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గణనీయమైన వేరొక ఖండిక "పొలిపాట". 1930 లో రాయవేలూరు 'జైలు' నుండి వ్రాసిందీ గేయం. ఇందులో ముఖ్యంగా సర్వజాతి సమైక్యత బోధింపబడింది. "మా భేదములు మంట గలిపేశాము". ఆబాలగోపాలం భరత మాతను సేవించడానికి ఆయత్తమైనామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

పతిత భారత ఘోర
పరిభవానల మార్చ
వ్రతులము, నవ్య భా
రత వీర సుతులము
వితత సర్వార్పణో
ద్యతి మతిని నీవరికి
కుతుకమున వచ్చినామే తల్లి ! (పొలిపాట)

చిరదాస్యబంధ బంధురవేదనలలో నలిగిన ముప్పయికోట్ల కంఠాలు విప్పి చెప్పి నట్లయినది. "నీ కిదే కానుకగ మా తనుప్రాణముల్ తెచ్చాము" అని స్వరాజ్య లక్ష్మిని ఆహ్వానిస్తారు. కవి హృదయంలోని ఉద్వేగం కవిత్వాని కొక వింత సొబాయలందించింది.

"మా కమ్మ నూర్పు తె
మ్మెరల ధూపమ్ములు
మా వాడిచూపు మెఱు
పుల గండ జోతులు
మా పొంగు నెత్తురుల
మధుర పానకములు
అందాలతో వచ్చి
అందుకోవమ్మా" (పొలిపాట)

1931 లో రాయవేలూరు 'జైలు' కటకటాలనుండి తప్పించుకొని దేశంమీద పడిందే మరో ఖండిక, 'స్వేచ్ఛాగానము.' ఇటువంటి కవితలు సకృత్తుగా లభిస్తాయి.

"నా తనువు కర్కశోపల నర్దకుడ్య
రాజ పరివృతాయ పంజరాంతమున
శృంఖలాబద్ధమై కృశియించుచుండు ;

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

 Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నామపి నిహేయ సపథమ్ము నధిగమించి
దిక్కుగమిదాటి యశ్రుత ద్వీపములను
నిత్య స్వేచ్ఛావిహారియై నెగడుచుండు''

ఇది ఆయన ఒక్కడి భావము మాత్రమే కాదు. చెఱసాలల్లో క్రమగ్గే నాయకవాహిని లోని నిబిడంగా దాగిన నిట్టూర్పు. పోతే 'దేవతాపులను' కుక్కలైనా ముట్టని హేయ పదార్థం. కాని వారి రచనలు చవిచూచేది మాత్రం మధుర రసాయనమే. కారణం దేశంకొలకు తింటున్నామన్న సంతృప్తి - త్యాగశక్తి. ఈ అపూర్వమైన అను భూతినే కవి,

''నా యొడలు డస్సి క్రుస్సి నానాటశల్య
లేశమైనను తొన విశిష్ట విమల
దివ్యకాంతి మా యమర దేహమొండు
దినదిన ప్రవర్ధమానమై తేజరిల్లు'' అన్నమాటల్లో వ్యక్తం చేశారు.

ఎందరిప్రాణాలు ఆహుతయితే అంతగా ఉద్యమానికి బలం చేకూరుతుంది. దినదిన ప్రవర్ధమానమై స్వాతంత్ర్యకాంక్ష అంతగా తేజరిల్లు తుందని శర్మగారి వాక్కు. ఉద్వేగ సంభృతమై. ఉద్యమ సంబంధమై ప్రజలను ఊపివేయగల ఉత్తమకవిత్వం వ్రాసినవారు మంగిపూడి పురుషోత్తమ శర్మగారు.

బలిజేపల్లి లక్ష్మీకాంతకవి :

స్వరాజ్యోద్యమం, అందులోనూ గాంధీజీవలన ప్రత్యక్షంగా ప్రభావితమైన వ్యక్తుల్లో బలిజేపల్లివారు ఒకరు. వీరు వ్రాసిన 'స్వరాజ్యరథము', స్వరాజ్యసమస్య ఖండకావ్యాలు యిందుకు ప్రబలోదాహరణలు. దేశభక్తి - కవితాశక్తి రెండూ ప్రోది చేసుకున్నవ్యక్తి లక్ష్మీకాంతకవి. వీరి ఖండకావ్యాలు రెండూ అత్యంత దేశభక్తి ప్రపూరితాలు.

ఈకావ్యాల్లో స్వరాజ్యోద్యమం, దానితత్త్వం, ప్రచారం, వివరణం, లోక మాన్యతిలక్ చేసిన సేవ, ఆయనతర్వాత గాంధీ నాయకత్వం వహించడం మొదలైన విషయాలు మహత్తరంగా చిత్రించబడ్డాయి.

తిలక్ మరణశయ్యనుండే గాంధీని దీవించారు. 1920 సెప్టెంబరునుండి మహాత్మాగాంధి ఈ ఉద్యమానికి నాయకత్వం వహించారు. దాన్ని మనసులో పెట్టు కొని బలిజేపల్లి —

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"తరి గాంధీయుగ మేగుదెంచె నిక నేతత్భారతీయ స్వరా
జ్య రథం బాతని సారథిత్వమున నే సాగింపుడంచున్ జగ
ద్గురు దేగేన్దివి లోకమాన్యుడదె యుద్ఘోషించె దూర్యధ్వనుల్
ఉరుతద్దివ్య రథంబు లాగుటకు రండో భారతీయ ప్రజల్"

అని ప్రజానీకానికి పిలుపునిచ్చారు. ప్రజాబలమే స్వరాజ్యసంపాదనకు సోపానమని ధ్వనింపచేశారు. ఇటువంటి శక్తివంతమైన కవిత్వం గనుకనే ఈ కావ్యంలోని చాలాపద్యాలు ఆకాలంలో బహుళప్రచారం పొందాయి.

విద్యార్థులను సంబోధిస్తూ గాంధీజీనిగూర్చి వారికి చెప్పినమాటలు పేర్కొనతగినవి. 'గాంధి భగవాను' వాక్యములను నమ్మి ఆదరించమన్నారు.

"సాక్షాత్ నారాయణమూర్తియే మరల గాంధీస్వరూపం
బు గైకొన్నాడీ జగదేక నాయకుని వాక్కుల్ వేదముల్"

ఆయనవాక్కులు వేదాలు కావడానికి కారణం వుంది. గాంధీజీ స్వాతంత్ర్యోద్యమాన్ని కేవల రాజకీయ సమరంగా భావించలేదు. "తన సత్యాన్వేషణ (An Experiment with Truth) లో ఒక భాగంగానూ, చిరంతనమైన ఒక పరావిద్యకై సాగించే నిరంతర సాధనగానూ స్వీకరించారు."[10]

కాశీనాధుని వీరమల్లయ్య:

"స్వరాజ్యప్రబోధము" (1922) అనేది వీరమల్లయ్యగారి ఖండకావ్యం. తిలక్ నిర్యాణం, గాంధీజీ రాజకీయరంగ ప్రవేశం గ్రంథస్థం చేసినవారిలో వీరొకరు. బలిజేపల్లి లక్ష్మీకాంతకవిగారి వలెనే నాయకస్తుతితో పాటు స్వరాజ్యతత్త్వ ప్రబోధం చేశారు.

ఈ ఖండకావ్యంలో స్వరాజ్యప్రబోధము, తిలక్ నిర్యాణము, భరతమాత దుఃఖోపశమనం, గాంధీ అవతారఘట్టం మున్నగు శీర్షిక లున్నాయి.

'ఘనుండు గాంధి నిను సంభాళింపగానున్న గాసంతైనను భయమేమి నీకు గలదమ్మా' అని భరతమాతకు దుఃఖోపశమనం గావించారు. గాంధి మహత్తుకూడా చెప్పినట్లయింది. తిలక్ నిర్యాణంవలన జాతికి కల్గినఖేదం గాంధీ నాయకత్వం స్వీకరణం వల్ల మోదముగా మారాలని కవి ఆశయం.

'గాంధీ అవతారఘట్టము' అను శీర్షికలో—

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"ధర్మమును జేరి గాపాడు ధర్మరాజు
దగ నధర్మము నెడ యమధర్మరాజు"

అని ఆయన ఘనత పేర్కొనబడింది. "One ought not to be deterred from right action when one is sure of Rightness."[11] అన్న గాంధిగారి వాక్యాలే కవిని ప్రేరేపించియుండవచ్చును. ధర్మమని తను నమ్మినదాన్ని ధైర్యంగా ఆచరించే తత్త్వం గాంధీమహాత్మునిది.

'స్వరాజ్యప్రబోధ' మనే ఖండిక ప్రబోధాత్మక మైంది. నాయకులు చెప్పిన మార్గంలో నడిచి స్వరాజ్య సంపాదనను సుకరం చేసికోమని ఉద్బోధిస్తారు. ముఖ్యంగా ఈ ఖండకావ్యం 'గాంధి, భగవానుడు' అన్న అంశను నిర్ధారణ చేయడానికే వ్రాయబడింది.

ఉమర్ అలీషా కవి :

1908-1944 మధ్య వీరు వ్రాసిన ఖండికలన్నీ 'ఉమర్ అలీషా ఖండకావ్యములు' అన్నగ్రంథంగా ప్రచురితమైంది. 1915 లోనే 'గ్రంథాలయములు' అన్న శీర్షికతో వ్రాసిన పద్యాలలో వీరి దేశభక్తి సూచితమైంది—

"జననియు జన్మభూమియును స్వర్గము కన్న గరీయమైన చం
చనియెడు వాణి వీనులకు హాయిగ" (పుట-8) సోకినదట.

"ఈ దేశంబిపు డంధకారమయమై యల్లాడుచున్
రోజు లెంతో దైన్యంబునం బుచ్చుచున్నద"ని (పుట-8)

పరిపాలకుల దౌర్జన్యాన్ని, జాతిహైన్యాన్ని స్ఫురింపజేశారు.

'ఏకమత్యము' (1916) అనే పద్యాల్లో జాతుల ఐక్యాన్ని ప్రబోధించారు. జాతి అనే ఓడపై—

"భిన్నమతము వారలున్నవారు
ఒకరి కెగ్గుగదుర నొకరు రంధ్రముసేయ
సమముగానె హని సంభవించు" (పుట-42)

నన్నారు. దేశాభ్యున్నతిని ఆలోచించేటప్పుడు మతం అడ్డు రాకూడదన్న అభిప్రాయముంది. 'జన్మభూమి' అనే ఖండిక భారత ప్రశస్తిని తెలియజేసేది. (పుట-228)

1919 లో నిమ్నజాతి ఉద్ధరణకై పిలుపు ఇచ్చారు. ప్రకృతిలో ఎక్కడా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

లేనిమైల - అంటు, మనుష్యుల కెందుకు అని ప్రశ్నిస్తారు. "గంధవహున కేమైనను గలదె మైల?" (పుట-18)

"శ్వపచ బ్రాహ్మణ భేదముల్ సలిపి మనుజ
కోటియను మేటి సౌధంబు గూలునట్టు
నిప్పు పెట్టిరి" (పుట-19) అని బాధపడ్డారు.

పంజాబు దురంతాలకు దురపిల్లిన అలీషా కవిగారి హృదయం ఆంగ్లేయుల్ని శపించింది.

"ఈయఘ మూరకే విడువ దీ విపరీతము దారుణంబు, యే
దో యొకనాడు చండి యిలుదూరి మహాప్రళయంబు లీల రా
జేయును భారతీయునెడ జేసిన పాపఫలంబు మీకు, కా
జేయు ధనంబు వడ్డి గ్రసియించినరీతి, గ్రహింపుడెంతయున్" (పుట-37)

దయ్యరు పిశాచను అనీ అనడం జరిగింది.

'అహింసా గీతము' (పుట-76) లో (1921) గాంధీ మొదలగు ధీరమతుల నెంచి హింసను విసర్జించాలని ఉద్బోధించారు. 1922 లో 'గాంధి' అన్న ఖండికలో దువ్వూరి రామిరెడ్డిగారివలెనే "స్వరాజ్యరథంబున గాంధి" అధివశించడం దర్శించారు. గాంధీమహత్తును—

"హిందూ ముసల్మాను లేకమైనారన్న
గాంధీమహాత్ముని కతన గాదె
అన్యదేశపు బట్టలంటమాని రటన్న
గాంధీమహాత్ముని కతన గాదె" (పుట. 176)

అని ప్రశంసించారు. 1922 లోనే 'రాటము' అనే కవితలో—

"రాటము సాంఖ్యరూపము విరాట్పురుషాకృతి చూచినన్ జగ
న్నాటక సూత్రధారి, యిది నాడును నేడును కల్పవృక్షమై
కాటకమనే పిశాచమును గాల్చు ఫిరంగి; పరంగి పాలికిన్
చేటులమూట, మా ప్రజలు చేసిన పుణ్యము గణ్య మన్నిటన్"

(పుట. 231)

అని స్వదేశీయోద్యమ శంఖారావాన్ని పూరించారు. నిరాఘాటమైన కవితాధారతో నిర్మాణకార్యక్రమాంశాన్ని అందించారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఉమర్ అలీషా జాతీయవాదులైన మహమ్మదీయుల్లో ఒకరు. శాసన సభా సభ్యులుగా కూడా దేశానికి సేవ చేసినవారు. జాతీయోద్యమ సమరం సాగుతున్న సమయంలో ప్రతి సన్నివేశానికి చలించి కవిత్వం వ్రాశారు.

దువ్వూరి రామిరెడ్డి :

జాతీయోద్యమం వల్ల ప్రభావితులై తిరిగి, జాతీయోద్యమానికి దోహదం కల్పించే కవితలను అందించిన ఆధునికాంధ్ర కవుల్లో కవికోకిల దువ్వూరి రామిరెడ్డి గారి స్థానం చిరస్మరణీయమైంది. వీరి ఖండకృతులు చాలవరకు కృష్ణాపత్రిక, ఆంధ్రపత్రిక సంవత్సరాది సంచిక మున్నగువాటిలో ప్రకటింపబడినవే.

గాంధీజీ రాజకీయరంగ ప్రవేశానికి పూర్వమే రామిరెడ్డిగారు స్వాతంత్ర్య శంఖాధ్వానాలు వినిపించారు. 'భారతమాతృప్రబోధము'[12] (1916-18) అన్న కవితలో ప్రభాతరుచులలో అంధకారమ్ము లీనమై పోవడాన్ని చూచారు. నిద్రా పర్యంకం వదలి రమ్మని భారతిని పిలిచి, తనయుల మేలుకొలుపులు వినిపించారు.

''మును గంగా లహరీ తరంగ తతులన్ జోకొట్టు స్వాతంత్ర్య గా
న నినాదంబులు నేడు తత్ప్రియ సుతానందాత్మవీణా రవ
మ్మున సమ్మేళనమంది నాగరకతా పూర్ణత్వ సంధాన సూ
త్ర నినాదంబయి మిన్నుముట్ట జననీ తల్పంబు లే డిగ్గవే'' (పుట. 296)

'దేశమాతృస్తవము' (పుట. 201) లో ప్రాచీనభారతీయుల ఔన్నత్యాన్ని ప్రశంసించారు. అంతేకాక వర్తమాన యుగంలోని వివేకానందుడు, జగదీశచంద్ర బోస్, రవివర్మ, రవీంద్రుడు మొదలైన మహానుభావుల్నీ స్తుతించారు. మూడడుగులు ముందుకుపోయిన కాలానికి కళ్ళెంవేసి ఆరడుగులు వెనక్కు నడిపించాలన్న ఆకాశా తొంగి చూసింది—

''పుణ్య స్రవంతికా పులిన భాగంబుల
వేద ఋక్కులఘోష వెలయవలయు'' (పుట. 301)

అన్నమాటల్లో. చివరకు మళ్లా తిప్పుకొని ''భారతీయు లొనర్చు ప్రతికార్యమున జాతీయతా వ్యక్తి చాటవలయు'' నంటారు.

1918-21 మధ్యకాలంలో వ్రాసిన ఖండికలను 'నక్షత్రమాల' అనే సంకలనంలో చేర్చారు. ఇందులో ''స్వాతంత్ర్యరథము'' మకుటాయమానమైంది. విను

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వీధిలో బయలుదేరిన స్వాతంత్ర్యరథం కనుపించింది. ఆ రథాన్ని అధిష్ఠించినవాడు 'నిజప్రభావ దుర్వార పవిత్రమూర్తి, ధర్మజీవనాకారము, శాంతిబింబము, ప్రజాహృదయము' అయిన గాంధి. ఆ రథాన్ని ప్రభుత్వాలూ శాసనాలూ ఆపలేవు, దాని ఉరవడి ఉరుముకు లేదు. అడ్డగిస్తే నడ్డి విఱగవలసిందే.

> ''నిలువదు స్యందనంబు ధరణీపతి పాలన దండభీతిచే
> నిలువ దనాథబాష్పములు నిల్చిన పల్లపునేల, మోసగిం
> పుల మఱపించు క్రించుదనపుంజ దురాత్ములకాఁగఁబో దన
> ర్గళ జవమొప్ప నేగెడిని గన్నులకుం గనరాని చోటికిన్'' (పుట. 22)

ఇది ప్రజారథం. దాని కింధనం ప్రజలే.

> ''లేవు దివ్య తురంగముల్, లేవు కరులు
> ప్రజలే యా తేరుమోకులు పట్టువారు'' (పుట. 22)

అని ప్రజాసందోహానికి, వారు పాల్గొనే స్వాతంత్ర్యోత్సవానికి నివాళులు పట్టారు.

'జాతీయగీతము' (పుట. 50) లో భారతమాత దాస్యబంధాలను తెంచాలన్న ఆరాటం కనుపిస్తుంది. 'రాట్నపు పాట' (పుట. 53) భారతభావి సౌభాగ్యానికి చిహ్నం.

> ''తిప్పవే రాట్నమా - దేశ చక్రంబు
> విప్పవే రాట్నమా - విజయ కేతనము''

'మాతృమందిరము' అనే ఖండిక 1922 లో వ్రాసింది. మాతృమందిర దర్శన కుతూహలంతో కొందరు యాత్రికులు బయలుదేరుతారు. ఉద్యమంలో పాల్గొనాలనుకునే ప్రజలే యీ యాత్రికులు. మాతృమందిరం స్వాతంత్ర్యసిద్ధియే. కొద్ది దూరంలో మాతృమందిరం కనుపిస్తుంది. అంతలోనే ఆకాశవాణి పలుకు వినిపిస్తుంది. మీరు ''దుర్బలచిత్తులు.... కార్యశూన్యులు మార్గమధ్యము నుండి మరలెదరు గాని, తిలకింపలేరు మందిర పుణ్యభూమి'' (పుట. 99) అని - దారిప్రక్కనే పడివున్న ఒకపుర్రె పలికింది.

> ''మాతృదేవీ బలిమంటపమందు
> యజ్ఞపశువుగ నిల్చునంతటి భాగ్య
> మెవనికి సిద్ధించు నిందఱిలోన

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నా మహాపురుషుని యటికాలిదుమ్ము
ప్రజల శిరంబెక్కి భవ్యంబు సేయు'' (పుట. 101)

నని త్యాగ గుణం కావాలని అర్థం. ఎవరూ ముందుకు రారు. ఒక్క యాత్రికుడు (నిజమైన దేశభక్తుడు) ముందుకొచ్చి—

''ఇట్టి త్యాగము నాకు నాదర్శకంబు
బాధలే నాకాప్త బంధువర్గంబు
....
స్వాతంత్ర్యరథమెక్కి సంసిద్ధుఁడనుగ
మునుకొంటి, గుఱ్ఱాల బూనింతు నిపుడె'' (పుట. 102) అంటాడు. ఉత్తమాశయంతో. త్యాగుల హృదయాల నవగం చేయడానికి నిదానాత్మకంగా నిర్మించిన కావ్యఖండిక యిది.

'భవిష్యద్దర్శనము' (1922)లో సర్వ సమానవత్వాన్ని సమాశ్వాసించారు రామిరెడ్డిగారు.

''సకల మానవజాతి సంతతులు కుల
వర్ణభేదంబుల బాటింపబోక'' (పుట. 106) మనాలని ఆనాదే ఊహించారు.

'సమరతృష్ణ' లో (1922) జాత్యహంకారాన్ని నిరసించి, మానవత్వాన్ని నిలుపమని ''నిస్సహాయయు దాస్య నిగళబద్ధయును నగు నమాయకపు'' (పుట. 106) భారతజాతిని పీడించవద్దని ఆంగ్లేయులతో మొఱపెట్టుకున్నారు.

'సేవ' అనే ఖండికలో భరతమాత మందిరంలో దివ్వెనై - ఆమె పాదపూజల వాడు పూవై - భారతీదేవి విపంచిక రవళించే తంత్రులై - జన్మభూమి శౌర్యసౌరభ్యాలు చల్లు గీతనై - కదన వీరులచేతి ఖడ్గధారలలో మెఱుపులై'' (పుట. 126) మెలగమని ప్రబోధించారు. భారతీయుల భాగ్యరాశిని తరలించుకొని పోయిన ఆంగ్లేయులమీద కసియే 'లూటీ' అనే గేయం.

రామిరెడ్డిగారు 1928 లో వ్రాసిన 'జాతీయత' అనే ఖండిక జాతీయతకే నిర్వచనంగా నిలిచిపోతుంది. జాతీయత జవజీవాలన్నీ పోగుపోసి చూపిన కవిత.

''ఓసి జాతీయతా, నీ బలోజ్జ్వలత్వ
మెంత; నీ శక్తి సామర్థ్యమెంత: నీదు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శంఖరవమునఁగల యింద్రజాలమెంత;
అస్థిపంజరములు సైతమాడునేర!" (పుట. 225)

ఈకవి ఖండికలలో మరొక ముఖ్యమైన రచన 'గాంధి' (1932 నవంబరు లో వ్రాసింది) అనేది. ముప్పయి మూడుకోట్ల భారతీయుల్ని సమరానికి నడిపిన ఆయన నాయకత్వానికి జోహారు లర్పిస్తారు. అసహాయోద్యమ జంఝును పద్యాలలో రూపొందించారు. ఉప్పు సత్యాగ్రహం మొదట మొదట ఏవిధంగా అవహేళనకు గుఱి అయిందో, రానురాను దేశాన్నంతటిని ఎంతటి మహోద్వేగంలో ముంచెత్తిందో చెబుతూ రామిరెడ్డిగారు—

"హేళనపాత్రమై మొదట, నింతగ నంతగ మోసులెత్తి, వే
వేలకు వేలునౌచు జన విశ్వసనీయముగాఁ జెలంగి, యు
ద్వేల పయోధి వీచికల తీరున రేగి సమస్తదేశముం
మూలము ముట్టనూచెఁగదముం లవణోద్యమ తత్త్వమెట్టిదో"
(పుట. 232)

అన్నారు. ఇంతేగాక గాంధిగారి దీక్ష, ప్రేమ, అహింస, భక్తి, సత్యవ్రతం అన్నీ నిరూపించబడినాయి. ఆయన కార్యశూరత్వమే కాక ఆధ్యాత్మికతత్త్వంతో దేశాన్ని రక్షణచేసిన విధానాన్ని చెబుతూ—

"చావుం బ్రతుకులు రెంటికి
నావలి మార్గంబు ద్రొక్కు నచలుడ వగుటం
మావలె దలపంగోరవు" (పుట. 238)

అన్న నిజాన్ని వ్యక్తీకరిస్తారు. మామూలు ప్రజలకు మహాత్మునికి గల వ్యత్యాసం వ్యక్తమైంది ఇందులో. మహాత్ముడు అచలుడు. చావు బ్రతుకుల కతీతమైనమార్గం త్రొక్కినవాడు, ప్రజలు సామాన్యులు.

ఉద్యమకాలంనాటి విభిన్న సన్నివేశాలను, సందర్భాలను - నాయకులను - పురస్కరించుకొని 1916 నుండే జాతీయ భావసంపన్నాలైన కవితలను వెలార్చినవారు రామిరెడ్డిగారు. జాతీయాభిమానం వీరి కవిత్వంలో ఎంత సంలీనమైందో చెప్పలేము. ప్రకృతిని వర్ణించేటప్పుడు కూడా ప్రకృత భారతస్థితిని మఱచిపోలేరు. అందుకే 'సంధ్య' అనే ఖండికలో—

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"ఎలలకు నేగుపక్షికుల మెల్లఁ గులాలయములంటి యాతురం
బలుచుచు వచ్చుటం గనగ భారతదేశ సువర్ణ సంపదం
బర ధరణీ జనుల్‌గని యపార ముదంబున దానిఁ దోచుకోఁ
బరుగిడి వచ్చిరో యనగ భావమునం బొడగట్టు వింతగన్" (పుట. 19)

ఇందులో ఆంగ్లేయుల రాక కవి కుపమానంగా ఉపకరించింది. కవి మనస్సు నంటు కొన్న బాధ ప్రతిక్షణం ఏదో ఒకరూపాన పైకి ఉబికి రావడానికి ప్రయత్నం చేస్తూనే వుంది. అందుకే 'సంధ్య' వర్ణనలోకూడా ఈభావం తొంగిచూచింది. "రామిరెడ్డి గారివలె జాతీయభావనకు సంఘచైతన్యము నద్దినవారు భావకవులలో లేదని చెప్ప వచ్చును."[13]

వడ్డాది సీతారామాంజనేయులు :

పూడిపెద్ది కాశీవిశ్వనాధశాస్త్రి :

వీరిరువురూ 1921 లో ప్రచురించిన 'స్వరాజ్య గీతామృతము' చాల ప్రచారం పొందిన ఖండకావ్యం. నిరక్షరాస్యులకు సైతం దేశదైన్యస్థితి సుబోధకం చేయవలెనని వీరిదీక్ష. "మన సోదర కష్టజీవులు - వినికిమాత్రముననే సులభముగా గ్రహించి సర్వకాల సర్వావస్థలయందును మాతృనామసంస్మరణమున పుణ్యార్జనముచేసి ధన్యు లగుటకు మేముద్దేశించితిమి"[14] అని చెప్పారు కవులు. పైగా ఇది 'మర్త్యుల కమరత్వము' సిద్ధింపజేయు 'స్వరాజ్య గీతామృత' మన్నారు.

ఈ కావ్యాలలోని 'భారతమాత గీతము' బహుళప్రచారం పొందింది. దేశ సేవకుల కందరికీ ఆదరపాత్ర మైంది - ప్రచారసాధనమైంది. (అనుబంధంలో ఇవ్వ బడింది.)

"దండాలు దండాలు భారతమాత
అవి అందుకొని దీవించు, భారతమాతా

అనేది పరప్రభుత్వతత్త్వాన్ని భారతీయుల నిస్సహాయత్వాన్ని రెండు చరణాల్లో పొదిగి,

"అది రాజ్యమంతా పాలిపట్టు భారతమాతా
మేమందులోని యీగలము భారతమాతా" (పుట. 5) అన్నారు,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రాజకీయ బానిసత్వానికి తోడు ఆర్థిక బానిసత్వంకూడా దాపురించిన భారతదేశానికి స్వదేశిపరిశ్రమలు - కల్లుమానుట మొదలైనవి విరుగుడుగా భావింప బడ్డాయి. సర్వ విషయాలను కూలంకషకంగా వర్ణించే యీగేయం 310 పంక్తుల్లో సాగుతుంది.

"స్తవరాజము" అనే పద్యఖండంలో కవులు గాంధీప్రస్తుతి చేశారు. అవతార మూర్తిగా భావించి—

"యుగయుగమందు ధర్మ మిల సూర్జిత పద్ధతి నిల్పి యుద్ధరిం
పగఁ ప్రభవింతునన్న నిరవగ్రహుఁదార్యుడు, కృష్ణమూర్తి పెం
పెగయగ గర్మయోగియన నిప్పుడు గాంధిమహాత్మునట్లు పు
ట్టుగ గనె...." (పుట. 19) నన్నారు.

దువ్వూరి రామిరెడ్డిగారివలెనే వీరూ స్వరాజ్య రథసందర్శనం చేసుకున్నారు. ఆ రథానికి వందేమాతరధ్వజము - గాంధి సారథి - భారతజనసభయే పార్థుడు. ఇక యుద్ధమా బ్రిటిషు కౌరవులతోనట, సమరం ధర్మబద్ధమైంది అన్నారు.

"భారతమాత నొంచెడు నభాగ్యపిశాచము బారద్రోలి యిం
పార స్వరాజ్యవైభవము నందగ కంకణధారులై మహా
ధీరవరేణ్యుల న్బలుకు తెల్లము జేయరె! పేరు నిల్పరే!
భారత పుత్రులార! కడుపారగ గాంచిన తల్లి గావరే! (పుట. 36)

అని ప్రబోధ. మానమే పెన్నిధానం. ప్రాణమైనా పణంగాపెట్టి స్వతంత్రత నిలుపుకో గల అభిమానం అవసరమని బోధించే కవితలున్న ఖండకావ్యమిది.

పిలుపాటి నారాయణశాస్త్రి :

'చీరాల పేరాల వనవాసము' (1922) అనే ఖండకావ్యం సహాయనిరాకరణ తత్త్వాన్ని తెలియజేసేది. 1921-22 లలో ఆంధ్రదేశాన్ని ఉత్తేజితమొనర్చిన ఘట్టాల్లో 'చీరాల పేరాల వనవాసం', పల్నాటి పుల్లరి నిరాకరణము, పెదనందిపాడు శిస్తు నిరాకరణోద్యమము ప్రముఖమైనవి. సహాయ నిరాకరణతత్త్వం సామాన్యుల్లోకి ఎలా చొచ్చుకుపోయిందో తెలియజేసేందుకు ప్రబల సాక్ష్యాలైన సంఘటనలు. సామాన్యుడు తలచుకొంటే అధికారుల్ని ఆటలాడించవచ్చు. ఈ ప్రాంతాల ప్రజలు రేచులై, త్రాచులై ప్రభుత్వ యంత్రాగాన్ని హడలగొట్టారు. దేశాన్ని అశ్చర్యంలో ముంచారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చీరాల పేరాల ప్రాంతాన్నిచూచి కవి ఉద్విగ్నుడై వారిచర్యలను వర్ణిస్తూ—

''అనినారు మమ్మందరిని గాల్చివేసిన
నిండ్ల పన్నును మాత్ర మివ్వమనుచు
చనినారు కడు ధైర్యమున చెఱసాలకు
సత్యాగ్రహ వ్రతాచరణ దీక్ష'' (పుట. 9) అంటారు.

ఆంధ్రరత్న దుగ్గిరాల గోపాలకృష్ణయ్యగారి నాయకత్వం చీరాలవారికి పెట్టని కోట. ఇళ్లు వాకిళ్లు వదిలి పూరిగుడిసెల్లో పదకొండు నెలలు ప్రవాసంచేసిన ప్రజల త్యాగం నిరాకరణ వామనకు ఆదర్శప్రాయంగా నిలిచిపోయింది.

ఇందులో ఇంకా 'స్వదేశీ వస్త్రస్వీకారం, రాటము' మొదలైన కవితలుకూడా వున్నాయి. రాటమునుగురించి ఆకర్షకమైన పద్యం చెప్పారు —

''రాటము భారతీయ ధనరాశుల గుంజెడి తెల్లవారి కా
రాటము, నిన్న నేడొగి శిరంబును జూపు స్వరాజ్యలక్ష్మి వ
య్యాటము, హైందవ ప్రముఖులందరు జిత్త సరోరుహంబుల
గాటముగా స్మరించెడి జగద్ధిత మంత్రమటంచు నెంచుడీ'' (పుట. 22)

తుమ్మల సీతారామమూర్తి :

జాతీయకవిగా, బాపూజీ ఆస్థానకవిగా తుమ్మలవారు సర్వదా ఆంధ్రులకు స్మరణీయులు. వీరి మహాకావ్యాలు - లఘుకావ్యాలు ఇంతకుముందే పరామర్శించడం జరిగింది. ఇక్కడ వారి ఖండకావ్యకృతులను గురించి తెలుసుకుందాం.

''పారతంత్ర లక్షణాలన్ని సుసంపన్నములై జాతిని జీవచ్ఛవాన్ని చేసివైచినవి. ఈ యధోగతినుండి దేశము నుద్ధరించుటకు—భారతమును మఱల అనేక విధాల మేల్కొల్పడానికి యత్నిస్తున్నారు. సీతారామమూర్తి చౌదరిగారు ఈ మహోద్యమమునకు నడుముకట్టిన కవులలో ప్రథమగణ్యులు.''[15]

వీరి ఖండ సంకలనాల్లో 'పఱిగపంట' ప్రముఖమైంది. అనేకసందర్భాల్లో చెప్పిన కవితలన్నీ సంపుటీకరింప బడ్డాయి.

గాంధీగారి జీవితానికీ, ఉద్యమానికి, ఇంతగా తంద్రించిన కవి కనుపించదు. ''గాంధి ధర్మ మెకపాటిగ ప్రాక్తన పుణ్యముంటచే'' (పుట. 181) రుచించిందనీ కన్ను విచ్చినతర్వాత వ్రాసిందంతా గాంధి కథే, గాంధి సందేశమేనని చెప్పు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కున్నారు. "వారి రచనలన్నింట నంతో యింతో గాంధి ధర్మగంధం ఉంటూనే ఉంది"[16] అన్నారు కాటూరివారు.

ఈ పఱిగపంట ఖండకావ్యంలో గాంధీజీ మరణానికి స్మృత్యంతంగా వ్రాసిన 'అమరజ్యోతి' అనే కవిత ఉన్నతశిఖరాల నందుకున్న రచన. ఇంతటి ఆత్మాశ్రయత, భక్తిభావము నిండిన రచనలు అరుదుగా లభిస్తాయి. విశ్వనాథ వారన్నట్లు "సీతారామమూర్తి చౌదరిగారు గాంధీజీ యొక్క సిద్ధాంతమయాయులు. ఇది వారి కవనమునకు పట్టుకొమ్మ. ఈ సిద్ధాంతము వారి సర్వకవిత్వమందు సుమణులలోని దారమువలె అనుస్యూతముగా వచ్చుచునేయుండును. ఇది వారి కవితాసరస్వతికి జయపతాక"[17]

ఈ 'అమరజ్యోతి' లో కవితావేశము, దుఃఖానుభూతి పార మెరుగకుండా కలిసి ప్రవహించినాయి.

"చచ్చిరి దేశభక్తులు విశాంపతులిద్ధకవుల్ ప్రవక్తలుం
జచ్చిరిగాని మున్నెవని చావునకుం బ్రజలిట్లు క్రుంగిరే
సచ్చరితుండు పోవునెడ సర్వజగంబు లిటుల్ వెలార్చె న
త్యచ్చతురాదరంబు, హృదయోద్గత భక్తియు సానుభూతియున్"

(పుట. 176)

ఈ ఖండకావ్యంలో 'ఆదర్శవీరుడు' అనేకృతి భగత్‌సింగు నురితీసిన సమయంలో వ్రాసింది. భారతీయ పౌరుషానికి ప్రతీకగా నిలిచినవాడు భగత్‌సింగ్. స్టాండర్స్ అనే తెల్లదొరను నట్టనడివీధిలో 'పిస్తోల్' గుండ్ల కాహుతిచేసిన వీరకేసరి. 1931 లో ప్రభుత్వం ఆయన్ను ఉరి తీసింది. ఆ ఉరి తీత ఉసికొల్పగా తాదాత్మ్యం కల కథ నెన్నుకొని సీతారామమూర్తిగారు ఈ ఖండికను వ్రాశారు. ఔరంగజేబు నెదిర్చిన తేజ్ బహద్దూర్ కథ యిది. తేజ్ బహదూర్ పల్కిన పల్కుల్లో—

"క్రూరత నూఁది నీవిపుడు కోసెదు నా శిరః మంతమాత్రఁ జే
కూరదు నీకు సంతస మకుంఠిత శౌర్యులు సిక్కుజోదు లీ
వీరుని నెత్రుచుక్క కాక వేవురు పుట్టి మొగల్ ప్రభుత్వ ధా
త్రీ రుహమున్ బెకల్తురు గరిఘలు కుంకటి వేరులూడగన్" (పుట. 44)

'వీరధర్మము' అనే మరోకవిత 1930 లో ఉప్పు సత్యాగ్రహ సమయాన వ్రాసింది. ఇది బాలచంద్రుని కథ ఆధారంగా రచింపబడ్డది. బాలచంద్రుడు యుద్ధానికి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పోతున్నప్పుడు తల్లి ఐతాంబ వారించడానికి ప్రయత్నిస్తుంది. అప్పుడు బాలచంద్రుడు పల్కిన పల్కుల్లో నాటి సత్యాగ్రహులు కన్పిస్తారు.

> ''పుత్రుడని మిత్రుఁ డనియుఁ గళత్రమనియు
> భర్తయని సోదరుండని బాంధవుఁడని
> బాలుఁడని వృద్ధని తలంచు వేళగాదు
> తల్లిరో! సాగుచుండే స్వాతంత్ర్య రణము'' (పుట. 6!)

1931 లో 'విద్యార్థి' అన్న ఖండికలో భావిభారత పౌరులైన విద్యార్థులకు ప్రబోధం చేయబడింది. ''దాస్యస్ఫూర్తిఁ జింతాభరాపాద్యంబై భరతోర్వినేడు విలపింపఁగా సాగె'' (పుట. 20) చూడుడని యువకులను హెచ్చరించారు.

వీరు వ్రాసిన పాదధూళి (1945), స్వతంత్రభారతము (1947). నేతాజీ (1946) మొదలైన జాతీయోద్యమ ప్రభావకవిత లీ'పఱిగపంట' లో చోటు చేసి కొన్నవి.

ఈయన మరొక ఖండకృతి 'శబల'. ఇందులో ఈయన తొలి రచనలు చాల ముద్రింపబడ్డాయి. ఖద్దరుగుడ్డనుగురించి అస్పృశ్యనివారణాన్నిగురించి వ్రాసిన ఖండికలు కవికి వాటియెడగల అపారమైన అభిమానాన్ని సూచిస్తాయి.

తుమ్మల వారిటీపల ప్రచురించిన 'సమదర్శి' (1967) కూడా పై భావాలకు ప్రత్యక్ష నిదర్శనంగా నిలిచేదే. దేశసేవలో అరమగ్గిన నాయకుల ప్రశంస లిందులో ఎక్కువగా కనుపిస్తాయి. అందుకే వారిది ''యుగానుకూలమైన కవిత''[18]

తెనుగుతోటలో జాతీయ కావ్యఫలాలు పండించిన కవికర్షకుడు తుమ్మల. ''సర్వాంగ సుందరమైన చౌదరిగారి కవిత్వం చదువుకుంటే ప్రాణాలు లేచివస్తవి''[19]

సాయం వరదాదాసు :

సర్వమతసమన్వయం, మహాత్ముని మహత్తు ప్రతిబింబించే ఖండకావ్యం వరదాదాసుగారి 'భారత వీరప్రబోధము', 'రాం రహీం యేక్ అల్లా అని నమ్మండి' అనేది దాసుగారి సిద్ధాంతం.

''గాంధీగారి ఆంధ్రపర్యటన'' అనే ఖండికలో—

> ''— — గుణరత్న కంధి మహాత్మగాంధి
> వచ్చుచున్నాడు గనుడు వివ్వచ్చు పగిది

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పాండవులరయ వానికి బాసటగుచు
కురుబల విరంకుశత్వంబు గూల్చిరయ్య
ధీర వరులార యో ఆంధ్ర వీరులార.''

అని ఆంధ్రుల్ని ప్రబోధించారు. దాసుగారి కంటికి పరదేశవస్త్రం 'మురికిబట్టగా', 'మాయబట్టగా', 'పాపిబట్టగా' కనుపించిందట. అందువల్ల —

''కాల్చి మసి జేయవలెనంచు గాంధి తెల్ప
త్యాగమున ప్రకాశించెడు ధన్యులార
తెండు తెండు కుప్పగవేసి మండజేయు
డాంధ్ర ధీర యువకులార ఆర్యులార !''

విదేశవస్త్రాలు కొండలంత కుప్పలువేసి తగులబెట్టినమాట నిజమే. దాని ప్రభావమే ఈ వ్రాత. ఇటువంటివాటిలో కవిత్వం కన్న, ఉద్యమంమీద వారికున్న మమత్వమే ప్రధానంగా గోచరిస్తుంది.

గరిమెళ్ళ సత్యనారాయణ

గరిమెళ్ళవారి పేరు వింటేనే 'మాకొద్దీ తెల్లదొరతనం' జ్ఞాపకం వస్తుంది. అంతగా ప్రజలహృదయాల్లో చోటు చేసుకున్న కవి లేడనడం అతిశయోక్తి కాదు. స్వరాజ్యకాంక్ష హత్తుబత్తులైన దేశభక్తుల సన్మానాన్నేగాక సానుభూతిని సంపాదించిన కవి గరిమెళ్ళ. అగ్నిసదృశమైన స్వాతంత్ర్యోద్యమానికి గరిమెళ్ళ జంఝామారుతం. ఆయన కవిత్వం ఆజ్యం.

''స్వాతంత్ర్యవాంఛ అను తేజస్సుతో మిళితములు కాని కవితాసక్తియు, సాహిత్యాభిమానమును కేవలవ్యసనములును, విద్యాభిరుచి యొక విలాసమాత్రమును, దైవభక్తి యొక బూటకము''[20] అని భావించిన దేశభక్తుడు గరిమెళ్ళ.

ఆనాడు దేశంలో జరుగుతున్న, జరుగవలసిన జాతీయ సంక్షోభం విజ్ఞానవంతుల హృదయాలకు, రచనలకు, అభిరుచులకు ఎట్టి కొత్తరంగులను ప్రసాదింపలేకపోయిందని చింతించారు. అందువల్ల ఈ 'ఖండకావ్యము' (1926) లో దేశసేవకుల, నాయకుల యిబ్బందులు, అవమానాలు గాఢంగా అనుసంధింపబడినవి. నాయకుల త్యాగాన్ని అర్థం చేసికోలేని అజ్ఞానాన్ని పారద్రోలవలసిన ఆవశ్యకతనూహించి ఐకమత్యాన్ని ప్రబోధించారు.

అనైక్యతాపిశాచం, ఆరనిగుండమై భారతదేశాన్ని అణగారుస్తుందన్న భావం.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

 Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"మారోతలు పోరులుం దెగని రుగ్మతలంబడి కుళ్ళి కుళ్ళి
అపాతకమే గదమ్మ పలుభంగుల మమ్ములనీడ్చి కొట్టెడిన్" (పుట-22)

అన్నమాటల్లో వ్యక్తమైంది. అనైక్యత మొదటి పిశాచమైతే, అస్పృశ్యత రెండవ పిశాచం.

"అస్పృశ్యులని యొక అసదృశంబగు జాతి
నాదరింపక బైట కంపినాము
....
తలచుకొనఁకొద్ది హృదయముల్ దగ్ధమగును" (పుట-23)

అని హృదయవిదారకంగా వ్రాక్కుచ్చారు.

మహాత్ముని సిద్ధాంతాలు కవిని ఆకట్టుకొన్నాయి. ఆయన బోధనలు ప్రజలను కష్టాల కడలి దాటించగలవను విశ్వాసంతో—

"భారత భాగ్యచంద్రునకు బారెడు పోగు నొసంగుడంచు సం
సార పయోధి దాటిన విశాల మనస్కుడు గాంధి చెప్ప ఈ
చేరువ నెవ్వరద్ది చెవి చేర్చెడు వారల్ తోచకుందు రీ
ధారుణి కెట్టు సిరుల ధామముకాగల భాగ్యమబ్బుటల్" (పుట-25)

అని వేదన ననుభవించారు. అంతేకాదు. "గాంధి చొక్కముగఁ జెప్పు పుణ్య సూత్రంబు నెఱపని పొచ్చెమునకు" దరిద్రులవుతారని దేశీయుల్ని శపించారు.

'భారతవీరుల త్యాగప్రశంస' అన్న కవితలో పూర్వవీరుల స్మృతిపరంగా దేశభక్తుల ధైర్యానికి దోహదం కల్పించారు. స్వార్థత్యాగి స్థానం "సదాశివుని మూర్థముపై చంద్రుని పోలికన్" (పుట-31) అన్నారు. అంటే మాననీయుల్ని ప్రజలు మస్తిష్కాలపై ధరిస్తారన్న ధ్వని. దేశభక్తుడు పూజార్హుడనడం నిజమే.

ఆదిపూడి సోమనాథరావు:

వీరు రచించిన 'గాంధీమహాత్ముడు' (1931) అన్న ఖండకావ్యంలో గాంధీ మహాత్ముడు, శాంతిసమరము (12-3-1930), 'గాంధీ ఇర్వినుల ఒడంబడిక' (5-3-1931) అన్న మూడుశీర్షిక లున్నవి. మహాత్ముని మహనీయ గుణాలచేత ఆకర్షితులైనవారిలో ఆదిపూడివా రొకరు—

'గాంధీమహాత్ముడు.' అన్న కవితలో గాంధిగారి నిరాడంబరజీవనాన్ని ప్రతి ఫలింపజేశారు—

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

''వందిమాగధ పాఠక ప్రతతి లేదు
తనువుపైఁ గవచాదులు దాల్పలేదు
....
ఆయుధముఁ బట్టి యెఱుగడు హస్తమందు
అఖిల సద్గుణ కంధి మహాత్మగాంధి'' (పుట-1)

కవి దృష్టిలో గాంధి మహిమానురూప మహర్షి. శాంతాత్ముడైన మహాత్ముడు. రూపుదాల్చిన ప్రతిజ్ఞ. భీతియెరుగని వీరుడు. దేశభక్తిని-దైవభక్తిని మేళవించిన భారత పుత్రరత్నం.

'శాంతిసమరము' అనే ఖండికలో....

''శాంతిబలమ్ములు గదలసాగె
ఉప్పుపైఁ బన్ను దప్పింప యోగ్యమంచుఁ
బూని లవణాలయమ్ముల మూప దాడిగె
వేన వేలీత చెట్లను విఱుఁగ ద్రోసె
మెండుగ విదేశవస్త్రములు మండజేసె'' (పుట-14)

నని వాడవాడలా ప్రజ్వరిల్లిన నూతనోత్సాహాన్ని, శాంతి సమరసామర్థ్యాన్ని నిరూపించారు. ప్రభుత్వ దమననీతి నెదిర్చి శాంతిబలగం చిత్తధృతితో ముందుకు సాగిన సందర్భాలు గుర్తుకొస్తాయి.

వేలూరి శివరామశాస్త్రి :

శివరామశాస్త్రిగారు ప్రచురించిన 'ఏకావళి' అనే ఖండకావ్యంలోని ఖండికలన్నీ 1910-39 మధ్య వ్రాయబడినవి. ఇందులోని 'దేవాలయ ప్రవేశము', 'ప్రేమ' మొదలయిన ఖండికలు జాతీయోద్యమ ప్రభావజన్యములే. 'దేవాలయ ప్రవేశము' అనే ఖండిక అస్పృశ్యతను నిరసించేది. మధురానగరంలో మహాదేవుని ఉత్సవాలు జరుగుతుంటే ఒకమాలడు గుడి ప్రహరీగోడకు ఎడంగా ధ్యానముద్రలో నిలచి ఉంటాడు. ఆ దారినబోయే పూజారి అతణ్ణిచూచి కసురుకుంటాడు. అప్పుడా మాలని సమాధానం - ధ్యానం, రెంటినీ శాస్త్రిగారు—

''కుక్కలు చూడవచ్చు నట క్రోతులు చేతులుసాచి భక్తిమై
మ్రొక్కఁగవచ్చుఁ జీమలును ముంగిట సాగిల బారవచ్చు నల్

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రక్కల నీగలున్ ముసరవచ్చునుగాని మనుష్యకోటిలో
నొక్కడనయ్యు నేనిచట నుండగరాదు గదా సదాశివా'' (పుట-25)

అన్నపద్యంలో వ్యక్తం చేశారు.

శాస్త్రిగారు ఏకోపాసనా నియతులు. దేవుడొక్కడే. మత మొక్కటే అనేది వారి విశ్వాసం. అందుచేత భాగ్యవంతుల్నీ, నిర్భాగ్యుల్నీ సమంగానే ప్రేమించారు. ''మాలండు బ్రాహ్మణుండు నాకు సంతవ్వు'' అన్నారు. (పుట-105)

గాంధీ తత్త్వప్రభావం కుదురుకున్న మనీషులు శాస్త్రిగారు.

జాషువా :

జాతీయోద్యమంచేత విశేషంగా ప్రభావితులైనవారిలో జాషువాగారు ఎన్నదగినవారు. ఈయన వ్రాసిన కొన్ని కావ్యాలను ఐదవప్రకరణంలో ముచ్చటించుకున్నాం. చక్కని భాషాపాటనంతో, మధురమైనభావనతో పెంటిసిపోయిన ఈయన ఖండకావ్యాలు ఆంధ్రలోకాన్ని కదిలించివేసినయి.

కులవ్యవస్థతో నతమతమయ్యే భారతజాతికి జాషువ ఒక కవితా ప్రవక్త. అస్పృశ్యతను గురించి జాషువా వ్రాసిన కవితలు మానవత్వానికే ప్రతీకలుగా నిలుస్తాయి. ఆయన వ్రాసిన ''శ్మశానవాటిక'' ఒక్కసారి చదివితే చాలు, జాత్యహంకారం కూకటివ్రేళ్ళతో కూలిపోతుంది.

''ఇట నస్పృశ్యత సంచరించుటకుఁ దావే లేదు, విశ్వంభరా
నటనంబుల్ గుబఱించి, గర్భమున విధ్వస్తంబు గావించి, యు
త్కటపుం బెబ్బులితోడ మేఁక నొక ప్రక్కన్ జేర్చి జోకొట్టి యూ
రటఁగల్పించు నభేద భావమును, ధర్మబిందుగా రాదెడిన్''[21]

మానవత్వంలేని లోకంకన్న స్మశానమే మిన్న. ఇది నైరాశ్యం కాదు. ఒక నీచమైన వ్యవస్థమీద తిరుగుబాటు. అగ్రవర్ణాల నాగరాజు కాటుకు సమవర్తి సమాధానం.

'బాష్పసందేశము'[22] అన్న మరొక ఖండికలో 'ప్రాతచుట్టము' ల హేయ జీవితం చిత్రింపబడింది. తరతరాలనుంచి దిక్కులేక బక్క చచ్చిన పంచముల దీనాలాపాలు వినిపించారు. ''అనుగుం దమ్ములు దిక్కుమాలి పురబాహ్య క్షోణింగారాడ సువర్ణమందిరాల సమాసీనుడవై కూర్చుండ న్యాయమా,'' అని ప్రశ్నించారు. ''మా ముత్తాతలనుండి నిను సన్మానించి, నీకోసమై మా మేనంగల రక్తబిందువుల

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సంపత్తి న్సమర్పించినాము'' కాని నీకుమాత్రం ఈషణ్మాత్రమైనా కృతజ్ఞత లేదని నిలదీసి అడిగారు. నిజంగా నీలో స్వాతంత్ర్య సముపార్జనా కాంక్షవుంటే—

''కారుణ్యంబున నంటరాని తనముం ఖండింపవా? యీ నిరా
ధారవ్యక్తుల ఘోషణంబులు వినరాదా నీకు? నాంగ్లేయులం
మా రాజ్యంబిడుడంచు వేడుకొనుచున్నా విట్టి కిత్తురా?
ప్రారంభంబున నిన్ను దిద్దుకొనుమయ్యా! కోర్కె సిద్ధించెడిం''[23]

అని హెచ్చరించారు.

కులానికి కుళ్ళాయిపెట్టి మంచిని మంటిలో త్రొక్కే మనుషుల్నిచూచి జాషువా పడిన ఆవేదన చెప్పరానిది. తాను కవి. వ్రాసిన కవిత్వం అపాతమధురం. కాని ఆదరణ అలభ్యమైంది, దాన్ని 'రాజదర్శనము' అన్న కవితలో ఎంతో బరువుగా చెప్పారు. మనోహరమైన కవితలను వెలార్చినా కృతికర్త లభింపక తన 'కవనపటిమ కంట తడివెట్టిన'దట. అందుకే 'కర్ణు దేమాయెం గులపరీక్ష కలల నడుమ?' అన్నారు. 'రావు వేంకటకుమార నుహీపతి సూర్యరాయ భూజాని' చేరి-

''నా కవితావధూటి వచనంబు నెగాదిగం జూచం రూప రే
ఖా కమనీయ వైఖరులు గాంచి 'భళీభళీ' యన్నవాడె. 'మీ
దేకుల' మన్న ప్రశ్న వెలయించి, చివుక్కున లేచి పోవుచో
బాకున గ్రుమ్మి నట్లగును పార్థివచంద్ర! వచింప సిగ్గగుం''[24]

అని హృదయం ద్రవించేటట్లు విన్నవించుకున్నారు. సిగ్గు పడవలసింది జాతి గాని - జాషువా గాదు. సంఘం ఎంత నిర్దయగా ప్రవర్తించిందో పలచి చూపెట్టారు.

'పంచముడు'[25] అన్న మరొక శీర్షికకూడా మరువరానిది. ఎన్నో ఉద్యమాలు సాగించి ఉద్రూత లూగిస్తున్నారు గాని ఈ అస్పృశ్యత అనే అంతర్గత జాడ్యానికి మందిచ్చే భిషక్కులు కనుపించలేదాయనకు. ఈస్థితి తలబోస్తే గుండెలో 'సూదులు మోసులెత్తు' ననేమాట నిజం. కడజాతిని కలకాలం కత్తులబోనులో బంధించడం న్యాయం కాదనేది ఆయన సిద్ధాంతం.

పైన చెప్పినదంతా సమస్యకు ఒక పక్షం మాత్రమే అని 'హైందవ నాగరాజు'ల బుసలు, తర్వాత 'ఇంటిగుట్టు' కూడా బయటపెట్టి తన నిజాయితీని నిరూపించుకున్నారు. అస్పృశ్యుల్లోనే మాలలకూ మాదిగలకూ ఉన్న వైషమ్యాన్ని నిశితంచేస్తూ—

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"వాని గుడిసెమీద వాలిన కాకి, నా
గుడిసెమీద వాలగూడ దెపుడు
కాకులందు మాలకాకి మాదిగ కాకి
రూఢిసేయు మా విరోధములను"[26]

అని కుండ బ్రద్దలు కొట్టినట్లు చెపుతారు. పరులతప్పులు నెన్నేటప్పుడు తమ తప్పులను ముందుగా సవరించుకోమని ఉద్బోధ. ఈ సూత్రంమీదనే భారతజాతిని కూడా స్వాతంత్ర్యసంపాదనకు పూర్వం జాతిలోని దొసగుల్ని దిద్దుకోమన్నారు.

'సవతి తల్లి'[27] అనే మరో ఖండికలో జాషువావారు ఒక 'బుల్లికథ'ను చొప్పించి జాతివైరాన్ని చూపించారు. కాకిగూటిలో ఒక కోకిల రెండు గుడ్లు పెడుతుంది. కాకి వానిని పొదిగి కొన్నాళ్ళకు కూత విని నిజం గ్రహించి పొడిచి చంపడానికి ప్రయత్నిస్తుంది. అప్పుడా కోకిల పిల్లల్తో కాకి—

"కులము దాచుకున్న బల ఘాతుకులు మీరు
వంశమెల్ల మైల పడ్డ దిపుడు"[28] అని చీదరించుకొని—

"కులము లేనివాడు బలగ ముండనివాడు
పనికిరాడు నేటి భారతమున"[29] అని గొప్ప సందేశం యిచ్చింది. ఈ కథవల్ల భంగ్యంతరంగా కులాల కీచులాటను సూచిస్తున్నారు జాషువాగారు.

"త్యాగ మొనర్చినవారువోలె నీతులు వచియించుచుం గులము తోకలు మానరు" అని కుహనా త్యాగుల ముసుగుల్ని తొలగించారు.

"ఖాదీ రాటపు వింత తుమ్మెదల ఝుంకారము" వినిపించి 'బాలాదిత్య ప్రభతో— స్వేచ్ఛయను సంధ్యాలక్ష్మి రా" నున్నదని ఆశించారు. "నీ గర్భంబున గాంధి పుట్టినపుడే నీ కష్టముల్ చుట్టలై యేగె" నని భారతిని సమాశ్వాసించారు.

ఇంకా వీరు వ్రాసిన భరతమాత, ధర్మకిరీటము. సుబాసుబోసు, స్వేచ్ఛాదినము, తహతహ, నవభారతము మొదలైన ఖండికలు జాతీయభావ సమన్వితాలే.

పీడిత మానవుల కన్నీటిగాథలకు కావ్యత్వం కలిగించి, తన్మూలకంగా గాంధీజీ ఆశయాలైన విశ్వమానవ ప్రేమ, సర్వమానవ సమానత్వాలను చాటి చెప్పిన కవి జాషువా. 1930 ప్రాంతాలనుంచి దేశంలో సాగిన వివిధాలైన ఉద్యమాలకు, మార్పులకు, జాతీయ భావోత్కర్షకు తన ఖండికలలో చోటిచ్చారు. ప్రత్యక్షంగానూ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పరోక్షంగానూ జాతీయోద్యమ సంబంధమైన విషయాలను కావ్యరూపంలో చిత్రించి ప్రఖ్యాత జాతీయకవుల మొదటిపంక్తిలో పీఠం వేయించుకోగల్గినారు.

సుబ్రహ్మణ్య భాగవతులు :

వీరు 'భారతమాత' (దుర్మతినామ సంవత్సరం) అనే ఖండకావ్యం రచించారు. ఇందులో ప్రస్తుత శిక్షలు - స్వరాజ్యము, ప్రజలకర్తవ్యము మొదలైన ఖండిక లున్నవి. ప్రస్తుత శిక్షలు అన్న కవితలో స్వాతంత్రేచ్ఛ ఎటువంటిదో నిరూపింపబడింది.

''బంతిని క్రింద గొట్టినను పైకి మరింతగ లేచురీతి వా
రెంతటి క్రూరపద్ధతుల నీ మన యుద్యమమాప నెంతయో
యంతకు నంతగా నతిశయంబయి వర్ధిలుచుండు గాని యా
వంతయు తగ్గిపోవదని యా ఘను లిప్పు డెరుంగ బల్కుడీ'' (పుట-2)

కోరికోరి కారాగారాల కరిగే నాయకులు, వారిత్యాగాలు కొనియాడబడ్డవి. ''చెఱసాలల్ పృథు చంద్రశాలలె యగున్'' అన్న చిలకమర్తివారి పద్యానికి విస్తార వ్యాఖ్యానరూపమైన పద్యం వ్రాశారు సుబ్రహ్మణ్య భాగవతులుగారు.

''శిక్షలా యివిగావు శ్రీ భారతాంబకు
దాస్యముక్తికి సాధనములుగాని
జైలులా యివిగావు స్వాతంత్ర్యలాభ సా
ధనమున కేర్పడు కవాటములుగాని
నిర్బంధ మిదిగాదు నిఖిల భారతదాస్య
బంధముల్ ద్రెంచు సత్పథముగాని
కఠిన ప్రవాసముల్ గావివి భారత
రమ సేవకై ప్రయాణములుగాని
ఆ నిరంకుశ పాలకు లాగ్రహమున
సలుపు పద్ధతు లన్నిటివలన మనకు
త్వరిత గతితో స్వరాజ్య సంపాదనంబు
గలుగు, నిర్బంధమన జంకవలదు ప్రజలు'' (పుట-5)

స్వరాజ్యము. ప్రజల కర్తవ్యము అనే ఖండికల్లో న్యాయవాదులను, వర్తకు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

లను, విద్యార్థులను, రైతులను తమ విద్యుక్తధర్మాలను న్యాయంగా నిర్వర్తించమని ప్రబోధించారు.

వీరు వ్రాసిందే మరొక ఖండకావ్యం ''భారతగీతములు'' అనేది. ఇందులో ముఖ్యంగా స్వేచ్ఛలేనిదే బ్రతుకులేదనీ, స్వాతంత్ర్యం పురుషార్థమనీ - అది లేని వాడు పశుతుల్యుడనీ చెప్పడం జరిగింది, 'రాటము' అన్న ఖండంలో—

''రాటములు బెట్టి గుడ్డల
పాటుబడి తయారుచేసీ పలువుర కిచటన్
వాటముగ భుక్తికై పని
పాటలు కల్పించుమయ్య భారతపుత్రా'' (పుట-8)

అని చెప్పి స్వదేశీవృత్తులను ఉచ్ఛస్థితికి తీసుకపోవలసిన అవసరాన్ని గుర్తింప జేశారు. మతాలు భిన్నమైనా దేశానికై ఏకగ్రీవంగా పనిజేయడమే జాతీయత అని నిర్వచనంకూడా చేశారు.

బద్దిరెడ్డి కోటేశ్వరరావు :

1931 లో వీరు 'వందేమాతరం' అనే ఖండకావ్యాన్ని వ్రాశారు. సత్యాగ్రహ సమర శంఖాధ్వానం విని ప్రతిధ్వనించిన కావ్యాల్లో ఇదొకటి. మాతృభూమికి దేశ భక్తునకు జరిగిన సంభాషణగా సాగిన రచన. 'వందేమాతరం' అనే కవితలో గాంధీ మహత్తును చెబుతూ—

''భువి నహింసావ్రతమున నే బురుషుడేని
ప్రభునితో బోరినాడె స్వారాజ్యమునకు,
పోరి లోకైక పూజ్యుడై భూరి కీర్తి
గాంచనున్నాడు విజయుడై గాంధియొకడె'' (పుట-7)

అని ప్రశంసించారు.

'స్వరాజ్యసంధి' అనే ఖండికలో గాంధీ-ఇర్విన్ ఒడంబడిక, రౌండ్ టేబిలు సమావేశాలు స్పృశింపబడ్డాయి. సమావేశాలఫలితంగా స్వాతంత్ర్యం దక్కుతుం దన్న ఆశ వుంది వీరిలో, కాని సమావేశఫలితం తేలిపోయింతర్వాత కవిలో నిస్పృహ చెలరేగింది. అందుకే పూర్తిగా వామపక్షానికి జరిగి 'స్వరాజ్య ఢంకా' అనే ఖండకావ్యం రచించారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

'స్వరాజ్య ఢంకా' (1931) విప్లవభావాలను పుణికి పుచ్చుకొన్నట్టిది. శాంతి యుత ఉద్యమంతో స్వాతంత్ర్యం సంపాదనం సాధ్యమని కొందరు, రక్తం చిందకుండా అందదని మరికొందరు. బద్దిరెడ్డిగారి ఖండకావ్యం ఈ అతివాదధోరణిని ప్రతిబింబిస్తుంది. ఈయనకు ఆదర్శం భగత్ సింగ్—

"భగత్ సింగ్ ప్రభృతులు దేనివలన జచ్చి
యిహ పరంబుల కీర్తి నార్జించినారో
దానికే ప్రాణముల నేని ధారవోసి
భారతాంబ మనోవ్యధ" (పుట-16)

తీర్చవలె నంటారు. పైగా సాక్ష్యాలు పట్టుకవచ్చి—

"ఏ రాజ్యప్రజలైన హింసలు గావింపకను
స్వారాజ్యం దెచ్చినారవ - ఇటలి యైర్లండు
దేశీయులైన రక్తధారలు గావించియె
స్వతంత్రీయులైనారు" (పుట-14) అంటారు.

హింసాత్మకమైన ఉద్యమాన్ని ప్రచారంచేసే కవిగా కనుపిస్తాడు బద్దిరెడ్డి.

బండారు ఆంజనేయులు :

'స్వరాజ్యము' అనే ఖండకావ్యం (16-10-1936) లో వ్రాశారు. ఇందులో మహాత్ముడు - మోతీలాల్ స్మృతి మొదలైన కవిత లున్నాయి. గాంధీ "అనురక్తి మీరంగ నవనిని బాలించు - రాట్కిరీటములేని రాజమౌళిగా" భావింపబడ్డారు. కావ్యం చిన్నదైనా కవిత్వం మంజుల వాగ్విలసితమైంది. 'మహాత్ముడు' అనే ఖండికలో—

"సారభారత వరవనీస్థగిత శాంతి
సార సాకర సంజాత సత్యకాండ
శీర్ష భాసుర నవ సరసీరుహంబు
నా, నహింసా సుగంధము న్మనుజ షట్ప
దములకుం గూర్చు; మర్త్యుడే తలప గాంధి"

అనేది ఉదాహరణం.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

'సత్యాగ్రహ యజ్ఞము' అనే శీర్షికలో సత్యాగ్రహోద్యమాన్ని యజ్ఞంగా భావించారు. ఇందు జవహర్ హోత, మాలవ్య బ్రహ్మ, పటేల్ ఉద్గాత, తదితరులు సదస్యులు, శాంత్యహింసలు స్రుక్స్రువములు. ఇటువంటి యజ్ఞంలో పాల్గొనడానికి దేశీయులందర్నీ ఆహ్వానించారు కవిగారు. ఇది పవిత్రయజ్ఞం. స్వరాజ్యమనే సోమరస సంపాదనం ధ్యేయమట. స్వరాజ్య సమరాన్ని యజ్ఞంగా భావించడంవలన అది ఎంత పవిత్రకార్యమో - ఎంత దీక్షతో సాధించవలసిందో తెలిసిపోతుంది.

కర్లపాలెం కృష్ణారావు :

మొక్కవోని దేశభక్తి మూర్తీభవించిన కవి, కర్లపాలెం కృష్ణారావు. ఆయన వ్రాసిన 'మల్లెపూలు' (1935) అనే ఖండకావ్యంలో గాంధీజీ, హరిజనసమస్య అనే రెండు ఖండికలు చాల ముఖ్యమైనవి. మహాత్ముని మహత్తును ఎందరో ఎన్నోవిధాల స్తుతించారు. కాని కృష్ణారావుగారు గాంధిగారి దివ్యదృష్టిని దర్శించారు.

''హృదయముల దూసుకొనిపోయి కడలజేసె
దేశ దేశాలవారి నీదివ్యదృష్టి''30

అని ఒక తేజస్సును పుంజుకున్న వినిర్మలనేత్రద్వయంలో ధారుణీపతిని సైతం శాసించే దండనమూ, శోకమూర్తుల కన్నీటి చుక్కలను కట్టివేసేశక్తీ ఉన్నదన్నారు. ఆ చూపుకు ఉచ్చనీచాల భేదం లేదు. ప్రతిఫల మాశించని ప్రేమ పండిన చూపులవి.

'హరిజనుడు' అను ఖండకృతిలో కవినైజము కనుపిస్తుంది. అస్పృశ్యతను ఉద్వేగంతో ఎదుర్కొన్నారు.

''పశుగణంబుల గాచి పాడి పంటల నిచ్చి
ప్రజల బోషించెడి ప్రాణదాత
కోటీశ్వరుల కొంప లూటీల పడకుండ
నక్షయంబుగ గాచు రక్షకుండు
ప్రాణాలు వోయిన పాడుకట్టెల కేని
గడదాక దోడ్పడు కష్టజీవి
....
అట్టి హరిజన సోదరు నంటరాద
టంచు బల్కెడి వారల నంటదగునె''

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అని అసలుకే ఎసరు పెట్టారు. ఆవేశం రూపుదాల్చి ఆదేశాల నందించే కవిత్వం కర్లపాలెం వారిది.

వేదుల సత్యనారాయణ :

వేదులవారి భావనాశక్తి బలమైనది. అందువలననే వారు ప్రచురించిన 'దీపావళి' సంకలనంలోని 'కాంక్ష' అనే దేశభక్తి సంబంధించిన రచన నాటినుండి నేటి వఱకు ఆంధ్రుల రచనాగ్రాలమీద నాట్యమాడుతూనే ఉంది. ప్రజానాయకుల జీవన పావిత్ర్యమును ఇంతగా పొగడిన రచన కనుపించదు. ప్రతిపదప్రబోధమై నిలిచింది. ఈ కాంక్ష అనే ఖండిక మొదట కృష్ణాపత్రికలో (1935 ఏప్రిల్ 20 వ తేదీ) ప్రకటితమైంది. జాతీయోద్యమనాయకులలో గొప్ప త్యాగాలుచేసిన వారియెడ కవికున్న గౌరవం అపారమైంది. పూవులో తన హృదయాన్ని నింపి—

"నీచపు దాస్యవృత్తి మననేరని భారత మాతృదేశ సే
వాచరణమ్ము నం దసువు లర్పణఁజేసిన వారి పార్థివ
శ్రీ చెలువారుచోటఁ ఉదన్యగ్రములన్ వికసించి. వాసనల్
వీచుచు రాలిపోవగవలెం దదుదాత్త సమాధిమృత్తికన్" (పుట. 6)

అని మాతృదేశముపట్ల గల భక్తిని అసిధారాసదృశమైన ఆవేశంతో వెల్లడించారు వేదులవారు. "ఇది తెలుగులో విలక్షణమైన భావ తీవ్రతగల రచన"[31]

వేదులవారి 'దీపావళి' ఖండకావ్యంలో 'జయగీతి' (పుట-3) భారతమాత సంస్తవాన్ని మహోన్నతశిఖరాలను తీసుకపోయే రచన. పురాప్రశస్తితోపాటు "బంధనముల విడిల్చి" దిగంతాల భారత పతాక ఎగురవెయ్యాలన్న కాంక్ష కనుపిస్తుంది.

చదలువాడ కోటి నరసింహము :

వీరు వ్రాసిన 'రాష్ట్రగీత' (1945) ముప్పయిరెండు మహనీయ కవితల సంగమం. ప్రతిపదంలోను జాతీయవాసనలు గుబాళిస్తవి. "శివకవుల మార్గంలో దేశి కవితలో రచించితి"[32] నని చెప్పుకున్నారు. ప్రతి శీర్షికా ప్రకృతాపస్థను నిరూపించి జాతి చైతన్యానికి దారి తీసేదే. 'హరిజనుడు పలక బల్పము చేత బట్టుకున్నాడు"[33] అన్నది హరిజనుల చైతన్యానికి చిహ్నం' రాట్నాన్నిగురించి—

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"భారతదేశ దౌర్భాగ్య భంజనము
స్వాతంత్ర్య సౌధ సోపాన మార్గమ్మ
అద్వితీయమ్ము, మహాత్మ చక్రమ్ము
ప్రణవనాద ప్రపూరమ్ము"[84] అన్నారు.

హింసాత్మకమైన లోకానికి అహింసాజ్యోతి నందించిన గాంధితత్త్వం వంట బట్టగా "సాటిలేనిది యహింసా వ్రతమ్మోయి" అని చాటారు. స్వాతంత్ర్య సంపాద నకు శుష్కనినాదాలే చాలవు. ఐక్యత వర్ధిల్లాలి. ఒకచోటనే పుట్టి ఒకచోటనే పెరిగి ద్వేషానలాన్ని కళ్ళల్లో నింపుకున్న కుళ్లు సంఘాన్నిచూసి కడివెడు కన్నీరు కార్చి—

"స్వాతంత్ర్యమంద యావచ్ఛక్తిఁ జూప
హిందూ ముసల్మాను లేకమ్ము కండు"[85] అని ప్రార్థించారు.

హరిజనులవిషయం చెప్పేటప్పుడు కవి ఆవేశానికి అడ్డులేదు. దేవాలయ ప్రవేశం దొరకని హరిజనుల్ని చూచి—

"మిమ్ము రండని వారి బొమ్ము బొమ్మనెనె
ఈశ్వరుం డింతటి ఈర్ష్యాళువగునె"[86] అని భగవంతుణ్ణే ప్రశ్నించిన ధీశాలి కోటి నరసింహంగారు.

జాస్తి వెంకటనరసయ్య :

స్వయంగా ఉద్యమంలో పాల్గొని నిజాయితీని రుజువు చేసికొన్నవారిలో జాస్తి వెంకటనరసయ్యగా రొకరు. వీరు వ్రాసిన ప్రతికావ్యంలోనూ జాతీయభావాలు తొణికిసలాడుతుంటాయి. వీరి 'జయభేరి' (1946) అనే ఖండకృతి జాతీయోద్యమ ప్రభాత భేరి అనవచ్చు

ఇందులో పతాకము, భారతాంబ, గాంధీజీ, నేతాజీ, నెహ్రూజీ, దేశభక్తులు, పట్టాభి, ప్రకాశం, రంగా, ఆజాద్, పంజాబు హత్యలు, నిర్మాణ కార్యక్రమము, ఖద్దరు, అస్పృశ్యత మున్నగు విషయాలున్నవి. ప్రజలను ఉద్యమోన్ముఖంగా నడి పించడానికి ఏవి ప్రధానమని భావించారో ఆ విషయాలన్నింటినీ కవితాబద్ధం చేశారు జాస్తివారు. ప్రజల్లోకి సూటిగా దూసుకపోయే సుకుమారమైన పదజాలంతో పరుగులు తీసే కవిత్వం వీరిది. 'దేశభక్తులు' అనే ఖండికలో—

"అమరగదేశముల్ తిరిగి అచ్చట విద్యలనేర్చి వచ్చియుఁ
మమత, స్వలాభమే కనక మాన్యులరై కడు త్యాగమూర్తులై

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

క్రమముగ విద్యయుఁగా, ధనము, కాయము సర్వము దేశసేవకై
సమముగ ధారవోసిన విశాలయశుల్‌గద దేశసేవకుల్'' (పుట-16)

అని దేశసేవకుల నిసర్గప్రవృత్తికి నివాళు లర్పించారు.

పంజాబు హత్యల్లో డయ్యరు పాశవికప్రవర్తనను ''నదుల పగిదిని రక్తంబు నడిపినాడ''ని (పుట-29) ప్రత్యక్షీకరించారు. దేశీయవస్త్ర స్వీకరణాభిలాషి గనుక -

''ఖద్దరు వ్యాప్తిం బొందిన
రద్దగు బిరతంత్రమెల్ల'' (పుట-41) అని మహాత్ముని మహనీయ ప్రవచనానికి మాన్యమైన సాక్ష్యమిచ్చారు.

వెంకటనరసయ్యగారు వ్యక్తిగా ఎంత నిరాడంబరులో కవిగానూ అంతే నిరాడంబరులు. కవిత్వం సామాన్యుడికిసైతం అందికలో ఉన్నప్పుడే ఉద్యమానికి బలం. అదే వీరి లక్ష్యం.

అయ్యగారి విశ్వేశ్వరరావు :

వీరి 'వినువీధి' అనే ఖండకృతి (వ్యయనామ సంవత్సరం)లో, మాతృపూజ, శాంతిదూత, యుద్ధభూతము, మాలవ్యాజీ మున్నగు కృతు లున్నవి. ''విశ్వ విఖ్యాత చరిత; మహిత గుణజాత'' అయిన భారతజాతి కవిని కదిలించింది. అందువల్లనే ''చెప్పుకొనెదను నాజాతి గొప్పదనము'' అన్నారు.

గాంధీ ''మకుట మొక్కటి లేని మనుజవిభుడు, నిత్యసంతోషి, రాట్నంపు నేస్తగాడు, కదురు సఖ్యాన భ్రమరంబుగాంచు ఘనుడు'' (పుట-13) అని వర్ణించారు. హృదయాకర్షకమైన వర్ణన. గుండె లోతులనుండి పెగిలి వచ్చిన ప్రేమ, భక్తి కనుపిస్తాయి ఇందులో.

అక్కిరాజు రాఘవరావు :

రాఘవరావుగారి 'దేశభక్తి' (రౌద్రినామ సంవత్సరం) అనే ఖండకావ్యంలో భారతమాతృస్తవము, వందేమాతరమ్, తిలక్ సంస్మరణము, గోఖ్లే సంస్మరణము, సహాయ నిరాకరణకర్తవ్యము, విద్యాధికుల విన్నపము మొదలైన కవిత లున్నవి. అన్ని శీర్షికలలోనూ దేశభక్తే మూలసూత్రం, దేశసేవార్థులకు చెఱసాలలే పర్ణశాలలు. ఘోరాన్నమే క్షీరాన్నము. అరి శరంబులే సిరి సరమ్ములు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

 Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సాత్త్వికనిరోధం నాదరింపదగిందని నొక్కిచెప్పి "సాయమునీము మమ్ము చెలసాలల నిల్పుడి యిష్టముండినన్"[37] అని ప్రభుత్వాని కొక సవాలు విసిరారు.

నాయకుల సంస్మరణల్లో వారివారి బృహత్కార్యాలు, ఆదర్శాలు నిరూపింప బడ్డవి.

కాటూరి వెంకటేశ్వరరావు :

కాటూరివారి 'గుడిగంటలు' హరిజనుల హృదయాలలోంచి లేచిన మంటలు. రసరామణీయకమైన రచనా ప్రావీణ్యంతో వీరు వ్రాసిన ఈ పద్యాలు చిరకాలం నిలి చేవి గాంధీగారి హరిజనోద్యమస్ఫూర్తిని ప్రతిబింబించే ఖండకృతి యిది. తరతరాల నుంచి హరిజనుల్లో దాగివున్న దేవాలయ ప్రవేశనోత్సుకతకు ఊపిరి లూదినవారు కాటూరివారు. సంఘంతో, ప్రభుత్వంతో మొఱపెట్టుకోవడం వృధా అనిపించి నేరుగా తిరుపతి వెంకన్ననే పల్కరించి—

'హజారపు గొల్వ వాకిటఁ గూడిరి విందులై హరిజనుల్
తెఱపింపవె ద్వార కవాటముల్' అనీ—

"చేదికొమ్మింత చేయిచ్చి, ఆదుకొమ్ము
చేదికో, చేదికో యంచుఁ జేతులెత్తి
హరిజనులు గొంద లెగఁబ్రాకి రభయముద్ర
మెరయఁ బ్రత్యక్ష మగుమయ్య! తిరుమలయ్య"

అని ప్రార్థించారు.

ఎందరో మహానుభావులు, ద్రోహచింత, స్వార్థపరత, ఈర్ష్య, అధికార దాహం, అన్యాయవర్తనం ఇన్నీ వుండి మనసులో కల్మషాన్ని కడిగివేసుకోకుండానే కొండదరి జేరి వెంకన్న అండ కావాలంటారు. కాని హరిజనుల కవన్నీ ఏమీ లేవు. దీన్నే కాటూరివారు—

"అడుగగరారు రాచరిక మాపద మ్రొక్కుల వారుగారు, నీ
కుడుగర లీయలే! రడుగ నొల్లని యర్థము వేడఁబోరు, వీ
రడిగిన దొక్కచే! నిరచితాంజలి మాలలు మాలలెల్ల నీ
యడుగు గవన్ బ్రసన్న జనతార్తి హరమ్మనుఁ జూడనీగదే"

అనేమాటల్లో వ్యక్తంచేశారు. "తొలినాళ్ళఁబోలె నిఁక సాగంబోవయా భోగ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ముల్'' అని ఆనాడే భవిష్యత్తు నూహించారు, కాటూరివారు సకృత్తుగా వ్రాసినా వ్రాసినదంతా సత్తాగల కవిత్వం. హృదయానికి హత్తుకొనే కవిత్వం.

జంధ్యాల పాపయ్యశాస్త్రి (కరుణశ్రీ):

కమ్మని తేనెలూరే కవిత్వాన్నందించి ఆంధ్రదేశాన్ని ఆకట్టుకున్నవారు పాపయ్యశాస్త్రిగారు. రసార్ద్రమైన హృదయం, లలితమైన కావ్యశిల్పనైపుణ్యం వీరి నైజాలు. రసాత్మకవాక్యమే కావ్యమన్నది నిజమైతే వీరి ప్రతివాక్యం ఒక కావ్యమే.

'అరుణ కిరణాలు' అనే ఖండకావ్యంలో ''కిరణాలు నిద్రించేవారిని మేల్కొల్పుతాయ్. మేల్కొన్నవారిని ముందుకు నడిపిస్తాయ్. నడిచేవారికి చీకట్లో త్రోవ చూపిస్తాయ్.''[38] అంటారు. వీరి కవితలే కిరణాలై పై కార్యక్రమాన్ని నిర్వర్తిస్తాయని మనం భావించవచ్చు. కరుణశ్రీ అనేది వారి గుప్తనామమే అయినా వారి హృదయాన్ని తెలిపే వ్యక్తనామమే అవుతుంది.

వీరి ఏ కావ్యం తీసుకున్నా జాతి నేదో ఒకవిధంగా ఉద్బోధిస్తున్నట్లుగానే వుంటుంది. చెయి తిరిగిన మహాశిల్పి విగ్రహాన్ని మలచినట్లు మాటలు ఏర్చి కూర్చి కవితాశిల్పసౌధాన్ని నిర్మించే మహాకవి కరుణశ్రీ. సాంధ్యశ్రీ సైతం కవి కన్నులకు ''సంజవెలుఁగులో పసిడిచాయల ఖద్దరు చీరకట్టి''[39] యే సాక్షాత్కరించింది. పరోక్షంగా స్వదేశవస్త్ర స్వీకరణోద్యమం కవి నెంతగా ప్రభావితం చేసిందో చెప్పలేం. 'ఉత్తిష్ఠ' అనే కవితలో___

> ''ప్రేయసి ప్రేమలోన కనిపించెడి తీయని స్వర్గమొక్కచే
> ధ్యేయముకాదు, హీనులతి దీనులు ప్లానతనుల్ దరిద్ర నా
> రాయణు లేడ్చుచుండిరి, తదశ్రువులన్ దుడువంగ బొమ్మ నీ
> ప్రేయసితోడ, నీకటు లభించును కోట్లకొలంది స్వర్గముల్''[40]

అంటారు. బాపూజీ దళిత జాతులకిచ్చిన బిరుదు దరిద్ర నారాయణులని. ఊహాలోకాల్లో విహరించే భావకవులకు కవి చేసినది హెచ్చరికగా కన్పిస్తుంది. అందుచేతనే నండూరి రామకృష్ణమాచారిగారు ''కరుణశ్రీ ప్రజాకవి''[41] అన్నది. మహాత్ముడు చూపిన శాంతిమార్గంలో క్రాంతిరథాన్ని కదిలించి నవజీవన ప్రభాతమ్ములు వించి, సర్వసమతా, ప్రేమసూత్రాలను పండించినవారు జంధ్యాలవారు.

''రాట్నసుందరి'' లో ''రాట్నము కడన్ గూర్చున నీమూర్తికో ప్రసరించెన్

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

జయభారతి మధుర శోభా భాగ్య సౌభాగ్యముల్''[48] అని భావిభారత సౌభాగ్యాన్ని దర్శించారు.

'స్వేచ్ఛాపుష్పాలు' - అనే ఖండికలో —

''దేశదాస్య విముక్తికై దీక్షబూని
బందిఖానాల బ్రతుకులు బలియొనర్చు
త్యాగమూర్తుల పాద పరాగ మొదల
పులుముకొన నెంతయో కాంక్ష గలదు మాకు''

అని పుష్పహృదయాన్ని విప్పి చెప్పారు వేదుల సత్యనారాయణగారివలెనే. మాటలురాని పుష్పాలకు హృదయముంది. ఆ హృదయంలో మూగబాసలున్నాయి. ఆ బాసలకు కరుణశ్రీ లాంటివారు వాహికలు.

పరాధీన భారతదేశంలో ఓరాధార నిర్భాగ్యజీవులకు నరవరాల చైతన్యమందించిన ''బాపూజీ''[44] బోసి నవ్వుల్లో దేశమాత పూజకోసం కోసి రాసులు పోసిన పువ్వుల్ని చూశారు శాస్త్రిగారు. అస్వతంత్ర భారతీయ దాస్య తమస్సమూహాలను పారద్రోలే 'స్వేచ్ఛాదీపాలను' వెలిగించాలని కాంక్షించారు.

దేవులపల్లి రామానుజరావు :

ఒక నిరంకుశ ప్రభుత్వంక్రింద బానిసత్వాన్ని సహించలేక గొంతెత్తిన తెలంగాణా కవికిశోరాల్లో దేవులపల్లి ఒకరు. దేశదాస్యశృంఖలాల విదళనానికి ఎందరో మౌనంగా స్వాగతం పలికేరోజుల్లో రామానుజరావుగారు గాంధీని కేకవేసి ఆహ్వానించారు. ఆ అహింసాజ్యోతిని తనివి తీర స్మరించి పరవశించారు.

''ఇంక నెన్నాళ్ళు భరియింతు మీ విదేశ
పాలనము బుద్ధి వచ్చెను జాలునింక
చెంపలను గొట్టుకొని చెంత చేరినాము
నీదు సారథ్య సౌభాగ్య మాదరింప'' (పుట. 31)

అని తన 'పచ్చతోరణము' అనే ఖండకావ్యంలో స్వాతంత్ర్యగీతాలాపన చేశారు. అంతే కాదు—

''తెల్లవారల రాజ్యంబు తెల్లవాఱు
దనుక ఆకలి దప్పుల దలపలేము

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఎవ్వరేమైన నంద్రు నీకేమి కొరత
ముందు నిలబడి నడిపింపుమో మహాత్మ" (పుట. 32)

అని మహాత్ముణ్ణి మార్గం చూపమనీ, దేశీయుల్ని అనుసరించమనీ అభ్యర్థించారు.

పౌరుషాన్ని స్పృశించేటట్లు మాటల ముల్లుకర్రతో పొడిచి జాతిని జాగృతం చేసే పద్యాలున్న ఖండకావ్యమిది.

"చీర సింగారములు జేసి సిగ్గువీడి
గొప్ప పదవులయందున గుల్కికూయు
పురుష భామామణుల యింటి తరుణులందు
ఖడ్గ తిక్కన్న భార్య లొక్కరును లేరె?"

అన్నారు. ఈపద్యం మల్లంపల్లి వారిని ముగ్ధుల్ని చేసింది. "ఎంత చక్కగా చెప్పారండి। చాలా రమ్యంగా వుంది"[46], అన్నారు.

'వీరపత్ని' అనే మరో ఖండంలో దేశభక్తికి మించింది మరొకటి లేదనే అభిప్రాయం కనిపిస్తుంది.

"దేశ స్వాతంత్ర్యదాహము దీర్చికొనక
కలుగునే ఆకలియు దప్పియుకలలనైన
మొండులై బండలౌ శిఖండులకు తప్ప" (పుట. 56)

స్వాతంత్ర్యకాంక్ష ముందు కవికి ప్రణయంకూడా రుచించలేదు. "దానిసలకేల ప్రేయసీ ప్రణయకేళి" అంటారు 'అర్థాంగి' (పుట. 59) అన్న కవితలో.

బహుముఖాల ప్రజాసేవ చేసిన మహత్తరమైన అనుభూతితో సహజమృదులంగా కవిత్వం చెప్పినవారు రామానుజరావుగారు. ఆవేదన, ఆవేశానికి ఊతనిచ్చింది. అనుభవం ఆదర్శాలకు దారి చూపింది. ఆవేదన, ఆవేశం, అనుభవం, ఆదర్శం అన్నీ కలిసి రామానుజరావుగారి కవిత్వమనే అందలంలో ఠీవిగా ఉత్సవం చేసికొన్నాయి.

6-2 పద్య ఖండికలు

సంకలనరూపంలో ప్రచురితమైన పద్యఖండ కావ్యాలనుగురించి యింతకుముందు తెలుసుకున్నాం. ఇక పత్రికాముఖంగా వెలుగుచూచిన విడి ఖండికలను మాత్రం సమీక్షిద్దాం.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

 Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఇంతకుముందు పరామర్శించిన పద్య ఖండ సంకలనాలను విషయప్రాధాన్యాన్నిబట్టి వర్గీకరించడం సాధ్యం కాలేదు. ఖండకృతులను వ్రాసిన కవులెందరో ఉన్నారు. ఉద్యమ తీవ్రత ననుసరించి కొన్నివందల ఖండికలు పుట్టినవి. వాటినన్నింటినీ వివరించే అవకాశం లేనందున ఈ పద్యఖండికలలో కొన్నింటిని స్థూలంగా (1) మాతృదేశ సంకీర్తనం, (2) ప్రబోధం, (3) నాయకస్తుతి, (4) నాయకస్మృతి, (5) సంఘటనాత్మకాలు, (6) అస్పృశ్యనివారణ - అన్న విషయాలక్రింద వర్గీకరించి పరిశీలిద్దాం.

మాతృదేశ సంకీర్తనం:

స్వాతంత్ర్యోద్యమకాలంలో మాతృదేశం ఆరాధ్యదేవత అన్న దృష్టి బాగా ప్రబలింది దేశభక్తుల్లో. భారతమాత సర్వదేవతా స్వరూపిణిగా గోచరించింది. అందుచేత ఆమెను స్తుతించడమే తరించేమార్గమని నాయకులూ, కవులూ భావించారు. పద్యసంకలనాలలో ఆయా సందర్భాల్లో మాతృదేశ స్తవం చేసిన కవులను, కవిత్వాలను ఇదివరకే చెప్పుకున్నాం.

మంగిపూడి వెంకటశర్మగారు మాతృస్తవం చేసేటప్పుడుకూడా ప్రబోధం మరచిపోరు. వారి "మాతృనిదేశము"[46] లో కేవలం స్తుతేగాక "బ్రతుకుకంటెను మాతృసేవావ్రతంబు" మిన్న అంటారు. మాతృస్వరూపిణి దేశీయుల కిచ్చిన సందేశం శర్మగారిని స్పందింపజేసింది.

నేమాని సూర్యప్రకాశ కవిగారు మాతృభూమి ఒకనాటి మహోన్నతిని ప్రశంసించి, నేటి దుస్థితిని నిరూపించి "కుందవలదమ్మ యుత్సాహ మొందుమమ్మ"[47] అని మాతృభూమిని సమాశ్వాసిస్తారు.

జాషువాగారి 'మాతృపూజ' అనే శీర్షికతో వచ్చినపద్యం ఈవర్గంలో మకుటాయమానమైంది.

సీ. సగర మాంధాత్రాది షట్చక్రవర్తుల
యంక సీమల నిల్చినట్టి సాధ్వి
కమలనాభుని వేణుగాన సుధాంబుధి
మునిగి తేలిన పరిపూతదేహ
కాళిదాసాది సత్కవి కుమారుల గాంచి
కీర్తి నందిన పెద్ద గేస్తురాలు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

బుద్ధాది మునిజనంబుల తపంబున మోద
బాష్పముల్ విడిచిన భక్తురాలు
సింధు గంగానదీ జలక్షీర మెపుడు
గురిసి బిడ్డల పోషించుకొనుచునున్న
పచ్చి బాలెంతరాలు మా భరతమాత
మాతలకు మాత సకల సంపత్సమేత''[48]

ముదిగొండ శివప్రసాద్ గారన్నట్లు ''ఈపద్యం నాడు చదువని తెలుగువాడు లేడు''[49] జాషువాగారి కలంనుండి జాలువారినదే 'భరతమాత'[50] అనే మరో ఖండిక.

అయినంపూడి గురునాధరావుగారి 'మాతృప్రశస్తి' కూడా జాషువాగారి పద్యాల కోవలో చేర్చదగిందే.

'నవరత్నమయ దరీ నైజ సంపద్యుక్త
మిహకాచలాది భూమీధరములు
ప్రవిమలవాఃపూర భవ్యభాగీరథీ
ప్రముఖ విఖ్యాత తరంగిణులును
దివ్యౌషధి వ్రాత దీపిత నందనో
ద్యాన సన్నిభ మహా కాననములు
సకల భూతాధార సస్యసంఘాత సం
పన్నోర్వరాభూరి భాగములును
గలిగి జంబూ మహాద్వీపగత సమస్త
వర్ష తిలకాయ మానవై వరలు నీకు
లలిత భక్తిని సవినయాంజలి ఘటింతు
భవ్య సద్గుణ నికురంబ? భారతాంబ''[51]

భారతభూమి ప్రకృతిసంపద నంతటినీ ప్రకృష్టంగా చూపగలిగిన పద్యం.

మాతృభూమిని స్తుతించి 'భారతమాత రాల్చు కన్నీటి కణంబు లొక్కొకటి నీ హృదయంబున బాకుపోటులై నాటుటలేదే? విన్ను గనినన్ ఫల మిద్ది యటోయి సోదరా!'[52] అని జాతిని హెచ్చరించినవారిలో బండ్ల సుబ్రహ్మణ్యకవిగా రొకరు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రబోధం :

దేశీయుల్ని ప్రబుద్ధం చేయడానికి ఉద్దిష్టమైన రచన లన్నింటినీ ఈ కోవలో చేర్చవచ్చు. సమాజ సంస్కరణ సంబంధమైన ఉద్యమాలుకూడా దేశభక్తిలో అంతర్భాగమే. స్వదేశీ ఉద్యమం, కల్లు సారావంటి వ్యసనాలు మాన్పించడం మొదలైన కార్యక్రమాలు నాయకులు చేపట్టినప్పుడల్లా వాటిని బలపరుస్తూ ఎన్నో ఖండికలు వెలువడ్డాయి. హరిజనోద్యమం సంస్కరణమే అయినా దాన్ని ప్రత్యేక సమస్యకింద చెప్పుకోవచ్చు.

బాలకవి చామర్తి రాజశేఖరరావుగారి 'జాతీయాప్రబోధము' పరోక్ష ప్రబోధము.

''కాలమతిక్రమించెడిని, గాఢతమోవిసరం బదృశ్యమై
తూలె; సమస్తకార్యములు దూలుసుమీ నిదురించుచున్న బ్రా
ల్మారకుమయ్య, యన్యులు విలంబన కోర్వగలేక యాయుషః
కాలమునందె లేచి నిజ కార్యపరాయణులైరి చూడవే''[53]

మంచుతెరలు చీల్చుకొని తరణి కిరణజాలం ప్రసరించినట్లు మాటలమాటు తొలగించుకొని జాతీయతత్త్వం తొంగిచూస్తుంది.

పురాప్రశస్తి ప్రకటనంకూడా జాతిని జాగృతం చేయడానికే ఉపకరిస్తుంది. కోన వెంకటరాయశర్మగారి 'భారతవర్షము'[54] అటువంటిదే. మన జాతిని మనం ప్రశంసించుకోవడంతో ఆగక ఒక్కొక్కసారి పరదేశాన్ని, ప్రజల్ని, సంస్కృతిని, ఆచారాల్ని, భాషను నిందించడం వరకూ పోతుంది దేశభక్తి. మద్దిపట్ల వెంకటరమణయ్యగారు ''భారత మాతృవిలాసము''[55] అన్న కవితలో ఆంగ్లభాషను నిరసిస్తారు. 'Hate the sin and not the sinner' అన్న గాంధిగారి మాటలుకూడా గుర్తుకు రావు కొందరికి.

నిడదవోలు వెంకటరమణకవిగారు సత్యశస్త్రమును దాల్చి విజయమో వీరస్వర్గమో తేల్చుకొనమని ప్రబోధిస్తారు 'భారతీయ ప్రబోధము' అన్న ఖండికలో. 'శిథిల భారతయశః ప్రథితమందిర పునరుద్ధరణ మహోద్యోగమునకు'[56] పూనుకున్నారు.

సోమంచి సూర్యనారాయణ శర్మగారిది పదునైన కలం. 'రాటాలతోటి స్వరాజ్యము వచ్చునా అన్న హీనమతులు - ఈలాటి సభల కెల్లిన పట్టి కొట్టుతో

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పెట్టరా అనిన భీతమతులు .. అంగలుండొక్క ఫిరంగి కాల్చిన బాబూ పాపమా అనిన నిస్సారమతులు - ఏనాడు లేదిప్పు డేమి స్వరాజ్యము అన్న మందమతులు''[57] స్వాతంత్ర్యోద్యమానికి వెన్నుపోటు పొడిచే ద్రోహు లన్నారు.

ఉద్యమమనే కర్రల పదిరికి ఊహల లతలను అల్లించి అందంగా ఉద్బోధించిన కవుల్లో బోరుపాటి శివరామకృష్ణ శర్మగారొకరు. వారి 'వార్షిక ప్రకృతి' అనే కృతిలో—

''భరతమాత దాస్యంబును కరము దలచి
మిన్ను పడతి ఘోరన విలపించునాడు
కనులనుండి రాలిన యశ్రుకణము లనగ
జల్లు జల్లన జల్లులు జల్లుమనియె''[58] అంటారు. వర్షాగమనాన్ని వర్ణించే టప్పుడుకూడా కవి దేశమాతస్థితిని మరువలేదు. అది వర్షం కాదు. మాత ఏడుపు. అవి అంబువులు కావు. అశ్రుకణములు. గాలికి ఊగిన చెట్ల ఆకులనుండి రాలినవి జలకణాలు కావు. భారతీయుల పాటుచూచి తరులు రాల్చిన కన్నీటి బొట్లు. ఇదీ వీరి పంథా.

చింతలపల్లి రామకృష్ణశాస్త్రిగారు 'సహాయ నిరాకరణోద్ధారణము'[59] లో జాతీయ పాఠశాలల ప్రారంభ ఆవశ్యకత, రాటము, ఖద్దరు, అహింస, శాసనోల్లంఘనము మున్నగు విషయాలను ఉద్బోధిస్తారు.

కోటగిరి వెంకటకృష్ణారావుగారు జమీందారులై యుండికూడా ప్రభుత్వాన్ని ఎదుర్కొన్నారు. పైగా తోటి జమీందారులను ఉద్యమంలో చేరమని ప్రబోధించారు. చేరనివారిని ఈసడించుకున్నారు.

''బిరుదులకై పెనంగెదరు వేతన మెక్కువగోరి గడ్డి తిం
దురు తుదకాంగిలేయ పదధూళి శిరంబుల దాల్త్రు దుర్మతాం
తరులయి గోవు మాంసము దినన్ దెగియింతురు గర్భవాసము
జెరుపగ నీకు పుత్రులు జనించిరి నేటికి మాతృదేశమా !''[60]

అని ''ఇది సుప్రభుత్వమని పెట్టి తలంపుల నూని''న దేశద్రోహులను, ''స్వేచ్ఛయే యభిలషించుట ద్రోహము రాజుపట్ల నంచు వదరు భ్రష్టుల''ను నిశితంగా విమర్శించారు. హృదయంలో నిర్మలమైనభావం చోటుచేసికొని, రూపకల్పన చేయగల భాష తనచేతిలో ఉన్నప్పుడు ఇటువంటి చైతన్యవంతమైన కవిత్వం ఉద్భవిస్తుంది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రజలను ప్రబోధించే కవితలేకాక కాలాన్ని మరచిన కవులకు కవులే ప్రబోధం చేయడంకూడా కనుపిస్తుంది. శేషాద్రి రమణకవులు[61] జనుల హృదయాంతరస్థమైన క్షాత్రము నెరిగి వారిని ప్రబోధించి మాతృసేవా మూర్తుల చెయ్యమని కవులను హెచ్చరించారు.

ఒకజాతి సార్థక్యాన్ని నిరూపించేది జాతీయ పతాక. వారి ఆశయాలకు, ఆదర్శాలకు ప్రతీక పతాకయే. ఈ 'జాతీయపతాక'[62]ను గురించి విశ్వనాథ సత్యనారాయణగారు వ్రాసిన పద్యాలు మహత్తరమైనవి. ''సేతు సీతాచలేంద్ర మధ్య నవ్య ధాత్రీజనైకకంఠ్య ప్రణీత జయజయధ్వానములు దిశాంచలములంట'' పతాక దరిజేరిన ప్రజానీకాన్ని చూచారు. ''పతాక చలచ్ఛందంబలానిలాలోల తరంగ చాలనములో'' ''పారతంత్ర్యభూతాలు పరిభూతలై'' పోగలదని ఆశించారు. ''పతాకానిర్గతాంశుద్యుతి శ్రీ కల్లోలిని స్నానమాడెదన''ని భక్తితో ప్రణమిల్లారు. పతాకాన్ని గురించి ఇంత మహోన్నతంగా చెప్పినవారు వేరొకరు లేరు.

గాడేపల్లి సూర్యనారాయణశర్మగారు ''రౌలటు చట్టాది రక్షస్సమూహంబు చెలరేగి నిన్ను మ్రింగఁ దలచుకొనియె''[63] లెమ్మని జాతిని ప్రబుద్ధం చేస్తారు.

గుళ్ళపల్లి నారాయణమూర్తిగారి ఖద్దరు ప్రచార సంబంధమైన పద్యం పేర్కొదగింది—

''ఖాది యనగనేమి? కద్ధరా? కాదు
సంకర ప్రభుత్వ విధాన ఖాది గాని
ఖాది యనగనేమి? కద్దరా? కాదు
సంకర ప్రభుత్వ వాణిజ్య ఖాది గాని
ఖాది యనగనేమి? కద్దరా? కాదు
నిష్కారణ పరదాస్య ఖాదిగాని''[64]

ఈవిధఁగా చిత్రమైన గతిలో సాగుతుంది.

ఇర్విన్‌తో గాంధిగారు జరిపిన శాంతి సంభాషణలు విఫలమైనాయి. 1929 లాహోర్ కాంగ్రెసు అధినివేశ ప్రతిపత్తిని కోరుతూ తీర్మానం చేసింది. మరలా సత్యాగ్రహ సమర శంఖారావం పూరించబడింది. అది భారతావని ఆద్యంతం జాగృతిని కల్గించింది. గుర్రప్పుడియ ఆంజనేయులుగారి ''స్వాతంత్ర్యయాత్ర'' అనే కవిత దాని ప్రతిధ్వనియే—

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

''కర్ణానంద కరంబుగా పటహభాంకారాది నాదంబులు
తీర్ణంబై మహింబ్రాకి మింటికెగయన్ దివ్యజయద్ధుంద భు
ల్పూర్ణామోదముతోడ మ్రోగె వినవేమో లెమ్ము రారమ్ము దా
స్యోర్ణారాశిని దాటువేళ యిది మిత్రా భారతీ పుత్రా''[65]

అన్న పిలుపు వినబడింది.

కె. అన్నమరాజ శర్మగారి 'పతితభారతము' దాస్యాంధకార మగ్న భారతికి కరదీపిక.

''లెమ్ము లెమ్మోయి, భారతా లెమ్ము లెమ్ము
జీర్ణమై కీర్తి నామావశిష్టమైన
పతిత భారతవృక్షంబు పల్లవింప
వదలు మశ్రుధార తదాలవాలమందు''[66]

అని అశ్రుధారల వర్షాపాతాన్ని వాంఛించారు.

చిర పరాధీనమైన జాతి స్వేచ్ఛకై జీవితసుమాలు అర్పించేవారు సత్యాగ్రహులు. అట్టి స్వార్థత్యాగులకు కవితాహారాన్ని అర్పిస్తూ పురిపండా అప్పలస్వామి గారు—

''స్వార్థ లవమేని లేని మీ త్యాగగరిమ
ప్రాకిపోయెను ఖండాంతరాల దాటి
ఇది స్వరాజ్య రమానవాభ్యుదయవేళ
నభమె నినదించె విజయ దుందుభుల మ్రోత''[67]

అని వారి నాదర్శంగా తీసికొనమని పరోక్షంగా జాతి నుద్బోధిస్తారు.

సుమకోమల గాత్రలైన వనితలు చంటిబిడ్డలతో నిప్పులు చెరిగే ఎండల్లో నిస్వార్థంగా స్వదేశవస్త్రప్రచారం సాగిస్తుంటే చూచి భోగరాజు నారాయణమూర్తి గారు—

''యాతాయాత జనంబులెల్లరు సమగ్రాశ్చర్యులై చూడ వి
ఖ్యాతిగాంచిన శ్వేత హర్మ్యరుణ వర్ణాంచ త్పతాకంబు నీ
చేతం దాలిచి, యెండ కోర్చి, విదేశీయాంబర స్తోమ వి
క్రేత క్రేతల మందలింతువు, నినుం గీర్తింతు సాధ్వీమణీ''[68]

అని అంజలి ఘటించడం సమంజసం.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

దివాకర్ల వెంకటావధానిగారు 'ధర్మపత్ని' అనే ఖండకృతిలో బాలచంద్రుని కథద్వారా దేశీయులకు స్వాతంత్ర్యప్రబోధం చేస్తారు.

"పారతంత్ర్యగ్రహంబు గహ్వరముఖమును
దెరచి మాతృదేశంబును దరుమునపుడు
నడుము గట్టగజాలని జడ సుతుండు
కలుగనేటికిఁ దల్లికిఁ గడుపు చేటు"[69]

అని తాద్రూప్యనన్నివేశాన్ని తీసుకొని దేశీయులకు ఒక సందేశాన్నిచ్చే ఈ కృతి నుతింప దగింది.

ఓలేటి సీతారామమూర్తిగారి 'స్వాతంత్ర్యలక్ష్మి' ఉదాత్తభావ సమన్వితమైన రచన. స్వాతంత్ర్యం లభిస్తే భారతీయుల కష్టాలు తొలిగిపోతవి అనే సామాన్యమైన భావాన్ని—

"కాయమును గ్రుచ్చు దారిద్ర్య కంటకమ్ము
తావకీన హాసజ్యోతి తళుక్కుమనగ
ద్రెళ్లు నీఁటిఁయి"[70] అని గంభీరంగా చెప్పారు. అదేవిధంగా "సీదు లేనవ్వు తొలకరి సీటిజల్లు గురియ, జాతీయభావ విస్ఫురిత సూనరాజి విచ్చు" నంటారు.

భారతోర్వి నిఖిలాశాంతాల క్రమ్ముకున్న దారిద్ర్యాన్నిచూచి, బలిజేపల్లి లక్ష్మీకాంతకవి ప్రచలితుడై "ఆత్మబలి" అనే ఖండికను వ్రాశారు. మహాత్ముల ప్రశంసలతో బాటు—

"పాడవోయి కుమార, విశ్వప్రపంచ
తారకజ్యోతి, శాంతి స్వతంత్రగీతి"[71]

అని మహోన్నతమైన ప్రబోధంకూడా చేస్తారు.

కవితిలక కాంచనపల్లి కనకాంబగారి 'స్వాతంత్ర్యము'[72] అనే ఖండికలో జాతిఔన్నత్యం, కర్తవ్యప్రబోధం రెండూ కనుపిస్తాయి.

బి. యస్. మూర్తిగారు ప్రజానాయకులే కాదు, కవులుకూడా. జాతీయవిద్య, సహాయనిరాకరణము, స్వదేశవస్త్రస్వీకరణము మున్నగు విషయాలను ప్రబోధిస్తూ 'ప్రజామిత్ర'లో పద్యాలు వ్రాశారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"చీరాల శాంతిసమరము
దూరాల వసించు తెల్ల దొరలకు మదిలో
నారాట మొందజేసె"[73] నంటారు.

అందరూ శాంతిసందేశాలందిస్తుంటే శిల్లా రాజులు రెడ్డిగారు 'విప్లవజ్యోతి' వెలిగించడానికి యత్నించారు.

"వేడి రుధిరముగ్రోల వేయి నాల్కలుచాచి
భారతీయుల్ ప్రతిన బట్టవలయు
వాడి కత్తులుబూని వడి శత్రుమూకల
ముక్కముక్కలుగ చెక్కవలయు"[74]

ఇది నేతాజీమార్గం. ఇది స్వాతంత్ర్యం రావడానికి కొంచెం ముందుగా వ్రాపింది.

ప్రబోధాత్మకాలైన ఖండికలలో మంగిపూడి వెంకటశర్మగారి "స్వరాజ్య మహోద్యమము"[75] 'ఈశ్వరప్రార్థన'[76]; 'కవిప్రబోధము'[77] 'ఓ కవులారా !'[78] 'ఎవరు చరితార్థులు'[79] అనేవి—

పెద్ద సోమయాజుల వెంకటశర్మగారి 'ప్రబోధము'[80]
మద్దులపల్లి వెంకటసుబ్రహ్మణ్యశర్మగారి 'శాంతి'[81]
కొత్త వెంకటసుబ్బరాయగుప్తగారి 'భారతీయప్రబోధము'[82]
తల్లాప్రగడ సూర్యనారాయణశాస్త్రిగారి 'సత్యాగ్రహి'[83]
గుండిమెడ వెంకటసుబ్బారావుగారి 'జయదుందుభి'[84]
న్యాయపతి వెంకట విజయలక్ష్మమ్మగారి 'శాంతిసందేశం'[85]
రామసుబ్బురాయుడు వెంకటనారాయణగారి 'ఇష్టసిద్ధి'[86]
కల్లూరి వేంకటసుబ్రహ్మణ్య దీక్షితులుగారి 'పేరంటము'[87]
వీరపనేని సరోజినిదేవిగారి 'ప్రబోధము'[88]
జంగా హనుమయ్య చౌదరిగారి 'కేశిని'[89] మున్నగునవెన్నో చెప్పుకోదగినవి.

ప్రత్యేకంగా రాట్నాన్ని, ఖద్దరును గురించి ప్రబోధించే కవితలలో—

మంగిపూడి వెంకటశర్మగారి 'చరకాష్టకము'[90] శతావధానులు రామకృష్ణ సీతారామ సోదరకవుల 'ఖద్దరుధారణము'[91] మాడుగుల వేంకట ప్రసాదరావుగారి 'రాట్నలక్ష్మి'[92] 'రాట్నసేవ'[93] మద్దులపల్లి వెంకటసుబ్రహ్మణ్య శాస్త్రిగారి 'ఖద్దరు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రశస్తి'[94] సామవేదుల చిరంజీవమ్మగారి 'ధర్మచక్రము'[95] కొప్పరపు మల్లికార్జున రావుగారి 'రాట్నసంస్తుతి'[96] మున్నగునవి చాల ప్రశస్తి గన్నవి.

నాయక స్తుతి :

గాంధీజీ నాయకదశనుండి అవతారపురుషస్థానానికి చేరుకున్నవారు. ప్రజలాయనను స్తుతించారు. పూజించారు. చివరకు సహస్రనామాలుకూడా పఠించారు.

కలశపూడి శ్రీశైలంగారు 'ద్యక్షరియై మహాత్మయుతమౌటను నే ఋషినామ మిపుడు పంచాక్షరి సన్నిభంబగుచు'[97] వరలినదో అటువంటి గాంధిగారిని పూజించడం తప్పు లేదన్నారు. 'గాంధీమహాత్మ' అను అయిదు అక్షరాలు పంచాక్షరి మంత్రమైన దనడం ఆయన భక్తిని సూచిస్తుంది.

గోళ్ళమూడి రామారావుగారి 'మహాత్ముని ప్రశంస'[98] ప్రశస్తమైన రచన. ఆయనదృష్టిలో గాంధి 'పరమేష్ఠి'. వెనుమర్తి వెంకటరత్నంగారు పిన్నవయసులోనే కండగలిగిన రచనలు నేసినారు. 'మహాత్మ స్మరణము'లో—

ఏవ్వాని దీప్తి భూమీతలంబున సతం
బజ్ఞాన ధ్వాంతాల నణచివైచు
ఎవ్వానిరాక నీ హిందూ తనూజులు
వికసితాత్ములౌచు వెలయుచుంద్రు''[99]

అని తిక్కనను తలపింపజేస్తారు.

విశ్వనాథ వెంకటేశ్వర్లుగారు 'ఓ మునీ! యెవ్వరోయి నీ వుర్వియెల్ల నలముకొనియెడు తేజోమహత్వ గరిమ'[100] అని చెమ్మయెక్కని భారతీయ హృదయ క్షేత్రాలలో పంటలు పండించిన అపిధారా పరణద్ధమూర్తి అయిన గాంధిగారి షష్ఠిపూర్తి పూజాసుమాలందించారు.

కనుపర్తి వరలక్ష్మమ్మ అనే కవయిత్రి— 'అతడు దేవుడు భరతజాతికిపుడు'[101] అని నిశ్చయం చేశారు.

ఆధునిక కవులలో కందుకూరి రామభద్రరావు గారు—

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"పేదగుండెల నెత్తురు పీల్చి పీల్చి
మారణాగ్నుల నుమియు నున్మత్త భయద
యంత్రభూతము లాక్రందనార్తి కదలె
అతని యడుగుల సవ్వడి కడలిపోయె"[102]

అని స్వదేశవస్త్ర స్వీకృతిని ధ్వనింపజేస్తారు. రక్తసిక్తమైన ప్రపంచసామ్రాజ్యంలో శాంతి కలశంతో అహింసా పయస్సును పంచిపెట్టినవాడుగా నిరూపిస్తారు.

ప్రజలలో గాఢంగా నాటుకొనిపోయిన విశ్వాసాన్ని మూటగట్టి అందించే పద్యం ఇది—

"ఈ అమృతైకమూర్తిని జయించెడి 'ఆటముబాంబు' లేదు దీ
ర్ఘారయురు పేతు డీతడు, స్వరాజ్యరమాతరుణీ సహాస రే
ఖాయత చంద్రికా ధవళకాంతి పరీవృత మాతృదేశ సు
శ్రయది యెల్ల మాకితనిచే చలువై లభియింపగా వలెన్"[103]

ఆరోజుల్లో గాంధీగారిమీద పద్యం వ్రాయనికవి లేదనడం అతిశయోక్తి కాదు.

సోమంచి సూర్యనారాయణగారి 'గాంధీమహాత్మ'[104]

న్యాపతి వెంకట విజయలక్ష్మమ్మగారి 'గాంధీమహాత్ముడు'[105]

గోళ్ళమూడి రామారావుగారి 'మహాత్ముని ప్రశంస'[106]

సన్నిధానం సూర్యనారాయణశాస్త్రిగారి 'మహాత్ముడు'[107]

కె. బి. కోటిలింగదేవరగారి 'పరమపురుషుడు'[108]

వక్కలంక రామాబాయిగారి 'భారత భాగ్యవిధాత'[109]

అనుముల వెంకటశేషకవిగారి 'ఏమి నీమహిమ'[110]

—మున్నగునవి నాయకప్రశంసా సంబంధ కవితల్లో పేర్కొనదగినవి.

నాయక స్మృతి :

స్మృతి ఖండికలలో మన్నిక కన్నది రాయప్రోలు సుబ్బారావుగారి 'గోపాల కృష్ణ గోఖలే నిర్యాణము'[111] మానవకల్యాణమే పరమలక్ష్యంగా నడిచిన శాంతమూర్తి గోపాలకృష్ణ గోఖలే. 1915 ఫిబ్రవరి 19 వ తేదీ ఆయన పరమపదించారు. రాయప్రోలు వారానాటికి శాంతినికేతనంలో ఉన్నారు. గాధీమహాత్ముడుకూడా అప్పుడు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శాంతినికేతనంలో వచ్చివుండినారు.[112] గోఖలే స్మృత్యంతంగా వ్రాసిన ఈ పద్యాలు చిరస్థాయిగా నిలిచిపోతవి. స్వార్థచింతలేక దురంత పరిశ్రమవలన చివికి చివికి ప్రాణాలు ధారపోసిన మహామనీషి గోఖలే—ఈ విషయాన్ని—

''మలినములేని వృత్తముఁ బ్రమాణముగాఁగను మాకుజూపి య
స్కలితపు దేశభక్తి లతికన్ మనసారగ నాటినావు ని
ర్మలమగు నిండుచెర్వు నడుమన్ నలినింబలెఁ, గాని పూల తే
నెలఁ దులదూగు భాగ్యసరణి దిలకింపక పోయితక్కటా''[113]

అన్నపద్యంలో వ్యక్తంచేశారు. ''గోఖలే దుర్వియోగ హత నిర్భిన్నాత్మ హాహా కుల స్వనముల'' నింపిన రచన.

గోఖలే నిర్యాణవార్తకు కనలిన మరొక హృదయగీతి 'గోపాలకృష్ణ గోఖలే నిర్యాణ తారావళి' అనేది. ఇందులో గోఖలే సర్వశక్తుల్నీ ప్రతిబింబిస్తారు గో. రమాకాంతాచార్యులవారు—

''ఘన గంగాలహరీ తరంగ విలుఠద్గంభీర వాగ్గుంభ జృం
భణ దేశీయ సభాగ్ర పీఠపతియై భాషింప సామ్రాజ్య శా
సన నిర్మాణ సభాంతరాళమున శస్త్రాశస్త్రి బోరాడఁ గాం
చినవారెవ్వరు విస్మరింపరు సుమీ శ్రీకృష్ణ గోపాలునిన్''[114]

''స్వరాజ్యం నా జన్మహక్కు'' అనే పవిత్రనినాదాన్ని భారతీయుల కందించిన విప్లవమూర్తి బాలగంగాధర తిలక్. దేశంకోసం అవతరించి, దేశంకోసం అంతరించినవాడు. 1920 ఆగస్టు 1 వ తేదీనాడు ఆయన కన్నుమూశాడు. ఆ మహనీయుని పవిత్రజీవితానికి స్మృత్యంజలి ఘటించినవారిలో కపిరెడ్డి సుబ్బారెడ్డిగారొకరు.

''తిలకు నఖిల భారతవంశతిలకు 'తిలకు
ది. లక్ ఆఫిండియా' (Tilak, the luck of India)
యని యాంగ్లదేశ జనులు
పొగడియున్న పుత్రుని గోలుపోయి శోక
భారము నెటులోర్చునమ్మ మా భరతమాత''[115]

అని తిలక్ నామాన్ని ఇంగ్లీషులో ఒక విచిత్రమైన విరుపుతో భారతీయుల నోముల పంటగా చిత్రించారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తిలక్ మరణం భారతీయులకు అశనిపాతమైంది. ఆశనిపాతోజ్జనితమైన అశ్రుపాతమే పంచాగ్నుల ఆదినారాయణశాస్త్రిగారి 'తిలక్'[116] అనే కవిత.

కాశీనాధుని వీరభద్రయ్యగారు—

"స్వరాజ్య బీజముల్ వారక వి త్తె(జి త్తముల
పండకమున్నె మహాత్మ దక్కటా భారతమాన్యుడీ తిలక్
భానుడె య స్తమునందె"[117] నని కన్నీరొద్దారు.

"మానధనముల లెక్కింప బూనుకొనక
ధర మహారాజ పద బిరుదంబు(ప్రజల
వలన గాంచిన తిలకు దివంబు జెందె"[118] నని రాజా మంత్రిప్రగడ భుజంగరావుగారు క్రుంగిపోయారు.

కా. అప్పయ్యశాస్త్రిగారు స్వరాజ్యప్రాప్తికై తిలక్ ఈ భూమిమీద కృషిచేసి 'తోడ్పాటుకై దేవతల'[119] తెచ్చుటకు ఏగినారని భావించారు.

ఇంకా కొంత ముందుకు సాగిపోయి దామరాజు పుండరీకాక్షుడు "అమర లోకాధిపత్యము వహించుటకు"[120] ఆహ్వానింపబడినట్లుగా విశ్వసించారు.

గుండిమెడ వెంకటసుబ్బారావుగారు "అవసాన సమయాన హా జన్మదేశ మా యం దెంత మది బల్వరించినావో"[121] అని తిలక్‌కు భారతదేశంమీద ఉన్న మమకారాన్ని ధ్వనింపజేస్తారు.

భారతయువ మనఃక్షేత్రాలలో సాత్త్వికబీజాలు నాటిన చిత్తరంజన్ దాస్ మృతికి కవులెందరో కవితా సుమాంజలులు అర్పించారు. రాజా వాసిరెడ్డి దుర్గా సదాశివేశ్వరప్రసాద బహద్దరు, సుబ్రహ్మణ్యభాగవతులు, మంత్రిప్రగడ భుజంగరావు ప్రభృతులు ఎందరో

రాజకీయ దురంధరుడు, స్వాతంత్ర్య సమరయోద్ధ, న్యాయశాస్త్ర పారంగతుడు అయిన మోతీలాల్ నెహ్రూ 1931 ఫిబ్రవరి 6 న దివంగతుడైనాడు. ఆయన త్యాగనిరతిని నిరూపించిన కవితల్లో కొంపెల్ల సుబ్బరాయశాస్త్రిగారిది పేర్కొనదగినది.

"వాసాది సౌధాది పటలంబు విడనాడి
చెఱసాలలను నివసింప నోర్చె
చీనాంబరాదుల సింగార మెడలించి
కఱకు వల్కలు(గూర్చి కట్ట నేర్చె

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఇష్టమృష్టాన్న సంతుష్టి నవ్వలఁబెట్టి
గంజి యంబళుల నాకటినిఁ దీర్చె
స్వైర వినోద విహారాదులు బాసి
కష్ట వ్రతాభ్యాస గరిమ బేర్చె
దీనులై దుర్దశల గ్రుంగు దేశజనుల
నుద్ధరింప"[122]

అని మోతీలాల్‌జీ స్వార్థత్యాగాన్ని నిర్దుష్టంగా రూపొందించారు.

పండిత పురాణం సూర్యనారాయణతీర్థులు మోతీలాలు "తన సర్వస్వము భారతావనికి స్వాతంత్ర్యముఁ జేకూర్ప నప్పనముంజేసిన దానవీరు"[123] డంటారు.

అవకాశాఌలేని వ్యక్తి భోగాలను త్యాగంచేయడం గొప్ప కాదు. కాని అన్నీ వుండి దేశంకొరకు వాటిని ఖాతరు చెయ్యని త్యాగి మోతీలాల్. అందుచేతనే అందరి కవనాల్లోనూ ఈయన త్యాగగుణమే ప్రధానస్థానం వహిస్తుంది.

కవిరాజహంస వోలేటి పార్వతీశముగారు "శ్రీ రాజారామమోహన రాయ స్మృతి"[124] లో—

"సరస ఫలాభిశోభిత రసాల మొకప్పటికైన నెండి కా
స్పులు, నవరత్న హేమ ఖనులంతట విండు మహాద్రి కాలగ
హ్వరమునఁ గూలుఁగాని నిరవద్య భవద్విమల ప్రబోధ సా
గరమటుగాక తన్వుఁగలకాలము లోకము రామమోహనా"

అని ప్రబుద్ధుల ప్రవచనాలకు క్షతిలేదని నిరూపిస్తారు.

సంఘటనాత్మకాలు :

జాతీయోద్యమకాలంలో కొన్ని ప్రధానమైన సంఘటన లున్నాయి. ఉప్పు సత్యాగ్రహము, రౌలటు చట్ట వ్యతిరేకత, నాయకులనిర్బంధము, 'రౌండు టేబుల్' సమావేశము, గాంధీగారి ఆంధ్రపర్యటనము మొదలైనవి. ఒక్కొక్క సంఘటనకు కొన్నివందల కవుల హృదయాలు స్పందించివుంటాయి. అందులో కొన్ని ఇవి.

దండి సత్యాగ్రహం దేశీయుల్ని మహోత్తలంగా కదిలించిన సంఘటన. శాసనోల్లంఘన ఉద్యమానికి ఉప్పు సత్యాగ్రహము ప్రారంభసాధనం. అల్లంరాజు రంగనాయకులుగారు 'దండియాత్ర'[126] అనే ఖండికలో మహాత్ముని ఉప్పుయాత్రను

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కూలంకషంగా చిత్రించారు. ఈ సత్యాగ్రహ సందర్భంలో పద్యాలకన్నా గేయాలు అనంతంగా వచ్చినవని చెప్పవచ్చు.

గాంధీగారి నిర్బంధముకూడా కవుల్ని బాగా ప్రచలితం చేసిన సంఘటనం మొదటిసారిగా 1922 లో ఆయనను ప్రభుత్వం బంధించినప్పుడు బృందావనం కృష్ణమాచార్యులవారు 'మహాత్ముడు'[127] అన్న ఖండికలో—

"స్వదేశవస్త్రముల కూర్మి ధరించి పతాకపట్టి, చెల్వారగ
రమ్మిటన్ విజయలక్ష్మి సమేతుని గాంధి గాంచగన్"

అని దేశీయుల కొంక పిలుపు నిస్తారు.

జనమంచి సీతారామస్వామిగారు గాంధీగారికి చెఱసాల శిక్షగాదని భావించారు.

'చెఱసాల నీతోడ శిక్ష యనుభవించు
వార లెంత యదృష్టవంతులయ్యె'[127] రని ప్రజల మనస్తత్వాన్ని ప్రతిబింబించారు. ఉద్యమం హృదయపు లోతుల్లోకి చొచ్చుకొనిపోయినపుడు బాధలు కూడా భాగ్యంగానే కనుపిస్తాయనడానికి ఉదాహరణ మిది.

1918 నవంబరులో ప్రథమ ప్రపంచసంగ్రామం జర్మనీ ఓటమితో ముగిసింది. ఆంగ్లసామ్రాజ్యానికి, మిత్రమండలికి విజయం చేకూరింది. భారతీయ సైనికులు ప్రదర్శించిన అసాధారణ ధైర్యసాహసాలు. వెనుకాడని ఆత్మాభిమానాలు ఆంగ్లేయుల విజయానికి కారణాలు. కాని దీనికి కానుకగా 'రౌలటు చట్టం' సృజించింది ప్రభుత్వం. ఆ చట్టాన్ని ప్రతిఘటిస్తూ గొప్ప ఉద్యమం సాగింది. ఆ సమయంలో కాసాప్రగడ వీరేశ్వరరాయ శర్మగారు 'ఆంగ్లేయుల రాజ్యనిర్మాణము' అన్న ఖండికలో—

'తియ్యని మాటలుపల్కి జర్మనీ
కజ్జకు డబ్బు పుచ్చుకొని కష్టపు చట్టము లిచ్చిరే దొరల్'[128]

అని ప్రజలలోని స్పృహకు రూపకల్పనచేసి ఆనాటి భారతీయుల బాధలను క్రింది పద్యంలో విశదం చేస్తారు.

"ఆంగ్లేయు లెవరైన నతి ఘోరకృత్యముల్
చేసినవారికి శిక్షలేదు
దొరగార లన్యాయసరణిలో నుండిన
గీర్తియే గాని యే కేసులేదు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

 Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పొగబండిలో శ్వేత ముఖులుండ వారితో
    సలలితంబుగనైన నిలువరాదు
యింగ్లీషు చదువుకు హిందువులున్నచో
    బంట్రోతుగాని పై పదవి లేదు
సంఘభావంబు సమయగా సలిపినారు
కోర్టులంటును నెలకొల్పి కొంపలమ్మ
కొనుచు జీవింప మమ్ముల ఘోరముగను
మూర్ఖులను జేసిరా శ్వేతముఖమువారు'' అని.

1931 అగస్టు 28 వ తేదీ గాంధీగారు భారత జాతీయ కాంగ్రెసుపక్షాన ఏకైక ప్రతినిధిగా 'రౌండు టేబిల్ కాన్ఫరెన్సు'కు లండను బయలుదేరిన సన్నివేశాన్ని ఆధారం చేసుకొని తంగిరాల రామనాధశర్మగారు పద్యాలు వ్రాశారు. ప్రయాణ ప్రారంభంనుండి గాంధీగారు మరలా లండనునుండి తిరిగి వచ్చేటంతవరకు విపులంగా వర్ణించారు.[129]

ఈ లండన్‌యాత్ర వృధాఅయింది. భారత దేశానికి తిరిగి రాగానే మహాత్మునికి భారతదేశస్థితి మరీ దైన్యంగా గోచరించింది. ఆయన ప్రాయోపవేశవ్రతం ప్రారంభించాడు. దానిని పాటిబండ మాధవశర్మగారు ''ప్రాయోపవేశము'' అనే కవితలో-

''భువనమ్ముల్ కలగుండు సెందినని బాపూజీ నిరాహార దీ
క్ష వహింపన్, సచరాచరమ్ము భారతక్ష్మాఖండమందెల్ల నీ
రవమై స్తబ్దమునైన యీ ప్రకృతి మూర్ఛల్‌వోయె, సర్వ్యాభువ
ర్భవభూ భూతతియెల్ల డిల్లవడె దత్ప్రాయోపవేశమ్ములో''[130]

అని భారత దేశముడికిపోయిన స్థితిని శబ్దప్రయోగంలోనే ధ్వనింపజేశారు.

1934 లో బాపూజీ హరిజన సంచార కార్యక్రమ సందర్భంగా ఆంధ్రలోకూడా సంచరించారు. ఆ సంచార సంచలనం తుమ్మలపల్లి వేంకటరత్నం పంతులుగారి 'మహాత్ముని రాక' అనే కవితలో కనుపిస్తుంది.

''అది యస్పృశ్య మవాచ్యమా నొక గరీయంబౌ మహోరేఖి కా
భ్యుదయం బాంధ్ర వసుంధరోపరిస్వయం భూనేత్రరోచిస్సుధా
స్పదమై - ఘోర తమిస్రపుంజమవవీ పశ్చార్ధగోళాన కా
ర్తిదమై పర్వ - వెలింగె నేడు గుజరాతీ వైశ్యవర్చిస్సుగన్''[131]

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గాంధీగారి జన్మదిన వర్ధంతి (?) పేరాన్ని ఆధారంగా చేసుకుని 6-10-1931 'సుబోధిని' తో దొడ్ల వెంకటరామిరెడ్డి, దీపాల పిచ్చయ్యశాస్త్రి, పులుగుండ్ల నరసింహశాస్త్రి, మోచెర్ల రామకృష్ణయ్య, నారపరెడ్డి రామిరెడ్డి మొదలైనవారెందరో మహోన్నతమైన కవితలను వెలయించారు.

అస్పృశ్యనివారణం :

హరిజనసమస్య కవులపై నెరపిన ప్రభావం యింతంతకాదు. అస్పృశ్య నివారణ కార్యక్రమంపై వచ్చినన్ని ప్రబోధకావ్యాలుగాని, ఖండకృతులుగాని, గేయాలు గాని మరే సమస్యమీద రాలేదు.

బ్రహ్మభట్ల పట్టాభిరామశర్మగారి 'మాలలు' అన్న ఖండకృతి ఈసందర్భంలో పేర్కొనదగింది.

''మాలలు మాలలా! భరతమాతృగళస్థ చిరత్న రత్న సం
లాలిత మాలలాంధ్రమహిళా కచకల్పిత నవ్యమల్లికా
మాలల నార్యసంతతి విమాన శిరోగ్రలసత్పతాకినీ
మాలలుగాని, వట్టి కసుమాలపు మాలలుగారు గారిలన్''[182]

సంఘసంస్కరణమే స్వాతంత్ర్యానికి పునాది అని ధ్వనింప జేసిన ఈ కవిత జనుల ను త్తేజితులను చేసింది.

గొల్లపల్లి శామ్యూల్‌గారు తమ 'పంచమోద్ధరణము'లో ''ద్వేషబుద్ధి ద్వేషం బునే పెంచు''[183] నని జాతీయులను హెచ్చరిస్తారు.

చెర్ల నారాయణశాస్త్రి 'తీగదీసిన డొంకయు దెళ్ళవచ్చునని' చెప్పి ఆ తీగను లాగి, కసి తీర ___

''అయ్య దియ్యనాక సమస్తమగు వ
దార్థముల నారగించెడు నట్టి కుక్క
భైరవస్వామిగాఁగ, స్వభావ దుష్ట
మయిన పాము సుబ్రహ్మణ్యుడగుచు నుండ,
ధన్యురాలగు నా యరుంధతి పవిత్ర
సీమఁ గడుఃపారఁ గాంచుటఁజేసి కీర్తి
గన్నకొలము వారలు నంటగా నసర్హు
లనుటకంటె నన్యాయ్య మవనిఁ గలదె''[184]

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అని నిర్ద్వంద్వంగా ప్రకటించారు. మంగిపూడి వెంకటశర్మగారి కవితకూడా ఇదేమార్గంలో నడిచింది.

"కోతిని కనుగొన్న ప్రీతితో హనుమంతు
నంశగా దలచు పుణ్యాత్ములార"[185]

'సాటి నరులమీద చలము తగునె' అంటారు.

ఈ కోవలో చెప్పుకోదగిన రచన చేసినవారు పురిపండా అప్పలస్వామి గారు.[186] జంతుకోటిని సమంగా చూడాలనే సంస్కర్తలు, జగదుపకారమే పరలోక సాధనమనే వేదాంతులు, అస్పృశ్యత దగ్గరకు వచ్చేటప్పటికి దొరికిపోతున్నాడని విమర్శించారు.

శతావధాని దోమా వెంకటస్వామిగుప్తగారి 'మాలపిల్ల' పద్యాలు అస్పృశ్యతా నివారణాన్ని ఖద్దరుధారణాన్ని రెంటినీ ఏకంచేసిన కవిత, రాటము త్రిప్పుతూ దారం తీసే మాలపిల్ల కనుపించింది—

"....ఖద్దరుసూత్రము నమలమయిన
రాటమను యంత్రమునఁ దీసిరహిని భరత
మాతృ కంఠవిభ్రాజక మాలఁజేయు
మంచితనమున కెల్ల ఆ మాలపిల్ల ;"[187]

అని మాలపిల్లను మంచికి మారుపేరుగా సృజించారు.

సోమంచి సూర్యనారాయణశర్మ—

"బహుళ వినయ ప్రపత్తి నీ మాలవాడు
మాతృపూజా శిరీష సుమాలవాడు
మాలవాడన్న పట్టి నామాలవాడె
వాడు ముక్తి సతికి మేలువాడు కాడె ;"[188]

అని సంఘద్రోహులే అంటరాని వారని తీర్మానిస్తారు.

చీళ్ళ గుర్నాధంగారు పరనాగరకతా ప్రభావంలోపడి పనికిరాని పనులు చేసే కన్న కిడజాతివారి నుద్ధరించి తమలో కల్పుకొనడమే సంస్కృతి అన్నారు. తమ 'అస్పృశ్యవిలాపము'[189] అనే ఖండకృతిలో. కోగంటి దుర్గా మల్లిఖార్జునకవి—

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"పంచముండు బాగుపడనుండ గిట్టదా
మాలవాడుగూడ మనవంటి వాడెగా"[140] అన్నారు.

మద్దూరి అన్నపూర్ణయ్య వ్రాసిన 'మాల' అనే పద్యఖండిక సంఘంలోని అన్యాయాన్ని ఎత్తిచూపిన రచన. కృషి చేసేదొకరు అనుభవించేది మరొకరు.

"దేవళంబు మాల దివ్యంబుగా గట్టె
అందు గొల్వ హక్కు నందలేడు
బావి త్రవ్వ మాల పగలెల్ల పనిజేసి
దాని నీరు వాడు త్రాగలేడు"[141]

యన్. శాస్త్రిగారు వ్రాసిన 'అస్పృశ్యులా'[142]
వెల్లాల ఉమామహేశ్వరుడుగారి 'రక్షకుని ప్రాపు'[143]
కుందుర్తి నరసింహారావు రచించిన 'ఆత్మపరీక్ష'[144]
విశ్వనాథ వెంకటేశ్వర్లుగారు వ్రాసిన 'ఆత్మఘోష'[145]
యావిజాల పద్మనాభస్వామిగారి 'పంచమవిలాపము'[146]
అబ్బరాజు వెంకటరావుగారు వ్రాసిన 'ప్రాతచుట్టాలు'[147]
జలగం సుబ్రహ్మణ్య నాయుడుగారు వ్రాసిన 'అస్పృశ్యత'[148]
కుందిమద్ది రాఘవాచార్యులుగారు రచించిన 'మాలపిల్ల పిలుపు'[149]

మున్నగున వెన్నో ఈ కోవలో చెప్పుకో దగినవి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆఱవ ప్రకరణము - అనుబంధము

1. విజ్ఞానసర్వస్వము : తెలుగుసంస్కృతి : (3-వ సంపుటము) ఖండకావ్యము - భావ కవిత్వము : వ్యాసం, సంపత్ : పుట. 780.

2. భారతధర్మదర్శనము - ద్వితీయ ప్రతి - ఇంట్రడక్షన్ - వేమవరపు రామదాసువంతులు గారు. పుట. 1.

3. తెలుగు సాహిత్యంపై గాంధీ ప్రభావము - నాగభూషణశర్మ. పుట. 47.

4. మేనేజింగు ఎడిటరు, ఆంధ్ర భాషాభివర్ధినీ సంఘము, పుట. 36.

5. గ్రంథాలయ సర్వస్వం : (1924 అక్టోబరు) - నవీనాంధ్రకవులు (వ్యా) పురాణం సూరిశాస్త్రి : పుట. 126.

6. Ibid. - పుట. 130.

7. ఆధునికాంధ్ర కవిత్వము - నారాయణరెడ్డి, పుట. 379.

8 & 9. కోయిల పాటలు - హంసలు - నెమళ్ళు - ఖండిక.

10. పాంచీవని - నవంబరు 1971 - తెలుగులో దేశభక్తి కవిత్వం - డా. ముదిగొండ శివప్రసాద్.

11. Gandhiji's Golden sayings - published by Khadi Gramodyog Bhavan - p. 14.

12. కవికోకిల గ్రంథావళి - 2. పుట. 294.

13. ఆధునికాంధ్ర కవిత్వము - నారాయణరెడ్డి, పుట. 385.

14. స్వరాజ్యగీతామృతము - తొలి పలుకు - రచయితలు.

15 & 16. పతిగపంట - పురస్కృతి - కాటూరి వేంకటేశ్వరరావు, పుట. 5, 15.

17. కలల - పీఠిక - విశ్వనాథ - పుట. 9.

18. సమదర్శి - ఆముఖము, నాగళ్ళ గురుప్రసాదరావు, పుట. 1.

19. పతిగపంట - పురస్కృతి, కాటూరి, పుట. 9.

20. ఖండకావ్యములు - మున్నుడి - గరిమెళ్ల సత్యనారాయణ.

21, 22 & 23. జాషువా - ఖండకావ్యము - మొదటి భాగము, శీర్షిక : 14, 16.

24. జాషువా - ఖండకావ్యము : మొదటి భాగము : రాజదర్శనము.

25. Ibid - రెండవ భాగము : పంచముడు.

26. Ibid - మూడో భాగం : ఇంటిగుట్టు.

27, 28, & 29. Ibid - నాల్గవ భాగము, సవతితల్లి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

30. కర్లపాలెం కృష్ణారావు- మహాత్ముని దివ్యదృష్టి - అనే ఖండిక.

31. ఆధునికాంధ్ర కవిత్వము : సి. నారాయణరెడ్డి, పుట. 388.

32. చదలువాడ కోటినరసింహము - రాష్ట్రగీత - పీఠిక.

33. చదలువాడ కోటినరసింహము - హరిజనుడు - ఖండిక.

34. Ibid రాటము.

35. Ibid ఐకమత్యము.

36. Ibid గుడి.

37. అక్కిరాజు రాఘవరావు - సహాయనిరాకరణ తత్త్వము - ఖండిక.

38. జంధ్యాల - అరుణకిరణాలు - నమస్తే, పుట. 1.

39. ఉదయశ్రీ - సౌంధ్యశ్రీ, ఖండిక.

40. ఉదయ శ్రీ - పుట. 37.

41. ఉదయశ్రీ, ప్రఫుల్ల సౌగంధికము, పరిచయము, నండూరి - పుట. 16.

42. ఉదయ శ్రీ, రాట్నసుందరి, ఖండము, పుట. 56.

43. ఉదయశ్రీ - స్వేచ్ఛాపుష్పాలు, పుట. 111.

44. అరుణ కిరణాలు - బాపూజీ - పు. 17.

45. దేవులపల్లి రామానుజరావు, వచ్చతోరణము - వందితాభిప్రాయము, మల్లంపల్లి సోమశేఖరశర్మగారు, పుట. 5.

46. ఆంధ్రపత్రిక - ఉగాది సంచిక, 1926, పుట. 74.

47. Ibid భారత మాతృసమాశ్వాసము - పుట. 303.

48. భారతి : 1926 - నవంబరు.

49. సాందీపని - తెలుగులో దేశభక్తికవిత్వం - 1971 నవంబరు.

50. భారతి - 1928, ఫిబ్రవరి.

51. ఆంధ్రపత్రిక, ఉగాది సంచిక - మాతృప్రశస్తి—1932.

52. 'జన్మభూమి' - 'తరణి' - 1944, ఫిబ్రవరి.

53. ఆంధ్రపత్రిక - ఉగాది సంచిక - 1916.

54. కృష్ణాపత్రిక - 1920, జూన్.

55. ఆంధ్రపత్రిక - ఉగాది, భారత మాతృవిలాపము - 1922, పుట. 91.

56. Ibid భారతీయ ప్రబోధము - పుట. 55.

57. Ibid స్వరాజ్య విచికిత్సలు - పుట. 43

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

58. ఆంధ్రపత్రిక, ఉగాది - వార్షిక ప్రశస్తి : 1928, పుట. 195.
59. Ibid సహాయ నిరాకరణోద్ధరణము, పుట. 192.
60. మాతృదేశము : శారద : 1924, మే.
61. భారతి : 'సుకవి' : 1925, మే.
62. కృష్ణాపత్రిక : 1926, డిసెంబరు, 11 : జాతీయ పతాక.
63. ఆంధ్రపత్రిక, 1926, ఉగాది సంచిక - మేలుకొనుము.
64. భారతి, 1926, సెప్టెంబరు - స్వరాజ్యప్రబోధము.
65. ఆంధ్రపత్రిక, ఉగాది : స్వాతంత్ర యాత్ర : 1929, పు. 74.
66. ఆంధ్రపత్రిక, ఉగాది, పతిత భారతము : 1930, పుట. 46.
67. భారతి, 1931, ఏప్రిల్, సత్యాగ్రహులు.
68. భారతి, 1931, జూన్ : సాత్త్విక నిరోధము.
69. భారతి, 1931, డిసెంబరు : ధర్మపత్ని.
70. ఆంధ్రపత్రిక, ఉగాది, 1934, పుట. 139 : స్వాతంత్ర్యలక్ష్మి.
71. కృష్ణాపత్రిక, 1936, ఏప్రిల్, పుట 25 - ఆత్మబలి.
72. గృహలక్ష్మి, 1939, అక్టోబరు. స్వాతంత్ర్యము.
73. ప్రజామిత్ర, 1939 సంక్రాంతి సంచిక - ప్రబోధ.
74. మాతృభూమి - 1947, ఆగస్టు. విప్లవ జ్యోతి :
75. ఆంధ్రపత్రిక, ఉగాది 1922.
76. Ibid ఉగాది 1927.
77. భారతి, 1928, మే: 78. భారతి, 1931, జులై: 79. భారతి, 1933, మే.
80. ఆంధ్రపత్రిక, ఉగాది, 1922; 81. ఉగాది, 1923; 82. ఉగాది, 1928 (పు. 298).
83. శారద, 1924, నవంబరు.
84. ఆంధ్రపత్రిక, ఉగాది, 1926.
85. భారతి, 1928, మార్చి.
86. గృహలక్ష్మి, 1935, మే.
87. ఆంధ్రపత్రిక, ఉగాది, 1936.
88. గృహలక్ష్మి, 1938, ఆగస్టు.
89. భారతి, 1939, జులై,
90. ఆంధ్రపత్రిక, ఉగాది, 1925.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

91. 'దేశబంధు' 1930, జనవరి.

92. కృష్ణాపత్రిక, 1932, సెప్టెంబరు, 17.

93. Ibid. 1933, జూన్, 3.

94. భారతి, 1931, ఆగస్టు.

95. గృహలక్ష్మి, 1939, ఆగస్టు.

96. Ibid. 1941 ఆగస్టు.

97. ఆంధ్రపత్రిక, ఉగాది, 1921, పు. 30. మహాత్మ స్తవము.

98. ఆంధ్రపత్రిక : ఉగాది 1922. మహాత్ముని ప్రశంస :

99. ఆంధ్రపత్రిక : 1923 - మహాత్ముని స్మరణము.

100. కృష్ణాపత్రిక, 1929, అక్టోబరు, 5.

101. ఆంధ్రపత్రిక, ఉగాది, 1933. 'అతడు'.

102 & 103. భారతి, 1940, అక్టోబరు.

104. ఆంధ్రపత్రిక, ఉగాది, 1926.

105. భారతి, 1928, మార్చి.

106, 107 & 108. ఆంధ్రపత్రిక, ఉగాది, 1922, 1926, 1930.

109. గృహలక్ష్మి, (1939) డిసెంబరు.

110. భారతి, 1940, ఆగస్టు.

111. ఆంధ్రపత్రిక, సంవత్సరాది - 1915, పుట. 83.

112 & 113. ఆంధ్రపత్రిక, సంవత్సరాది - అభోజ్ఞాపికలో రాయప్రోలువారి మాటలు.

114. ఆంధ్రపత్రిక, ఉగాది, 1915, పుట. 74.

115. కృష్ణాపత్రిక, 1920, ఆగస్టు 14.

116. ఆంధ్రపత్రిక-ఉగాది, 1921, పు. 201.

117 to 121. ఆంధ్రపత్రిక - ఉగాది, "బాలగంగాధర తిలక్" 1921, పుట, 201 నుండి 205 వఱకు.

122. ఆంధ్రపత్రిక, ఉగాది, 1931.

123. భారతి, 1932, ఫిబ్రవరి.

124. భారతి, 1933, నవంబరు.

125. భారతి, 1931, సెప్టెంబరు.

126. కృష్ణాపత్రిక, 1922, మార్చి, 25.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

128. ఆంధ్రపత్రిక, ఉగాది, 1928, పుట. 64.

129. సుబోధిని, 1931, డిసెంబరు,

130 & 131. భారతి, 1932, అక్టోబరు.

132. ఆంధ్రపత్రిక, ఉగాది, 1920.

133. ఆంధ్రపత్రిక, ఉగాది, 1921.

134. Ibid, పుట. 27.

135. ఆంధ్రపత్రిక, ఉగాది 1925, పుట. 288 - వనితాంధ్రులు.

136. Ibid, p. 297. పంచమవిలాపము.

137. ఆంధ్రపత్రిక, ఉగాది, 1925, పుట. 300.

138. కృష్ణాపత్రిక, 1932, డిసెంబరు, 31.

139. సుబోధిని, 1933, ఫిబ్రవరి, 5.

140. ఆంధ్ర జ్యోతి, 1933, మార్చి.

141. గృహలక్ష్మి, 1936, ఆగస్టు.

142. ఆంధ్రపత్రిక, ఉగాది, 1922.

143. & 144. భారతి, 1932, నవంబరు. 1933, జూన్.

145. భారతి 1932 నవంబరు.

146 & 147. కృష్ణాపత్రిక, 1933, ఏప్రిల్, 15.

148. భారతి, 1940, మే.

149. భారతి, 1940, జనవరి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఏడవ ప్రకరణము

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

7.0 గేయ ఖండ కావ్యాలు

జాతీయోద్యమ ప్రచారానికి ఖండకావ్యం అలంబనమయిందని అనుకున్నాం. పద్య ఖండకావ్యంకంటె గేయ ఖండకావ్యం ప్రచారానికి అధికాధికంగా ఉపకరించింది. ప్రచారప్రబోధాలకు గేయం అత్యుత్తమసాధనమని చెప్పవచ్చు. పాడుకోడానికి అనువైన ప్రక్రియ గనుక ఆకాలంలో దీనికి చాల ఆదరం లభించింది.

ఆత్మాభివ్యక్తికి గేయం ప్రధానవాహిక అయిందనాడు. మనసులో మెదిలిన భావాన్ని సూటిగా చెప్పడానికి సామాన్యుడికి సైతం అవకాశం యిచ్చిన ప్రక్రియ యిది. స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్నవారిలో పండితులూ ఉండొచ్చు. సామాన్యులూ ఉండొచ్చు. తనను కదిలించిన ఉద్యమాంశానికి తంద్రించేహక్కు ప్రతివాడికీ వుంది. దానికి రూపకల్పన చేయవలసివచ్చినప్పుడు పద్యాల్లోనే చెప్పాలంటే కొందరికి అవకాశం వుంటుంది. ఆ అవకాశం లేనివారూ, అవకాశం ఉన్నా ఇష్టం లేనివారూ, ఇష్టం వున్నా అవసరమని భావించినవారూ గేయాన్ని అలంబనంగా స్వీకరించారు.

స్వాతంత్ర్యోద్యమకాలాన పద్య ఖండకావ్యాలే శతాధికంగా ఉన్నాయనుకుంటే గేయ ఖండకృతులు సహస్రాధికంగా ఉన్నాయనిపిస్తుంది. "ఉదాత్తమైన కవిత్వం వ్రాసిన ఉత్తమకవుల దగ్గరనుంచి, జాతీయభావాలు పెల్లుబికే ఆవేశమూర్తియైన సామాన్య పౌరుడివరకు ప్రతివానికి గేయమో-పాటో వ్యక్తీకరణసాధనంగా రూపొందింది."[1]

ఈ ప్రకరణంలో ప్రథమంగా గేయఖండ సంకలనాలను పరామర్శిద్దాం. వాటి తర్వాత విడి గేయాలను చూడవచ్చు. ఒక కవే రెండు మూడు సంకలనాలను వెలువరించివుండొచ్చు. కనుక కవిపేరనే విభాగించుకోక తప్పదు. ఇక్కడ ఇంకొక బాధ వుంది, ఖచ్చితంగా గేయాలను, పాటలను విరివిగా వర్గీకరించడం కూడా కష్టమే. ఇవన్నీ గేయాలుగా చదువుకున్నారు. పాటలుగా పాడుకున్నారు. అందుచేతనే ఈ గేయ సంకలనాల్లో కొన్ని పాటలువున్నా వాటిని ఈ ప్రకరణంలోనే చేర్చడం జరిగింది. చాలవరకు పాటలు, కీర్తనలు తర్వాత తొమ్మిదవ ప్రకరణంలో చూద్దాం. గేయ సంకలనాల్లోనుండి విడదీయడానికి వీలుకాని పాటలను, కీర్తనలుమాత్రమే ఈపమయంలో విడిచిపెట్టలేదని మనవి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

7.1 గేయ ఖండకావ్య సంకలనాలు

గురజాడ అప్పారావు:

జాతీయోద్యమం ఆంధ్రదేశంలో కాలూనక ముందునుంచే జాతీయతన్నా సంఘ సంస్కరణమన్నా చక్కని అవగాహనవున్నా మహామనీషి గురజాడ. 1901 లో (ఆగస్టు 9) వారు వ్రాసుకొన్న డైరీలోని క్రిందివాక్యాలుచూస్తే వారి జాతీయ దృక్పథం అర్థమౌతుంది.

"పాశ్చాత్యనాగరికత కొన్ని అంధవిశ్వాసాలను పోగొట్టుకున్నమాట యదార్థమే అయినప్పటికీ, అది ప్రబోధించే స్వాతంత్ర్యము, సాంఘిక ప్రగతి శూన్యమైనది. ఇది సంపూర్ణ స్వాతంత్ర్యము కాదు - నామమాత్రమైనది. ఇది అన్యులకు చోటివ్వదు. ఇటువంటి నాగరికత, మన జాతిని అవలక్షణములకు, అస్థిరత్వమునకు, దోషములకు గురిచేసి, అక్కడికి తీసుకొనిపోయి దిగవిడువక తప్పదు"[1]. బానిసత్వాన్ని నిరసిస్తూ ఆనాడే అప్పారావు గారింతటి తీవ్రమైన అభిప్రాయాలు ప్రకటించారు. దానివల్ల ఆయన దేశాభిమానం, జాతీయాభిమానం ఎంత గాఢమైందో ఊహించవచ్చు "1901 లోనే ఇంతటి తీవ్రమైన జాతీయాభిమానము కలిగియుండుట విస్మయావహమైన విషయము."[2]

అసలు కాంగ్రెసుసంస్థ పుట్టకపూర్వమే ఆనాటి రాజకీయ ప్రతిష్టంభనను గురించి పద్యకావ్యమే వ్రాయాలనుకున్నారట అప్పారావుగారు. ఇక కాంగ్రెసు పుట్టినప్పటినుంచీ అప్పుడప్పుడూ సభలకు హాజరవుతూనే వచ్చారు. ఆ తతంగాన్ని నిరసిస్తూనే వచ్చారు.

అయితే అప్పారావుగారి దేశభక్తి ప్రాంతాలకు పరిమితమైంది కాదు. దానికి హద్దులు లేవు. విశాలవిశ్వమే దాని అవధి. విశ్వమానవప్రేమకు ఆయన నిధి. "మెల్లలోకము వొక్క యిల్లైతే" ఇందులో వున్న అధిదేవత అప్పారావుగారు.[4] గిడుగు సీతాపతిగారితో అప్పారావుగా రొకసారి స్వయంగా ఇలా అన్నారట. "చూశావా ఈ దేశభక్తి, ఈ స్వదేశాభిమానం మన హృదయాన్ని ఎంత సంకుచితమైన దానినిగా చేస్తుందో.... మన అభిమానాన్ని సంకుచితం అయేటట్టు చేస్తుంది ఈ దేశాభిమానం... ఏంతో విశాలహృదయంతో చూస్తేనేగాని ఈ విశ్వమంతా మనదే అనే సర్వజనీనమైన అనురాగాన్ని పొందలేము".[5]

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

దేశాభిమానమంటే ఇంతటి విశాలదృక్పథం వుంది కాబట్టే 'ముత్యాలసరాల'లో 'దేశభక్తి' గేయంద్వారా విశ్వమానవప్రేమకు స్వర్ణపతాక ఎత్తారు. ఈ 'దేశభక్తి' గేయం మొట్టమొదట 1910 లో 'ఆంధ్ర భారతి'లో ప్రకటించారు. ఆనాటికి తదితర భాషల్లోని వందేమాతరం మొదలైన గేయాల్లో ముమ్మరంగా వినిపించే స్వీయోత్కర్ష, ప్రకృతి వర్ణనలు అప్పారావుగారి గేయంలో లేవు. "అలంకారప్రాయంగా చేసే యిలాంటి వర్ణనలయెడ వారికి సదభిప్రాయంకూడా లేదు."[6] ప్రగతి పథాన పయనించాలనుకొనే ఏ జాతికైనా, ఏ పరిస్థితుల్లోనైనా పనికివచ్చే సందేశం దాగివుంది ఈ గేయంలో. సామాన్యుడికి సైతం విస్పష్టంగా తెలిసేటట్లు దేశం, దేశభక్తి అంటే ఏమిటో నిర్వచించారు. అతి సాధారణమైనభాషలో అసాధారణసందేశం అందించారు. అందుకే "పాశ్చాత్యభాషలలో జాతీయగీతాలు అసంఖ్యాకంగా వున్నాయి. అయితే గురజాడ అప్పారాయకవి రచించిన "దేశమును ప్రేమించుమన్నా" అనే జాతీయగీతానికి అందులో ఏ ఒకటీ సాటిరాదనే నా నిశ్చితాభిప్రాయము"[7] అన్నారు రోణంకి అప్పలస్వామి.

"దేశమును ప్రేమించుమన్నా" చరణంతో ప్రారంభమై "దేశమందు అభిమానములు మొలకెత్తవలెనోయ్" అన్న మహాలక్ష్యంతో ముగిసింది గేయం. ఇందులో ఒక క్రమం, ఒక తత్త్వం ఇమిడివున్నాయి.

వట్టిమాటలు కట్టిపెట్టమనీ, తిండికీ కండకీ దూరమై యీసురోమని మనుషులుంటే దేశానికి మేలు జరగదనీ; ప్రాచీనవైభవాలు పొగడుకుంటూ కూర్చుంటే కార్యం సిద్ధించదనీ, వ్యర్థకలహాలు మానమనీ, ప్రబోధిస్తూ ఆనాటి జాతి దౌర్బల్యం ఎత్తి చూపారు. తర్వాత పాడి, పంటల్నీ పెంపొందించుకొని విదేశాల్లో మన వస్తువుల్ని అమ్మి కీర్తిని సంపాదించే ముందుచూపు అలవరచుకోమని ఆర్థిక ప్రాభవసంపాదనను సూచించారు.

దేశమంటే 'మనుషులని' సజీవమైన నిర్వచనం ప్రతిపాదించారు. మనిషి గొప్పదనాన్ని, ప్రాముఖ్యతనూ చెబుతూ రాబోయే ప్రజాస్వామ్య యుగధర్మాన్ని పరోక్షంగా గుర్తు చేశారు. ఒకగ్రంథం వ్రాయదగినంత విషయ వైవిధ్యం, సూచనలు, సూత్రాలు, సిద్ధాంతాలు, నిర్వచనాలు నిక్షిప్తమైన గేయం 'దేశభక్తి'. ఈ గేయంయొక్క సత్తా, నారాయణరెడ్డిగారి మాటల్లో చెప్పి ముగిస్తాను.

"గురజాడ 'దేశభక్తి' గేయమువంటిది భారతసాహిత్యములోనే లేదని చెప్పవచ్చును. బంకించంద్రుని 'వందేమాతరం' రవీంద్రుని 'జనగణమన' ఇక్బాల్

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

'హిందూస్తాన్ హమారా' అను గేయములు గొప్ప జాతీయగేయములు. ఐనను ఇవి భారతదేశ సంకీర్తనమే ప్రధాన లక్ష్యముగాగల గేయములు. అప్పారావు గేయములో విశేషమేమనగా—ఇది యొకవైపు స్వదేశీయులలో జాతీయాభిమానము నూరిపోయు చునే, ఎల్లలు దాటి ఎగిసిపోయి సమస్తజాతులను, విశ్వమానవకోటిని పలకరించు చున్నది. అందువలననే ఏ జాతీయగేయమునకు లేని విశిష్టత దీనికబ్బినది.''[8]

గురజాడ మానవతా వాది. ఆయన 'మనిషి' కిచ్చిన విలువ మహోన్నతమైంది. 'మనిషి' చేసిన రాయి రప్పకు మహిమ కలదవి మ్రొక్కుతూ 'మనుషు'ల్ని రాయి రప్పలకన్న హీనంగా చూచేవారిని నిరసించారు. ఈ మానవతావాద దృక్పథమే 'లవణరాజు కల'లోకూడా కన్పిస్తుంది. గాంధీజీ హరిజనోద్యమం ప్రారంభించక ముందే గురజాడ—

''కులము లేదట వొక్క వేటున
పసరముల హింసించు వారికి
కులము కలదు నరుల వ్రేచెడి
క్రూర కర్ములకున్
మలిన దేహుల మాలలనుచును
మలిన చిత్తుల కధిక కులముల
నెలవొసంగిన వర్ణధర్మము
ధర్మ ధర్మంబే''[9]

అని మాల అనే భేదభావం కులాన్నిబట్టి కాక మనస్సునుబట్టి నిర్ణయించాలని ప్రతిపాదించి, ప్రాచీన కులవ్యవస్థను తూర్పారబట్టారు—

''మంచి చెడ్డలు మనుజులందుఙ
యెంచి చూడగ, రెండె కులములు
మంచి యన్నది, మాలయైతే
మాలనే, అగుదుఙ'' (పుట. 88-89) అని హరిజనసమస్యకు

అనాడే అక్షరాకృతి కల్పించారు.

దేశాల ఎల్లలు దాటిన దేశభక్తినీ, మలినదేహాల పొరలలో దాగిన మంచినీ, మానవత్వాన్నీ, మసక మసకగా రూపు దిద్దుకుంటున్న ప్రజాస్వామ్య ప్రారంభాన్ని ప్రత్యక్షంగానూ, పరోక్షంగానూ మనముందుంచిన మనీషి మహాకవి గురజాడ.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆయన వేసిన అడుగుల జాడల్లోనే తరువాత ఆంధ్రదేశంలో సాహిత్యపరమైన అభ్యుదయమంతా సాగింది.

రాయప్రోలు సుబ్బారావు :

పరదాస్యంలో చిక్కుకున్న భారతినిచూచి సామాన్యుని హృదయమే పదును కత్తిగా మారుతున్నప్పుడు కవుల కలాలు మారడంలో ఆశ్చర్యం లేదు. విద్రాణమైన శక్తుల్ని జాగృతంచేసి నిలబెట్టడానికి రాయప్రోలు సుబ్బారావుగారు తన కవిత్వం ద్వారా దోహదం చేశారు. "నాలోకం బాగుపడాలి - నేను ఏదైనా యత్నం చేయాలి. అందువలననే 'జననీ జన్మభూమిశ్చ స్వర్గాదపి గరీయసీ' అనే బోధన నాలో సుళ్ళు తిరిగింది. తల్లికంటె పరమామృతము లేదను నిశ్చయం పెట్టుకొని నా దేశప్రజలను మేల్కొలపటానికి నాలోని చేతన మేల్కొంది."[10]. ఇది వారి కవితాలక్ష్యం.

1909 లో రాజమండ్రిలో విద్యాభ్యాసం చేసేరోజుల్లోనే 'జాతీయోద్ధారకులు' అనే వ్యాసాన్ని 'ఆంధ్రకేసరి' అనే పత్రికలో ప్రకటించారు. 1914 లో రవీంద్రుని కంతేవాసులై శాంతినికేతన సౌరభాన్ని, వంగ కవితామాధుర్యాన్ని గుండెకు పట్టించు కున్న తర్వాతనే ఆయనలో నవ్యత్వానికి కవాటాలు తెరుచుకొన్నాయి. ఆ కాలంలో వ్రాసిన 'స్నేహలతాదేవి' (1911) అనే కావ్యంలో 'పంకనిర్మగ్నకంఠమా పాడి యావుపగిది, నున్నది ఋషులున్న భరతభూమి' అని ఆంగ్లపాలనను ధ్వనింప జేశారు. అన్యాపదేశంగా చెప్పడం మానివేసి 1915 లో గోఖలే నిర్యాణంతో రాయ ప్రోలువారు విజృంభించారు. ఆంగ్లప్రభుత్వాన్ని ప్రత్యక్షంగానే నిరసించ బూను కొన్నారు.

ఈవిధంగా ప్రారంభమైన వీరి జాతీయాభిమానం 'ఆంధ్రావళి' గేయఖండ కృతిలో పొంగులు వారింది. వీరు వ్రాసిన దేశాభిమాన కవిత్వంలో ఆంధ్రదేశాభిమాన సంబంధ కవిత్వానికే ప్రధానస్థానం. కాని వ్రాసిన రెండు మూడు గేయాలే శిరో భూషణాలుగా నిలిచిపోయాయి.

"ఏ దేశమేగినా, ఎందు కాలిడిన
ఏ పీఠమెక్కినా, ఎవ్వరేమనిన
పొగడరా నీతల్లి భూమి భారతిని
నిలుపరా నీ జాతి నిండు గౌరవము" (పుట. 13)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అని ప్రారంభించిన ఈ గేయంలో 'జననీ జన్మభూమిశ్చ' అనే సూక్తినే ప్రబోధించినా నూత్నచైతన్య మొకటి తొణికిసలాడుతుంది. 'లేదురా యిటువంటి భూదేవి యెందు' అనడం కొందరికి దురభిమానంగా నైతం కన్పించవచ్చు. భారతదేశ ప్రాచీనవైభవము, ఆధ్యాత్మికశక్తి గుర్తు చేస్తారు. భారతదేశంయొక్క సిరిసంపద లన్నీ కీర్తించి చివరకు—

''అవమాన మేలరా ! అనుమాన మేల
భారతీయుడనంచు భక్తితో పాడ'' (పుట. 14)

అనే చరణాలద్వారా జాతీయభావాన్ని ప్రబోధరూపంగా ప్రస్తరించారు.

ఈ గేయంలో ఒక వర్డ్సువర్తు, ఒక టెన్నిసన్ తొంగిచూచారు. కాని ప్రబోధంతోపాటు భారతదేశంయొక్క పురాతన వైభవాన్ని జోడించి వారిగేయాల్లో లేని విశిష్టతను చేకూర్చారు. అందుచేతనే ''ఈ గేయము నాటికి నేటికి అనేకుల హృదయములను మందిరములుగా మార్చుకొని నెలకొన్నది. అసంఖ్యాక సభలలో గానము చేయబడి జాతీయాభిమానమును రేకెత్తించినది. గురజాడవారి 'దేశభక్తి' గేయము తర్వాత దేశీయులలో జాతీయభావ జాగృతి కలిగించిన గేయములలో ఇది అగ్రపంక్తిలోనిదనవచ్చును.''[11] అంటారు నారాయణరెడ్డిగారు.

భారతదేశంయొక్క పురావైభవాన్ని పుక్కిటబట్టిన మరోగేయం 'తమ్ముడా' అనేది.

''శ్రీలు పొంగిన జీవగడ్డయి
పాలు పాఱిన భాగ్య సీమయి
వ్రాలినది ఈ భరతఖండము
భక్తిపాడర తమ్ముడా !'' (పుట. 20)

ప్రశస్తి ప్రకటనంతోనే ముగిసింది గనుక 'జన్మభూమి'లో వున్న శక్తి ఇందులో కనిపించదు. పూర్వచరిత్రను మననం చేసికొని ప్రస్తుతస్థితి కనుగుణంగా మనలు కొమ్మన్నదే ప్రబోధంగా భావించాలి.

స్వదేశీయోద్యమ ప్రభావంకూడా వుంది వీరిపైన. 'ఆచారము' అనే గేయంలో—

''పాడేటి రాటాల పాలు తీపినరీతి
సన్నదారము దీయు జాణతనమును'' (పుట. 32)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మెచ్చుకున్నారు. 'ఉప్పుకల్లుకుకూడ నోడ లమ్మవలసిన' (పుట. 33) దారిద్ర్య స్థితికి నొచ్చుకున్నారు.

"దౌర్భాగ్యభారత తంత్రతంతులు త్రెంప
సౌభాగ్య భారత జాతకమ్ము రచింప" (పుట. 17)

సుప్తభారతిని మేల్కొల్ప అరుగుదెంచిన సరోజినీదేవిని స్తుతించారు.

'యాత్ర' అనే శీర్షికలో నిగూఢంగా స్వాతంత్ర్యయాత్ర పొడగట్టుతుంది.

"బుసలు గొట్టుచు ఈ ప్రవాహము
కసరి రేగెడు నల్ల త్రాచటు,
దాట దలచిన తొందరింపుడు
బాటసారులు తెలివితోన్" (పుట. 181) ఈ బాటసారులు భారతీయులు.

"పొంగి పొరలు నదిం గనుగొని
క్రుంగిపోవగ నేటికో యిటు
నావ పయి చుక్కాని త్రిప్పగ
నావికుడు నిలుచుండగన్" (పుట. 81)

ఈ నావికుడు గాంధీమహాత్ముడు.

"నమ్మనందుకు ఏమి హేతువు
నావికుని ప్రియమైన పిలుపును?"

ఈ పిలుపు మహాత్ముని పిలుపే. జాతి కదిలి ఆయన్ను అనుసరిస్తే స్వాతంత్ర్యం లభిస్తుందని సూచన. ప్రతీకాత్మకమైన కల్పనంతో సాగిన రచన ఇది.

ఈ శతాబ్ది ప్రారంభంలో బీజావాపన జరిగిన దేశాభిమాన కవిత్వానికి, జాతీయ వాసనలు కలిగిన ప్రబోధ కవిత్వానికి రాయప్రోలు వారిలో సమగ్ర స్వరూపం ఏర్పడింది.

చెరుకువాడ వెంకటరామయ్య :
దామోజీపురపు వెంకటనరసింహారావు :

1921 ప్రాంతంలో ఉద్యమంలో పాల్గొని ప్రచారగేయాలు వ్రాసినవారిలో వీరిరువురూ ప్రముఖులే. వీరు వ్రాసిన 'జాతీయగీతములు' (1921) అనే సంకల

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నంలో ఇరువదిరెండు గేయాలున్నాయి. మాతృదేశ సంకీర్తనం మొదలు మంగళ హారతివరకు జాతీయభావ సముద్దీపితాలే. సభలలో, ఊరేగింపులలో ప్రజలను ఉత్తేజితం చేయడానికి ఉద్దేశింపబడినవే. ప్రారంభ పద్యంలో మానవ జీవిత పరమార్థం కూడా చెప్పారు.

''సస్యములకు గాని జలధరం బేటికి
జ్ఞానమునకు గాని చదువదేల?
మానమునకుఁ గాని మగతనం బేటికి?
దేశమునకు గాని దేహమేల?'' అని.

ఈ రోజుల్లో మేలుకొలుపు పాటలు అసంఖ్యాకంగా వచ్చాయి. దేశాన్ని మేలుకొలపడమేగా ప్రధానంగా చేయవలసింది. అందుకే వీరు—

''మేలుకో సుచరిత్ర! మేలుకో భరతపుత్ర
మేలుకో చిరమిత్ర మేలుకో
లోకమాన్య యన్న శుక్రనక్షత్రంబు
వేకువ దెల్పెను మేలుకో
అసహాయోద్యమ కుక్కుట నాదము
లెసగుచున్నవి మేలుకో'' (గీతం-3)

లోకమాన్య తిలక్‌ను శుక్రనక్షత్రంతోను, అసహాయోద్యమాన్ని కుక్కుటనాదంతోను పోల్చడంలో చాల ఔచిత్యం ఉంది.

మహాత్మాగాంధిపై వారి భక్తి అసమానం. అందుచేతనే—

''మహాత్మాగాంధి దర్శనమె పావనము
కలుషహరము! కలుగు ముదము
పావనుల జేయు ఆ నామము'' (గీతం 11) అన్నారు.

భూభారం తీర్చడానికి కృష్ణుడు పోరాటము కల్పిస్తే, సేవాభారం తీర్చడానికి గాంధీ 'చేరాటము' సంధించినాడనడం చమత్కారంగా కనుపించినా అందులో సత్యం నిబిడమై ఉంది. మహాత్మాగాంధీని గురించి వీరు వ్రాసిన మరొక గేయం జన బాహుళ్యానికి సమ్మాన్యమయింది.

''మహాత్మ గాంధీని గొలుతాం గొలుతాం
మనకు స్వరాజ్యం తలుతాం తలుతాం

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

దేశభక్తియె మనకు సారాం సారాం
దేశద్రోహులె మనకు దూరాం దూరాం'' (గీతం 14)

మహాత్ముని మానవతా దృక్పథం వీరిని బాగా ఆకర్షించింది. ఆ మహనీయుని అస్పృశ్యతా సందేశాన్నందుకొని—

''పంచములని వంచన సేయుట
కెంచ దగదు వినరా!
కొంచెె పరుపకను మంచితనమునను
సంచరించుచే మన పనిరా!
....
సోదరులను వలె ఆదిమాంధ్రులను
ఆదరించువరకు పోదు బానిసము
రాదు స్వరాజ్యము! లేదు ముక్తి మనకు'' (గీతం 67)

అని శాసించారు, విశ్వసించారు.

సిద్ధాంత ప్రకటనం చేయడానికి ఎంత సరళమైనభాష అవసరమో, అందమో వీరి గేయం చూస్తే తెలుస్తుంది. ప్రసిద్ధమైన బ్రహ్మంగారి ''బ్రహ్మపట్నం పోద పం ఆనేతత్త్వం ఛాయలో వ్రాసిన వీరిగేయం పామరుల్ని సైతం విశేషంగా ఆకర్షిస్తుంది.

''మాతృదేశము నుద్ధరించెడి మార్గమేదయ గురువరా
స్వీయలాభము నభిలషింపక సేవ సేయుట శిష్యుడా
దేశసేవకు తగిన మార్గము తెల్పు లేటగ గురువరా
హింసమాని యహింస వృత్తి ప్రశంసగాంచుట శిష్యుడా'' (గీతం 18)

ఈసంకలనంలో ఇంకా జలియన్ వాలాబాగ్ దురంతాలు, రాట్నము, విదేశ వస్త్ర బహిష్కారము, మద్యపాన నిర్మూలనము మొదలైన అనేకవిషయాలపై అపూర్వమైన గేయాలున్నాయి. ప్రత్యక్ష అనుభవంవున్న కవులైనందున కవిత్వంలో ఆ పదును కనుపిస్తుంది.

గరిమెళ్ళ సత్యనారాయణ:

ఆయనకాలంలో ఆయనంతటి జాతీయకవి మరి లేడు అనుపించుకున్నవాడు గరిమెళ్ళ సత్యనారాయణగారు. 1921 లో ఆయన వ్రాసిన 'స్వరాజ్యగీతములు'

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వినని ఆంధ్రుడంటూ వుండడు. దేశం నాల్గు చెఱగులా ఆయన గేయాలకు లభించిన ప్రచార ప్రాభవాలు ఏ కవి గేయాలకూ, పద్యాలకూ లభించలేదు. పైగా ఆయన పాడుతుంటే ప్రజానీకం గంగవెఱ్ఱులెత్తి ఉప్పొంగి పోయేదట. ఆయన గేయాలు దేశీయుల నరనరాల్లో ప్రవేశించి బుసలు కొట్టించేవి. ఆ నాగస్వరానికి మూలనున్న ముసలి నాగుకూడా లేనిసత్తువ తెచ్చుకొని పడగ విప్పేదట. ఇక్కడ ఒక సంఘటన చెపితే ఆయన గేయాలశక్తి తెలిసిపోతుంది.

1921 లో రాజమహేంద్రవరం కలెక్టరు G. T. H. Braken అనే ఆయన ఉన్నాడు. ఈ అధికారి ఒకవిధంగా భారతీయులయెడ సానుభూతి కల్గినవాడే. గరిమెళ్ళవారి గేయాలవల్ల ప్రజలు ఉద్రేకపూరితులై ఉద్యమం బలపడుతుందని 'పోలీసు' అధికారులు కలెక్టరుగారికి నివేదించారు. ఆసమయంలో బ్రేకన్‌దొర గరిమెళ్ళవారిని పిలిపించి తనఎదుట ఆ పాటలు పాడమన్నారు. సత్యనారాయణగారు తన కంచుకంఠంతో అ ప్రాంగణం మారుమ్రోగేటట్లు "మాకొద్దీ తెల్లదొరతనము" అనేపాట పాడారు. అంతా విని బ్రేకన్ 'భాషరాని నాకే గగుర్పాటు కలిగింది. ఇక దేశీయుల్లో ఎంత ఉత్తేజం కలిగిస్తుందో అర్థమైంది" అని వెంటనే 124 ఏ 'సెడిషన్' చట్టంక్రింద 'అరెస్టు' చేయించి చెఱసాలకు పంపించారట.[12] గరిమెళ్ళవారి కవితా శక్తిని చాటడానికి ఈ సంఘటన తిరుగులేని సాక్ష్యం.

స్వాతంత్రోద్యమ కవితాలోకంలో గరిమెళ్ళవారికి తిరుగులేని స్థానాన్ని సంపాదించిపెట్టిన గేయం "మాకొద్దీ తెల్ల దొరతనము" అనేది (అనుబంధంలో పూర్తి గేయం ఇయ్యబడింది.)

"మాకొద్దీ తెల్ల దొరతనము,
దేవ మాకొద్దీ తెల్ల దొరతనము
మా ప్రాణాలపై పొంచి మానాలు హరియించె;
పన్నెండు దేశాలు పండుచున్నవి గాని
పట్టెడన్నము లోపమండీ
నోట మట్టి గొట్టి పోతాడండీ
ఆడి కుక్కలతో పోరాడి
కూడు తినమంటాడు"

ప్రభుత్వ దమననీతిని, నిరంకుశత్వాన్ని ఇంత ప్రబలంగా ఖండించిన కవిత 'నభూతో నభవిష్యతి'. ఇందులో స్పృశింపబడని ఉద్యమాంశం కన్పించదు. దేశ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

దౌర్భాగ్యం నిజాయతీ సంస్థల నిరసనం, మద్యపాన నిరసనం, శిస్తువసూళ్లలో అధికారుల నిరంకుశత్వం, పోలీసుల జులుం, రాట్న ప్రసిద్ధి, జాతీయపతాక ప్రభావం, మహాత్ముని నాయకత్వ ప్రశంస, ఉక్కుశాసనాల ఉల్లంఘనం, స్వేచ్ఛాస్వభావం, చెఱసాలల వాతావరణం, దేశభక్తుల నైజం, చీరాల పేరాల వనవాసం, కుల మత భేదాల నిరసనం, ఐకమత్య ప్రబోధం, చిత్తరంజనదాసు చెఱ, మున్నగు అనేక విషయాలు ఈ బృహద్గేయంద్వారా బహిర్గతమైనాయి.

ఆయన వ్రాసిన స్వరాజ్యగీతాలన్నీ శక్తి సంపన్నాలే. 'మేలుకొలుపు' అనే గేయంలో నిద్రాణమైన జాతిని—

"తెల్లవారేదాక దీర్ఘ నిద్రను బొంది
ఇల్లు దొంగల కిచ్చినావు
నీ ముల్లె మూటయు గోల్పడ్డావు"[13]

అని హెచ్చరించి ఆంగ్లవ్యాపారులు భారతదేశసంపదను కొల్లగొట్టిన విధానాన్ని ధ్వనింపజేశారు.

"అన్నలాల రండి మన యమ్మనుడి వినండి"[14]

అని సాగే స్వరాజ్యగీతం కూడా బహుళప్రచారం పొందింది.

ప్రథమ ప్రపంచసంగ్రామానంతరం భారతీయులకు స్వపరిపాలన దత్తం చేయబడుతుందని అందరూ ఆశించారు. ఆ యాశ అడియాశయింది. దానికి సత్యనారాయణగారు—

"చీము నెత్తురిచ్చి మన సిరుల నెల్ల దెచ్చి
కదన సేవసేత మన కయ్యే కత్తి కోత"[15]

అని ఎంతో పదునైన మాటల్లో చెప్పారు. పంజాబు హత్యలకు కన్నీరొడ్చిన కవి కలంనుండి జాలువారిన మాటలు—

"డయ్యమునకు సముడు - అల డయ్యరను నధముడు
ఆంగ్లసీమ కెల్ల వా - డయ్యేను ప్రియతముడు"[16] అని.

దురభ్యాసాలను దూరం చేసినప్పుడే దేశీయులకు ముక్తి అని ఎందరో ముక్తకంఠంతో ఘోషించారు. ఈవిషయాన్ని సత్యనారాయణగారు 'కల్లు' అనే కవితలో-

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"కల్లు తాగి నీ యిల్లునెల్ల గుల్ల చేయకూ నీ
వళ్ళు రోగాలకెల్ల పడ్డి కీయకూ
పిల్ల జెల్లలను తెచ్చి వీధి పెట్టకూ - ముసలి
తల్లి దండ్రులను బట్టి తన్ని కొట్టకూ"

అని హృదయం ద్రవించేటట్లు చెప్పారు.

సిద్ధాంతప్రకటనం చేసేటప్పుడుకూడా సర్వసామాన్యమైనవారికీ అందుకలో వుండే కవిత్వం వ్రాశారు. ఈగేయాలు వ్రాసి ప్రజల్లో చైతన్యం కల్గించిన దానికి ఫలితంగా సత్యనారాయణగారికి కారాగారవాసం సిద్ధించింది. జైలునుంచి ఆయన ప్రజల కిచ్చిన ఈ క్రింది సందేశం వారి దేశభక్తికి, త్రికరణశుద్ధికి తార్కాణం.

(MR. GARIMELLA SATYANARAYANA'S MESSAGE TO THE ANDHRAS - The Hindu, 11th February 1922)

Dear brothers and sisters,

I have done my little work and am going to a comparatively long rest. The British bureaucracy have determined to lull my pen and my voice for a period of 1 year. It pleased them to think that I am dangerous to the 'public tranquility' which means its own existence. Certainly it is a revelation to me. If I am really such as it suspected me to be, it certainly cought me at too late an hour. I have given out to the country what is best in me. My physical body is to be locked up, but my soul I have let off into the country through literature. Let it be gathered, consolidated and worked out. It will work more than my frail body. The times are past when the government's proscription or prohibition could gag our liberties. I often times wished to move among my people through my songs than through my person. The government have created that peculiar opportunity, if the people can avail themselves of it. I feel that I am most hollow now and may God grant that I should return into your midst for the sake of singing the establishment of Swarajya and the glory of your achievements."

నాల్గు సంవత్సరాలతర్వాత మరలా 'నూతన జాతీయగీతములు' అనే సంకలనం ప్రచురించారు. ఇందులోని గేయాలు "కొత్తపద్ధతులలో, కొత్త సందేశములతో వ్రాయవలసి వచ్చుటయు నన్నీ గ్రంథమును ప్రచురించుటకు బురికొల్పినవి. ఇవికూడా బహిష్కారాయుధమునకు ఎఱయవకుండుటకుగానున్న, కలకాల మాంధ్రులు పాడు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కొనఁ గలుగుటకుగానున్న. ఇవి రాజద్రోహమును పురికొల్పునవి కాకుండునట్లును, దేశీయస్థితి సంశోధకంబులగ నుండునట్లును''[17] వ్రాయబడినవని చెప్పుకున్నారు. ఈ సంపుటిలోని గీతాలన్ని ప్రబోధాత్మకాలేనని పైమాటలే రూఢి చేస్తున్నాయి. ప్రజల్ని రెచ్చగొట్టడంకంటె నిజస్థితిని తెలుసుకొనేటట్లు చేయడమే లక్ష్యంగా కన్పిస్తుంది. అసహాయోద్యమము, చిత్తరంజనదాసు, కర్తవ్యము, పూర్వపుస్థితి, కష్టమైన త్రోవ, స్వదేశ వస్త్రవిక్రయము మొదలయిన గేయాలున్న విందులో.

ఈయన కవితల్లో మతవైషమ్య నిరసన, మద్యపాననివారణ, స్వదేశీ వస్త్ర స్వీకరణ, మహాత్ముని మార్గానుసరణ, స్వాతంత్ర్య సముపార్జన, మాతృదేశసంకీర్తన మున్నగువిషయాలు మహోన్నతంగా రూపు దిద్దుకొన్నాయి.

గరిమెళ్ల సత్యనారాయణ ''ఆంధ్రుల హృదయక్షేత్రాలలో శాశ్వతస్థానం, ఆంధ్రసారస్వతంలో మృతిరహితమైన పేరు సంపాదించుకున్నారు....ధన్యజీవి; సమస్త ఆంధ్రుల జిహ్వాగ్రాలలోవున్న గీతాలకు నిర్మాత; భావి ఆంధ్రులు గీత గోవిందకర్తను వలె నిరంతరం గానంచేస్తూ వుంటారు''[18] అని కురుగంటి సీతా రామయ్యగారు అనడం చాల సమంజస మనవచ్చు.

దామోజీపురపు వెంకటనరసింహారావు :

ఈయన వ్రాసిన 'కాకినాడ కాంగ్రెసు జాతీయగీతములు' (1923) అనే సంపుటిలో కాంగ్రెసు క్రమాభివృద్ధినీ, సత్యాగ్రహవ్రతాన్నీ వర్ణించే గేయా లున్నవి. కాంగ్రెసుసంస్థ కల్పవృక్షంగా భావింపబడింది.

గాంధీమహాత్ముడు, కాంగ్రెసును ప్రహ్లాదునితోను, సత్యాగ్రహాన్ని అతని భక్తితోను, బ్రిటిషువారిని హిరణ్యకశిపునితోను, స్వాతంత్ర్యసిద్ధి నృసింహావతారము తోను పోల్చి తెలుగుదేశంలో గంభీరోపన్యాసం చేశారు. ఆ ఉపన్యాసప్రభావమే నరసింహారావుగారి 'సత్యాగ్రహవ్రతము' అనే గేయం.

''సత్యాగ్రహవ్రతంబు ప్రహ్లాద మౌని జూపె సాధ్యంబు
కొండల నెక్కించి కూలద్రోయించిన
మండెడు మంటల మ్రగ్గంగ జేసిన
అండజ వాహనుని మెండుగ దలచుచు
నిండుగ నిలచిన నిరుపమ శాంతమూర్తి'' (పుట-9)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సంయమనంచేత ఎంతటి బాధనైనా నిరోధించవచ్చుననే అభిప్రాయం వుంది ఈ గేయంలో. గాంధీగారు సత్యాగ్రహులకు నేర్పింది ఈ మంత్రమే.

మరొకగేయంలో స్వదేశీయోద్యమ ప్రభావం నిక్కచ్చిగా చోటు చేసికొన్నది.

"పుట్టినారు పేరు చెఱుప
మట్టబోరు నీ పుట్టము
తెల్లమాయకు లోనైరి
మల్లుబట్టలు మానరైరి
చెఱచినారు నీకీర్తి
మఱచినారు నీ భక్తి" (పుట-8)

కేవల ప్రచారధోరణిలో నడిచిన గేయమిది. అయిన ముతకబట్టలు కట్టలేమని మసిలేవారిని నిశితంగా విమర్శించి దేశభక్తి హీనులక్రింద జమకట్టినట్లయింది. గాంధేయమైన సమస్యలమీద అపూర్వమైన గేయాలు వ్రాసిన వారిలో దామోజీపురం వారొకరు. ఈ సంకలనంలో అస్పృశ్య నిరసన సంబంధమైన గేయం చెప్పుకో దగింది. అది ఇది—

"అంటరాని తనము స్వేచ్ఛకు
కంటబడని సంకటము
జంట బాయనను పంచములను మన
వెంటనుంచుటే శ్రేయస్కరము" (పుట-12)

స్వేచ్ఛాకాంక్షికి అస్పృశ్యనిరసనం వేదమంత్రమైంది.

కవికొండల వెంకటరావు :

గేయ ఖండకావ్యాల్లో చాల ప్రముఖమైంది కవికొండల వెంకటరావుగారి 'మాతృదేశ సంకీర్తనము' (1924). ఇందులోని గేయాలన్నీ 1919-1922 మధ్య వ్రాయబడ్డవి. వీటిని పరిశీలించినప్పుడు వెంకటరావుగారి కలం స్పృశించని జాతీయో ద్యమ అంశం లేదనిపిస్తుంది. చిన్నపిల్లలకోసం వ్రాశారు. పెద్ద మనుషులకూ వ్రాశారు. 1919 లోనే—

"సంద్రపు దరగపైని - జావ్వెల్లి మరుగపైన
ఆకసపు జుక్కలోన - అవనిగల మొక్కలోన
పైరు గాలిలందు - పగలు రేవేళలందు" (పుట-124)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

స్వాతంత్ర్యాన్ని దర్శించగలిగారు. "చెప్పన్న దేశాల నొప్పైన దేశంబు నా తల్లి దేశంబెగా" (పుట-124) అని 'జననీ జన్మభూమిశ్చ' అనే వాక్యానికి వ్యాఖ్యాన రూపం కల్పించారు. స్వరాజ్యానికి స్వాగతవచనాలు పలికారు. స్వతంత్రమంత్రాన్ని జపించారు. (పుట-121)

"నవో నవో జయతు:
భరత మహాశయ।
సఫలోదయ మంజులహాసే।
సుముఖీభవ సుస్వప్నీభవ
సుఖదాయీభవ। హే దరహాసే।" (పుట-129)

అని 'వందేమాతరం' స్థాయిలో జాతీయగీతాన్ని ఆలపించారు.

వీరు వ్రాసినన్ని జాతీయగీతాలు మరెవరూ వ్రాయలేదనవచ్చు. వెంకట్రావు గారు వ్రాసిన 'మాతృదేశమునకది యేనాడో, భరతాంబా, హిందూమాత, స్వాతంత్ర్యపదము, స్వరాజ్యస్వాగతము, పాంచాలము. ఆత్మగౌరవము, సమయగీతిక, నవో నవోజయ, ఉయ్యాలా జంపాలా. శాంతి, హెచ్చరిక, మోహనగంగా, అత్యుత్సాహ గీతిక, ఎత్తందోయ్ జాతీయపతాకము, మమ్ముగన్న మాతృదేశమా, నా తల్లి దేశమా, ఓ భరతవీరా, ఢిల్లీ ఛలో, క్విట్ ఇండియా మొదలైన 56 గేయాలూ దేశభక్తి సంజనితాలూ, సముద్దీపితాలూ అనవచ్చు.

ఆయన వ్రాసిన 'రాట్నం' అనే గేయం పల్లె పల్లెకు ఎగబ్రాకింది.

"ఓ చిన్ని రాటమా। ఒయ్యారి రాటమా
ఒప్పైన రాటమా। వడి వడి వడుకు
మమ్ము గన్నా తల్లి మా తల్లి దేశంపు
మర్యాద నిలుపంగ వడి వడి వడుకు
....
భానిస భావాన బడియున్న వారికి
స్వాతంత్ర్య మిడుదీవు వడి వడి వడుకు" (పుట-117)

స్వరాజ్య ప్రచారకుల సాధనంగా పనికొచ్చిన పెద్ద గీతమిది. మిగిలినవన్నీ చాల వరకు ఆకారంలో అల్పాలైనా విషయ వైవిధ్యంలోనూ, విషయ వివరణలోనూ అనల్పాలుగా నిలిచేటటువంటివి. 1922 తర్వాత ఈయన వ్రాసినవన్నీ 'కవికొండల గీతాలు' అన్న ఖండకావ్యంలో చేర్చబడినాయి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

త్రిపురనేని రామస్వామి చౌదరి :

ప్రత్యక్షంగా రాజకీయాల్లో పాల్గొన్న దేశభక్తులు రామస్వామి చౌదరిగారు. అంధ విశ్వాసాలకు స్వస్తి చెప్పి సంఘచైతన్యాన్ని గుర్తించినవారు. 1930 లో ఉప్పు సత్యాగ్రహం ఉధృతంగా సాగుతున్నరోజుల్లో వీరు వ్రాసిన 'సూతాశ్రమగీతాలు' అనే ఖండసంకలనంలోని గేయాలు దేశభక్తులకు శిరోధార్యాలయినాయి.

ఉన్నవ లక్ష్మీనారాయణగారి అధ్యక్షతన సత్యాగ్రహుల సభ జరిగింది. అందులో విరాళాలందిస్తూ చౌదరిగారు కవితా నీరాజనాలనుకూడా అందించారట. సత్యాగ్రహుల నుదుట కుంకుమపెట్టి చందనం పూసి—

"వీరగంధముఁ దెచ్చినారము
వీరుఁ డెవ్వఁడా దెల్పుడీ
పూసిపోదుము, మెడను వైతుము
పూల దండలు భక్తితో" (పుట-3) అని వారిని గౌరవించారు.

"మరచి పోవద్దోయ్" అనే మరో గీతంలో—

"పగవారు మనపైకి వచ్చి పడ్డారు
కోయంచు మనయూళ్లు కొల్లగొట్టారు
గూటిలో పిట్టల్ని కూల్చివైచారు
పొలములో పసి లేళ్ల పొడిచి చంపారు
మరచి పోవద్దోయ్ మరచి పోవద్దు
మనజాతి యగచాట్లు మరచిపోవద్దు" (పుట-11)

అని జాతి దుర్దశను ఆంగ్లేయులు ఆగడాలను అన్యోపదేశంగా సూచించారు.

స్వదేశీయోద్యమ ప్రచారకులకు పనికొచ్చేటట్లు 'పిలుపు' అన్న గేయం వ్రాశారు. ఉద్యమాన్నిగురించి ఊరూర తిరిగి ప్రచారం చేయవలసిన అవసరం వుంది. ఆ అవసరం గుర్తించి—

"ఊరకుండి యుండలేక
ఊరువిడిచి వచ్చినాము
పొట్టకూడు లేక కాదు
కట్ట గుడ్డ లేక కాదు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కాని డబ్బు కొఱకు కాదు
కాని పనుల కొఱకు కాదు
పేరు కోసరము కాదు
....
ఆలకింపుడు తెలియబఱతుము'' (షట-43)

అని జాతీయోద్యమ తత్త్వాన్ని - స్వదేశివస్త్ర ప్రాముఖ్యాన్ని, అందులో దాగిన ఆర్థిక సూత్రాలను ఎఱుకపరుస్తారు. ఈ గేయం 'పికెటింగ్' సందర్భంలో వ్రాయ బడిందని వారే చెప్పుకున్నారు. సర్వసామాన్యమైన భాషలో ప్రచారగేయాలు సమ ర్పించినవారు కవిరాజు త్రిపురనేని వారు.

బసవరాజు అప్పారావు :

భావకవితా యుగంలో ప్రణయకవిత్వంతోబాటు ప్రజాకవిత్వాన్నికూడా సృష్టించినవారు బసవరాజు అప్పారావుగారు. ప్రజోద్యమాల ప్రభావంచేత నాటి ప్రజానాయకుడైన గాంధీగారిమీద వీరు వ్రాసిన గేయాలు బహుళప్రచారం పొందాయి. ప్రచారం ప్రధానంగా కనపడ్డా విచిత్రమైన కవితాశిల్పంతో విన్నాణాలు పోయిన గేయాలు వీరివి. ఈయన వ్రాసిన గేయాలలో శిఖరాయమాణమైంది 'మా గాంధి' అన్నది. ఆ రోజుల్లో ఆ గేయం పాడని ఉద్యమప్రచారకుడు లేడు. కవిత్వంద్వారా ఉద్యమం ప్రజలకు చేరువ కావడానికి అప్పారావుగారి గేయాలు ఆరోజుల్లో చాల సహాయం చేశాయి. 'మా గాంధి'లో గాంధీగారి బాహిర, అంతర స్వరూపాన్ని మూటగట్టి ముచ్చటైన మాటల్లో మలిచారు,

"కొల్లాయి గట్టితే నేమీ - మా గాంధి
కోమటై బుట్టితే నేమీ" అన్న మొదటిచరణాల్లో గాంధీజీ బహిరరూపం-

"వెన్నపూసా మనసు
కన్నతల్లీ ప్రేమ
పండంటి మోముపై
బ్రహ్మతేజస్సు"[19]

అన్న చరణాల్లో అంతరస్వభావం వ్యక్తీకరించబడినాయి.

గాంధీ తనయొక్క ఉన్నతకార్యాలవల్ల నాయకదశనుంచి అవతారపురుష స్థానానికి చేరువయినాడు; చేరుకున్నవాడు. ఇది ఆనాటి కవుల్లో పెక్కురకున్న

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

విశ్వాసం. గాంధీజీ దేశం నాల్గు చెఱుగులా తిరిగి ఉద్యమాన్ని వ్యాప్తిచేసిన సమయాన్ని పురస్కరించుకొని "గాంధీ ప్రభ" వ్రాయబడింది.

"గాంధిమహాత్ముడు బయలుదేరగా కలకల నవ్వింది
జగత్తూ, కలకల నవ్వింది— ॥గాంధి॥
....
గాంధిమహాత్ముడు నవ్వు నవ్వగా కన్నుల గట్టింది
స్వరాజ్యం, కన్నుల గట్టింది — ॥గాంధి॥ (పుట-152)

ఆయన నడిస్తే జగత్తు కంపించిందన్నారు. అంటే ఆయన వెనుక ముప్పయి మూడుకోట్ల భారతీయులూ ఒక్కుమ్మడి నడిచారని ధ్వని.

పై గేయాలు అబాలగోలాన్ని అలరిస్తే ప్రత్యేకంగా స్త్రీ సేవాదళాల కుపయుక్తమయ్యే గేయాలు కొన్ని వున్నాయి. 'స్వరాజ్య లక్ష్మి' అన్న ఖండికలో—

"పోతాము స్వరాజ్యలక్ష్మి పెండ్లి జూడ
రారే రమణులార
సంద్రమె పెళ్ళింల్లంట, సదస్యులు దేవతలంట
ఉప్పే తలంబ్రాలంటా
మన లక్ష్మి పెళ్ళికి" (పుట-156)

అని ఉప్పు సత్యాగ్రహాన్ని జ్ఞప్తి కెలయించారు.

సీమగుడ్డలు కట్టి సీతాకోక చిలుకల్లాగా తిరిగేవారిని 'రాట్నము' అనేగేయంలో-

"సిగ్గు లేదా నీకు శిరము లేదా
అన్నమైనా లేక వీధ లల్లాడుతుంటేను
మోటంచు పవిత్రమైన రాటం ఖద్దరు నెక్కరింప" (పుట-157)

అని నిశితంగా విమర్శించారు.

అస్పృశ్యతనుగురించి చెప్పేటప్పుడు నిమ్నజాతివారికి ప్రాతినిధ్యం వహిస్తూ వారి గ్రామ్యభాషలోనే—

"డబ్బుగలోరు, దరికి రానీరు
ఈ గోరమేమి మా నేరమేమి!
మాల మాదిగలం మనుసులు గామా? (పుట-155)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అని నిసర్గ రమణీయంగా రచించారు.

ఇంకా వీరు వ్రాసిన 'ఈజన్మము, వేణునాదము, మత్తుమందు, జాతీయపతాకము, మొదలైన గేయాలు ఈ సందర్భంలో పేర్కొనదగినవే. నాయకస్తుతి, స్వరాజ్యలక్ష్యం, స్వదేశీతత్త్వం, అస్పృశ్యనివారణ వీరి గేయాల్లోని వస్తువులు.

అయ్యపు వెంకటకృష్ణయ్య :

'మనది భారతదేశం' అనే వెంకటకృష్ణయ్యగారి గేయసంకలనంలో మహిళా ప్రబోధ గేయాలున్నవి. ''మనది భారతదేశమమ్మా - మనది భారతజాతి తల్లీ'' అని స్త్రీలనుకూడా ఉద్యమంలో పాల్గొనమని ప్రబోధించారు. వారి నుత్సాహపరచడానికి 'ఝాన్సీ' చరితంచెప్పి, 1857 భారతస్త్రీ పౌరుషమ్ము ప్రజ్వలించిన తరుణమ్మని గుర్తుచేస్తారు. దేశదాశ్యాన్ని తొలగించాలని ప్రతిజ్ఞచేస్తూ—

''నా జాతికోసమై
నా హక్కుకోసమై
ప్రాణాన్ని తృణముగా పణము బెట్టేస్తాను
కుటిల రాజ్యాంగాన్ని కూల్చి పారేస్తాను
సామ్రాజ్యవాదాన్ని సదమదం చేస్తాను'' (పుట-6)

అనడంలో ఒక ఉత్తమమైన సిద్ధాంతప్రవచనంకూడా కన్పిస్తుంది. ఆంగ్లపాలన అంతం కావడమేకాక సామ్రాజ్యవాదతత్త్వానికే వ్యతిరేకంగా ప్రచారం చేసినట్లయినది.

గట్లు తెంచుకొని ఉఋకలువేసే ఆవేశం కనుపిస్తుం దీయనకవిత్వంతో. విప్లవ వీరులు కృష్ణయ్యగారి ఆదర్శమూర్తులు - 'అల్లూరి సీతారామరాజు' అనే గేయంలో-

''అధికారమదమున్న ఆంగ్ల ప్రభుత్వాన్ని
గడ గడా వణికించినాడూ
కంగారులో ముంచినాడూ
ఏకైక వీరు డయినాడు''

అని ఆంధ్ర వీరసింహాన్ని నుతించాడు. విప్లవాగ్ని కణాలు రాల్చిన వీరులు తమ చర్యలచేత కొందరు కవులను ఆకట్టుకొనడం జరిగింది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఏనుగు తమ్మిరాజు :

'జననీ జన్మభూమిశ్చ' భావ విస్తరణమే తమ్మిరాజుగారి 'భరతమాత' (1039) అనే గేయకావ్యం.

"మాతృభూమిని గొల్చు మనజుడె
మనుజుడుండ్రు బుధుల్"

అని ప్రారంభించి భారతదేశ భౌగోళికరూపాన్ని స్త్రీ సౌందర్యంతో పోలుస్తూ వర్ణించుకుంటూ పోయారు. గత వైభవస్మరణము, వర్తమానదుస్థితి విస్తరించారు. కవితాప్రాభవంకన్న దేశంపై కవికిగల మమకారమే ఈ రచనకు ప్రోద్బలం.

"భరతమాత స్వరాజ్య సౌఖ్య
ప్రాభవంబుల వెలయు గావుత" అనేదీ ఆయన అకాంక్ష.

నూకల సుబ్బారావుగుప్తా:

వీరు "సుభాస్ చంద్రబోస్ జీవితచరిత్ర" (1939) ను గేయకావ్యంగా సంతరించారు. నాయకుల జీవితచరిత్రలు గేయకావ్యంగా వ్రాసినవారు చాల కొద్దిమంది. అందులో వీరొకరు. బోసు ఘనకార్యాలన్నీ ఉగ్గడింపబడ్డాయి. పేలవమైన కవిత్వమే అయినా కవి ఆశయంమాత్రం పేర్కోదగింది.

"జాతీయ భావాము
భూతలంబునాను
వ్యాపించినా వెంట నీవు
రౌద్రాకారుండవై చూచినావూ
ఆత్మగౌరవమని యెంచినావు
ఆంగ్లేయులకు మనము
లొంగ గూడదని నావూ"

ఇలా సాగుతుంది. ఒక విప్లవమూర్తియెడ తనకుగల గౌరవాన్ని వెల్లడించుకోవడం, తన్మూలకంగా ఏ కొంతైనా జాతికి ఉత్తేజం కలిగించడం అనేదే ఇటువంటి రచనల లక్ష్యం.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పైడిపాటి సుబ్బరామశాస్త్రి:

"భారతస్వాతంత్ర్య సంపాదనమునకు పూర్వము చేసిన జాతీయతా ధర్మ ప్రబోధమే నా యీ గేయములు"[20] అన్న పైడిపాటివారి మాటల్లో వారి ధ్యేయం వ్యక్తమవుతుంది. వారి గేయసంపుటి 'జాతీయ భారతి', 'నవభారత నిర్మాణార్థమైన హవిస్సు'[21]

1941 నుండి వీరి రచనలు ప్రసిద్ధి వహిస్తూ వచ్చినవి. 1942లో వీరు వ్రాసిన 'దేశం' అన్న గేయకావ్యం సంచలనం కలిగించింది. ఆనాటికి 'క్విట్ ఇండియా' ఉద్యమం ఉధృతంగా సాగుతుంది.

స్వాతంత్ర్యం రావాలని అందరూ అన్నారు. కాని అది ఎందుకు రావాలో దాని అవసరమేమిటో శాస్త్రిగారు చెప్పారు.

"పొట్టనిండా కూడు
కట్ట నిండా బట్ట
మే మనుభవింపగా
మిగిలినది యితరులకు
పెద్ద చేతితో పిలిచి పెట్టాలీ
పెద్ద మనసనిపించుకోవాలీ" (పుట-18)

భారతమాతృస్తవం వీరి ప్రతిగేయంలో ఏదో ఒకరూపంలో వుంటుంది. అదే విధంగా ప్రశస్తికూడా ఆవృత్తమౌతుంది. 'నాదేశం' అన్నగేయం గుణగరిష్టమైం దనడంలో సందేహం లేదు.

"నా దేశం నా దేశం
భారతదేశం నా దేశం
....
కాశ్మీరము మనది
కోలారూ మనదీ
గయా ప్రయాగా
కాశీ క్షేత్రం
బృందావనమూ
బ్రహ్మకపాలం" (పుట-31)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అని రాష్ట్రాల ఎల్లలను తుడిచివేసి కాశ్మీరంనుండి కన్యాకుమారివరకు విశాలమైన చూపు చూశారు. ఇదేవిధంగా పిలుపు, జోహారు, నేతాజీ, జాతిపిత, ఖద్దరు, లోకమాన్యుడు, పటేల్ మొదలైన గేయాలన్నీ స్వాతంత్ర్యోద్యమప్రభావం వున్న రచనలే. "ఈయనకవిత్వంలో చెవికి కటువుగా తగిలే శబ్దాలు కాని సమాసాలు కాని, క్లిష్టాన్వయాలు కాని ఉండవు. ఆప్యాయంగా అందరూ పాడుకొనుట కనువైన గీతాలు. గేయాని కవసరమైన శైలీ వేగం - అనర్గళత, విషయంలో వేడి, చెప్పే తీరులో వాడి ఉన్నాయి"[23]

నెమ్మాని వెంకటరామశర్మ :

1941 లో నెమ్మాని వెంకటరామశర్మగారు 'సంపూర్ణ స్వరాజ్యతత్త్వము' అనే గేయ కావ్యసంకలనం వ్రాశారు. నిజమైన స్వాతంత్ర్యలక్షణం నిర్వచించబడిన గేయాలివి. వ్యక్తిస్వాతంత్ర్యం. వర్గసామరస్యం ఇవి రెండే సంపూర్ణ స్వరాజ్య లక్షణములన్నారు.

"సర్వదా సర్వులకు సర్వత్ర స్వాతంత్ర్య
మ్ముంటేనే ఉన్నట్లు స్వారాజ్యం
ఒకరి నుండొకరికి ముప్పు మొచ్చేట్టుంటె
మూన్నాళ్ళు నిలవదీ స్వారాజ్యం"

00737

పాలకవర్గం ఒకటి ప్రత్యేకంగా ఏర్పడి అది బలపడితే స్వారాజ్యమొచ్చినా అది సురాజ్యం గాదన్నారు. కవిలో చాల దూరదృష్టి కన్పిస్తుంది. మూడు దశాబ్దాలముందే, ఈనాటిపరిస్థితుల్ని పసిగట్టిన 'ఎక్స్‌రే' కళ్ళు ఆయనివి. స్వతంత్రభారతంలో ఆర్థిక, పారిశ్రామిక విధానాలు ఏవిధంగా ఉండవలెనో ఆనాడే సూచించారు. పరిశ్రమలు సంఘపరం కావాలంటారు—

"ప్రతి పరిశ్రమలును ప్రజల చేతుల
లోనె అలవి దప్పని యట్టు లరయాలి"

వస్తు వినిమయంకూడా రాజ్యవశములోనే ఉండాలి అన్నారు. కవిమీద 'మార్క్స్' ప్రభావం జాస్తిగా కనుపిస్తుంది. ఒక సిద్ధాంతంమీద విశ్వాసం చెప్పేవిధానంలో మార్మికత లేకపోవడం ఈయన కవితల్లోని ప్రత్యేకతలు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కాశీ విశ్వనాధం :

ఈయనకు 'నెత్తురు కలం' అనేది గుప్తనామం. 1942 ఆగస్టు భారతదేశ చరిత్రలోనే మహత్తర విప్లవానికి నాందీగీతం పాడింది. క్విట్ ఇండియా ఉద్యమం యువకుల్ని, అందులో విద్యార్థుల్ని అమితంగా ఆకర్షించింది. మెత్తనిమాటలకు మత్తు వదలని ఆంగ్లేయులకు ఆగస్టు విప్లవం తుది హెచ్చరిక. 'మార్చింగ్ సాంగ్' లో విశ్వనాధంగారు—

"జాతి జెండా నెత్తుదాం - జయముగాంచి తీరుదాం
దాస్య శృంఖలాల త్రెంచి - దేశభక్తి చాటుదాం
స్వేచ్ఛకొరకు ప్రాణమైన - బలి యొసంగి తీరుదాం"

అని విప్లవశంఖం ఊదారు. కదం త్రొక్కుతూ నడిచే రచన.

జాతీయుల్లో సహనం నశించిందనడానికి ఈ కవి నిదర్శనం. ఒకవిధంగా ఇటువంటి కవులందరికీ అరవిందులు, నేతాజి, భగత్‌సింగ్, అల్లూరి సీతారామరాజు మున్నగువారు ఆదర్శము, మార్గదర్శకము అనవచ్చు. 'నేనే' అనే గేయంలో కాశీ విశ్వనాధంగారు—

"ఆగస్టు వీరుడ నేనేరా
ఆగస్టు విప్లవం నాదేరా
'వీడుడు దేశంబని' వెంటనే
వినువీధులలో వెలసితిరా
'కరోమరో' కధనంబని నే
కదనభూమిలో కదిలితిరా" అనీ—
"బానిసగా యిల బ్రతుకుట కంటె
రణమున మరణము నొందుట మేలౌ
చావో బ్రతుకో తేల్చుకొనేదే"

అనడం కత్తికి కత్తే సమాధానంగా భావించనట్లనిపిస్తుంది. మహాత్ముడుకూడా 1942 ఆగస్టు విప్లవంలో 'కరో యా మరో' అనక తప్పలేదు.

ఈయన గేయాలన్నీ యువరక్తాన్ని మరగించి ముందుకు నడిపిస్తాయి. 'మేల్కొలుపు' అన్న ఇంకొక గేయంకూడా ఇదేమార్గంలో నడిచింది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఏకుమళ్ల కామేశ్వరరావు:

ఆంధ్రుల సద్గుణాలను, అవగుణాలను చక్కగా అర్థంచేసుకొని వారిలోని మాంద్యాన్ని, అంధవిశ్వాసాలను పారద్రోలి ఉత్తేజాన్ని, స్వతంత్రాలోచనాశక్తినీ, కార్యశూరతనీ పెంపొందించే సందేశాన్నందించినవారిలో ఏకుమళ్ళ కామేశ్వరరావు గారొకరు. ఆ సందేశాలసంపుటే 'వెలుగు' (1942) అనే వారి గేయకృతి.

హిందూదేశం చాలా మతవిశ్వాసంగల దేశం. ఆచరణకంటే ఆడంబరం ఎక్కువనీ, ఆత్మానుభవంకంటె ఆచారంమీద ఎక్కువ నిష్ఠ అనీ, మానవసేవకంటె 'రాంభజన' జాస్తి అని కామేశ్వరరావుగారి నమ్మకం. ఎప్పుడు మతం అనుభవం నుండి అంధవిశ్వాసంగా మారిందో, ఎప్పుడు మానవసేవే మాధవసేవ అన్న సిద్ధాంతం విస్మృతమైందో అప్పటినుండి దేశానికి అరిష్టం ప్రారంభమైందని నమ్మినారు. ఇప్పటికైనా స్వతంత్రంగా ఆలోచించి కనుపించే దేవుణ్ణి (మానవుణ్ణి) సేవిస్తే మరలా దేశం తలమానికం కాగలదని ఈకావ్యంలో ఘంటాపథంగా చెప్పారు.

"మానవుడే దేవుండని మహిలో
తెలియగవలయు" (పుట. 12)

దేశభక్తిని ప్రేరేపించడంలో ఒక విచిత్రమైనమార్గాన్ని అవలంబించారు.

"తల్లి దండ్రులమాట
ఆలకించిన కొడుకు
దేశ సౌభాగ్యానికి
దోహద మౌతాడా!
....
తల్లి దండ్రులమాట
కలనైన విననట్టి
పుత్రుండె భారతమాత
పుత్రుండు సత్పుత్రుండు" (పుట. 17)

అని సూత్రీకరించడం విచిత్రమే. ఏ తల్లిదండ్రి అయినా కోరుకునేది కొడుక్కి ఒక మంచి ఉద్యోగం. ప్రభుత్వానికి తలవంచి అయినా నాలుగురాళ్లు సంపాదించిపెట్టి తమను సుఖపెట్టాలనుకోవడం. చెఱసాలలకూ, ఉరికొయ్యలకూ ఉరికించాలని ఉబి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

లాటపడరు. అందువల్ల యువకుల్లోని ఉత్సాహం, శక్తి వృథాకాకుండా దేశానికి ఉపయోగించాలంటే స్వతంత్రమైన ఆచరణ ఉండాలని ఈకవి సందేశం.

వర్ణాశ్రమధర్మాలను తూర్పారపట్టారు. వర్ణాశ్రమధర్మాలను పాటించనివాడే మనిషి అన్నంతవరకు పోయాడు. అంటరానితనాన్ని అణగగొట్టి, అంధవిశ్వాసాలను అగ్నిలో కాల్చి ముందుకు సాగమన్నాడు. అప్పుడే భారత దేశానికి భవిష్యత్తు.

"బానిస భారతదేశంలో వసియించే మనిషే
మన సంతతి సౌఖ్యంమాదే మననం చేయవుటోయ్" (పుట. 33)

దేశం - అన్న గేయంలో—

ఈ దేశం
ఆరోగ్యవంతం కావాలా ?
ఆశ్చర్యవంతం కావాలా ?
అయితే
దేముణ్ణి కాదు
దేశాన్ని నమ్ము" (పుట. 57)

అని మహాకవి గురజాడకన్న ఒక అడుగు ముందుకు వేసినట్లు కన్పిస్తుంది. మానవ సంఘంకన్నా మించినదైవం లేదంటారు.

"మాతృదేశము కంటె
మరి దైవతము లేదు
దేశభక్తుని కంటె
దివ్య భక్తుడు లేడు" (పుట, 62)

అనేది ఆయన ఇచ్చిన తీర్పు.

ప్రస్తుత మాంధ్రదేశాన్ని అంధానుకరణము, ఆరంభశూరత్వము, అలసత్వము ఆవరించినవని, వాటిని ప్రోద్రోలమని అనేకవిధాల ఉద్బోధించారీ కావ్యంలో. ఉద్బోధించడమే కాదు—

"ఆంధ్రుడా నీలో ఉన్న నమ్మకం నాకు
ఆ లోకేశుడిలోనైనా లేదు" (పుట. 94)

అని విశ్వసించారు. ఇక్కడకూడా దేవుడికంటె మనిషినే నమ్ముతున్నానన్న ధ్వని వుంది. అన్నివిధాలా గేయకావ్యం 'వెలుగుల' విరజిమ్ముతున్నది. అందు వల్లనే

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సోమంచి లింగయ్యగారు - 'ఈ పుస్తకం ఆంధ్రదేశంలో మారుమూలలవ్యాపించి భావి ఆంధ్రపౌరులకు, స్వతంత్రబుద్ధి కలిగిన ధీరులూ, వీరులూ, కర్మకుశలురుగా తయారు చెయ్యడానికి సహాయపడుతుందని''[28] ఆశించారు.

విశాలాక్షి :

జాతీయోద్యమ అభ్యుదయం పురుషులమీదనే కాక స్త్రీల మీదకూడా ప్రభావం నెరపింది. మారే ప్రపంచంలో మారవలసినఅగత్యం ఎంతో ఉందని ఉద్బోధించే గేయాలలో విశాలాక్షిగారి 'అభ్యుదయగీతాలు' (1943) అనే గేయకావ్యం మెప్పు పొందింది.

ఒక మూడుదశాబ్దాలపాటు భావకవిత్వం ఆంధ్రదేశాన్ని ఉఱ్ఱూత లూపినమాట నిజమే. సామాన్యప్రజానీకంలోని అసంతృప్తిని భావకవిత్వం ప్రతిబింబించలేక పోయిందని కొందరు విశ్వసిస్తున్నారు. ప్రళయాన్ని స్పష్టం చేయవలసినరోజుల్లో ప్రణయాలతో కాలం గడుపుతున్నారన్న వాదు వుంది. బానిసత్వంతో జాతి బాధ లనుభవిస్తుంటే జాణతనంతో అమరిన శృంగారాలకూ అంగలు సాచడం అనాదృత మని భావింపబడింది. ఈ భావాన్నే కవయిత్రి విశాలాక్షిగారు 'నవకవీ' అనే కవితలో-

"స్త్రీల సౌందర్యమును
చిత్రగతి భావించి
కావ్యమాలిక లల్లి
కరగి పోయెదవేల"
....
కోయిలల కూకూల
కులుకుచూ మురియుచూ
'ఆకులో ఆకువై
ఆనందపడ నేల' అంటారు.

సమయంకాని సమయంలో ఆనందం అనుభవించ ప్రయత్నించడంకూడా ఒక వెఱ్ఱియే. ఆ వెఱ్ఱిమాన్పి స్వాతంత్ర్యగీతాలతో ప్రజలను జాగృతం చెయ్యమని కవులకే ప్రబోధం చేసినారు.

"భావకవితలు మాని
భారతీయ ప్రజకు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

స్వాతంత్ర్య రణభూమి
సారథివి కావోయి'' అని

కవి తలచుకుంటే సారథి కావచ్చు. సంఘాన్ని సమాయత్తంచేసి సమరాని కురికించగల సత్తా అతని కున్నది. అందుకే కవయిత్రి అంతగా వారి దారి మళ్ళించ డానికి యత్నించింది. సంఘానికి చైతన్యం కలిగించే కవితలను వెలువరించమని హెచ్చరించింది.

వేజండ్ల వెంకటసుబ్బయ్య :

వీరు వ్రాసిన 'రైతు కాంగ్రెసు గేయాలు' (1946) ప్రచార, ప్రబోధాల కుద్దిష్టమైనవే అయినా సాహిత్య విలువ కలిగినట్టివి. రచయిత వేజండ్ల వెంకటసుబ్బయ్య గారు ఉద్యమాలలో పూర్తిగా మునిగి తేలినవారు. అందువల్లనే ఆయన గేయాలు సూటిగా ఆయన హృదయంనుండి పాఠకుల హృదయాల్లోకి చొచ్చుకొనిపోతాయి. 'గాంధీ' అన్నగేయం బసవరాజు అప్పారావుగారి గేయాన్ని తలపిస్తుంది.

''కొల్లాయి గట్టుకొని గునగునా వస్తుంటె
పల్లెలను చుట్టుకొని పైరు లెదురొస్తుంటె
తల్లి రాట్నముకన్న దారి లేదన్నాడు
స్వాతంత్ర్యభావాల జాతినే నిర్మించి
గీతలో స్వాతంత్ర్య నీతి నుపదేశించి
జాతి హృదయంలోన జ్యోతినే వెలిగించి''

పల్లెలను చుట్టుకొని పైరు లెదురు రావడమన్నది మహోన్నతమైన భావం. ప్రకృతిసైతం మహాత్ముని రాకకు పరమానంద భరితమైందని వ్యంగ్యం.

సంఘంలోని ప్రతివర్గం చైతన్యపూరితమైనప్పుడే స్వాతంత్ర్యం దక్కుతుం దని విశ్వసించారు.

''స్వతంత్రయుద్ధం చేయని వారిని
జాతి మెచ్చదని చెప్పండి
రత్నాలు పండించు రైతులారా లెండి
కొట్లు నింపేసేటు - కూలివారా లెండి''[24]

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

యూనీస్, కమలా నెహ్రూ, కస్తూరిబా మున్నగు వనితామణుల చరిత్రలుచెప్పి, స్త్రీ జాతినికూడా సమాయత్నంచేయ ప్రయత్నించారు. ఈయన వ్రాసిన గేయాలన్నీ కర్ణపేయాలే.

తెన్నేటి సూరి :

తెన్నేటి సూరిగారు ప్రసరింపజేసిన 'అరుణ రేఖలు' (1946) 'క్విట్ ఇండియా' ఉద్యమసమయాన జాతి జీవనాడుల్లో ప్రచరించిన ఎర్రకణాల ప్రతిబింబాలు. ఆంగ్లేయుల ఆగడాలంటే కవికి మితిమీరిన కోపముంది. అంతకంటే అనైక్యతా పిశాచమన్నా, అస్పృశ్యతాభూతమన్నా అలవిమాలిన అనాదరముంది. పైగా తోచిన దాన్ని సూటిగా చెప్పే మనసుంది. 'జయగీతి' లో—

అంటరాదని యొకడు, అధికుడని మరి యొకడు
గొంతుల్లు కోసుకుంటారా ?
తల్లి కందరు బిడ్డ లొకటేనురా
తల్లివింటే ఖేద పడుతుందిరా

—అని హెచ్చరిక. 'క్విట్ ఇండియా' అనే నినాదాన్ని గేయరూపంలో వ్యంగ్యంగా—

"ఇల్లు విడిచి దారి బట్టవోయ్
తెల తెల్లవారె
కొల్లు గొట్టువేళ దాటెనోయ్
ఇంటివారు మేలుకొన్నారోయ్"

అని జాతి జాగృతిని ధ్వనింపజేశారు.

దేశభక్తుల్ని వేటగాళ్ళుగా భావించి పాలకులనే పులుల్ని తరిమివెయ్యమని ప్రబోధిస్తారు, ఈ క్రిందిగేయంలో.

"రంగు రంగుల పులులు
లావాటి బెబ్బులులు
ఆ యడవి చిరుతపులి
మన పైరు చేలలో దాగాయి
పొద పొదా గాలించి వెదకండిరా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అదనెరిగి విల్లెక్కు పెట్టండిరా
మాటున్న పులులపై దూకండిరా''

అని పరవళ్ల తొక్కించారు. 'తెల్లోళ్ళు', 'రంగోళ్ళు' అని ఆంగ్లేయుల్ని పిల వడం ఆనాడు పరిపాటి. అందుచేతనే రంగు రంగుల పులులు అనడం, వారిని అద నెరిగి తరిమివేయాలనడం.

మిక్కిలినేని భగవంతరావు:

1942 క్విట్ ఇండియా ఉద్యమంలో విద్యార్థులపాత్ర ప్రముఖమైంది. విద్యా ర్థుల సాహస కృత్యాలకు, రవి అస్తమించని ఆంగ్లసామ్రాజ్యమే గడగడలాడింది. "అస్వాతంత్ర్య వీరవిద్యార్థినిగూర్చి పాడుకోవాలని నా మనస్సెంతో ఉవ్విళ్ళూ రింది"[25] అన్న తలపుకు కృతిరూపమే 'విద్యార్థుల వీరగేయాలు' (1926) అనే గేయ సంకలనం. విద్యార్థుల పురోగమనము దేశానికి శుభసూచనమని మిక్కిలినేని భగవంతరావుగారి ఊహ. అందువలననే ఈ పుస్తకంలోని గేయాలన్నీ విద్యార్థిని ప్రోత్సహించేవిగా ఉంటాయి. ఈకావ్యంలో ఎలుగెత్తి చాటు, మాచరితము, కేహోయి, నేతాజీ, జై హింద్, దేశగాథ, వీరులగాథ, విద్యార్థీ మున్నగు శీర్షిక లున్నాయి. విద్యార్థీ అనే గేయంలో—

"ఆగస్టు రణరంగ
మందు తెగబడి నీవు
కరకు కత్తుల నూరి
బరిగీసి కేకెట్టి
తెల్లదొరలానాడు విద్యార్థీ
తల్లడిలినారోయి విద్యార్థీ'' (పుట. 2)

అని వారి వీరహారాన్ని ధ్వనింపజేశారు. సంఘటనాత్మకమైన మర్రోగేయంలో

"తొడ చరచి తెనాలి
నడివీధిలో నాడు
దొరల సామ్రాజ్యమును
దగ్ధంబు గావించి
వీర భారతజనని విద్యార్థీ
పేరు నిలిపావోయి విద్యార్థీ'' (పుట. 3)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

1942 ఆగస్టు 12 వ తేదీ తెనాలి విద్యార్థులు మొట్టమొదటగా రైల్వేస్టేషనుపై దాడిచేసి 'పూరీ ప్యాసింజరు'ను తగులబెట్టినారట. ఆ సంఘటన పై గేయంలో సూచ్యమైంది.

ఉడుకురక్తాన్ని ఉప్పొంగించేభావం - ఉప్పెనలా లేచే ఉద్ధృతమైనభాష రెండూ కలసిన ఈ గేయాలు విద్యార్థుల ఆవేశానికి ప్రతీకలుగా నిలుస్తాయి.

"జాతీయభావోద్దీపకములయిన అనేకరచనలతో ఆంధ్రలోకమును ముఖ్యముగ యువకప్రపంచమును ఉఱ్ఱూతలూపిన జాతీయ యువకవి"[26] మిక్కిలినేని భగవంత రావుగారి మరో గేయసంకలనం "గాంధీజీ గీతాలు" (1948).

"క్విట్ ఇండియా" ఉద్యమసమయాన గాంధీగారి మాటకున్న విలువ, శక్తి విశదంచేసే గేయం—

"తొలగిపొండని మీరు చెప్పిన
తొలినినాద మిట సాగినంతనె
లండన్ నగరం గుండె బాదుకొని
కుంద దిగక నల్లాడి చచ్చెగా" (పుట. 5) అనేది.

మొక్కపాటి శ్రీరామశాస్త్రి :

"మహాత్మాగాంధీ ఉపవాసములు" అన్న గేయఖండకావ్యంలో గాంధీగారు దక్షిణాఫ్రికాలో ఉద్యమం నడిపినప్పటినుండి మరణపర్యంతం వారు ఉపవసించిన సన్నివేశాలను తీసికొని గేయాలు వ్రాశారు.

మొట్టమొదటగా 1912 లో దక్షిణాఫ్రికాలో తన అనుయాయుల తప్పు దిద్దడానికి గాంధీగారు ఒకవారం ఉపవాసదీక్ష బూనారు. దానితో కావ్యం ప్రారంభమౌతుంది. ముఖ్యంగా ఉపవాస సన్నివేశమే ఆధారమైనా దానివెనుక ఉద్యమతత్త్వనిర్దేశంకూడా కనుపిస్తుంది. 1921 నవంబరులో వేల్సు యువరాజు భారతదేశ సందర్శన సందర్భంలో బొంబాయిలో అల్లరులు జరిగాయి. అందుకు మహాత్ము డంగీకరించక శాంతియుతంగానే అసమ్మతి తెలియజేయాలని ప్రబోధించి ఐదు రోజులు ఉపవాసం చేశారు. ఆ సంఘటనను పురస్కరించుకొని కవి—

"పోపో పోపోయి - వేల్సు యువరాజా
బానిసలుగా మమ్ము చేసి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

బాగు బాగని చెప్పగ వస్తివి
....
సత్యము శాంతము సమత్వమనియెడి
గాంధి దేవుడూ మాలో యుండగ
ఏమొగమెట్టుక ఇట కొచ్చితివీ'' (పుట. 3)

అని వ్రాసినగేయంలో ఉపవాసాన్నిగురించి చెప్పడంకన్న యువరాజ సందర్భానికి నిరసన తెలియజేయడం ప్రధానంగా కనుపిస్తుంది. వేరొకసందర్భంలోకూడా స్వతంత్ర తత్త్వం తెలియజేయబడింది.

''స్వతంత్రపాలన స్వర్గలోకమూ
పరాయి పాలన పాపకూపమూ'' (పుట. 4) అని.

బ్రిటిషుప్రభుత్వం హిందువులలోని హరిజనుల్ని విడదీయడానికై 'కమ్యూనల్ అవార్డును' ప్రకటించింది. దానిని ప్రతిఘటించి హిందువులందరూ ఒక్కటే అని ఒప్పించడానికి 1932 సెప్టెంబరు 20 వ తేదీనుండి గాంధీగారు అమరణ నిరాహారదీక్ష బూనారు. అ సన్నివేశాన్ని ఆధారం చేసుకొని—

''చీలించి పాలించే తెల్లోళ్ళు
చిక్కు గలిగించారు మనలోనా
....
తెల్లోళ్ళు పాచికకు మన గాంధీ
తెడ్లు చూపించాడు మనగాంధీ'' (పుట. 7) అని.

ఆంగ్లేయుల 'Divide and rule' సిదాంతాన్ని గుర్తు చేస్తారు.

స్వతంత్రపాలకులూ, జమీందారులూ ఆంగ్లప్రభుత్వాన్ని బలపరుస్తూ వచ్చారనేది తెలిసినవిషయమే. అటువంటివారిని కఠినంగా నిరసిస్తూ—

''బ్రిటను తొత్తులగు స్వతంత్రరాజుల బింకము చూడండోయ్
మానవులంటే వారెల్లరకూ - మంటి బెడ్డలే నోయ్''

''దేశమంటే మనుషులోయ్'' అని కవులు ప్రబోధిస్తుంటే 'మనుషులంటే మంటేనోయ్' అని స్వార్థపరులు భావించారన్నమాట.

ఈ ఖండకావ్యంలోని గేయాలకు గాంధీగారి ఉపవసించిన సన్నివేశాలు ఆధారాలై స్వాతంత్ర్యోద్యమ తత్త్వనిర్దేశం చెయ్యడం కవి ఆశయంగా కనుపిస్తుంది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఉపవాస సంఘటనలను గేయాకృతిలో పెట్టడంవల్ల ఆ ఉపవాసచరిత్ర కలకాలం నిలిచి పోడానికికూడా ఆస్కారం కలిగింది.

పన్యాల రంగనాధం :

మతోన్మాదశక్తుల్ని ఎదుర్కొన్న మహాత్ముని మానవతావాదం అభ్యుదయ కవుల్ని ఎంతగానో ఆకర్షించింది. మతమౌఢ్యంతో తలలు త్తరించుకొనడం భారత జాతికి తీరని అవమానం. తీరని వేదన. దేశం స్వాతంత్ర్య మహోత్సవంలో మునిగి వున్నసమయాన మహాత్మాగాంధి 'నవకాళీ'లో మానవత్వాన్ని తట్టి లేపుతున్నాడు. ఏ జాతికోసం అహర్నిశలు పోరాడి స్వాతంత్ర్యం సంపాదించాడో ఆ జాతే ఐక్యత లేక అణగారిపోతుంటే ఆ దిక్కుకు కదిలాడు. ఆ కదలికను కవితాబద్ధం చేసిన వారిలో పన్యాల రంగనాధరావుగారొకరు. ఆయన 'అభయముద్ర' అనే ఖండకావ్యం ఈ ధ్యేయానికి అంకితమైంది. 'జైత్రయాత్ర' అనే ఖండికలో—

"ఏకోదరుల రక్తస్పర్శకు
సిద్ధిస్తుంది మానవత్వం
వ్యాకులిత హృదంతరాళంలో
నవరాగమాలిక లల్లుతుంటాయి

— —

అన్నా! చేయీ చేయీ కలిపి
చెట్టపట్టాలు వేసుకుందాం
సేతువుకీ హిమాచలానికీ కలిపి
పెళ్ళి చేద్దాం వైభవంగా" (పుట. 13)

అని ఐక్యగీతం ఆలపించారు. కవిత్వంలో స్వయంవ్యక్తిత్వాన్ని నిలబెట్టుకున్న వారు రంగనాధరావుగారు. అందుకే పురిపండా అప్పలస్వామిగారు "ఈయన కవితా స్రవంతి నిర్మలమైన సెలయేరు. ఈ నీట ఎవ్వరినీడలూ లేవు. ముఖ్యంగా ఇదే దీని ప్రత్యేకత"[37] అన్నారు.

పెద్దిబోయిన ప్రసాదరావు :

ప్రసాదరావుగారి 'రైతుగీతాలు' (1943) రైతులోకానికి పాడిన మేలుకొలుపులు "జీమూతాంధకారటవిలో దారి తెన్నులేక గ్రుమ్మరుచున్న దౌర్భాగ్యస్థితినుండి"

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రైతులోకం బయటపడాలని కవి ఆశయం. ఈ గేయకావ్యంలో మేలుకొలుపు, విప్లవజ్యోతి, కోడికూత మోసం, ఆకలి, సరికొత్త జెండా, రైతుప్రభ, ధర్మయుద్ధం, ఏకముకండి అనే గేయాలున్నవి. 'రైతుప్రభ'లో—

"స్వాతంత్ర్య వాయువులు పీల్చాలీ
పారతంత్ర్యము పాఱద్రోలాలీ" (పుట. 11) అని రైతుల్నికూడా

ఉద్యమంలో చేరమని ఉద్బోధించారు.

రెండవ ప్రపంచసంగ్రామంలో 'ఫాసిష్టు' శక్తుల విజృంభణ నెదుర్కొని దేశాన్ని రక్షించాలన్న ప్రబోధంకూడా ఉంది.

"పరుగిడరా - పరుగిడరా
భారతవీరా - పరుగిడరా
ఫాసిస్టుల పరిమార్చగ నిపుడే (పుట. 12)

రైతు ఉద్యమాన్ని 'సరికొత్త జెండా' అనే గేయంలో ఫలింపజేశారు.

"ఉరిమింది ఉరిమింది అదిగొ ఒక్క ఉరుము
సరికొత్త ఉరుము - మన రయితు ఉరుము" (పుట. 10)

అని రైతుల్లో ప్రజ్వరిల్లే చైతన్యాన్ని కవితాబద్ధం చేశారు.

గురజాడ రాఘవశర్మ :

శర్మగారు గాంధేయులు, స్వరాజ్యోద్యమ యోధులు, పైగా కవి, గాయకులు. 'స్వరాజ్యపథము' అనే ఖండకావ్యం (1949) ఆయన ముప్పయిసంవత్సరాల రాజకీయ జీవితానుభవాల ప్రతిబింబం. అసహాయోద్యమ ప్రారంభంనుండే (1921) మాతృదేశ దాస్యవిమోచనానికై భారతవీరులు పడినశ్రమలన్నీ ఈ గేయసంపుటిలో కనుపిస్తాయి. "ఇవి యాయా యుద్యమములలో, వీరావేశముతో భారతీయ కర్తవ్యము నుద్బోధించుచు, పురోగమించుటకై భారతమాత యప్పటప్పటికి పల్కించిన పలుకు"[28] అని విన్నవించుకున్నారు.

జైలుశిక్ష లనుభవించి కష్టనష్టాలుపడిన కవి లేఖినినుండి వెడలిన కవితలు గనుక నాటిస్థితి యథాతథంగా మనముందు నిలుస్తుంది. 1930 లో డాక్టరు పట్టాభి, చెరకువాడ నరసింహం మొదలైన ప్రముఖుల్ని ప్రభుత్వం బందర్లో నిర్బంధించి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నప్పుడు ఆ సన్నివేశం రాఘవరర్మగారిని కదిలించింది. గరిమెళ్ళ సత్యనారాయణగారి "మాకొద్దీ తెల్లదొరతనము" అనే గేయమార్గంలోనే వీరుకూడా—

"గడియ సైపగలేమీ కఠిన ప్రభుత్వము
నూట పదిహేడంట - నోటికీ తగిలించి
చాటు దొంగలనుచు - వీడు
ముందు చే బెరుంగక పట్టుతాడు
పైన - జామీను యివ్వనంటాడు
నోటి కూటిలో మట్టి గొడ్తాడు
వీడు - ధాటీచేసి, బ్రతుకు తాడింక సైపము" (పుట. 17)

అని వ్రాసి ఆ ప్రాంతప్రజల్లో చైతన్యాన్ని ప్రజ్వలింపజేశారు. ప్రచారసాధనంగా ప్రయుక్తమయిన రచన. ఈ కావ్యంలో 'దేవతా పులుసు' అనే గేయం ఆనాటివారు పడిన బాధలను తరతరాలవారికి రుచి చూపిస్తుంది. దేవతాపులుసు జైల్లోవున్న వారి కిచ్చే ఆహారం - ఆహారం అనడానికి వీలులేని ఆహారం.

కుళ్ళిపోయిన చచ్చుకూరలు - ముల్లంగి
ఉల్లిపాయలు - గరిజేరు
వంగవేళ్ళు, చీడ తోటకూర
గరికెవేళ్ళు, వెంపలి, గోంగూర
పెద్ద పళ్ళెకుడు; బూజుమామిడి
టెంకల్, వెల్లుల్లి, పచ్చి బొప్పాయి
ఉప్పగల్లు - చిటికెడు తెల్లకారం
చిన్న పళ్ళెకుడు నూరుడు పప్పు
తలప యెల్లు ఝుల్లని - నీళ్ళగారు
పుచ్చు నల్ల చిలతపండు - శేరు
కలిపి నీళ్ళు జేర్చి, యిటికసారం
ఇనుప కళ్ళాయి గాచి యాధారు
వుగ నిచ్చు దేవతా పులుసు (పుట. 24)

'వినాయకపత్రి' పద్యంవంటి ఈ గేయంలో నాయకుల కిచ్చే పదార్థాల రుచి నసాశాని కంటుతుంది. పగవాడికైనా వద్దనిపించే జైలుజీవితం ప్రస్ఫుటంగా కన్పిస్తుంది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఈ ఖండకావ్యంలో దాదాపు ముప్ఫయి గేయాలున్నాయి. అన్నీ ఏదో ఒక దృక్కోణంనుండి ఉద్యమంపట్ల ప్రభావితాలైనవే. అయతే ప్రచారదృష్టి ఎక్కువగా కన్పిస్తుంది. ఆనాటి కది అవసరం. అందులో కవిగారు స్వయంగా పాడుతూ జైల్లో వారినీ, బయటివారినీ ప్రోత్సాహపరుస్తూ వుండేవారట.

7-2 గేయ ఖండికలు

సంకలనరూపంలో వచ్చిన గేయకృతుల్ని పరామర్శించడం జరిగింది. ఇక్కడ పత్రికలలో కనుపించిన గేయ ఖండాలను పద్య ఖండికలవలెనే సూత్రప్రాయంగా సమీక్షిస్తాను. గేయాలలో ఎక్కువగా ప్రబోధాత్మకాలు కనిపిస్తాయి.

వేంకట పార్వతీశ్వరకవుల 'దుందుభిధ్వానము' ధ్వని ప్రధానమైన గేయ ఖండిక. దుర్మతినామ సంవత్సరం గడచి దుందుభి అడుగువేసేస్థితి నాధారం చేసుకుని___

"విశ్వంబు పులకింప విజయనాదమున
విజయదుందుభి ఘోష వినవచ్చుచుండె
పశ్చిమద్వారంబు పడిపోవుచుండె
దుర్మతీ దుర్మతీ తొలగి పొమ్మింక"[29]

అన్నమాటల్లో పశ్చిమద్వారం పాశ్చాత్య ప్రభుత్వమని. దుర్మతి ఆంగ్లేయుడని తోచకమానదు. పైగా "చల్ల చల్లగ జాతి దుర్మతి తెల్లబోవుచుం బోవుచుండెను" అన్నమాటలతో పై విషయాల్ని నిర్ధారణ చేశారు.

బానిస బ్రతుక్కి పండగా లేదు, పబ్బమూ లేదు. పిడికెడు మెతుకులకు పుడిసెడు నీళ్ళకూ నోచుకోని పేదవాడికి విజయదశమయినా ఒకటే విడిరోజైనా ఒకటే. పురిపండా అప్పలస్వామిగారు ఈవిషయాన్నే 'విజయదశమి' అనేగేయంలో మహత్తరంగా నిబంధించి, పండుగలూ, వేడుకలూమాని స్వాతంత్ర్య సంపాదనకు నడుం కట్టమని ప్రబోధించారు.

"కంకాళాలకె
సంకెళ్ళయితే
దాసరి పాటకె
దండన మైతే"[30]

ఇంకా సహించి మూలకూర్చోవడం భావ్యంకాదని వారి ఉద్బోధ.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సంపత్‌గారు 'స్వేచ్ఛాజీవన మపేక్షించే' హృదయాలకొరకు ఆరాటపడినారు. "ఏదీ స్వాతంత్ర్యము మనకేదీ సుఖజీవనము" అని జాతీయుల్ని ప్రశ్నిస్తారు 'స్వేచ్ఛాజీవనము'[81] అనే గేయంలో.

జాతి స్వాతంత్ర్యానికి తిరుగులేని చిహ్నం పతాక. పెనుమర్తి కామేశ్వర రావుగారు 'జెండా' అనే గేయంలో త్రివర్ణపతాకాన్ని జెండాలకన్నాకుగా ప్రశంసించి

"ఎగరవే ఎగరవే గగనమ్ము వరకునూ
పగవారి పక్కలో బల్లెమై తనరారు
ఎగరవే ఎగరవే మాగాంధి జెండా"[82]

అనడంలో శాంతిసమరంలో జయం సాధించి స్వాతంత్ర్యం పొందాలన్న ఆశయం నిండివుంది.

దేవులపల్లి కృష్ణశాస్త్రిగారు వ్రాసిన 'జెండా' అనే గేయంలో—

"పరువంపు మాజెండా
భారతీయుల జెండా
గరువంపు గగనమే
ఒరసి యాడెడు జెండా

— —

తరుణ తరణీ కిరణా
భరణము మా జెండా"[83]

అని జాతి చైతన్యాన్ని పతాక రెపరెపల్లో రూపొందించారు.

మంగిపూడి పురుషోత్తమశర్మగారి 'ప్రజాగీతము' గాంధీసిద్ధాంతాలకు ప్రతిబింబం.

"మతధర్మమె - హితధర్మము
మితవృత్తే - పూత చరిత
మిత భోగంచే - అతుల స్వర్గసుఖము
సద్గతి - మితమున కన్న ధాత్రి గలదే"[84] గాంధీగారి

'Contentment is the richest treasure' అనేమాటలతో సంవదిస్తుంది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మేడేపల్లి లక్ష్మీకాంతకవి—

"వ్యక్తి స్వాతంత్ర్యంబు వల్ల కాదంటేను
వాక్స్వాతంత్రమే పనికిరాదంటేను
పక్షినై హాయిగా పాడుకొంటాను"[35]

అని బానిసత్వాన్ని ఈసడించుకుంటారు.

ఆరోజుల్లో నాయకు లెంత కష్టపడి సేవచేశారో, ఎన్నిబాధలకోర్చి సభలు జరిపేవారో తెన్నేటి విశ్వనాథంగారి గేయంచూస్తే అర్థమౌతుంది. రాంఘర్‌లో కాంగ్రెసు సమావేశం జరపడానికి నిర్ణయమైంది. అంతా ఆయత్తమైన తర్వాత వర్షం ప్రారంభమైంది—

"వరదలు వరదలు వరదలు
తరులంతా గిరులంతా
— —
నాయక వేదిక అంతా వరదలు
వేదిక వేడుకలాంతా వరదలు
— —
బురదలు బురదలు బురదలు
భోజనాల పందిళ్ళు బురదలు
భోజనమంతా బురదలు
— —
సంతోషం - సంతోషం - సంతోషం
ఎగిరే జండాల్లో సంతోషం
తిరిగే జనాల్లో సంతోషం
— —
స్వతంత్ర భావంలో సంతోషం
స్వతంత్ర సమరంలో సంతోషం"[36]

ఆ నాయకుల్లో స్వాతంత్ర్య సంపాదనాభావం తప్పితే మరేదీ లేదు. అందుకే వారికి మెరుపులూ, వరదలూ, బురదలూ లెక్కలోకి రావు. ఆ త్యాగదీక్ష అవసరమని కవి బోధ.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శిల్లా రాజులు రెడ్డిగారు విప్లవకవి. 'భారతవీరులు' అనేగేయంలో—

''భారతదేశపు స్వాతంత్ర్యముకై
బలివేదికపై మా తలలూ
పూల చెండ్లుగా నుంచెదమూ
పూర్ణస్వరాజ్యము గాంచెదము''[37]

అని వాడికత్తులతో వేడినెత్తురు చూరగొనే వీరులు కావాలంటారు.

గాంధీగారిని, ఆయన తత్త్వాన్ని నిరూపించిన కవులెందరో ఉన్నారు. ఒక కవి (కవి పేరు లేదు)

''కట్టుకున్నది యంగవస్త్రము
పట్టుకున్నది రాట్న చక్రము
పట్టుమని పది మెతుకులైనా
పట్టకుండు కృశోదరము గల
గాంధికంటెను సామ్యవాదులు గలరె లోకమున''[38]

అని గాంధి సామ్యవాదాన్ని చక్కగా విశదీకరించారు. మహాత్ముని ప్రశంసించే గేయాల్లో గుర్రం సుబ్రహ్మణ్యంగారి గేయం ఉన్నతమైంది.

''జీర్ణ దేహ మిది
పూర్ణ తేజ మిది
భువన విదిత సత్యాహింసా
సవన దీక్షాబద్ధ జీవము

— —

శీతాచలము వలె
పూత జాహ్నవి వలె
అత్యుచ్ఛ్రియము
నిత్యగభీరము''[39] అనేది.

పురిపండా అప్పలస్వామిగారి 'గాంధీ' అనేగేయం దేశీయుల ఉత్తేజానికి ఉదాహరణంగా నిలుస్తుంది. అందరికీ గాంధీ శాంతమూర్తి - కాని అప్పలస్వామిగారికి విప్లవమూర్తి. విప్లవ శంఖం పూరించి ఆంగ్లేయుల వలస తత్త్వాన్ని అణగార్చిన గాంధీ నిజంగా విప్లవమూర్తే. మార్గం భిన్నమైనా స్వాతంత్ర్యపోరాటం రణమే.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

యుద్ధంలో తలలు తరిగిపోస్తే ఈ ఉద్యమంలో హృదయాలు కరిగిస్తారు. గమ్యం సాధిస్తారు. ప్రజాకంటకమైన ఒక వ్యవస్థను మార్చడానికి జరిగే తిరుగులేని ప్రయత్నం విప్లవం అని అనుకుంటే గాంధీ విప్లవవాదియే. సాయుధవిప్లవం కాక సాధనవిప్లవం అవుతుంది. అందుకే పురిపండావారు—

''నేనూ నీ రణోన్మత్త
గానం విని పులకరించి
— —
రణభూమికి పరుగెత్తాను
— —
నీ శంఖం వినదిస్తే
నీ కను లాదేశిస్తే
నీ తర్జని గర్జిస్తే
నేనూ ఒక ప్రళయాన్నై
ప్రళయాన్నై విలయాన్నై''[40]

నిన్ననుసరిస్తానని హామీ యిస్తారు. గేయంలో ప్రతిపదమూ జాతి హృదయాన్ని కదిలించేదే. కాంక్షిత స్వాతంత్ర్యస్వర్గాన్ని కనులముందు నిలిపేదే.

కుందుర్తి నరసింహారావుగారు 'మాలమాట' అనే గేయంలో హృదయాన్ని ద్రవింపజేసే భావచిత్రాన్ని సృజించారు. మాలదాసరొకడు మంగళగిరి పోతాడు. అనుకోకుండా గోపురం కళ్ళపడింది. ఆనందం పట్టలేక 'గోయిందా' అని అరచాడు. అది చూచిన పూజారి 'బండబూతులు' తిట్టాడు. అప్పుడా దాసరి—

''అలాంటి దేముడి గోపర మెందుకు
అగపడా లసలు చెప్పండి''[40]

అని దీనంగా పలవరిస్తాడు. ఈ చిన్నకథలో కవి పంచములహృదయాన్ని పఠించి పతితల ఆలోచనకు వదిలివేస్తాడు.

హరిజనోద్ధరణ సంబంధమైన గేయాల్లో యత్రోజు మాధవాచార్యులవారి 'ఆవేదన'[41], పురిపండా అప్పలస్వామిగారి 'గుడిలోని దైవమా'[42], రావూరి సత్యనారాయణగారి 'పంచమ బాలిక'[43], శ్రీమతి తల్లాప్రగడ విశ్వసుందరమ్మగారి 'మేలుకొలుపు'[44], విశ్వంగారి 'తెల్లకాగితం'[45], వడ్లమాని అప్పారావుగారి 'దివ్యతేజము'[46], కొండూరి వీరరాఘవాచార్యులవారి 'కర్మవీర'[47], మేదేపల్లి లక్ష్మీకాంత కవిగారి 'స్వాతంత్ర్యగీతి'[48] మొదలయిన గేయాలు వందలకొద్దీ ఉన్నాయి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఏడవ ప్రకరణం - అనుబంధం

1. తెలుగు సాహిత్యంపై గాంధీజీ ప్రభావం - మొదలి నాగభూషణశర్మ, పుట. 84.

2. మహాకవి డైరీలు : పుట. 215.

3. ఆధునికాంధ్ర సాహిత్యము, సి. నారాయణరెడ్డి, పుట. 248.

4. మాటా మంతీ-అవీ ఇవీ - పుట. 16, శంభుచంద్ర ముఖర్జీ గురజాడకు వ్రాసిన పుత్తరం, (1884 జనవరి, 27 వ తేదినాడు).

5. పరిశోధన (డిసెంబరు 1956) ఆదర్శపురుషుడు (వ్యా) గిడుగు సీతాపతి.

6. మహోదయం - కె. వి. రమణారెడ్డి, పుట. 164.

7. మహాకవి గురజాడ శతజయంతి సంచిక, విజయనగరం - 1961, పు. 15.

8. ఆధునికాంధ్ర కవిత్వము, సి. నారాయణరెడ్డి, పుట. 256.

9. ముత్యాలసరాలు : ఎమెస్కో పాకెట్ బుక్స్ : కె. వి. రమణారెడ్డి : పుట. 88.

10. ఆంధ్రపత్రిక - దినపత్రిక - 1959 మార్చి, 9 తారీకు - నా కవితాలక్ష్యము - రాయప్రోలు సుబ్బారావుగారు.

11. ఆధునికాంధ్ర కవిత్వము, పుట. 383.

12. ఈ విషయం చెప్పిన మహోదయులు - క్రొవ్విడి లింగరాజుగారు, రాజమండ్రి స్వరాజ్యోద్యమంలో ప్రత్యక్షంగా పాల్గొన్నవారు - ఈ సంఘటన జరిగినప్పటి ప్రత్యక్ష సాక్షి.

13. స్వరాజ్యగీతములు - మొదటి భాగం - మేడుకొండూరు - శీర్షిక.

14, 15. స్వరాజ్యము, - శీర్షిక.

16. స్వరాజ్య గీతములు.

17. నూతన జాతీయ గీతములు : (మొదటి భాగం) ఉపోద్ఘాతము, పుట. 2.

18 నవ్యాంధ్ర సాహిత్య వీధులు : కురుగంటి సీతారామయ్య : పుటలు. 384, 385.

19. బసవరాజు అప్పారావు గీతాలు, (1934) పుట. 151.

20, 21. జాతీయ భారతి, ఉపోద్ఘాతము, పైడిపాటి సుబ్బరామశాస్త్రి, పుట. 15.

22. జాతీయ భారతి, తొలిపలుకు, టొద్దు బాపిరాజు, పుట. 6.

23. 'వెలుగు' - పీఠిక, సోమంచి లింగయ్య.

24. వేజండ్ల వెంకటసుబ్బయ్య - హెచ్చరిక - గేయం.

25. విద్యార్థుల వీరగేయాలు - పీఠిక, మిక్కిలినేని భగవంతరావు, పుట. 1.

26. గాంధీజీ గీతాలు - తొలిపలుకు - బి. సీతారామయ్య.

27. పురిపండా అప్పలస్వామి - పరిచయం - పుట. 3.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

28. స్వరాజ్యపథము - పరిచయము - గురజాడ రామశర్మగారు.

29. ఆంధ్రపత్రిక, 1932.

30. భారతి, 1935 అక్టోబరు.

31, 32. భారతి, 1939 సెప్టెంబరు.

33. ప్రతిభ - ధాతు, శరత్పంచిక.

34. కృష్ణాపత్రిక, 1935, మే 25.

35. తరణి, 1943 డిసెంబరు.

36. భారతి, 1940, మే.

37. మాతృభూమి, 1947.

38. భారతి, 1940. అక్టోబరు.

39. భారతి, 1938, నవంబరు.

40. భారతి - 1946, అక్టోబరు.

40-A. కృష్ణాపత్రిక, 1933, మే 20.

41. కృష్ణాపత్రిక, 1933 జూన్ 27.

42. విశాఖజిల్లా హరిజన సేవాసంఘము ప్రచురించిన కరపత్రము.

43. కృష్ణాపత్రిక, 1939 నవంబరు 25.

44. గృహలక్ష్మి, 1936 సెప్టెంబరు.

45. కృష్ణాపత్రిక, 1938 ఏప్రిల్.

46, 47. కృష్ణాపత్రిక, 1933 జనవరి,

48. భారతి, 1938, జూలై.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఏనిమిదవ ప్రకరణం

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

8-1 శతకాలు

ఆత్మభావాన్ని నిసర్గంగా వ్యక్తీకరించడానికి శతకానికి చాలిన ప్రక్రియ లేదు. శతకమనేపేరు వినగానే నూఱుపద్యాలతో కూడిన గ్రంథమనుకుంటాం. కాని నూటికి పైగా ఉండొచ్చు. లేదా తక్కువా కావచ్చు. తెలుగులో మొట్టమొదటి శతకమని చెప్పబడే మల్లికార్జున పండితారాధ్యుల శివతత్త్వసారంలోనే నాలుగైదువందల పద్యాలున్నవి. పంచరత్నాలు, నవరత్నాలు, తారావళులు, అక్షరమాలలు తక్కువ పద్యసంఖ్యతో కనుపిస్తాయి. ఈ శతకాలు ఆబాలగోపాలాన్ని అలరిస్తాయి. అందుకే ఖండవల్లి లక్ష్మీరంజనంగారు "శతకపద్యములు జనుల జిహ్వాగ్రములపై నాట్యమాడుచుండును"[1] అన్నారు. సులభంగా హృదయాన్ని ఆకర్షించడం - సునాయాసంగా జ్ఞప్తిలో నిలబడడం అనేవి శతకాలలక్ష్యాలు.

శతకాలను ఎన్నిరకాలుగా వర్గీకరించినా మొత్తంమీద వాటిలో భక్తిభావమే ప్రాధాన్యం వహిస్తుంది. భక్తి అనగా "సా కస్మై చిత్ పరమా ప్రేమరూపా" అని నారద సూత్రం. ఎవరిపైనైనా ప్రేమభావముండడమే భక్తి. అది భగవంతునిమీద కావచ్చు, నాయకునిపై కావచ్చు, మాతృభూమిమీద కావచ్చు. శతక కవి తన ప్రియమైన దైవాన్నో, నాయకుణ్ణో, మకుటప్రాయంగా సంబోధిస్తూ వ్రాస్తూ పోతాడు. పైగా సర్వసాధారణంగా ఒకే ఛందం ఉపయోగిస్తాడు. గ్రంథకర్త ఆత్మలో అప్పటికి మెదిలిన భావమే ఇందులోని వస్తువు. "శతకములు పెక్కాత్మాశ్రయ కవితాజాతికిం జెందియుండును. అవి కవులు నిజ హృదయాంతరాళములను బయల్పఱుచుటకై చేయు సంభాషణలు"[2] అంటారు దివాకర్లవారు.

12 వ శతాబ్దంనుంచి నేటివరకు తెలుగుతో అనుస్యూతంగా శతకరచన సాగుతూనేవుంది. జాతీయోద్యమకాలాన రచింపబడ్డ శతకాలను సమీక్షించడం ప్రస్తుత కర్తవ్యం. శతకానికి భక్తి ప్రాణమనుకున్నాం. ఆ భక్తిని ప్రదర్శించడానికి అవతారపురుషుడని భావించిన గాంధీ ఆలంబనమైనాడు. అందుచేత ఈకాలంలో గాంధీజీమీద వచ్చినన్ని శతకాలు మరేవిషయంమీదా వచ్చివుండవు. "తెలుగులో గాంధీజీపై దాదాపు వందశతకాలు వున్నాయంటే దానికి కారణం గాంధీజీని దేవుణ్ణిగా కొలుచుకున్న తెలుగు కవుల భక్తి, ఆరాధనలే."[3] అంటారు మొదలి నాగభూషణ శర్మగారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

స్వాతంత్ర్యోద్యమ కాలాన వెలువడ్డ మొదటిశతకం దువ్వూరి రామిరెడ్డిగారి 'మాతృశతకము' 1916-18 మధ్య వ్రాయబడింది. 'మాతరో' అన్న మాతృదేశ సంబోధనము మకుటంగా సాగింది.

రామిరెడ్డిగారి శతకం వ్రాయడంలో ఒక గొప్ప ఆశయం ఉంది. కవులకు తానిచ్చే సందేశమూ వుంది—

"ఘుసృణం బెక్కుల గబ్బిగుబ్బలును విద్దంపున్ లలాటంబు ను
జ్జ్వల శంపాలతఁ గేరు మేనుఁ జూచు నిచ్చల్ స్త్రీల వర్ణింప నే
మి లభించున్, వెత దక్కఁ? నిన్ను దలపన్ మించంగ దేనద్యశో
విలసత్ సౌఖ్య సమస్త సంపదలు నిర్వేలాకృతిన్ మాతరో"

(క. కో. గ్రం-2. పుట, 308)

మాతృదేశ భౌగోళికసంపదను పూర్వప్రాభవాన్ని ప్రశస్తంగా వర్ణించి కవి తన ఆత్మీయతను వ్యక్తం చేసుకున్నారు. సరిత్తీరాలు, ఆ తీరాలలో ఆగమ వచనాలు వల్లించే మౌనులు, మునిపల్లెలు, లతావాటుల సమీపాన శిష్యసంతతికి పాఠాలుచెప్పే గురువులు, అన్నీ కవిని కదిలించాయి. ప్రపంచానికి నాగరికత నేర్పింది భారత దేశమే నన్నారు. కాలవశాన పరజాతిచేతుల్లో చిక్కింది - దిక్కుచిక్కింది. స్వాతంత్ర్య భావబీజాలు భారతదేశానివేనని, అవి క్రమంగా ఆయాక్షేత్రాలలో విత్తబడి, ఫలించి తిరిగి భారతదేశానికి సంక్రమించడం విచిత్రమంటారు.

"స్వాతంత్ర్యంబనుశక్తి నీ హృదయదేశంబందు మున్ బుట్టి గ్రీస్
చే తస్సున్ రగిలించి, రోమనులకున్ సిద్ధించి, యాంగ్లేయ హృ
ద్యోతంబై, యటుపై జపాను చయినాయుం బారసీకంబు ధీ
స్ఫూతిన్ లేవఁ బునః ప్రయాణగతి నీపై వ్రాలెనో మాతరో"

క. కో. గ్రం-2. (పుట.320)

స్వాతంత్ర్యభావం ప్రపంచానికి భారతి పెట్టిన భిక్షగా భావించారు.

1920 తర్వాత గాంధీజీ రాజకీయ రంగంమీద ప్రకాశించినప్పటినుండి ఆయనపై వ్రాయబడిన కవితాసాహిత్యం శతక, దండకరూపంలో చాలా వెలువడింది. "ఒక్క 1921 లోనే దాదాపు రెండుడజన్ల శతకాలు వెలువడ్డాయి"[4] వీటన్నింటిలోనూ భక్త్యావేశమే ప్రముఖస్థాన మాక్రమిస్తుంది.

శ్రీ బుద్ధవరపు సత్యనారాయణామాత్యుడు వ్రాసిన శ్రీ గాంధీశతగీతి (1921) పేర్కొదగింది. "దేశీయోద్యమము తెలియని యాంధ్రసోదరుల కీపుస్తకమువలన

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కొంచెమైనను జ్ఞానము కలుగుగాకయని నా యాశయము''[5] అన్నారు కవిగారు. ప్రారంభంలో మొదటి రెండు పద్యాలకు మకుటం లేదు. గాంధీజీకి దైవత్వాన్ని ఆపాదించి—

''భక్తితో గాంధి పూజానురక్తి లేక
దేశ సేవల నించుక దీక్ష లేక
ధర్మమెరుగని హైందవ తనువులేల
కలుగుచెల్లను దల్లుల కడుపుచేటు'' (పుట. 1)

అని వ్రాసినతర్వాత మిగిలిన పద్యాలన్నింటినీ 'గాంధి పూజసేయ గడగురయ్య' అన్న మకుటంతో వడిపారు. గాంధిమీద భక్తి ప్రముఖస్థానం వహించినా స్వాతంత్ర్యోద్యమ అంశాలయెడవున్న ఆవేశంకూడా కనపిస్తుంది. ప్రభుత్వంయొక్క పన్నుల విధానాన్ని నిరసిస్తూ గరిమెళ్ళవారి వలెనే—

''ఉప్పు దినగ పన్ను మనికి యుండిన పన్ను
పైకమున్న పన్ను పంట పన్ను
వృత్తిజేయ పన్ను వృద్ధినొందెడునివి
గాంధి పూజసేయ గడగురయ్య'' (పుట. 5)

అని ఆవేశపూరితమైన రచన చేశారు. కవిలో కొంత తిరోగమన వాదంకూడా లేకపోలేదు. స్వదేశీవస్తు స్వీకరణము మంచిదని చెప్పడానికి ''తాటియాకుగొడుగు లాటుపాటులకగు, కుంకుళ్లుండగా సబ్బు ఎందుకూ? నిలువ చోటులేనిరైళ్ళు ఎందుకు?'' అనీ చెప్పవలసిన అవసరంలేదు. ఉధృతంగా పరిగెత్తే కాలప్రవాహానికి ఇసుక కట్టలు కట్టాలనుకోవడం పొరపాటేమో!

తారావళికూడా శతకప్రక్రియలో భాగమే. ఇరువదిఏడు నక్షత్రముల సంబంధాన్నిబట్టి 'తారావళి'లో పద్యసంఖ్యకూడా ఇరువదిఏడుగా స్థిరపడి ఉండవచ్చు.[6] జాతీయోద్యమానికి సంబంధించిన 'తారావళులు' ఒకటి రెండుకంటె ఎక్కువ కనిపించవు. తుమ్మల సీతారామమూర్తి చౌదరిగారి ''మహాత్మాగాంధి తారావళి'' (1921)లో 'మహాత్మాగాంధీ నామప్రభూ' అన్న మకుటంతో సాగిన 27 పద్యాలున్నవి.

ఆకారంలో అల్పమయిందే అయినా కవిత్వపరంగా అనల్పమైంది ఈ తారావళి. 'నేనీ చిన్నిపొత్తమును వ్రాయుటకు గారణము శ్రీమన్నారాయణావతారమగు మహాత్మాగాంధి గారియందలి భక్తియు, వారి యుద్యమము నందుగల విశ్వాసోత్సాహము

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఱనుదప్ప పాండిత్యబలము కాదు''[1] అన్నారు తుమ్మలవారు; వారిమాటల్లో ఈ శతక కవిత్వాని కవసరమైన భక్తి, విశ్వాసం, ఉత్సాహం అనే లక్షణాలు తొంగి చూస్తున్నాయి.

''వెలసెన్ గాంధిమహాత్ముఁడంట చెలియా విన్నావటే భారతీ
యులకున్ నాయకుడంట తాపసవరేణ్యుండంట తద్దేవునిన్
గొలవన్ మేలగునంట యంచు గనకాంగుల్ రాటముల్ ద్రిప్పుచున్
దలతుర్ నిన్ననిశంబు భక్తిని మహాత్మాగాంధీ నామప్రభూ.''

ఉన్న కాస్త అవకాశంలోనే అనేకవిషయాలను స్పృశించారు. కొండా వెంకటప్పయ్యగారిని, పల్నాటిప్రజల పరాక్రమాన్ని, పన్నుగట్ట శక్తిలేక ఇండ్లు విడిచి పాకలలో కాపురమున్న చీరాలవాసుల్ని - వారి త్యాగనిరతిని స్తుతించారు.

శ్రీ దోమా వేంకటస్వామిగుప్త వ్రాసిన ''మహాత్మాగాంధి శతకము'' కూడా 1921 లో వచ్చిందే. ''ముక్తిపురిపంథిన్ గాంధి నిన్ గొల్చెదన్'' అన్నది మకుటం. గాంధీజీ భగవానుడన్న విశ్వాసమే ఈ రచనకు హేతువు.

1921 లో 'భారతి' పత్రిక ప్రారంభించినరోజుల్లో శ్రీ మంగిపూడి వెంకటశర్మగారు ''గాంధిశతకము'' వ్రాసి ధారావాహికంగా 'భారతి'లో ప్రకటించారు. 'గాంధిమహాత్మా!' అన్న మకుటంతో కందపద్యాల్లో వ్రాశారు. ఈ శతకంలో గాంధీజీ వ్యక్తిత్వంలోని లక్షణాల పొగడ్త అధికంగా కన్పిస్తుంది.

''నిరుపమ కల్యాణగుణా
భరణా జనకాభయోగి వందిత చరణా
పురుషార్థ భరిత చరితా
కరుణామృత పూరితాత్మ గాంధిమహాత్మా!

గాంధీజీని అవతారపురుషుడుగా భావించిన వారెందరో చెప్పలేము. శాస్త్రిగారు

''నీ వేసు వనుచు బుద్ధుఁ
డీ వనుచున్ రాముఁడనుచు గృష్ణుడవనుచున్
భావింతురు నీ వందఱు
గావలయు నటంచు నెంతు గాంధిమహాత్మా!''

అని అవతారపురుషులలోని అంశలన్నింటిని గాంధిలో చూచుకొన్నారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఈకాలంలోనే వనమ్ శంకరశర్మగారు వ్రాసిన 'మహాత్మ గాంధిశతకము' (1925), జీడిగుంట శ్రీరామమూర్తిగారు వ్రాసిన 'మహాత్మకథ' (1925) భాగవతుల నృశింహాశర్మ వ్రాసిన 'గాంధి శతకము' పేర్కొనదగినవి.

పెనుమత్స లక్ష్మీపతి లక్ష్మీపతిరాజుగారు ఆశువుగా చెప్పిన 'గాంధిశతకము' 'శారద' (1921 మార్చి) లో ప్రకటింపబడింది. 'గాంధిమహాత్మా' అనేమకుటంతో వ్రాయబడిన శతకమిది. మహాత్ముడు అవతారపురుషుడు. కృష్ణుడు గోవర్ధనగిరి నెత్తి గొల్లల కాపాడినట్లే గాంధి భారతీయుల కాపాడినాడని కవి విశ్వసించి—

"సురపతి రాళ్ళను రువ్వగ
హరి గొల్లల గరుణతోడ నరసినయట్లే
పరసేవ సేయు మమ్మల
గిరి మమ్మన్ గాంచినావు గాంధిమహాత్మా"

మహాత్ముని మహనీయగుణాలమీద ఉన్నశక్తే ఈ రచయితకు ప్రేరణ.

1929-30 సమదర్శి పత్రికలో మంగిపూడి వెంకటశర్మగారు 'సమదర్శి' శతకాన్ని ప్రకటించారు, కులమత విపక్షతను కూల్చదోయాలన్న తలంపుతో వ్రాసిన శతకమిది. 'సమదర్శీ' అనేదీ మకుటం.

"మనకు స్వరాజ్యం బబ్బక మనలోగల కకలెల్ల మానవ సుమ్మా!
కనుమా దీనిరహస్యము మన రాజ్యోద్యమము బూనుమా సమదర్శీ."

అని స్వరాజ్యసంపాదనమే భారతజాతి భవిష్యత్తుకు పునాది అని ఉద్బోధిస్తారు. మాతృదాస్య విమోచనానికి సర్వం త్యాగం చెయ్యవలెనని ఆకాంక్షింపబడింది. ఇందులోని 129 పద్యాలలోనూ ఏదో ఒకవిధంగా జాతీయోద్యమ అంశమే చోటు చేసికొన్నది. మంగిపూడివారిదే 'భారతమాతృశతకము' అనేదికూడా మరొకటున్నది.

1933లో కుసుమ ధర్మన్నగారు వ్రాసిన 'హరిజన శతకము' పరామర్శింపదగింది. అందరూ శతకాలను భక్తిప్రపత్తుల ప్రదర్శనానికి ఉపయోగించుకుంటే ఈయన తనజాతివారికి ఉద్బోధచేయడానికి ఉపయోగించుకున్నారు. "స్వకులమున కాపాదించిన హైన్యత హృదయమునకు నాటి వేధించుటచే, దానిని నివారించుటయే జీవితోద్దేశముగానెంచి యీ శతకమును వ్రాసితి"నని చెప్పుకున్నారు. విద్యావిహీనులైన స్వజాతీయులకుసైతము అర్థం కావలెనని సులభమైనభాషలో వ్రాశారు. కవి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆవేదనకు అక్షరాకృతియే ఈ కృతి. పాండిత్యప్రధానం కాదు. 'అలకింపుమయ్యా హరిజనుండ' అనేది మకుటం.

"కాయకూరలీయ కమ్మగా దిననేర్చు
పండు ఫలములీయ పనికివచ్చు
నంటుదోష మప్పు డంటరా దదియేల
అలకింపుమయ్య హరిజనుండ"

సంఘంలోని కుళ్ళును బయటపెట్టడానికి శతకం వ్రాయబడినట్లు కన్పిస్తుంది. గాంధీసందేశం, ఆయన దివ్యత్వంకూడా వర్ణించబడినాయి.

"దీనబాంధవుండు దివ్య తేజోమూర్తి
గాంధి యవతరించి కరుణ నెంచి
దీక్షబూనె నెల్ల క్లేశంబులడరంగ
అలకింపుమయ్య హరిజనుండ"

అంటరానితనం మంటగలిపేటంతవరకు భారతజాతికి స్వేచ్ఛాప్రాప్తిలేదని చెప్పిన మహాత్ముని బోధయే ఈ శతక రచయితకు ప్రోద్బలం.

గాంధీజీయెడ భక్తితోపాటు కవితావేశం కలిగిన కవులలో మంగళంపల్లి సూర్యనారాయణగారు చెప్పుకోదగినవారు. ఆయన వ్రాసిన 'నతశతి', 'గణ్య శాంతి దూత గాంధితాత' అనే మకుటంతో సాగుతుంది. భావావేశమేకాక రచనాపాటవంలో కూడా సహృదయుల్ని సంతోషపెట్టే పద్యాలున్నవిందులో.

"మంటినుండి నీవు మనుజుల సృష్టించి
శాంతి సహనములను సాధనముల
నిచ్చి దొరలపైకి నేద్దెలు కంపితి
గణ్య శాంతిదూత గాంధితాత"

మంటినుండి మనుజుల్ని సృష్టించెననడం ఉదాత్తభావం.

వెలవర్తిపాటి వెంకటసుబ్బయ్యగారు వ్రాసిన 'గాంధిమహాత్మా శతకము' (1948) కూడా పేర్కొనదగినదే. మహాత్ముని మహత్తుకు ప్రతిబింబంగా—

"చందురులోనైనను నొక
కందగపడు, గాని నీదు ఘన చారిత్రం

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

బెండాక విమర్శించినఁ
గంధింతయు గానరాదు గాంధిమహాత్మా''

అంటారు. మచ్చలేని మానవుడే మహాత్ముడవుతాడన్న ధ్వని ఉంది.

చక్కని కవిత్వం వ్రాయగలరనడానికి ఉదాహరణ బున్నవింమలో—

''కొల్లాయి సూత్ర చక్రము
సల్లలిత సులోచనంబు, సమ్మోళిగలున్
పల్లాడిన పీ చిరునవు
కల్లతనము వాపునయ్య గాంధిమహాత్మా''

షేకు ఖాజామియ్యా వ్రాసిన ''శ్రీ గాంధీశతకము'' 110 పద్యాల రచన. 'ఘన యశోవిధాత గాంధితాత' అనేది మకుటం. భాషాపాటవం కొరవడినా భక్తి భావానికి కొరతలేని శతకమిది.

ఇంకా గున్నాభక్తుల మల్లికార్జునరావుగారి 'గాంధిశతకము', విద్వాన్ బయి రెడ్డి సుబ్రహ్మణ్యంగారి 'గాంధీశతకము', అంబటి లక్ష్మీనరసింహరాజుగారి 'గాంధీ శతకము', దువ్వూరి శేషగిరిరావుగారి 'జాతీయపద్యరత్నావళి', ఆదిపూడి సోమనాధము గారి 'ప్రబోధశతకము', బుర్రా సూరమాంబగారి 'భారతీ స్తవ స్తబకము', మొదలైన వెన్నో నుతింపదగినవి ఉన్నాయి.

8-2 దండకాలు

శతకాలవలెనే దండకాలుకూడా ఆత్మభావ వ్యక్తీకరణ సాధనాలు. స్తుతిపాత్రం గానూ శ్రుతపాత్రంగానూ ఉంటాయి దండకాలు. ఒక అపూర్వమైన లయతో మన సుమ సులభంగా ఆకర్షిస్తాయి. పదికాలాలపాటు నాలుకలమీద నిలిచివుండే తత్త్వం వాటిలో విదితమైవుంది. అందుచేతనే ఆకాలంలో కొందరు కవులీ ప్రక్రియను ఎన్ను కున్నారు. శతకంలోవలెనే భక్తిప్రపత్తుల ప్రదర్శనమే ఇందులోకూడా ముఖ్యం.

1921 లో ఉమరాలీషా కవి వ్రాసిన 'దేశమాత దండకము' ఈ సందర్భంలో ప్రథమంగా పేర్కొనదగింది. ఆయన కవి, పండితుడు. అందుచేతనే పటిష్ఠమయిన రచనావిధానంలో సాగుతుంది దండకం. భారతమాత బహిరరూపం, జాతీయవిద్య, జాతీయప్రవృత్తులు స్మరించబడినాయి,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"శ్రీమన్మహా భారతాంబా ప్రహర్ష ప్రభాభాసురాధీర్ణ
సౌవర్ణ వర్ణావలంబా......లసత్ చారు శృంగార
సంపత్కదంబా భాస్వచ్ఛిత చారిత్ర్యముున్ స్తోత్ర
పాతంబులై మిత్ర సంపత్ప్రదారామ చైత్రంబులై ...."

ఈవిధంగా సాగుతుంది.

మద్దూరి వెంకటసత్య సూర్యనారాయణమూర్తిగారు 'మహాత్మాగాంధి సిద్ధాంతములు' అనేదండకం వ్రాయడమేకాక 'అష్టోత్తర శతనామావళి'లో ఓం మహాత్మా గాంధియైనమః తో ప్రారంభించి 'శ్రీ మహావిష్ణవే' అని ముగించారు. గాంధీగారు ప్రతిపాదించిన అహింసయే ఉత్తమధర్మము, మానవసేవయే మాధవసేవ, సహాయ నిరాకరణమే శత్రువిజయసూత్రము, నిరసనవ్రతములే శాంతివీరుని ఆయుధములు, హరిజనోద్ధరణమే సహజధర్మము వంటి ఏకవింశతి సిద్ధాంతాలు ప్రశంసింపబడినాయి.

సుబ్రహ్మణ్య భాగవతులు అనే ఆయన 'భారతమాత దండకం' (దుర్మతి సంవత్సరము) వ్రాశారు. 1936 లో బండారు ఆంజనేయులుగారు 'స్వరాజ్యము' అనే దండకం వెలయించారు.

స్వాతంత్ర్యానంతరం గాంధీమహాత్ముని మరణానికి వగచి దండకాలు వ్రాసిన వారున్నారు. మొక్కపాటి శ్రీరామశాస్త్రి, మహ్మద్ హుస్సేన్ అనే గురుశిష్యులు కలిసి 'మహాత్మాగాంధి దండకము' వ్రాశారు. మహాత్మాగాంధికి మరణం లేదని విశ్వసించి—

"నిత్యుండవైనా వదెట్లన్నచో? పంచ భూతాలలో
లీనమై పంచతన్ బొంది, పంచేంద్రియా దృశ్య
రూపుండవై, పంచభూతంబు లీ సూర్య చంద్రాదులీ ధాత్రి
యున్నంతకాలంబు నిత్యుండవేనీవు, నీయాత్మ నిత్యంబు,
నీ కీర్తి నిత్యంబు, నిత్యంబు సత్యాగ్రహాఖ్యాహంబు
ర్వరన్వెల్గు నీపేరనో, భారతాఖండ దేశ స్వతంత్ర్యోద్య
మోత్తీర్ణ భావాభిదాతా! కస్తూరిమాతా మనః పద్మభృంగా.
సుధర్మ ప్రభా భాసమానాంతరంగా.
నమస్తే నమస్తే నమస్తే నమః—

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అని ప్రస్తుతించారు. దండకంలో విషయవైవిధ్యం కాని, కవితా సంబంధమైన విలువలుగాని చూపెట్టలేము.

ఏతత్సంబంధమైన దండకాలు వ్రాసినవారిలో బ్రం. రాఘవాచారి, పాలెపు బంగారురాజు, దు. సుబ్రహ్మణ్యశాస్త్రి, గుంటి రంగయ్య, వద్దూరి అచ్యుతరామయ్య ప్రభృతులు కొనియాడ దగినవారు.

ఎనిమిదవ ప్రకరణం - అనుబంధం

1. ఆంధ్రసాహిత్య చరిత్రసంగ్రహము—15 వ ప్రకరణము. పుట. 220.
2. ఆంధ్రవాఙ్మయ చరిత్రము—దివాకర్ల వెంకటావధాని గారు. పుట. 135.
3, 4. తెలుగు సాహిత్యంపై గాంధీజీ ప్రభావం—మొదలి నాగభూషణశర్మ. పుట. 38, 30
5. శ్రీ గాంధీ శతగీత - తొలిపలుకు - కవి.
6. ఆంధ్రవాఙ్మయ చరిత్ర - దివాకర్ల వెంకటావధాని గారు—పుట. 123.
7. తుమ్మల సీతారామమూర్తి - మహాత్మాగాంధి తారావళి - పీఠిక—పుట. 1.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తొమ్మిదవ ప్రకరణం

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

9. కీర్తనలు, పదములు, భజనపాటలు, హరికథలు మొదలయినవి

ఈ ప్రక్రియలన్నీ చాలవరకు ప్రజాసామాన్యంలో పుట్టి, వారిలో ప్రచారం పొంది జీవిస్తూ ఉంటాయి. వీటికి లాక్షణికులు ఉదాత్తసాహిత్యంలో స్థానం ఇవ్వక పోయినా ప్రజాదరణకు మాత్రం కొరతలేదు. అందుచేత జాతీయోద్యమం ముమ్మరంగా సాగినరోజుల్లో సామాన్యప్రజల్ని ఉద్యమోన్ముఖం చేయడానికి ఎన్నో కీర్తనలు, పదములు, భజనపాటలు, మంగళహారతులు, లాలిపాటలు, సుద్దులు, హరికథలు, బుర్రకథలు వ్రాయబడ్డాయి, వీటిలో ఎన్నో అతిప్రచారంపొంది ప్రతి ఆంధ్రుని నోటా వెలిశాయి. చెప్పుకోదగిన సాహిత్యసంస్కారం లేని సామాన్య కవులే కాక పరిణత ప్రజ్ఞులైన కవిశేఖరులుకూడా ఈ ప్రక్రియల్ని చేపట్టారు. ఇటువంటివారి రచనలలో కవితాశిల్పం గోచరిస్తుంది. మొత్తంమీద కవులమన్న కీర్తి పతాక ఎగురవెయ్యడం కన్న ఉద్యమంలో తామూ ఉడతాభక్తిగా పాల్గొన్నామన్న ఆనందమే ఆ కవు లందరి ధ్యేయంగా కనుపిస్తుంది. సాహిత్యంయొక్క ప్రయోజనం - ఆనందం కల్గించడం, సందేశం అందించడం అనుకుంటే ఈ రెండు ప్రయోజనాలు పైప్రక్రియల్లో చక్కగా కుదురుకొన్నవని నిరూపించవచ్చు.

జాతీయకవుల్లో సుప్రసిద్ధులయిన గరిమెళ్ళ సత్యనారాయణ, చెరుకువాడ వెంకటరామయ్య, దామోజీపురపు వెంకటనరసింహారావు, కవికొండల వెంకటరావు, బసవరాజు అప్పారావు, సుబ్రహ్మణ్య భాగవతుల ప్రభృతుల పాటలు చాలవరకు ఏడవ ప్రకరణంలోనే సమీక్షించడం జరిగింది. అవి వారి గేయ సంకలనాలనుండి వేరుచేసి సమీక్షించడం వీలుకానిపని. వారు వ్రాసినవన్నీ ప్రచారకులు కీర్తనలుగా పాడుకుంటూ వచ్చినవే. జాతీయోద్యమకాలంలో ప్రతికవీ ఏదో ఒకపాట, కీర్తన మేలుకొలుపుల వంటివి వ్రాసి జాతిప్రబోధానికి దోహదంచేస్తూ వచ్చాడు.

1908 లో 'దేశీయకీర్తనలు' అన్నపేరుతో ఒక పుస్తకం ప్రచురింపబడింది. దానికర్త ఎవరో తెలియదు. ఇవి ప్రజాగీతాలు. ఖండవల్లి లక్ష్మీరంజనం గారన్నట్లు "ప్రజాగీతములు వ్రాసిన కవులపేర్లు తరుచు తెలియరావు"[1]

ఈ 'దేశీయకీర్తనలు' వందేమాతరోద్యమంవల్ల ప్రభావితమై వ్రాసినట్లు స్పష్టమౌతుంది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

''స్వరాజ్యసౌఖ్యము మన కెన్నటికో
స్వరాజ్యసామ్రాజ్యము సుభోజ్య మెన్నటికో
దేశాభిమాన మెన్నటికో
మనదేశము మనదని తెలియు టెన్నటికో''

ఇందులోని 20 కీర్తనల్లో చాలభాగం దేశాన్ని ప్రేమించని వ్యక్తి గౌరవభాజనుడు కాదని ప్రతిపాదించేవే.

1908 లోనే రాజమండ్రి శ్రీ విద్యానిలయ ముద్రాక్షరశాల వారిచే ప్రకటించబడ్డ 'వందేమాతరం కీర్తనలు' చెప్పుకోదగినవి. ఇందులోని కీర్తనలన్నీ ఆంధ్ర కేసరి, కృష్ణాపత్రిక, మనోరమ మొదలయిన పత్రికలనుండి సేకరింపబడ్డవి. సంకలన కర్తపేరుకూడా లేదు పుస్తకంమీద—

''రాజమహేంద్రవర దేశీయపాఠశాలల బాలురకొరకు'' కూర్చబడినట్లు ప్రకటింపబడివుంది. ఈ కీర్తనల్ని దేశీయపాఠశాలల్లో చదివే విద్యార్థులకు నేర్పించి ప్రచారం చేయడాని కుద్దేశింపబడినట్లు భావించవచ్చు. 'వందేమాతర ప్రచారము' అన్న కీర్తన—

''హిందువులార వందే మాతరమనుడి
మాతృభూమిని మరువక అనయము
దేశీయ వృత్తుల నాదరించుచు - మీరలందరు
ఘనముగా స్వదేశీవస్తువులం గ్రహించుచు
వేడ్కతోడుత ॥వం॥

గాంధీమహాత్ముడు రాజకీయ రంగప్రవేశం చేయకపూర్వమే ఆంధ్రులు ఈ ఉద్యమాన్ని ఎంత చక్కగా అర్థం చేసుకున్నారో ఈ క్రింది పాటచూస్తే తెలుస్తుంది.

''స్వాతంత్ర్యము - స్వర్గలోకము
పారతంత్ర్యము - ఘోరనరకము
ఐకమత్యము - స్వర్గమార్గము
బహిష్కారము - చక్రాయుధము
స్వార్థత్యాగము - స్వర్గద్వారము
జాతీయవిద్య - బ్రహ్మాస్త్రము
వందేమాతరం - బీజమంత్రము
స్వరాజ్యము - స్వర్గలోకము

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఇందులో మొదటిమాట కొందరు బాలురు చదివితే రెండోమాట మరికొందరు చదువుతూ ప్రచారం చేసుకుంటూ పోయేవారు.

ఇంకా ఈసంకలనంలో 'అకటా మనదేశ మిటులాయెగా', హిందూమాతా నిన్ను వేదని బుద్ధి మాన్పుమా, సీమబట్ట కట్టనేల - ఛీ ఛీ ఎంత ద్రోహము, వందే వందే సదా స్వదేశమాతరం, దేశసేవ సేయుడీ హితులారా, వందేమాతరమంత్రము సందేహము మాని జపము సల్పుడు. మున్నగు కీర్తన లున్నాయి. అన్నింటిలోనూ ప్రచారధోరణి అధికం.

కొండపల్లి జగన్నాథదాసుగారు 1921 లో వ్రాసిన 'స్వరాజ్యనవగీతము' అన్న కీర్తనలు చాల ప్రచారము పొందినట్టివి.

"సత్వర స్వరాజ్యోపలబ్ధికొరకు అఖిలభారత జాతీయ మహాజనసభవారిచే నిర్ణయింపబడిన దౌర్జన్యరహిత సహాయనిరాకరణ తత్త్వవ్యాప్తికై భక్తాగ్రేసరులు దేశభక్తి ప్రపూరితములైన కావ్యములు, పాటలు, గీతములు, చరిత్రములు, నాటకములు, నవలలు రచించి భారతమాతను సర్వాంగభరణ భూషితగా నొనర్చుచున్నారు. అసహాయోద్యమ ప్రచారకులకిది యెంతయు సహకారి".[2] ఈ వాక్యాలు వీరి కీర్తనలు ప్రచారమున కుద్దిష్టమైన వనడానికి నిదర్శనం. సత్వర స్వరాజ్యప్రాప్తికి ఇటువంటి సాహిత్యం అవసరమని భావింపబడింది.

గాంధీగారిని సంబోధిస్తూ—

"ఎంతవాడ వెంతవాడవో ఓ గాంధిదేవ
ఎంతవాడ వెంత వాడవో
ఎంతవాడవయ్యా నీవు
వంతల నెగ జిమ్మినట్టి
శాంతధర్మ సూత్రమును
ఎంతగాను నిల్పినావు —'ఎంత' (కీర్తన-1)

అంతవాడు కాబట్టే అవతారపురుషుడుగా ఎంచబడ్డాడు. ఆ విషయాన్ని ప్రజల్లో ప్రచారం చెయ్యడానికి రచింపబడిన మరో కీర్తన.

"జగద్రక్షకుడు గాంధిమహాత్ముడు
జనులందరు మీరెరు గండీ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

జగతిని ధర్మము స్థాపన జేయగ
జన్మించిన హరి యితడండీ'' (కీర్తన-3)

నిరాకరణోద్యమ ప్రచారానికి పనికివచ్చే మరోపాట బహుళ వ్యాప్తినందింది.

''నిరాకరణమను మిఠాయి యిదుగో
నిజాన రుచి చూడండీ
వేరే బోయి గొన బనిలేదిక
చీరాల పురిలో కొల్లగ దొరకును'' (కీర్తన-5)

ఇది చీరాలవారి సాహసకార్యంచూచి ప్రేరేపితులై వ్రాసినపాట. ఈయన వ్రాసిన రాట్నం పాటకూడా ఆరోజుల్లో అందరూ పాడుకున్నదే. మొన్న మొన్నటివరకూ పాడబడిందే.

''నూలు వడికేవిధము తెలియండీ
జనులార మీరావిధము గనుగొని లాభమొందండీ
నూలు వడికేవిధము తెలియక
సాలు కరువడికోట్ల రూపాయీలు వ్యర్థముగాను
పరదేశాలపాలు సేయబోకను ॥నూలు॥

ఈ పాటల్లో ఉద్యమాన్ని నాలుగు చెఱగులకు వ్యాపింపజేసే మహత్తరగుణం గోచరిస్తుంది.

''మేలుకొనరా మాలవాడా
మేలుకొనరా మాలోవాడా''

అని హరిజన సమస్యకుకూడా అంకితమైనారు దాసుగారు.

స్వరాజ్యనిధికి చందాలు వసూలుచేయాలని గాంధీగారు ఆదేశించారు. ఆ ఆదేశానుగుణంగా ఎందరో దేశభక్తులు వసూళ్ళకు బయలుదేరారు వీధులవెంట ఈ పాట పాడుతూ—

''స్వరాజ్య భిక్షకు వచ్చినాము
మము సత్కరింపరయ్య
స్వరాజ్యమే మన పరమావధియను
సంగతి నెరిగిన పెద్దలు తమరని''

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తిలక్ స్మారకచిహ్నంగా స్వరాజ్యనిధి ఏర్పరుపబడింది. ఆకాలంలో అచ్చయిన చాల పుస్తకాల అట్టలమీద "దీనిమీదవచ్చిన డబ్బు స్వరాజ్యనిధికి జమ కట్టబడుతుంది" అని ఉంటుంది. ఈవర్య కవుల త్యాగాన్ని, దేశభక్తిని చాటుతుంది.

1921 లోనే చిల్లరిగె శ్రీనివాసరావుగారు 'విషవృక్షము అను పంజాబు దురంతములు' అను పదము వ్రాశారు. ఇది బొబ్బిలి పదము వరుసలో వ్రాయబడింది.

1919 ఏప్రిల్ 13 వ తేదీ దేశీయుల హృదయాల్లో చెదిరిపోని ముద్రను వేసినరోజు. డయ్యర్ పాశవిక సైనికబలానికి జలియన్‌వాలాబాగ్‌లో వందలాది అమాయకజనులు అశువులు విడిచిన రోజు. ఆ దురంతం దేశీయుల్లో రేపిన బడబాగ్నికి అక్షరాకృతే ఈపదము.

"పశుబలమునకు భక్తుండొకడు బడాయి ఓ డయరు
ప్రొద్దున లేచి ఫిరంగిదేవుని కొలిచి దండం పెడతాడూ
ముప్పదికోటుల పప్పుసుద్దలని ఎప్పుడు అతడూ నవ్వేడూ

— — —

పంజాబునంతా గుట్టుంచేసి పైన సవారి అన్నాడూ
కాలు కదిపితే ఖైదన్నాడు మైకలు ఓ డయరూ"

— — —

ప్రజలమీదనె గురిపించాడు గుండ్లవర్షం
పరుగిడుజనుల పైపైగుప్పె బారుల బారులూ (పుట-6)

ఈ పదమంతా వ్రాసి చివరలో "ఈ నరరూప రాక్షసుల నెదుర్కొనుటకు దేశీయులాయత్తము కావలెను"[3] అని విచిత్రమైన ఒక ప్రకటన చేశారు. అది క్రింద పొందుపరుస్తున్నాను.

"కావలయును త్యాగశీలురును, ధైర్యస్థైర్యవంతులును అగు మనుష్యులు"

1. కాంగ్రెసు ప్రచారము కొఱకును
2. విదేశవస్త్ర నిర్మూలనమునకును
3. స్వదేశవస్త్ర నిర్మాణమునకును
4. మనఃపూర్వక శాసనోల్లంఘనమునకును

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

5. కారాగృహములు వింపుటకును
జీతము—స్వాతంత్ర్యము,
స్వరాజ్యము

ఈ ప్రకటన నాటి దేశభక్తుల మనస్తత్వానికి ప్రతిబింబం. జీతబత్యాలు లేక మిత్తిని ఎదిరించి సమరం సాగించిన వారి త్యాగగుణానికి ఖరీదు లేదు.

ఇదేకాలానికి సంబంధించిన 'స్వరాజ్య భజనకీర్తనలు' అనే పుస్తకమొకటి కన్పిస్తుంది. కర్తపేరు తెలియదు. ప్రచారప్రబోధాలే ఈ కీర్తనల లక్ష్యం.

''స్వరాజ్యభజన చేయండీ సర్వం విడి ఒక యేడూ
రాటాలగానం సలుపండీ లక్ష్మిని మీరూ విలపండీ
వీధివీధినీ దిరుగండీ గాంధీమంత్రం తెలుపండీ
మసీదు, చర్చీ, దేవళములలో మనవారందరు దూరండీ''

అని మత సామరస్యంకూడా బోధింపబడింది. భారతీయులందరూ ఐక్యంగా నిలిచి 'ప్రేమరాజ్యము' నిలపాలని కవి మాటలు.

1921 లోనే యనమండ్ర కృష్ణారావుగారు 'స్వరాజ్యమంత్రము' అనే పాటల పుస్తకం వ్రాశారు.

'అక్రమము' అనే పాటలో ఆంగ్లేయుల తత్త్వాన్ని ఆవిష్కరించారు.

''సీమనుండి వచ్చినారు - తెల్లవారు
వర్తకమంచు జెప్పినారు - తెల్లవారు
తక్కెడ చేత బట్టినారు - తెల్లవారు
తప్పుడుద్రోవ తొక్కినారు - తెల్లవారు
తగాదాలు పెట్టినారు - తెల్లవారు
కలియకుండ జేసినారు - తెల్లవారు
నల్లమందు కల్లు సార - తెల్లవారు
మత్తుమందు జల్లినారె - తెల్లవారు

జానపద వాఙ్మయంలో 'చందమామ' పదము నందిందిది.

పల్లెపల్లెలా ఉద్యమం వ్యాపించాలంటే భజనకీర్తనలు చాల ఉపయోగిస్తాయి. మడిదున్నే వ్యవసాయకూలీకి మాగాణి గట్టుమీద నిలుచున్న మహారాజుకు భజనల

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

దగ్గరమాత్రం భేదం వుండదు. అందుచేతనే వాళ్ళందర్నీ ఒకేవిధంగా మెప్పించి, ఒకఊపు ఊపాలనీ, ఉప్పెన పుట్టించాలనీ కవులు ఆలోచించి ఈ కీర్తనలు వ్రాసి వుంటారు. ఆ ఆదర్శంతో వ్రాసినవే మద్దూరి పాపారావుగారి "మహాత్మాగాంధీ భజన కీర్తనలు" (1921).

"ఈ పొత్తమును వ్రాసి మద్గ్రామవాసులగు భక్తులచే భజన చేయించుచు శీతానగరంలో తాలూకా మహాజనసభకు మహాత్ముని యాజ్ఞానువర్తులును రాజమండ్రి వాస్తవ్యులునునగు దేశ భక్తాగ్రేసరుల సమక్షమున నేను స్వయముగా భజన చేయించితిని" అని చెప్పుకున్నారు పాపారావుగారు.

ఈపుస్తకంలో మొత్తం 16 కీర్తనలున్నాయి. రెండో మూడో తప్పితే మిగతావన్నీ ఏదో ఒకరూపంలో గాంధీగారి మహత్తును తెలిపేవే.

"ఘనసత్త్వ గుణప్రధానుం - డనఘుడు తా
నాచరించు నసహాయోద్యమంబు గనుమా
దేశవస్తువుల నాశము గూర్చి వగచిన
యీశుని మది గనుమా"

భారతమాతకు కల్గిన దుస్థితికి మరో భజనకీర్తనలో—

"చేతి వనులన్నియు చెలరేగి యుండెడి
శీతాంశు ముఖి యిపుడు - శ్వేతముఖుల జిక్కి
ప్రేతారూపము దాల్చెను"

అని దురపిల్లినారు.

బొబ్బిలిపదమును ఒక ప్రక్రియారూపంగా తీసికొని కొండపల్లి జగన్నాథదాసుగారు 1923 లో "స్వరాజ్య బొబ్బిలిపదము" అనే పుస్తకం వ్రాశారు. నడక 'బొబ్బిలి పదము' - వస్తువు స్వరాజ్యసంబంధి. అందువల్ల దీన్ని 'స్వరాజ్య బొబ్బిలి పదము' అన్నారు.

'సాత్త్విక నిరోధ సత్యాగ్రహమే సాధన మన్నాడు

— — —

ఎక్కడ జూచిన నేతుల రాటము
లెక్కడ జూచిన గాంధీగీతలు
ఎక్కడ జూచిన స్వరాజ్య గడబిడ"

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఈవిధంగా సాగుతుంది. భారతప్రశస్తి. గాంధీప్రశస్తి. ఉద్యమతత్త్వం అన్నీ సంపూర్ణంగా వర్ణించబడినాయి.

'సుద్దులు' దేశి రచనకు సంబంధించిన ప్రక్రియ. వీరుల కథలు చెప్పి తమ కులాన్ని ప్రోత్సాహపరచడానికి ప్రయత్నించే కొన్ని కులాలకీ ప్రక్రియ ప్రత్యేకంగా ఆరాధ్యమైంది. ఉద్యమంలో జాతిని ఉత్సాహపరచడం అవసరమని భావించిన కొందరు రచయితలు ఈ సుద్దులు స్వీకరించి తమ భావాలకు వాహిక చేసుకున్నారు. ఒక అజ్ఞాతకవి 'వందేమాతరం (దేశీయపదము)' అనే పుస్తకంలో క్రమంగా దేశభక్తుల ప్రశంస, గాంధీప్రశంస, కర్తవ్యప్రబోధము, జాతివైశిష్ట్యము, ఐకమత్యము, స్వదేశవిద్య, స్వదేశవస్త్రము, మొదలైన విషయాలను స్పృశిస్తూ పోయారు.

''హరిహరీ నారాయణాది నారాయణా
కరుణించి మమ్మేలు కమలలోచనుడ
దేశసేవను జేయు దేశాభిమానులను
కావవే మాయంబ కనకదుర్గాంబా
దేశద్రోహులనెల్ల వాసిగను శిక్షించి
కావవే నీసుతుల కనకదుర్గాంబ''

ఈవిధంగా సాగిపోతుంది ఈ బయనీడి సుద్దులు.

1923 లోనే కంభంపాటి లక్ష్మీనరసింహ సోమయాజులుగారు ''స్వరాజ్య తత్త్వము'' అనే కీర్తనలపుస్తకం వ్రాశారు. అందులో ఎన్నదగిన పాట ''మాల లెవరు?'' అనేది.

''మాల మాలలని తూలనాడు టది చాల పాపమన్నా
దీనిచే భావి ఫలము సున్నా''

అని అంటరానితనాన్ని నిరసించారు.

హరిజన నాయకుడైన కుసుమ ధర్మన్నగారు 1923 లో వ్రాసిన 'స్వరాజ్య మిదుగో' అన్న కీర్తనలో పంచమ సమస్యకు అధికప్రాధాన్యం ఇవ్వాలన్నారు. రాజకీయ ఆందోళనలు, ఉపవాసాలు వృధా. జాతిసమైక్యం కావాలంటే ముందుగా మాల మాదిగల సంరక్షణ అవసరమని భావించారు. ఈసమస్య తీరనిదే స్వరాజ్యం అనవసరం అన్నంతవరకూ పోయారు. గరిమెళ్ళవారు 'మాకొద్దీ తెల్ల దొరతనము' అంటే ధర్మన్నగారు__

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"యాకొద్దీ నల్ల దొరతనము - దేవ
మాకొద్దీ నల్ల దొరతనము
మాకు పదిమందితోపాటు
పరువు గలుగకయున్న ॥మాకొద్దీ॥ అంటారు.

గరిమెళ్ళవారి 'దండాలండోయ్' బాణీలోనే ధర్మన్నగారు - (గరిమెళ్ళ పాట అనుబంధంలో చూడవచ్చు.)

"దండాలండోయ్ బాబు దండాలండోయ్
మేముండ లేమండోయ్
సంతలోను పుంతలోను చెప్పలేని అంటు బాబు
సంతసముగ తిరుగబోతె సావ గొడతరండి బాబు
అంటరాదటంచు మమ్ము అణగద్రొక్కినారు బాబు
ఆఫ్రికాలో కెళితె వీరె అంటరానివారు బాబు"

అని అగ్రజాతులవారిని గేలిచేశారు. స్వజాతీయుల దౌష్ట్యానికి కవిహృదయం కలతబారింది. ఆ కలత ఈయన కవిత్వానికి ప్రాణం

సింహపురినుండి స్వరాజ్యశంఖం పూరించి ఉత్తమమైన పాటలు, కీర్తనలు వ్రాసినవారిలో నెల్లూరు వేంకటరామా నాయుడుగారు ప్రముఖులు. ఆయన వ్రాసిన 'సింహపురి స్వరాజ్యశంఖము' అనే సంకలనంలో ప్రబోధాత్మకాలయిన కీర్తనలు చాలా ఉన్నాయి. ప్రభుత్వం 1930 లో గాంధీగారిని నిర్బంధించిన సమయంలో "ఏడనున్నాడో భద్రాద్రిరాము డేడనున్నాడో" అనే భజనకీర్తన మెట్టులో వేంకట్రామా నాయుడుగారు వ్రాసిన—

"ఏడనున్నాడో శ్రీ గాంధిదేవు డేడనున్నాడో
ఏడనున్నాడో ? ఆ జాడ తెలియుగరాదు
నాడు కెయిరా ప్రజల - కీడుబాపిన తండ్రి ॥ఏడ॥

అనేకీర్తన నెల్లూరు మండలంలోనే కాక ఆంధ్రదేశం మొత్తంలో బహుప్రచారం పొందింది.

"రావె ? రావె నల్ల తుమ్మెదా !" అను కోలాటపు మెట్టులో వ్రాసిన "రావె రావె నల్ల తుమ్మెదా। ఇంక జాగేలజేసేవు తుమ్మెదా। నీవాడ నొరులున్నారు తుమ్మెదా। వచ్చి పారిపోదోలవే తుమ్మెదా" అనేకీర్తనకూడా విలువయింది. విదేశివస్త్ర బహి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ష్కారంమీద దాదాపు ఏడెనిమిది కీర్తనలు వ్రాశారు. పెట్టరే రాటము బెట్టరే; స్వరాజ్యం, స్వారాజ్యం; గుడ్డలోయమ్మ గుడ్డలో శుద్ధ స్వదేశీగుడ్డలో; నాతల్లి రాటమా; వడుకు వడుకు కదుర, కట్టకుమా సీమబట్ట, సీమగుడ్డలు కొనకురా, మాల మాదిగ వారమండి మొదలైన కీర్తనలువ్రాసి ఉద్యమప్రచారానికి బృహత్తరమైన సేవచేశారు.

దేశానికి రైతు వెన్నెముక. ఆ వెన్నెముక బలహీనమైతే దేశాభ్యుదయం లేదు. కొనరాజు రాఘవయ్యగారు రైతుప్రజల్ని మేల్కొల్పాలని యత్నించి 1931లో కడగండ్లు' అనేపేరుతో పాటల సంకలగ్రంథాన్ని ప్రచురించారు.

పన్నులకే సరిపోని పంటలతో సతమతమయ్యే రైతుకు మిగిలేవి కడగండ్లే. ఎంతశిస్తు చెల్లించినా, ప్రభుత్వం గ్రామాల్లో నీటివసతులుగాని. బడులు, బాటలు, వైద్యసహాయాలుగాని సమకూర్చదు. అటువంటి కంటకప్రాయమైన పరప్రభుత్వం నశించి స్వరాజ్యం ప్రాప్తిస్తేనేగాని రైతులబాధలు తీరవని రాఘవయ్యగారి విశ్వాసం. తత్ఫలితమే ఈ కావ్యం. కేవల ప్రచారాని కుద్దిష్టమైనవైనా సాహిత్యపు విలువలను కూడా సంతరించుకున్న పాటలివి. పల్లె పల్లెలకు ఎగబ్రాకిన పాటలు.

"నిద్ర మేల్కొనర తమ్ముడా - గాఢనిద్ర మేల్కొనరా తమ్ముడా
నిద్రమేల్కొని భద్రపడర - ఓ జమీందారు రైతు తమ్ముడా
కారు చీకటులు విచ్చెరా - మంచు
కణములన్ని యింకిపోయెరా - తూర్పు
కనుమలోన నదె చూడరా - స్వా
తంత్ర్య భానుడుదయించెరా" ॥నిద్ర॥

"రాఘవయ్యగారు రచించిన గీతములు జమీందారీ రైతులను వారిని నిద్రావస్థ నుండి మేలుకొల్పుటకు దగియున్నవి"[1] అవి దేశోద్ధారకులే మెచ్చుకున్నారు.

రైతుల్ని ప్రబోధించడాని కుద్దేశించినవాటిలో 'రైతుభజనావళి'[2] అన్న సంకలనంకూడా చాలా ప్రశస్తమైంది. ఇందులో శ్రీ కెట్టిపల్లి వెంకటరత్నం. గిరిరాజు రామారావు గారలు వ్రాసిన—

"అగునా జీవాలు
సాగునా లోకాలు
రాజుగా మనమెంచి
రైతు జూడకపోతె

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

దేశాలు తల లెత్తునా
దాస్యపున్
పాశాలు తా వీడునా''

అనేపాట ఆరోజుల్లో ప్రతి ఒక్కరినోటా వినిపించేదట. కాజ రాధాకృష్ణశాస్త్రి, పురిటి సూర్యనారాయణరావుగార్లు వ్రాసిన ''ఊరుకుంటావేలనో రైతురాజా, ఎలు గెత్తి నీహక్కు లెరిగింపలేవా ?.' అనేపాట, గరిమెళ్ళ సత్యనారాయణ రచించిన ''అన్యాయకాలంబు దాపురించిందిపుడు, అందరము మేలుకోవాలండి'' అనేపాట, నెల్లూరి వేంకట్రామా నాయుడుగారు వ్రాసిన ''మాకొద్దీ జమీందార్ల పొందు'' అనే పాట, పెద్దిరెడ్డి తిమ్మారెడ్డిగారు వ్రాసిన ''కర్షకులారా ! రండు రండిక నిరాదరులము కామింక మీదటను'' అనే రైతుదండు ప్రబోధగేయము, ఈ సంకలనంలో ముఖ్య మైనవి. రైతుకు సత్తాను నిచ్చేవి. ఇవన్నీ 'జమీన్‌రైతు' ఉద్యమ ప్రభావితాలు. 1935 తర్వాత వ్రాసినవై వుండొచ్చు.

గరిమెళ్ళ సత్యనారాయణగారి 'హరిజనుల పాటలు' (18-2-1923) గుణగరిష్ఠ మైనవి. గాంధిగారి ఉపవాస ప్రారంభ ఫలితంగా 1933 లో అస్పృశ్యతా నివారణో ద్యమం తారస్థాయి నందుకున్నది. సంస్కారవంతుల్లో చురుకుదనం హెచ్చింది. సనాతనుల్లో పట్టుదల కొంచెం సడలజొచ్చింది. కవి, తానే హరిజనుడుగా తనవారి నుద్బోధించినట్లు—

''హరిజనులము మనము - దుఃఖము లనుభవించమికను
సరిసమముగ తక్కిన జాతులతో - సంస్తుతి నందుదము
స్నానములాడుదము దేహము - స్వచ్ఛము చేయుదము
భయమును మానుదము దేశ - భక్తిని పూనుదము'' అన్నారు.

ఆత్మవిశ్వాసం పెంచి అంత్యజుల అంతస్థు పెంచడానికిగాను సత్యనారాయణ గారు—

''హిందూసంఘమురా మనది - యెవ్వరు కాదనురా
సందేహించినవాడే వేరొక - సంఘం బై చెడురా ॥హిం॥
రామచరితమనదీ - దాని రచయిత మనవాడు
భారతమ్ము మనది - ధర్మవ్యాధుడు మనవాడు ॥హిం॥
వల్లీ మనసిల్ల - మనకు అల్లుడు మురుగయ్య''

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అనేకీర్తన వ్రాశారు. ఈరచన మంగిపూడివారి 'నిరుద్ధ భారత' కావ్యాన్ని తల పింపజేస్తుంది. తనపై తానే న్యూనతాభావాన్ని ఆపాదించుకొనక సంఘంతో సమరస భావం ఏర్పఱచుకున్నప్పుడే హరిజనులకు సజాతీయులలో మర్యాద అని ఉద్బోధించారు.

నూకల సుబ్బారావు గుప్త 1939 లో వ్రాపిన "దసరా గాంధీ కోలాటకీర్తనలు" పండగలు పబ్బాలలో పదిమందిచేత పాడబడేవి. వీరు పేరాల వాస్తవ్యులు గనుక ఉద్యమంలో ప్రత్యక్షసంబంధం ఉండిఉంటుంది. గాంధీగారి ఇద్దరు ఉద్యమాన్ని ప్రత్యక్షంగ సమన్వయంగా, చమత్కారంగా చెప్పారు సుబ్బారావు గారు.

"రాటము త్రిప్పుట మానకుడని నా
రాముం డితడండి
రాటమె చక్రం బైనదండి
ఏకే శంఖం బైనదండి
కదురే గదయని నమ్మండి
గాంధే విష్ణని కొలువండి"

ఈనాటికిది హాస్యాస్పదంగా కనుపించినా ఆనాటివారి విశ్వాసమే అది.

ఈయనే 'మహాత్మ ఏసునంటి' అనేకీర్తనల సంకలనంకూడా ప్రచురించారు. అందులో—

"ఏమనంటి ఏమనంటీవి నిన్ను నేను
స్వామివని యంటీని గాని"

అని గాంధీని స్మరించారు. మహాత్ముని చర్యలన్నింటినీ ఇదేరీతిలో వ్రాసుకుంటూ పోతారు

రంగసామి అనే ఆయన రచించిన 'మాలశుద్ధి' (1940) అనే కీర్తనల పుస్తకంలో అస్పృశ్యతా నివారణోద్యమప్రభావం అమితంగా కనుపిస్తుంది. కవిలో ఆత్మశోధన అపరిమితంగా వుంది. అందుచేతనే పీఠికలో - "మన దౌర్బల్యమే మన బానిసత్వానికి ముఖ్యకారణము.... మనలో నుండే దుర్గుణాలన్నిటిని నాశనం చేయాలి. కండ్లుతెరిచి మనమూ భగవంతుని బిడ్డలమే అని గుర్తించాలి. అప్పుడు మనకి నిజమైన బలం, ధర్మబలం వస్తుంది. నిరంకుశత్వం తలవంచుకుంటుంది. మన బానిసత్వం బాసిపోతుంది" అని వచించారు. అందుకే హరిజనులకు మేలుకొలుపులు పాడారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"మేలుకొనుమీ ఆది ఆంధ్రుడ
మేలుకొనుమీ మహనాటివాడ
మేలుకొనుమీ వాల్మీకి వంశపు వీరపుత్రుండా" అని ఊరుకొనక —
మానుకొండి - మేలుకొండోయ్, జనులార!
మాంసంబు కల్లు మానండి
....
చచ్చిపోయిన గొడ్ల నిక తినుట మానండి
మాంసతోరణములు మన యిండ్ల కొద్దండి"

అని నిజాయితీని ప్రదర్శించారు. ఎద్దెతనం మానితేనేగాని దొడ్డజాతిగా నిలువ లేరని ప్రబోధించినట్లయింది.

బాలకవి దంటు వీరరాఘవయ్యగారు 'క్విట్ ఇండియా' ఉద్యమ సమయంలో "స్వరాజ్యమోక్షము" అనే కీర్తనలు వ్రాశారు. "స్వరాజ్యమోక్ష చరితము విన్నను చను పాపములెల్ల" అవి కావ్యశ్రవణ ఫలంకూడా చెప్పారు భరతవాక్యంలో —

కోమండూరు పార్థసారథి అయ్యంగారు గొప్ప దేశభక్తులు. వారి "కాంగ్రెసు ప్రచార పాటలు" 1947 లో ప్రచురింపబడినా అవి అంతకుముందు చాలాకాలంనుంచే ప్రచారంలో ఉన్నాయి. 'కాంగ్రెసు మహోద్యమము, కల్లు సారాయి మానటము' యీ పాటల ప్రచారము ద్వారా ప్రజ్వలింపచేయబడి, జనమును విశేషించి ఆకర్షించిన వనుట నిజమే. ఇందులో స్త్రీలకు అనుకూలించే పాటలూ ఉన్నాయి. సుబ్రహ్మణ్య భారతి గేయాల అనువాదాలు కొన్ని ఉన్నవి. గాంధిస్తుతి, జండాపాట, కల్లుసారాయి పాటలు, విదేశ వస్త్రదహనం, రాట్నపుపాటలు, దేశసేవ మున్నగు కీర్తనలు చోటు చేసికొన్నాయి. జనసందోహని కందికలో ఉండే రచన.

"కల్లమ్మోరా - సారాయమ్మా! మీ
కాళ్ళకింక బుద్ధిసెప్పి - కదలి పొండమ్మా
సల్లంగున్న సంసారాన్ని గుల్ల జేస్తిరే; ఇక
నెల్లిపొండి సాలునమ్మ సాగరంలోకి"

'రాట్నప్రచారము' అనేపాట బహుళ వ్యాప్తి నందింది.

"పీకులు కావలెనా దాస్యపు - మోకులు కావలెనా
లోకులతో సరితూగుచు నిచ్చలు - వ్యాకులతను విడనాడి భజించుట

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కదురులు కావలెనా కొరడా - బెదురులె కావలెనా
అదరక బెదరక నలజడి నొందక
కుదురుగ స్వరాజ్యంబును పొందుటకు'' ॥ఏకులు॥

రెండవ ప్రపంచయుద్ధంలో జాతీయులు పాల్గొనవలెనా లేదా అన్న మీమాంస వచ్చినప్పుడు—

''అమ్మమ్మ యీ తెల్లమొకాల్ని - నమ్మి యుద్ధంలో చొరబడకండి
గాంధిదేవు డాజ్ఞలేనిదె - గడ్డిపోచకూడా పోదు''

అని మహాత్మునిమీద ఉన్న అపారగౌరవాన్ని సూచించారు.

ఈ సంకలనంలోని ప్రతిపాటా నెల్లూరి మండలీయులనోట చోటు చేసుకున్నదే. పల్లెల్లో, పట్టణాల్లో, ఊరేగింపుల్లో, ఉత్సవాల్లో పొంగులువారిందే.

ఇంతవరకు సంకలనాలరూపంలో వచ్చిన కీర్తనలు, పదాలు, భజనపాటలు మొదలైన వానినిగురించి చెప్పుకున్నాం. ప్రచారోద్దిష్టమైన ఇవి చాల పత్రికలలోకూడ ప్రచురింపబడ్డాయి. వాటిని సమీక్షించడం ప్రస్తుత కర్తవ్యం.

నండూరి బంగారయ్యగారి ''స్వమూళ్వాస గీతిక'' అనే లాలిపాటలో ఒక తల్లి బిడ్డ నిలా ఓదారుస్తుంది :

''ఏడవకురా - బాబు యేడవకు తండ్రి
యేడిస్తె నిన్నెవ్వ రెత్తుకుంటారు
మాతృదేశార్థమై మమ్మెల్ల వీడి
నీ తండ్రి చెఱసాల నిలచి యున్నాడు''[7]

ఉగ్గుపాలతోనే స్వాతంత్ర్యభావాన్ని నూరిపోయాలన్న ప్రబోధం కనుపిస్తుంది ఇందులో. మనసు దిటవు పరచుకొన్న మాతృమూర్తి మాటల్లోని త్యాగం గుర్తించదగింది. ''భావి భారతీయులయొక్క భావి భాగ్యంబు. నీచేత నున్నవి నా చిన్న బాబు'' అని వసవల్చు చిన్నిపాప పాలబుగ్గల్లో భావిభారత సౌభాగ్యాన్ని చూచుకొన్నదా తల్లి.

అసహాయోద్యమాన్ని కల్పతరువుగా భావించి ఎన్. రామమూర్తిగారు 'మహాత్మాగాంధీ సందేశములు' అనేపాటలో ఉద్యమంలో చేరకపోతే 'కల్పతరువును గొట్టినట్లే సుండి చూడగ'[8] అని హెచ్చరిస్తారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కృష్ణాపత్రికలో (1925 సెప్టెంబరు 25) కనుపించే దసరాపద్యాలు పంచముల దీనస్థితిని నిసర్గంగా ప్రతిబింబిస్తున్నాయి. అగ్రజాతుల అహంకారాన్ని, దోపిడీ తనాన్ని,

"మా నెత్రువాకలో స్నానమ్ములాడి
మా కంటినీటిలో మారాకు దొడిగి
కడుపులో నీళ్ళంత కదలకుండగను
హాయిగా నిద్రించు"

చున్నారన్నమాటల్లో వ్యక్తం చేస్తారు. ఆవేశం అంచులుదాటి అస్పృశ్యుల నిస్పృహ అనే అగ్నిపర్వతం బ్రద్దలయ్యేరోజు దగ్గర కొస్తుందని—

"మా ఘోర కష్టాలనుండి
క్రుంగిపోయిన నేత్ర కుహరాలనుండి
— — —
కుమిలిపోయిన గుండె గూడులనుండి
— — —
యొకసారిగా మండి యుద్వేత్తుగాగ
సమయ సంవర్తి దంష్ట్రాగ్రాగ జనిత
ప్రళయానలజ్వాల భగభగమనుచు
నేమిచేయునో లోకమెల్ల నేమౌనా
యోచించిచూడు"

దని ఆర్తుల విప్లవ మహావర్తములకు మహత్తరరూపకల్పన చేశారు.

గరిమెళ్ళ సోమన్నగారి 'మా జన్మభూమి' అనే దసరాకీర్తన పల్లె జనానికి జాతీయ భావాలను అందికలోకి తెచ్చేది.

ఉన్నవ లక్ష్మీనారాయణగారి 'బసవగీతి' హరిజనోద్ధరణకు ప్రాణప్రతిష్ఠ చేసిన కీర్తన. పంచములను పంజరంలోనుండి విడిపించడానికి ఉపయుక్తమైంది.

"విడుదలో! విడుదలో! విడుదలో!
అందరును ఆంధ్రులో - అందరును ఆర్యులో
....

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మాలలకును మాదిగలకును
ఎరుకలేనాదులకును
ఆదిమాంధ్రులైన వారి
కందరికిని విడుదలో ॥విడుదలో॥
నీవు నేను నీళ్ళు నిప్పు
చెట్టు పుట్ట గట్టు మిట్ట
చేప జెల్ల దేవుడయితె
చెప్పరాని దెవడురో'' ॥విడుదలో॥[10]

ఇంకా సోమంచి సూర్యనారాయణశర్మగారి 'రాటపుగీతి' - ఏనుగు తమ్మిరాజు వ్రాసిన 'శ్రీ గాంధినామము' అనే కీర్తన - గిరికుమారగారి 'జయగీతము'[11] అనే పాట - శ్రీమతి దేశిరాజు భారతీదేవి రచించిన 'రాట్నపు నినాదము'[12] అనే పాట, పి. కమలాదేవిగారి 'ప్రబోధము'[13] అన్న మేలుకొలుపు పాట మొదలయినవెన్నో వినదగినవి ఉన్నవి.

సర్వసాధారణంగా కీర్తనలు వ్రాసిన ప్రతికవీ మంగళహారతి వ్రాసివుంటారు. కీర్తనలచివర మంగళహారతి వ్రాస్తేనేగాని రచన పూర్తయినట్లు భావించరు. మంగళ హారతిలో ఇష్టదైవస్తుతి ప్రధానం. కాని జాతీయోద్యమకాలాన వచ్చిన మంగళ హారతుల్లో కనుపించే దైవాలు, గాంధీ - భారతమాత లేక నాయకులు.

1908 లోనే ఒక అజ్ఞాతకవి 'జననీ నీకిదె మంగళం - హిందూదేశ జననీ నీకిదె మంగళం' అని మాతృభూమిని స్తుతించారు.

అదేవిధంగా 1921 లో చెరుకువాడ వెంకటరామయ్య, దామోజీపురపు వేంకట నరసింహారావుగార్లు—

''మాతా నీకిదె మంగళం - భారత భాగ్యమాతా నీకిదె మంగళం'' అని ప్రారంభించి—

''గాంధిని, అరవిందనాథుని, లాలా, లజపతిరాయని,
అలీ సోదర, నెహ్రూ, సి. ఆర్. దాస్, టాగూర్,
కేల్కార్, వెంకటప్పయ్య, ...కీర్తి మించనేలు తల్లి''

అని నాయకులందర్నీ రక్షించమంటారు. అంటే ఉద్యమాన్ని రక్షించమని ధ్వని.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కొండపల్లి జగన్నాథదాసుగారు 'మంగళహారతి'లో గాంధీని స్తుతిస్తూనే ఉద్యమతత్త్వము, ఐకమత్యము అన్నీ ప్రబోధించారు.

''జయమంగళం నిత్య శుభమంగళం
మంగళము శాంతునకు మంగళము దాంతునకు
మంగళము మన గాంధి మోహనదాసునకు
మంగళము దౌర్జన్య రహిత నిరాకరణము హిత
సూత్ర స్థాపనాచార్యునకును
మంగళము మహమ్మదీయ సోదర హిందూ
మనుజ సమ్మేళనా మహిమాఢ్యునకును.''

అనేది దాసుగారు వ్రాసిన మంగళహారతి.

కనుపర్తి వరలక్ష్మమ్మగారు వ్రాసిన 'మంగళహారతి' లో రాట్నప్రశంస ప్రధానం.

''రాజ్యలక్ష్మికి మంగళం
మా రాజ్యలక్ష్మికి మంగళం
పాల బోలిన నూలు నొసగే
భాగ్యలక్ష్మికి మంగళం''[14]

జారిపోయిన దేశగౌరవాన్ని చేరదీసేది కదురేనన్న నమ్మకం మంగళహారతిలో గోచరిస్తుంది. ఉద్యమప్రభావంవల్ల అసంఖ్యాకంగా మంగళహారతులుకూడా ఉద్భవించాయని తెలుస్తుంది.

ఉద్యమప్రభావంవల్ల ఎన్నో హరికథలు, బుర్రకథలూ వెలువడ్డాయి. ఈ రెండు ప్రక్రియలుకూడా ప్రచారానికి బహుళంగా ఉపకరిస్తాయి. ఆరోజుల్లో ఏ హరిదాసు ఏ కథ చెప్పినా ప్రారంభంలో జాతీయభావ సంబంధమైన పద్యాలే చదివేవాడు. దైవ స్తుతితోపాటు భారతమాతృస్తవంకూడా చేయవలసిందే. డాక్టరు నారాయణరెడ్డిగారు ''భారతఖండంబు చక్కని పాడియావు'' అన్న చిలకమర్తివారి పద్యం 'హరికథలలో దూరినది - ఆంధ్రుల జిహ్వాగ్రహాలపై తాండవించినది''[15] అన్నమాట గమనించదగింది. చిలకమర్తివారి పద్యమే కాదు, జాషువాగారి 'సగర, మాంధాతాది షట్చక్రవర్తుల అంకసీమల నిల్చినట్టి సాధ్వి' అన్న పద్యంకూడా హరిదాసుల పాలిటి ఆభరణమైంది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

1921 లోనే ముద్దా రామదాసుగారు ''గాంధీవిజయము'' 'బాలగంగాధర తిలక్ విజయము' అనే హరికథలు వ్రాశారు. ''ఇవి దేశాభిమానులకెల్ల అపరిమితానందమును గల్గించును; హరిదాసులీ గ్రంథమును పఠనీయ గ్రంథములుగా నెంచి చదివి జనులకు దేశీయాభిమానమును పురికొల్పుచు పెక్కుచోట్ల ప్రదర్శించుచు నీవిధంబున నైనను దేశసేవచేసి ఆనందించెదరుగాక'' అని ఆకాంక్షించారు. 'తిలక్ విజయము' ప్రారంభంలో సభావందనం చేస్తూ దాసుగారు

''సీ. అఖిల ప్రజాక్షేమమగు కార్యములకెల్ల
ధన మిచ్చుచున్న వాస్తవ్యులార
జాతీయ పద్యముల్ జాతీయ గీతముల్
మానుగ విను యజమానులార
దేశాభిమానులై దేశాభివృద్ధికై
కష్టపడుచు నున్న కాపులార
నా దేశసౌఖ్యమే నా సౌఖ్యమనునట్టి
సాధులౌ గృహమేధులార

పౌరుషంబున మెలగు సంసారులార
పెద్దవారల బూజించు పిల్లలార
పిల్లలకు మంచి మప్పు మాతల్లులార
వినుడు తిలకు చరితము మీ వీనులార''

అని దేశీయులందర్నీ సంబోధించి నాయకుల కథలు వినిపించి దేశభక్తిని ప్రేరేపింప యత్నించారు. ఇదేకాలంలో వెలువడిన 'స్వరాజ్య కోకిలము' అన్న మరో హరికథ, చెరకువాడ వెంకటరామయ్యగారి 'తిలకు హరికథ' చెప్పుకోదగినవి. రాను రాను నేతాజీ బోసుమీద గాంధీగారి మీదా హరికథలు చాలా వచ్చాయి.

హరికథకన్నా బుర్రకథ సామాన్యప్రజల్ని బాగా ఆకర్షిస్తుంది. ఇందులో కథ, రాజకీయం, చమత్కారం మూడూవుండి విభిన్నతత్త్వాలుగల శ్రోతలను అలరిస్తుంది. వైవిధ్యంవల్ల మనస్సు నాకట్టుకొనేశక్తి వుందని అర్థం. ఈ ప్రక్రియ ప్రచారానికి మంచి వేదిక. అందుచేతనే ఆధునికకాలంలో గూడ 'బుర్రకథ'కు గొప్ప ప్రాచుర్యం లభించింది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

జాతీయోద్యమానికి సంబంధించి (ఆంధ్రజాతీయోద్యమం మినహా) మిక్కిలి భగవంతరావుగారి 'ఆజాద్ హిందూ ఫౌజ్', అచ్చిరాజు శర్మగారి 'స్వతంత్ర పోరాటము', ప్రయాగ నరసింహశాస్త్రిగారి 'సుభాస్ చంద్రబోస్ వీరగాథ', జాస్తి వేంకట నరసయ్యగారి 'చలో ఢిల్లీ', గవ్వా మురహరిరెడ్డిగారి 'కాంగ్రెసు చరిత్ర', ద్వారపూడి పుత్రారెడ్డిగారి 'జైహింద్', 'బాపూజీ' అనేవి పేర్కొనదగినవి. ఈ ప్రక్రియా సంవిధానంలో చెప్పుకోదగినవారు సుంకర సత్యనారాయణ, నాజర్ ప్రభృతులు. ఈ పై చెప్పినవన్ని స్వాతంత్ర్యోద్యమకాలాన వచ్చినవని చెప్పలేము కాని ఉద్యమ ప్రభావంవల్ల వచ్చినవని మాత్రం చెప్పొచ్చు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తొమ్మిదవ ప్రకరణం; అనుబంధం

1. ఆంధ్ర సాహిత్య చరిత్ర సంగ్రహము: పుట. 213.
2. స్వరాజ్య నవనీతము - విజ్ఞప్తి - కేశవరపు కామరాజు, తాలూకా కాంగ్రెసు సంఘం, పెద్దాపురం.
3. చిల్లరిగె శ్రీనివాసరావు: విషవృక్షము.
4. కాశిరాజు రాఘవయ్య : కడగండ్లు - పీఠిక, కాశీనాధుని నాగేశ్వరరావు పంతులుగారు.
5. ఆంధ్ర రాష్ట్రీ రైతు సంఘం ప్రచురణ.
6. కాంగ్రెసు ప్రచార పాటలు - విజ్ఞప్తి - కోమండూరి పార్థసారథి అయ్యంగారు.
7. ఆంధ్రపత్రిక, 1922 ఉగాది, పు. 206.
8. ఆంధ్రపత్రిక, ఉగాది, 1923, పు. 242.
9. భారతి, 1929, అక్టోబరు.
10. భారతి, 1931, జులై.
11. కృష్ణాపత్రిక, 1929, ఏప్రిల్, 13.
12. గృహలక్ష్మి, 1932, సెప్టెంబరు.
13. గృహలక్ష్మి, 1937, ఏప్రిల్.
14. గృహలక్ష్మి, 1939, అక్టోబరు
15. ఆధునికాంధ్ర కవిత్వము, పు, 378.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పదవ ప్రకరణం

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

10. ఆంధ్ర జాతీయోద్యమం - రాష్ట్రస్థాపన

భారత జాతీయోద్యమంతోపాటు ఆంధ్రుల్లో ఒక ఉపజాతీయ భావం వృద్ధికా జొచ్చింది. సమగ్ర భారతజాతి స్వరూపానికి క్షతి కలుగనట్లుగా తమ ప్రత్యేక వ్యక్తిత్వాన్ని నిలబెట్టుకోడానికి, తమ సర్వతోముఖాభివృద్ధికి కావలసిన సాధనసంపత్తిని సమకూర్చుకోడానికి భాషాప్రాతిపదికపై ప్రత్యేకాంధ్ర రాష్ట్రనిర్మాణానికి ఆంధ్రులు సాగించిన ఉద్యమమే 'ఆంధ్రజాతీయోద్యమం'. ఆంధ్రప్రజల సర్వతోముఖమైన అభ్యున్నతికి ప్రత్యేకరాష్ట్రం అవసరమని భావింపబడింది. అందుచేతనే ఆంధ్రనాయకులు ఒకవైపు భారతస్వాతంత్ర్యోద్యమాన్ని సాగిస్తూ, మరొకవైపు ఆంధ్రరాష్ట్రోద్యమానికి పునాదులు వేసుకుంటూ వచ్చారు. తెలుగుప్రాంతాలన్నింటినీ ఒక్క రాష్ట్రంగా ఏర్పరచాలన్నదే ఈ ఉద్యమంయొక్క ప్రధానలక్ష్యం. ఈ రాష్ట్రోద్యమం ఆంధ్రుల్లో తమ జాతిమీద, దేశంమీద ఎనలేని అభిమానాన్ని కల్గించింది. ఈ ఆంధ్ర జాతీయాభిమానం రాజకీయంగా పరిణతి చెంది ఫలించినవిధానాన్ని పరిశీలించి తర్వాత ఈ అభిమానం ఆధునికాంధ్ర కవిత్వంలో ఏవిధంగా చోటు చేసికొన్నదో తెలుసుకుందాం.

1903-1904 ప్రాంతంలోనే గుంటూరులో యువజన సాహితి సమితి స్థాపింపబడ్డది. ఆ సమితి కేవలం సారస్వతవిషయాలకే కాక సాంఘిక, రాజకీయ విషయాలకుకూడా చర్చావేదిక అయింది. ఆంధ్రులకు అధికారపదవుల్లోను, ప్రభుత్వఉద్యోగాల్లోను సముచిత ప్రాతినిధ్యం లేదనే అసంతృప్తి ఆనాడు వ్యాపించినది. ఈ అసంతృప్తే ఆంధ్రులకు ప్రత్యేకరాష్ట్రం అవసరం అన్న అభిప్రాయానికి దోహదం చేసింది.

1907-1908 లో బందరులో నిజాం ఆంధ్రులతోకూడిన ఆంధ్రమహాసభ జరిగింది. అందులో నిజాం ఆంధ్రులు - బ్రిటిష్ ప్రాంతంలోని ఆంధ్రులు కలిపి ప్రత్యేకరాష్ట్రంకోసం కృషి చేయవలసిన అవసరం గుర్తింపబడింది. ఈ సభలోనే విశాలాంధ్ర దృక్పథానికి బీజం నాటినట్లయింది. ఉన్నవ లక్ష్మీనారాయణ పంతులుగారు, జొన్నవిత్తుల గురునాథంగారు కలిసి 1911 లో ఒక ఆంధ్రదేశపటం తయారుచేసి అందులో అప్పటి మద్రాసు రాష్ట్రంలోని ఆంధ్రమండలాలనే కాక హైదరాబాదు, మైసూరు, బీరారు, మధ్యరాష్ట్రాలు, ఒరిస్సాలలోని తెలుగుజిల్లాలనుకూడా చేర్చినారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

1912 నాటికి ఆంధ్రనాయకు లనేకురిలో ప్రత్యేకరాష్ట్ర నిర్మాణ మత్యావశ్యక మనే అభిప్రాయం గాఢంగా ఏర్పడింది. కాశీనాధుని నాగేశ్వరావు పంతులుగారు 1912 ఆంధ్రపత్రిక సంవత్సరాది సంచికలో—

"తరుణ మాసన్నమయినప్పుడు చెన్నపురి రాష్ట్రములోని ఆంధ్రమండలం బులు ప్రత్యేకరాష్ట్రముగ నేర్పాటుచేయుట ముఖ్యమని దోచుచున్నది. ఈ రాష్ట్ర నిర్మాణమువలన నాంధ్రదేశములో నొక ముఖ్యపట్టణ మేర్పడగలదు. అది భాషాభి వృద్ధికిని, దేశాభివృద్ధికిని, వాణిజ్యాభివృద్ధికిని నిలయము కాగలదు. తీక్ష్ణ స్పర్ధవలన నింతవరకాంధ్రులు వెనుకబడి యుండుటకు గల కారణ మంతరించగలదు. జాతీ యైక్యము నభిలషించు నీకాలములో ప్రత్యేక జాతీయరాష్ట్ర నిర్మాణము హానికరమని కొందర నవచ్చును. కాని ఈ యూహలో సత్యము లేదు" అని ప్రత్యేకరాష్ట్ర వాంఛ లోని అంతర తత్త్వాన్ని విశదం చేశారు.

1912 లో గోదావరి, కృష్ణ, గుంటూరు మండలాల సమిష్టిసభ నిడదవోలులో జరిగింది. ఈ సభకు ఆంధ్రదేశంలోని ప్రముఖులు చాలమంది హాజరైనారు. ఒకే భాష, ఒకే సంస్కృతి, ఒకే చరిత్ర కలిగిన ఆంధ్రులంతా ఒకే రాష్ట్రంలో జీవించా లనేభావం ఆనాటి యువకులలో కల్గింది. తదనుగుణంగా ఈ సభలో ఒక తీర్మానాన్ని ప్రవేశపెట్టా లనుకున్నారు. కాని అది విషయ నిర్ణయసభలో ముందుగా చర్చించబడ లేదనేకారణంతో మహాసభలో చర్చకు రాలేదు. కాని మొత్తంమీద ఆంధ్రోద్య మాన్నిగురించి ఆలోచించి కార్యక్రమాన్ని నిర్ణయించడానికి, ఏటేటా ఆంధ్రమహా సభ ఒకటి జరగడం వాంఛనీయమని ఆ సభ నిశ్చయించింది. ఈవిషయమై ప్రచారం చేసేందుకు కొండా వెంకటప్పయ్యగారు దీక్ష పూనారు.

ఈ ప్రచారఫలితంగా 1913 లో బాపట్లలో ప్రథమాంధ్ర మహాసభ బయ్యా నరసింహేశ్వర శర్మగారి అధ్యక్షతన జరిగింది. అదిమొదలు కొండా వెంకటప్పయ్య పంతులు, పట్టాభి సీతారామయ్య, ముట్నూరి కృష్ణారావు, వల్లూరి సూర్యనారాయణ గార్లు ప్రచారసంఘంగా ఏర్పడి ప్రత్యేక రాష్ట్రస్థాపనకొరకు ప్రచారం చేయ నారం భించారు.

1915 సంవత్సరాన కాకినాడలో జరిగిన ఆంధ్రమహాసభ ప్రత్యేకాంధ్రరాష్ట్ర నిర్మాణ తీర్మానాన్ని ఆమోదించింది. క్రమంగా ఆంధ్రదేశంలో రాష్ట్రోద్యమం బలం పుంజుకుంది. అప్పటినుండి ఆంధ్రదేశంలో జరిగే సారస్వత సమావేశాల్లోను,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గ్రంథాలయ సభల్లోను, సాంస్కృతిక పరిషత్తుల్లోను ప్రత్యేకరాష్ట్రాన్ని బలపరిచే తీర్మానాలు చేయడం పరిపాటయింది.

1919 సంవత్సరం రాజ్యాంగచట్టంలో ప్రజాప్రతినిధుల అంగీకారంతో భాషా ప్రయుక్త రాష్ట్రనిర్మాణం చేయవచ్చునని నిర్ణయింపబడింది. ఇది నిర్ణయమేగాని కార్యరూపం పొందలేదు. 1921 తర్వాత రెండు మూడు పర్యాయాలు మద్రాసు శాసనసభలో ఆంధ్రరాష్ట్రనిర్మాణాని కనుకూలంగా తీర్మానాలు చేయబడ్డవి. అయినా 1935 లో కొత్త రాజ్యాంగసంస్కరణలు చేసినప్పుడు సింధు, ఒరిస్సా పరగణాలను ప్రత్యేకరాష్ట్రాలుగా నిర్మించడం బరిగిందేగాని ఆంధ్రరాష్ట్ర ప్రసక్తి మాత్రం రాలేదు.

స్వాతంత్ర్యోద్యమాన్ని ఉధృతపరచి సంపూర్ణ స్వరాజ్యసంపాదనలోనే శక్తిని కేంద్రీకరించినందువల్ల ఆంధ్రనాయకులు భాషాప్రయుక్త రాష్ట్రవాంఛను కొంచెం వెనక్కు నెట్టవలసివచ్చింది. బానిసత్వంపోయి స్వరాజ్యం ప్రాప్తిస్తే రాష్ట్రవాంఛ దానంతట అదే ఈడేరుతుందని భావించారు. అంతలోనే 1939 లో రెండవ ప్రపంచ సంగ్రామం ప్రారంభమయింది. మద్రాసులో కాంగ్రెసు మంత్రివర్గం రాజీనామా చేసింది. యుద్ధం ముగిసి దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించేటంతవరకూ ప్రత్యేకాంధ్ర రాష్ట్ర నిర్మాణం సాధ్యంకానిపని అయింది.

స్వాతంత్ర్యం ప్రాప్త్యనంతరం ఆంధ్రరాష్ట్ర నిర్మాణసమస్య మరలా ముందుకొచ్చింది. రాజ్యాంగ నిర్మాణసభ (Constituent Assembly) భాషారాష్ట్ర నిర్మాణ విచారణకు 'ధార్ కమిషన్' అనే ఒక విచారణసంఘాన్ని నియమించింది. ఈ సంఘం సమస్యలన్నిటినీ విచారించి అప్పటి పరిస్థితుల్లో భాషారాష్ట్రాలు భారత జాతీయైక్యతకు గొడ్డలిపెట్టు కాగలదని తీర్పు ఇచ్చింది. ధార్ కమిషన్ నివేదికతో ఆంధ్రులకు అసంతృప్తి అధికమైంది. కేంద్రనాయకులు ఈ విషమపరిస్థితి నవగాహన చేసికొన్నారు. అందుచేత ఈ విషయాన్ని పునరాలోచన చేయవలసిందిగా కాంగ్రెసు కార్యవర్గం ఒక సంఘాన్ని (జె. వి. పి.) నెహ్రూ, పటేల్, పట్టాభి సభ్యులుగా నియమించింది. ఈ సంఘం 1949 ఏప్రిల్ నెలలో తమ నివేదికను పూర్తి చేసింది. ఈ 'జె. వి. పి. రిపోర్టు' అప్పటి పరిస్థితుల్లో భాషారాష్ట్ర నిర్మాణం శ్రేయస్కరం కాదని, కాని మద్రాసునగరం వదలుకుంటే నిర్వివాదాలైన ఆంధ్రప్రాంతాలను కలిపి ఆంధ్రరాష్ట్రనిర్మాణం చేయవచ్చని ఒక తీర్పు ఇచ్చింది. మద్రాసు నగరాన్ని వదలుకోవడం ఇష్టం లేనందువల్ల మరలా ఆంధ్రరాష్ట్రనిర్మాణం వాయిదా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పడింది. 1950 జనవరి 26 వ తేదీ ఆంధ్రరాష్ట్రనిర్మాణం తప్పదని భావించిన ఆంధ్రులకు నిర్వేదనమే ఎదురైంది.

ఆంధ్రరాష్ట్రసిద్ధికి మార్గాంతరం లేదని 1951 లో స్వామి సీతారాం (గొల్లపూడి సీతారామశాస్త్రి) నిరసనవ్రతం పూనారు. 38 రోజుల నిరాహారదీక్ష తర్వాత ఆచార్య వినోబా భావే సలహాతో వ్రత విరమణ చేశారు.

1952 అక్టోబరు 10 వ తేదీ పొట్టి శ్రీరాములుగారు ఆంధ్రరాష్ట్ర సిద్ధికోసం అమరణ నిరాహారదీక్ష కుపక్రమించి 58 రోజులు నిరాహారులై ప్రాణత్యాగం చేశారు. శ్రీరాములుగారి ఆత్మబలితో ఆంధ్రదేశం ఆగ్రహావేశంతో ఉడికిపోయింది. 1942 ఆగస్టు విప్లవం భారతదేశాన్ని ఎలా ఊపిందో ఈసమయంకూడా అలానే ఊపింది. హర్తాళలు, సమ్మెలు, విధ్వంసకచర్యలు, లాటీచార్జీలు, కాల్పులు, మరణాలు వీటితో వాతావరణమంతా అల్లకల్లోలమయింది. నిర్వివాదప్రాంతాలతో రాష్ట్రనిర్మాణం వెంటనే జరుగుతుందని కేంద్రప్రభుత్వం ప్రకటించింది.

నిర్మాణసంబంధమైన సమస్యల పరిష్కారానికి న్యాయమూర్తి వాంఛూను, బళ్ళారి సమస్య పరిష్కారానికి న్యాయమూర్తి మిశ్రాను నియమించారు. నాల్గు దశాబ్దాలకాలం జరిగిన ఆంధ్రజాతియోద్యమం, అమరజీవి ప్రాణత్యాగంతో ఫలించింది. 1953 అక్టోబరు 15 వ తారీఖున కర్నూలు రాజధానిగా ఆంధ్రరాష్ట్రం ఏర్పడింది. కాని విశాలాంధ్ర మాత్రం సిద్ధించలేదు.

10-1 ఆంధ్రాభిమాన కవిత్వం

బానిసత్వంలో క్రుగ్గి పురోగమన లక్షణాన్ని కోల్పోయిన ఆంధ్రజాతి మహత్తర స్వాతంత్ర్యోద్యమఫలితంగా చైతన్యవంతమయింది. ఇక ఆంధ్రోద్యమ ఫలితంగా ఆంధ్రజాతి తన సంస్కృతిని, తన జాతిని, తన దేశాన్ని, తన భాషను అపరిమితంగా అభిమానించడం ప్రారంభించింది.

వ్యక్తి స్వేచ్ఛ, సమానత్వం, ప్రజాస్వామ్యంపట్ల సుముఖత, సంప్రదాయాలపట్ల, ఆచారాలపట్ల నిరసన ప్రబలి ప్రపంచం ఒక మహత్తరవిప్లవాన్ని అహ్వానించేటప్పుడు గూట్లో కూర్చుని చీకట్లను ప్రేమిస్తూ ఇది నాది అనుకోవడం దురభిమానమే కావచ్చు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"నాదు జాతి నా దేశము నాదు భాష
అను అహంకార దర్శన మందు మాంధ్ర" (ఆంధ్రావళి, రాయప్రోలు)

అని ప్రబోధించడం ప్రలోభమూ కావచ్చు. కాని నిద్రాణమైవున్న జాతికి మత్తు వదిలించడానికి, తన్మూలంగా జాతిప్రగతికి ఒక్కొక్కసారి ఈ అహంకార కంట కాస్త్రాలే ప్రయోగించక తప్పదు. జాత్యభిమానం లేకుండా ఏజాతీ పురోగమించదు. నీవింతవాడవు అని గుర్తు చేస్తేనేగాని సటలు విదిలించుకొని కండ్లు నులుముకొని కార్యశూరుడు కాడు. ఇట్టి ప్రబోధం ప్రతిజాతికీ తప్పనిసరి అవుతుంది. కాబట్టి అగత్యం ఏర్పడినప్పుడు జాత్యహంకారం తప్పు కాదేమోనని అనిపిస్తుంది.

ఈ 'అహంకార దర్శనం' తో తెలుగు కవులకు తమ పూర్వచరిత్రలు, పూర్వ వీరులు, వారు సాధించిన విజయాలు సంతరించుకొన్న వైభవాలు స్మృతిపథంలో చోటు చేసికొన్నాయి. వర్తమానయుగంలో జరిగే సాంఘిక పరిణామాలూ కవుల కన్నుల్లో మెదిలాయి. వంగదేశంలో, బీహారులో ఉవ్వెత్తుగా లేచిన భాషాసంబంధ మైన ఉద్యమాలు తెలుగు కవుల్ని ప్రోత్సహించాయి.

ఆంధ్రదేశంలో వీరేశలింగం పంతులుగారు సాగించిన సంఘసంస్కరణో ద్యమాలేకాక, గ్రంథాలయోద్యమాలు, మహత్తరంగాసాగిన ఆంధ్రరాష్ట్రోద్యమం కవుల్ని కదిలించాయి. వీటన్నిటి సమష్టిప్రభావంవల్ల తెలుగు కవిత్వంలో ఆంధ్రాభి మాన సంబంధ రచనలు వెల్లువగా ప్రవహించి ఆంధ్రసాహిత్యచరిత్రలో ప్రత్యేక తను సంపాదించుకొన్నవి.

ఆంధ్రుడు, ఆంధ్రజాతి క్రమపరిణామం, సంస్కృతి, నాగరకతల క్రమ వికాసం, ఆంధ్రుల పరాక్రమక్రమణం, పోషించిన కళలు, ఆంధ్రుల ఖండాంతర వ్యాపార పారీణత, ఆంధ్రుల సామ్రాజ్యస్థాపన మొదలైన అనేకవిషయాలపై నాటి చారిత్రక పరిశోధకులు, కవులు తమదృష్టిని కేంద్రీకరించారు. చరిత్ర పాతర్లు త్రవ్వి చారిత్రకులందిస్తుంటే కవులు ఆ ఉజ్జ్వలవస్తువుల్ని, స్వర్ణఘట్టాలను అందుకొని కవితాబద్ధంచేసి జాతి కందిస్తూవచ్చారు - జాతిని కవ్విస్తూ వచ్చారు.

ఆంధ్రోద్యమం ఆంధ్రుల్లో తమ జాతిమీద తమకొక గొప్ప అభిమానం కలిగే టట్లు చేసింది. స్వాతంత్ర్యోద్యమ ప్రభావంవల్ల వచ్చిన కవిత్వంకంటె బృహత్త రంగా వచ్చిన ఆంధ్రోద్యమకవిత్వం ప్రత్యేక పరిశోధనకు తగినట్టిది. నాకున్న ఈ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అం కాశంలో ఆధునికాంధ్ర కవిత్వంలోని ఆంధ్రాభిమానాన్ని తత్త్వ నిర్దేశంగా మాత్రం చర్చిస్తాను.

ఈ ఆంధ్రాభిమాన కవిత్వాన్ని (1) జాగృతి తత్త్వకవిత్వం, (2) ఉత్థాన తత్త్వకవిత్వం, (3) సాధనతత్త్వ కవిత్వం - అని మూడు విధాలుగా విభజించవచ్చు. ప్రజలను మేల్కొల్పే ప్రథమదశకు సంబంధించిన కవిత్వాన్ని 'జాగృతి' కవిత్వ మని, ఉద్యమంయొక్క ఉధృతిని అవగాహనచేసుకుని, దాన్ని అనుసరించి ప్రజలను ఉద్యమోన్ముఖుల్ని చేయడానికి ఉపకరించిన కవిత్వాన్ని 'ఉత్థాన' కవిత్వమని, రాష్ట్రి సాధనే ప్రధానాశయంగా ప్రవర్తిల్లినదాన్ని 'సాధన' కవిత్వమని చెప్పుకోవచ్చు.

10-2 జాగృతి (AWAKENING)

రాష్ట్రోద్యమ కవిత్వం స్ఫుటమైన ఆకృతి దాల్చింది రాయప్రోలు సుబ్బారావు గారిలోనే కావచ్చు. కాని ఆయనకన్న ముందుగా ఆంధ్రాభిమానాన్ని కవితారూపంలో వెలయించి ఆంధ్రజాతి జాగృతికి పునాదులువేసిన కవులు కొందరున్నారు. ప్రజల్ని మేల్కొల్పే ప్రథమదశ అయినందున దీన్ని జాగృతి దశగా భావించవచ్చు.

1904 లో నిజాం ఆంధ్రులతోకూడిన ఆంధ్రమహాసభ బందరులో జరిగింది. ఆ సభలో ఆదిపూడి సోమనాథరావుగారు ఉపన్యసిస్తూ ఆంధ్రుల కర్తవ్యాన్ని గుర్తు చేసి సభాంతంలో ఒక పద్యం చెప్పారు. ఆ పద్యంలో ప్రత్యక్షమైన ఆంధ్రాభిమానం లేకపోయినా రేఖామాత్రంగా ఆంధ్రులకు ప్రబోధం చేయడం కనుపిస్తుంది. పూర్వ భారతవీరుల శౌర్యాన్ని ప్రశంసించి దేశీయుల్ని ప్రబోధించే పద్యమిది—

''క్షమలో యుధిష్ఠరక్ష్మా పాలవరుఁబోలి
సత్యంబునను హరిశ్చంద్రుఁబోలి
శాన్కి సాధించు పెంపున భగీరథు బోలి
ధృతిదానమున దధీచు బోలి
శౌర్య సాహసముల సవ్యసాచి బోలి
నీతిలో శ్రీరాము రీతి బోలి
భూని దుర్యోధన భూబిదౌజుని బోలి
బలవీర్యముల మరుద్భవుల బోలి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సకల విద్యాప్రవీణత శౌరిబోలి
దయ నశోకాఖ్య వసుమతీ ధవునిబోలి
నెగడు దన్నింట శ్రీకృష్ణ నృపతిబోలి
అమలగుణ సాంద్రులార యో ఆంధ్రులార''[1]

ఆంధ్రుల్ని సంబోధించడం, కృష్ణుని కర్మసిద్ధాంతాన్ని పేర్కొనడం, ఆ సభ ఆంధ్రులకొరకు ఉద్దేశింపబడడం అనేవి ఇక్కడ ముఖ్యంగా గమనింపవలసిన అంశాలు.

ఆంధ్రమాతృస్తవం చేసిన మొదటి ఆధునికాంధ్రకవి మంగిపూడి వేంకట శర్మగారే యనవచ్చు. ప్రాచీనాంధ్రసాహిత్యంలో కనుపించే ఆంధ్రాభిమానం కంటె భిన్నమైన బహుముఖ వికసన పూర్వకమైన ఆంధ్రజాతీయాభిమానాన్ని వెల్లడించే కవిత మంగిపూడివారి 'ఆంధ్రమాత'[2] అనేది. జాతీయ పత్రికలైన కృష్ణాపత్రిక, దేశబంధు మున్నగువాటిలో గాడిచర్ల హరిసర్వోత్తమరావు, కొండా వెంకటప్పయ్య ప్రభృతులు వ్యాసాలరూపంలో ఆంధ్రాభిమానం ప్రబోధిస్తూ వచ్చారు. కాని కవితా రూపంగా జాత్యభిమానాన్ని వికసింపజేసిన ఘనత వేంకటశర్మగారిదే.

ఈ 'ఆంధ్రమాత' అనే ఖండికలో నదీ, క్షేత్ర, కవి, మంత్రి, విదుషీమణుల ప్రశంస మహోన్నతంగా సాగింది.

''గౌతమీ కృష్ణవేణీ తుంగభద్రాది మ
హా వాహినీ జల పావనంబు
....
శ్రీశైల కాళహస్తి పుర ద్రాక్షారామ
పురవర త్రిక్షేత్ర పూజితంబు''

అని చెప్పి తర్వాత పద్యంలో—

''చండ ప్రతాపరుద్రుండనందగిన ప్ర
తాప రుద్రుని కేది కాపురంబు
రుద్రదేవీ సమ రుద్రమదేవీ ప్ర
పూత చరిత కేది పుట్టినిల్లు
సరిలేని మూరురాయరగండ బిరుదాంక
కృష్ణరాయలకేది గేహ సీమ
భోజ సమాన విభ్రాజిత కీర్తి రా
జనరేంద్రునకు నేది జన్మభూమి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మహిత బుద్ధిశాలి మనుమసిద్ధి నృపాల
మౌళి కేది రమ్య కేళివనము
ఖడ్గ తిక్కనాది ఘనుల కేది నివాస
మట్టి యాంధ్రదేశ మలరుగాత''[3]

అని ఆంధ్రాభిమాన్ని నిర్ద్వంద్వంగా చాటినారు. తరువాతకాలంలో పురాప్రశస్తి సంబంధమైన కవిత్వానికి మార్గదర్శక మనక తప్పదు. ఈ రచన ప్రశస్తి ప్రవచనాలతో ఆగలేదు. 'యశమునన్మించుగాత శ్రీ యాంధ్రమాత' అని తన జాతి ఉచ్ఛస్థితినికూడ దర్శించారు.

1911 లో మంగిపూడివారే 'ఆంధ్రదేశ ప్రశంస' అనేశీర్షికతో ప్రచురించిన పద్యాలలో ఆంధ్రమాత ప్రాచీనవైభవ స్తుతి అత్యున్నతస్థితికి చేరుకుంది. శౌర్య ప్రశస్తిలో మకుటాయమానమైన రచన—

''జ్వలనోగ్ర ప్రథిత ప్రతాపయుతుడై క్షాత్రంబు దీపింప బ్రో
జ్వల విద్యానగరాఖ్య రాజ్యరమకున్ సంస్థాపకుండై మహా
బలుడై భూప కులావతంసుడగుచున్ భాసిల్లు శ్రీ బుక్క రా
యల జన్మంబున ధన్యమై వెలయు నీ యాంధ్రంబు సామాన్యమే''

ఇందు పూర్వాంధ్ర సామ్రాజ్య ప్రతిష్ఠాపనా ప్రణీతులైన వీరులస్తుతి మిన్నుముట్టింది. 'అనవరతంబు రోము మొదలయిన నిలాతుల'తో వర్తకాలు సాగించిన దినాలు స్మరించారు. ఆంధ్రదేశ ఖనిజసంపత్తినికూడా ప్రశంసించారు. ''బంగారంబును వెండి రాగియును....గనుల్ కలుగు లక్ష్మీస్థాన మీయాంధ్రమే'' అని. సర్వసమృద్ధమై స్వయంపోషకంగా నిలువగలదన్న ధ్వని. ప్రత్యేకరాష్ట్రంలో ఆంధ్రులు మనలేరనే వారికొక హెచ్చరిక. ఒక ముప్పయి పద్యాలలో ఆంధ్రదేశ సమగ్రస్వరూపాన్ని అన్నికోణాలనుండీ అందించారు. ఆంధ్రాభిమాన కవిత్వానికి బీజారోపణం చేసిన ఘనత మంగిపూడి వేంకటశర్మగారిదేనని తేలింది.

1914 లో గడ్డము కొండారెడ్డిగారి 'ఆంధ్రమాతృస్తవము'[4] అనే కవితాఖండికలో ఆంధ్రమాత ప్రాచీనవైభవ స్తుతి, ప్రస్తుతదుస్థితికి సంతాపము కనుపిస్తాయి.

పర రాజభయంకరంగా ప్రవర్తిల్లిన ఆంధ్రుల గత పౌరుషాన్ని స్మరించి దేశీయుల్ని ప్రబోధించే ఈ క్రింది పద్యం పేర్కొందగింది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"శక యవనాది నాయకుల, బాఱ
దోలిన శౌర్య మేమూల దాగె
జావాసుమత్రా ప్రశస్త సర్వద్వీప
పాలక వ్యాప్తియే వార్ధిబడియె
మగధరాజ్య విదాహియగుచు వెల్గిన బాహు
విక్రమంబే విను వీధి కెగసె
ముమ్మాఱు ఢిల్లీశు మూకల దోలిన
శౌర్య మే యేటిలో జారె నేడు

విజయనగర మహారాజ్య విభవ రక్ష
యవన సైన్యాటవీ దాహహవ్యవాహ
కీల యెవ్వారి పటుశౌర్యలీల? యట్టి
ఆంధ్రు లాంగ్లేయసేవ కనర్హులైరె?

అంతేకాక "పూర్వపు శిల్పవైభవమపూర్వమంచు" స్తుతించారు రెడ్డిగారు. వర్తమానకర్తవ్యం మఱచిపోయి కేవలం పురాప్రశస్తినే వర్ణించలేదు.

"పూర్వుల వైభవంబుఁగన, పొంగు జనించునటమ్మ
నేడు మా గర్వ మడంగుగాక ఘనకార్య ధురీణుల
కెందు గామిచేన్"

అనడం ఆంధ్రుల అసక్తతను చాటి చెప్పడమే అవుతుంది.

అనైక్యతను పారద్రోలితే అందుకోలేని శిఖరాలు లేవు. ఈ సత్యాన్నే కొండా రెడ్డిగారు—

"ఎంత దుర్బలులైనను నేకమైన
ఘన ప్రయత్నంబుల శ్రమమున నిర్వ
హింపగలరని యెఱిగింపుమీవు తల్లి
యైకమత్య హీనులమైన మాకు"

అనే మాటలవల్ల ఆంధ్రుల దౌర్భాగ్యాన్ని ధైర్యంగా చెప్పారు. విశాలమైనదృష్టి, విస్తారమైన దేశాభిమానం, విశుద్ధమైన భాషాధికారం కలిగిన కవివతంసులు కొండా రెడ్డిగారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఈ ఆంధ్రపత్రిక (1914 ఉగాది సంచిక)లోనే పిప్పర సోదరకవులు "ఆంధ్ర మాతృ సమాశ్వాసము" అనే శీర్షికలో కొన్నిపద్యాలు ప్రచురించారు. వీటిలో ప్రాచీన వైభవస్తుతికంటె ఆంధ్రోద్యమ ప్రయత్నాల ప్రభావం అధికంగా చోటు చేసికొన్నది.

"చెనకి సురేంద్రునైన నొక చీరికి గైకొననట్టి భూపతుల్
సునిశిత ధీ ప్రచారులయి సుంత కొరంతయులేక పేర్మి న
న్ననయము గౌరవింపఁ బ్రియమందెడు నా విభవంబు పోయె నే
డని దురపిల్లకిమ్మ శుభమయ్యెడు నీకిక నాంధ్రమాతరో"

పురాతనశ్రేయము రేకులెత్తునట్లు ప్రయత్నాలు సాగినవన్న సూచన కను పిస్తుంది. అప్పటికి ఉద్యమానికి అంశగా నిలిచిన పత్రికలను, నాయకులను భూషిం చడంకూడా జరిగింది. ఉద్యమవేదిక అయిన ఆంధ్రమహాసభ లక్ష్యాన్ని—

"తమ తమ యభిమతముల నే
కములన్ జూచుకొనగ ఘనులెల్లరు నాం
ధ్ర మహాజన సభయని ప్రతి
సమమున నెరవేర్చు చంద్రసంతన తల్లీ"

అనేపద్యంలో నిర్దేశించారు. పురాప్రశస్తిని, వర్తమానంమీద విశ్వాసాన్ని ఆవేశంతో రాయప్రోలు వారితో సమానంగా చెప్పగలిగినవారు పిప్పర సోదరకవులు. ఉదాహరణకు—

"పారములేని శూరత నృపాలకోటికి గుండె తల్లడం
బై రమణీయభక్తి మన యాంధ్ర కలాసతిఁ బ్రోదిసేసి దు
ర్వార పరాక్రమ క్రమతరాజులు రాజమహేంద్రునాటి బం
గారమువంటి మేలు కలుగం గలదింక క్రమ క్రమంబుగాన్"

అన్నపద్యం తీసికోవచ్చు.

మండపాక పార్వతీశ్వరశాస్త్రిగారు 'ఆంధ్ర సంవత్సరాది'[5] అనే ఖండికలో వసంతకాలప్రకృతిని చిత్రించే వ్యాజంతో ఆంధ్రరాష్ట్రభావనను సూచ్యం చేశారు.

"ఆంధ్రుల దుర్దశ లడుగంటునని తెల్ప
నుత్తర గాడ్పుల యుక్కు దక్కె
నూతనోజ్జీవ మాంధ్రులఁ జేరు టెఱిఁగించె
మెలమెల్ల మలయ సమీరణుండు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆంధ్రుల నవ్య విద్యాభిమానము వోలెఁ
గలగల లాడె రా చిలుక గుంపు
ఆంధ్ర ప్రత్యేకరాష్ట్రప్రసక్తి చాటించె
మద పికంబులు పంచమ స్వనమున''

ఈవిధంగా సాగిందీపద్యం. ప్రత్యేక విశ్వవిద్యాలయ స్థాపన, ద్రవిడ వంగాది రాష్ట్రాలలోవలెనే తమ అభివృద్ధికి తామే బాధ్యులూ, నాయకులూ కావాలన్న కాంక్ష ఈపద్యంలో కనుపిస్తుంది.

1917 లో గాదె జగన్నాథస్వామిగారు తత్కాలీన ఆంధ్రదేశదుస్థితిపట్ల వగపునూ, భవిష్యత్కర్తవ్యాన్నీ, 'ఆంధ్రదేశ ప్రశంస'[6] అనే కవితలో వెల్లడించారు. 'ఆంధ్రమాత చెన్నరాష్ట్రంబునను జేరి చెడగనేల, వంగదేశంబువలె స్వయం వ్యక్తి గల్గి' వర్థిల్లాలని ఉద్ఘాటించారు. శాలివాహన, విష్ణువర్ధన, ప్రతాపరుద్ర, కృష్ణరాయ రాజన్యుల పౌరుషాల్ని కీర్తించారు. భారతదేశం మొత్తంలో జనసంఖ్యలో మూడవ స్థానాన్ని, వైశాల్యంలో రెండోస్థానాన్ని ఆక్రమించే ఆంధ్రదేశానికి ప్రత్యేకరాష్ట్ర ప్రసక్తి లేకపోవడం శోచనీయమంటారు.

బుడమగుంట శివరామయ్యగారు వ్రాసిన 'ఆంధ్రమాతృ విలాపము'[7] చక్కని సందేశాన్నందిస్తుంది. ఆంధ్రమహాసభలద్వారా తీర్మానాలు చెయ్యడం తప్పితే కార్యశూరత్వం కన్పించదని బాధపడ్డారు.

''ఆంధ్రరాష్ట్రం బవశ్యంబంచు
దలచుచున్నారీ సదస్యులెల్ల

— —

అనుచు తీర్మానములుసేసి యమితముగను
సభను వదిలియు వానిని జరుపుటకును
యత్నములు సేయగా నొల్ల రాంధ్రులకట
మరల సభ గూడువరకును మందు లగుచు''

అని ఆంధ్రుల ఆరంభశూరత్వాన్నీ విమర్శించారు. సభలు జరగగానే లక్ష్యం సమకూడదు. కార్యశూరత్వం కావాలని కవిగారు—

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"రాజకీయములందు రాజత్ప్రతిభలొచు
వంగదేశీయులు వఱలుచుండ
— —
— — ఆంధ్రులొక్క
సభలు జరుపుటతోడనే సంతసించి
తమపనులు దీఱెనని మది దలతు రనగ
వారి దుస్థితి నెన్నంగ వశమె నాకు"

అని ఆంధ్రుల్లో నైరాశ్యాన్ని పోద్రోల యత్నించారు. తలలు కూడాలన్న తలంపు లందించారు.

10-3 ఉత్థానము (UPRISING)

ఇంతకు ముందు పరామర్శించిన కవితల్లో నా ఆంధ్రజాతి, నా ఆంధ్రదేశం అన్న అభిమానం కొంత కొంత స్ఫుటాకృతితోనే గోచరిస్తూ వచ్చింది. ఇది ప్రారంభ దశ. జాగృతి తత్త్వప్రధానమైన ఈ దశ క్రమంగా రాయప్రోలువారి రచనలతో సమగ్ర బింబాకృతి దాల్చింది. ఆంధ్రోద్యమంకూడా స్ఫుటాకృతి వహించి ప్రజలను హెచ్చరించే దశ కనుక దీనిని ఉత్థాన దశగా పేర్కొవచ్చు.

"నాదుజాతి నా దేశము నాదుభాష
అను అహంకార దర్శనమందు మాంధ్ర"

అన్న పద్యభాగంలో రాయప్రోలువారు ప్రతిపాదించిన లక్ష్యాలే సిద్ధాంతాలై ఆంధ్రోద్యమ కవిత్వంలో ప్రతిఫలించాయి. జాతి, దేశం, భాష అనే మూడునదులు చివరకు ఆంధ్రాభిమానమన్న సముద్రంవైపు ప్రవహించి స్ఫూర్తి వహించాయి. ఆంధ్రాభిమానానికి భిన్నమైన దృక్కోణాలనుంచి స్ఫురద్రూపాన్నందించిన రాయప్రోలు సుబ్బారావుగారి కవిత్వాన్ని ముందుగా పరామర్శించి తర్వాత ఆంధ్రోద్యమ ప్రభావ ఫలితంగా కవుల్లో కలిగిన చైతన్యాన్ని రీతియుక్తంగా పరిశీలిద్దాం.

రాయప్రోలు సుబ్బారావుగారు భారతజాతీయ సంబంధమైన రచనలకన్న ఆంధ్రజాతీయ సంబంధ రచనలే అధికంగా చేశారు.

"జాతిన దేశగౌరవము చక్కన దిద్ది, మహాంధ్రమండలీ
భారము శ్లాఘనీయముగ పాలనచేసి, సమానరాష్ట్రముల్
కూరిమి నాసజేయ తెనుంగుబుడమిన్ కయిసేయ"[8]

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వలెననే అభిమానమే దీనికి కారణం కావచ్చు. ఈ మహితాభిమానాన్ని జాతి హృదయంలోకి జొప్పించి జ్వలింపజేయడానికి ఆయన ఎన్నుకున్న మార్గాల్లో పురాప్రశస్తి ప్రశంస ప్రధానమైంది.

''అమరావతీ పట్టణమున బౌద్ధులు విశ్వ
విద్యాలయములు స్థాపించునాడు,
ఓరుగల్లున రాజ వీరలాంఛనముగా
పలు శస్త్రశాలలు నిలుపునాడు,
విద్యానగర రాజవీధులన్ కవితకు
పెండ్లి పందిళ్ళు కప్పించునాడు,
పొట్నూరికి సమీపమున ఆంధ్రసామ్రాజ్య
దిగ్జయ స్తంభ మెత్తించునాడు''

ఏ ప్రాభవం నెలకొన్నదో చెప్పి మరల ఆ అభిమానం, ఆవేశం ఉద్దీపించవలెనని ప్రబోధం చేశారు. మహోజ్వలంగా వెలిగిన ఒకనాటి తెనుగువాణి, తెనుగుకత్తి, తెనుగురేఖ, తెనుగుభూమి, నాగరకత, ప్రాభవము రక్తనాళ పటిమ, ప్రాచ్య సామ్రాజ్యభరము, తెనుగు కవిత, తెనుగు ప్రతిభ, తెనుగు కుంచె అన్నీ ఈయన కవితల్లో సొగసులు సంతరించుకున్నాయి.

రాయప్రోలువారి ''ఆంధ్రావళి'' లోని 'ప్రబోధము', 'పుస్తకము', 'ఆంధ్ర మాత', 'తెనుగుతల్లి', 'ఆచారము', 'తెనుగుమాన్యము' మొదలైన ఖండికలు పురా ప్రశస్తి కెత్తిన పతాకలు.

ఈ కవి అనుసరించిన రెండోమార్గం వర్తమాన కర్తవ్యబోధ—

''ఓఢ్రులం గలిసి పోనొల్లక యల్లాడు
బ్రహ్మపురోప్రాంత బంధు జనము
ద్రవిడ దేశాంతర త్రస్తమై మాతృ భా
షాక్షామమునన్ క్రుంగు స్వకులజనము
కర్నాట ద్వేష కబళితకంఠమై
అగచాట్ల నడగారు ఆప్తజనము
బలవదవిశ్వాసబద్ధమై పెదబోవు
రాయలసీమానురక్త జనము

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అల చిరంతనా విచ్ఛిన్నమయిన ఆంధ్ర
జాతి భూత చరిత్రను సంస్మరించి
తద్భవిష్య దభ్యుదయ సంధాన మెంచి
కలుపవమ్మ ! ఏకముగా''[9]

అని ఆంధ్రుల సమైక్యతను ఆకాంక్షించారు.

వర్తమానదుస్థితి ''పెను జడల్ విరబోసికొని తాండవ''[10] మాడుతుంటే.... ''అహంకారదర్శన మందు'' మని ఆంధ్రజాతిని భుజంతట్టి మేల్కొల్పినారు. ''ఆంధ్రోద్యమ వల్లరీ కుసుమ రత్నాబంధ నైపథ్య తుందిల బాహా బలాంజలుల్ భరతధాత్రీ ఛత్ర సింహాసన స్థలితచ్ఛాయల నుజ్జ్వలింపగల భాగ్యం బింక''[11] కలదని ఆశా సంగీతం వినిపించారు. తదనుగుణంగా వర్తమానాంధ్ర మహామనీషులైన ''సౌభాగ్యభారతజాతకమ్ము రచించి సుప్తభారతికి హారతి పట్టిన'' సరోజినీదేవిని, విజ్ఞానసమన్వయ సంధాత అయిన రాధాకృష్ణ పండితుని, ఆంధ్రోద్యమ సూత్రధారులైన ముట్నూరి, కాశీనాధుని ప్రభృతులను, కావ్య సౌభాగ్యరేఖలను మీమాంసించి విమర్శన ద్వారాలు తెరిచిన కట్టమంచిని 'ఆంధ్రావళి' కావ్యంలో ప్రస్తుతించారు.

ఈవిధంగా ఆంధ్రాభిమానానికి సంబంధించిన సర్వాంగములు, సర్వాంశములు ఈయన కవితల్లో చోటు చేసుకున్నాయి. వీరు చేపిన ఈ విస్తృతప్రణాళికలోనే ఆంధ్రాభిమాన కవిత్వాన్ని పరిశీలించవచ్చు.

గత వైభవస్మరణం - జాత్యభిమానం :

పూర్వచరిత్రలో ఆంధ్రులు సాధించిన విజయాలు, సంతరించుకున్న వైభవాలు తెలుగు కవులకు కన్నుల్లో మెదిలాయి. వాటిని నిర్వేదార్తమై ఉన్న ఆంధ్రజాతి కందించి ఉత్సాహం కల్గించాలన్నదే కవుల ధ్యేయం. అందుకని ఆంధ్రుల చరిత్రను త్రవ్వి ఆంధ్రజాతి శౌర్యాన్ని, ఐశ్వర్యాన్ని, కళలను సంస్తుతించడం ప్రారంభించారు.

(i) ఆంధ్రజాతి శౌర్యప్రశస్తి :

''గద్దపాటిలు గోగు కాడలవలె ముళ్ల
వేసినారట కొండవీటి రెడ్లు
శివుడు గంగనుబోలె చెరువుగండి ప్రవాహ
మాపినా రద్దంకి కాపు మగలు''[12] అనీ''

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సేవింపరే కమ్మ సేనాపతులు శత్రు
రక్త కుంకుమల నరణి మొసంగి
వెలయింపరే వెల్మవీరులు బెబ్బులి
బిడ్డలై పరసీమ గొడ్డువోవ'' అనీ,

పూర్వాంధ్ర శౌర్యప్రభల్ని కీర్తించారు రాయప్రోలువారు.

ఆయన తర్వాత ఆంధ్ర పౌరుషానికి అక్షరాకృతి కల్పించినవారు విశ్వనాథ సత్యనారాయణ గారు. రాయప్రోలు సూచించి వదలివేసిన ఆంధ్ర పౌరుషమనే పదానికి సమగ్రరూపం సత్యనారాయణగారి 'ఆంధ్రపౌరుష' మనే కావ్యం. ''ఆంధ్ర యువకులు తూరుపు కనుమ దుర్గముల నేలిన దినమ్ము''[13]లు, ''నిల్వక పాఱు శత్రుల'' ఆంధ్రసైన్యాలు వేటాడే దినాలు విశ్వనాథవారి స్మృతిపథాన నిలిచినాయి. ప్రధానంగా శౌర్యపు పాయసాన్నాన్ని అందించే కావ్యమే అయినా పురాప్రశస్తి సంబంధమైన అనేకవిషయాలు మహోన్నతంగా వర్ణింపబడినాయి.

''రుద్రుడైన ప్రతాప రుద్ర దేవుండోరు
గల్కోట బురుజుపై కాలుమోప
విద్యానగర రాజవీధి పట్టపు టేన్గు
పైఁ గృష్ణరాయలు పాఱఁజూడ
పిడుగు మొత్తము బొబ్బిలికోట పుండరీ
కము పాపరాయడు కన్నులఱుమ
చాళుక్య రాట్ప్రతిష్ఠాకీర్తి చోళ నా
యకకీర్తి నెయ్యమ్ము నెఱప''

గాంచిన రోజులు జ్ఞప్తికి లయింపబడినాయి. కోటగోడలనుండి కుప్పించి ఎగిసినవారు, కొండ అడుగునుండి శిఖరాగ్రానికి తేజీల నెగిరించినవారు, వేలకువేల శత్రువుల మధ్య లంఘించి హతమార్చినవారు ఆంధ్రవీరులు.

ఆంధ్ర పౌరుషమన మాటలా! రిపూత్క
రముల గుండెలు వినినంత బ్రద్దలయ్యె'' (పుట-11)

నని గత పౌరుషస్మరణలో మిన్ను లందుకున్నారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కాల వశాన ఈ పురప్రాభవక మరుగున పడ్డదని విశ్వనాథవారు ప్రస్తుతదుస్థితికి కన్నీరు విడిచారు. "ఎవ్వడు కృశింపడు వాని నరంబులందు శౌర్యాగమ వేత్తలైన మన యాంధ్రుల రక్తమే పారుచుండినన్" (పుట-7) అన్నమాట ఆంధ్రులకు హెచ్చరిక కాగలదు.

విస్వనాథవారి మరొక కావ్యం 'ఆంధ్రప్రశస్తి' ఇది వస్త్వాశ్రయరీతిలో సాగిన శౌర్యప్రశస్తి సంబంధకావ్యం. ఆంధ్రుల చరిత్రలోని కొన్నిఘట్టాలను తీసికొని కంకాళం వంటి చరిత్రకు ప్రాణప్రతిష్ఠ చేశారు.[14] మగధను జయించి భారతదేశ చక్రవర్తి అయిన ఆంధ్రవిష్ణువు—

"కోదండ బాహావిధ్వస్త దిగంత రాహిత ధరా ప్రాణేశ
చూడామణి గ్రీవాఘంబుల హారరత్న రుచిర శ్రీ సాదకంజుం" (పుట-11)

డయిన శాతవాహనుడు, "త్రైలింగరాజ్య ధ్వజ స్ఫారోదంచిత లోహిత చ్ఛటల" వెదజల్లి ఆంధ్రచక్రవర్తిత్వాన్ని నిలిపిన గౌతమీపుత్ర శాతకర్ణి (పుట-13) ధర్మ స్థాపనకు తనయుణ్ణే బలి చేసుకొని "పుత్ర విరహాగ్ర భరాత్ముడఁగాని న్యాయ కార్య చరణ భార దుఃఖ వివశాత్ముడగానని" (పుట-22) పల్కిన మాధవవర్మ. "కాకతీయ నవరాజ్యశ్రీ వినిర్మాణము" (పుట-39) లు సాగించిన ప్రోలరాజు విశ్వనాథ వారి స్మరణకు వస్తువులైనారు.

తుమ్మల సీతారామమూర్తి చౌదరిగారు 'రాష్ట్రగానము' అనే కావ్యంలో పూర్వాంధ్రక్షవీరప్రశస్తిని మహోన్నతంగా ప్రదర్శించారు.

"కలదోయి! తెలుగు జోదుల తుటారి కటారి
చెలరేగి పగఁబఁ జీల్చిన దినంబు
కలదోయి! తెలుగు రాజులు గంగ గట్టుపైఁ
దీండ్రించి పడగ లెత్తిన దినంబు"

అని చెప్పి అటు పాటలీపుత్రాన్ని, ఇటు రాయచూరును, అటు ఢిల్లీ పాలకుని, ఇటు చోళపాండ్య భూమీశుల నెదిరించిన ఆంధ్రుల గతశౌర్యాన్ని జ్ఞప్తికి తెచ్చారు.

వీరుల జీవితాల్లోకూడా కొన్నిమాత్రం మరీ మరువరాని ఘట్టాలుంటాయి. ఆ సన్నివేశంచుట్టూ వారి జీవితలక్ష్యాలు పరివేషంలాగా అల్లుకొని స్పందన కల్గిస్తాయి. ఖడ్గతిక్కన రణవిముఖుడై ఇంటికి తిరిగివచ్చిన సన్నివేశం తీసికొని సన్నిధానము సూర్యనారాయణ శాస్త్రిగారు 'ఖడ్గ తిక్కన' అనే కావ్యం సృజించారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మనుమసిద్ధి క్షితీశుని కీర్తి చంద్రికలు నల్గడల వ్యాపింప జేసినవారిలో తిక్కన లిరువురూ రత్నదీపాలు. అందులో ఖడ్గ తిక్కన "పెట్టనికోట భూజాని కనగ" వెల్గిన వాడు.

ఆవహంలో కాటమరాజుతో ఓడిపోయి వెనుదిరిగివస్తే "అతని యువతి తాఁ బరికించియుఁ బరికింప" నట్లు మొగం త్రిప్పింది, తండ్రి "తత్సుతు సేమముఁ బ్రశ్నింపడు". పైగా శిష్యు డొకడు "మగతనంబులేని మగవానికన్నను బేఁడివాడు మేలివాడు" అని పాఠం వల్లిస్తున్నాడు. తల్లి "లోనం దిరుగుచు నుండెను గానీ యురుదెంచితె?" అని అడగనైనా అడగలేదు, "ముద్దు పట్టి పిలిచిన దన వంకకు రాక నరిగె" నట. ఈ సన్నివేశంతో తిక్కన నరనరాల్లో నిక్షిప్తమైన అగ్నిజ్వాలలు పెఠిల్లుమన్నవి. తర్వాత యుద్ధానికి వెళ్లడం బరిమీద ఒరిగిపోవడం తెలిసిందే. ఈ కావ్యంలో చివరకు శాస్త్రిగారు—

"సమరోత్సాహియుఁ బతినిన్
సమరమునకుఁ బ్రోత్సహించు సతియును, సుతుప్రా
ణములకు వెఱవని సద్వీ
ర మాతయును నాంధ్రభూమిఁ బ్రభవింత్రె? (పుట-35)

అని తిక్కన శౌర్యప్రశస్తితోపాటు అట్టి వీరుల అవసరాన్ని ఆశించారు.

తెలుగు రోషాన్ని, తెలుగు చేవను, తెలుగు తెగువను, తెలుగు బలిమిని, తెలుగు ఖ్యాతిని దివిటీ పట్టించి చూపించే మరొక రచన దుగ్గిరాల బలరామకృష్ణయ్య గారి 'తెలుగు సీమ' (1922) కావ్యం.

తెలుగుఁ జోదులు తీవరించుచు
బదను కత్తులఁ బగఱఁ దునిమిన
— — —
తలలు పోయిన మొలలు పోయిన
గగన భూమిని బొదలు బంటుల
— — —
పిరికి కండల నెఱిగి యుండని
గండు సూరుల నిండు తేజుల" (పుట-12)

రక్త తర్పణాభి రతికి నతులర్పించారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చోడేపూడి వెంకటరావుగారి ''ఆంధ్రతేజము'' అనే కావ్యం చరిత్రాత్మకమైంది. తళ్ళికోట యుద్ధంలో ఆదిల్షాహి పన్నిన కుట్రఫలితంగా రామరాయలు ఓడిపోవడమే ఇందులోని కథ. ఆంధ్రవీరుల శౌర్యపటిమను ఎల్లెడలా వెదజల్లవలెననేది కవి ఆకాంక్ష.

''చండ భుజా విలాసమున శాత్రవ తేజము లార్చి సద్యశో
మండల చంద్రికాచిత సమస్త దిగంతరులైన వీరమార్తాండుల
విక్రమోజ్జ్వల కథానక గీతి కలాలపించుచుం
బండువు సేయరే కవికుమారులు జాతికి నుబ్బు మీరగన్'' (పుట-10)

అని కవులకు సందేశమిచ్చి - దానివల్ల చేకూరబోయే ఫలితాన్నికూడా సూచించారు. తెలుగుగనిలో జనించిన వీరరత్నాలను, తెనుగులతల గుబాళించిన విక్రమ కళాపరిమళాలను వెదజల్లిన కవిత్వం వెంకట్రావుగారిది.

తెలుగుజాతి యశస్సును దిక్కుల పచరించి కాలగర్భంలో శోభ తరిగి పడిపోయిన ఆంధ్రవిష్ణువు కథను 'తరిణ' పట్టి తన జాతి కందించినవారిలో శిష్టా లక్ష్మీకాంత శాస్త్రిగా రొకరు. ''ఆంధ్రవిష్ణువు'' అనేకావ్యంలో—

''విరియించె నొకనాడు విలయ వారాశి
పొరలి పారెడు తెన్గు మొనల చలంబు
రగిలించె నొకనాడు ప్రళయ కాలాగ్ని
సెగల రేగిన తెన్గు సేనలతెంపు
వెలయించె నొకనాడు వీరతాండవము
తలకు నించిన తెల్గుసళముల చేవ
కాయించె నొకనాడు కలువరా తెలుగు
మాయనేరని తెన్గు మగల యశము'' (పుట-13)

అని తెలుగుసేనల శౌర్యాన్ని ప్రశంసిస్తారు.

పండిత సత్యనారాయణరాజుగారి ''ఆంధ్రోన్నత్యము'' (1934) అనే కావ్యం కూడా ఆరిపోని ఆంధ్రరాజన్యుల పౌరుషానికి, మాసిపోని రెడ్డిరాజుల విజయాంత చిహ్నాలకు, కరిగిపోని కమ్మరాజులచేతి కత్తివ్రేటులకు, సమసిపోని తెలుగురాజుల సాహసాంకాలకు హారతి పట్టినదే.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"కంచికోటల కంచు తల్పులు ఖంగు ఖంగున మ్రోగునప్పుడు
తంజ నగరపు కోటగోడలు ఢెంగు ఢెంగున నెగురునపుడు"[15]

తెలుగువారి పరాక్రమమెంత ఉవ్వెత్తుగా ఎగిసిందో తెలిసికొనమని తెలుగుబిడ్డను హెచ్చరిస్తారు త్రిపురనేని రామస్వామి చౌదరిగారు - మంగిపూడి వెంకటశర్మగారు.

"కొండవీడు పరాక్రమము గో
ల్కొండ గన్నయఖండ భాగ్యము
కొండపల్లి యశంబు
ఓరుగల్లు పరాక్రమంబును
పేరుగల పల్నాటి వీర్యము
వీరబొబ్బిలి వంశ శౌర్యము"[16]

వినిపిస్తూవుంటే నరనరాలు ఉడికిపోతవి. ఆవేశం ఉరకలు వేస్తుంది.

దేశ పురోగమనానికి ఉద్యమించే యువకుల రక్తనాళాలు స్పందించేటట్లు "మున్ను రేదులు దక్షిణాపథము సంపూర్ణంబుగా ఏలి చేకొన్నా రాంధ్రు లఖండ వైభవ యశఃకూజత్ప్రభుత్వోన్నతుల్"[17] అని వాకొన్నారు సత్య దుర్గేశ్వర కవులు.

రాగిరేకుల్లో, రాతిపలకల్లో కూరుకొనిపోయిన తెలుగు వీరచరిత్రకు రూపం ఇచ్చినవారిలో మల్లంపల్లి సోమశేఖరశర్మ గారిది ప్రథమస్థానం. ఆ చరిత్రకు తన్మయులై —

"తెలుగు జోదుల కత్తి మలసి నర్తించె
తెలుగు జోదుల తేజులవిఁ జౌకళించె
తెలుగు దొరల సేన దెస లాక్రమించె
తెలుగు రాచరికంబు దెస లాక్రమించె
పర దుర్గములు కూలె
పరరాజ్యములు వ్రీలె"[18]

నని పురావైభవాన్ని ప్రశంసించారు.

"వీర కరాంచిత దారుణా సిధారాంచలబల"[19] సమపేతులైన ఆంధ్రవీరుల ప్రభను వాడవాడల, గుండె గుండెలో నివసింపజేయడానికి ప్రయత్నించారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

(ii) ఆంధ్రజాతి ఐశ్వర్యప్రశస్తి:

ఆంధ్రజాతి గతంలో సాగించిన విదేశవాణిజ్యము, నౌకావ్యాపారము, సాధించిన సిరిసంపదలు ఆంధ్రకవుల స్మృతిపథాన మెలఁసినాయి. వాటిని అత్యంత ఆవేశంతో స్మరించి జాతిని ప్రబుద్ధంచేయ సంకల్పించినారు. ఆ ఐశ్వర్యం మరలా సంతరించు కొమ్మన్నదే ఈ కవితల్లోని సందేశం. 'ఆంధ్రావళి'లో రాయప్రోలువారు-

"పంజాబునుండి కప్రపు మొక్కలను దెచ్చి
పెరటి తోటలోన పెంచినారు
పచ్చి జవ్వాజి గోవానుండి రప్పించి
దంతపు జాడీల దాచినారు
కొండవీటి గులాబి గుత్తుల అత్తర్లు
కీలు తిత్తులలో బిగించినారు"[20]

అని దిగుమతి చేసుకున్న వస్తు సంచయాన్ని, ఎగుమతిచేసిన వస్తు సంచయాన్ని చెప్పి ఆంధ్రుల విదేశ వాణిజ్యసంపత్తిని గుర్తుచేయడం జరిగింది. పాకాల చెరువు చెంపల పండే ధాన్యం అన్యదేశాధీశుల్నిసైతం ఆకర్షించింది. అద్దంకి ఆబోతులను దూరాగతులెందరో కొని తోలుకొని పోయేవారు. ఆనాటి "తెలుగుతల్లి లాలాటితా తిలక దీప్తి ఖండఖండాంతరములలో"[21] ప్రకాశించిందని ఉప్పొంగి పోయారు.

ఆంధ్రుల నౌకావ్యాపారాన్ని ప్రశంసిస్తూ తుమ్మలవారు-

"ఈజిప్తునుండి కృష్ణాజలమ్ములకు బారం
బాటగా పరాక్రమము జూపి
సకల జీవుల విజయ ధ్వజముల సాటి
తనరు తెరచాప వార్ధి రాజునకు
కట్టు తోకగా"[22]

ఆంధ్రనౌక లేదు సముద్రాలమీద తుళ్ళింతలాడినవని పులకించి, శాతవాహనాంధ్రుల పాలనలో ధాన్యకటకానికి, విదేశాలకు జరిగిన నౌకా వ్యాపారాన్ని ధ్వనింపజేశారు. ఆంధ్రదేశంలో "రాజరాజుల కిరీటరంగమ్ము లెక్క నిక్కిన వజ్రాల గను" లున్నవని, "కొల్లూరి కోహినూరు" తెలుగుతల్లి కొప్పులో పూవువలె విరాజిల్లినదని కీర్తించారు. ఆంధ్రదేశపు ఐశ్వర్యాన్ని తిలకిస్తే ఇతరులకు పండ్లు పుల్లనై పోవు" నని చెప్పి దేశాభిమానాన్ని చాటుతున్నారు. రత్నాలు, ముత్యాలు రాయల రాజవీధిలో

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రాసులు పోసికొని అమ్మేవారని, మంచుతెరలను కించపరిచే సెల్లాలు బందరు దుకాణాల్లో మెరిసిపోయేవని, చందవోలు పురవాసులు మంటికుండ, నులకమంచము తెలియనంతటి సిరిసంపదలతో తులదూగి పోయేవారని తెలుగుసిరిని తన్మయతతో కీర్తించారు.

"క్షీరాంబోధి తరంగాంతర విస్ఫురదసిత వికాసంగా"[23] భాసించిన తెనుగు సిరిని కీర్తిస్తారు శివరాంగారు.

కృష్ణ, గౌతమి, పినాకిని పాయ పాయలై తెనుగుమాగాణిపై కెరలి పైరు పచ్చని సిరులతో, పాడిపంటల మురువుతో పల్లెలు భాగ్యవంతం కావాలని కోరుకున్నారు.[24]

"శ్రీల కిరవయి సకల సుఖముల కాలయంబయిన"[25] తెలుగుదేశ ప్రాశస్త్యాన్ని తీర్చి దిద్దినవారిలో కట్టి సాంబమూర్తిగా రొకరు.

(iii) ఆంధ్రజాతి కళాప్రశస్తి :

శిల్ప, సంగీత, కవిత్వాది లలితకళలలో ప్రాచీనాంధ్రులు సాధించిన పరాయణత నాటి కవుల్ని ఆకట్టుకుంది. జాతి చైతన్యానికి పూర్వకళా ప్రాభవ వర్ణనకూడా సాధనంగా భావించారు. అందుచేతనే కళా రంగంమీదకూడా తమ అభిమానరేఖలు పరచుకున్నాయి.

"ఆంధ్రుల శిల్పవిన్యాసంబు చూపించు
కలిమి గోపురములన్ గలదటంచు,
ఆంధ్ర నాగరిక కళ్యాణ చిహ్నములైన
గాన సాహిత్యముల్ గలవటంచు"[26]

"తంజాపురోద్యాన కుంజమ్ములందు" మన సంగీతధారలు పొంగులు వారినవనీ, "నాదధేనువు పిండి నవనీత" మందించిన త్యాగరాజు, "లీలాతరంగిణీ కూలతీర్థానందుడైన" నారాయణతీర్థులు, "శ్రీకృష్ణు కాలిగజ్జెల మ్రోతల లయించిన" క్షేత్రయ్య, స్తుతిపాత్రులని పొంగిపోయారు. "సంగీత సాహిత్య కళలనుగ్గు బాలతోడుత త్రావియు మిసిరాంధ్రులని"[27] తంద్రించిపోయారు.

ఆంధ్రశిల్పులు ప్రపంచఖ్యాతి పొందినవారు. 'తెనుగు శిల్పుల పనివానితనము నొకట గుప్పవోయింప' వలెననియే షాజహాను తాజమహాలు నిర్మించెనట. "తెలుగు శిల్పుల చాతురీవిలసనంబు యమున యొడ్డున జూచి, దిగంతమందు యశము"[28]

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నింపినదంటారు జాషువా. అజంతా, ఎల్లోరాలలోని శిల్పనిర్మాణము ఆంధ్రులచేతి చలవే నంటారు తుమ్మల సీతారామమూర్తిగారు''[29] ''చీనా పెగోడాల సిగమీది పుష్పమై పొడమిన జాతి చెక్కడపు చెణుకు''[30] అని ఆంధ్రశిల్పివి ఆకాశానికెత్తారు. ''నల్లరాతితో భయద సింహముల తలలు'' మలచి, ''పెనురాతి కంబములకు'' కుసుమ వల్లరులుగ్రుచ్చి, 'రాలలో నిద్రించు ప్రతిమలకు ప్రాణపూరణముచేసి చిరజీవమును సృష్టించుకున్న తెనుగు శిల్పికి''[31] జోహారు లర్పించారు. వందల సంవత్సరాలు గడిచి, కఠినాత్ములు కత్తుల అంచులు నడిపినా రూపఱక నిల్చిన ఆంధ్రశిల్పాన్ని చూచి-

''తల వంచలేదు విఠల రాయదేవుడు
పలుశతాబ్దిల భారమునకు
నవసి పోలేదు సానువు గణేశుని బొజ్జ
బహుకాల దీర్ఘోపవాసములకు
తఱిగిపోలే దుగ్రనరసింహమూర్తికి
జఘుర్ద్వయమున వెచ్చందనంబు
దనిలిపోలేదు కోదండరామస్వామి
తనువులో బిగువు కుందనపు దళుకు''[32]

అని ప్రశంసించారు.

పెనుమత్స సత్యనారాయణగారు 'ఆంధ్రౌన్నత్యము' అనే ఖండికలో ఆంధ్ర శిల్పుల విన్నాణాల ముందు మిగిలినవారివి 'దిగదుడుపు' అన్నారు.

''వెల్లబోయెదవేల విశ్వేశ్వరునిఁ గాంచి
హంపీ విరూపాక్షు నరయరాదె
డంబు వీడెదవేల టాజుమహల్ గాఁచి
అమరావతీస్తూప మరయరాదె''[33]

అని అభిమానాన్ని అతిరేకంగాకూడా వెలయించారు.

అమరావతీస్తూపాల అందచందాలు, నాగార్జునుని కొండ శిల్పారామాలు, హంపీ ప్రాంతపు హంగులు, శ్రీగిరిపై వెలసిన చిత్రసీమలు పంచాగ్నుల ఆదినారాయణ శాస్త్రిగారి హృదయతటాన్ని కదిలించి కవితలు వ్రాయించినాయి.[34]

త్యాగయ్యగారి నాద సుధారసాన్ని అప్పటంగా అందించే రచన పైడిపాటి వారిది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చాంపేయులు విరజాజులు విచ్చెనా
కావవి. త్యాగయ్యగారి కృతులు
కలకంఠములు లక్ష పులకించి పాడెనా
కాదది. త్యాగయ్యగారి పాట
రామచిలుకలు కోటి రవళించెనా యేమి
కాదవి త్యాగయ్యగారి మాట''[85]

తెలుగు వీధులలో తేనెల సోనలుగా నేటికీ వినిపించే రామదాసు పాటల మాధుర్యాన్నీ ప్రస్తుతించారు.[86]

(iv) చరిత్ర ప్రశంస:

ఆంధ్రుల చరిత్రలోని ఒకానొక ఘట్టాన్నో, అల్పాంశాన్నో ఆధారం చేసుకుని రచనలుచేసి కొందరు కవులు ఆంధ్రాభిమానాన్ని వ్యక్తంచేస్తే మరికొందరు ఆంధ్రుల చరిత్రకే కావ్యరూపం కల్పించారు. వాటిని వస్త్వాశ్రయ రీతిలో సాగిన బృహద్గ్రంథాలని చెప్పుకోవచ్చు, అటువంటి వాటిలో ప్రథమగణ్యమైంది మధునాపంతుల సత్యనారాయణశాస్త్రిగారి ''ఆంధ్రపురాణము'' అనే కావ్యం.

తెలుగువారి చరిత్ర సారాన్ని మొత్తాన్ని ఉదయ, సాతవాహన, చాళుక్య, కాకతీయ, పునఃప్రతిష్ఠా, విద్యానగర, శ్రీకృష్ణదేవరాయ, విజయ, నాయకరాజులనే తొమ్మిది పర్వాలుగా వింగడించుకొని మహోన్నత కావ్యంగా మలిచారు.

''సన్నుత కీర్తి భారత రసాస్థలి కెల్లను మేలి మచ్చలై
యెన్నిక నంది తెన్గు జనయిత్రి ఋణమ్మును వడ్డితోడఁ దీ
ర్ప న్నెటనెంచి, ధర్మపరిపాలనముం బొనరించి యెన్నఁడో
చన్న మహానుభావుల ప్రశంసల సేతలు జాతి కొప్పదే''

—(అవతారిక, పుట-7)

అని ఆశించి సాగించిన కృతి, 'తెన్గు జనయిత్రి ఋణమ్మును వడ్డితో' తీర్చవలెనని జాతి కొక హెచ్చరిక.

''అణిమణుఁగు మేలి ముసుగులో నందగించు నాంధ్ర చారిత్ర సుమనోహరాంగి'' ముసుగు తొలగించి ఆంధ్రుల మనసులకు పండుగ జేశారు శాస్త్రిగారు. ఈకావ్యంలో ఆంధ్రసాహిత్య నందనోద్యానం అమృతమయంగా చిగిరించి అందగించింది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"పెడనీతిన్ బెబ్బజాతు లెత్తినపుడు" ఆంధ్రులు అవక్రపరాక్రమంతో ఏవిధంగా ఎదుర్కొన్నారో సాతవాహన పర్వంలో నిరూపించారు. బహిరంతర్మాధురీ ధుర్యమై నిలచిన సాతవాహన జీవచ్ఛిల్పకళా సరస్వతిని కన్నుల ముందుంచారు.

చాళుక్య పర్వంలో 'రాజరాజు సంభావన' ఘట్టమొక రసగుళిక. ఆ మధు రోహలు ఆంధ్రభాషా రమణి కంఠహారంలో నిలిచిపోతాయి. కాకతీయ పర్వంలో "తన బొమముడి వెంబడిఁ గన గనమను నిప్పుకలు రాలఁగాఁ గాళికయై యని" దూకిన రుద్రమాంబ యుద్ధోత్సాహము పిరికి కండకు మగటిమి నందిస్తుంది. విజయ పర్వమంతా రాయల జైత్రయాత్ర కెత్తిన వీరపతాక. ఆంధ్ర భూజానికి పల్కిన జయావళి. పేలవంగా ఉండవలసిన చరిత్ర వీరి చేతి చలువతో సొంపులువారి అమర స్రోతస్వని అయింది.

తెలుగు పలుకుబడి కున్న శక్తి ఈయన కవితలో చేవదీరింది. కాకతీయ పర్వంలో రుద్రమాంబ పరాక్రమాన్ని ఒక చిన్నిపద్యంలో—

"అరసి కనిపట్టినన్ రుద్రమాంబ చదురు
పదికి పదిపాళ్లు వీర సంపదకు కుదురు" (పుట-121)

అని చివర యమకంతో సొగసులు దిద్దారు.

"అధునూతన భావపరామృష్టములైన గ్రంథములు కొద్ది. సౌందరనందము, తుమ్మలవారి ఆత్మకథ, రాణాప్రతాపసింహ చరిత్రము, శివభారతము, ఈ రాశిలో ప్రసిద్ధికెక్కిన గ్రంథములు. ఆ జాతిగల గ్రంథము మఱల నీ యాంధ్రపురాణము"[37] అని ప్రశంసించిన విశ్వనాధవారి వాక్కులు ఈ కావ్యప్రశస్తికి తిరుగులేని సాక్ష్యం.

ఆంధ్రసామ్రాజ్యము :

జంధ్యాల సుబ్రహ్మణ్యశాస్త్రిగారి 'ఆంధ్రసామ్రాజ్యము' అనే మహాకావ్యం కూడా పై కోవలో చేరిందే. ఆంధ్రవిష్ణువు మొదలుకొని అంధ్రరాష్ట్రావతరణం వరకు గల ఆంధ్రజాతి చరిత్రకు అక్షరాకృతి కల్పించారు. పురాణగాథలను చర్విత చర్వణం చేయడం ఇష్టంలేక శాస్త్రిగారు "ఆంధ్రజన రక్షాచాతురీ ధుర్యభూధవ చారిత్రము దేశభక్తికిఁ ప్రబోధించిచ్చునంచు" భావించి ఈ కావ్యం చేపట్టారు. ఈతని ఆశయం మెచ్చుకోదగింది, "కావ్యవిలేఖన గణ్యులందు త్తమకీర్తి నాసించి" వ్రాయలేదట. ఆంధ్రమాతయెడ ప్రజలను అనురక్తులను చేయడానికిమాత్రమే వ్రాశానన్నారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆదర్శమూర్తులైన అలనాటి మహావ్యక్తులను స్మరించి ఆంధ్రు లట్టివారు కావాలని ఆశించారు—

''నావర్ణ్య వృష్టి ప్రసాదసంధాయి
　　విద్యారణ్య సదృశ మాహాత్మ్య నిధులు
సామ్రాజ్య రక్షణ చతుర తంత్రజ్ఞాని
　　తిమ్మర్సు వంటి మంత్రిప్రవరులు
కవితా పితా మహాంకవిభాస్వదలసాని
　　పెద్దన్న వంటి కవిప్రముఖులు
బలమత్త శత్రు దోర్బలశాసి కృష్ణరాజ్
　　క్ష్మావల్లభునివంటి శౌర్యనిధులు'' (పుట-221) కావాలని.

ఈ కావ్యం ఇటీవల వ్రాయబడింది కనుక (1964 లో) ఆంధ్రోద్యమ చరిత్ర మొత్తం ఇందులో చోటు చేసుకొన్నది. 'ప్రదేశనిర్మాణము' అనే పర్వంలో రాయబారము, ఆంధ్రులు పడినపాట్లు, మహాప్రాయోపవేశము, పొట్టి శ్రీరాముల పట్టుదల, న్యాయమూర్తి వాంఘూనివేదిక, నిర్మాణోత్సవము, ఆంధ్రరాష్ట్రోదయము, అన్న శీర్షికలక్రింద విపులంగా వర్ణింపబడింది.

ప్రభాతము :

అమ్మిశెట్టి లక్ష్మయ్యగారు రచించిన ఈ 'ప్రభాతము' చక్కని ఆంధ్రచారిత్రక కావ్యము. రాజమహేంద్రవర సింహాసనానికి సంబంధించిన కథ. రాజ్యకాంక్షచే విజయాదిత్యుడు అన్న కుమారుడగు కులోత్తుంగచోళుని వంచించి రాజ్య మాక్రమించడం, తిరిగి కులోత్తుంగచోళుడు రాజు కావడం ఇందులో వర్ణితమైన ఘట్టం.

రాజరాజునాటికే కాలమూర్తిచే కబళింపబడ్డ ఆంధ్రసామ్రాజ్యాలు, కూలిన కోటలు, వ్రీలిన కీర్తులు ఉన్నట్లు చిత్రిస్తూ ''చితికిన పాలరాతి నగిషీ కలమ్ములు చాకిరేవులం దుతికెడి మైలబండలయి'' నవని అశ్రువులు రాల్చారు.

''పారతంత్ర్యమ్ము తెలుగులపాల'' బడినా, ''తెలుగు సింగమ్ము లినుప బోనులను స్రుక్కినా''—అవి నా హృదయవ్రణమ్మని కవిహృదయం కంపించిన ఘట్టం ఉజ్జ్వలకళ లలితమైంది. (పుట-95) తెనుగురాజ్య సముజ్జ్వల దీపకళిక సూర్యునకు సాటియై జగజ్జ్యోతియగుచు వెలిగినరోజులను స్మరించి ''ఈనాడు కొడిగట్టి మలంగ నుండెనని'' (పుట-95) దురపిల్లుతారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

స్వదేశభక్తి, స్వజాతిభక్తి, స్వమతదీక్ష, రగిలించడమే ఈ కవిత్వధ్యేయంగా కనుపిస్తుంది. తెలుగు శౌర్యజ్వాల నూది ప్రజ్వలింప జేయడమే కవి ఆశయం. "మా దేశమా తెలుఁగే, తేనియ కండచక్కెర చవుల్ తేలించు మాబాస యా తెలుఁగే, తొల్లిటి రాచవుల్ తేలించు మాబాస యాతెలుఁగే, తొల్లి రాచూరి చెయిదుల్ దిద్దించు మా జాతి యాతెలుఁగే, మాదు తెలుంగుమేటి పసయుద్వేగించు" (పుట-64) నన్న మాటలే దీనికి ఆధారం.

"వీరప్రభాతం - చంద్రగిరిదుర్గం - చదివితే పసునులుదేరిన లేఖిని బాకై నిద్రాణమైయున్న తెలుగుజాతి శౌర్యాన్ని ఉజ్జీవింపజేయగల"[38] దని విశ్వసించిన తురగా వెంకటరామయ్యగారి మాటలు గమనార్హాలు.

చంద్రగిరి దుర్గము :

తెలుగుజాతి శౌర్యాన్ని ప్రతిబింబించే మరోకావ్యం 'చంద్రగిరిదుర్గము' కూడా అమ్మిశెట్టి లక్ష్మయ్యగారి కలంనుంచి చిందులు వారిందే. స్వతంత్రభావాలు స్ఫురించే వీరుల చరిత్రవైపే వీరిదృష్టి ప్రసరిస్తుంది.

కవి ఎక్కడా పేర్కొనలేదుగాని Robert Sewell గారి "A Forgotten Empire" లోని "The story of Barradas"[39] (1661) ఈ కావ్యానికి మూలం. వెంకటగిరి రాయల మరణం - శ్రీరంగరాయల రాజ్యాభిషేకం, జగ్గరాయల తిరుగుబాటు, యాచమనాయని రాజభక్తి ఈ కావ్యంలోని ముఖ్యాంశాలు.

రెండో తెల్గు మగంటిమిన్ జవుల నూరింపంగ వేళయ్యె....మతెన్నండోయీ మన తెన్గుదేశమున కౌన్నత్యము" (పుట-158) అన్న యాచమనాయని మాటలలో కవియొక్క ఆంధ్రాభిమానం తొంగిచూస్తుంది.

"సకల మనుజహృదయ సాంఘిక శక్తిని
రేపి రాణి రూపు మాపువాడ" (పుట-111)

అన్నమాట ఉద్యమం సంఘపరమైనప్పుడే దుష్టశక్తిని ఎదుర్కొనే జవజీవా లేర్పడతాయనే ధ్వని వుంది.

"కావ్యము ప్రస్తుతమునకు, వీరు లుద్భవించుట కనువగు సామగ్రిని కలిగి యుండుటచే శ్రీ లక్ష్మయ్య కవిగారుచిత రీతిని వారి దేశాభిమానమునుగూడ నీరీతిగా జూపి రనవచ్చును."[40]

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

2. ఆంధ్ర దేశాభిమానం :

ఆంధ్రోద్యమకారణంగా తెలుగు కవులకు తమ జాతిమీద ఎటువంటి అభిమానం కల్గిందో చూచాం. ఆదేవిధంగా నాదేశం అన్న అభిమానంకూడా తీగలు సాగుతుంది. అందుచేతనే ఆంధ్రదేశంయొక్క భౌతికస్వరూపాన్ని అద్భుతావేశంతో ఉల్లేఖిస్తూ వచ్చారు. ఈ దేశాభిమానంలో క్షేత్రప్రశస్తి ప్రముఖస్థానం వహిస్తుంది. తర్వాత నదీ, దుర్గ, నగర ప్రశస్తులుకూడా ఉన్నాయి. కాని దుర్గ, నగరప్రశస్తులు క్షేత్ర ప్రశంసలోనే విడదీయరానట్లు కలిసిపోయి వుంటాయి.

i. క్షేత్రప్రశంస :

ఆంధ్రచరిత్రలో కాకతీయ సామ్రాజ్యానికి రాజధానిగా వెలిగిన ఓరుగల్లు, ఆంధ్రశాతవాహనుల విహారస్థలమై శిల్పకళాలయమైన అమరావతి, రెడ్డిరాజుల ప్రాభవోన్నతులకు అండగా నిలిచిన కొండవీడు, విజయనగర రాజులచేతి చలువన అందాల పందిళ్ళు నిల్పుకున్న హంపీ పెనుగొండలు, శిల్పశక్తికి, శివభక్తికి వంతెనలు నిర్మించిన దక్షారామం, ఆధునికాంధ్ర కవులను అతిగా ఆకర్షించిన మహనీయ క్షేత్రాలు, వీటిలో హంపీక్షేత్రప్రశంస ప్రధానంగా నిలుస్తుంది.

హంపీక్షేత్రము :

బూదిలో కలిసిపోయిన పూర్వాంధ్ర వైభవానికి ప్రాణప్రతిష్ఠ చేసిన కావ్యం 'హంపీక్షేత్రము' అనేది. కర్త, కోడాలి సుబ్బారావుగారు. కవి హంపీని దర్శించిన మరుక్షణమే గత వైభవమంతా కలగా మెదిలి గుండెలోనుండి వెలి జిమ్మిన బాష్ప సంగీతము, శిల్పసందేశము ఇది.

> "శిలలు ద్రవించి యేడ్చినని జీర్ణములైనవి తుంగభద్రలో
> పలి గుడి గోపురంబులు, సభాస్థలులైనవి కొండముచ్చు గుం
> పులకు, చరిత్రలో మునిగిపోయిన ఆంధ్ర వసుంధరాధి పో
> జ్జ్వల విజయ ప్రతాప రభసం బొక స్వప్నకథావిశేషమై" (పుట-3)

వజ్రంవంటి ఈ పద్యంలో కఠిన శిలాహృదయుల్నికూడా కరగిస్తారు. ఇందులో చాకలిదాని మేడ, హంపీ స్థాపన, విద్యారణ్యులు, కనకాభిషేకము, తళ్ళికోటయుద్ధము మొదలయిన శీర్షిక లున్నాయి. అన్నీ ఏదో ఒకవిధంగా హంపీతో అనుబంధ మున్నవే.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆ శిథిలాలలో కవి చూచింది "తెలుగు రారాజు పందిన యశస్సు" (పుట-9) కనకాభిషేకము అనే శీర్షికలో శ్రీనాథుడు పొందిన గౌరవాన్నిచూచి ఉప్పొంగిపోయి కవి శ్రీనాథునినోట ఈవిధంగా పలికిస్తాడు.

"తెలుగు ప్రజల్ ధరిత్రి రవితేజము వెల్గిన నాళ్ల సంపదల్
కలిగినవారునై సుఖముగా వసియించెడు వారునై మహా
త్ములు స్తుతియించువారునై పొందుదురమ్మ స్వతంత్రతన్ భవత్
ద్బలమున" (పుట-33) అని తరతరాల తెలుగుప్రాభవం- అందులోనూ 'స్వతంత్రతన్' నిలిచిపోవాలన్నది గమనించదగింది. పైగా "డిండిముని ఓడించుట యనగా తెలుగుప్రతిభ దక్షిణదేశమున స్థిరపడుటగానే ఈకవికి భాసించినది"[41]

"తెల్గు భువనప్రళయంబున కడు కట్టువేసిన" మహనీయమూర్తి విద్యారణ్య స్వామిని అభిమానానికి మారుపేరైన వీరమనీని స్తుతించి "దేశభక్తులలోటు తెల్గు దేశంబున చూపట్ట" దన్నారు.

తళ్లికోట యుద్ధానికి తరలిపోయేముందు రామరాజు 'ఆనెగొంది'కి కాపుగా తిరుమలరాయని నియమిస్తారు. దాన్ని రక్షించలేక శత్రువుల్ని నివారించలేక తిరుమలరాయలు పిక్కబలం చూపిస్తారు. ఈ అవమానానికి సుబ్బారావుగారు క్రుంగిపోయి—

"నిలిచి ఖడ్గము త్రిప్పుము చాలు జోదులే నరుకు
రాంధ్ర ఖడ్గచలనంబులలో లయరుద్ర తాండవ స్ఫుర
ణము నిల్చు" (పుట-35)

నన్నారు. ఆంధ్రుల కత్తివేటుమీద కవికున్న విశ్వాసం చెప్పలేనిది.

జీర్ణ విద్యానగర పూర్వవైభవానికి పరవళ్ళు త్రొక్కిన కోడాలి హృదయం ప్రతిపదంలోనూ కనుపిస్తుంది. "తెనుగుజాతీ, తెనుగు సారస్వతమూ ఉన్నంత కాలం హంపీక్షేత్రకావ్యం నిలుస్తుంది."[42]

రామచంద్రుని హంపీయాత్ర :

ఆచార్య గంటిజోగి సోమయాజిగారి కృతి. రామచంద్రుడనే యువకుడు ఆంగ్లవిద్యాభ్యాసం తరువాత, భావ పరివర్తనంకలిగి హంపీ శిథిలాలను దర్శించాలనే కుతూహలం కలగడానికి అతనిలో ఆంధ్రాభిమానం పరవళ్లు త్రొక్కడమే కారణమని

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చెప్పి, సోమయాజిగారు స్వీయతత్త్వాన్ని ఆవిష్కరిస్తారు. శిథిల శిల్పసందర్భంతో యువకునకు కలిగిన భావవీచికలు కవితామయంగా చిత్రిస్తారు. కవి ప్రతిభకు నిదర్శనంగా నిలిచేఘట్టాలు విఠలాలయ వర్ణన, కృష్ణరాయల వర్ణన మొదలైనవి. క్షేత్ర ప్రశస్తి ద్వారా ఆంధ్రులకు తమ దేశంమీద ప్రేమను ప్రేరేపించడమే కవి ఆశయంగా కనుపిస్తుంది.

అయ్యగారి విశ్వేశ్వరరావు ప్రచురించిన 'హంపీక్షేత్రము'లో-

''ఏర లున్నార లాంధ్రుల పేరు నిల్ప
హంపి కూలుటె యాదిగా నాంధ్రతేజ
మంతరించెను దారిద్ర్యవంశ హెచ్చె
దాస్య పైశాచికమ్ములు దాపురించె''[43]

నని ఆంధ్రలక్ష్మి శైథిల్యానికి చింతించారు.

హంపీక్షేత్ర ప్రశంసను ఒక నూత్నపద్ధతిలో చేసినవారు గుఱ్ఱము వెంకట సుబ్రహ్మణ్యంగారు. హంపి అందచందాలు వర్ణించడంతో తృప్తిపడక ప్రాచీన కవులందరికి హంపి 'నమూనా' లందించిందన్నారు.

''అరుణాస్పదము దీని నొరవడిగా
నుంచుకొనియె పెద్దన్న వర్ణనము సేసె
గిరి నదీ ప్రణయమ్ము గీల్కొల్పె భట్టు
మూర్తియుఁ బంపయోరగి త్తీరు జూచి
సిద్ధయక్షాటుల జిత్రించె నిచ్చట
తీర్థాధ్వగులఁ గాంచి తిమ్మనకవి
ఋశ్యమూక మతంగ హేమకూట సమీక్ష
రామాభ్యుదయకర్త వ్రాసెఁ గృతిని
రామలింగన నిగమశర్మను దదీయ
సోదరిని జుట్టు పట్లన జూడఁబోలు
కావ్యలోకమునకుఁ దాన కారణముగఁ
బరిఢవిల్లిన పురమిది పాడుపడియె.''[44]

పెనుగొండ లక్ష్మి :

'క్షేత్రప్రశస్తి'కి సంబంధించిన కావ్యాలలో పుట్టపర్తి నారాయణాచార్యులవారి 'పెనుగొండ లక్ష్మి' మొట్టమొదటిది. ఈ కావ్యం ఆయన పన్నెండువత్సరాల ప్రాయ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మున వ్రాశారు. కాలగర్భాన కలిసిన కళామతల్లి చిర దరహాసాలను తమ పెదవుల మీదికి తీసికొనివచ్చి మన కందించారు. వెలలేని ఆనాటి శిల్ప శిథిలాలను చూచి—

"ఉలిచేరాలకు చెక్కలింత లిడి యాయుః ప్రాణముల్పోయు శి
ల్పుల మాధుర్యకళాప్రపంచములయంబు జెందె పాతాళమున్
గలసెన్ బూర్వ కవిత్వవాసనలు, నుగ్గయిపోయె నాంధ్రావనీ
తల మెల్లన్ ఇక లేవు" (పుట-6) అని తల ఊచారు. ఆంధ్రుల రక్త నాళాల్లో తేజము చిల్కరించమని దేవిని ప్రార్థించారు.

కావ్యంలో కోట, రాజవీధి, శిల్పము, బొబయ్యగోరీల ప్రశంస, తిమ్మరుసు, భట్టుమూర్తి, విద్యారణ్యులు, కృష్ణరాయల ప్రశస్తి వర్ణింపబడినాయి. 'గగనమహలు' అను శీర్షికలో ప్రాచీన రాజవైభవము, పరాక్రమము, కవితాప్రాగల్భ్యము ధ్వనిస్తాయి. తుదకు వర్తమానదుస్థితికి "బాష్పస్నిగ్ధముగ్ధాంజలుల్" సమర్పించారు.

ఆకారంలో చిన్నదైనా రాళ్ళపల్లివారి పెనుగొండ కొండ అనే కవిత అర్థంలో అగ్రగామిగా నిలుస్తుంది. విజయనగరాధీశుల విక్రమక్రమణాన్ని విస్పష్టంగా పాఠకుల ముందుంచగల్గుతుంది. పఠితల నరనరాల్లో జ్వాలలు రేపుతుంది.

ఈ పెనుగొండ కొండ
చనిన నాటుల తెలుగు కత్తుల
సాన బెట్టిన బండ
ఈ పెనుగొండ కొండ

— —

వెలుపు లెఱుగని బిరుదు నడకల
విజయనగరపు రాచకొడుకులు
పౌరలఁ బోయగఁ గరుడు కట్టిన
పచ్చినెత్తురు కండ
యీ పెనుగొండ కొండ"[47]

అని పూర్వపరాక్రమాన్ని గుండెల్లో నిలిపి కర్తవ్యం ప్రబోధిస్తుంది.

రాళ్ళపల్లివారి 'పెనుగొండ కొండ' వంటిదే మున్నంగి శర్మగారి 'రేనాటి కొలుపు'[48] అనే కవిత. ఉత్సాహం ఉధృతమై ఉప్పెనలా సాగిన రచన.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"పాదరా రేనాటి కొలుపు సుతిగలిపి
వాడవాడలు గూడి పరవళ్ళు ద్రొక్కి
— — ....
పొడిచి నడిచెడు నెదిరి యుడుకు నల్లకుద్రుళ్ళి
పడు తెలుగు వాదరకుఁ బడియైన మగటిమి"

ఈవిధంగా సాగుతుంది. పదాల్లో పదునుకత్తుల ఝళిపింపులున్నాయి. భావాల్లో ప్రబోధ ప్రాభవా లున్నాయి.

ఓరుగల్లు కోట :

అభిమానం అధికమయ్యేకొద్దీ పరనింద పంజా విప్పుకుంటుంది. క్షేత్రమహత్తును వస్తువుగా స్వీకరించి వ్రాసిన చాలగ్రంథాల్లో పరనింద అధికంగా కనుపిస్తుంది. కాని శ్రీనివాస సోదరులు వ్రాసిన 'ఓరుగల్లు కోట' అనేకావ్యం దీని కపవాదం. ఆంధ్రేతరులకు కలంకమైన విషయాలజోలికి పోలేదు. కాకతీయుల పాలననాటి ఆర్థిక, రాజకీయ, సామాజిక పరిస్థితులను మళ్ళీ నెలకొల్పాలన్న ఉద్దేశంకూడా ఇందులో కనుపించదు. నాటి మతాన్ని పునరుద్ధరించాలనే కాంక్ష లేదు. జి. వి. కృష్ణారావుగారు చెప్పినట్లు "అప్పటి శిల్పనైపుణ్యాన్ని, అప్పటి కవితాశక్తిని, నాటి ఉత్సాహాన్ని పురస్కరించుకొని మళ్ళీ ఆంధ్రులను నూతన ఉత్తేజితులను చేయుటయే కవుల ఆదర్శం"[47]

ఇందులో కాకతీయచరిత్రలోని ముఖ్యఘట్టాలయిన ఓరుగల్లు స్థాపనము, ప్రోలరాజు వధ, కవిబ్రహ్మ ఆగమనము, రుద్రమదేవి ప్రతాపము, ప్రతాపరుద్రుని రాజ్యచ్యుతి వర్ణింపబడ్డాయి. కోటలోని ప్రతి అణువులోను "ఎచటఁ బట్టిన గింగురులెత్తుచున్న, ఆంధ్ర నాగరకత విజయపు చరిత్ర" గోచరించింది.

'భారతనారీ హృదయము' అను శీర్షికలో రుద్రమదేవి పలికిన—

"భారతనారీ హృదయము
కోరకము కన్న మృదువు, కుత్సితవిధికిన్
దారుణ నిర్ఘాతమ్మును
నేరని గతిఁ గఠిన తీవ్రనిష్ఠురము సుమా"

అన్న పౌరుషోక్తులలోని శౌర్య రసోల్బణము అతి రమ్యంగా చిత్రింపబడింది. ఫలశ్రుతిలో అలనాటి తెలుగురాజు కిరీట రుచులు, తెనుగుబిడ్డ కదాని పల్కులలోని వీర

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రేఖలు తెనుగుజోదు కరాగ్ర తరవారి రాల్చిన ఎర్రని ముత్యాలు. "తలచి భావించి గరువించి తలలు వించి" సమార్ద్రహృదయంతో స్వీకరించాలని ఆశించారు. ఉదాత్త ఆశయంతో నిర్మించిన కావ్యం గనుకనే "ఈ కావ్యంలో సంకుచిత జాతీయతకు తావులేదు"[49] అన్నారు కృష్ణారావుగారు. "ఈవిధముగా ఓరుగల్లుకు సంబంధించిన చారిత్రక ఘటనలు, శిల్పములు కేంద్రాంశములుగా, ఆంధ్రాభిమానమును ప్రబోధించిన కావ్యమిది"[50]

అఖిలాంధ్ర పురాప్రశస్తి ప్రకటనకు 'ఓరుగల్లు' ప్రతీకగా నిలిచింది. అందు చేతనే ఎందరో కవులు దాన్ని ఆరాధించారు.

"ఆంధ్రజనములు దౌర్భాగ్యమవతరించి
యే దుహీపాప ఫలమొ యే హీనజాతి
దృష్టి దోసమ్మొ సోకి జీర్ణించిపోయె"[50]

నని శిథిలదుర్గాన్నిచూచి చింతించారు పాటిబండ మాధవశర్మగారు. దుర్గ నిర్మాణ పటిమకు నివ్వెరగంది శర్మగారు—

"ఇంతింత లేసి వెల్లెత్తిరో బండలు
కోటగోడలు మిన్ను కొమ్ముదాక
కల్పాంతకాలమ్ము గడవ నిల్చు నాకా
దుర్గ ద్వారబంధాలు కదలవయ్యె
ఆతుకులే లేకుండ కట్టిరి రెట్టాకో మహో
న్నత శృంగములతోడ నగళు లన్ని
నూటేసి పుట్లయినుంప కత్తిశముల నెటు
మోసిరో సమిత్తలుము లందు"

అని నిఖిలాంధ్రజాతికి శిథిల దుర్గాన్ని చిత్రించి చూపెట్టారు. ఆంధ్రసామ్రాజ్యలక్ష్మిని చెఱపట్టిన తురక మన్నీలను నిరసించారు.

ధూపాటి కొండమాచార్యులవారి 'ఆంధ్రనగరము' అనే ఖండికలోకూడా ఓరుగంటి ప్రాచీనవైభవాలు పలుకుకొని పలకరిస్తాయి. కవుల కలాలకు పదును పెట్టిన వీరకల్లు ఈ ఓరుగల్లు. అందువల్లనే కవి—

"రుద్రమాదేవి పాలించు రోజులందు
ఒక్కరుడ కాకపోయితి నక్కటకట"

అని చింతించారు. ఆవేశము, ఆవేదన రెండూ మిశితమైన రచన యిది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

దాక్షారామము :

దాక్షారామ సందర్శనంలో ఇంద్రగంటి హనుమచ్ఛాస్త్రిగారిలో కలిగిన రస స్పందనమే 'దక్షారామము' అనే కావ్యరూపం దాల్చింది. మనస్సును, వచస్సును, తపస్సును, నమస్సును ఆంధ్రమాతకే అర్పణచేసినవారు ఇంద్రగంటివారు. నిఖిల సంపన్నమైన ఆంధ్రచరిత్ర నిక్షేపాలను త్రవ్వి ఉజ్జీవసామగ్రిగా అందించడమే కవి ఆశయం. "ఆంధ్రమాతను తిరిగి అంతరాంతర నితాంతముగా ఆరాధించవలె. తదావేశమును ఆవాహన చేయవలె. ఇష్టార్థమును స్పష్టముగా గుర్తించవలె"[51] నన్న ఆదర్శమే కవి నీ కావ్యరచనకు ప్రేరేపించి యుండవచ్చును.

ఆంధ్రదేశంలో సామ్రాజ్య స్థాపనాస్థానాలే కాక శిల్పకళాక్షేత్రాలు, దివ్యాపగా తీర్థాలు అనేకం ఉన్నాయి. అందులో దాక్షారామక్షేత్రం ఒకటి. మాతృదేశ రూపనిర్ణ యానికి ఒక దీపంగా ఉపకరించిన ఈ క్షేత్రప్రశంస ఆంధ్రుల్లో అభిమానాన్ని రగి లిస్తుంది.

> "రావోయీ అధునాతనాంధ్ర సుకుమారా ! రమ్ము ప్రాగంధ్రభూ
> శ్రీ వాల్లభ్య కథాకలాప విలసద్దృశ్యమ్ములీ నేల నా
> తో వీక్షింపుము, కంట బాష్పజలబిందుల్ చింద, నీయాత్మలో
> బూవుం దావులు, మాకరంద ఝరు లుప్పొంగన్ రసజ్ఞాంకమై" (పుట-3)

అని ఆంధ్రుణ్ణి తనతో తీసికొనిపోతారు. భావబలంతో ఎగిరి పురాప్రాభవాన్ని తిల కించిన వీరి చక్షువు రెండవకొసలో ప్రకృతావస్థ ధ్వనిస్తుంది. అందుకే నారాయణ రెడ్డిగారు "శైవక్షేత్రమును కావ్యవస్తువుగా తీసికొన్నను ఆంధ్రాభిమానము వ్యక్తీక రింపబడిన కావ్యమిది"[52] అన్నారు.

అమరావతి :

"నవ్యాంధ్ర సాహిత్య సంస్థానాస్థానంలో సరస్వతీ సింహాసనానికి సమీపంగా ఒక ప్రముఖస్థానం అలంకరింపదగ్గ శిల్పకావ్యం"[53] అమరావతి. కొండూరి వీర రాఘవాచార్యులవారు దీని కర్త. అపరిమితమైన ఆంధ్రాభిమానం, పరంపరాగతమైన శిల్పకళాభిరతి, అతివేలమైన కవితావేశం పండించుకొన్నవారు కొండూరివారు. ప్రాచీనాంధ్ర శిల్పనాగరకతావైభవాన్ని ప్రదర్శించి ఆంధ్రులహృదయాలను ఉద్దీపింప జేసి స్వధర్మానుష్ఠాన తత్పరులుగా చేయడమేవిక ధ్యేయం.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అమరావతిక్షేత్రం ఆంధ్రులకే కాక సమస్త భారతజాతికే స్మరణీయమైన చారిత్రక ప్రదేశం. ఆంధ్ర శాతవాహనులకు రాజధానిగా వెలిగిన ధాన్యకటకమే కాలక్రమాన ధరణికోట, అమరావతి అనే రెండు గ్రామాలుగా రూపొందాయి. బౌద్ధ క్షేత్రాల్లో అమరావతి శిరోమణి. ఆంధ్రశిల్పుల దివ్యశిల్పకళాకౌశలానికి గీటురాయి.

అమరావతిలోని శిల్పకళాలక్ష్మికి దర్పణంగా ప్రాచీనాంధ్ర రాజ్యవైభవానికి కరదీపికగా నిలుస్తుంది ఈ 'అమరావతి' కృతి.

''విహరించినది తెల్గు వీరుల బావుటా
ధర్మమ్ముతో దిశాంతములయందు
దిద్ది తీర్చినది దిగ్దేశమ్ములను నాంధ్ర
సంస్కృతి నూత్న వాసనలు చిమ్మి

— — —

శాంతి దైవార సర్వ ప్రజాసుఖమ్ము
వెలయజేసిన నలనాటి తెలుగుజాతి'' (పుట-6)

అని దేశప్రశంసలో జాతియొక్క నిసర్గగుణాన్ని పొదిగారు. ''మఱల నేడు పురాణ హైందవలక్ష్మీ నీలాసోన్నతుల్'' మెరసిపోవాలని కాంక్షించారు. తదనుగుణంగా జాతి తనను తీర్చి దిద్దుకోవాలన్న ప్రబోధం తొంగిచూస్తుంది.

విశ్వనాథ సత్యనారాయణగారి ''కొండవీటి పొగమబ్బులు'' అనే ఖండిక కొండవీటి దుర్గాన్ని చూచినప్పుడు కవికి కల్గిన ఆవేదనకు చిహ్నమే. దగ్ధాంధ్రరాజ్య దుస్థితి వెనుక దాగిన పురాప్రాభవం ధ్వనిస్తుంది కృతిలో.

దువ్వూరి రామిరెడ్డి గారి 'కొండవీడు' అనే పద్యాలుకూడా ఈ కోవలోవే.

బుద్ధిరాజు హనుమంతరావు కొండపల్లి దుర్గము అనే శీర్షిక క్రింద—

''అన వేమారెడ్డి అంతఃపురంబులు
శుక పికాదులకును జోటులాయె''

— — —

గజపతి రాజులు కరుణతో పాలించు
కోట వానరులకు జోటులాయె''

అని అలనాటి రాజుల గొప్పదనాన్ని సూచించి వర్తమానాంధ్రులలో అభిమానాన్ని రేకెత్తించ యత్నిస్తారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ii. నదీ ప్రశస్తి :

తెలుగునాట ప్రవహించే గోదావరీ, కృష్ణా, తుంగభద్రా, పెన్నా నదులను ఆధారం చేసుకుని ఆంధ్రాభిమానాన్ని రేకెత్తించడానికి కవులు కొన్ని కావ్యాలు - వర్ణనలు చేస్తూవచ్చారు. దేశ భౌతిక సంపత్తిలో నదీసంపత్తి గణ్యమైంది. పూర్వాంధ్ర రాజులు నదీతీరాల్లోనే తమ రాజధానులు స్థాపించుకున్నారు. కృష్ణాతీరంలో ధాన్యకటకము, గోదావరీతీరంలో రాజ్మమేంద్రవరము, తుంగ భద్రలలో హంపీ, పెన్నానది తటాన విక్రమసింహపురి స్థాపితాలైనాయి. అందువల్లనే ఆధునికాంధ్రకవులకీ నదులు ప్రాచీనవైభవాలను స్మరింపజేసేవిగా గోచరించాయి. విశ్వనాథ సత్యనారాయణగారు—

"గోదావరీ పావనోదారవాః పూర
మఖిల భారతము మాదన్న నాడు
తుంగభద్రా సముత్తుంగ గానముతోడ
కవుల గానము శ్రుతి గలయునాడు
పెన్నానదీ సముత్పన్న కైరవదళ
శ్రేణిలో తెన్గు వాసించునాడు
కృష్ణా తరంగ నిర్ణిద్ర గానముతోడ
శిల్పమ్ము తొలిపూజ సేయునాడు
అక్షరజ్ఞాన మెఱుగదో యాంధ్రజాతి
విమల కృష్ణానదీ సైకముల యందు
కోకిలపుఁ బాట పిచ్చుకగూండ్లు కట్టి
నేర్పుకొన్నది పూర్ణిమా నిశలయందు"[54]

అని నాలుగు తెలుగునదులను కేంద్రాలుగా తీసికొని ప్రాచీనకాలంలో జరిగిన సాహిత్య, శిల్పకళా విలసనాన్ని స్ఫురింపజేశారు.

"కృష్ణాతరంగ పంక్తిన్ ద్రొక్కి తుళ్ళింత
నాంధ్ర నౌకలు నాట్యమాడునాడు"[55]

అని రాయప్రోలువారు ఆంధ్రుల నౌకా వ్యాపార పారీణతను స్మరిస్తారు. అఖండ గోదావరిలో దాగిన చాళుక్య నాగరికతకు చేయి అందించారు.

"శబ్దశాసనుని ద్రాక్షా కవిత్వమును గా
మించి, యెన్నాళ్ళు లాలించినావొ?"[56]

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అని జాషువా అఖండ గౌతమిని స్తుతిస్తారు. ఇదేమార్గంలో 'గోదావరి' అన్న ఖండికలో కందుకూరి రామభద్రరావుగారు—

''రాజనరేంద్ర సామ్రాజ్యవైభవ రమా
మకరతోరణ రత్న మంటపంబు
వాగనుశాసను సాగ్వైభవంబులో
గసటువో బోవు గంగాభవాని
కదనమ్ములో నగ్ని కణములు గురిపించు
తెలుగువీరుని శౌర్య తీక్ష్ణగుణము
రత్నరాసులతో దరంగమ్ములం దూగు
నౌకా కనకకేతనముల మెఱుపు
కనులలో గన్న భాగ్యశాలినివి తల్లి
శోభ వెడలిన ఆంధ్రభూసుత పునః ప్ర
యత్న వాంఛారతికి హృదయమ్ము పొంగ
శ్రావ్యగళమెత్తవమ్మ ! ప్రస్థానగీతి''[57]

అని ప్రాచీన ప్రశస్తికి జోతలిడి, భవిష్యన్మార్గాన్ని సూచించమని వేడుకుంటారు.

''గౌతమీ స్రోతస్వినీ తరంగాళిలో
జిలిబిలి రాగాల విలసనంబు''[58]

పెనుమర్తి వెంకటరత్నంగారిని కదిలిస్తుంది. కృష్ణవేణి ఆంధ్రుల పిరికిదనాన్నిచూచి నవ్విందట.

''చిరుతరంగాళి నృత్య మాధుర తెలర్ప
గాన మొసరించు కృష్ణవేణీ నవీన
ఫేన హాసము నాంధ్రుల పిరికితనము
చూచియే యేమొ యదియును జోద్యముగను''[59]

3. ఆంధ్రభాషా సాహిత్యాభిమానాలు :

ప్రాచీనాంధ్రకవుల్లో శ్రీనాథుడు, కృష్ణదేవరాయలు 'దేశభాషలందు తెలుగు లెస్స' అని కీర్తించారు. కాని ఆధునికకాలంలో దాని ప్రశస్తిని చాటడానికిగల కారణం వేరు. ఒక ప్రత్యేకమైన ఆంధ్రాభిమానాన్ని ప్రజల్లో కలిగించడానికి సాధనంగా భావించారు నేటికవులు. జాతి, దేశాభిమానాలతోపాటు భాషనుకూడా చేర్చి ఆంధ్రోద్యమానికి ఉన్ముఖంగా ప్రజలను నడిపించడానికి యత్నించారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"పాల క్రొమ్మీగడ, మకరందకణములు, పూలలావణ్యము, సెలయేటి ఒయ్యారము, 'కలగలిపి' తెలుగుభాషగా రూపొంది "దశత్రింశలక్షణన ప్రసన్న రసనా దేవాలయాభ్యంతర"[60] సీమల్లో నిలిచిఉందని ఉత్ప్రేక్షించారు రాయప్రోలు వారు. ఈ బాసకు రూపాన్నిచ్చి ఆరాధించిన కవులు—"సంస్కృతంబుతో కొన్ని తెనుంగు నేరి" శ్రుతి శుభగంగాభారతాన్ని తీర్చిదిద్దిన నన్నయ్య - తెనుగునుడికి గుడికట్టిన తిక్కన, 'సుధాధునీతరంగ మృదు మృదంగ భంగి' భాగవతాన్ని నిచ్చిన పోతన్న - 'మొగ్గలు నవ్వి పువ్వులగు పోల్కి' భావసుమాల విరియజేసిన అల్లసాని పెద్దన - ముద్దుపల్కుల ముక్కు తిమ్మన్న, 'తెనుగువాకిట 'శర్కరోపములు పంచిన' పింగళి సూరన - 'తంబుర తీవెలలో తానమును తొణికించి తెనుగు రవలకు జవకట్టిన' భట్టుమూర్తి - మున్నగువారు మరెందరో"[61]

ఆంధ్రవాణి "లేజవరాలి మోలికి జిలేబికి బాలరసాలపల్లవ శ్రీ"కి రుచు లందిస్తుందని ప్రస్తుతించారు తుమ్మలవారు.[62] ఈ విశాలవిశ్వంలో తెనుగునుపోలిన వచస్సు లేదని చెప్పడానికి 'ఎల్ల ఖండమ్ములవారి మెప్పులే సాక్ష్యము' లని వాకొన్నారు. జాతికొక మహత్తర సందేశం యిస్తూ.

"ఊరక రాష్ట్రమాడిపడుసొక్క మహేశ్వరి నట్లు మాతృభా
షా రమణిన్ భజించుటకు సంబరమందని చచ్చు జాతికిన్"[63]

అని మాతృభాషావ్యసనం అనివార్యమన్న అభిప్రాయం వెలిబుచ్చారు.

"నీ యనాదరణకతన మేటి నీభాష పొలిమేర దాటలేదు"[64] అని నిరపించారు జాషువాగారు. వీరి తెలుగుతల్లి, ఆంధ్రభోజుడు, శబ్దశాసనుడు, తిక్కయజ్వ, తెలుగు వెలుగు, భట్టుమూర్తి మున్నగు కవితలన్నీ సాహిత్యప్రశస్తి సంబంధులే.

పెనుమర్తి వెంకటరత్నంగారి 'రత్నాపణము' అనేకావ్యం ఈసందర్భంలో కన్నుల కద్దుకోదగింది. విరిసీ విరియని గులాబి ఆయన. మొగ్గగా ఉన్నప్పుడే ఈ గులాబిని విధి దిగంతాలకు విసరివేసింది. 23 సంవత్సరాలైనా నిండకముందే ఆయన జీవితం అంతమయింది. బ్రతికివుంటే మహాకవి అయ్యేవాడని చెప్పడానికి మిగిలి ఉన్న ఆయన కవితా ఖండాలే సాక్ష్యం. 'తెలుగు పాట'లో మూర్తీభవించిన ఆయన తెలుగు అభిమానం గుబాళిస్తుంది.

"అలరు తేనెలకు నావలిగట్టిన
కండ చక్కెరకుఁ గడవలు పట్టిన

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అమృతపు సోనలలో తిరుగాడే
తెలుగు బాస నాది, కమ్మని
తెలుగు పలుకు నాది''[65]

తెలుగుకై తల నొరసిన తీయదనము
తెలుగు కత్తుల మెరసిన పులకరింపు
తెలుగు పాటలలోన ప్రతిధ్వనించి
ఇగురుపెట్టెడు నా ప్రమోదు చెడదకూడ''[66]

అని ఒకకావ్యం వ్రాయదగినంత వస్తువును చిన్నపద్యంలో నిరూపించగలుగుతారు.

''పండ్రెండుదేశాల పలుకుబళ్లకు మానికము నిగ్గన్న తెన్గమ్మ పలుకు''[67] అన్నారు కొందరు.

పరభాషా వ్యామోహితులను నిరసించడంకూడా కనుపిస్తుంది—

''ఇంట నపరంజిపాత్రల నెసగుచున్న
కమ్మ తేఁట తేనియలనుఁ గాలదన్ని
పొరుగు పుట్లమ్మ పుల్లని పుల్లగూరఁ
దిరిపెపుం గొసరులఁ గోరి తినెదరమ్మ''[68]

అంటారు మైసూరు చంద్రశేఖర్‌గారు.

పూడిపెద్ది వెంకటరమణయ్య, నార్ల చిరంజీవిగార్లు వ్రాసిన 'తెలుగుపాట'లో-

'అమ్మమాటనే
పాలమాటనే
పైడిమాటనే
తెలుగుమాటనే
తేటమాటనే''[68]

మరిచేవాళ్లను, గుర్తు పట్టలేనివాళ్ళను ద్రోహులన్నారు.

తెనుగుతల్లిని, తెనుగు సాహిత్యాన్ని ఒకేపద్యంలో శ్లేషించారు. పూతలపట్టు శ్రీరాములు రెడ్డిగారు. ఆయన కవితాప్రావీణ్యంవల్ల రెండుభావాలూ రెండుగా చీలి కన్నులముందు నిలుస్తాయి.

''కోమలపదములు, గురువాక్చమత్కృతి
సురుచిరధ్వని యలంకరణ సహిత

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

లక్షణ లక్షిత లలితావయవములు
    వినుత గుణంబులు విమలవృత్తు
లమల రీతులు మహాహరవృత్త చరితమ్ము
    లర్థ మొసగు హర్వు లమరు పలుకు
విశద విజ్ఞానంబు విశ్వకల్యాణంబు
    గలిగింపనెంచు దొక్కపు మనంబు
మహిని ప్రాణికోటులనుండి మనుజ తతిని
వేలుపరచి మేల్మి నొసగు పెద్దబుద్ధి
యలరి యవ్యయ రూపిణివైన నిన్ను
మించు వేలుపు జగముల నెంచగలదె?''[70]

పండిత పెనుమత్స సత్యనారాయణ రాజుగారు 'కవిత్రయావేదన' అనే కావ్యంలో మాతృభాష మహత్తును హిమవచ్ఛృంగోన్నతాలకు తీసికొనిపోయారు. స్వభాషాభిమానంకంటె మించిన మతంగాని, వేదంగాని, యోగంగాని, రాగంగాని, త్యాగంగాని లేదట. స్వభాషాభివృద్ధి స్వరాష్ట్రసంపాదనకు హేతువవుతుందని విశ్వసిస్తారు. భిన్నవర్ణాలవారిని, భిన్నశాఖలవారిని, భిన్నమతస్తుల్ని ముడివేసి ముందుకు నడిపించగల్గింది మాతృభాష. అందుచేతనే రాజుగారు మాతృభాషే 'నాదేశం, నా ధనం, నా జ్ఞానం, నా స్వాతంత్ర్యం, నా మోక్షం''[71] అన్నారు.

''మార్దవ మాంధ్రంబు మధుర మాంధ్రంబు
హార్దమై శ్రావ్యమై యాంధ్రంబు తనరు''[72]

అంటారు ఏ. వి. నరసింహం పంతులుగారు. భాషాచారిత్రకులకు బాధ కలిగించినా ''వేదకాలమునాడె విశ్రుతి గాంచి, వేదప్రసిద్ధమై వెలయు నాంధ్రంబు'' అన్నారు.

పంచాగ్నుల ఆదినారాయణశాస్త్రిగారి 'అర్చన-ఆహ్వానము' అనే కవిత భావోన్నతమైంది. ఆంధ్రభాషా సారస్వతాలకు అంట్లు ద్రొక్కి, పెంచి, పోషించి, ఫలాలు దించిన కవులందరినీ స్తుతించారు. వీరు కవుల కవితామాధుర్యాన్ని ధ్వనింపజేసిన తీరు అసాధారణమైంది - ఉదాహరణకు,

''నన్నయ్య యింటిలో నాణెంబులైన కనకాంబరాలు,
తిక్కన్న పూదోట మొక్కలంగల్గు చక్కందనాలు, శ్రీ
నాథుదేర్చిన చిట్టి చేమంతి''[73] ఇలా సాగుతుంది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మాతృభాషలో మాట్లాడడం అవమానంగా భావించే ఆంధ్రులున్నారు. పర రాష్ట్రీలవారు ఆవిధంగా భావించరు. ఎన్నిభాషలు వచ్చినా, ఎన్నిప్రాంతాల మెట్టినా పుట్టుబాసనుమాత్రం మరచిపోరాదు. అందుకే భాగవతుల నరసింహశాస్త్రిగారు—

''అరవంబో మహారాష్ట్రమో తురకమో, ఆంగ్లంబో బంగాళమో
సరదాకో మరి దేనికో చదువుకో సాధించుకోగాని నో
దరుడా? ఆంధ్రుడనంచు చెప్పికొనుచున్ ధర్మంబు పాటింపవే
మరువన్ పాడియె మాతృభాష! యది సంభాషింపగారాదాకో''[74]

అని ఆంధ్రుణ్ణి హెచ్చరిస్తారు.

ఆంధ్రభాష రూపలావణ్యాన్ని మనోహరంగా నిరూపించే కవిత కోరిమిల్లి వీరసోమ సత్యనారాయణగారిది—

''హృదయానందములై, సుధా మధురిమోపేతంబులై, శర్కరా
కరళీ దుగ్ధమరంద ధారలయి ద్రాక్షాకల్పకుంభద్ర సా
ఘ్యదయోల్లాసములై, సమస్తజన సంపూజ్యములైనట్టి నీ
మృదువాచా విభవంబు నెన్నెదను తల్లీ ఆంధ్ర సద్భారతీ''[75]

భాషాసారస్వతాలను ఆంధ్రోద్యమ అభిమానయుక్తంగా ప్రశంసించినవారిలో ముత్తేవి లక్ష్మీనరసింహదాసు. కేసరి ఆదినారాయణశర్మ. బి. యస్. మూర్తి, గుర్రప్పడియ ఆంజనేయులు, అబ్బరాజు వెంకటరంగరావు, మల్లాది సూర్యనారాయణ శాస్త్రి, కొండూరి వీరరాఘవాచార్యులు, అయ్యవారి విశ్వేశ్వరరావు, భాస్కరాచార్య రామచంద్రస్వామి, గంటి కృష్ణవేణమ్మ, అ. సీతారాముడు, సాదిలి రామస్వామి, ప్రభృతులెందరో ఉన్నారు.

4. అంచులు దాటిన అభిమానం :

నది తటాలను ఒరసికొని ప్రవహించినంతవరకు నీ ప్రమాదము లేదు. పొరలి ప్రక్కఊళ్ళపై పడినపుడు కొంత బాధ కల్గించక తప్పదు. కాని జడివానలు కురిసినప్పు డివి తప్పవు. ఉద్యమం జడివాన వంటిది. ఆసమయంలో వెలువడిన కవిత్వం అప్పుడప్పుడూ అంచులుదాటి ప్రవహిస్తుంది. ఆంధ్రాభిమానంయొక్క తీవ్రత కూడ ఒక్కొక్కసారి కవులను అభిమానాతిరేకంవైపు నడిపించింది. ''ఈవిధమైన అభిమానమా యుగలక్షణము. ఇది పెద్ద దోషముకాదు. నాటి కాలస్వభావ మట్టిది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కవుల చిత్తవృత్తి అట్టిది. కవులు ప్రకటించిన 'అభిమానాతిరేకము' ఆనాటి ప్రజల కానందమే కలిగించినది. కాని ఆలోచనలకు తావీయలేదు''[76]

త్యాగరాజు కీర్తనలను దృష్టిలో పెట్టుకొని రాయప్రోలు సుబ్బారావుగారు "తనగీతి అరవజాతిని గాయకులనుగా దిద్ది వర్ధిల్లిన తెలుగువాణి''[77] అనడం అంచులు దాటిన అభిమానంవల్లనే. జాతికి నిండుగౌరవం ఆపాదించాలనుకొని ''లేమురా మన వంటివారు లింకెందు''[78] అనడంకూడా ఇటువంటిదే. జాషువాగారు ''అరవపాటకు, తంబురకు ప్రాణమువోసి కులికె, నీ చిన్నారి తెలుగువాణి''[79] అన్నా, శివరామం గారు ''తన మాట, తన పాట, తన తపసు, తన శక్తి ఇరుగమ్మలకు ఎరువుగా ఇచ్చింది''[80] అన్నా, శ్రీనివాస సోదరకవులు ''అరవలు తెలుగు గాయకులచే సరిగమల నక్షరాభ్యాసంబు లందునాడు''[81] అన్నా అభిమానాతిరేకం చేతనే.

పరనిందలేకుండా అభిమానం ఎంతదూరం సాగినా ఇబ్బందిలేదు. ''తౌలికవి మా యాంధ్రక్ష్మాతలమందున బుట్టినతడె''[82] అని వాల్మీకిని ఆంధ్రుణ్ణి చేసినందువల్ల అపకారమేమీ లేదు. అలాగే ''వేదకాలమునాడె విశ్రుతిగాంచి, వేదప్రసిద్ధమై వెలయు నాంధ్రంబు''[83] అనడంకూడా ఎవరికీ అపకారం కాదు.

''వేదండ మయ్యెయో? దోమల నాశ్రయించుకొని జోహార్లిచ్చి నీనాటికిన్''[84] అని అరవవారిని దోమలుగా చిత్రించడంమాత్రం ఇతరులకు దురభిమానంగా గోచరించవచ్చు. తుమ్మలవారి 'వంగభస్మము' అను శీర్షికతో వ్రాసిన పద్యాలు స్వాభిమాన తీవ్రతకు మచ్చుతునకలు.

''సిగ్గు సిగ్గు తెల్గుసీమల దత్తు, ఠా
కూర్, బెనర్జీ, సేను, ఘోషు, బోసు,
రే, యటన్న పేర్లు రేగెను. ప్రెగ్గడ,
భట్టు, సెట్టి, పీడు వట్టిపోయె''[85]

నిజంగా వీరెవ్వరూ విజాతీయులు కారు. శ్రీనివాస సోదరకవుల్లుకూడా ఇదేమార్గంలో-

''ఏ దత్తో, చందో పెట్టిందే
పేరు గౌరవ పాత్రమా
బెంగాలి లాల్చి పైజమా
లేనివాడు మనుష్యుడా?

..., ...

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సుందరయ్యరు సాంబారు
సర్వపాప వినాశనం
మరాటీల చపాతీలు
భలే రుచి భలే రుచి''[36]

అని గేలిచేశారు, అభిమానాతిరేకంలో కిర్లపాలెం కృష్ణారావుగారిది పైచేయి.

''తెలుగు నాడును గొల్వరా తమ్ముడా
తెలుగు గాలిని పీల్చరా
తెలివి గలవాళ్ళంతా తెలుగువారేనోయ్ తమ్ముడా''[37]

ఆంధ్రోద్యమం కవుల్లో ఇన్నివిధాలయిన అభిమానాలను ప్రేరేపించిందని అర్థ మౌతుంది.

10-4 సాధన

కర్తవ్యప్రబోధం - రాష్ట్రసాధన :

గత వైభవస్మరణం శతథా ఆంధ్రాభిమానాన్ని ఏవిధంగా ధ్వనింపచేసిందో చూచాం. గత వైభవస్మరణంలో కర్తవ్యప్రబోధంకూడా 'పాలలో నీరు' లాగ కలిసే వుంటుంది. కాని ఈ కవిత్వమంతా ఆంధ్రోద్యమప్రభావానికి ప్రచ్ఛన్నఫలితం. ప్రత్యక్షంగా వర్తమాన కర్తవ్యప్రబోధంచేసి రాష్ట్రసాధనకు మార్గం కల్పించిన కవితలను 'సాధన' అనేతత్త్వంక్రింద సమీక్షిద్దాం.

ఆంధ్రజాతి ''భవిష్యదభ్యుదయ సంధాన మెంచి కలుపవమ్మ''[38] అనడంలో ప్రత్యేక రాష్ట్రనిర్మాణాభిరతి పొంగులు వారింది.

వర్తమానకాలాన ఆంధ్రదేశాన్ని ఆవరించిన అస్వతంత్రపిశాచాన్ని చూచి విశ్వనాథవారు—

''తెలుగు నదులెల్ల పొంగెత్తి ప్రళయవారి
కెరలిపడి తెన్గునేల ముంచనిమ్ము
నేటితో నస్వతంత్రతా నియతమైన
యీ బ్రదుకు తెన్గువారు భరించలేరు''[39]

అన్న కశాఘాతం విసిరారు. స్వతంత్రత సంపాదించమన్న కాంక్ష బలీయమై వ్యతికరమైన ఆలోచనకు దారి తీసింది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రస్తుత స్థితినిచూచి విరాళావృతుడైన ఆంధ్రునకు "నేటి నీ పాట నెంచి కన్నీటి నిడకు నిలచునే। కాల మొక లీల తెలుగుబిడ్డ"[20] అని ఆశాసంగీతం విని పించడంకూడా ప్రత్యక్ష ప్రబోధమే. కార్యదక్షులైన ప్రక్క రాష్ట్రంవారు ముం దడుగువేసి రాష్ట్రాలు సాధించుకొన్నారు. అడుగు ముందుకు వేయలేని ఆంధ్రులు దిక్కులుచూస్తూ నిలబడిపోయారు. అనైకత్యవల్ల అసమర్థులయిన ఆంధ్రుల్ని ఉత్తేజ పరచడానికి నాయకు లెంత ప్రయత్నం చేశారో కవులూ అంతే చేశారు. ఆంధ్ర రాష్ట్రావతరణ కలమదించి తన కవితాశక్తితో రాష్ట్రభక్తిని ప్రకటించినవారిలో తుమ్మల సీతారామమూర్తి చౌదరిగారు అగ్రగణ్యులు. రాష్ట్రసిద్ధికోసం వీరు పడిన ఆవేదన 'రాష్ట్రగాన' రూపంలో ఆంధ్రులకు లభించింది.

"తెలుగుం గేసరులాన్, మహర్షులను, గాంధీ శాంతి సేనాపతుల్
గల రాంధ్రప్రముఖుల్ త్వదీయులు భుజస్కంధంబునందిత్రు నీ
అలఘు శ్రేయము లీసమోచినవి రాష్ట్రార్థంబు యత్నించి నీ
బలముం గాంచి యమాకళించుకొనరా। ప్రఖ్యాత వీరాంధ్రుడా"[21]

అని ప్రస్తుత ఆంధ్రనాయకుల ప్రశంసతోపాటు ఆంధ్రుల కొరకు ఉద్బోధ చేశారు జాషువాగారు.

ఆంధ్రతేజము అక్షయ మయిందన్న విశ్వాసంతో తాపీ ధర్మారావుగారు "ఆంధ్రతేజ మంతరింపగలేదు రూపాంతరముల్గనలరుచున్నది నేడును ననగ దగదె"[22] అని నాటి నాయకులలో తేజాన్ని చూపి ఆంధ్రుల్ని కర్తవ్యోన్ముఖుల్ని చేశారు. చూపులో శోకపు పొరలు క్రమ్మి ఆంధ్రదేశాన్ని చూడలేక పోవడమేగాని అది నాశన మయ్యేది కాదని ఆశాసంగీతం వినిపించారు.

1923 నాటికే ప్రత్యేక రాష్ట్రాసక్తి ఆంధ్రుల్లో ఏవిధంగా వేళ్ళు తన్నుకొని నిలిచిందో మంగిపూడివారి రచనల్లో వ్యక్తమౌతుంది.

"దైనిక పత్రికల్ స్థాపింపవలెనన్న
యుత్సాహ సంపద యుద్భవిల్లె
కళలెల్ల వెలయింపగా విశ్వ విద్యాల
యములు స్థాపించు నూహలు జనించె
తెలుగుదేశంబు ప్రత్యేక రాష్ట్రంబు గా
వలయునన్నట్టి యాస లుద్భవించె

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సకలాంధ్రజన మహాసభ గూర్చవలెనన్న
సంకల్ప మల్లల్ల నంకురించె
కర్మశాలలు నెలకొల్ప కడకదోఁచె
నెల్ల యెడలను నవశక్తి పల్లవించె
ప్రబలి జాత్యభిమాన భావము రహించె
ననుచుఁ బులకించు నాంధ్ర దేశాభిమాని"[13]

1921 తర్వాత రెండు మూడు పర్యాయాలు ఆంధ్రరాష్ట్రనిర్మాణాని కనుకూలంగా మద్రాసు శాసనసభలో తీర్మానాలు చేయబడ్డవి. ఆ సమయంలో ప్రజలను కూడ గట్టుక రావడానికి నాయకులు చేసిన ప్రయత్నాలన్ని పై పద్యంలో కనుపిస్తాయి. విండారిని ప్రబోధగేయం మంగిపూడివారిదే మరొకటి చెప్పుకోదగింది.

"ఆంధ్రదేశపు మట్టి ఇది మాకు కనకము
ఆంధ్రదేశపు నీళ్ళు ఆకాశగంగ
ఆంధ్రదేశపు గాలి అది మాకు ప్రాణము
ఆంధ్రదేశపు చెట్లు అవి కల్పవృక్షాలు
ఆంధ్రదేశపు గోవు లవి కామధేనువులు
ఆంధ్రదేశపు పిట్టలు హంసలు మాకు
ఆంధ్రదేశపు రాళ్ళు అవి చింతామణులు
ఆంధ్రలోకమెల్ల అమరలోకము మాకు
ఆంధ్రదేశజులెల్ల అమరలు మాకు
ఆంధ్రభూమీదేవి అది జనని మాకు"[14]

ఆంధ్రత్వం మూర్తీభవించిన రచన. ఇంత గాఢమైన అనురక్తి కల్గితేనేగాని ఆంధ్రుడు కర్తవ్యోన్ముఖుడు కాలేడు. వెంకటశర్మగారు ఏదిచెప్పినా అందులో నిజాయితీ, నిబద్ధత నిండివుంటాయి.

మల్లంపల్లి సోమశేఖరశర్మగారి 'ఆంధ్రమాత' అనే గేయంలోకూడా ఈ నైర్మల్యమే గోచరిస్తుంది.

"ఏ దేశమునకన్న నే గంగకన్న
మాదేశమే మిన్న మా గంగ మిన్న

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అనుచు నిక భావించి
ఘనత నిను సేవించి''[95]

ఫలితాన్ని సాధించేటంతవరకు విశ్రమించము అంటారు.

''దృఢ మనస్కుడవై యత్నించిన
సడలిపోదా దాస్యబంధము
నీయపూర్వ స్వతంత్ర తేజము
నిలిచి దిక్కుల నిండు లేరా'',
ఈ విలంబన మేటికోయీ ఆంధ్రుడా''[96]

అని, వెన్ను దట్టిన రచన 'ఆంధ్రుడా' అనేది.

కొత్రాపులపల్లి రామమూర్తిగారి 'జోలపాట'[97] నిరాశోపహతులైన ఆంధ్రులకు మేలుకొలుపు సంఘసంస్కరణలు సాగించాలని సభలు జరిపి, వాదోపవాదాలు చేసి ధైర్యం చాలక తప్పుకున్న, కుహనా సంస్కర్తల్నీ, విశ్వవిద్యాలయస్థాపనకు కృషిచేసి అది రాగానే స్థలనిర్ణయం చేయలేక చతికిలబడ్డ 'అనైక్యవాదుల్ని' ఆంధ్ర మహాసభల్లో 'అర్జీలు' తయారుచేసి ప్రభుత్వానికర్పించి అంతటితో బాధ్యత తీరిందని సంతోషించే అల్పసంతోషుల్నీ నిశితంగా విమర్శించారు.

బహునాయకత్వమూ, ప్రాంతీయవిభేదాలు, కులకషలూ, వ్యక్తివైరాలు, ఇవన్నీ కలిసి ఆంధ్రదేశాన్ని క్షీణదశకు తెచ్చినవని నమ్మి నండూరి శివరావుగారు 'సానుతాపప్రబోధం'[98] చేశారు.

''లేడి చిక్కె వన గాళ్ళు లేక కాదు
కాల వైపరీత్యమే దాని కారణంబు''[99]

అని తప్పును కాలంమీద నెట్టడానికి ప్రయత్నించిన వారూ ఉన్నారు. మనిషే కాలాన్ని మార్చుకోగలడన్న విశ్వాసం లేనివారు వీరు.

నార్ల చిరంజీవి మనిషిమీద నమ్మకం ఉన్న కవి. తెలుగుదేశం అధ్వాన్న స్థితిలో ఉండడానికి వారి అంధ విశ్వాసాలే కారణమంటారు. కులాల మురికిగుంటల్లో కూరుకు పోవద్దనీ, మూఢవిశ్వాసాల ముళ్ళపొదల్లో ఇరుక్కుపోవద్దనీ హెచ్చరిస్తారు 'తెలుగుపూలు' అనే ఖండకావ్యంలో.

పుట్టిన నేలకోసం గిట్టినా మంచిదేనన్న వారూ,[100] ''పందయైపోయెనో నేటి కాంధ్రజాతి''[101] అని ఈసడించుకొన్నవారు ఉన్నారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"నీలిమబ్బుల మాటున నిలిచియుండి
వికటహాసంబు దిక్కుల వెల్లి విరియ
నిక్కి గర్జించి సౌదామినీ కుమారి
యాంధ్రు డభిమాన వంతుడా యని హసించు"[102]

నన్నారు, కూచిభొట్ల ప్రభాకరశాస్త్రిగారు. "ఎవ్వరేపనికిఁ దేకువ సేసిన వెంట రారుగా"[103] అని ప్రకృతాంధ్రులప్రకృతిని వ్యక్తచేయడం జరిగింది.

"రాష్ట్రసంపాదనానికి రాజమార్గం సూచించడానికే ఈ చిన్నిపుస్తకం ప్రకటిస్తున్నాం"[104]

"చేవ గలిగిన చాలొక్క చిటికెలోన
నాంధ్రరాష్ట్రము సాధింప నగును మనకు"[105] అనడమేకాక, "నేడు నైజాము పాలించు నేలయందు బహుళ భాగమ్ము తెలుగుల పాతయిల్లు"[106] అని చెప్పి విశాలాంధ్రభావానికి ఊతనిచ్చారు శ్రీనివాస సోదరకవులు.

ఆంధ్రాభిమానంగాని, దాన్ని దృష్టిలో పెట్టుకొని కవులు చేసే ప్రబోధంగాని భారత జాతీయభావానికి భంగకరంగా పరిణమించరాదు. 'కమలంలోని రేకులన్నీ విరియ బూసినప్పుడే దాని సహజ సంపూర్ణ సౌందర్యం గోచరించేది. అదేవిధంగా అన్ని ప్రాంతాలూ అభివృద్ధిపొందితేనే భారతదేశ ఔన్నత్యంకూడా. ఈ అభిప్రాయమే వి. యస్. మూర్తిగారి "ఆంధ్రవీరకుమార శతకము"లో ద్యోతకమవుతుంది. "ఎన్నడు తెనుంగురాష్ట్రము గన్నులపండువుగఁ గాంచగలను"[107] అని ఉవ్విళ్లూరారు.

సమగ్రాంధ్రస్వరూపాన్ని కన్నుల్లో నిలిపే కవితలు త్రిపురనేని రామస్వామి చౌదరిగారివి. 'మందేరా'[108] అన్న గేయంలో బరంపురం దగ్గరనుండి పుదుక్కోట వరకు ఆంధ్రులదే నన్నారు. ఇందులో కొంత అభిమానాతిరేకమున్నా, "గోలకొండ మందేరా, తెలింగాణా మందేరా" అనడంమాత్రం కవి దూరదృష్టికి నిదర్శనమే. ఆంధ్రనాయకుల దౌర్బల్యంవలన ఆంధ్రరాష్ట్రసాధన ఆలస్యమౌతుందని తోచినప్పుడు—

"తెలుగువారికి తెలుగురాష్ట్రము
తేరతేరగ నూడిపడునా!"[109]

అని గర్జించారు. నాయకులకు వీర 'తాయెత్తు' కట్టడానికి ప్రయత్నించారు. ఈయన గీతాలన్నీ విభిన్నమార్గాల్లో ప్రబోధాన్నందించేవే. ఇదేమార్గంలో నాయకులను హెచ్చరిస్తూ—

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

''ఆంధ్రు లైక్యత లేక అరవవారలకు
అడియేను దాసంద్రు అరవవారలకు''[110]

అనే అకపదాలు వచ్చాయి.

ఆంధ్రులలోఉన్న సుగుణాలను, అవగుణాలనూ అర్థం చేసుకొని వారిలోని మాంద్యాన్ని, అంధవిశ్వాసాలను పారద్రోలి ఉత్తేజాన్ని, స్వతంత్రాలోచనను కార్య శూరతనూ పెంపొందించే సందేశాన్నిచ్చినవారు ఏకుమళ్ళ కామేశ్వరరావుగారు. భారతభూమి మత విశ్వాసంగల దేశమని వేరుగా చెప్పవలసిన అవసరంలేదు. ఆచరణకంటె ఆడంబరం అధికమై ఆత్మానుభవం కంటె ఆచారంమీద నిషూ ఎక్కువయ్యేకొలదీ అది అంధవిశ్వాసంగా పరిణమిస్తుంది. మానవసేవే మాధవసేవ అన్న సిద్ధాంతం విస్మృతమైతే దేశానికి అరిష్టం తప్పదు. అందుచేతనే స్వతంత్రంగా ఆలోచించి కంటికి కనుపించే దేవుణ్ణి (మానవుణ్ణి) సేవిస్తే ఆంధ్రదేశం బాగుపడు తుందన్న దృక్పథమే 'వెలుగు' అనే ఏకుమళ్ళవారి కావ్యంలో ''దేవుణ్ణి కాదు దేశాన్ని నమ్ముకో''[111] అనేమాటల్లో ఘాటుగా చెప్పారు. ''ఆమాత్రం ఘాటూ విశిష్టత లేకపోతే మన మనస్సులకి ఒక విద్యుదాఘాతం కలిగి అవి పని చెయ్యడం ప్రారంభించవు''[112]. ఆంధ్రుల్లో అలముకొన్న అరంభశూరత్వము, అలత పోగొట్టే ప్రబోధం చేసినవారు కామేశ్వరరావు.

చేరడంత చిన్నచిన్నప్రాంతాలు స్వీయరాష్ట్రాలు సంపాదిస్తుంటే, ''ముక్కోటి బలగంబు ముసురుకొన్నాంగాని, ప్రత్యేకరాష్ట్రమును బడయగాలేదంచు''[113] చీకాకు పడ్డాడు దేవయ్యచౌదరిగారు. విపులమైన జాతీయరాష్ట్రవాంఛ చోటు చేసికొన్న రచయిత ఈయన.

కొందరిలో ఉరకలువేసే ఆవేశంతో జాతిని ప్రబోధించడం కనుపిస్తుంది. మైసూరి చంద్రశేఖర్ అనే కవి ''ఇది కవిత్వం మాత్రమే కాదు. నా శరీరంలోని రక్తధాతువులన్నీ వేడెక్కి జ్వలించి ఆవిరిరూపంలో నాసికగుండా అనంతాకాశాన్ని ఆవరించిన ఉష్ణనిశ్వాసాలు''[114] అంటారు. ఆంధ్రదేశపు దుర్గతిని వర్ణించేటప్పుడు ఆ వేడి. వాడి కనుపిస్తాయి.

''కొంత పోరుగు నక్కలమటా గంతులాడు
నాట చోటయ్యెనో ! యమ్మ అన్యజాతి
గబ్బిలాలాంధ్ర దుర్గాల కాగడాల
నార్పి మసిజేసె నీ తేజమదిగా తల్లి''[115]

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"ఘోరమగు నీదు గతికి నా గుండియలను గాలివానలు
చెలరేగి"...."దిగులు కూడయ్యెనమ్మ రాత్రిందివములు"

ఇవీ ఆయన ఆలోచనలు. వర్తమాన దుస్థితికి ఎనలేని వేదన ననుభవించిన ఆయన మనస్సుకు నమస్సు లర్పించక తప్పదు. భాషావపకంతో ప్రబోధ రసాన్నందించిన కవిత.

ప్రబోధమే ప్రతిఒక్కరి ధ్యేయమైనా పృథక్కరణలోమాత్రం కవికీ కవికీ భేదం ఉండొచ్చు. కొన్నింటిలో కేవల ప్రబోధంమాత్రమే ఉంటుంది. కొన్నింటిలో ప్రబోధంతోపాటు కవిత్వమూ ఉంటుంది. జంపన చంద్రశేఖరరావుగారు 'ఆంధ్ర జ్వాలలో—

"నేను తెలుగువాడను - తల్లి నేల కొరకు
రాల్చు కన్నీళ్ళె రత్నాల రాసులగును
నేను తెలుగు వీరుడ। తల్లి నేలకొరకు
కార్చు రుధిరమ్మె స్వాతంత్ర్య సుధల నొసగు"[116]

అని హృదయం కదిలిపోయేట్లు రక్తనాళాలు పెకిల్లు మనేట్లు చెప్పగలిగారు.

"ఇనుప ముళ్ళ పాదాలచే ఎవ్వరొక్కొ-
నడచుచున్నారు తెనుగుల యెదదలందు" అన్నా;
"పోదు దాస్యము స్వార్థము పోవకున్న
రాదు మోక్షము దానిస రాష్ట్రమందు"

అన్న ప్రబోధంతోపాటు మంచి కవిత్వమూ ఉంది.

కర్తవ్యప్రబోధం చేసిన గేయాల్లో వేములపల్లి శ్రీకృష్ణగారి' 'చేయెత్తి జై కొట్టు తెలుగోడా" అన్న గేయానికి ప్రత్యేకమైన స్థానముంది. 1946 లో వ్రాసిన ఈ గేయం తెలుగుదేశం మొత్తాన్ని అనాడు ఉద్రూత లూగించింది. సమైక్యభావనలో ముంచెత్తింది. గత వైభవాన్ని స్మరిస్తూనే 'సవతిబిడ్డలపోరు మనకేలా?' అని ప్రత్యేక రాష్ట్రవాంఛను ప్రేరేపించిన ఈ గేయం చిరకాలంగా నిలిచిపోయింది.

భారతభూమి స్వాతంత్ర్యం సంపాదించినా ఆంధ్రదేశానికిమాత్రం ముక్తి కలుగలేదు. 1947 నవంబరులో పండిత జవహర్‌లాల్ నెహ్రూ రాజ్యాంగ పరిషత్తులో చేసిన ప్రకటననుబట్టి ఆంధ్రరాష్ట్రం వస్తుందని ఆశపడ్డారు. ఆ ఆశా నిరాశయింది. ఆ నిరాశ ఫలితంగానే అడివి బాపిరాజుగారు కవిగా - కొంత ఉసిగా,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

''ఓ తెలివిమాలిన తెలుగువాడా
దండలు చఱిచే దండుగవాడా
....
దాసుడనంటూ దణ్ణం పెట్టేయరా
నీ ఎదాన కింకా
ఆంధ్రదేశం మాటలు ఎందుకురా!''[117]

అని అసమర్థుని గుండెల్లో బాకులు దూశారు.

ఆంధ్రుల మధురస్వప్నాలు నిష్ప్రయోజనమైన ఈ సమయాన్ని పురస్కరించుకుని ఆంధ్రుణ్ణి ప్రబోధించడానికే ఓగిరాల సోదరకవులు 'దీక్ష' అనే కావ్యం కూడా వ్రాశారు. దువ్వూరి రామిరెడ్డిగారు స్వతంత్రరథాన్ని తిలకించినట్లుగానే వీరు స్వరాష్ట్రరథాన్ని తిలకించారు.

''అదిగో మ్రోగె స్వతంత్రభేరి, మన రాష్ట్రార్థమ్ముకై మింటిపై
గదలన్ నేర్చిన నాంధ్రవీరుల పతాకశ్రేణి యుప్పొంగుచున్
పదరా ముందుకు పుష్పవృష్టి కురిపింపన్ వచ్చె నీపైన నీ
రదముల్, వేగమె ఆంధ్రరాష్ట్ర రథసారథ్యంబు గావింపరా?'' (పుట-9)

కాట్రావులపల్లి రామమూర్తిగారి ''ఆంధ్రమాతృ నిర్వేదము''[118], తాటిపర్తి కృష్ణమూర్తి వ్రాసిన 'ఆంధ్రప్రబోధము'[119], పూడిపెద్ది వెంకటరమణయ్యగారి 'తెలుగుపాట'[120], పులవర్తి కమలాదేవిగారిచే రచింపబడ్డ 'ఆంధ్రరాష్ట్రము'[121], వారణాపి వెంకటేశ్వర్లుగారి 'ఆంధ్రలక్ష్మి'[122]. సాదలి రామస్వామి వ్రాసిన 'నా తెలుగుభూమి'[123], బొడ్డు బాపిరాజుగారి 'ఆంధ్రావనీ'[124], దీపాల పిచ్చయ్యశాస్త్రి గారి 'ఆంధ్రప్రబోధము'[125], గుఱ్ఱప్పుడియ అంజనేయులుగారి 'జన్మభూమి'[126], తెన్నేటి విశ్వనాధంగారి 'ఎగురవెయ్యి తెలుగు జెండా'[127], ముత్యాల వెంకటశివరామకృష్ణగారి 'ఆంధ్రదేశం'[128], శిల్లా రాజుల రెడ్డిగారి 'స్వరాష్ట్ర రథారోహణము'[129] మొదలయిన వెన్నో కవితలు కర్తవ్యప్రబోధాత్మకాలే.

ఇక రాష్ట్రావతరణ సమయంలో (1953 అక్టోబరు) నూ, కొంచెం ముందుగానూ వచ్చిన కవితలకు లెక్కలేదు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పదియవ ప్రకరణ అనుబంధం

1. కృష్ణాపత్రిక, 1908 ఏప్రిల్
2. ఆంధ్రభారతి, 1909 సెప్టెంబరు (శాలివాహన 1831)
3. మానవసేవ (పత్రిక) : 1911, జనవరి.
4. ఆంధ్రపత్రిక, ఉగాది: 1914 పుట-147
5. ఆంధ్రపత్రిక, ఉగాది, 1916, పు-34
6. ఆంధ్రపత్రిక, ఉగాది, 1917
7. ఆంధ్రపత్రిక, ఉగాది, 1917 పుట - 131
8. ఆంధ్రావళి-ఆంధ్రమాత శీర్షిక, రాయప్రోలు పుట - 13
9. ఆంధ్రావళి-బహుధాన్య శీర్షిక, రాయప్రోలు
10. ఆంధ్రావళి-ఆంధ్ర శీర్షిక, రాయప్రోలు
11. ఆంధ్రావళి-ఆంధ్రమాత శీర్షిక, రాయప్రోలు
12. ఆంధ్రావళి, 'ఆంధ్ర' శీర్షిక, రాయప్రోలు,
13. ఆంధ్ర పౌరుషము; విశ్వనాథ-పు. 2,
14. Triveni - 1940, October - the Poetry of Patriotism in Telugu (Essay) K. Lakshmiranjanam.
15. సూత్రాశ్రమ గీతాలు 'తెలుగువారలు పరికివారా' పుట - 6
16. భారతి: 1924, సెప్టెంబరు - తెలుగుపాట
17. ఆంధ్రప్రతిష్ఠ (కావ్యం) 1916: సత్యదుర్గేశ్వరకవులు
18. శారద: 1923: ఆంధ్రమాత, శీర్షిక
19. ఆంధ్రప్రభ (శీర్షిక) భారతి: 1939 జూలై - శివరాం
20, 21. ఆంధ్రావళి తెనుగుతల్లి, శీర్షిక - రాయప్రోలు.
22. రాష్ట్రగానము : తుమ్మల సీతారామమూర్తి
23. భారతి, 1939 - జూలై : ఆంధ్రప్రభ శీర్షిక : శివరాం
24. తెలుగు వీణ : యద్లపల్లి దేవయ్యచౌదరి, పుట 8
25. భారతి : 1931 - నవంబరు : వీరపూజ
26. ఆంధ్రావళి : 'పుస్తకము' (శీర్షిక)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

27. ఆంధ్రావళి : ఆంధ్ర శీర్షిక, పుట, 5

28. 'తాజమహలు' ఖండకావ్యము, 2 భాగం, జాషువా

29. రాష్ట్రగానము, పుట, 30

30. 'తెలుగు వెలుగు' : ఖండకావ్యం, 3 వ భాగం : జాషువా

31. 'శిల్పి, ఖండకావ్యం' మొదటిభాగం ; జాషువా

32. 'అశ్రుపూజ' : ఖండకావ్యం, మూడవభాగము : జాషువా

33. 'రసాలము' (కావ్యం) అంధౌన్నత్యము - శీర్షిక. పు. 37

34. ఆంధ్రపత్రిక, ఉగాది 1929 - 'అర్చన - నైవేద్యము' : (శీర్షిక)

35. ఆంధ్రభారతి (కావ్యం) త్యాగరాజు: పైడిపాటి సుబ్బరామశాస్త్రి, పు. 41

36. ఆంధ్రభారతి (కావ్యం) రామదాసు (శీర్షిక)

37. ఆంధ్రపురాణము : పీఠిక, పు. 3

38. ప్రభాతము : జమ్మిశెట్టి లక్ష్మయ్య - కావ్యతత్త్వము : పు. 15

39. Robert Sewell - A Forgotten Empire – pp. 213 to 227

40. కిరణ సమీక్ష : జవ్వాది లక్ష్మయ్య, పుట, 2

41. ఆధునికాంధ్ర సాహిత్యము - సి. నారాయణరెడ్డి, పు. 403

42. హంపీక్షేత్రము - పరామర్శ - నాయని సుబ్బారావు

43. హంపీక్షేత్రము : భారతి - 1910 మే.

44. హంపి : భారతి - 1938, ఏప్రిల్

45. ఆంధ్రపత్రిక : 1922, ఉగాది.

46. భారతి, 1934, జూన్

47, 48. ఓరుగల్లు కోట : తొలివలుకు: బి. వి. కృష్ణారావు, పు. 5,6

49. ఆధునికాంధ్రకవిత్వము : సి. నారాయణరెడ్డి, పు. 405

50. ఓరుగల్లు : భారతి : 1932 - ఏప్రిల్.

51. దాక్షారామము : అభివీక్షణము : రాయప్రోలు సుబ్బారావు, పు. 2

52. ఆధునికాంధ్ర కవిత్వము : సి. నారాయణరెడ్డి, పు. 404

53. కృష్ణాపత్రిక, 1966, మే.

54. ఆంధ్ర పౌరుషము, పుట, 18

55. ఆంధ్రావళి - ప్రబోధము, రాయప్రోలు, పు. 12

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

56. అఖండగౌతమి, ఖండకావ్యము : జాషువా - 2 భాగం : శీర్షిక

57. తరంగిణి (ఖండకావ్యం) గోదావరి ఖండిక - కందుకూరి రామభద్రారావు

58. 59. రత్నావళము (కావ్యం) ఉన్మత్తవబోధము, ఖండిక.

60. ఆంధ్రావళి - తెనుగు మాన్యము - శీర్షిక

61. ఆంధ్రావళి - తెనుగుమాన్యము - శీర్షిక, పు. 35, 36, 37, 38.

62, 63. రాష్ట్రగానము: మాతృభాష శీర్షిక. తుమ్మలవారు.

64. తెలుగు వెలుగు: ఖండకావ్యము : జాషువా (3 భాగము) - శీర్షిక

65, 66. రత్నావళము (కావ్యం) తెలుగు పాట - శీర్షిక

67. ఆంధ్రభూమి - తెనుగుతల్లి : (1938 నవంబరు పత్రిక) కొమరవోలు వెంకట సుబ్బారావు.

68. ఆంధ్ర జనని: (కావ్యం) పుట. 25

69. భారతి: 1935 ఫిబ్రవరి - తెలుగుపాట

70. తెనుగు సందేశము: కావ్యం: పూతలపట్టు శ్రీరాములు రెడ్డి, పు. 3

71. కవిత్రయావేదన: (కావ్యం) నివేదనము: పు. 2

72. ఆంధ్రపత్రిక - ఆంధ్ర భాషాప్రశంస: 1922, ఉగాది.

73. ఆంధ్రపత్రిక - అర్చన - ఆహ్వానము. 1926, ఉగాది

74. భారతి - మేలుకొలుపు: 1940, ఆగస్టు

75. భారతి - ఆంధ్ర భారతి (శీర్షిక) 1940, నవంబరు

76. ఆధునికాంధ్ర కవిత్వము: పు. 411

77. ఆంధ్రావళి - ప్రబోధము (శీర్షిక)

78. ఆంధ్రావళి - జన్మభూమి (శీర్షిక)

79. ఖండకావ్యం, జాషువా - 3 వ భాగం: తెలుగు శీర్షిక

80. భారతి - 1939 సెప్టెంబరు - ఆంధ్రమాత శీర్షిక

81. ఆంధ్రరాష్ట్రము - కావ్యం: అనంగనంగా శీర్షిక

82. ఆంధ్ర పౌరుషము: విశ్వనాథసత్యనారాయణ, పు. 14

83. ఆంధ్రపత్రిక: ఉగాది 1922-ఆంధ్రభాషా ప్రశంస : వి. వి. నరసింహం పంతులు

84. రాష్ట్రగానము: తుమ్మల సీతారామమూర్తి చౌదరి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

85. పలిగపంట: వంగధన్మము - శీర్షిక: పు. 121

86. శ్రీనివాస సోదరకవులు - ఆంధ్రరాష్ట్రము, పు. 14

87. కృష్ణారావు - మల్లెపూలు - కావ్యం: తెలుగువాడు - శీర్షిక

88. ఆంధ్రావళి: బహుధాన్య, శీర్షిక: రాయప్రోలు సుబ్బారావు.

89. ఆంధ్రులప్రశస్తి: ముఖలింగము, శీర్షిక

90. రాష్ట్రగానము, పు. 1

91. తెలుగు వెలుగు ఖండకావ్యము: జామవా - మూడవభాగం; (శీర్షిక)

92. ఆంధ్రపత్రిక, ఉగాది, 1923. ఆంధ్ర తేజము వందనం బందికొనుమ: శీర్షిక

93. ఆంధ్రదేశాభిమాని: శీర్షిక: గ్రంథాలయ సర్వస్వం, 1923.

94, 'జాతీయగీతము'। ఇది మొదట 1-7-1932 లో తణుకునుండి వచ్చే 'సువర్ణలేఖ' అనే లిఖిత పత్రికలో వచ్చింది. తరువాత మహావాది వెంకటరత్నంగారు సేకరించి 1934 'ఆంధ్ర విద్యార్థి'లో ప్రకటించారు.

95. శారద - ఆంధ్రమాత శీర్షిక, 1923,

96. భారతి: 1929 జులై - ఆంధ్రుడా! ముక్తేవి లక్ష్మీనరసింహదాసు: సూరపనేని రామగోపాలరావు,

97. ఆంధ్రపత్రిక: 1929 ఉగాది - జోలపాట: కాట్రావులవల్లి రామమూర్తి

98. భారతి: 1929 నవంబరు.

99. ఆంధ్రపత్రిక, 1932, ఉగాది - మాతృపూజ: చింతలపూడి శేషగిరిరావు

100. యౌవనజ్వాల: కుందుర్తి నరసింహారావు

101. ఆంధ్రతేజము: బొడేపూడి వెంకటరావు

102. 103 — ఆంధ్ర ప్రతిభ: ఖండకావ్యం (1939) కూచిబొట్ల ప్రభాకరశాస్త్రి

104. ఆంధ్రరాష్ట్రము, ఖండకావ్యము (1940),

105, 106. ,, ,, ,, పుట 12,

107. ఆంధ్ర వీరకుమార శతకము (1939-40) బి. యన్. మూర్తి

108, 109. సూత్రాశ్రమగీతాలు — తెలుగు నాయకులు, పుట. 20

110. ఆంధ్రరాష్ట్ర ప్రబోధము: ఆకపదము (1942) నేదునూరి గంగాధరము

111. వెలుగు: సందేశం (శీర్షిక) పు. 57

112. వెలుగు; పీఠిక: సోమంచి లింగయ్య, పు. 2

113. తెలుగు వీణ: ఖండకావ్యం, యడ్లపల్లి దేవయ్యచౌదరి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

114, 115. ఆంధ్రజనని (కావ్యం) మైసూర్ చంద్రశేఖర్, నా మాట–పు. I, II.

116. ఆంధ్రజ్వాల : జంపన చంద్రశేఖరరావు, పు. 15

117. మాతృభూమి - తెలివిమాలిన తెలుగువాడా! శీర్షిక : 1949 మే 8.

1 8. ఆంధ్రపత్రిక, 1930, ఉగాది.

119. కృష్ణాపత్రిక, 1933 సెప్టెంబరు 9

120. భారతి, 935 ఫిబ్రవరి.

121. గృహలక్ష్మి, 1936 జూలై

122. గృహలక్ష్మి, 1939 మార్చి

123. గృహలక్ష్మి, 1941 డిసెంబరు

124, 125, 126. ఆంధ్రపత్రిక, 1938 ఉగాది

127. భారతి, 1938, అక్టోబరు

128. ఆంధ్రభూమి, 1938, డిసెంబరు

129. మాతృభూమి, 1947, ఆగస్టు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పదకొండవ ప్రకరణం

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

11. తెలంగాణా ఆంధ్రోద్యమం

ఆంగ్లేయులపాలనలో అప్పటి మద్రాసురాష్ట్రంలోని తెలుగుజిల్లాలలో నివసించే ఆంధ్రులు సాగించిన ఉద్యమానికీ నిజాం సంస్థానంలో పరిస్థితుల ఒత్తిడివల్ల తలెత్తిన ఆంధ్రోద్యమానికీ చాల వ్యత్యాసముంది. అక్కడి పరిస్థితులు, సమస్యలు వేరు. ఇక్కడి పరిస్థితులు, సమస్యలు వేరు.

తెలంగాణా ఆంధ్రోద్యమ ఆశయాలను ఆకళింపు చేసుకోడానికిపూర్వం, ఉద్యమానికి ముందు అక్కడ నెలకొన్న పరిస్థితులను పరిశీలించాలి. నిజాంరాష్ట్రం (1) తెలంగాణా, (2) మరాట్వాడా, (3) కర్ణాటకము అని మూడు భాషాప్రాంతాల సమ్మిళితమై ఉండేది. ఒక కోటిపైగా జనాభావున్న నిజాం రాష్ట్రాంధ్రులకు రాజకీయంగా, ఆర్థికంగా, సాంఘికంగా ఎటువంటి ప్రాముఖ్యమూ వుండేది కాదు. నిజాం నిరంకుశ ప్రభుత్వంలో తెలుగుభాషా సంస్కృతులకు అన్నివిధాలా నిరాదరణ ఏర్పడింది. మాతృభాషాధ్యయనాన్నికూడా మానివేసి ఉర్దూ నేర్చుకోవలసిన దుస్థితి ఎదురైంది. 'నా మాతృభాష తెలుగు, నేను తెలుగువాణ్ణి' అని సగర్వంగా చెప్పుకోడం న్యూనతగా పరిణమించింది.

ఈ పరిస్థితుల్లో 1921 నవంబరు 11, 12 తేదీల్లో హైదరాబాదునగరంలో నిజాంరాష్ట్ర సంఘసంస్కార మహాసభ జరిగింది. ఆ మహాసభలో అలంపల్లి వెంకటరామారావుగారు ఒక తీర్మానంపైన తెలుగులో మాట్లాడడానికి ఉపక్రమిస్తే ఆ తెలుగు ఉపన్యాసాన్ని వినడానికికూడా సభలోనివారు అంగీకరించలేదు. ఆంధ్రులు బహుళ సంఖ్యాకంగావున్న హైదరాబాదులో ఆంధ్రభాషకు కలిగిన అవమానం ఆంధ్రుల్లో చైతన్యాన్ని కల్గించింది. తాము ఎంతటి దారుణ పరిస్థితుల్లో జీవితాన్ని గడుపుతున్నదీ ఆంధ్రులు గ్రహించారు. వెంటనే సభలోని ఆంధ్రులు సభను బహిష్కరించారు. ఈ సంఘటనే తెలంగాణాంధ్రోద్యమానికి నాంది పలికింది. ఒక్కొక్కప్పుడు చిన్న సంఘటనే చరిత్రలో మహోద్యమాలకు మూలకారణా లవుతాయి.

1921 నవంబరు 12 వ తేదీరాత్రి టేకుమాల రంగారావుగారి ఇంట్లో కొందరాంధ్రప్రముఖులు సమావేశమై పరిస్థితులను పరిశీలించి ఆంధ్ర జనసంఘాన్ని స్థాపించారు. 1922 ఫిబ్రవరి 24 వ తేదీ 'రెడ్డి వసతి గృహం'లో కొండా వెంకటరంగారెడ్డిగారి అధ్యక్షతన జరిగిన మహాసభలో ఆంధ్రజనసంఘంయొక్క నియమావళి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అంగీకరించడం జరిగింది. ఆనాటినుంచి ఆంధ్రజనసంఘం 'నిజాంరాష్ట్రాంధ్ర జన సంఘం' అనేపేరుతో పిలువబడుతూ వచ్చింది. ఈ సంఘస్థాపకుల్లో ఆంధ్రపితామహ మాడపాటి హనుమంతరావు పంతులు, బూర్గుల రామకృష్ణరావు, మందుముల నర సింగరావు, అదిరాజు వీరభద్రరావు, బారిష్టరు రాజగోపాలరెడ్డి ప్రభృతులు ముఖ్యులు.

1901 లో ప్రారంభమైన గ్రంథాలయోద్యమంకూడా ఆంధ్రోద్యమాన్ని సంస్థానంలోని మారుమూలలకు వ్యాపింపజేయడంలో ఎంతో సహకరించింది. ముఖ్యంగా ఆంధ్రభాషాప్రచారానికి గ్రంథాలయోద్యమం శక్తివంచనలేకుండా కృషి చేసింది. తెలంగాణాలో గ్రంథాలయోద్యమవ్యాప్తికి కొమర్రాజు లక్ష్మణరావు పంతులు గారు చేసినసేవ అజరామరమయింది. 1901 లోనే హైద్రాబాదు నగరంలో శ్రీ కృష్ణ దేవరాయాంధ్ర భాషానిలయం స్థాపించబడింది. ఆతర్వాత ఆంధ్రోద్యమం ప్రారంభ మయ్యేనాటికి నిజాంరాష్ట్రంలో పది గ్రంథాలయాలైనా ఏర్పడి ఆంధ్రభాషాప్రచారం చేయడానికి పూనుకొన్నాయి.

హైదరాబాదులో ఏర్పడ్డ ఆంధ్రజనసంఘమే విశాలప్రాతిపదికపై నిజాం రాష్ట్రాంధ్రసంఘంగా తెలంగాణాప్రాంతమంతా శాఖలు ఏర్పడి ఉద్యమాన్ని ఉధృతం చేసింది. అయితే ఈసంఘం అప్పటికి విద్య, వైజ్ఞానికాది సమస్యలకుమాత్రమే పరిమితమై రాజకీయాలకు కొంచెందూరంగా ఉన్నట్లు కన్పిస్తుంది. పఠనమందిరాలు, గ్రంథాలయాలు, పాఠశాలలు స్థాపించడం, విద్యార్థులకు సహాయం చేయడం, తాళ పత్రగ్రంథాలను, శాసనాలప్రతులను సంపాదించి పరిశోధించడం, కరపత్రాల, లఘు పుస్తకాల, ఉపన్యాసాలద్వారా విజ్ఞానాన్ని వ్యాపింపజేయడం, వెట్టి చాకిరీ మొదలయిన సామాజిక సమస్యలను పరిష్కరించడం ఈ సంఘకార్యక్రమాల్లో చెప్పదగినవి. అప్పటికి 'నీలగిరి పత్రిక' 'తెలుగు పత్రిక' మొదలయిన ఒకటి రెండు పత్రికలు ప్రారంభమై ఆంధ్రోద్యమానికి ప్రచారం కల్పిస్తూ వచ్చాయి. 1926 లో స్థాపితమైన 'గోలకొండ పత్రిక' తెలంగాణా ఆంధ్రోద్యమానికి పెట్టని కోటగా నిలిచింది.

ఆంధ్రజన సంఘాలద్వారా కొంత ప్రచారంచేసుకొని తెలుగువారిని కూడగట్టు కోడానికి తెలంగాణా నాయకులు పడినశ్రమ ఇంతింత కాదు. ఎక్కడ సభ జరపా లన్నా నిజాంప్రభుత్వం అంగీకరించేది కాదు. అది గ్రంథాలయసభ కావొచ్చు. లేదా సాంస్కృతికసభ కావొచ్చు. దేనికీ అధికారులు అనుమతించేవారు కాదు. అధికారులు అనుమతించందే సభ జరపరాదనే 'ఫర్మానా' ఒకటి నిజాం ప్రకటించి ఉన్నారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

విద్యావ్యాప్తి జరిగితేనేగాని విజ్ఞానం పెరగదు. విజ్ఞానం పెరిగితేనేగాని సాంఘికచైతన్యం చేకూరదు. అందుచేత నిజాంరాష్ట్రంలో విద్యావ్యాప్తికై ఈ ఆంధ్రోద్యమ కార్యకర్తలు పూనుకొని పాఠశాలా స్థాపన కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రజల్లో విద్యా, విజ్ఞానాలు పెంపొందించే తన పీఠానికే ప్రమాదం వస్తుందనిగ్రహించి నిజాం ప్రభుత్వం ఈ ఉద్యమాన్ని నిర్మూలించడానికి 'ప్రైవేటు' పాఠశాలల నియమావళిని ప్రకటించింది. ఈ చట్టప్రకారం ప్రజలు, ప్రజాసంస్థలు పాఠశాలల్ని స్థాపించడానికి వీలులేదు.

1937 సంవత్సరంనుండి తెలంగాణా ఆంధ్రోద్యమంలో ఒక మలుపు ఏర్పడింది. "ఆరవ ఆంధ్రమహాసభ నిజామాబాదులో మందుముల నరసింగరావుగారి అధ్యక్షతన 1937 డిసెంబరు 6, 7, 8 తేదీలలో సమావేశమై బాధ్యతాయుత ప్రభుత్వము నిజాం రాష్ట్రాంధ్రుల ఆశయము అని అర్థమునిచ్చే తీర్మానాన్ని అంగీకరించింది."[1] దీనితో ఆంధ్రమహాసభ పూర్తిగా రాజకీయ మహాసభగా మారిపోయింది.

హైదరాబాదురాష్ట్రం మొత్తానికి ప్రాతినిధ్యం వహించే ఒక రాజకీయసంస్థను స్థాపించుకోవాలనే ధ్యేయంతో నాయకులు కాంగ్రెసుసంస్థ నిర్మాణాన్ని చేపట్టారు. ప్రభుత్వం వెంటనే స్టేట్ కాంగ్రెసును నిషేధించింది. ఆ నిషేధాజ్ఞకు అసమ్మతి సూచకంగా 1938 లో స్టేట్ కాంగ్రెసు సత్యాగ్రహోద్యమాన్ని ప్రారంభించింది.

1943 లో ఆంధ్ర సారస్వత సంస్కృతుల అభివృద్ధుల ఆశయంతో 'ఆంధ్ర సారస్వత పరిషత్తు' స్థాపింపబడింది. ఆంధ్రసారస్వత పరిషత్తు స్థాపనతో ఆంధ్ర భాషా ప్రచారానికీ, ఆంధ్ర సాంస్కృతిక పునరుజ్జీవనానికి అమూల్యమైన ప్రేరణ లభించింది. నిజాంరాష్ట్రంలోని ఆంధ్రచరిత్ర సాధనాలను సేకరించడానికి "ఆంధ్ర పరిశోధక సంఘము" ఏర్పడింది. కొంతకాలానికి 'శ్రీ లక్ష్మణరాయ పరిశోధక మండలి' అనేపేరుతో ఆంధ్ర సాంస్కృతిక వికాసానికి అమూల్యమైన సేవ చేసింది.

సాధనసమితి, ఆంధ్రసారస్వత పరిషత్తు, వైతాళిక సమితి, తెలంగాణా రచయితల సంఘం, నవ్యసాహితీ సమితి మొదలయిన సాహితీసంస్థలు నిజాం రాష్ట్రాంధ్రులలో సాహిత్యాభినివేశాన్ని కలిగించడంలో ప్రముఖపాత్ర వహించాయి. నీలగిరి, తెలుగుపత్రిక, గోల్కొండపత్రిక, సుజాత, తెలంగాణా, మీజాన్, శోభ, ప్రగతి, కాకతీయ - మొదలయిన పత్రికలు నిజామాంధ్రుల చైతన్యానికి ఎంతగానో దోహదం చేశాయి. వీటన్నిటిఫలితంగా యువకుల్లో తమ భాషా సంస్కృతులమీద అనమాన

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మైన ప్రీతి జనించడం, నిరంకుశప్రభుత్వాన్ని నిరసించే చేవ ప్రోది చేసుకోడం జరిగింది.

1948 పోలీసుచర్య తరువాత తెలంగాణా ఆంధ్రోద్యమంలో మరొక అధ్యాయం ప్రారంభమౌతుంది. హైదరాబాదు విభజన జరిగి, ఆంధ్ర - తెలంగాణాల సమైక్యం కావాలనే వాంఛ ప్రబలమైంది. 1953 లో అసమగ్రంగా ఏర్పడ్డ ఆంధ్ర రాష్ట్రం విశాలాంధ్రగా రూపుదిద్దుకోవాలని కాంక్షింపబడింది. అందుచేత 1953 తర్వాత విశాలాంధ్రోద్యమం అభివృద్ధి చెందిందని చెప్పొచ్చు. హైదరాబాదు రాజధానిగా సమగ్ర ఆంధ్రరాష్ట్రం 'ఆంధ్రప్రదేశ్'గా 1956 నవంబరు 1 వ తేదీన ఏర్పడింది. సర్వాంధ్రుల చిరకాలవాంఛ యీడేరింది.

తెలంగాణా జాతీయోద్యమంలో కనిపించే ముఖ్యలక్షణాలు రెండు. ఒకటి: నిజాం ప్రభుత్వంమీద తిరుగుబాటు, రెండు: విశాలాంధ్ర అవతరణ కాంక్ష. మొదటిది నిజాం పాలనను అంతమొందించాలనే ధ్యేయంతో సాగింది. రెండోది నైజాం సంస్థానాన్ని విచ్ఛిన్నంచేసి కోటిమంది నిజామాంధ్రులను సోదరాంధ్రులతో సమైక్యంచేసి విశాలాంధ్రను ఏర్పరచుకోవాలనే లక్ష్యంతో సాగింది. ఈ రెండు ఆశయాలను గర్భీకరించుకొని ఉద్భవించిన కవిత్వాన్ని క్రమంగా సంఘర్షణ, సమైక్యత అనే తత్త్వాలుగా వింగడించుకొని పరిశీలించవచ్చు. అంటే సంఘర్షణాత్మకమైన కవిత్వాన్ని ఒక భాగంగానూ, సమైక్యాత్మకమైన కవిత్వాన్ని మరొక భాగంగానూ స్వీకరించవచ్చు.

11-1 సంఘర్షణాత్మక కవిత్వం

భారతదేశానికి స్వాతంత్ర్యం లభించినతర్వాత తెలుగుప్రజలు ఎదుర్కొన్న మొదటిసమస్య నైజాం నిరంకుశ పరిపాలనకు స్వస్తి చెప్పడం. భారతస్వాతంత్ర్యాన్ని సైతం ధిక్కరించి హైదరాబాదును తన ఇనుపపిడికిటిలోనే బందీగా ఉంచాలని నిజాం నవాబు కోరిక. కాని సర్దార్ వల్లభాయ్ పటేల్ పటుత్వమైన నాయకత్వం, తెలంగాణాప్రజల స్వాతంత్ర్యదీక్ష నిజాం కోరికను వమ్ము చేశాయి. ప్రజలను నిజాముకు వ్యతిరేకంగా సంఘటిత పరచడంలో కమ్యూనిస్టుల పాత్రకూడ విస్మరించరానిది. కమ్యూనిస్టుల నాయకత్వంలో సాగిన 'గెరిల్లా' పోరాటం నిజాముకు కంపర మెత్తించింది. భారతసైన్యానికి నిజాంసైన్యం అనతికాలంలోనే లొంగిపోవడానికి కావలసిన పూర్వరంగమంతా తెలంగాణా నాయకులూ, కవులూ, ప్రజలూ తయారుచేసి వుంచారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఈ సంఘర్షణ కవుల్ని ఎలా కదిలించింది, కవులు పోరాటాన్ని ఏవిధంగా జాజ్వల్యమానం చేశారు అనేది ప్రస్తుతాంశం.

వాల్మీకి కవిత్వానికి వ్యాధుడు ఆధారమైనట్లు గుండెల్ని కదిలించే రచనకు గుండెల్ని కదిలించే ఏదో సంఘటన ఆధారశిల అవుతుంది. 'తెలంగాణంలో వ్యాధుడు దుష్టపరిపాలకుని రూపంలోనూ, క్రౌంచపక్షి అనాథ ప్రజారూపంలోనూ సాహిత్యకునికి సాక్షాత్కరించినవి. తరతరాలుగా మూగవడిన గొంతు విప్పి, అజ్ఞాతపు వల్మీకం విదుల్చుకొని అతడు బయటికి వచ్చినాడు''[2]

ఆ మొదటగా గొంతు విప్పినవాడు ప్రజాకవి కాళోజీ.[3] ప్రజలకు సంబంధించిన ప్రతిసమస్యనూ, ఉద్యమాన్ని సమర్థించిన కవి కాళోజీ. సమర్థించడమే కాదు, సమ్మృద్ధం చేశారు. చిరుమీసాలనాడే చెరసాలలు చూశారు (1943). తెలంగాణం మధ్యయుగాల బర్బర పాలనక్రింద సతమతమవుతున్నపుడు వజ్రశంఖంవంటి తన కంఠాన్ని సవదరించినవాడు - సవ్వడి చేసినవాడు కాళోజీ—

"లాఠిదెబ్బల లక్ష్యమేమీ
కఠినశిక్షయె కాదుకాదు
చావుకైనను జంకనీయదు''[4]

అని గర్జించి నిరంకుశుల దురాగ్రహానికి గురి అయినాడు.

ఆయన ఎంత నిరాడంబరుడో కవిత్వమూ అంతే. కవిత్వానికి పీతాంబరాలు కట్టడు. ఆభరణాలు తొడగడు. నిజాన్ని చెప్పవలసి వచ్చినప్పుడు నిక్కచ్చిగా, పచ్చిగా చెప్పడమే ఆయన అలవాటు. ఉరుదూ ప్రభావ ప్రభంజనంలో ఎండుటాకులాగా ఎగిరిపోయే ఆంధ్రభాషను ఆంధ్రుడే నిరాదరిస్తుంటే—

"అన్యభాషలు నేర్చి ఆంధ్రంబు రాదంచు
సకలించు ఆంధ్రుడా! చావ వెందుకురా?''[5]

అనడంలో 'నిజాం ఫర్మానా'కు వ్యతిరేకత ధ్వనిస్తుంది.

నవయుగంలోకూడా కొనసాగే నాటివృత్తుల నగ్ననృత్యాలను నాశనం చెయ్యాలన్న దీక్ష, ప్రజాశక్తిపై పందెంవేసిన ప్రభుత్వం కూలిపోతుందన్న విశ్వాసం కనిపిస్తాయి కాళోజీలో. నిజాం రక్షకభటులూ, రజాకార్లు కలసి చేసిన అకృత్యాలను కవిని కాలసర్పంగా మార్చినయి. అందులో జాగీర్దార్ల వత్తాసుకూడా ఉందని నమ్మి,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"మన కొంపలార్చిన మన స్త్రీల చెరచిన
మన పిల్లలను చంపి మనల బంధించిన
మానవాధములను మండలాధీశులను
....
కండకండగ కోసి కాకులకు వెయ్యాలె
కాలంబు రాగానె కాటేసి తీరాలె"[6] అంటారు.

"యుద్ధంలో ఫ్రాన్సు కవులంతా చెల్లాచెదరుగా పారిపోతే. లూయీ అరగాన్ ఒక్కడే దేశంలో నిలబడి ప్రజావిశ్వాసాన్ని వెల్లడించే గీతాలు వ్రాశాడు. కాళోజీ. లూయీ అరగాన్ వంటివారు. తెలంగాణా మూగజీవాల హృదయాల్ని ప్రతిబింబింపజేశాడు."[7] అన్న శ్రీ శ్రీ మాటల్లో కాళోజీ తత్త్వమంతా వ్యక్తమౌతుంది.

"తెలంగాణా విముక్తిని తలచుకొన్నప్పుడు ప్రప్రథమముగా కనులముందు నటలు విదిల్చి చటుల దగ్ధ్వనులుచేయు కవిసింహము దాశరథి కనిపించును."[8]

అభ్యుదయ దృక్పథంతో ప్రజాసమస్యలను పరిశీలించి ప్రజలకోసం దేశదాస్య విదళనంకోసం 'పెన్నును గన్నుగా' ప్రయోగించినవాడు దాశరథి. "జాతి యుద్ధం చేస్తుంటే కవి మద్దులను వర్ణిస్తూ కూచోలేదని"[9] నిమ్మ మృత్యువుకు జడియక నిజాం వ్యతిరేక సమరపు జడివానలో దూకి చెరసాలల క్లేశాన్ని ఆహ్వానించినవాడు. అక్కడా ఆయన కంఠం మూగవోలేదు. జైలు గోడలమీద బొగ్గుతో పద్యాలు వ్రాయడం ప్రారంభించాడు—

"ఓ నిజాము పిశాచమా! కానరాడు
నిన్నుబోలిన రాజు మా కెన్నడేని
తీగలను తెంపి అగ్నిలో దింపినావు
నా తెలంగాణ, కోటి రత్నాలవీణ"[10]

ఈ ప్రబోధం చెరసాల గోడల్ని చీల్చుకొనివచ్చి ప్రజలచెవుల్లో ప్రతిధ్వనించింది. ఆనాడు ఏనోట విన్నా, ఏచోట కన్నా 'నా తెలంగాణ కోటిరత్నాలవీణ', 'నా తెలంగాణ తల్లి కంజాతవల్లి', 'నా తెలంగాణ కోటి అందాల జాణ', 'నా తెలంగాణ వేమ, సౌందర్యసీమ'—అనే మాటలు, పాటలు. మూగపోయిన కోటితమ్ముల గళాలలో తానే నిలిచి ఖంగుమన్నాడు. ఈ వెలుగు పులుగు రెక్కలల్లార్చి తెలుగు వింగిదారుల్లో నిలిచి తరతరాల చిక్కని చీకట్లను చిమ్మివేయడానికి యత్నించింది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తెలంగాణా విమోచనంతోపాటు శ్రామికవర్గ విమోచనాన్నికూడా అనుసంధించి రచనలు సాగించినవాడు దాశరథి. నిజాంరాజు నుద్దేశించి "మా నిజాంరాజు జన్మ జన్మాల బూజు" అని మహోద్వేగంతో ఎలుగెత్తినాడు.

"చరిత్ర బొంగరం తిరిగి కిరీటాలు నేలకొరిగి
ధరాధిపులు నశిస్తుంటే బరాయెనాం నవ్వావా
పరాక్రమం చూపేవా"[11] ....

"దిగిపోవోయ్, తెగిపోవోయ్" అని భూస్వామ్య వ్యవస్థ పతనాన్ని సూచించాడు. పీడిత వర్గచైతన్యాన్ని అనుసంధిస్తూ—

"తెలంగాణమ్మున గడ్డిపోచయును సంధించెన్ కృపాణమ్ము"[12]

"తెలంగాణము రైతుదే, ముసలి నక్కకు రాచరికమ్ము దక్కునే" అని ఎలుగెత్తి చాటాడు. ఈ క్రూరపాలన ఇంకెన్నేళ్లో సాగదనీ—

"చుట్టూ సముద్రం పొంగి
నట్టనడి గడ్డను మ్రింగి
అంతా ఏకం చేస్తుం
దంతా ఒకటౌతుంది"[13]

అని ఉవ్వెత్తుగా ఎగిసే ప్రజావిప్లవాన్ని, పీడితజన చైతన్యాన్ని వ్యంగ్యంగా వ్యక్తం చేశాడు. "అగ్నిగుండముగా మారిన తెలంగాణము దాశరథి అభ్యుదయభావాల ఆవేశానికి కారణమైనది. 'జనం మనం, మనం జనం' అని దాశరథి తన కవితా శరాలను సంధించినాడు, దాశరథి నిజమైన ప్రజాకవి। ప్రేక్షకువివలెగాక ప్రజల కష్టనిష్ఠురాలలో తానొకడుగా కలసిపోయినాడు"[14]. ఈమాటలు తెలంగాణోద్యమానికి ప్రభావితులైన దాశరథి కవితలకు ప్రకృతికి ప్రతిబింబం.

కమ్యూనిస్టుల పిలుపు అందుకొని 1947 సెప్టెంబరులో సాయుధపోరాటం ప్రారంభమైంది. "నైజాం నిరంకుశ సర్కారును లొంగదీసి ప్రజారాజ్యం స్థాపించుటకే ఈ పోరాటమని, కమ్యూనిస్టుపార్టీ ఆంధ్రమహాసభలు పిలుపు నిచ్చాయి"[15] ఈ పోరాటంలో పాల్గొన్న సామాన్యుడు సైతం కవిత్వాలుచెప్పి ఉడుకురక్తం ఉప్పొంగించి ఉద్యమంవైపు ఉరకలెత్తించిన వాడే. అందులో యాదగిరి పేర్కొనదగినవాడు. "నైజాం పాలనలోని యమయాతనలన్నీ అతడు అనుభవించాడు. కడుపు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మండింది. కసిగా తిట్టాడు. అదే కవిత అయింది, నలుగురూ పాడుకొనే పాట అయింది. అతను మనమధ్య లేడు. అతనిపాట ఇంకా బ్రతికే వుంది."[16]

"నైజాము సర్కరోడా
నాజీల మించినోడా
యమబాధ పెట్టితివి కొడకో
....
గోలకొండ ఖిల్ల కింద
గోరీ కట్టం కొడకో !"[17]

నిజాం అంతుచూడాలన్న ఉద్వేగం ఉప్పొంగిన 'గెరిల్లా' పోరాట తత్త్వాన్ని నిరూపిస్తు దీ గేయం. ఇటువంటి కవిత్వాలనుగురించి తంగిరాల సుబ్బారావుగారు సమగ్రంగా చర్చించారు.[18] ఈ గెరిల్లా పోరాటాన్ని సమర్థించిన కవుల్లో - సోమసుందర్, గంగినేని, కె. వి. రమణారెడ్డి ప్రభృతులు పేర్కొనదగినవారు. నిజాం పాలనకు వ్యతిరేకంగా సాగిన సంఘర్షణలో భిన్నమార్గా లుండొచ్చు. ఆ మార్గాల్లో సాయుధ సంఘర్షణ ఒకటి. ఆ సంఘర్షణను—

"ప్రళయకాల మహారుద్రుడై
తాండవ జటాజనిత భద్రుడై"[19]

సాగించిన 'గెరిల్లా' యోధుడు ప్రశంసింపబడ్డాడు.

గెరిల్లా, హత్యను, మృత్యువును జయించిన అమృతాంధసుడుగా, అతని నాయకత్వం, ఈటెలూ, బల్లాలూ, నాటు బందూకులు, రోకళ్ళు, కారాలమూటలతో, ప్రజలందరూ తిరగబడ్డారని, విజయం వారికే లభిస్తుందనీ కీర్తించారు.[20] ఈ పోరాటంలోని అన్నివిషయాలను, నెత్తురునీ, కన్నీటి వత్తిడినీ చిత్రించారు.[21] "రేపీపాటికి ఈ ప్రాంతం మనది." అని ధైర్యంచెప్పి ముందుకు నడిపించినవారున్నారు. ఈపోరాటంలో యువకులతోపాటు స్త్రీలుకూడా పాల్గొని—

"తే తెండి వడిసెలలు రాలు రువ్వండి
పో పొండి మిరపపొడి కళ్ళు కప్పండి
కాల్చండి లాఠీలు గోరీలు పూడ్చండి
మృత్యువై మనము శవతాండవము నేడు"[22]

అని రుద్రకాళికలై విజృంభించినట్లు చిత్రించాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రెంటాల 'తెలంగాణా సమరగీతం' "నాజీ నిజాం పరిపాలనకు వ్యతిరేకంగా తెలంగాణాప్రజలు జరిపిన పోరాటంలో ప్రజలను ప్రబోధిస్తూ రాసిన గీతం"[34]

"పగలేయి నిజాంకోట, ఎగిరేయి ఎర్ర బావుటా
విశ్వరూపం దాల్చి విప్లవాణువు పేల్చి
విలయనేత్రం దాల్చి విషకిరీటం కూల్చి"[35]

అని విప్లవపంథా పురస్కరించారు సోమసుందర్. "ఖబడ్దార్! ఖబడ్దార్! నైజాం పాదషాహే.... నీ నిరంకుశత్వాన్ని పాతేస్తాం."[36] అని హెచ్చరించారు. 'మెషిన్ గన్లు' మరఫిరంగులు, తుపాకులు, విషవాయువులు ప్రజాశక్తి నాపలేరన్న విశ్వాసంతో సాగిపోయిన రచయితలు వీళ్లందరూ.

తెలంగాణలో నవాబుకు వ్యతిరేకంగా కార్మికులు, కర్షకులు సాగించిన విప్లవోద్యమాన్ని సమగ్రకావ్యరూపంలో అందించిన కవి కుందుర్తి. తెలంగాణా విప్లవోద్యమం భారతగాథగా స్ఫురించిం దాయనకు. అందువల్లనే 'తెలంగాణా' కావ్యంలో ప్రస్తావన, సింహాసన, జోత్పన్న, సంఘోదయ, ప్రజోద్యమ, రాయబార, బహిష్కార, అజ్ఞాత, మానభంగ, గృహదహన, ప్రతిఘటన, దిగ్విజయ, భూమిదాన, న్యాయదాన, రజాకార, దురాగత, దండయాత్ర, ఉపసంహార అనే అష్టాదశపర్వాలుగా విభజించుకొని రసవత్తరంగా చిత్రించారు. కమ్యూనిస్టుపార్టీ ప్రోద్బలంతో ప్రజలు నడిపిన పోరాటం, అందులోని వివిధ సంఘటనలు, కష్టనష్టాలు, కన్నీటి గాథలు, రక్తతర్పణలు—వీటి నన్నిటినీ ప్రతిబింబిస్తుందీ కావ్యం.

నిజాం దురాగతాలకు ప్రతిబింబంగా నిలిచే మరో గేయకావ్యం అయ్యను వెంకటకృష్ణయ్యగారి 'నాజీ నైజాం' అనేది. అందులో స్వతంత్రసైన్యంలో చేరడానికి ప్రయాణమౌతున్న చెల్లెల్ని అక్క ఆపడానికి యత్నిస్తుంది. వారి సంభాషణలో చెల్లెలు—

"భరించ లేనక్కా భరించలేను
.... — ....
మగని ఎదటనే మానభంగమా
మర్మస్థానములందు కాల్చులా"

అంటుంది. ఇది రజాకారుల పాపకృత్యాలకు తిరుగులేని సాక్ష్యం.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శిల్లారాజులు రెడ్డిగారు—

''నైజాము ఆంధ్రుడా! నిజమైన వీరుడా
నాజీ ప్రభుత్వమా నరహంతకత్వమా
చూచి సహిస్తావా! భూరుడవు కావేటి''

అవి తెలంగాణాంధ్రుల్లో విశ్వాసం రగిలిస్తారు. కొప్పరపు సుబ్బారావుగారి 'ఎరుకల లచ్చిమి' (1947) అనే కావ్యం, వేదాంతకవిగారి 'క్విట్ మహాతెలంగాన్' (1948) అనేకావ్యం పేర్కొదగ్గవి. చందాల రామకవి వ్రాసిన ''బబ్బోదు దురంతాలు'' అనేగేయం ప్రజల్ని కింగ్ కోఠీ వైపు నడిపిస్తుంది. నిజాంతో సంఘర్షణను ప్రేరేపించే కవితల నాలపించినవారిలో ఇంకా అల్లూరు రాజేశ్వరరావు, పొట్లపల్లి రామారావు, అడ్లూరి అయోధ్యరామకవి మొదలయినవారెందరో నుతింప దగ్గవారున్నారు. ఆరుద్ర 'త్వమేవాహం' రచనకు తెలంగాణా విప్లవం ప్రోద్బలం. పోలీసుచర్యకు ముందు ''1948 సంవత్సరం జూలై పదవతారీఖు కృష్ణాపత్రికలో ఒక రజాకార్లచే చెరచబడ్డ స్త్రీ కథనం పడ్డాది'' అది చదివినతర్వాత తానీ రచన చేశానని ఆరుద్ర దాశరథికి వ్రాసిన రేఖలో స్వయంగా చెప్పుకున్నారు.

''ఈ కాంతను చెరపట్టగ
రాకాసులు తలపెట్టిరి''

అనే చరణాల్లో కనిపించే 'రాకాసి మూక' రజాకార్లే. ''నక్కలు తిరిగే తోటలో రాకాసి రాజొకడుండెరా'' అనడం నిజాంనుగురించేనని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. రజాకార్ల దుర్మార్గాలను ప్రతీకాత్మకంగా—

''బ్రెయిన్‌లో బ్రెన్ గన్
రెయిన్‌లా ఆలోచన బ్రెయిన్
స్ప్రయినల్ కార్డులో స్ప్రెయిన్
....
బ్రెయిన్‌లో బ్రెన్‌గన్‌లా
చెట్లు చిట్టెలుకలు
చెయిన్సులో మగాళ్ళు
చెరచబడ్డ ఆడవాళ్ళు
చెదపురుగులు
మదమెక్కిన పోల్జర్లు''

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వంటి చరణాల్లో చిత్రించారు. మదమెక్కిన సోల్జర్లు మగవారిని బంధించి వారి కళ్ళ యెదుటనే వారి భార్యల్ను చెరిచారు. ఇటువంటి దీన, హీన తెలంగాణాస్థితి కవికి, అంతర్యుద్ధంలో ఉన్నప్పటి స్పెయిన్‌ను జ్ఞప్తికి తెచ్చింది. ఆయన మేధలో వేయి అణుబంబులు చిట్లినాయి. దాని ప్రతిఫలమే ఈ గేయం.

11-2 సమైక్యతత్త్వ కవిత్వం

"కరకు రాచరికమ్మను కూలద్రోయగా కోటి గళాల నొక్క కదగూరిచిన కవులే—

"కలిపివేయుము నా తెలంగాణ తల్లి!
మూడుకోటుల నొక్కటే ముడి బిగించి"[31]

అని సర్వాంధ్ర సమైక్యతకోసం గొంతు విప్పారు.

ఆంధ్రరాష్ట్రప్రాప్తికై పొట్టి శ్రీరాములు చేసిన ఉపవాసదీక్ష చరమదశలో ఉన్నప్పుడు విజయవాడలో అన్ని రాజకీయపక్షాలు 'హర్తాళ్'కు పిలుపు ఇచ్చాయి. ఆసమయంలో సోమసుందర్ 'శ్రీరామరక్ష' అనే బృహద్గేయం రచించాడు. అంతకు ముందే 'ఖబడ్దార్' అనే గేయంలో 'విశాలాంధ్ర ప్రజాస్వామ్య మమరుస్తాం ఖబడ్దార్'[32] అన్నారు. తెలంగాణా ఆంధ్రోద్యమం "ముక్కోటి తెలుగులకు ఇది విముక్తిబాట"[33] అనీ, నరరక్కసుని పాతిపెట్టి "మన విశాలాంధ్రలో స్వర్గమును నిలుపండి"[34] అనీ సమైక్యగీతాన్ని ఆలపించారు.

రెంటాల వ్రాసిన రాష్ట్రగీతాలన్నీ ఈ తరగతిలోవే. పొట్టి శ్రీరాములుగారి ఆత్మాహుతి సందర్భంలో వ్రాసిన "ప్రభుత్వం లేవి నాలుగుగంటలు" అనే గేయం ఆనాటి ఆంధ్రుల ఆవేశానికి ప్రతీక—

"కట్టలు తెగి, గట్టులు తెగి
పట్టపగలు ప్రజాకోటి
విద్యుత్‌లా పొంగిందోయ్
పొంగి పొంగి పొరలిందోయ్"[35] అనేది.

తెలుగుజాతి చైత్రయాత్ర ముగిసింది. 1953 లో ఆంధ్రరాష్ట్ర అవతరణతో అందరం కలసిపోవాలన్న తహతహ అధికమైంది. అందుకే విశాలాంధ్రను వెనక్కు నెడితే విలయం రాక[36] తప్పదంటాడు, రెంటాల.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"సిందూరంవోలె తెలుగుసీమ నేడు వికసించిన"దని, మందారంవోలె తెలుగు మాట నేడు వికసించిన[8]" దని ఆనందభరితులై పోతారు నారాయణరెడ్డిగారు.

"వేదంలా గోదావరి ప్రవహిస్తుందే చెల్లీ
వెన్నెలవలె కృష్ణవేణి విహరిస్తుందే చెల్లీ"

అని పరవశించిపోయాడు ఆరుద్ర.

శ్రీ శ్రీ 'విషాదాంధ్ర' గేయం విశాలాంధ్ర రాకపోవడంవల్ల ఆంధ్రుల్లో కలిగిన వైరాశ్యానికి చిహ్నం.

1956 నవంబరు 1 ఆంధ్రజాతి జీవితంలో మరువరాని రోజు. నాల్గు దశాబ్దాలుగా సాగించిన పోరాటఫలితం 'ఆంధ్రప్రదేశ్' అవతరణ. ఆంధ్రుల్లో అణువణువూ ప్రచలించింది. తెలుగు పున్నెము పండినరోజుగా కవులందరూ గళాలెత్తారు. ముక్కోటి దివ్వియలు ముద్దుగా వెలుగుతుంటే చూచి దాశరథి—

"ఎన్నినాళ్ళ స్వప్నమిది సత్యమైనది
ఎన్నినోళ్ళ పిలుపు కిది జవాబు
నాల్గుకోట్ల వికచనాళీకములు గల
ఆంధ్ర సరసికిది మహాప్రభాతము"[9]

అని ఆనందడోలికల్లో ఊగిపోయారు.

"మూర్ఛితునికి మరల ప్రాణములు దానము చేసినపుడు
చివుక్కైత్తు ఒక మహానుభవము, ఒక రసావత్తరవము"[10]

నారాయణ రెడ్డిగారిలో కనిపించింది. అదే ఆంధ్రలోకానికి వినిపించింది. ఎడారి అయిన ఆంధ్రుని ఎడద ఒక్కుమ్మడి పాలకడలి అయింది. త్రికోటి కచ్ఛపులు మహతులు గొంతులు సవరించుకొన్నాయి.

"ఈ యపూర్వఘటనతోడ
ఎగిసి ఎగిసి నా ఊహలు
మిన్నందెను నే నైతి న
మీచీనీ మహారేఖగ
ప్రాచీనాంధ్ర పతాకగ"[11]

అని నారాయణ రెడ్డిగారు ప్రతి ఆంధ్రుని హృదయాన్ని తన హృదయంలో కాచి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గించుకుని పలికారు. పూవు పూవున కొత్త తేనియ. తీవ తీవకు తెనుగుతీపి—జీవి జీవికి ఆంధ్ర జగదుపజీవ భావసుమాలు మొలిచినట్లు అనిపించింది. ఈసమయంలో వెలువడ్డ కవిత అంతా ఆంధ్రమాత శిరసున చల్లిన బంగరు పేసలే. పొంగిన మనసుల ఊసులే.

"పదవోయి తెలుగువాడా
అదె నీ తెలుగుమేడా
సంకెళ్ళు లేని నేల
సంతోష చంద్రశాల"

అని తెలుగువారికి సముజ్జ్వల భవిష్యత్తును ఆశించారు శ్రీ శ్రీ.

తెలంగాణాంధ్రోద్యమ సంబంధకవిత్వాన్ని స్థూలంగామాత్రం చెప్పుకోడం జరిగింది. ప్రత్యేక పరిశోధనాంశంగా స్వీకరించ తగ్గంత విషయముంది. కాని నాకున్న అవకాశం చాల తక్కువని మనవి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పదకొండవ ప్రకరణ అనుబంధము

1. తెలుగు విజ్ఞాన సర్వస్వము : మూడవ సంపుటి : తెలంగాణా ఆంధ్రోద్యమము : భార్గవ (భాస్కరభట్ల కృష్ణారావు) పు, 480.

2, 3. తెలంగాణం వ్యాసాలు : తెలంగాణా ఆధునిక సాహిత్య ముఖద్వారం - వ్యాసం, దాశరథి, పు, 203

4. నా గొడవ - మూడవ ముద్రణ (1967) మాతృదేశము : శీర్షిక, పు, 1

5, 6. నా గొడవ - తృతీయ ముద్రణము, పు, 8

7. 'నా గొడవ' (ప్రథమ ముద్రణ) ఆవిష్కరణ జరుపుతూ (12-1-1955) అలంపురం సభలో శ్రీ. శ్రీ. ప్రశంస.

8. ఆధునికాంధ్ర కవిత్వము, పు, 607

9. తుపాకిరవ్వలు, ప్రజాభేరి : దాశరథి, పు. 2

10. అగ్నిధార: పు. 18

11. అగ్నిధార: పదవదే అనేస్తా: శీర్షిక, పు, 139

12. రుద్రవీణ: పు, 12

13. అగ్నిధార: నదిఒడ్డ శీర్షిక, పు. 135

14. అగ్నిధార: తొలిపలుకు : దేవులపల్లి రామానుజరావు: పు. 10

15. విశాలాంధ్ర - 1972, ఆగస్టు 15, వీర తెలంగాణా సాయుధ పోరాటం: తమ్మారెడ్డి సత్యనారాయణ.

16. విశాలాంధ్ర (24-9-1972) ప్రజాకవి యాదగిరి : స్కెచ్

17. విశాలాంధ్ర మాసపత్రిక : 1948, నవంబరు

18. విశాలాంధ్ర: 25-3-1969 'తెలంగాణా విప్లవ కథానికలు' తగింరాల మల్లారావు

19. వజ్రాయుధం : సోమసుందర్, పు. 52

20. వజ్రాయుధం, పు, 55, 58, 59

21, 22. ఉదయిని, గంగినేని. పు. 55, 56, 57

23. భువనఘోష, కె. వి. రమణారెడ్డి, పు. 32

24, 25. సర్వయోగం : తెలంగాణా సమరగీతం : పు, 24

26. వజ్రాయుధం : పు, 46, 47, 48

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

27. మాతృభూమి (పత్రిక) 16-11-1947

28. మాతృభూమి (పత్రిక) 14-12-1947

29. ఒక లఘుటిప్పణి : శ్రీ శ్రీ : పు. 47

30. కవి హృదయం (దాశరథికి లేఖ) త్వమేవాహమ్ : (1971 అక్టోబరు) పు. 55

31. మహాంధ్రోదయం : దాశరథి : తెలంగాణా తల్లి శీర్షిక : పు. 36

32. వజ్రాయుధం, పు. 48

33-34. వజ్రాయుధం. పు. 43, 45

35. సప్తయాగం : పు. 63

36. „ „ పు. 74

37. జలపాతం, పుట. 83

38. ఆంధ్రావతరణము (సంకలనము) మహాప్రభాతము, శీర్షిక, దాశరథి, పు. 13

39. „ „ సంస్కార ధార (శీర్షిక) పు. 18

40. సంస్కార ధార- పు. 19

41. తెలుగుతల్లి - శ్రీశ్రీ.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పన్నెండవ ప్రకరణం

T—26

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

12-1 జాతీయోద్యమం - అభ్యుదయ కవులు

1926 నుండీ కాంగ్రెసులో వామపక్షీయులు అతివాదులూ బలపడుతూవచ్చారు. గాంధీ తత్వంమీద ఏర్పడిన అసంతృప్తి విప్లవభావాలకు దారి తీసింది. దేశమంతటా యువజన సంఘాలు నెలకొన్నాయి. 'టెర్రరిస్ట్' సంఘాలుకూడా తలెత్తాయి. అనేక రాష్ట్రాల్లో కార్మిక కర్షక సంఘాలు స్థాపించబడ్డాయి. 1927 లోనే బొంబాయి కార్మికులు 'మే డే' ఉత్సవం జరపడం దేశీయ కార్మికవర్గం అంతర్జాతీయ మహోద్యమం వల్ల చాల ప్రభావితమైందనడానికి నిదర్శనం.

1930-33 లలో జరిగిన శాసనోల్లంఘన ఉద్యమంలో పాల్గొని చెరసాలలకు పోయినవారికి వామపక్షీయులు మార్క్సిజాన్నిగూర్చి జైళ్ళలో అధ్యయన తరగతులు నిర్వహించారు. దానితో కొందరికి గాంధీతత్త్వంపై మరింత విముఖత్వం కలిగింది. చెరసాలలనుండి వచ్చినతర్వాత ఆ కార్యకర్తలు గాంధీగారి విధానం ద్వారా కాక మార్క్స్ ప్రతిపాదించినమార్గంలో కార్మికవర్గంలో చైతన్యం రేకెత్తించాలని నిర్ణయించుకున్నారు. 1930 తర్వాత యూరపులోని పెట్టుబడిదారీ దేశాలలో సంభవించిన ఆర్థిక సంక్షోభం బూర్జువావర్గ పునాదులనీ కదలించివేసింది. పర్యవసానంగా పెట్టుబడి దేశాలలోని కార్మికోద్యమం - వలసరాజ్యాలలోని జాతీయోద్యమాలు బలం కోల్పోయాయి. రష్యాలోని సామ్యవాద వ్యవస్థ దినదినాభి వృద్ధిపొందడం ప్రపంచప్రజల్ని ఆకర్షించింది.

భారతదేశంలో 1934 లోనే మార్క్స్ ప్రభావంలో కాంగ్రెసులోని వామపక్షీయులు 'కాంగ్రెసు సోషలిస్టు' పార్టీని స్థాపించారు. 1936 లక్నో కాంగ్రెసు సభలో నెహ్రూ గారిచ్చిన ఉపన్యాసం సామ్యవాద సిద్ధాంతంపట్ల అభిమానాన్ని సూచిస్తుంది. భారత స్వాతంత్ర్యోద్యమం ప్రపంచ ప్రజల స్వాతంత్ర్యసంగ్రామంలో ఒక భాగంగా గుర్తింపబడింది. 'ఫాసిజానికి', సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా ఆ సభలో తీర్మానాలుకూడా చేయబడ్డవి.

1934-39 లమధ్య 'ఫాసిస్టు' రాజ్యాల దురాక్రమణలు అధికమైనాయి. అబిసీనియా, స్పెయిన్, మంచూరియా, ఆస్ట్రియా, జెకోస్లవేకియా మొదలయినదేశాలు 'ఫాసిస్టు'ల వశమయ్యాయి. 'ఫ్రాన్స్'లో మాత్రం కార్మికవర్గం ఫాసిస్టుల ఎత్తుగడలను సాగనీయక నిలువరించి నిలిచింది. ఈకాలంలోనే వలసదేశాలైన ఈజిప్ట్, పాలస్టయిన్

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఇరాన్, క్యూబా, ఫిలిప్పైన్ దీవులు, లిబియా, మొరాకో మొదలయిన దేశాల్లో సామ్రాజ్యవాద వ్యతిరేకత పెల్లుబికింది. జపాన్ సామ్రాజ్యవాద తత్త్వానికి వ్యతిరేకంగా చైనా జాతీయోద్యమం సాగించింది. వీటన్నింటికీ సోవియట్ రష్యా మార్గదర్శకం అనక తప్పదు. భారతీయుల్లోకూడా కొందరికామార్గం సేవ్యమైంది. అంటే మార్క్స్ ప్రతిపాదించిన వర్గచైతన్యం, సమ సమాజస్థాపన చాలమందిని ఆకట్టుకొన్నది. పెట్టుబడిదారీ శక్తుల పెత్తనంలో మెడలు క్రుంగిపోతున్న సమకాలీన మానవుని విముక్తికి మార్క్సిజమ్ చక్కని మందని గ్రహించారు.

ఒకవిధంగా ఈ శతాబ్ది ప్రారంభంనుండే గురజాడ దేశభక్తిని, జాతీయతను ఒక క్రొత్తకోణంనుంచి అవలోకించడం ప్రారంభించాడు. జాతీయోద్యమం పట్ల అయన విముఖుడు కాదు. కాని ఆనాటి రాజకీయనాయకులకు రాజకీయ లక్ష్యాలమీద వున్న శ్రద్ధ జాతిజనుల ఆర్థిక సాంఘిక పురోగతిపట్ల లేకపోవడాన్ని ఆయన హర్షించలేకపోయాడు. కాంగ్రెసులోని అంతఃకలహాలు, శుష్కోపన్యాసాలు నిరశిస్తూ వచ్చారు. 1908 మద్రాసు కాంగ్రెసు మహాసభలకు హాజరైన తర్వాత గురజాడ వ్రాసిన వ్యాసం ఆయన దృక్పథాన్ని చక్కగా వివరిస్తుంది. "కాంగ్రెసు సమావేశం ముగియగానే ప్రతినిధుల్లో చాలమంది యెవరిపనుల్లో వాళ్ళు మామూలు జీవితంలోని స్వలాభం తప్ప యిక యేమీలేని సాధారణ నిత్యకృత్యాల్లోనికి ప్రవేశిస్తారు. ఆహ్వానసంఘం వచ్చిన సొమ్మును లెక్క చూసుకుంటుంది."[1] ఇది ఆయన దృక్పథం ఆనాటి కాంగ్రెసుమీద.

ఈ నేపథ్యంతోనే ఆయన ఎల్లలు దాటిన జాతీయతను, మానవతను ప్రవేశపెట్టారు. తన కవిత్వంలో ఒకజాతిని ద్వేషించకుండానే స్వీయజాతీయతకు పదును పెట్టారు. దేశభక్తిని ప్రబోధించారు. మహోన్నతమైన మానవోద్యమాన్ని చాటి మానవునిలోని దివ్యాంశకు నివాళు లెత్తారు. సామాన్యునికి సార్వభౌమత్వం ప్రసాదించి, కుల మత భేదాలను కుళ్ళగించాలని యత్నించారు. మానవతావాదంలోనే సంఘసంస్కరణం కూడా గర్భితమై ఉంది. అందుచేతనే గాంధీజీ హరిజనోద్యమాన్ని ఆరంభించకపూర్వమే 'మాల' అనేభేదం కులాన్నిబట్టిగాక మనస్సులనుబట్టి నిర్ణయించాలని ప్రతిపాదించారు. ఆయన రచనలన్నీ ఆనాటి దేశ ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిస్థితులపట్ల ఆయనకున్న అవగాహనకు, దృక్పథానికి దృష్టాంతంగా నిలిచేవే. ప్రత్యక్షంగానూ, పరోక్షంగానూ జాతీయోద్యమం ఆయనలో తెచ్చిన మార్పులే యివి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రానురాను కవిత్వంలో ఆత్మభావవ్యక్తీకరణధోరణి ముదిరిపోయి సంఘదృష్టి కొరవడిందన్న దృక్పథం బలపడింది. సాహిత్యం ఒక సామాజికచర్య. సమాజం కోసం ఉపయోగపడడం దాని దర్మం. సమాజాన్ని ఆశ్రయించి, సమాజం కోసం వ్రాసి సమాజాన్ని మార్చి శ్రేయోదాయకంగా చేయగలగడం సాహిత్యానికి ఒక లక్ష్యంగా భావింపబడింది.

పైన చెప్పిన ఆంజర్జాతీయోద్యమాలు, భారతజాతీయోద్యమం, గురజాడ వేసిన ముందడుగు అన్నీ అభ్యుదయకవులకు ఒక మార్గం చూపించాయి. కేవలం భారతజాతీయోద్యమమేకాక ప్రపంచంలోని ప్రగతిశక్తుల కదలికలన్నీ అభ్యుదయ కవుల్ని కదిలించాయి. ప్రజోద్యమాల ప్రభావాలన్నీ అందుకున్నారు. సంఘశక్తిని గుర్తించారు. ఆనాటి సాంఘిక రుగ్మతలకు కారణాలు, పరిష్కారమార్గాలు కనిపెట్టారు. కర్తవ్యం నిర్వహించడానికి సమాజానికీ, సమాజ పురోభివృద్ధికీ, పీడితుల మనఃక్లేశ నిర్మూలనకీ రచయితలు అంకితం కావలసి ఉంటుందని గుర్తించారు.

ఈ అవగాహనతోనే భారతజాతీయోద్యమాన్నికూడా భిన్నదృక్కోణంనుండి విశ్లేషించుకున్నారు, అభ్యుదయకవులు. భారతదేశంలోనే కాదు, ఎక్కడ బానిస ఉన్నా సుతరామూ అంగీకరించమని చాటారు. ఈ భావాలు వారిలో కలగడానికి అంత ర్జాతీయ ఉద్యమాలేకాక భారతజాతీయోద్యమం కూడా కారణభూతమైందని చెప్పక తప్పదు. వలసరాజ్య విధానాన్ని నిరసించేతత్త్వం భారతస్వాతంత్ర్యోద్యమంలో కొట్టవచ్చినట్లు కన్పిస్తుంది. పైగా భారతస్వాతంత్ర్యోద్యమమంతా తిరుగుబాటే. అందువల్ల అభ్యుదయ కవుల భావాలతో సంచరిస్తుందీ ఉద్యమం.

శ్రీ శ్రీ 1933 నుండే భావ కవిత్వం వ్రాయడం మానివేసి మార్క్సిజంచేత ప్రభావితుడై 'కదిలేదీ కదిలించేది, మారేది మార్పించేదీ' అయిన రచనలకు శ్రీకారం చుట్టాడు. శ్రీరంగం నారాయణబాబుకూడా అప్పుడే ఆయనమార్గాన్ని అనుసరించాడు. 'శిష్టా' ప్రజలలోని పామరత్వాన్ని తొలగించి, స్తబ్ధతను తుడిచివేసి, వారిలో ఆశలను పెంపొందించి, జాగృతిని కలిగించే రచనలు చేయడం ప్రారంభించాడు. ఆయన వ్రాసిన 'నవమి చిలుక', 'విష్ణుధనువు' అనే కావ్యసంపుటాల్లో 'ప్రోలిటేరియన్' విప్లవప్రబోధం కనుపిస్తుంది.

సామాజికచైతన్యంలో భాగస్వామిగా "బావుటానై పైకి లేస్తాను" అని లోకానికి చాటిన ప్రథమాభ్యుదయకవి శ్రీశ్రీయే. 1934 ఏప్రియలు 12వ తేదీన

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శ్రీశ్రీ వ్రాసిన "మరోప్రపంచం" అన్న గేయం చరిత్రాత్మకమైన రచన. యువక సైన్యాలకు నూతనయుగ నిర్మాతలకు నేపథ్య సంగీతంగా నిలిచిపోయిందీ గేయం. సమకాలీన సమాజాన్ని అంతర్జాతీయ పరిస్థితుల్ని సమన్వయించుకొని సామాజిక విప్లవానికి నాంది పలికిందీ గేయం. పీడితులు, విశ్వశ్రామికులు ఈ గేయంలోని సైనికులు. సమసమాజం, శ్రామికవర్గప్రభుత్వం ఇందులోని 'మరోప్రపంచం'. ఉప్పు సత్యాగ్రహం ఆధారంగా శాసనోల్లంఘనం ముమ్మరంగా సాగుతున్న రోజులవి. సత్యాగ్రహులుగా జైళ్ళకుపోయిన యువకులకు ఉత్తరదేశ విప్లవకారులతో సంబంధాలేర్పడ్డాయి. వారందరూ సోషలిస్టు భావాలతో బయటికి వచ్చారు. రైతుకూలీ ప్రజా ఉద్యమాల నిర్మాణానికి పూనుకున్నారు. వీటన్నిటి ప్రాబల్యమూ శ్రీశ్రీ గీతంలో ప్రతిబింబిస్తుంది. మొత్తంమీద రష్యాలోవంటి 'మరోప్రపంచాన్ని' భారతభూమిమీద నిలపాలనేదే శ్రీ శ్రీ కవిత్వ లక్ష్యం.

శ్రీరంగం నారాయణబాబుకూడా రష్యావైపు దృష్టిసారించి రక్తపతాకం, శక్తి నాలుక, అగ్నికిరీటం అనే సందేశాలతో శ్రామికవర్గ చైతన్యాన్ని, ప్రపంచంలో చెలరేగే విప్లవశక్తుల విశ్వరూపాన్ని గానం చేసినవాడే. "గుప్పెడు అన్నం గుక్కెడు నీళ్ళకు" తపించి నశించిపోయే సామాన్యుని దైన్యజీవితాన్ని బాగుపరచాలని పాలకులు వినేటట్లు చెప్పినవాడే.

పురిపండా అప్పలస్వామిగారు "బానిసలారా పండితులారా! గొలుసులు త్రెంపుకు లేవండి" అనడంలోని ఉద్దేశంకూడా యిదే. పీడిత ప్రజానీకం ఎక్కడ ఉన్నా వారు మేలుకోవాలన్నదే వీరి ధ్యేయం.

శ్రీ శ్రీ సమస్తదేశాలకు, ప్రపంచమానవులకు సంబంధించిన సంఘటనలను మాత్రమే స్వీకరించి కవితాబద్ధం చేశారు. ప్రత్యేకమైన కొన్నిదేశాల ఉద్యమాలనే అభిమానించలేదు. తర్వాత అభ్యుదయకవులు శ్రీ శ్రీ వదిలివేసిన స్వదేశాభిమానాన్ని కొంతవరకూ ఆదరిస్తూ వచ్చారు.

బెల్లంకొండ రామదాసు, కుందుర్తి ఆంజనేయులు, ఏల్చూరి సుబ్రహ్మణ్యం 1944 లో వెలువరించిన 'నయాగరా' సంకలనంలో సీతారామరాజు మన్యవిప్లవం, దండి సత్యాగ్రహంలో పాల్గొన్నందుకు శిక్షితుడైన ఠాకూర్ చంద్రసింగ్ వీరచరిత్ర మొదలయిన సంఘటనలు కవితావస్తువు లయ్యాయి.

ఆతర్వాత ప్రకటితాలైన దాశరథి 'అగ్నిధార' (1949), 'రుద్రవీణ' (1950), సోమసుందర్ 'వజ్రాయుధం' (1949), ఆరుద్ర 'త్వమేవాహమ్' (1949), రెంటాల

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

'సంఘర్షణ' (1950), గంగినేని 'ఉదయిని' (1950), కె. వి. రమణారెడ్డి 'భువన ఘోష' (1955), కుందుర్తి 'తెలంగాణ' (1956), రెంటాల 'సర్పయాగం' (1957) మొదలయిన కవితాసంకలనాల్లోని కొన్ని కవితలమీద స్వాతంత్ర్యోద్యమ అంశమో, ఆంధ్రరాష్ట్ర స్థాపనసంబంధమైన అంశమో, తెలంగాణాంధ్రోద్యమ అంశమో ఏదో ఒకరూపాన ప్రభావం నెరపుతూ వచ్చాయి. ఈ ప్రభావాలను పూర్వప్రకరణాల్లో ఆయాసందర్భాల్లో వివరించడం జరిగింది. ముఖ్యంగా అభ్యుదయకవిత్వం వర్గ సంఘర్షణ, విప్లవప్రబోధం, సమసమాజ నిర్మాణం, లక్ష్యాలుగా సాగిన భారతదేశం లోనూ, ఆంధ్రప్రాంతంలోనూ సాగిన జాతీయోద్యమాలచ్ఛాయలు రేఖామాత్రంగా నైనా ప్రభావాన్ని నెరపకపోలేదని తేలుతుంది. కాకపోతే భిన్నమార్గంలోమాత్రం ద్యోతకమౌతుంది.

12-2 జాతీయోద్యమాలు - కవుల దృక్పథ పరిణామం

ఆధునికాంధ్ర కవిత్వంలో జాతీయోద్యమాలకున్న స్థానం, దానిప్రభావం గమ నించాం. సాహిత్యంలో సామాజికచైతన్యం ప్రతిఫలిస్తుందనేది నిరూపణ అయింది. సమాజం ఉద్యమాలమూలకంగా పరిణామశీలమై మారుతూ వుంటుంది. నిజంగా ఉద్యమాలనేవి సమాజంయొక్క జీవలక్షణాలు. ఉద్యమాల కాలంబనమైన భావసంచ లనమంతా ఆ ఉద్యమాలప్రభావంతో వెలువడే కవితల్లో తప్పకుండా చోటు చేసికొం టుంది. అంటే ఒక ఉద్యమంవల్ల ప్రజల్లో కల్గిన భావచైతన్యం 'సామాజికచర్య' అయిన సాహిత్యంలో మహోన్నతంగా కనుపిస్తుంది.

జాతీయోద్యమాలు భారతీయ సమాజంయొక్క చైతన్యసంజనితాలే. ఆనాటి సాహిత్యమంతా సమాజప్రగతికి దోహదంచేసిన సాహిత్యమే. సమాజంనుంచి ప్రేరణ పొంది కర్రశ్కెత్తిన ఆధునిక కవుల దృక్పథంలో, భావనలో, భాషలో ఈ క్రింద పేర్కొన్న మార్పులు, లక్షణాలు గోచరిస్తాయి.

1. మానవతావాద మమత్వం :

పాశ్చాత్యదేశాల్లో అంకురించి, వర్ధిల్లిన హ్యూమనిజమ్ అనే తత్త్వానికి సమా నార్థకంగా తెలుగులో వాడుతున్నమాట మానవతావాదం. పాశ్చాత్యదేశాల్లో రాచరికం, ఫ్యూడలిజంమీద తిరుగుబాటుగా విజృంభించిన వాదమిది. ఈ మానవతావాదం బ్రహ్మ సమాజం ద్వారా తెలుగుదేశంలోకి ప్రవేశించింది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఈ మానవతావాదానికి జాతీయోద్యమకాలంలో అధికప్రాబల్యం ఏర్పడినట్లు చెప్పుకోవచ్చు. పరరాజకీయ వ్యవస్థమీద నిరసనం ఎప్పుడు ప్రారంభమైందో అప్పుడే స్వజాతిలోని తరతమభావాలను కరిగించివేయాలనే భావం ప్రారంభమైంది. కులమత భేదాలను కూకటివ్రేళ్ళతో కుళ్ళగించాలన్న మానసికపటుత్వం ఏర్పడింది, ఈ కాలం లోనే. కందుకూరి, గురజాడల దృక్పథాల్లో అంతస్సూత్రంగా ప్రవహించిన మానవతావాదం తర్వాతకాలంలో జ్వలనోదగ్రమైంది. గాంధీగారు రాజకీయరంగప్రవేశంతో భారతభూమి నాల్గు చెరగులా వ్యాపించింది.

మానవోద్యమాన్ని వ్యక్తి స్వాతంత్ర పరిధినుండి సమష్టి మానవశ్రేయః పథంలో ప్రవేశపెట్టిన మహనీయుడు గాంధీయే. ఈ దృక్పథంతో సంప్రదించే రచనలన్నీ జాతీయోద్యమకాలంలోనే వెలువడ్డాయి. సౌందరనందం, బుద్ధదయామాత, ధర్మజ్యోతి, ఆత్మార్పణం, కరుణశ్రీ మొదలైనకావ్యాలు మానవతా వాదానికి చిహ్నంగా నిలిచేవే.

సంఘంలో అందరికీ స్వేచ్ఛ ఉండాలని, ఉచ్ఛనీచభేదాల అగడ్తలు పూడ్చి వేయాలనీ ఊహించి తదున్ముఖంగా ప్రయత్నాలు సాగించిన కాలమిది. సంఘంలో మానవత్వం కొరవడడం మూలంగానే ఈ తరతమభేదాలు తల లెత్తుతుంటాయి. ఆ యెత్తిన తలలను తరగడానికి ప్రయత్నించిన కవులందరూ మానవతావాద మమత్వం కలిగినవారే. అంటే మానవతావాదానికి మెరుగులుదిద్దే అస్పృశ్య నిరసన సంబంధ కవిత్వమంతా దాదాపు ఈకాలంలోనే వచ్చింది. అంతరాలను తొలిగించుకోవాలని చేసిన ప్రబోధమంతా ఉద్యమపర్యవసాయే అనవచ్చు. గురజాడ, మంగిపూడి వెంకటశర్మ, జాషువా, కాటూరి, వెలగల సుబ్బారెడ్డి ప్రభృతుల రచనల్లో ప్రధానస్థానం ఆక్రమించింది అస్పృశ్య నిరసన మూలకమైన మానవతావాదమే. ఉద్యమారంభకాలంలో వేరూని బహిర్గతమైన మానవతావాదం క్రమంగా ఉద్యమసాహిత్యంలో ప్రవృద్ధమై విస్తరిస్తూ వచ్చింది.

2. స్వేచ్ఛాప్రియత్వం ;

వ్యక్తికికాని, జాతికికాని స్వేచ్ఛ లేకపోవడంకన్న దారుణమైన హింస మరేదీ లేదు. శృంఖలాబద్ధమైన జాతి నిర్వీర్యం, నిస్తేజం అవుతుంది. మానవప్రగతికి స్వేచ్ఛ అనేది ప్రకృష్టమైన చిహ్నం. స్వాతంత్ర్యోద్యమమంతా ఈ సూత్రంమీదనే సాగుతూవచ్చింది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రాజులకూ, ప్రభుత్వాలకూ జడిసి స్వేచ్ఛను చంపుకొని జీవించే కవికి ఈ ఉద్యమం పంజరం తలుపు తెరిచింది. ప్రభుత్వ దమననీతిని వ్యతిరేకించి కవిత్వాలు వ్రాసి చెరసాలకు పోయేటంత స్వేచ్ఛాప్రియత్వం చోటు చేసుకుంది. గరిమెళ్ళ సత్యనారాయణ, దుర్భాక రాజశేఖర శతావధాని, గురజాడ రాఘవశర్మ, దాశరథి మొదలైనవారు జైలు కటకటాలనుండికూడా కవిత్వాలు వ్రాశారంటే ఉద్యమం వారి స్వేచ్ఛాకాంక్షకు ఎంతగా దోహదం చేసిందో అర్థమౌతుంది.

ఆనాడు వచ్చిన ఈ మంచి మార్పు అభ్యుదయ కవుల్లో పరిణతిచెంది రాను రాను విశ్వరూపం దాల్చింది. కవికి ఒకనాడు స్వేచ్ఛ లేదని వాదించడం కాదు. కావి ఈకాలంలో తనంత తానుగా దాన్ని స్వీకరించి స్వాయత్తం చేసుకున్నాడన్నది గమనించాలి.

3. వాస్తవిక ప్రీతి :

వాస్తవికత సాహిత్యానికి సజీవత్వాన్ని ప్రసాదిస్తుంది. సంఘంలో కనుపించే సంఘర్షణను చిత్రించడంలో వాస్తవికతయొక్క అవసరం చాలా వుంది. సంఘంలో కవి తాను నిర్వహించవలసిన పాత్రను జాతీయోద్యమకవి బాగా అర్థం చేసుకున్నాడు. విషయాన్ని సూటిగా, స్పష్టంగా చెప్పడం అలవరచు కున్నాడు. సామాన్యుడికిసైతం అందకలోకి పోవాలన్న తాపత్రయం ఇనుమడించింది. అందుచేతనే కవిత్వానికి ఆభరణాలు, అంగరఖాలు తొడగడం మానివేసి వాస్తవికతకు పట్టాభిషేకం చేయడం జరిగింది.

జాతీయోద్యమతత్త్వాన్ని, నాయకులచర్యాల్నీ, ఉద్యమసంఘటలన్నీ, వాస్తవంగా చిత్రించిన కవితలు కోకొల్లలు. చిల్లరిగె శ్రీనివాసరావుగారి పంజాబు దురంతాలు, కర్ణవీర నాగేశ్వరరావుగారి చీరాల పేరాల వనవాసం, గరిమెళ్ళ సత్యనారాయణగారి మాకొద్దీ తెల్ల దొరతనం, వడ్డాది సీతారామాంజనేయులుగారి దండాలందోయ్ అనే కవితలు వాస్తవికమైన పరిస్థితుల్ని చిత్రీకరించడంలో ప్రధానంగా నిలుస్తాయి. ఏదో కొందరిపేర్లు చెప్పడం అవకాశం లేనందువల్లనే కాని మిగిలిన కవులు అవాస్తవికంగా వ్రాశారనిమాత్రం కాదు. ముఖ్యంగా ప్రచార ప్రబోధాల కుద్దిష్టమైన రచనలన్నీ వాస్తవికతకు ఉదాహరణలే. మొత్తంమీద కవి భావనలో ఒక ఉదాత్తమైన మార్పు రావడానికి ఈ ఉద్యమాలు దోహదం చేసినవనేది మాత్రం నిజం. అయితే కేవలం జాతీయోద్యమాల వల్లనే ఈమార్పు వచ్చిందని చెప్పడం కాదు. పాశ్చాత్య

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సాహిత్యం సంపర్కం, అధునిక ప్రపంచమానవుని బుద్ధి వికసనం వంటి అనేకమైన కారణాలలో ఇదో ఒక ప్రముఖమైన కారణమని మాత్రమే. యాదృచ్ఛికమో, అకాంక్షితమోగాని ఈకాలంలోనే ఆ మార్పు స్పష్టమైన ఆకృతి దాల్చిందనిమాత్రం చెప్పవచ్చు.

4. సామాజికత :

సంఘంలో తనపాత్రను నిర్దుష్టంగా తేల్చుకొని సమాజంయొక్క పరిణతికి దోహదం చేయడమే ఇక్కడ సామాజికతకు అర్థం. వ్యక్తిగా కవి బాధ్యత, సమష్టిగా తమధ్యేయం నిర్ద్వంద్వంగా నిగ్గు దేల్చుకోవడమనేది స్వాతంత్ర్యోద్యమ కాలంలోనే జరిగింది. కేవలం సమకాలిక సమస్యలను చిత్రించడంతోనే తమపని తీరిందని వారు భావించలేదు. వాటి పరిష్కారమార్గాలుకూడా సూచించారు. తామనుభవించే దారిద్ర్యానికి పూర్వజన్మలోని పాపం కారణం అని ఆనాటి కవి ఉల్లేఖించలేదు. పరప్రభుత్వమే కారణమన్నాడు. నిర్లిప్తంగా, సాక్షీభూతంగా చాటుకు చేరలేదు. రంగప్రవేశం చేశాడు. ప్రజా తరంగాలకు ప్రభంజన మయ్యాడు.

సంఘశరీరంకంటె కవి భిన్నుడు కాడు. ఆ శరీరంలోని అణువే. దాని చలనానికి తను సహకరించాలి. సంఘంలోని క్లేశాల నిర్మూలనకు పాటుబడాలి. ఈవిధమైన దృక్పథం ఆనాటి కవిలో మహత్తరంగా చోటు చేసుకుంది. సమాజానికి కొంచెం దూరంగా ఉండాలనుకున్న కవుల్నికూడా ఈ ఉద్యమం సమాజం మధ్యలోకి లాక్కొని వచ్చింది. అందుచేత ఏ కొందర్నో ఉదహరించడం అనవసరం. ఆనాడు పురివిప్పిన ఈ సామాజికత ఈనాటి కికి నృత్యం చేయడానికే పూనుకుంది.

5. రాజకీయ పరిజ్ఞానం :

జాతీయోద్యమాలవల్ల వచ్చిన గొప్ప మార్పుల్లో రాజకీయ పరిజ్ఞానం ప్రముఖమైనది. జాతిచరిత్రనే చదువుకొని తృప్తిపడడం పెద్ద రాజకీయపరిజ్ఞానం కాదు. అంతర్జాతీయ సాంఘిక, ఆర్థిక, రాజకీయ పరిస్థితుల విశ్లేషణాత్మకమైన అవగాహన నిజమైన రాజకీయ పరిజ్ఞానం.

ఆంగ్లేయుల పాలనకు ముందు మనలో రాజకీయపరిజ్ఞానం తక్కువ అనేది అందరూ అనేమాట. కాని స్వాతంత్ర్యోద్యమంతో అంతర్జాతీయ పరిస్థితుల అవగాహనకూడా మెరుగయింది. ఈ రాజకీయోద్యమం వెనుకవున్న సామాజిక, ఆర్థిక, పరిస్థితులన్నింటిని అర్థం చేసుకుని, కవులు రచనలు సాగించారు. మంగిపూడి పురు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

షో త్తమశర్మగారు నానాదేశాల్లో సాగే జాతీయోద్యమాలను కవితాబద్ధం చేశారు. ఇక గాంధీగారి నిర్మాణకార్యక్రమాన్ని నిరూపించిన కవితలకు లెక్క లేదు. మున్నంగి శర్మ, నేమాని వెంకటరామయ్య, జంపన చంద్రశేఖరరావు, విశాలాక్షి, ఊకుమళ్ళ కామేశ్వరరావు మొదలయినవారి రచనల్లో రాజకీయ పరిజ్ఞాన పరిమళాలు గుబాళి స్తవి. ఇక అభ్యుదయ కవులనుగురించి ప్రత్యేకించి చెప్పవలసిన అవసరమే లేదు.

రాజకీయాలకూ కవిత్వానికీ చాల బాలదూరం అనుకునే స్థితిఅయినా తొలిగి పోయిందనవచ్చు. రాజకీయోద్యమాలకు కవిత్వం దోహదం చేస్తుందన్న భావంకూడా బలపడింది. రానురాను కవిత్వం రాజకీయపక్షాలకు తనను తాను అంకితంకూడా చేసుకుంది. రాజకీయ సిద్ధాంతప్రకటనలకు కవిత్వం మంచి వాహిక అయింది.

6. ఆత్మవిశ్వాసం :

ఒక రాజకీయవ్యవస్థకు లొంగిపోయి రాజులకు వారి ఆదరణలకు పొంగిపోయే రోజులు గతించాయి. ఎదురు తిరగడంలో తప్పులేదు అన్న విశ్వాసపరిధి పెరిగింది. తను నిర్వర్తించే కార్యక్రమంలో మంచి ఉన్నదన్నవిశ్వాసం కవిని ముందుకు నడి పించింది. తన జాతికోసం పాటుపడుతున్నానన్న తృప్తి - పాటుపడగలనన్న ఆత్మ విశ్వాసం ప్రకోపించింది. ప్రభుదండనకు దడిసి నక్కి నక్కి రచనలు చేయవలసిన అగత్యం ఇగిరిపోయింది. నియంతలను, వారి ఉక్కు చట్రాలను కుళ్ళగించమన్న ప్రధిమ ఏర్పడింది. కవి తానుకవి నైనందుకు గర్వపడేటట్లు, పిరికివాళ్ళకు ధైర్యం కలిగేటట్లు, అసహాయులకు శక్తి వచ్చేటట్లు రచనలు చెయ్యగలనన్న ఆత్మవిశ్వాసం నిలదొక్కుకుంది. ఈవిధంగా కవితాప్రపంచాని కొక గొప్పమేలు జరిగిందని చెప్పక తప్పదు.

7. విమర్శనా తత్వం :

ఆత్మవిశ్వాసం అధికమయ్యేకొద్దీ ఆత్మశోధనకూడా ఆరంభమౌతుంది. ఇక్కడ 'విమర్శ' అంటే పరప్రభుత్వాన్ని నిందించడం అన్న సంకుచితార్థం కాదు. రాజకీయవ్యవస్థ - సమాజస్థితిగతుల విశ్లేషణ. రాజకీయవ్యవస్థకూ, వ్యక్తికీ ఉన్న సంబంధాన్ని తెలుసుకొని ఆ సమాజంలో మేధావి అయిన కవి తనపాత్రను గుర్తిం చడం విమర్శనమని అర్థం. సమాజచైతన్యానికి సారథ్యం వహించేమార్గాన్ని తెలు సుకోవడమే విమర్శనం.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఈవిధమైన విమర్శనా పాటవం జాతీయోద్యమకాలంలోనే సూక్ష్మకృతిలో కనుపిస్తుంది. ఆంగ్లేయులు పాలకులు. భారతీయులు పాలితులు. వీరిరువురిమధ్య నిలిచింది చట్టమనే వంతెన. ఈ వంతెనను కూల్చినప్పుడు పాలకుడు పాలితునిదగ్గరకు వచ్చి నెత్తిమీద చెయ్యి పెట్టలేడు. ఆ వంతెనను పేల్చడానికి సహాయనిరాకరణం, శాసనోల్లంఘనం అనే (డైనమట్లు) ప్రేలుడు పదార్థాలు నాయకులు సృష్టిస్తే ఆ వత్తికి అంటించే నిప్పును కవు లందించారు. ప్రభుత్వానికీ ప్రజలకూ మధ్యఉన్న సంబంధాన్ని విమర్శనాత్మకంగా గ్రహించినవాడు కనుక కవి ఉద్యమానికి ఊపిరి లూదగలిగాడు.

8. ప్రగతిశీలత :

మంచిదైనా, చెడుదైనా కేవలం ఒక సంప్రదాయానికే కట్టుబడి ఉండాలనే దురభిప్రాయం, చాలమందిలో తొలగిపోయింది. మార్పును ఆహ్వానించే తత్త్వం రేకులు తొడిగింది. మార్పులోనే జీవితంయొక్క అభ్యుదయం ఉందని గ్రహించడం జరిగింది. సాంఘికచైతన్యంలో భాగస్వామి కాకపోతే చతికిలబడక తప్పదనీ, తనను వెనుకనే విడిచిపెట్టి సంఘం ముందుకు పోతుందనీ గ్రహించడం జరిగింది. ఉద్యమంలో ప్రతి కదలికకూ స్పందించడం, కలాలు సంధించడం ఇందువల్లనే.

నిందించడం, వ్రేలెత్తి చూపడం కాదు గాని, విక్టోరియా రాణిమీద, జార్జి పట్టాభిషేక మహోత్సవంమీద పద్యాలు వ్రాసి భక్తిప్రపత్తులను వెల్లడించుకున్న వాళ్ళంతా మారక తప్పలేదు. సంఘసంస్కరణ కవిత్వమంతా మార్పును ఆహ్వానించేదిగానే గ్రహించవచ్చు. మాలవాడు 'మాలోవాడే' నని అగ్రవర్ణాల్లో పుట్టిన కవులెందరో భావించారు. అయితే ఎప్పుడూ మారనివాళ్ళు ఎన్నటికీ ఉంటారు. మొత్తం మీద కాలంతోపాటు మారగలగాలన్న భావచైతన్యంమాత్రం కన్పిస్తుంది.

9. అర్పణతత్త్వం :

ఈనాడు సాహిత్యరంగంలో నిబద్ధత (Commitment) అనేమాట వింటూన్నాం. ఒక రాజకీయవ్యవస్థకు తనను తాను అంకితం చేసుకోవడమే నేటి నిబద్ధతకు అర్థం. స్వాతంత్ర్యోద్యమ కాలంలోకూడా ఒక విశ్వాసానికి కట్టుబడి దాన్ని ప్రాణవంతంగా ప్రతిష్ఠించడానికి ప్రయత్నించిన కవులున్నారు. అయితే వాళ్ళు కేవలం కాంగ్రెసు పక్షానికిమాత్రమే తమను తాము అంకితం చేసుకోలేదు. ఉద్యమానికి తమ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శక్తియుక్తుల్ని అంకితం చేసుకున్నారు. అందుచేత దాన్ని నేను అర్పణ (Dedication) అన్నాను.

1920 వరకు, అంటే గాంధీగారి రాజకీయ రంగప్రవేశంవరకూ కవులుకూడా ఉద్యమాని కంతగా అంకితమైనట్లు కన్పించదు. ప్రభుత్వాన్ని వ్యతిరేకించకుండానే దేశభక్తిని ప్రేరేపించడానికి పూనుకున్నారు. ఆనాటికి నాయకులే ఉద్యమానికి అంతగా అంకితం కాలేదు. తర్వాత గాంధీగారనే సుడిగాలి అందర్నీ తనతోనే ఆడించింది. కవులుకూడా ప్రేక్షకత్వం మానివేసి పౌరోహిత్యం వహించడానికి పూనుకున్నారు.

10. విశాల దృక్పథం :

వైయక్తిక విషయప్రాధాన్యం ప్రిదిలి కవిత్వంలో సమష్టి ప్రయోజనతత్త్వం పరిఢవిల్లింది. పైన చెప్పిన మానవతావాద మమత్వం, సంస్కరణాభిలాష, స్వేచ్ఛాకాంక్ష, సామాజికత, ప్రగతిశీలత మొదలైన గుణసంకలనంవల్ల తెలుగుకవులకు విశాల దృక్పథం అలవడింది. జాతీయ, అంతర్జాతీయ, రాజకీయ, ఆర్థిక, సాంఘిక పరిస్థితుల అవగాహన కవుల ఊహాపద్మాలు విచ్చుకోడానికి ఆధారమైంది. జడలు విదిలించి దూసుకొనివచ్చే సంకుచితత్త్వం, స్వార్థం కొంతైనా తోకముడిచి సందుల్లోకి దూరింది.

పైన చెప్పినవన్నీ కవుల భావంలో కనిపించే మార్పులు. జాతీయోద్యమ కాలంలోని కవిత్వాన్ని మొత్తాన్ని ఒక్కసారి కన్నులముందుకు తెచ్చుకొని చూచి నపుడు ఈ భావచైతన్యం కనుపిస్తుంది. ఒక్కొక్కతత్త్వానికీ ఏకొన్నో ఉదాహరణలు తీసుకొని ఆలోచించడం కాక ఆ కవిత్వాన్ని మొత్తాన్ని ఊహలో అవలోడనం చేసుకొని ఆలోచిస్తే కనిపించే మార్పులివి. ఇవికాక సాహిత్యరూపంలోను, భాషా ప్రయోగంలోను మరికొన్ని లక్షణాలు చెప్పుకోదగ్గవి ఉన్నాయి.

1. ప్రక్రియా వైవిధ్యం :

ఈకాలంలో కవులు స్వీకరించిన సాహిత్యప్రక్రియలు చాలవరకు ప్రాచీన సాహిత్యంలో ఉన్నవే అయినప్పటికీ స్వాతంత్ర్యోద్యమకాలంలో వాటికొక వినూతనత్వం, ప్రచారం ఏర్పడ్డాయి. ప్రచారప్రబోధాలకు ఎటువంటి ప్రక్రియ అవసరమని తోస్తే ఆ ప్రక్రియలమొత్తాన్ని వెలుగులోకి తెచ్చుకున్నారు. తెలుగులో కొత్తకొత్త ప్రక్రియలకు పునాదులువేసిన ఘనత వీరేశలింగం పంతులుగారిదే. కాని ప్రక్రియా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వైవిధ్యానికి ప్రచారం తెచ్చిన ఘనత మాత్రం జాతీయోద్యమ కవులకే దక్కుతుంది. వ్యాసం, ప్రహసనం, నాటకం, నవల మొదలయిన ప్రక్రియలను యీ పరిశోధన పరిధిలోకి తీసుకోలేదు. కవిత్వానికి సంబంధించిన ప్రక్రియలే స్వీకరించాను.

ఆదరించే వాళ్ళున్నప్పుడు ఆటంకపరచే వారుండరు. అందుచేతనే జాతీయోద్యమకవులు మూలన బడిన దేశి ప్రక్రియలన్నింటినీ రంగంమీదికి నడిపించారు. ప్రచారసాధనాలుగా ఎన్నో ప్రక్రియలు గజ్జె కట్టుకున్నాయి. గేయాలు, శతకాలు, దండకాలు, కీర్తనలు, సుద్దులు, పదాలు, హరికథలు, బుర్రకథలు, గోవిందనామాలు, అష్టోత్తరశతనామాలు, తత్త్వాలు మొదలైన ప్రక్రియ లెన్నో మన దృష్టికొచ్చాయి. ఈ ప్రక్రియా వైవిధ్యప్రీతి స్వాతంత్ర్యోద్యమ ప్రచారకాంక్షనుండి ఉద్భవించిందే ననవచ్చు.

2. భాష :

భావంలో వచ్చినమార్పులతోపాటు భాషలోకూడా గమనార్హమైన మార్పు కన్పిస్తుంది. కరడుగట్టిన భాషాసంప్రదాయాలను తిరస్కరించేధోరణి ప్రాచీనకాలంలో కూడా ఉంది. కాని భాషావిషయకంగా ఎప్పటికప్పుడు పొంగులెత్తే పరిణామాలను, తిరుగుబాట్లను కూలంకషంగా పరిశీలించి వ్యవహారచ్యుతాలైన మాటలను, నిఘంటువుల నాశ్రయించి జీవించే పదాలను, రచనోపయోగాలు కావని నిరసించి వ్యావహారిక భాషకు పట్టం కట్టినవాడు గిడుగు రామమూర్తి పంతులుగారే.

రామమూర్తి పంతులుగారి ఆదర్శానికి ఆచరణాత్మకమైనదృష్టి ప్రభవించింది మాత్రం జాతీయోద్యమ కాలంలోనే. ఈనాటి కవుల్లో సంప్రదాయ సిద్ధులయినవారూ ఉన్నారు. ప్రయోగదీక్షా బద్ధులూ ఉన్నారు. అయితే మొత్తంమీద తమ కవిత్వంద్వారా ప్రజలకు చేరువ కావాలనే తహతహ మాత్రం అందరికీ సమానమే. వ్రాసేది ప్రజలకోసరం అన్న అప్రమత్తత కవుల్లో ద్యోతకమౌతుంది. ప్రచారప్రబోధాలకు గ్రాంథికభాషకన్న వ్యావహారికభాష బాగా ఉపకరిస్తుంది అన్న భావం కలిగింది. అందుచేత భాషాపాటవం లేనివారుకూడా ఎందరో ఎన్నో కవితలు వెలయించారు. వారికి వ్యాకరణాలుగాని, ఛందస్సులుగాని, అలంకార శాస్త్రాలుగాని ఆటంకాలు కాలేదు. మరీ కీర్తనలు, పదాలు, భజనపాటలు మొదలయిన ప్రక్రియల్లో ఈ ఉల్లంఘన అమితంగా కనుపిస్తుంది. పండితులైనవారుకూడా ఒక్కొక్కసారి సమస్యకు చేరువ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కావాలనుకున్నప్పుడు పాత్రోచితమైన ఏసలు, గ్రామ్యాలు చొప్పించక తప్పలేదు. బసవరాజు అప్పారావుగారు—

"డబ్బుగలోరు, దరికి రానీరు
ఈగోరమేమి, మా నేరమేమి
మాల మాదిగలం మనుసులం గామా"

అనడంలో వారికి ప్రాతినిధ్యం వహించడం కన్పిస్తుంది. అదేవిధంగా సోమంచి సూర్యనారాయణ శర్మగారు—

"రాటాలతోటి సొరాజ్యము వచ్చునా: ఈలాటి సబలకెల్లిన పట్టి కొట్టులో పెట్టరా, అంగలుం దొక్క ఫిరంగి కాల్చిన బాబూ సావమా?" అన్న ప్రయోగాలు చేయడంకూడా ఇటువంటిదే. ఇక పండితులు కానివారిలో "అంవారు పుట్టిరీ హిందమ్మ తల్లికీ, సల్లంగ ఉందారీ రారండి" వంటి కవిత్వాలు లెక్కలేనన్ని కనుపిస్తాయి. ఉకుమళ్ళ కామేశ్వరరావువంటి ఆధునికులు "తనయుండు కావాలి", "దోహద మౌతాడా", తరుణ "ఆంధ్రునిగార్చి తలపోస్తూవుంచే", అరిది బ్రహ్మకైనా "అట్టి పనిచెయ్యడం" మొదలైన వ్యావహారికప్రయోగాలు కొల్లలుగా చేశారు. ఇక గురజాడ వ్యావహారిక పదాలకున్న సమస్తభావ ప్రకటనా సామర్థ్యాన్ని ఆకాశాని కెత్తినారు.

అవకాశం ఉందా లేదా అనేది సమస్యకాదు గాని అలంకారిక ప్రియత్వంకూడా ఈలాటి కవుల్లో సన్నగిల్లిందని చెప్పొచ్చు. సూటిగా నాటుకొనేటట్లు చెప్పడమే పరమావధిగా భావించారు. పాఠకుణ్ణి లేదా శ్రోతను ఎక్కువ ఆలోచించేటట్లు శ్రమ కల్గించడం వారి ధ్యేయంకాదు. అందువల్లనే భాషలోగాని, భావంలోగాని, కూర్పులో గాని ఆడంబరతను వాంఛించలేదు.

12.3 ఉద్యమ కవిత్వం - విలువలు

వైయక్తికమైన, లేదా కవి ఆత్మీయమైన విషయాలనే వర్ణిస్తే ఆదరించే కాలం కాదది. సమాజానికి సంబంధించిన విషయాలనే చదవడం లేదా వినడం నేర్చుకున్నారు ప్రజలు. కవికూడా ఈ ఉద్యమ సమయంలో తదనుగుణమైన సాహిత్య సృష్టికే పూనుకున్నాడు. "The political poet does not construct an imaginary past; he attempts to grasp and interpret a vast present"[9] తన లక్ష్యంతో ఏకీభవించి అనుసరించే ప్రజలకు ఎటువంటి విలువలు సంతరించు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తున్న కవిత్వం అవసరమో కవి ఆలోచించక తప్పలేదు. ప్రజల కష్టనష్టాలతో కవికి ప్రత్యక్షమైన సంబంధమూ ఏర్పడింది. అందుచేత ఈకవిత్వంయొక్క విలువలను ఈ కొలమానంతో కొలవవలసిందేగాని వేరు కొలమానాలు పనికిరావు. అంటే సామాజిక ప్రయోజన దృష్ట్యా చూడవలసిందేనని భావం.

ముందుగా అసలు సాహిత్యలక్ష్యాలనుగురించి ఆలోచిద్దాం. మన ప్రాచీనుల అభిప్రాయంలో ఆనందం, సందేశం అనేవి సాహిత్యానికి ముఖ్యలక్ష్యాలు. లోకకల్యాణాన్ని అపేక్షించేదే ఉత్తమకావ్యం లేదా కళ అనేదే వారి అభిప్రాయం. సహృదయుడికి ఆనందాన్ని కల్గించి క్రమంగా అతణ్ణి కర్తవ్యోన్ముఖుణ్ణి చేయడమే కవిత్వ ప్రయోజనమని తేలింది. సందేశంద్వారా పాఠకుణ్ణి ఉత్తేజపరచాలి. పరివర్తన తీసుకొనివచ్చి కర్తవ్యంవైపు మళ్ళించి అందుకోవలసిన ఫలితాన్ని అందుకొనేటట్లు చేయాలి అనేగదా! అంతరార్థం.

నూతన ఆనందమయ జీవితవ్యవస్థకు మానవహృదయాలను పరిపక్వంచేయడమే ఉత్తమ సాహిత్యలక్ష్యం అని ఆధునికుల అభిప్రాయం. తన సమాజానికి ఏది ఆనందమిస్తుందో ఏ సందేశం తనవారిని మంచి వ్యవస్థవైపు నడిపిస్తుందో అదే విలువైన సాహిత్యం.

ఈ సిద్ధాంతాన్ని ఆధారంగా చేసుకుంటే స్వాతంత్ర్యోద్యమకాలాన వచ్చిన కవిత్వాన్ని అవగాహన చేసుకోవడం చాలా సులభం. ఆనాడువచ్చిన సాహిత్యమంతా తత్కాలీన సమాజాన్ని ఉత్తేజపరిచింది, కర్తవ్యోన్ముఖుల్ని చేసింది. అనడంలో విప్రతిపత్తి లేదు. ఆ సాహిత్యంలో అంతస్స్రోతంగా ప్రవహించిన సందేశం స్వాతంత్ర్య సంపాదనమే. తద్వారా మానవకల్యాణం చేకూరుతుందనేదికూడా నిర్వివాదమే. భారతదేశానికీ బానిసత్వం వదిలితేనే మానవకల్యాణం చేకూరుతుందా అనే శంకకు తావులేదు. కేవల భారతీయుల స్వాతంత్ర్యాన్నేకాక ప్రపంచ మానవాళి బంధవిముక్తినే కాంక్షిస్తూవచ్చారు. అక్కడకూడా కొందరిలో సంకుచితత్వం తొంగిచూచినా మొత్తంమీద జాతి మనుగడకు ఆవశ్యకమైన వ్యవస్థా నిర్మాణమే కాంక్షింపబడింది. కాబట్టి ప్రయోజన దృష్టితో చూచినప్పుడు ఆనాటి సాహిత్యంయొక్క విలువ శిరోధార్యమౌతుంది.

కవిత్వంయొక్క విలువ నిర్ణయించేటప్పుడు దాని రచనా శిల్పప్రావీణ్యాన్ని కూడా లెక్కలోకి తీసుకుంటాం. సర్వాంగ సమన్వయ సమగ్రరూపమే అందం. కవిత్వంలోకూడా భావం, భాష, అలంకారం, ఔచిత్యం, గుణం, ఆత్మ అన్నీ సరైన

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పాళ్ళలో పమన్వయించి ఒకదా న్నొకటి క్రిందుమీదులు చేసుకోకుండా ఉంటే ఆ రచన అందంగా ఉంది అంటాం. స్వాతంత్ర్యోద్యమకాలాన వెలువడ్డ కవిత్వానికి ప్రచారస్థాయికంటె ఎదిగిన సాహిత్యవిలువ లేదని కొందరంటారు. దానిలో ప్రచారం ఉందనేది సత్యమే కాని సాహిత్యవిలువ లేదనడంమాత్రం సరికాదు.

మనిషికి కొన్ని విశ్వాసాలు, అభిప్రాయాలు ఉంటాయి. ఆ విశ్వాసాలను, అభిప్రాయాలను సాహిత్యంలో ప్రతిపాదించినంత మాత్రాన దాన్ని ప్రచారకవిత్వమని కొట్టిపార వేయడం న్యాయంకాదు. ఆ కాలంకవులు కాంక్షించింది తమ విశ్వాసాలకు, అనుభవాలకు రూపకల్పన చేయడమే. వ్యతిరిక్తమైన వ్యవస్థను నిరసించడమే. అంతమాత్రాన్నే ఆ కవిత్వంలో సాహిత్యవిలువ లేదని చెప్పలేం. పైగా ఏ కాలపు సాహిత్యంలోనైనా ఏదో కొంతప్రచారమూ ఉండక తప్పదు. ప్రాచీన కవిత్వంలో ఒకవిధంగా మతప్రచారం ఎంత ఉందో మనకు తెలుసు. కళలో ప్రచారం ప్రచారంలో కళ పడుగు పేకలుగా కలిసిపోయివుండడం తప్పుకాదు.

జాతీయోద్యమాలకాలంలో వచ్చిన కవితల్లో ప్రచారస్థాయిని దాటనివి ఏ కొన్నో వుంటే వుండొచ్చు. కాని ప్రచారసంబంధమైన వాటిలోకూడా ఏదో ఒక అంతశ్శక్తి పాఠకుణ్ణి, లేదా శ్రోతను ఆకట్టుకొని అనుభూతి రగిలించింది. "మాకొద్దీ తెల్ల దొరతనం, దండాలండి బాబు దండాలు, కొల్లాయి గట్టితే నేమి, కల్లు మానండోయి, మాలలు మాత్రము మనుజులు కారా, మా తెలుగుతల్లికీ మల్లెపూదండా, చేయెత్తి జైకొట్టు తెలుగోడా, మొదలైన రచనలు ఏదో మహత్తరమైన అనిర్వచనీయమైన శిల్పశక్తి లేకపోతే ఈనాటివరకూ నిలిచివుండేవే కావు. వాటిలో ప్రచారం ఎంత వుందో శిల్పమూ అంతే వుంది.

ఇంక పరిణత ప్రజ్ఞాలైన పండితులు వ్రాసిన కవిత్వాల్లో ఆలోచనామృతాన్నందించే అంశం అధికాధికంగానే కనుపిస్తుంది. చిలకమర్తివారు "భరతఖండంబు చక్కని పాడియావు" అని ఉపమించడం దగ్గరనుండీ భావతరంగాలు పరవళ్ళు త్రొక్కుతాయి.

"తెనుగు నదులెల్ల పొంగెత్తి ప్రళయవారి
కెరలిపడి తెన్గునేల మునిగించనిమ్ము"

అన్న విశ్వనాధవారి ఆవేదన వెనుక దాగిన అచ్చమైన కవిశాత్మను గుర్తించక

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శోమ్మా. "క్షదం త్రొక్కుతూ పదం పాడుతూ హృదంతరాళం గర్జిస్తూ" సాగిపోయే రచనలలో ఉన్న సాహిత్యవిలువ తరతి ఉన్నంతవరకు తరిగిపోయేది కాదు.

"మా కమ్మ మార్పు తె
మ్మెరల ధూపమ్ములా
మా వాడిచూపు మెఱు
పు లగండ జోతులా
మా పొంగు నెత్తురుల
మధుల పానకములా"

మాతృభూమికి అంకితం చేస్తామని చెప్పడానికి ఎంత భావుకత అవసరమో పరిశీలించాలి. ఒక సత్యాగ్రహి చెరసాలలో కృశిస్తూకూడా—

"నాయొడలు దప్పి త్రుప్పి నానాఁటి కల్ప
శేషమైవను లోన విశిష్ట విమల
దివ్యకాంతి మయామర దేహమొందు
దినదిన ప్రవర్ధమానమై తేజరిల్లి"

అనుకున్నారట. దీన్ని చిత్రించిన కవి కల్పనాశక్తికి విలువ లేదనడానికి వీలులేదు. సాంప్రదాయ బద్ధులనుకొనే సాహిత్య విలువలనుకూడా ఈకాలపు కవిత్వం సంతరించుకున్నదని చెప్పడానికే ఈ కొన్ని ఉదాహరణలు.

రాణా ప్రతాపసింహ చరిత్ర, శివభారతం, ఆంధ్రపురాణం, ఆంధ్రపౌరుషం, మహాత్మ కథ, గబ్బిలం, కన్నీటి కబురు, విరుద్ధ భారతం, హంపీక్షేత్రం, దక్షారామం, విజయశ్రీ, కరుణశ్రీ, సౌందరనందం మొదలయినవెన్నో సాహిత్యవిలువలతో శాశ్వతంగా నిలిచేఉంటాయి. శక్తి ఉండే కవితలు ఎప్పుడూ ఉంటాయి.

సార్వజనీనత్వం, సార్వకాలికత్వం సాహిత్యంయొక్క విలువను పెంపొందిస్తాయనడం ఒక అభిప్రాయం. అంటే సామాన్యంగా ఎక్కువకాలం ఏ వస్తువు లేదా ఒక భావం నిలిచివుంటుందో ఏది ఎక్కువమందికి సంతృప్తిని, ఆనందాన్ని అందిస్తుందో దాన్ని విలువైందిగా భావించవచ్చు.

ఒకవస్తువు లేదా ఒక భావం ఎంత సూక్ష్మంగా మానవుని వేదననీ, అభిలాషనీ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సంతృప్తి పరచగలిగితే ఆ వస్తువులో లేదా ఆ భావంలో అంత విలువ వుందని చెప్పవచ్చు. విలువఅంటే “Capacity for satisfying feeling and desire in various intricate ways”[8] అని విమర్శకుల భావం. నైతిక విలువలైనా, భౌతిక విలువలైనా దేశకాలాలను పట్టి మారక తప్పదు. కాళిదాసు కవిత్వంలో పొదిగిన విలువలు మహోన్నతమైనవే. కాని ఆ విలువలన్నీ దేశకాల అవధులకు అతీతమై ఉంటవని చెప్పలేం. కొన్నిమాత్రమే సార్వజనీనమై, సార్వకాలికమై నిలిచిఉంటాయి.

ప్రత్యేకసంఘంలో జీవించడంవల్ల వ్యక్తి నేర్చుకొనే సాంఘికమైన విలువల కంటె సర్వమానవ సహజాలయిన, స్వతస్సిద్ధమైన విలువలు సాహిత్యంలో కూర్చినప్పుడు అవి మరింత ఆదరించదగ్గవై, ఎక్కువమందికి ఎక్కువకాలం ఆనందం అందిస్తవి. అంటే కేవలం ఒక్క సంఘాచారంతో పెనవేసుకున్న భావాలకంటె సర్వమానవ సమానమైన అనుభూతులు ఎక్కువ ఆదరించదగినవని తెలుస్తుంది.

ఈ దృష్టితో జాతీయోద్యమకవిత్వాన్ని పరిశీలిద్దాం. స్వాతంత్ర్యోద్యమం ఒక శతాబ్దికాలం భారత భూమిని అలవోకగా ఆకట్టుకుంది. దానివల్ల వివిధసాహిత్యాల్లో తాలోత్తాలంగా రచనలు వెలువడ్డాయి. ఆ రచనల్లో కొట్టవచ్చినట్లు కనిపించే అంశాలు పరప్రభుత్వాన్ని నిందించడం; తమజాతిని గొప్పగా పొగుడుకోవడం; ప్రజల్ని రెచ్చగొట్టడం; లక్ష్యాన్ని సాధించడం. ఈ కవిత్వం మొత్తంలో బయటికి కనుపించేది ఇంతే. ఈ రచనల్లోని విలువ కేవలం ఆనాటిసంఘానికే ఉద్దిష్టమై ఉంది అనుకుందాం. కాని ఈ కవిత్వాల్లో అంతస్సూత్రంగా నిలిచిపోయిన భావం స్వాతంత్ర్యకాంక్ష. ఒక జాతిని మరొకజాతి అణచి పెట్టకుండా ఉండాలన్న తీవ్రమయిన ఆలోచన. కాబట్టి ఈ స్వేచ్ఛాకాంక్ష మాత్రం కాలాతీతమైన విలువగా పరిగణించక తప్పదు. “మాకొద్దీ తెల్ల దొరతనం” “మాకొద్దీ నల్ల దొరతనం” అన్నవచనాలు అప్పటి సాంఘికస్థితికి అంకితమైనవి కావొచ్చు. ఆ వచనాలవెనుక దాగిన స్వాతంత్ర్యేచ్ఛ: మానవత్వం, శాశ్వతత్వాన్ని సంతరించుకొని ఆ కవిత్వాలవిలువను పెంచేవే. బాహిరకంగా కనుపించే మాటలకన్న ఆనాటికవిత్వం అంతస్సులోదాగిన చిరసత్యంమాత్రం సార్వకాలికమైన విలువలతో విలసిస్తుందనడంలో సందేహంలేదు.

ఈవిధంగా సాంఘిక ప్రయోజనదృష్టితో చూచినా, శిల్పరామణీయకదృష్టితో పరికించినా, సార్వజనీన, సార్వకాలిక స్థిరత్వదృష్టితో పరికించినా ఈ జాతీయోద్యమ కవిత్వాల విలువలమీద గౌరవం కల్గక తప్పదు. తెలుగులో వెలువడిన ఇంత

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

విస్తృతమైన జాతీయోద్యమ కవిత్వం, మహోన్నతమైన విలువలతో తెలుగు సాహిత్యానికి పుష్టిని చేకూరుస్తుందనడం సమంజసం. ఒకజాతిని రాజకీయంగానేగాక, సాహిత్యపరంగాకూడా ఎంతగానో కదిలించిన ఈ ఉద్యమాలు సర్వదా స్మరణీయాలు.

పన్నెండవ ప్రకరణ అనుబంధం

1. వ్యాస చంద్రిక (తృతీయ - 1882) మద్రాసు కాంగ్రెసు మహాసభ - పు. 140
2. Poetry and Politics - C. M. Bowra, p. 2
3. Principles of literary criticism (1963) I. A. Richards — A psychological theory of value (Essay), p. 35

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఉపసంహారం

శృంఖలాబద్ధమై జవజీవాలను కోల్పోయిన భారతజాతికి సర్వాంగీణమయిన స్పృహను కల్గించి మేల్కొల్పింది స్వాతంత్ర్యోద్యమమే. ఆ ఉద్యమోత్సాహం కవుల నరనరాల్లో మంటలురేపి పసిడిపంటలు పండించింది. "ఉత్సాహసమన్వితమైన నవనవారంభములు, రసార్ద్రీభూతములయిన మనోవృత్తులు లేనినాడు జీవముట్టిపడు కవిత్వము ఆవిర్భవింపనేరదు."[1] ఉద్యమోత్సాహానికీ, కవితావిర్భావానికీ అటువంటి సంబంధం వుంది. కనుకనే జాతీయోద్యమం ప్రభావంతో ఆంధ్రసాహిత్యం ప్రపంచాన అజరామరంగా నిలిపే కవిత్వం బృహత్తరంగా వెలువడింది. తెలుగుకవి ఏ ఉద్యమానికైనా ముందే ఉంటాడు. ఉద్యమానికి తనను తా నర్పించుకుంటాడు. "జాతీయంగానైనా అంతర్జాతీయంగానైనా ఏ ప్రధాన రాజకీయసంఘటన జరిగినా దాని ప్రభావం తెలుగుసాహిత్యంలో ప్రస్ఫుటంగా కనబడుతూనే ఉంటుంది."[2]

భారతస్వాతంత్ర్యోద్యమం కేవలం ఏదో ఒక చిన్న రాజకీయోద్యమం కాదు. జాతి జీవితాన్ని మొత్తాన్ని ప్రగతిపథంలో నిలబెట్టినటువంటిది. అందుచేతనే ప్రతి భారతీయునిమీద అపారమయిన ప్రాభవాన్ని నెరపింది. ఆ ప్రభావం ఆధునిక తెలుగు కవి హృదయాన్ని ఎంతగా అంటుకుందో నిరూపించడానికి శాయశక్తులా ప్రయత్నించడం జరిగింది. ఈ పరిశోధన వ్యాసధ్యేయమంతా ఆ సూత్రానికి అంకితమయిందే.

పుట్టిన దేశంమీద మమకారం ఉట్టిపడడమనేది పూర్వకాలంనుంచీ కనుపిస్తుంది. కాని దాని స్వరూపస్వభావాలకూ, ఆధునికాలంలో ప్రవృద్ధమైన దేశభక్తి స్వరూప స్వభావాలకూ అంతరం వుంది. పైగా ప్రాచీనాంధ్రసాహిత్యంలో ఆంధ్రాభిమానచ్ఛాయలు కనుపిస్తాయేగాని మొత్తం భారతజాతిమీద అభిమానం కల్గడానికి అవకాశం కనుపించదు. దీనికి భౌతికకారణాలు కొన్ని వుండొచ్చు. ఒక రాజు. ఆ రాజు పాలించిన రాజ్యం. అదే పరిధి. ఆ పరిధిలోకి వచ్చినవాళ్ళంతా ఒక జాతి. అందుచేత భావంకూడా ఆ పరిధిలోనే నిలిచిపోయివుండొచ్చు. నాది భారతజాతి. నేను భారతీయుణ్ణి అనేభావం వెన్ను చరచుకొని ముందుకొచ్చింది ఆధునికయుగంలోనే. ఆ అభిమాన ప్రదర్శనానికి అవకాశం కలగడం ఆంగ్లపరిపాలనా ఫలితం గానే వని చెప్పవచ్చు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆంధ్రులప్రశంస క్రీస్తుపూర్వం వేయిసంవత్సరాలనుండే వినిపిస్తున్నా చాళుక్యప్రభువుల కాలంనుండి మాత్రమే జీవదాంధ్రత్వచ్ఛాయలు గోచరిస్తున్నాయి. ఆనాటినుండి కొంత కొంత ఆంధ్రభాషకు గౌరవప్రపత్తులు లభిస్తున్నాయి. ఆంధ్రులకు ఆంధ్రభాషమీదా, ఆంధ్రభూమిమీదా మాతృాభిమానం అంకురించసాగింది.

నన్నయ ఉభయభాషాకావ్య రచనాభిలోభితుడైనా సంస్కృతాన్ని కాదని తెనుగులో రచన చేయడానికి ఆంధ్రాభిమానమూ ఒక కారణం కావచ్చు. ఆంధ్రదేశమన్నా, అక్కడి పర్వతాలన్నా, నదులన్నా, నన్నయకు, అతని సమకాలికులకు అభిమానం ఏర్పడి వుండవచ్చు. ఆనాటి ఆంధ్రరాజధాని అయిన వేంగీదేశాన్ని భారతావతారికలో "అఖిల జలధి వేలావలయ వలయిత వసుమతీ వనితావిభూషణంబైన" (ఆది పర్వం-అవతారిక, పుట. 2) దేశమన్నాడు. ఇది తన దేశంమీద అభిమానంతో అన్నమాటే.

> "This royal throne of Kings, this scepter'd isle
> This precious stone set in the silver sea
> England, bound in with the triumphant seas"

అని ఇంగ్లాండుమీద అభిమానంతో షేక్స్పియర్ చెప్పినమాటల్ని నన్నయ వర్ణన జ్ఞాపకం చేస్తుంది.

ఆదిపర్వంలో అర్జునుడి తీర్థయాత్రాఘట్టంలోకూడా మూలంలోలేని వేంగీ దేశ వర్ణనచేసి తన అభిమానాన్ని చాటుకుంటాడు నన్నయ. (చూడు: 'దక్షిణ గంగనాఁ దద్దయు నొప్పి' అనే పద్యం, ఆదిపర్వం-అష్టమాశ్వాసం, పద్యం. 139).

తిక్కనకూడా భీష్మపర్వంలో - మూలంలో "ఔడ్రాః పౌండ్రాశ్చ శికటాః" అని ఉన్న జనపదవర్ణనను ఆంధ్ర, సింధు, చేది, చోళ" (భీష్మ - ప్రథమ - ప. 40) అని మార్చి దాక్షిణాత్య జనపదాలలో తన 'ఆంధ్ర'ను చేర్చుకున్నాడు. తిక్కన తన ఆంధ్రాభిమానాన్ని ఈ ఒక్కచోటేగాదు, చాలచోట్ల ప్రదర్శించుకున్నాడు.

శ్రీనాథుడు వేంగీదేశాన్ని (గోదావరి తీరభూమి) 'భీమేశ్వరపురాణము'లో ఆకాశాని కెత్తినాడు. ఈ ప్రాంతం "పృథులవారి శీకర పటల పానదర వికటకరటి ముఖ వికలిత వరాటకోశ వ్యాకోచహాటకకుశేశ యంబులగు సప్తగోదావరి సలిలంబుల చేతను....గోదావరీ తుల్యభాగా కౌంతేయీ కణ్వాపగా నదీమాతృకాయమానంబై యిరుగారుమంటలంట నొసంగు పంటవలంతి కేదారక్షేత్రంబుల చేతను" (ప్రథమ-

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పద. 110) విలపిస్తుందంటాడు. ఇక తొలిసారిగా "దేశభాషలందు తెలుగు లెస్స" (క్రీ. రా. వ. 3) అని కంఠోక్తిగాచెప్పి భాషాభిమానాన్ని చాటుకున్నాడు. కృష్ణదేవ రాయలుకూడా ఒకవేళ కన్నడ రాయలే అయినా 'తెలుగురాయని' ఆదర్శంగా పెట్టుకొని, ఆయన ఆజ్ఞను శిరసావహించి కావ్యం వ్రాసినవాడు. "దేశభాషలందు తెలుగు లెస్స" (ఆముక్త - కృతిపతి ప్రశంస - పద్యం. 15) అని గాఢంగా నమ్మినవాడు.

ఈవిధంగా అవకాశమున్నంతలో, అవతారికల్లోనూ, కథాభాగాల్లోనూ ప్రాచీనాంధ్రకవులు కొందరు దేశాభిమానాన్ని, భాషాభిమానాన్ని చాటుకుంటూ వచ్చారు. మనసు పొరల్లో దాగిన అభిమానం వారి నావిధంగా ప్రేరేపించి ఉండొచ్చు, విదియ నాటి చంద్రుడిలా రేఖామాత్రంగా ఉన్న ఈ దేశాభిమానం, భక్తి ఆధునికకాలంలో పూర్ణిమ చంద్రునిలా విప్పారింది. వెన్నెలలు పరచుకుంది.

ఇక ఈ పరిశోధనావ్యాసంలో కూలంకషంగా చర్చించిన విషయాలనుగురించి స్థూలంగా మనవి చేస్తాను. సంఘం చలనశీలమైంది. సమాజసముద్రంలో లేచే ప్రతి తరంగమూ కవిని ప్రచలితుణ్ణి చేస్తుంది. ఇది ఏదేశ సాహిత్యానికైనా ఉండే నిసర్గ లక్షణం. దీన్నే ఆధారంచేసుకొని ఛాసర్ దగ్గరనుండి ఇలియట్ వరకూ సాగిన ఆంగ్ల సాహిత్యాన్ని నన్నయనుండి కందుకూరి వరకూ వెలసిన ఆంధ్రసాహిత్యాన్ని ప్రథమ ప్రకరణంలో చర్చించడం జరిగింది.

నిశ్చలమైన 'దేశభక్తి' ప్రతిజాతికీ విలువెల్లా చిందే పండారెడి సహజసుందరమైన భావన. ఆ భావన ప్రతిదేశవాఙ్మయంలోనూ ప్రముఖస్థాన మాక్రమిస్తుంది. ఈ విషయాన్ని ప్రపంచంలోని ప్రముఖదేశాలైన గ్రీకు, ఫ్రెంచి, జర్మన్, అమెరికా, బ్రిటన్, రష్యా, చైనా, చెకోస్లవేకియా, ఐర్లాండ్ మొదలయిన దేశసాహిత్యాలను తీసికొని నిరూపించడానికి ఉద్దిష్టమైంది రెండవ ప్రకరణం.

ఈ రెండోప్రకరణం చివర్లో ప్రపంచదేశాల దేశభక్తి కవిత్వాల్లోని సమాన లక్షణాలను చెప్పడం జరిగింది. ఈ లక్షణాలన్నీ ఆధునికాంధ్రసాహిత్యంలోని దేశభక్తి కవిత్వంలోనూ గోచరిస్తాయి. ఆయా దేశాల్లో సంభవించిన ఉద్యమాలకు భారత జాతీయోద్యమానికి భేదం వుంది. ముఖ్యంగా భారతజాతీయోద్యమంలో ప్రపంచాన్ని మొత్తాన్ని ఆకర్షించిన, ఆశ్చర్యంలో ముంచెత్తిన మహోన్నత లక్షణాలు రెండున్నాయి. ఒకటి: శాంతియుత విప్లవ మార్గానుసరణం. స్వాతంత్ర్యసంపాదనకు భారతీయు లనుసరించినమార్గమే భిన్నమైంది. కొంతవరకు ఐర్లాండు తప్పితే మిగిలిన

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వి దేశాలూ ఈ మార్గాన్ని ఎంచుకోలేకపోయాయి. రెండు: ఉద్యమాన్ని నడిపిన నాయకుని మహత్తు. ఏదేశంలోనూ ఉద్యమాన్ని నడపడానికి గాంధీ అంతటి మహా నాయకు డుద్భవించినట్లు కన్పించదు. ఆ మహాత్ముని మహత్తువల్లనే జాతీయోద్యమ కవిత్వంలో సగపాలు ఆయన కథలను, భావాలను, కార్యకలాపాలను, సిద్ధాంతాలనే అనుసరించి ఉంటుంది. ఇంతగా జాతి నాకట్టుకున్న మనీషి మరోసాహిత్యంలో కనుపించదు. ఈ భేదాలను స్పష్టంగా తెలుసుకోడానికే ప్రపంచసాహిత్యాల్లోని దేశభక్తి కవిత్వాన్ని ప్రత్యేక ప్రకరణంలో విపులంగా చర్చించవలసిన అవసరం కలిగింది. ప్రాచీన భారతీయసాహిత్యంలోని దేశభక్తి కవిత్వాన్నికూడా స్థూలంగా తెలుసుకున్నాం.

కవిత్వంమీద జాతీయోద్యమప్రభావాన్ని నిరూపించబోయేముందు 'జాతీయత'ను నిర్వచించడం అవసరం. అది భారతదేశంలో అనాదినుండీ ఏరూపంలో నెలకొని ఉందో చెప్పడమూ అవసరమే. వాటితోపాటు ఒక శతాబ్దికాలం అవిరామంగా సాగిన స్వాతంత్ర్యోద్యమచరిత్ర విపులంగా వివరించడం విధి. అందుచేత ఈ మూడు విషయాలు మూడవప్రకరణంలో ముచ్చటించడం జరిగింది.

ముఖ్యంగా జాతీయోద్యమ కవిత్వవిషయం జ్ఞప్తికిరాగానే మన కన్నుల్లో మెదిలే మొదటికవి చిలకమర్తి. మొదటిపద్యం 'భరతఖండంబు చక్కని పాడి యావు' అనేది. 1907 కంటే ముందుగానే తెలుగులో జాతీయోద్యమ సంబంధ కవిత్వం కొంత ఉందని 'నాల్గవప్రకరణం'లో నిరూపించడం జరిగింది.

ఐదవప్రకరణంలో జాతీయోద్యమ సంబంధమైన కావ్యసాహిత్యాన్ని కూలంకషంగా చర్చించాను. వాటిలో ప్రత్యక్షంగా ఉద్యమాన్ని ప్రచారం చేయడానికి ఉపకరించే కావ్యాలే అధికంగా కనుపిస్తాయి. జాతీయోద్యమంలోని ముఖ్యలక్షణాలను అవగాహన చేసుకుని తాద్రూప్యమైన కథావస్తువును తీసుకొని పరోక్షంగా జాతిని ప్రబోధించదలచినకావ్యాల్లో కవిశిల్పం అధికంగా కన్పిస్తుంది. పరోక్ష ప్రబోధాత్మక కావ్యాల్లో కవికున్న స్వాతంత్ర్యం ప్రత్యక్ష ప్రబోధాత్మకాల్లో కనుపించదు. జాతీయోద్యమప్రభావం పందించుకున్న రచనలే గనుక స్వాతంత్ర్యోద్యమానంతరం వచ్చిన కొన్ని కావ్యాలనుగూడా ఈ ప్రకరణంలో చూస్తాం.

కావ్యాలకన్నా ఖండకావ్య ప్రక్రియ జాతీయోద్యమ ప్రచారానికి బహుళంగా ఉపకరించింది. సంకలనాలరూపంలో వచ్చిన పద్య, గేయ ఖండికలూ, పత్రికా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ముఖంగా వెలుగుచూచి సంకలనరూపాన్ని సంతరించుకోలేని పద్య గేయ ఖండికలూ ఆరు, ఏడు ప్రకరణాల్లో విపులంగా వివరించబడ్డాయి.

ఉద్యమం ఉధృతి అందుకొన్నప్పుడు, దాన్ని ప్రజలకు చేరువగా తీసుకొని పోవాలనుకున్నప్పుడు, అతి సామాన్యమైన ప్రక్రియలు సమ్మాన్యమౌతాయి. భాషా పాండిత్యాలతో ప్రమేయం లేకుండా ఎందరో తమ దేశభక్తిని చాటుకున్నారు. ప్రజ్ఞా ప్రాభవాలు కల్గిన పండితులకూ, కేవలం ఆవేశం, ఆవేగాలు కల్గిన సామాన్యులకూ ప్రకటన వాహికలైన శతకాలు, దండకాలు, కీర్తనలు, భజనపాటలు, లాలిపాటలు, మద్దులు. పదాలు, బుర్రకథలు మొదలైనవి ఎనిమిది తొమ్మిది ప్రకరణాల్లో చేర్చ బడ్డవి.

ఇంతవరకు భారత జాతీయోద్యమ సంబంధమైన రచనలనుగురించి విన్న వించాను. భారత జాతీయోద్యమంతోపాటు తెలుగు కవుల్ని మహోన్నతంగా కది లించిన ఆంధ్ర జాతీయోద్యమాన్ని మరచిపోలేం స్వాతంత్ర్యోద్యమ సంబంధ కవిత్వంకన్న ఆంధ్రాభిమాన సంబంధకవిత్వమే అధికంగా ఉందనీ చెప్పొచ్చు. కాని ప్రస్తుతవ్యాసంయొక్క ధ్యేయం దాన్ని మొత్తాన్ని పరిశీలించడం కాదు గనుక ఆంధ్రాభిమాన తత్త్వాలనుమాత్రం తీసుకొని పదవప్రకరణంలో చర్చించాను.

నిజాం పాలనను అంతమొందించి సమగ్రాంధ్రను స్థాపించుకోవాలనే దీక్షతో సాగిన తెలంగాణాంధ్రోద్యమంకూడా ఆంధ్రజాతి చరిత్రలో మరువరాని ఘట్టమే. తెలంగాణా విమోచనానికి ఊతనిచ్చిన రచనలను పదకొండవప్రకరణంలో పరిశీలిం చడం జరిగింది.

మొత్తం ఈ ఉద్యమాలవల్ల కవుల దృక్పథాల్లో వచ్చిన స్థిరమైనమార్పుల్ని ఉద్యమ కవిత్వానికి ఉన్న విలువనూ నిరూపించేప్రయత్నం పన్నెండవప్రకరణంలో చేయబడింది.

దాదాపు మూడువందల మౌలికగ్రంథాలను, ఒక నూటయాభై పత్రికాసంపు టాలను పరిశీలించి మొత్తం నాలుగువందలమంది జాతీయకవులను ఈ సిద్ధాంత వ్యాసంలో స్మరించడం జరిగింది. 1920 వరకూ బీజదశలోఉన్న తెలుగు జాతీయ కవిత్వం గాంధీగారి రాకతో విరాట్రూపం వహించినట్లు కనిపిస్తుంది. 1920 నుండి గాంధీజీ రాజకీయరంగంలో ఎంత కీలకపాత్రం వహించాడో, మరొకమార్గంలో కవులూ అంతటి మహత్తరపాత్ర వహించారన్నది చారిత్రక సత్యం. కనుకనే

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

1920-25 మధ్య అసంఖ్యాకంగా రచనలు వెలువడినట్లు గ్రహిస్తాం. 1920-25 మధ్య సాగిన సత్యాగ్రహ సమరాలన్నీ కవుల రచనల్లో ప్రతిబింబించి జాతిని కదిలిస్తూ వచ్చాయి.

తర్వాత 1930-32 మధ్య సముద్రంలాగా పొంగిన ఉద్యమం ఉప్పు సత్యాగ్రహం. మధ్యలో కొంత స్తబ్ధత వహించిన స్థితి ఈ సత్యాగ్రహంతో జ్వాజ్వల్యమానం అయింది. అందుచేతనే మరలా జాతీయోద్యమ సంబంధ రచనలు 1932-35ల మధ్య వెల్లువలాగా సాగుతాయి. 1942 ఆగస్టులో ప్రారంభమైన 'క్విట్ ఇండియా' ఉద్యమం జాతిని ఆపాదమస్తకం చైతన్యవంతం చేసింది. కేవలం ప్రబోధాలతో సాగిపోయే రచనలేకాక విప్లవాన్ని, రక్తతర్పణాన్ని ఆహ్వానించే రచనలు ఆరంభమయ్యాయి ఈ కాలంలో. 'ఆగస్టు వీరుడ' నేనేరా నని కవులు ఆకాశమంత ఎత్తు ఎగిరారు. ఈ ఆగస్టు విప్లవమే జాతి జీవితాన్ని మార్చడానికి, పరప్రభుత్వాన్ని పరిమార్చడానికి హేతువయింది. అందుచేతనే 1942-44 మధ్యకవిత్వంలో కూడా గిరిశిఖరంవంటి తరంగం ఒకటి ఉవ్వెత్తుగా మన కన్నులముందు నిలుస్తుంది.

19 వ శతాబ్ది చరమభాగంలో వీరేశలింగం పంతులుగారు సంఘసంస్కరణలమూలంగా జాతిని చైతన్యవంతం చేయాలని ఊహించారు. దురాచార నిర్మూలనం, మత, కలాచార, విద్యా, నీతివిషయాలలో నానాముఖాలైన సంస్కరణలద్వారా దేశాభివృద్ధికి మార్గాలను సూచించారు. ఒకవిధంగా తర్వాత వచ్చిన గురజాడ ప్రభృతుల మనః పరివర్తనానికి పంతులుగారు భిత్తిక తయారుచేసి పెట్టారు. ప్రజాసమస్యలసమ్యగ్దర్శనంతో ఎంతో ముందుకు సాగిపోయినవాడు గురజాడ. స్వార్థ సంకుచితాల ఎల్లలు తుడిచివేసి నిద్రాముద్రితమైన జాతిని మేల్కొల్పిన వేగుచుక్క గురజాడ.

తర్వాత ఒక మూడు దశాబ్దాలకాలం ఆధునికాంధ్ర కవిత్వప్రపంచంలో భావకవితోద్యమం ఆధిపత్యం వహించింది. ఆత్మపరమైన వేదనల్నీ, ఆనందాల్నీ లక్ష్యంగా పెట్టుకొని లలితమధురమైన భావాల నాశ్రయించుకొని పెరిగిన వటవృక్షమిది. వాస్తవజీవితానికి దూరంగా స్వప్నలోకాల్లో విహరించడం భావకవి ఆదర్శం అనే అభిప్రాయంకూడా కల్గింది కొందరికి. ఆత్మపరమైన ఈ కవిత్వంలో ప్రయోజనం స్ఫుటంగా కనిపించదనీ అభిప్రాయపడడం జరిగింది, "ఊపినచోట అది (భావకవిత్వం) ఊపినంత మరొకటి ఊపదు. అంతేకాక అది పఠించినవారి మనస్సు జారితమై, పదునై, పక్వమౌతుంది"* అన్నవారూ ఉన్నారు. ఏది ఏమైనా ఇక్కడ మనకు కావలసింది భావకవిత్వలక్షణం కాదు, భావకవులమీద జాతీయోద్యమ ప్రభావమే.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

భావకవితా విహాయస ధృవతారలుగా విలిచిపోయినవారిలో రాయప్రోలు, విశ్వనాథ, వేంకటపార్వతీశ్వరకవులు, దేవులపల్లి, దువ్వూరి, బసవరాజు, నండూరి వేదుల, నాయని, పింగళి, కాటూరి, జాషువా, తుమ్మల, తల్లావఝ్ఝల, బాపిరాజు ప్రభృతులు ఎన్నదగినవారు. ఇందులో ఏ ఒక్కరూ జాతీయోద్యమాల ప్రభావంనుండి తప్పించుకోడానికి యత్నించలేదు. వ్యక్తినిష్ఠమైన ఆనందాన్ని వెల్లడిస్తూనే సామాజికచైతన్యాన్ని సమాదరించారు. ఇందులో ఒకరిద్దర్ని వదిలివేస్తే మిగతావారందరూ జాతీయోద్యమ కవితారంగంమీదకూడా ప్రధానభూమికలు వహించినవారే. ఉద్యమ ప్రారంభంనుండీ ఆ ఉడుకులో ఊగిపోయినవారే. వారి మనస్సులలోని జాతీయభావ వివృష్ట వాంఛాంకురాలను, పరపాలనవల్ల ఏర్పడిన అంతర్నిగూఢతాపాలను చిన్న, పెద్ద కావ్యాల్లో ఊదినవారే.

ఆత్మ వ్యక్తీకరణధోరణి ముదిరిపోయి సంఘదృష్టి కొరవడిందన్న దృక్పథంతో 1940 తర్వాత భావకవిత్వంమీద ఒక తిరుగుబాటు వచ్చింది. సామాజిక చైతన్యమే మా పంథా అని అభ్యుదయ కవులు బయట కురికారు. అభ్యుదయకవిత్వమనేది ఒక్క భారతదేశానికిమాత్రమే సంబంధించిన వస్తువును తీసుకొని సాగింది కాదు. ప్రధానంగా విశ్వవ్యాప్తంగా ఉన్న శ్రామికుల్ని, బాధాసర్పదష్టుల్ని, ధనికవర్గపు దగాలను, సామ్యవాదమేదురమైన మహోప్రపంచాన్ని, శాంతిని, మానవత్వాన్ని అభ్యుదయకవులు కీర్తించడం ప్రారంభించారు. 1934 నుంచి 1956 వరకూ అంటే విశాలాంధ్రనిర్మాణం జరిగేవరకూ రెండు దశాబ్దాలపాటు అభ్యుదయకవిత్వం ప్రధాన పాత్ర వహిస్తూవచ్చింది. అభ్యుదయ కవిత్వపరిధి అపారమైంది. అందుచేతనే తెలంగాణాంధ్రోద్యమాన్ని తెలుగువారి స్వరాష్ట్రసాధనను తనలో ఇముడ్చుకొంది.

స్వాతంత్ర్యానంతరం అభ్యుదయ కవుల దృక్పథంలో మరీ మార్పువచ్చింది. "స్వాతంత్ర్యం వచ్చింది సౌఖ్యం రాలేదు....స్వాతంత్ర్యం రాజకీయాధికారాన్ని ఆర్థికాధికారాన్ని సంఖ్యలో అల్పవర్గానికిమాత్రమే దఖలు పరిచింది"[4] అన్నదృష్టి ప్రబలింది. భారతదేశంలో ఒక్కసారిగా విజృంభించిన అజ్ఞానం, దారిద్ర్యం, రోగాలు, క్షామాలు మొదలైన మౌలికసమస్యలు వీరిని కదిలించాయి. మనిషి స్వయంకృతాలైన స్వార్థం, లంచాలు, నల్లబజార్లు, నిరుద్యోగం, కృత్రిమక్షామాలు, అవినీతి, సమ్మెలు, అనైక్యత, చాలీచాలని జీతాలు, ధరల పెరుగుదల, విద్యార్థుల అశాంతి, అరాచక కార్యక్రమాలు మొదలైన అనంతసమస్యలు అభ్యుదయకవుల కవితావస్తువులైనాయి. వాటి నిర్మూలనానికి కవి క్రియాశీలంగా అంకితం కాక తప్పదన్నదృష్టి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

బలపడింది. అందుకే "సామ్యవాదం మా వేదం, సామాన్యుడు మా దేవుడు, సమరం మా ఊపిరి, ప్రగతి మా లక్ష్యం, ఆంధ్రదేశపు నాలుగు ఎల్లల్లోనేకాక, విస్తరించిన హృదయాలు, కష్టజీవికోసం కార్చే కన్నీళ్ళు, ధనికవర్గాలపై గుప్పించే శాపాలు, కళ్ళల్లో కోపం, గుండెల్లో విప్లవం, పెదవిమీద పిడుగులు, ఒళ్లంతా చైతన్యం, అదీ మా విశ్వరూపం" (అరుద్ర) అన్న ఆశయంతో సాగిపోయారు. దేశభక్తి ప్రబోధోద్యమం సన్నగిలి దేశమాత అనుభవిస్తున్న కష్టాలను వర్ణించడం అధికంగా కనుపిస్తుంది. నేటి భారతజాతి సమస్యలను స్వీకరించి పురోగమనాన్నిగూర్చి అన్ని కోణాలనుంచీ ప్రజల్ని ప్రబుద్ధం చేయడం గోచరిస్తుంది ఈనాటి కవిత్వంలో.

స్వాతంత్ర్యానంతరం భారతజాతి ఎదుర్కొన్న జటిలమైన సమస్యల్లో చైనా ముట్టడి, పాకిస్థాన్ దండయాత్ర ముఖ్యమైనవి. 1962 అక్టోబరులో మన పొరుగుదేశమైన చైనా మిత్రద్రోహం చేసింది. అమాంతంగా, అమానుషంగా మనదేశంమీదికి మిడతలదండులా సైన్యాన్ని ఉరికించింది. దీనితో—

"గిరి మేల్కొన్నది, పురి మేల్కొన్నది
గిరి గుహలో కేసరి మేల్కొన్నది
గిరి, పురవనముల ధర మేల్కొన్నది
నర, నారీసంతతి మేల్కొన్నది"

—దాశరథి, రణభేరి (1963) పు. 14.

జాతిమొత్తం ఐక్యకంఠంతో పరవళ్ళు తీసింది. కవి జోదులు క్రాంతిగీతాల నాలపించి "భారతజాతి సత్త్వమ్మును పరీక్షింపబోకుము" (నారాయణరెడ్డి, రణభేరి, పుట. 36) అని హెచ్చరించారు. భారతస్వాతంత్ర్యోద్యమ సమయంలో ఎంత కవిత్వం వెలువడిందో ఈ జాతీయసమస్య సందర్భంలోకూడా అంత కవిత్వం వచ్చివుంటుంది. జాతమొత్తానికి సంబంధించి సమస్య తలయెత్తినపుడు కవులు ఏవిధంగా చలించిపోతారో ఈ సంఘటన మరొక్కసారి ఋజువు చేసింది.

1965 లో పాకిస్థాన్ తెలుగు కవుల కలాలకు కత్తిపదును కలిగించింది. నలువదికోట్ల గళాలలో తామే నిలిచి కవులు కవిత లాలపించారు. ప్రజావీకాన్ని ఒకేబాటలో నడిపించారు. 1971 లో మరలా పాకిస్థాన్ భారతదేశంమీద కాలు దువ్వింది, దువ్వినకాలు విరిగింది. రక్తసిక్తమైన బంగ్లాభూమిని విముక్తం చేసేటంతవరకు భారతి నిద్రించలేదు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

"హాహాకారాలు చేస్తున్న బంగ్లా
ఆర్తజనావళి శోకం నుండి
శవాల విందారగిస్తున్న
సృగాలాల త్రేన్పునుండి
మృత వీరుల గుండెలు తొలుస్తున్న
రాబందుల క్రీంకారం నుండి
పైశాచిక రాక్షస రతికి బలియైన
వంగ కన్నె హృదయ జ్వాలలనుండి
ఇది చూడలేక కన్నీళ్ళు కార్చే
క్షితి భరిస్తున్న అమానుషంనుండి
కూలిన భవనాలనుండి
రాలిన ప్రాణాలనుండి..."[5]

కవి ఉద్వేగం అందుకొని జాతికి ఉడుకు అందించాడు. చైనా పాకిస్థానుల ముట్టడిని పురస్కరించుకొని వచ్చిన కవితా ఖండికలు అనేకాలు. వాటిని సేకరించి స్వరూపతత్త్వమల్ని పరిశీలించడం ఈ సిద్ధాంత వ్యాసపరిధికి సంబంధించింది కాదు.[6] కాని జాతికి సంక్లిష్టమైన సమస్యలు తలెత్తినపుడు తెలుగుకవి దాన్ని మహోన్నతంగా కీర్తిస్తున్నాడు. జాతిని ప్రబుద్ధంచేసి కర్తవ్యోన్ముఖం చేస్తున్నాడు. ఇది స్వాతంత్ర్యోద్యమకాలంనుంచీ స్పష్టంగా కనుపించే ఒక గొప్పలక్షణం. తెలుగుకవి అంతరాంతరాల్లో జీర్ణించిపోయిన లక్షణమది.

ప్రత్యక్షంగా స్వాతంత్ర్యోద్యమ అంశాలను ఇప్పటికీ గానంచేసే తెలుగు కవిత్వం జాలువారుతూనే ఉంది. శ్రీమతి నందూరి చంద్రమతీదేవి వ్రాసిన 'శాంతి విజయము' (1950) అంబటి సుబ్బరాయగుప్తగారి 'శ్రీ గాంధిమహాత్మ్యము' (1969) బిజినేపల్లి లక్ష్మీకాంతగుప్తగారి 'గాంధీపథము' (1969) బోడేపూడి వేంకటరావుగారి 'కళాక్షేత్రము' (1969) మొదలైన కావ్యాలు స్వాతంత్ర్యోద్యమ ప్రభావజ్యోతి ఆరిపోలేదని చెప్పడానికి నిదర్శనాలు. నెహ్రూ జీవితకథకు కవితాబద్ధంచేసి ఇటీవలనే నారాయణరెడ్డిగారు 'జాతిరత్నం' అనేకావ్యం అందించారు. నెహ్రూజీవితంలోని ప్రధానమైన అంశాలేకాక స్వాతంత్ర్యోద్యమ తత్త్వంకూడా మల్లెపూవులవంటి మాటల్లో సువాసింపజేశారు. జీవితచరిత్రను గేయకావ్యంగా సంతరించిన ఘనతకూడా ఈయనదే. నారాయణరెడ్డిగారి 'గాంధీయం' శతకాభాస గేయకృతి. జాతిపిత సూక్తులకు జాజ్వల్యమానమైన సంగీతకృతి.

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

జాతి ముక్తికోసం పోరాడిన ఆనాటి చైతన్యం వేరు. ఈనాటిస్థితి వేరు. తమజీవితాలను ఆశనలో రంగరించుకొని ముందుచూపు చూడడం జరిగింవానాడు. కాని స్వరాజ్యం వచ్చినా సురాజ్యం రాలేదన్న అసంతృప్తితో అలమటించిపోవడం కనిపిస్తుందీనాడు. స్వాతంత్ర్యవార్షికోత్సవాల సంరంభాల్లోను, రజతోత్సవ రభసల్లోను కవులు వ్రాసే కవితల్లో ఈ నిరాశా సంగీతం వినిపిస్తుంది. భవిష్యత్తుమీద ఆశ ఉన్న ఆంధ్రకవి ఈనాటికీ జాతిని ఉచ్ఛస్థితికి తీసుకుపోడానికి ప్రబోధగీతా లాలపిస్తూనే ఉన్నాడు.

నన్నయ ఏ రాజమహేంద్రవరంలో ఆంధ్రవాఙ్మయానికి శ్రీకారం చుట్టాడో ఆ రాజమహేంద్రవరంలోనే చిలకమర్తి జాతీయోద్యమ కవిత్వానికి శ్రీకారం చుట్టడం విచిత్రమైన అనుభూతిని కల్గిస్తుంది. 1895 నుండీ నాల్గయిదు దశాబ్దాలు జాతీయోద్యమాలు తెలుగు కవులపై మహత్తరమైన ప్రభావం నెరపాయి. తెలుగులో వెలువడ్డ జాతీయోద్యమసంబంధ ప్రక్రియలన్నింటినీ పరిశీలించడం ఒక్కడివల్ల అయ్యే పని కాదు. సంస్థలు చేపట్టవలసిన పని. అందుచేత నేను ఒక్క కవిత్వాన్నిమాత్రమే స్వీకరించాను. ఇదికూడా దుర్లభమైనకార్యమే.

ఇది ఒక మహాసముద్రం. నేను దిగగల్గినంత దిగాను. దొరికినవన్ని రత్నాలు దొరికాయి. వెలికి తెచ్చాను. ఆ గర్భంలో ఇంకా ఎన్నోరత్నాలు మణులు మిగిలిపోయి వుండవచ్చు. ఈ సముద్రాన్ని ఈదడానికి నా ఒక్కని బుద్ధి బాహుబలం చాలదన్ని వవినయంగా మనవి చేసుకుంటున్నాను.

ఉపసంహార అనుబంధము

1. తెనుగు దుక్కి (1936) - ఉందవల్లి లక్ష్మీరంజనము - భావకవిత్వము : వ్యాసం, పుట. 64

2. మహతి - స్వాతంత్ర్య యుగోదయంలో తెలుగు కవిత - ఆరుద్ర, పు. 29

3. కృష్ణశాస్త్రి కృతులు (1966) పాతిక సంవత్సరాల కవిత్వము - దేవులపల్లి కృష్ణశాస్త్రి

4. మహతి - తెలుగు సాహిత్యం - మార్క్సిజం ప్రభావం - కె. వి. రమణారెడ్డి, పు. 68

5. 'బంగ్లాదేశ్ గీతాంజలి' (1971) పూర్వ బంగాళం షరిటి నొప్పులు - (అంకిత రచన- తిరువగరి - పు. 8

6. ఈ విషయంమీద 'సమర కవిత' అనే వ్యాసం ప్రకటించాను - సాహిత్య సమితి వ్యాసావళి-2, తిరుపతి - (1968)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

'దేశమును ప్రేమించుమన్నా
మంచి అన్నది పెంచుమన్నా
వొట్టిమాటలు కట్టిపెట్టోయ్
గట్టి మేల్ తలపెట్టవోయ్''

—గురజాడ.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఉపకరించిన గ్రంథాలు

తెలుగు

1. ఆధునికాంధ్ర కవిత్వము: సంప్రదాయములు - ప్రయోగములు: డా. సి. నారాయణరెడ్డి. (1967)
2. ఆంధ్ర వాఙ్మయ చరిత్రము: ఆచార్య దివాకర్ల వెంకటావధాని. (ప్ర. 1958)
3. ఆంధ్ర సాహిత్యచరిత్ర సంగ్రహము: ఆచార్య ఖండవల్లి లక్ష్మీరంజనము. (1949)
4. ఆంధ్ర సాహిత్య పునర్వికాసం: మద్దుకూరి చంద్రశేఖరరావు. (1958)
5. ఆంధ్ర మహోద్యమతత్త్వము: కొండూరి శ్రీరాములు. (1920)
6. ఉషఃకిరణాలు: శ్రీ వాత్సవ. (1960)
7. కవిరాజ శిఖామణి: తిమ్మావజ్ఝల కోదండరామయ్య, (ద్వితీయ), పరాభవ శ్రావణ పూర్ణిమ.
8. కావ్యాలంకార సంగ్రహము: సన్నిధానం సూర్యనారాయణ. (ద్వితీయ-1959)
9. కృష్ణశాస్త్రి కృతులు, వ్యాసాలు: విశ్వోదయ ప్రచురణ. (1965)
10. గాంధీ-గాంధీతత్త్వము: భోగరాజు పట్టాభిసీతారామయ్య, అనువాదం: కొడాలి ఆంజనేయులు. (1947)
11. గాంధీ సాహిత్య సమీక్ష: అడపా రామకృష్ణరావు. (1970)
12. తుపాకి రవ్వలు: మధుర సాహితీ ప్రచురణ. సం-'వదీరా'
13. తెలంగాణం వ్యాసాలు: (సంకలనం) వట్టికోట ఆళ్వారుస్వామి. (1956)
14. తెలంగాణాలో జాతీయోద్యమాలు: దేవులపల్లి రామానుజరావు. (1967)
15. తెలుగు సాహిత్యం: గాంధీజీ ప్రభావం-మొదలి నాగభూషణశర్మ. (1970)
16. తెలుగు సాహిత్యము: ఇంగ్లీషు ప్రభావము-డా. కొత్తపల్లి వీరభద్రరావు. (1960)
17. తెలుగు దుక్కి: ఆచార్య ఖండవల్లి లక్ష్మీరంజనము. (1936)
18. దక్షిణ భారత సాహిత్యములు: ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి. (1962)
19. నవ్యాంధ్ర సాహిత్య వీథులు: కురుగంటి సీతారామయ్య. (ప్రథమ. 1912)
20. నిర్మాణకార్యక్రమము: రాజేంద్రప్రసాద్, అనువాదం: కా. శఠగోపాలాచార్యులు. (1912)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

21. మహతి : యువభారతి ప్రచురణ. (1972)
22. మహోదయం : కె. వి. రమణారెడ్డి. (1969)
23. మన తెలంగాణము : ఆదిరాజు వీరభద్రరావు. (1963)
24. మన పండితులు - కవులు - రచయితలు : కోవెల సంపత్కుమారాచార్య. (1970)
25. మహాకవి డైరీలు : గురజాడ అప్పారావు. (ద్వితీయ-1961)
26 మహాప్రస్థానం : శ్రీ. శ్రీ. (మూడవ-1951 జులై)
27. మాటా-మంతీ, అవీ ఇవీ : గురజాడ అప్పారావు.
28. రక్తదీపాలు : వడాల రామారావు.
29. రాగరేఖలు : పిల్లలమర్రి హనుమంతరావు. (1952)
30. లక్ష్మీరంజన వ్యాసావళి : ఆచార్య ఖండవల్లి లక్ష్మీరంజనము (1968)
31. వ్యాసచంద్రిక : గురజాడ అప్పారావు. (తృతీయ-1962)
32. వ్యాసావళి : సంకలనకర్త : డా. కేతవరపు రామకోటిశాస్త్రి.
33. విజ్ఞాన సర్వస్వము : ఆంధ్రసంస్కృతి — 3 వ వాల్యూం.
34. వేమన : రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మ. (1915)
35. వేమన-పాశ్చాత్యులు : తెనుగుపేత - మరుపూరు కోదండరామిరెడ్డి (1971)
36. వైతాళికులు : ముద్దుకృష్ణ.
37. సత్యాగ్రహ సమరచరిత్ర : జి. వి. సుబ్రహ్మణ్యం (1956)
38. సమాజము-సాహిత్యము : ఆర్. ఎస్. సుదర్శనం (1972)
39. సమకాలిక భారతీయ సాహిత్యము - సాహిత్య అకాడెమీ, న్యూఢిల్లీ. (1965)
40. సంగ్రహాంధ్ర విజ్ఞానకోశము : ఒకటి, రెండు వాల్యూములు.
41. సారస్వత నవనీతము : దేవులపల్లి రామానుజరావు. (ద్వితీయముద్రణ)
42. సాహితీ సుధాలహరి : యన్. నాగయ్య. (1971)
43. సాహిత్యసమితి వ్యాసావళి : సాహిత్యసమితి, తిరుపతి. (1969, 72)
44. సాహిత్యంలో విప్లవోద్యమం : కొడవటిగంటి కుటుంబరావు. (1971)
45. సాహిత్యము-ఉద్దేశము : ప్రేమ్‌చంద్, విశాలాంధ్ర పబ్లికేషన్. (1960)
46. సాహిత్యశిల్పసమీక్ష : ఆచార్య పింగళి లక్ష్మీకాంతం. (1966)
47. సాహిత్య సోపానములు : ఆచార్య దివాకర్ల వెంకటావధాని. (1966)
48. సాహిత్యావలోకనము : రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మ.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

49. స్వరాజ్యదర్పణము : చెరకువాడ వేంకటనరసింహము. (192?)
50. స్వాతంత్ర్యోత్తరకాలాన తెలుగు కవిత : జనధర్మ ప్రచురణ. (1969)
51. స్వీయచరిత్ర : చిలకమర్తి లక్ష్మీనరసింహం.
52. హైదరాబాదుపై పోలీసుచర్య : వి. రామచంద్రరావు. (19 9)
53. హైదరాబాదులో స్వాతంత్ర్యోద్యమము : దేవులపల్లి రామానుజరావు.

ఇంగ్లీషు :

54. A Forgotten Empire—Robert Sewell: First Indian Edition: 1962
55. A History of English Literature—Emile Legouis and Louis Cazamian (1954)
56. A History of India—Michael Edwardes (1967)
57. An Introduction to the study of Literature—Hudson. (1968)
58. Art and Society-Collection of articles—Progress Publishers Moscow (1968)
59. A Short History of English Literature—Sir Ifor Evans (1963)
60. Civil disturbances during the British rule in India—S. B. Choudhary
61. Contemporary American Poetry—Voice of America Publication (1967)
62. Dadabai Naoroji—R. P. Masani
63. Encyclopaedia of America—Vol. 17
64. Encyclopaedia of America—Vol. 18
65. Eighteen fifty seven—Surendranath sen (1957)
66. English Critical Texts—ed. by. D. J. Enright and Ernst De Chicokra (1970)
67. English Poetry of First World War—John H. Johnston (1964)
68. Gandhiji's Golden sayings—Khadi Gramodyog Bhavan, Madras
69. "Gate way to the Great Books"—Britannica
70. Illusion and Reality—Christopher Caudwell (1956)
71. India - A Modern History—P. Spear (1961)
72. Indian National Movement—Nemai Sadhana Bose (1965)
73. Indian Political Thought—D. Mackenzie Brown (1964)
74. Indian War of Independence (1857)—V. D. Savarkar
75. " " —Bejoy Banarjee
76. Influence of Political Movements on Hindi Literature—Dharmapaul Sarin (1967)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

77. Kalidasa's Vision of Kumarasambhava—Suryakant, M.A., D.Litt (pb) D. Phil (Oxon)
78. Nationalism: Its Meaning and History (Revised edition)—Hans Kohn (1965)
79. Nationalism in India & other Historical Essays—Damodar P. Singhal (1967)
80. Nationalism in Ancient India—Prof. Radhakumud Mukherjee - Bhavan Publications.
81. On Alien rule and self-Government—John Plamentz
82. Poetry and Politics—C. M. Bowra (1966)
83. Principles of Literary Criticism—I. A. Richards (1963)
84. ,, ,, —Lascelles Abercrombie (1967)
85. Spot lights on Telugu—Prof. K. Lakshmiranjanam (1968)
86. The Creative Experiment—C. M. Bowra: Macmillan - 1967
87. The Discovery of India—Jawaharlal Nehru (1956)
88, 89. The Freedom Struggle in Andhra Pradesh, Vols. II and III, M. V. Rangaiah
90. The last years of British India—Michael Edwardes (1967)
91. The World Book Encyclopaedia—Vol. 13. Chicago 54.
92. The Influence of English on Telugu Literature—M.Litt Thesis - G. N. Reddy (1955)
93. The Novel and the People—Ralph Fox (1956)
94. Unhappy India—Lajpat Rai
95. Viresalingam—C. R. Reddy
96. Websters Seventh New Collegiate Dictionary
97. Complete Poetical works of James Thomson: ed. by—A. Robertson
98. Hymns from the Rigveda - Translated by—A. A. Macdonell
99. Leaves of Grass—Walt Whitman (Modern Library)
100. Patriotic Songs of Various Countries: compiled by—R. K. Prabhu (1928)
101. Poetical Works of Thomas Moore—Oxford University Press
102. Selected Poems of Swinburne—(ed) Humphrey Hare (1950)
103. Songs of Freedom (ed. by)—R. K. Prabhu (1967)
104. Tennyson's Poems—Macdonald Classics (1957)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మూలగ్రంథాల సూచిక

(ఈ సిద్ధాంత వ్యాసంలో పరిశీలింపబడ్డ మౌలిక రచనలు)

105. అఖండకావ్యములు : గరిమెళ్ల సత్యనారాయణ - (1926)

106. అజాద్ హిందూ ఫౌజ్ : మిక్కిలినేని భగవంతరావు.

107. అభయముద్ర : వన్యాల రంగనాధరావు.

108. అభ్యుదయగీతాలు : విశాలాక్షి. (1943)

109. అనాథ : జాషువా.

110. అమరసింహ చరిత్ర : దుర్భాక రాజశేఖర శతావధాని. (1932)

111. అమరావతి : కొండూరి వీరరాఘవాచారి, (తృతీయ-1966)

112. అరుణ కిరణాలు : జంధ్యాల పాపయ్యశాస్త్రి, (1946)

113. అరుణరేఖలు : తెన్నేటి సూరి, (1946)

114. అస్పృశ్యుల విజ్ఞప్తి : కర్ణవీర నాగేశ్వరరావు, (1936)

115. అహింసా జ్యోతి : (సంకలనము) విశ్వసాహితీ ప్రచురణ.

116. అగ్నిధార : దాశరథి, (1949)

117. ఆగస్టు విప్లవములో ఆనందరాయలు : పిళ్ళా వెంకటరత్నకవి. (1959)

118. ఆత్మసమర్పణము : పళ్లెపూర్ణ ప్రజ్ఞాచారి, (1948)

119. ఆత్మకథ : తుమ్మల సీతారామమూర్తి చౌదరి.

120. ఆత్మార్పణము : తుమ్మల సీతారామమూర్తి చౌదరి, (1954)

121. ఆదిమాంధ్ర : వెలగల సుబ్బారెడ్డి, (1926)

122. ఆందోళనము : నందివాడ వెంకటరత్నం.

123. ఆంధ్రభారతి : పైడిపాటి సుబ్బరామశాస్త్రి, (ద్వితీయ, 1958)

124. ఆంధ్రప్రతిష్ఠ : సత్య దుర్గేశ్వరకవులు, (1946)

125. ఆంధ్రవిష్ణువు : శిష్ట్లా లక్ష్మీకాంతశాస్త్రి.

126. ఆంధ్రతేజము : బోడేపూడి వెంకటరావు, (1937)

127. ఆంధ్రప్రశస్తి : విశ్వనాథ సత్యనారాయణ (చతుర్థ, 1961)

128. ఆంధ్రప్రదేశ లక్ష్మి : కోట సోదరకవులు (1956)

129. ఆంధ్రకేసరి : పెదపాటి కృష్ణమూర్తి (1953)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

130. ఆంధ్రమహాభ్యుదయము : ఖండవల్లి సుబ్రహ్మణ్యకవి (1965)
131. ఆంధ్రపౌరుషము : విశ్వనాథ సత్యనారాయణ (తృతీయ, 1958)
132. ఆంధ్రనిర్మాణ శఠగోపసహస్రము : మేడేపల్లి వెంకటరామమూర్తి.
133. ఆంధ్రజ్వాల : జంపని చంద్రశేఖరరావు (1944)
134. ఆంధ్రజనని : మైసూర్ చంద్రశేఖర్ (1963)
135. ఆంధ్రరాష్ట్ర ప్రబోధము : నేదునూరి గంగాధరం (1942)
136. ఆంధ్రవీరకుమార శతకము : బి. యస్. మూర్తి (1910)
137. ఆంధ్రప్రతిభ : కూచిభొట్ల ప్రభాకరశాస్త్రి, ఘట్టి లక్ష్మీనరసింహశాస్త్రి (1939)
138. ఆంధ్రరాష్ట్రము : శ్రీనివాస సోదరకవులు (1940)
139. ఆంధ్రసామ్రాజ్యము : జంధ్యాల సుబ్రహ్మణ్యశాస్త్రి (1964)
140. ఆంధ్రపురాణము : మధునాపంతుల సత్యనారాయణశాస్త్రి (1961)
141. ఆంధ్రరత్నస్మృతి : కర్లపాలెం కృష్ణారావు (1932)
142. ఆంధ్రావళి : రాయప్రోలు సుబ్బారావు (ద్వితీయ, 1944)
143. ఆంధ్రావతరణము : (సంకలనము) ఆదర్శ సాహిత్యమాల (1956)
144. ఆంధ్రాభ్యుదయము : శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి (1951)
145. ఆంధ్రౌన్నత్యము : పండిత పెనుమత్స సత్యనారాయణరాజు (1959)
146. ఇంజవీరు దండకము : దు. సుబ్రహ్మణ్యశాస్త్రి.
147. ఉదయకిరణాలు : కళారవి, సరస రచనాసమితి (1948)
148. ఉదయిని : గంగినేని (1950)
149. ఉదయశ్రీ : జంధ్యాల పాపయ్యశాస్త్రి (ముప్పది ఐదవ ముద్రణ, 1967)
150. ఒక మహాపురుషుని చరిత్రము : చెన్నాప్రగడ భానుమూర్తి.
151. ఎరుకల లచ్చిమి : కొప్పరపు సుబ్బారావు (1947)
152. ఏకావళి : వేలూరి శివరామశాస్త్రి.
153. ఓరుగల్లు కోట : శ్రీనివాస సోదరకవులు (1942)
154. కడగండ్లు : కొసరాజు రాఘవయ్యచౌదరి (1931)
155. కన్నీటి కబురు : జి. జోసఫ్ (1943)
156. కరుణశ్రీ : జంధ్యాల పాపయ్యశాస్త్రి (1950)
157. కవికొండల గీతాలు : కవికొండల వెంకటరావు.
158. కవికోకిల గ్రంథావళి : (శేందవభాగము) దువ్వూరి రామిరెడ్డి (1955)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

159. కవిత్రయావేదన : పండిత పెనుమత్స సత్యనారాయణరాజు (1934)
160. కళాక్షేత్రము : బోడేపూడి వెంకటరావు (1968)
161. కావ్యాంజలి : గాంధీ సాహిత్య ప్రచురణాలయం (రెండుసంపుటాలు, 1969)
162. కాంగ్రెసుప్రచార పాటలు : కొమాండూరి పార్థసారథి అయ్యంగారు (19.7)
163. కాంగ్రెసు చరిత్ర : గవ్వా మురహరిరెడ్డి.
164. కాకినాడ కాంగ్రెసు జాతీయగీతములు : దామోజీపురపు వెంకటనరసింహారావు, (1923)
165. కిరాతకాంగ్లేయం అను కొట్టువాని వలసచరిత్ర : కర్త తెలియదు.
166. క్విట్ ఇండియా : కాశీ విశ్వనాథం (1943)
167. క్విట్ మహాతెలంగాణ్ : వేదాంతకవి (1948)
168. కోయిలపాటలు : మంగిపూడి వెంకటశర్మ.
169. ఖడ్గతిక్కన : సన్నిధానం సూర్యనారాయణశాస్త్రి, (రెండవకూర్పు)
170. ఖండకావ్యములు : ఉమరాలీ షా కవి.
171. ఖండకావ్యములు (రెండుభాగములు) : గరిమెళ్ళ సత్యనారాయణ (1921)
172. ఖండకావ్యములు : జాషువా (5 భాగములు)
173. ఖండకృతి : జాస్తి వెంకటనరసయ్య (1954)
174. గబ్బిలము : జాషువా (2 భాగములు)
175. గండికోట : కె. సుబ్బయ్య (19.9)
176. గాంధీ సుభాషితములు : లోలభట్ల శివరామకృష్ణయ్య.
177. గాంధీవిజయము : ముద్దా రామదాసు (1921)
178. గాంధీచరితామృతము : మంగిపూడి వెంకటశర్మ (1922)
179. గాంధీమహాత్ముని దశావతార లీలలు : నాళము కృష్ణారావు (1948)
180. గాంధీదేవుడు : మునగపాటి విశ్వనాథశాస్త్రి (1946)
181. గాంధీతాత : కోట సోదరకవులు (1948)
182. గాంధీ రాయబారము : మున్నంగి శర్మ (1931)
183. గాంధీమహాత్ముడు : అదిపూడి సోమనాథరావు (1931)
184. గాంధీశతకము : మంగిపూడి వెంకటశర్మ (1924)
185. గాంధీశతకము : పెనుమత్స లక్ష్మీపతిరాజు (1924)
186. గాంధీశతకము : వనమ్ శంకరశర్మ (1925)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

187. గాంధీమహాత్మా శతకము : వెలవర్తిపాటి వెంకటసుబ్బయ్య.
188. గాంధీశతకము : షేకు ఖాజామియ్య (1918)
189. గాంధీశతకము : గున్నాభక్తుల మల్లిఖార్జునరావు.
190. గాంధీశతకము : విద్వాన్ బయిరెడ్డి సుబ్రహ్మణ్యం.
191. గాంధీశతకము : అంబటి లక్ష్మీనరసింహరాజు.
192. గాంధీజీ గీతాలు : మిక్కిలినేని భగవంతరావు (1948)
193. గాంధీగీత : దుగ్గిరాల బలరామకృష్ణయ్య (193?)
194. గాంధీశతగీతి : బుద్ధవరపు సత్యనారాయణామాత్యుడు (1921)
195. గాంధీభారతము : మరింగంటి శేషాచార్యులు (1951) (బాల్యపర్వము), (నిర్యాణపర్వము)
196. గాంధీ (అమరగీతి) : జ్ఞానసంపకవి (1950)
197. గాంధీజీ మహాప్రస్థానం : పుట్టపర్తి దంపతులు (1948)
198. గాంధీమహాత్మ్యము : అంబటి సుబ్బరాయ గుప్తా (1959)
199. గాంధీపథము : బిజనేపల్లి లక్ష్మీకాంతగుప్త (1961)
200. గాంధీ : పోలూరి హనుమజ్జానకిరామశర్మ (1948)
201 గాంధీయం : డా. సి. నారాయణరెడ్డి.
202. గీతామంజరి : వడ్డూరి అచ్యుతరామయ్య (1960)
203. గోపాలకృష్ణ గోఖలే చరిత్రము : మంత్రిప్రగడ భుజంగరావు (1917)
204. చంద్రగిరి దుర్గము : అమ్మిశెట్టి లక్ష్మయ్య.
205. చీరాల పేరాల వనవాసము : పిలుపాటి నారాయణశాస్త్రి (1922)
206. ఛలో ఢిల్లీ : జాస్తి వెంకటనరసయ్య.
207. జయధ్వజం : వానమామలై వరదాచార్యులు (1966)
208. జలపాతం : సి. నారాయణరెడ్డి.
209. జమాబంది దండకము : పాలెపు బంగారురాజు.
210. జన్మభూమి : విశ్వనాథ నరసింహము (1932)
211. జాతిరత్నం : డా. సి. నారాయణరెడ్డి (1971)
212. జాతీయగీతములు : ఏ. ఎల్. నారాయణస్వామి.
213. జాతీయగీతము : సోమరాజు రామానుజరావు
214. జాతీయగీతములు : కాళహస్తి తమ్మారావు అండ్ సన్స్ ప్రచురణ.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

215. జాతీయగీతములు : అరవ వెంకటస్వామి (1939)
216. జాతీయపద్యరత్నావళి : దువ్వూరి శేషగిరిరావు.
217. జాతీయ భారతి : పైడిపాటి సుబ్బరామశాస్త్రి (1956)
218. జాతీయగీతములు : చెరకువాడ వెంకట్రామయ్య, దామోదపురపు వెంకట వరసింహారావు (1921)
219. జైహింద్ జాతీయగీతాలు : పూరిశెట్టి సాంబశివరావు బాబ్జీ: షష్ఠముద్రణ (1948)
220. జైహింద్ : ద్వారంపూడి సుబ్బారెడ్డి.
221. జైలునుండి స్వరాజ్యప్రబోధం : కె. సుబ్బయ్య (1927_28)
222. ఝాన్సీరాణి : విశ్వనాథ సత్యనారాయణ, విజయ_వైశాఖము.
223. తరంగిణి : కందుకూరి రామభద్రరావు (1935)
224. తిలకు హరికథ : చెరకువాడ వేంకట్రామయ్య.
225. తిలక్ విజయము : ముద్దా రామదాసు.
226. తెలంగాణ : కుందుర్తి ఆంజనేయులు (1956)
227. తెలుగుసీమ : దుగ్గిరాల బలరామకృష్ణయ్య (1932)
228. తెలుగుబాల : జంధ్యాల పాపయ్యశాస్త్రి, సప్తమ ముద్రణము (1961)
229. తెలుగువాహిని : చిట్టెపు వేమారెడ్డి (1953)
230. తెలుగువీణ : యడ్లపల్లి దేవయ్యచౌదరి, వృషభాను_వసంతము.
231. తెలుగుపాట : పూడిపెద్ది వెంకటరమణయ్య, నార్ల చిరంజీవి.
232. తెనుగు సందేశము : పూతలపట్టు శ్రీరాములు రెడ్డి.
233. తెలుగుపూలు : నార్ల చిరంజీవి.
234. త్వమేవాహమ్ : ఆరుద్ర (1949)
235. దండి యాత్ర : వేదాంతం వెంకటసుబ్రహ్మణ్యశర్మ.
236. దసరా గాంధీ కోలాటకీర్తనలు : మాకల సుబ్బారావుగుప్తా (1939)
237. దశారామము : ఇంద్రగంటి హనుమచ్ఛాస్త్రి.
238. ధర్మజ్యోతి : తుమ్మల సీతారామమూర్తి చౌదరి (1942)
239. దాదాబాయి నౌరోజీ చరిత్రము : మంత్రిప్రగడ భుజంగరావు (1918)
240. దాస్యవిముక్తి : అక్కపెద్ది సత్యనారాయణ (1948)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

241. దీక్ష : ఓగిరాల సోదరకవులు.
242. దీపావళి : వేదుల సత్యనారాయణ.
243. దుర్గావతి : మంగిపూడి వెంకటశర్మ,
244. దేశభక్తి కీర్తనలు : బి. టి. రాఘవాచారి.
245. దేశభక్తుడు : జంధ్యాల అయ్యవారుశాస్త్రి (1921)
246. దేశమాత దండకము : ఉమరాలీ షా కవి (1921)
247. దేశం : పైడిపాటి సుబ్బరామశాస్త్రి (1942)
248. దేశభక్తి : అక్కిరాజు రాఘవరావు, రౌద్రినామ సంవత్సరం.
249. దేశోపదేశము : దంతుర్తి సుబ్బారాయుడు.
250. దేశీయకీర్తనలు : కర్త తెలియదు (1908)
251. దేశమాత హితోపదేశ ప్రార్థనలు : తోలేటి వెంకటసుబ్బారావు.
252. దోపిడి దండకము : బ్రం. రాఘవాచారి.
253. నక్షత్రమాల : దువ్వూరి రామిరెడ్డి, వావిళ్ళ (1921)
254. నతశతి : మంగళంపల్లి సూర్యనారాయణ.
255. నవగీతాలు : జాస్తి వెంకటనరసయ్య (1956)
256. నవకాశి : గురజాడ రాఘవశర్మ (1950)
257. నవభారతము : ఆది, సభాపర్వములు : కన్నెగంటి వీరభద్రాచార్యులు (1957)
258. నయాగరా : బెల్లంకొండ రామదాసు, కుందుర్తి ఆంజనేయులు, ఏల్చూరి సుబ్రహ్మణ్యం (1944)
259. నవ్యసాహితి (కవితాసంకలనం) : నవ్యసాహితీసమితి, హైద్రాబాదు (1958)
260. నాగొడవ : కాళోజీ నారాయణరావు - (ప్రథమముద్రణ)
261. నాగొడవ : ,, (మూడవముద్రణ)
262. నాజీ నైజాం : అయ్యపు వెంకటకృష్ణయ్య
263. నిరుద్ధభారతము : మంగిపూడి వెంకటశర్మ (1916)
264. నూతన జాతీయగీతములు : గరిమెళ్ళ సత్యనారాయణ (1926)
265. నెహ్రూచరిత్ర : కొండవీటి వెంకటకవి (1957)
266. నేతాజీ : ఉండేల మాలకొండారెడ్డి (1948)
267. నేతాజీ : జంపని చంద్రశేఖరరావు (1948)
268. నేతాజీ : బొయిన ఆంజనేయులు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

269. నేతాజీ : జాషువా (1955)
270. పచ్చతోరణము : దేవులపల్లి రామానుజరావు, రెండవముద్రణము (1952)
271. పల్లెగపంట : తుమ్మల సీతారామమూర్తి చౌదరి, రెండవకూర్పు (1952)
272. ప్రభాతము : అమ్మిశెట్టి లక్ష్మయ్య.
273. ప్రబోధశతకము : ఆదిపూడి సోమనాథము.
274. ప్రబోధ : పండిత సీతారామశాస్త్రి (1921)
275. పరంజ్యోతి : మానేపల్లి సంగమేశ్వరకవి.
276. పరంజ్యోతి : దోమా వేంకటస్వామిగుప్త (1915)
277. పెద్దకాపు : తుమ్మల సీతారామమూర్తి చౌదరి (1918)
278. పెనుగొండ లక్ష్మి : పుట్టపర్తి నారాయణాచార్యులు.
279. పౌలస్త్యహృదయం, గుడిగంటలు : కాటూరి వెంకటేశ్వరరావు,
త్రివేణి పబ్లిషర్సు.
280. బంగ్లాదేశ్ గీతాంజలి : వికాస సాహితి, మద్రాసు (1971)
281. బంగ్లాదేశ్ కవితావాహిని : వికాస సాహితి, మద్రాసు (1972)
282. బంధముక్తి : చివుకుల పెద వెంకటాచలపతి (1951)
283. బహిష్కారము : కె. పి. జాను (1918)
284. బసవరాజు అప్పారావు గీతాలు : (1934)
285. బాపూజీ : ద్వారంపూడి పుత్తారెడ్డి.
286. బాపూజీ : జాషువా. మూడవముద్రణ (1955)
287. బుద్ధదయామాత : సుశర్మ (1945)
288. బుద్ధచరిత్రము : తిరుపతి వేంకటకవులు.
289. భారతమాత : ఏనుగు తమ్మిరాజు (1939)
290. భారతమాత : సుబ్రహ్మణ్య భాగవతులు, దుర్మతినామ సంవత్సరం.
291. భారతీ స్తవస్తబకము : బుర్రా సూరమాంబ.
292. భారతమాత దండకము : సుబ్రహ్మణ్య భాగవతులు, దుర్మతినామసంవత్సరం.
293. భారతవీరప్రబోధము : సాయం వరదదాసు.
294. భారత ధర్మదర్శనము : చెన్నప్రగడ భానుమూర్తి (1907)
295. భారత స్వాతంత్ర్యసంగ్రామము : ముదిగొండ వీరభద్రమూర్తి (1964)
296. భారతీయ బోధామృతము : ములుకట్ల పున్నయ్యశాస్త్రి (1939)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

297. భారతోద్బోధము : పంగనామముల రామచంద్రరావు (1921)
298. భారతీయుడు : జి. జోసఫ్ (1960)
2.9. భారతజ్యోతి : రేపూడి సుబ్బారావు (19[illegible]8)
300. భవ్యభారతి : అద్దేపల్లి లక్ష్మణస్వామి.
301. భువనఘోష : కె. వి. రమణారెడ్డి (1955)
302. బోసు భారతము : అఖుతం కాశీనరప్రసాదరావు.
303. మల్లెపూలు : కర్లపాలెం కృష్ణారావు (1935)
304. మనది భారతదేశం : ఆయ్యపు వెంకటకృష్ణయ్య.
305. మద్యపాన మారణము : గైనేడి వెంకటస్వామి.
306. మహాంధ్రోదయం : దాశరథి.
307. మహాత్మాగాంధి విజయయాత్ర : మత్యాల జయరామయ్య.
308. మహాత్మాగాంధీ శతకము : దోమా వేంకటస్వామిగుప్త (1921)
309. మహాత్మకథ : జీడిగుంట శ్రీరామమూర్తి (1925)
310. మహాత్మకథ : తుమ్మల శ్రీరామమూర్తి చౌదరి (1968)
311. మహాత్మగాంధీ స్వాగతము : మల్లాది అచ్యుతరామశాస్త్రి (1921)
312. మహాత్మగాంధి సిద్ధాంతములు : మద్దూరి వెంకటసత్య సూర్యనారాయణమూర్తి
313. మహాత్మగాంధి దండకము : మొక్కపాటి శ్రీరామశాస్త్రి, మహ్మద్ హుస్సేన్.
314. మహాత్మగాంధి భజనకీర్తనలు : మద్దూరి పాపారావు (1921)
315. మహాత్మ ఏమనంటి : నూకల సుబ్బారావుగుప్త (19[illegible]0)
316. మహాత్మాగాంధి తారావళి : తుమ్మల సీతారామమూర్తి చౌదరి.
317. మహాత్మాగాంధి ఉపవాసములు : మొక్కపాటి శ్రీరామశాస్త్రి.
318. మాలశుద్ధి : రంగస్వామి (19[illegible]0)
319. మాతృదేశ సంకీర్తనము : కవికొండల వెంకటరావు (1924)
320. మాతృనిర్వేదం : భాగవతుల పూర్ణచంద్రరావు.
321. మాతృశతకం : దువ్వూరి రామిరెడ్డి (కవికోకిల గ్రంథావళి - రెండవభాగము)
322. మాతృస్తవము : ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసుసంఘము, బందరు (1939)
323. మాతృసందేశము : మాకరాజు వెంకటలక్ష్మీనరసింహము.
324. మాతృపూజ : దుగ్గిరాల గోపాలకృష్ణయ్యగారి జ్ఞాపకార్థము ప్రకటించిన సంకలనం (1932)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

325. ముత్యాలసరాలు : గురజాడ అప్పారావు.
326. మోతీలాల్జీ నిర్యాణము : కర్ణవీర నాగేశ్వరకవి.
327. యౌవనజ్వాల : కుందుర్తి నరసింహారావు (1937)
328. రసాలము : పండిత పెనుమత్స సత్యనారాయణరాజు (1941)
329. రత్నావణము : పెనుమర్తి వెంకటరత్నము.
330. రణరంగం (సమర కవితాసంకలనం) : దాశరథి రంగాచార్య (1965)
331. రామమోహన తారావళి ; ఏకుమళ్ల రాజగోపాలరావు.
332. రామచంద్రుని హంపీయాత్ర : గంటిజోగి సోమయాజి.
333. రాష్ట్రభేరీ : శిష్టా వెంకటసుబ్బయ్య.
334. రాష్ట్రగానము : తుమ్మల సీతారామమూర్తి చౌదరి. ఐదవకూర్పు (1947)
335. రాష్ట్రగీత ; చదలవాడ కోటినరసింహము (1943)
336. రాణాప్రతాపసింహ చరిత్ర : దుర్భాక రాజశేఖర శతావధాని (1932)
337. రుద్రవీణ : దాశరథి (1950)
338. రైతు భజనావళి : రైతుసంఘ ప్రచురణ.
339. రైతుగీతాలు : పెద్దిబోయిన ప్రసాదరావు (1943)
340. రైతు కాంగ్రెసుగేయాలు : వేజెండ్ల వెంకటసుబ్బయ్య (1946)
341. లజపతిరాయి ప్రవాసవిమోచనము ; గైనేడి వెంకటస్వామి.
342. లాలా లజపతిరాయి : వెరకువాడ వేంకట్రామయ్య (1967)
343. లోకమాన్యతిలక్ : చెళ్లపిళ్ల వేంకటేశ్వరకవి (1941)
344. వజ్రాయుధం : సోమసుందర్ (1949)
345. వందేమాతరమ్ : బద్దిరెడ్డి కోటేశ్వరరావు (1931)
346. వందేమాతరమ్ : (దేశీయపదము) కర్త తెలియదు.
347. వందేమాతరమ్ కీర్తనలు : శ్రీ విద్యానిలయ ముద్రాక్షరశాల ప్రకటనము (1908)
348. వినువీధి : అయ్యగారి విశ్వేశ్వరరావు (వ్యయనామ సంవత్సరం)
349. విద్యార్థుల వీరగేయాలు : మిక్కిలినేని భగవంతరావు (1946)
350. విషవృక్షము అను పంజాబు దురంతములు : చిల్లరిగె శ్రీనివాసరావు (1921)
351. విజయశ్రీ : జంధ్యాల పాపయ్యశాస్త్రి (1946)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

352. విశ్వవిపంచి : కన్నెగంటి వీరభద్రాచార్యులు (విరోధి సంక్రాంతి)
353. విశ్వభారతి : మహావాది వెంకటరత్నం (1956)
354. వెలుగు : శ్రీకుమల్ల కామేశ్వరరావు.
355. శబల : తుమ్మల సీతారామమూర్తి చౌదరి (1955)
356. శాంతిసంగ్రామము: వేదాంతం వెంకటసుబ్రహ్మణ్యశర్మ (1931)
357. శాంతియాత్ర : అల్లంరాజు రంగనాయకులు, సర్వధారి-వసంతము.
358. శాంతివిజయము : వందూరి చంద్రమతీదేవి (1957).
359. శివభారతము : గడియారం వెంకటశేషశాస్త్రి.
360. షాజీ : పుట్టపర్తి నారాయణాచార్యులు (1935)
361. సరస రసాయనము : మంగిపూడి వెంకటశర్మ (1913)
362. సంగదోషము : మల్లంపల్లి మల్లికార్జునుడు
363. సమదర్శి : తుమ్మల సీతారామమూర్తి చౌదరి.
364. సర్పయాగం : రెంటాల (1958)
365. స్వయంవరం : జాషువా.
366. సమదర్శి శతకము : వెంకటశర్మ (1929)
367. స్వరాజ్యగీతామృతము : వడ్డాది సీతారామాంజనేయులు, పూడిపెద్ది కాశీవిశ్వనాథ శాస్త్రి (1921)
368. స్వరాజ్యప్రబోధము ; కాశీనాధుని వీరమల్లయ్య (1921)
369. స్వరాజ్యరథము : బలిజేపల్లి లక్ష్మీకాంతకవి.
370. స్వరాజ్యసమస్య : బలిజేపల్లి లక్ష్మీకాంతకవి.
371. స్వరాజ్యసాధనములు : యస్. సత్యనారాయణ.
372. స్వరాజ్య జెండా : శృంగవరపు సీతారామాచార్యులు (1931)
373. స్వరాజ్య శంఖు : కలగ సత్యనారాయణ (1931)
374. స్వరాజ్యోద్యమము : శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి.
375. స్వరాజ్యమార్గము : జంధ్యాల అయ్యవారుశాస్త్రి (1922)
376. స్వరాజ్యదండకము : బండారు అంజనేయులు (1936)
377. స్వరాజ్య గోవిందములు : ధవళేశ్వరం గోవిందాచారి.
378. స్వతంత్రపోరాటము : అచ్చిరాజు శర్మ.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

379. స్వరాజ్యకోకిలకము : కర్త తెలియదు.
380. స్వరాజ్యమోక్షము : బాలకవి దంటు వీరరాఘవయ్య (1942)
381. స్వరాజ్యపథము : గురజాడ రాఘవశర్మ (19 9)
382. స్వరాజ్యగీతములు : గరిమెళ్ళ సత్యనారాయణ (1921)
383. ,, ,, (926)
384. స్వరాజ్యము : బండారు ఆంజనేయులు (1936)
385. స్వరాజ్య ఢంకా : బద్దిరెడ్డి కోటేశ్వరరావు (1931)
386. స్వరాజ్యమిదిగో : కుసుమ ధర్మన్న (1923)
387. స్వరాజ్యసాధన : రవుతు చంద్రయ్య.
388. స్వరాజ్య తత్త్వము : కంభంపాటి లక్ష్మీనరసింహ సోమయాజులు (1923)
389. స్వరాజ్య మంత్రము : పాటూరి సుబ్బరామయ్య.
390. స్వరాజ్య మంత్రము : యనమండ్ర కృష్ణారావు (1921)
391. స్వరాజ్య బొబ్బిలి పదము : కొండపల్లి జగన్నాధదాసు (1923)
392. స్వరాజ్య నవనీతము : కొండపల్లి జగన్నాధరావు 1921)
393. స్వరాజ్య ప్రబోధము : ఇవటూరి సుందరరాయకవి.
394. స్వాతంత్రదీక్ష : చర్ల గణపతిశాస్త్రి (1941)
395. సంపూర్ణ స్వరాజ్యతత్త్వము : నెమ్మాని వెంకటరామశర్మ (1911)
396. సింహపురి స్వరాజ్యశంఖము : నెల్లూరి వెంకట్రామానాయుడు.
397. సుభాస్ చంద్రబోస్ : ప్రయాగ నరసింహశాస్త్రి.
398. సుభాస్ బోస్ చరిత్రము : ఏ. కాశీవరప్రసాదరావు.
399. సుభాస్ చంద్రబోస్ : నూకల సుబ్బారావుగుప్తా (1939)
400. సౌందరనందము : పింగళి : కాటూరి.
401. సూత్రాశ్రమగీతాలు : త్రిపురనేని రామస్వామిచౌదరి (1931)
402. హంపీక్షేత్రము : కొడాలి సుబ్బారావు (1933)
403. హరిజనుల పాటలు : గరిమెళ్ళ సత్యనారాయణ (1933)
404. హరిజన శతకము : కుసుమ ధర్మన్న (1933)
405. హితోపదేశము : నిమ్మరాజు చినవెంకటేశ్వర్లు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పత్రికలు :

'ఆంధ్రపత్రిక' ఉగాది సంచికలు:

1. 1912, 2. 1914, 3. 1915, 4. 1916, 5. 1917, 6. 1920, 7. 1921, 8. 1922, 9. 1923, 10. 1925, 11. 1926, 12. 1927, 13. 1929, 14. 1930, 15. 1932, 16. 1936, 17. 1938, 18. 1940, 19. 1941, 20. 1942, 21. 1943, 22. 1946.

'కృష్ణా పత్రిక'

(1) 1905 అక్టోబరు, (2) 1905 డిసెంబరు, (3) 1906 ఏప్రిల్, (4) 1908 మే, (5) 1908 జూన్, (6) 1908 డిసెంబరు, (7) 1920 జూన్, (8) 1920 ఆగస్టు 14, (9) 1922 మార్చి 2, (10) 1923 మార్చి 25, (11) 1925 మే 26, (12) 1925 సెప్టెంబరు 2, (13) 1926 డిసెంబరు, (14) 1929 ఏప్రిల్, (15) 1929 అక్టోబరు 5, (16) 1932 సెప్టెంబరు 17, (17) 1932 డిసెంబరు 31, (18) 1933 ఏప్రిల్ 15, (19) 1933 మే 20, (20) 1933 జూన్ 3, (21) 1933 జూన్ 27, (22) 1933 సెప్టెంబరు 9, (23) 1933 నవంబరు 25, (24) 1936 ఏప్రిల్, (25) 1939 అక్టోబరు, (26) 1940 జూన్.

'భారతి' :

(1) 1924 సెప్టెంబరు, (2) 1925 మే, (3) 1926 సెప్టెంబరు, (4) 1926 నవంబరు, (5) 1928 ఫిబ్రవరి, (6) 1928 మార్చి, (7) 1928 మే, (8) 1929 జులై, (9) 1929 అక్టోబరు, (10) 1931 ఫిబ్రవరి, (11) 1931 ఏప్రిల్, (12) 1931 జూన్, (13) 1931 జులై, (14) 1931 ఆగస్టు, (15) 1931 సెప్టెంబరు, (16) 1931 నవంబరు, (17) 1931 డిసెంబరు, (18) 1932 ఏప్రిల్, (19) 1932 అక్టోబరు, (20) 1932 నవంబరు, (21) 1933 మే, (22) 1933 జూన్, (23) 1933 నవంబరు, (24) 1933 డిసెంబరు, (25) 1935 ఫిబ్రవరి, (26) 1935 అక్టోబరు, (27) 1938 ఏప్రిల్, (28) 1938 అక్టోబరు, (29) 1938 నవంబరు, (30) 1939 జులై; (31) 1939 సెప్టెంబరు, (32) 1940 జనవరి, (33) 1940 మే (34) 1940 ఆగస్టు, (35) 1940 అక్టోబరు, (36) 1940 నవంబరు, (37) 1943 స్వభాను కార్తీకం, (38) 1946 అక్టోబరు, (39) 1947 ఆగస్టు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

'ఆంధ్రభారతి' 1. సౌమ్య శాలివాహన 1831, 2. సాధారణ శ్రావణ-శా. శ. 1831.
ఆంధ్రజ్యోతి—1933 మార్చి.
ఆంధ్రవిద్యార్థి—1934.
ఆంధ్రభూమి—1938 నవంబరు, డిసెంబరు.
ఆంధ్రప్రభ (దినపత్రిక)—1963 మార్చి, 9.
గ్రంథాలయ సర్వస్వము—1923, 1924 అక్టోబరు.
గృహలక్ష్మి—1. 1932 సెప్టెంబరు, 2. 1935 మే, 3. 1936 జూలై, 4. 1937 ఏప్రిల్, 5. 1937 అక్టోబరు, 6. 1938 ఆగస్టు 7. 1939 మార్చి, 8. 1939 ఆగస్టు, 9. 1939 అక్టోబరు, 10. 1941 ఆగస్టు, 11. 1941 సెప్టెంబరు.
చింతామణి—1. 1895 సెప్టెంబరు, 2. 1897 మే.
తరణి—1943 డిసెంబరు, 1944 ఫిబ్రవరి.
త్రివేణి—1940 అక్టోబరు.
దేశబంధు—1930 జనవరి.
పరిశోధన—1956 డిసెంబరు.
ప్రతిభ—ధాత శరత్సంచిక.
ప్రజామిత్ర—1959 సంక్రాంతి సంచిక.
మాతృభూమి—1. 1947 ఫిబ్రవరి, 2. 1947 ఆగస్టు, 3. 1947 నవంబరు, 4. 1949 మే.
మానవసేవ—1911 జనవరి.
విశాలాంధ్ర (మాసపత్రిక)—1948 నవంబరు.
విశాలాంధ్ర దినపత్రిక—1. 1969 మార్చి 25, 2. 1972 సెప్టెంబరు, 3. 1972 ఆగస్టు 15.
శారద—1. 1923 మే, 2. 1924 మే, 3. 1924 నవంబరు.
సుబోధిని—1. 1931 డిసెంబరు, 2. 1933 ఫిబ్రవరి.
సాందీపని—1. 1971 జూలై, 2. 1971 నవంబరు.
హిందు (English Daily)—1922 సెప్టెంబరు 11

(మొత్తం 135)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అనుబంధం

మా కొద్దీ తెల్లదొరతనము

గరిమెళ్ళ సత్యనారాయణ

1. మాకొద్దీ తెల్ల దొరతనము, దేవ మాకొద్దీ తెల్ల దొరతనము
మా ప్రాణాలపై పొంచి మానాలు హరియించె ॥మా॥

2. పన్నెండుదేశాలు పండుచున్నవి గాని పట్టెడన్నము లోపమండి
నోట మట్టి గొట్టి పోతాడండీ ఆడి ఉక్కాలతో పోరాడి కూడు తినమంటాడు ॥మా॥

3. ధనముకోసం వాడు దారిచేసుకోని కల్లు సారా అమ్ముతాడు,
మాదు మూటముల్లెయు దోచినాడు, ఆలి మెళ్లో పుస్తెలు త్రెంపినాడు,
మా కళ్ళ దుమ్మోకాడు. కాటికి దరి చేశాడు ॥మా॥

4. కోర్టులంటూ పెట్టి, పార్టీలు పుట్టించి, స్నేహభావము చంపినాడు
ద్రవ్యదాహము కడు పెంచినాడు. చెడ్డయూహలు కడు పెంచినాడు
మా ఆహారములు ద్రుంచి హాహా అనిపించాడు ॥మా॥

5. గాంధిటోపీ పెట్టి పాఠశాలాలోకి రావద్దు రావద్దంటారు
టోపీతీసి వీపున బాదుతాడు రాజ్యద్రోహమంత రాట్నములో నున్నదంట ॥మా॥

6. ఏడాది కేడాది కెక్కువ పిస్తేసి యీ భూమి నాదే నన్నాడు
మమ్ము కూలీకి దున్నమన్నాడు కడుపు మంటాలో చావమన్నాడు
బానిసలకు వాడు ప్రభువవుతానన్నాడు ॥మా॥

7. కయ్యానికి ముందు కాలుదువ్వి వెనుక దయ్యామై మింగుతాడు
మాదు నెయ్యామూ చెడగొట్టుతాడు సేన కయ్యో పాపము కట్టువాడు
వెయ్యేల పోలీసు విధులూ రప్పిస్తాడు ॥మా॥

8. పంటా పోయినగానీ పన్ను విడువ గెంటి కర్ణం నంపుతాడు వాని వెంట
తహశీల్నంపుతాడు, లేకుంటే వుద్యోగం తీస్తాడు
మా యింటిలోపల ఇట్లు ఇడుములు పెడతాడు ॥మా॥

9. ప్రజల సేమంకోసం పెట్టిన సంస్థల ప్రభులకోసం మార్చేస్తాడు
వాటి ప్రజల శత్రుల చేసుతాడు మమ్ము గజగజ లాడచేస్తాడు
వాడి గడిబిడి వర్ణింప బ్రహ్మకైనా కాదు ॥మా॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

10. వాడి తాతగాడిమూట దాచి పెట్టినట్లు ధాటీచేస్తాడు దేశమూన,
పోరాట మాడుతాడా పైన మోమోటము పడడు సుంతైన;
వాడిపాటూ పాడైపోను మాటా చెబితే వినడు ॥మా॥

11. మోరశాసనాలకూడా తీసి మాదు సారాము లెల్ల పీల్చాడు
మా చీరాలనెల్లా నొల్చాడు వాడు ధనవంతులనుబట్టి దడదడ లాడుతాడు ॥మా॥

12. దొరలబంధము మాకు తొలగించుమో తండ్రి విరతము విను గొల్తమయ్య
మేము మరువాము మా ధర్మమయ్యా ఐకమత్యముతో అలరారుతామయ్య ॥మా॥

13. గుండూ పట్టకవచ్చి కాల్చావచ్చినగానీ కూర్చున్నచోటులానూ విడము
పాడుకుంటూ రాట్నము త్రిప్పుతాము రాజ్యసూత్రము వడి వడుకుతాము
శాంతావిన్న తప్పము, సంతసము నిడతాము ॥మా॥

14. వాడి శాసనాలు మాదిపోను వాని గోడీయే మాకొద్దు తండ్రి
ధర్మదేవదే మా రక్ష నుండి ప్రజల ప్రేమయె మాకు దిక్కండి
కష్టకాండామె మాదిక్కునుండి యీ సృష్టిమయమూచూచి సుందారమనొండి ॥మా॥

15. స్వారాజ్యమందిర స్థాపితమైనట్టి జండాలన్నియు పీకుతాడు
దేశం ముందా మోయవలెనంటాడు వాడి బండాతనము చూపుతాడు
యీ చండాలపువృత్తి స్వీకరించేను నేడు ॥మా॥

16. ఎన్నిజన్మలందు ఏమీ నేరముచేసీ కన్నూ గానక తిరిగినామో
ప్రజల అన్నమెల్లను క్రుమ్మినామొ దైత్యకన్న చెడ్డగ మెలగినామో
నేడూ దున్నాల వలెనిట్లు దొరికితి మీ దొరలాకు ॥మా॥

17. రాట్న లక్ష్మి నేడు రంజిల్లమోముతో పాడూచున్నది నోటినిండా
కరువూ మాడుచున్నది దానియండ స్వేచ్ఛ తిరుగుచున్నది దానిగుండ
ఆ దొరల తేజంబెల్ల గూర్చే జండా యుండ ॥మా॥

18. ప్రభువు గాంధీతోడ, భరతదేశామాత పరమ తపమూ చేసినాది
ధర్మదేవతా తల యెత్తినాది కోరినవరమూ లిచ్చూచున్నాదీ
ఆ దొరల గుండెలలోన దడదడ పెట్టించె ॥మా॥

19. ఎవరీ అనుమతిపైన హిందూదేశమునందు పరిపాలనము పెట్టినాడు; వీడు
ఎవరికి జవాబునీడు ధర్మమార్గాము నంటుకొనిపోడు
వీడి దారుణత్వము కింక తగిన యీడూ లేదు ॥మా॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

20. వర్తకంబునకొచ్చి. పట్టణంబులపట్టి రాజ్యాలెక్కట్టి అల్లినాడు
దాని రాణీ కప్పజెప్పినాడు రాణి పత్రాలు చించేసినాడు
యీ చిత్రమేమంటే శిక్షిస్తానంటాడు ||మా||

21. నూట నలుబదినాల్గు నోటికి తగిలించి మాటలాడ వద్దంటాడు, మమ్మ
పాట పాడవద్దంటాడు తనను దాటి వెళ్ళవద్దంటాడు
అయ్యో చేటుతెచ్చుక మమ్మ చేదిపోవుమంటాడు ||మా||

22. తెల్లదొరలా సేవవల్లా బ్రతుకు పెద్ద నల్లా మచ్చవి యెంచరోయి
జాతికల్లా తప్పని యెంచరోయి భూమి తల్లీ యేడ్పులు వినరోయి
వారి ఉల్లాలెల్ల సన్నికల్లూ లై పోయాయి ||మా||

23. స్వేచ్ఛరజను తోడ స్వచ్ఛందధూమము కారాగృహమున వేచియుంది
మీకు ముచ్చాటాలను తెల్పుతుంది ఈ తచ్చురాజ్యము వీడి వరగ జైలుకు రండి||

24. విచ్చలవిడిగాను, విప్పే రెక్కల మీరు విహరించవచ్చు నట
స్వేచ్ఛా చ్చేన నెక్కవచ్చు నచట
తల్లి తచ్చియున్నరుణము నచ్చట చేయవచ్చు ||మా||

25. ప్రాపంచమున శాంతి ప్రేమ దీపంబులు వెలిగించెన దేశమంత
గాంధీ తెనిగించె నీ క్రొత్తవ్రాత స్వేచ్ఛ మొలిపించె మన శక్తిచేత
బలము దుర్బలమను భేద మిచ్చటలేదు ||మా||

26. ప్రాపంచమంతాను పట్టి పిండేటంత పశుబలము వాడి కుండంట
దాన వశపరచుతాడు మమ్మంట మమ్మ కపితీరా కొట్టుతాడంట
వాడు తపఖీషలెల్ల చెబుతాడు మాయింట ||మా||

27. చూడి ఆవుల కడుపు వేసి వేసిమాంసం వాడికి బహు యిష్టమంటా
మా పాడి మొదవుల కోస్తాడంట మతము పాడుచేసి వేస్తాడంటా
అయ్యో మా చూడి అవులమంద తిరిగి ఇంటికిరాదు ||మా||

28. నూరుమంది మాలబారువాసులను కూరినాడొక పెట్టెలోన
గాలీ దూరానీ డిందుకైన నోట నీరుపోయకు దేవునాన
వాడి దారుణాము లెట్లు తరిగిపైతుము దేవ ||మా||

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

29. దండూ పట్టుకవచ్చి తగదూ నమ్మయంచు దారీ వెంబడి తిప్పుతాడూ
పీక జెండా మీదికెత్తుతాడు దానికి దండాము పెట్టుమంటాడు
వాడి గుండూ బలముకింద కూలారమ్మంటాడు ॥మా॥

30. వేళాభక్తులనెల్ల దోబూలంచును పెద్ద మోసగాండ్రని ఎంచుతాడు
శాంతి నాశాకులని పిలుచుతాడూ దొంగలతో సరిగ చూచుతాడు - వాని
వూను ఎట్టిదో గానీ చూసే ఓగవలేదు ॥మా॥

31. మా చీరాల నెప్పుడూ చేరీ చూసేవాడు సిగ్గూ పొందబోడోయీ, యింకా
బేరాలూ పలుకూతాడోయీ! మాదు సారాము గ్రహించడోయీ!
వాడీ దూరాలోచన ఎల్లా ధూళిలో గలిపింది ॥మా॥

32. బ్రాహ్మణ బ్రాహ్మణ పంచానూ బ్రాహ్మణ భేదాలు తెగలూ మాకేలా
మీ భేదాలు వదిగాల్చరేలా ఈ మాధూకరం వృత్తి మరిగినారదియేలా ॥మా॥

33. ఎవరెన్నిచెప్పిన హిందూదేశవాసు లేకాకి సోదరులె సుండి
అంటూ దోషము మాకూ లేదండి పాపమంటూ బాడుదాము రండీ
ఈ కుంటి వాదనాలు గూటిలో పెట్టండి ॥మా॥

34. స్నానధ్యానముచేసి రామకృష్ణాయంచు దేముడి గుడిలోకి రండీ
అభిషేక మతనికి చేయరండీ నిర్మలాత్మా మాత్మనూ పెంపొందించి
ధర్మమార్గమును తగిలిరండీ। మాలలు రండీ ॥మా॥

35. జయము నపజయమును త్రాసులోపలబెట్టి చక్కగా తూస్తామంటారూ
ధర్మవిజయమునె తానమ్ముతారు దైవనైజము గుర్తెరుగలేరు
పప్పు భోజనంకోసం పుట్టా మనకుంటారు ॥మా॥

36. చిత్తారంజనదాసు చిన్నారీ కొడుకూనూ చెయివిరివి చెలబట్టినారూ
అతని పెత్తనమునూ బట్టినాడూ వాని ముత్తయిదువుల బట్టినాడు
వాడి సత్తునకు యిలమీద సాటి లేదన్నాడు ॥మా॥

37. ధర్మపక్షము నేడు దారుణ మైనట్టి బదలిక పాలాయ్యెనయ్యా
దానిని వదిలించుకోలేదయ్యా నీదూ పదునగు ధారా నీవయ్యా
నీదు పదములపై వ్రాలి ప్రార్థించినామయ్యా ॥మా॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

38 సకల దేవతలార ! సత్యవర్తనాతోడ సారించు డిటులా మీసృష్టి
ఇంతకనుడీ హైందవపుష్టి వేగ తెరవు దొరకుట క్రొత్త సృష్టి
ఎట్టి దండామూ లెదురైన కాదూ మాకు నష్టి ॥మా॥

39 దీనులాపాలిటా - తేజమూ నీవని
వీనులారగవింటి, కోటి దీనులా మా భూమికంటి
మమ్ము సామానయముగ చూడుమంటీ
మా ప్రాణాలైనా వార్చి మానామిమ్మంటీమి ॥మా॥

40. మా పాపములనెల్లా బాపి రక్షింపుము పాపనాశన ధర్మమూర్తీ
ఇటుల కోపాముంచకు న్యాయమూర్తీ ఆపదల బాపు చక్రవర్తీ
నీ వ్యాపార మొకసారి నెరపూమూ పృథ్వీపై ॥మా॥

पुस्तकालय
पुस्तकालय
गुरुकुल कांगड़ी विश्वविद्यालय

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



జననం: 10 జూలై 1937

గ్రామం: పొలస, నరసారావుపేట
తాలూకా, గుంటూరు జిల్లా.

విద్యాభ్యాసం: ప్రాథమిక విద్య: పొలస
ఉన్నతపాఠశాల: ప్రత్తిపాడు
బి.ఏ. వరకు హిందూ
కళాశాల, గుంటూరు.

ఎం.ఏ.: ఉస్మానియా విశ్వ
విద్యాలయం, హైదరాబాదు.

పి. హెచ్. డి.: శ్రీవేంక
టేశ్వర విశ్వవిద్యాలయం,
తిరుపతి.

007374

पुस्तकालय
गुरुकुल कांगड़ी विश्वविद्यालय

రచనలు: సాహిత్య వివేచన,
తెలుగులో జాతీయోద్యమ
కవిత్వం,
దేవయాని. శ్రీనివాస బాలభారతి.

అచ్చులో: రఘునాథరాయల నలచరిత్ర
(సేకరణ, సంపాదకత్వం)
సాహిత్య విలోకన.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

GURUKUL KANGRI LIBRARY
Accession 1.2.98
Class on
Cat on
Tag etc.
Checked
Any Other

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar